THE LARGEST CIRCULATED AGRICULTURAL JOURNAL IN INDIA

అన్నదాత

వ్యవసాయదారుల సచిత్ర మాసపత్రిక

జనవరి 2019

రూ. 20/-

అన్నదాత

50

స్వర్ణోత్సవం

1969 - 2019

స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక

రైతు సోదరులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

క్రాఫ్ట్ వారి

పెర్‌ఫెక్ట్

(పునరుజ్జీవనం)

రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన పంటలు పండించే శక్తి
వైరస్ మరియు ఇతర రోగములు, రసంపీల్చు పురుగుల బారి నుండి రక్షణ.

1) పంటల పెరుగుదల సమయంలో త్వరిత పెరుగుదలకు,
2) పూత వచ్చే సమయంలో పూతలు రావడానికి,
3) పూవులు, చిన్నపిందెలు రాలకుండా వుండుటకు,
4) కాయలు పెద్దగా పెరిగి అధికోత్పత్తికి తోడ్పడును.

పుచ్చ, ఖర్బూజ


పుచ్చలో ఆల్టర్నేరియా

ఆన్‌త్రాక్నోస్

బ్లైట్

ఆరోగ్యకరమైన ఆకు

ఖర్బూజలో ఆల్టర్నేరియా

యాంగులర్ లీఫ్ స్పాట్స్

పెర్‌ఫెక్ట్ మూడు సార్లు స్ప్రే చేయగా
ఆరోగ్యంగా పెరిగిన పుచ్చ, ఖర్బూజ పంటలు

టమాట

ఆల్టర్నేరియా ఆకుమచ్చ

పసుపురంగు మొజాయిక్ వైరస్

సెర్కోస్పోరా ఆకుమచ్చ

వైరస్ ఆకుముడత

దోస, బీర, దొండ, కాకర, సొర, పొట్ల, గెర్కిన్స్ లలో వచ్చు వైరస్‌ను కూడా పెర్‌ఫెక్ట్ నివారిస్తుంది

బత్తాయి, నిమ్మ

ఆకు ముడుత

ఆకు తొలుచు పురుగు

ఆకు మీద వైరస్

బ్యాక్టీరియా గజ్జి

- వైరస్ సోకిన మొక్కల నుండి మిగతా మొక్కలకు సోకకుండా ఉండుటకు
- వైరస్ వచ్చినా ప్రతి గుచ్ఛం నుండి కొత్త ఆకులు, మొగ్గలు వచ్చుటకు
- తయారైన కాయలు పెద్దవిగా పెరిగి దిగుబడి పెంచుటకు
- మొదటిసారి స్ప్రే చేసిన 5-7 రోజుల తర్వాత 2వ సారి స్ప్రే చేసిన ఎడల 100% ఫలితం వస్తుంది.
- తదుపరి పంట కాలంలో ప్రతి 15 రోజులకు ఒకసారి పెర్‌ఫెక్ట్ వాడినట్లయితే అధిక దిగుబడి, వైరస్ బారి నుండి విముక్తి లభించును.

రాబోవు కాలంలో వచ్చే బూడిద తెగులు, కొమ్మ ఎండు తెగులు రాకుండా రక్షించుకొనవచ్చును.

మిరపలో ఆకుముడత

మిరపలో కొమ్మ ఎండుట

మిరపలో బూడిద తెగులు

గ్లోబల్ గ్రీన్ అగ్రి నోవా
123-ఎ, 4వ క్రాస్, 27వ మెయిన్, సెక్టర్-1,
HSR లే అవుట్, బెంగుళూరు - 560102 (కర్నాటక)
E-mail: globalgreenperfekt@gmail.com
Website: www.perfektindia.com

KRAFT FOUNDATION
Kather-173 213, Dist. Solan
Himachal Pradesh
Email: kraftfoundation121@gmail.com

ప్రాంతాల వారీగా అధీకృత విక్రేతల నియామకానికి సంప్రదించండి
హెల్ప్‌లైన్: 09448274211, 09342237829

మామిడి
పెర్‌ఫెక్ట్ వాడుట వలన పూత అధికంగా వచ్చిన మామిడి చెట్టు

www.hondasielpower.com

HONDA

Honda Siel Power Products Ltd.: Area Office: Secunderabad Ph.: 040-27803449/50, 9849021031, 9885493475, 9642088989.

సంప్రదించగలరు

- శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం - రాజు 9666431261
- తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ - సురేష్ 7780690935
- గుంటూరు, ప్రకాశం,నెల్లూరు - శివ 9966397433 /9966102808
- చిత్తూరు,కడప - లోకేష్ 8885541531
- వరంగల్, ఖమ్మం, నలగొండ – జగదీష్ 9849021031
- మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, మెహబూబ్ నగర్ – సూర్యనారాయణ 9642088989
- ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ - శరత్ మోహన్ 9885493475
- అనంతపురం, కర్నూల్ – మూర్తి 9866933457/9550538568

Customer Care (Toll Free) No. 1800-11-2323

విషయసూచిక

★ అన్నదాత సుఖీభవ-ఆర్థికంగా జయీభవ
... వెంకయ్యనాయుడు 8
★ సాంకేతికత రైతుకు చేరడమే కీలకం ... అరుణ్‌కుమార్ 12
★ కోళ్ల ఫారాల నిర్వహణే ప్రధానం ... సుందరనాయుడు 14
★ ఆక్వాకల్చర్‌తో పోషకాహారభద్రత, గ్రామీణాభివృద్ధి
... విజయ్‌గుప్తా 20
★ మెట్టరైతుల వరదాయిని ఇక్రిశాట్ ... పీటర్ కార్‌బెర్రి 24
★ ఓ భూమిపుత్రుడి కల 'అన్నదాత' ... నాగేశ్వరరావు 28
★ సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయ వ్యూహం
...మహేంద్రదేవ్ 32
★ వ్యవసాయం వ్యాపారమైతేనే రైతుకు గిట్టుబాటు
...జయప్రకాష్ నారాయణ 36
★ రైతుల ఆదాయం పెంచడంలో అంకుర సంస్థల పాత్ర
... శ్రీనివాసరావు 40
★ పంట రుణాల అందుబాటే పెద్ద సమస్య ...ఎర్రంరాజు 44
★ రైతుస్థాయిలో విత్తనోత్పత్తి అవశ్యం ... సత్యనారాయణ 48
★ సేద్యాన్ని సంస్కరిస్తేనే రైతుకు మేలు ... మోహన్ కందా 52
★ చేసేదంతా ప్రకృతి వ్యవసాయం కాదు ...సుభాష్ పాలేకర్ 56
★ బిందు సేద్యమే చిన్నరైతుకు ఊతం ... ప్రవీణ్‌రావు 58
★ జిల్లాలవారీగా వ్యవసాయ విధానం ... లక్ష్మీనారాయణ 62
★ పాడిపశువుల పోషణతో గ్రామీణాభివృద్ధి ... నారాయణరావు 66
★ ఆకలిచావులు లేని సమాజం దిశగా...!
... త్రిలోచన మహాపాత్ర 68
★ పూలసాగు గుబాళించాలంటే ... చంద్రశేఖర్ 72
★ ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ... డి.ఎస్.ప్రసాద్ 76
★ తెలంగాణ వరం కాళేశ్వరం ... నరసింహారెడ్డి 80
★ సంక్షోభం నుంచి రైతులు బయటపడాలంటే ... హరికృష్ణ 84
★ భారత్ మరింత 'సుగంధ' భరితంగా ... శ్రీకంఠన్ థంపి 88
★ ఆహారశుద్ధి విస్తరిస్తేనే రైతుకు మహర్దశ
... ఐ.వి.వై. రామారావు 90
★ ఉద్యాన పంటలతోనే అధిక ఆదాయం ... మొవ్వ రామారావు 94
★ స్వతంత్ర భారత్‌లో రైతుకు ఆదాయభద్రత కరవు
... పురుషోత్తం 96
★ రైతుకేం కావాలి? చేయాలి? ... ఉషారాణి 100
★ మార్కెట్ నైపుణ్యంతోనే పూలసాగు లాభసాటి
... జానకిరామ్ 104
★ రైతుసేవలో ఎన్.జి.రంగా వర్సిటీ ... దామోదరనాయుడు 108
★ ఉద్యానపంటలతో రైతుకు రెట్టింపు ఆదాయం
... చిరంజీవ్ చౌదరి 112
★ విస్తరిస్తున్న కోళ్ల పరిశ్రమ ... సురేష్‌రాయుడు 116
★ ఆకలిరహిత సమాజంతోనే ఆరోగ్య భారతావని
... విజయాఖాదర్ 120
★ ఎగుమతులకు దీటుగా మిరపసాగు ... శారద 124
★ సేద్యంలో నిరంతర విప్లవం రావాలి ... పూర్ణచంద్రరావు 127
★ సాగు సమస్యలకు సహకార వ్యవసాయమే శరణ్యం
... జలపతిరావు 132
★ సుస్థిరాభివృద్ధికి వాతావరణ సవాళ్లు ... వెంకటేశ్వర్లు 135
★ సమస్యలు తొలగితేనే చెరకు తీపి ... భరతలక్ష్మి 139
★ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిలో నాబార్డు ... మోహనయ్య 144
★ విలువజోడిస్తే 'సిరి' ధాన్యాలే ... సుబ్బారావు 148
★ రైతు ప్రగతి ధ్యేయంగా పశుసంవర్ధక రంగం
... హరిబాబు 152
★ సమగ్ర వ్యూహంతోనే వంటనూనెల్లో స్వయం సమృద్ధి
... విష్ణువర్ధన్‌రెడ్డి 154
★ తెల్ల 'బంగారం' కావాలంటే ... రత్నకుమారి 156
★ ఆహారభద్రతలో విత్తన పరిశ్రమ పాత్ర ... నగేష్‌కుమార్ 160
★ సమర్థ నీటి వినియోగంతోనే అధికోత్పత్తి
... చెరుకూరి వీరయ్య 164
★ యాంత్రీకరణతోనే సాగుకు భవిత ... సంజీవరెడ్డి 168
★ సుస్థిర సేద్యంతోనే జాతికి జీవం ... దామోదరప్రసాద్ 172
★ స్థిరమైన ఆదాయాన్నిచ్చే పట్టుపరిశ్రమ ... శివప్రసాద్ 176
★ మెట్టసాగులో రెట్టింపు ఆదాయం పొందాలంటే
... సమ్మిరెడ్డి 180
★ ఉద్యాన రైతుకు పథకాల చేయూత ... వెంకట్రామిరెడ్డి 186
★ విలువజోడిస్తే మొక్కజొన్న లాభసాటి ... లవకుమార్‌రెడ్డి 190
★ అపరాల సాగును పెంచేదెలా? ... రమణ 196
★ భూముల సమగ్ర సర్వేతోనే రైతుకు లబ్ధి
... సునీల్‌కుమార్ 200
★ వరి పరిశోధనల్లో దశ, దిశ ... సత్యనారాయణ 204
★ వంటనూనెల కొరత తీర్చే ఆయిల్‌పామ్ ... మాథూర్ 208
★ మద్ధతుధర నిర్ణయంలోనే దగా! ... సుబ్బయ్య చౌదరి 212
★ సమగ్ర వ్యవసాయంతోనే రైతుకు నిరంతర ఆదాయం
... గోవర్ధన్ 216
★ అవరోధాలు తొలగితేనే మామిడి ఎగుమతికి మహర్దశ
... చక్రపాణి 220
★ సాగు బాగుకు వాతావరణ ఆధారిత సలహాలు ... శ్రీనివాస్ 224
★ దిగుబడి పెంచే దిశగా వేరుసెనగ పరిశోధనలు
... సంపత్‌కుమార్ 227
★ వ్యవ 'సాయం' నిస్సారం ... చెంగల్‌రెడ్డి 230
★ జీడిమామిడితో విలువ ఆధారిత ఉత్పత్తులు ... శిరీష 232
★ లాభసాటిగా పాలపుట్టగొడుగుల పెంపకం ... అనురాధ 234
★ అధిక దిగుబడినిచ్చే పశుగ్రాసాల సాగు ... హరిత 236
★ నీటి వినియోగ సామర్థ్యం పెంచితేనే సుస్థిరాభివృద్ధి
... ఎల్లారెడ్డి 238
★ సంఘటితమైతేనే రైతు సమస్యలకు పరిష్కారం
... భవానీప్రసాద్ 241

అన్నదాత స్వర్ణోత్సవ ప్రత్యేక సంచికకు మా విజ్ఞప్తిని మన్నించి వ్యాసాలు పంపించిన రచయితలకు, వెనుదన్నుగా నిలిచిన చందాదారులకు, పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

నూతన సంవత్సర, సంక్రాంతి, స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

అన్నదాత

ప్రధాన సంపాదకుడు
రామోజీరావు

కార్యనిర్వాహక సంపాదకుడు
అమిర్నేని హరికృష్ణ

సంపుటి : 51
సంచిక : 1
పేజీలు : 244
జనవరి 2019

రచనలు పంపాల్సిన చిరునామా:
ఎడిటర్, అన్నదాత,
ఈనాడు కాంప్లెక్స్, సోమాజీగూడ,
హైదరాబాదు-500 082.
ఫోన్: 040-23315528 Ext. 410
9959021272
ఫ్యాక్స్: 040-23319698
email: annadata@eenadu.net

విడి సంచిక రూ.20/-
సంవత్సర చందా రూ.200/-

సంవత్సర చందాను
డి.డి లేదా ఎం.ఒ పంపవలసిన చిరునామా:
వసుంధర పబ్లికేషన్స్,
సర్క్యులేషన్ డిపార్ట్‌మెంట్,
ఈనాడు బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్,
రామోజీ ఫిల్మ్‌సిటీ,
రంగారెడ్డి జిల్లా - 501 512
ఫోన్: 040-22232223 Ext. 4941
email: vasupubl@eenadu.net

గమనిక: వ్యవసాయ, అనుబంధ రంగాల్లో శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలు, సూచనలు రైతాంగానికి అందించి, వారిలో అవగాహన, చైతన్యాన్ని పెంపొందించడమే అన్నదాత లక్ష్యం. వ్యాసాల్లోని శాస్త్రీయ సమాచారాన్ని అన్నదాత పత్రిక సంపాదకవర్గ సూచనలుగా భావించరాదు.

Owned, Printed, Published and Edited by Ramoji Rao & Published from Vasundhara Publications, D.No. 6-3-569/3, Eenadu Complex, Somajiguda, Hyderabad-500 082 and Printed at Colorama Printers Private Limited., 15/A/1, S.V.Co.op Industrial Estate, Jeedimetla, Medchal District - 500 055, Telangana, Tel: Hyderabad 23318181 ; Visakhapatnam: 08966-264641; Vijayawada: 2862111; Tirupati: 08585-272151; Anantapuramu: 273444; Karimnagar: 2223216; Rajamahendravaram: 2468991; Suryapet: 221146; Guntur: 2512142; Nellore: 2338734; Srikakulam: 240101; Kurnool: 252813; Cuddapah: 270011; Tadepalligudem: 228881; Warangal: 2559901; khammam: 255661; Nizamabad: 245661; Mahabubnagar: 276376; Ongole: 256777; New Delhi: 23753440; Mumbai: 24982818; Chennai: 28232390; Bengaluru: 25583804.

A

KLVA101M205

గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా
అన్నదాత యాజమాన్యానికి మరియు పాఠకులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు.

విస్తృత పరిధిలో ఉత్పత్తులను
అందించటం మా సంస్థ ప్రత్యేకత.
అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో తయారైన
మా ఉత్పత్తులు, బలమైన నగర నిర్మాణానికి మరియు
దేశ ప్రగతికి చేయూతనందిస్తున్నాయి.

SUDHAKAR
WIRES AND CABLES

SUDHAKAR
PIPES AND FITTINGS

SUDHAKAR
uPVC WINDOWS AND DOORS

Sudhakar Group Of Companies
Suryapet-508213. Suryapet Dist, Telangana.
Ph: +91 9705807556
sales@sudhakarpipes.com | cables@sudhakarind.com
www.sudhakarind.com | www.sudhakarpipes.com

రైతు శ్రేయం ధ్యేయంగా...

సంప్రదాయ సేద్యం నుంచి ఆధునికత దిశగా అడుగులు పడుతున్న రోజుల్లో తెలుగు రైతులకు అండగా సేద్య సమాచార దిక్సూచిగా అన్నదాత మాసపత్రిక అవిర్భావం ఒక మహోజ్వల ఘట్టం. శాస్త్రీయ సాగు విజ్ఞానం ప్రపంచంలో ఏ మూల ఆవిష్కృతమైనా దానిని తెలుగు రైతులకు అందించడం, సాగుదార్లను సముచిత గౌరవ స్థానానికి చేర్చడమే ధ్యేయంగా అన్నదాత అడుగులు వేస్తోంది. తెలుగు రైతుల సేవలో యాభై వసంతాల పాటు చెరగని ముద్రవేసి, దేశంలో స్వర్ణోత్సవ శిఖరాన్ని అందుకున్న, అత్యధిక సర్క్యులేషన్ కలిగిన వ్యవసాయ మాసపత్రికగా నిలవగలిగిందంటే అది రైతు లోకం మాపై ఉంచిన నమ్మకమే. రైతులకు అండగా అన్నదాత అక్షర సేద్యం సాగిస్తున్నా, అండదండ కావాల్సిన ప్రభుత్వాలే కర్షక జనశ్రేయాన్ని విస్మరిస్తున్నాయి. సతత హరిత విప్లవం వెల్లివిరియాల్సిన బాధ్యతల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లజ్జగా తప్పుకుంటున్నాయి. సాగు బాగుకు చేయూతనివ్వాల్సిన నేలల్లో దశాబ్దాలుగా సమస్యల ఏరువాక సాగుతోంది. ఏడుపదుల స్వతంత్ర భారతంలో వ్యవసాయరంగం పురోగమించింది. కానీ దానిపై ఆధారపడిన జనాభాకు ఒంటిపూట తిండే గతైంది. ఆదాయ భద్రత లేకపోగా అన్నమో రామచంద్రా అని అలమటించే రైతు దుస్థితికి దేశాన్ని ఏలిన ప్రభుత్వాలన్నీ జవాబుదారీ. నీరు పోసిన వాడిపేరు చెప్పి నారును విక్రయించుకుంటున్న రాజకీయం ముందు భారతీయ రైతులకు ఓటమి తప్పడం లేదు.

మద్దతు ధరల పేరిట దేశంలో జరుగుతున్న మహామాయాజాలంలో అన్నదాతల వెన్నువిరిచి జాతి ఆహార భద్రతకు ప్రణాళికలు రచించడం క్రూర పరిహాసమే. శ్రమజీవులకు గిట్టుబాటును ఎండమావిని చేస్తున్న పద్ధతి లేనిమద్దతు ధరల విధానంతో కోత ఖర్చులు కూడా రాకుండా రైతులోకం రోడ్డున పడుతోంది. రైతు హితాన్ని, జాతి ఆహారభద్రతను అనుసంధానించి సాగాల్సిన లక్ష్యంలో ఎన్నెన్నో ఆటుపోట్లు. నిధులు చాలక పరిశోధనలు పడకేస్తుంటే.. సంక్షేమం పరిమళించని పథకాలతో రైతు శ్రేయం మట్టిగలుస్తోంది. పండించే సామర్థ్యంలో 20 శాతం చీడపీడలతో, 30 శాతం నిల్వ వసతుల్లేక వేల కోట్ల విలువైన ఆహారధాన్యాలను నష్టపోతున్నాం. ఆహారభద్రతను ప్రశ్నార్థకం చేసుకున్నాం. దీన్ని కనిష్ట స్థాయికి పరిమితం చేసే పరిశోధనలు నెమ్మదించాయి. అన్నదాతల ఆదాయాలు సన్నగిల్లాయి. విస్తరణ వ్యవస్థ నిష్క్రియాపరత్వం డీలర్లకు రెక్కలు తెచ్చింది. రైతుకు ఖర్చులు పెంచింది. శాస్త్రీయ సాగు విజ్ఞానం చేలకు చేర్చడంలో యంత్రాంగం విఫలమైంది. విత్తు నుంచి మార్కెట్ల వరకు దోపిడీకి గేట్లెత్తిన విధానాల ఫలితంగా సాగుదార్లు చేవ కోల్పోయారు. వ్యవసాయం పరిపుష్టికి ప్రణాళికల్ని విస్మరించి సేద్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. అప్పుపుట్టక, ఆశ చావక ఆరుగాలం శ్రమించినా సేద్యంలో దమ్మిడీ రాలక రెండు దశాబ్దాలలో మూడు లక్షల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడే స్థితికి తెచ్చారు. ఇలా దశాబ్దాల దుర్విధానాలకు చెల్లు చెప్పే సహేతుక సంస్కరణలకు పిలుపునిచ్చిన డాక్టర్ స్వామినాధన్ సిఫారసులకు మంగళం పాడేసిన ఘనచరిత్ర పాలకులది.

కుంగిపోతున్న రైతుకు ఊతమిచ్చి రాబడి రెట్టింపు చేసే ఉపాయాలకు ఊపిరిలూది సేద్య సంస్కరణలను స్వాగతించాల్సిన తరుణమిది. వ్యవసాయమే జీవనోపాధిగా మారిన 58 శాతం ప్రజావాహినికి ఆహార, ఆదాయ భద్రత కల్పించాల్సిన సమయమిది. పరిశోధనలను కదం తొక్కించి లాభసాటి సేద్యం సాగించే విధానాలకు రైతు పొలంలో కార్యాచరణను ఉరకలెత్తించాలి. రైతు కలిమి జాతికి బలిమి అన్న ఆదర్శం నాయకుల ప్రకటనల్లో పరిమళిస్తున్నా, కార్యాచరణలో ప్రతిఫలించడం లేదు. స్థిరమైన ఆదాయాల కోసం ఖర్చును మదింపు చేసే ఘనమైన సాగు మెలకువలను రైతు మెదళ్లలో నాటాలి. మార్కెట్ శక్తుల పీచమణిచి వ్యవసాయ నైపుణ్యాన్ని రైతుకు అర్థమయ్యేలా కృషి జరగాలి. అతివృష్టి, అనావృష్టి, చీడపీడలు, మద్దతు ధరలు, మార్కెట్ శక్తుల మోసాలతో నిర్వీర్యమైపోయిన రైతాంగానికి జవసత్వాలు కల్పించేలా సేద్య ప్రణాళికలకు రాష్ట్రాల సాయంతో గట్టిరూపు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర పాలకులదే. రైతులు నష్టపోని రీతిలో దిగుబడులు పెంచే సేద్య ప్రణాళిక రచన, లాభసాటి ఆదాయాన్నిచ్చే పంటల సాగుకు పూనుకోవాలి. ఆ దిశగా పాలకులను కదిలించడంతో పాటు శాస్త్రవేత్తలు, రైతులకు మధ్య వారధిగా వ్యవసాయ అనుబంధరంగాలపై ఆధారపడిన ప్రతి ఒక్కరికీ ఉపకరించే సమాచారంతో అన్నదాత రైతు శ్రేయం కోసం నిరంతర యజ్ఞం చేస్తుంది. ఈ స్వర్ణోత్సవ వేళ గత యాభై ఏళ్లుగా వెన్నుదన్నుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలుపుతూ రైతుశ్రేయం ధ్యేయంగా సాగుదార్ల సేవలో అన్నదాత పునరంకితమవుతోంది.

నా ఓటు
సంవత్సరాల తరబడి మన్నిక గల
కిర్లోస్కర్ పంపుకే...
కిర్లోస్కర్ సబ్ మెర్సిబుల్ మరియు మోనోబ్లాక్ పంపులు
Kirloskar
Enriching Lives
ORIGINAL KIRLOSKAR PUMP
Est. 1888
MORE STARS MORE SAVING
ENERGY SAVINGS GUIDE
KS6
KS3
KS4
JVS
KDS
JOS
CMS-140
JALRAAJ Ultra
పంప్‌ల ప్రత్యేకతలు
• విస్తృత ఓల్టేజ్ హెచ్చుతగ్గుల కోసం పంప్ సెట్‌లు రూపొందించబడ్డాయి.
• తుప్పును నిరోధించేందుకు కాస్ట్ ఐరన్ భాగాలపై యాంటీ-కరోజివ్ కోటింగ్.
• మోటారు కాలిపోవడాన్ని నిరోధించేందుకు విస్తృత ఓల్టేజ్ హెచ్చుతగ్గులను తట్టుకోగలవు.
• మోటారు ఐపి-44/55/68 కోసం రూపొందించబడింది. పరిమితంగా దుమ్ము మరియు తక్కువ ప్రెషర్ వాటర్ జెట్స్ నుంచి రక్షించబడింది.
YEARS
1888 - 2018
of Engineering Excellence
ఇతర వివరములకు సంప్రదించండి
ఆంధ్రప్రదేశ్(RM) - 7799925577
కృష్ణా / తూ.గోదావరి / ప.గోదావరి / విశాఖపట్నం / విజయనగరం / శ్రీకాకుళం - 8897600063
గుంటూర్/ ప్రకాశం / నెల్లూర్ / కర్నూల్ – 9032389748
చిత్తూర్ / అనంతపూర్ / కడప - 9704222100
తెలంగాణా (RM) – 8008888306
హైదరాబాద్/రంగారెడ్డి/మెదక్/మహబూబ్ నగర్-8978882014
కరీంనగర్ / నిజామాబాద్/ ఆదిలాబాద్ - 9966929929
ఖమ్మం/వరంగల్/ నల్గొండ – 8179351077
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
కిర్లోస్కర్ గ్రూప్ కంపెని
www.kirloskarpumps.com
Toll-Free No. 1800 103 4443

అన్నదాత సుఖీభవ
ఆర్థికంగా జయీభవ

సురఫలుడు అనే మహనీయుడు 'వృక్ష ఆయుర్వేదం' అనే గ్రంథాన్ని వెలువరించారు. వరాహమిహిరుడు రాసిన 'బృహత్సంహిత' వ్యవసాయ విజ్ఞానాన్ని సంపూర్ణంగా తెలియజేసింది. కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక సలహాలు, సూచనలను ఈ గ్రంథం అందించింది. పరాశరుడు రూపొందించిన 'కృషిపరాంశం' కూడా వ్యవసాయానికి సంబంధించిన విశ్వకోశం (ఎన్సైక్లోపీడియా)గా చెప్పుకోవాలి. ఎలాంటి పంట పండించాలి? ఏ విధమైన భూమిని ఎంచుకోవాలి? ఏ తరహా జాగ్రత్తలు పాటించాలి? జనాభాకు, పంటకు మధ్య దామాషా ఎలా ఉండాలి? పంటలకు అనుకూల పరిస్థితులను కల్పించుకునే మార్గాలేవి లాంటి ఎన్నో విషయాలను ఈ గ్రంథంలో చర్చించారు. గ్రంథాలు మాత్రమే కాదు, సింధు నాగరికత కాలంలో ప్రతి నగరంలో ధాన్యాగారాలు ఉండేవి. పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేది. కౌటిల్యుని అర్థశాస్త్రం ప్రకారం వర్షపాతం కొలిచే విధానాలు ఉండేవి. రాజాస్థానాల్లో వ్యవసాయదారులకు సలహాలు, సూచనలు, కొత్త విధానాల పట్ల శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక అధికారి ఉండేవారు. వీటితో పాటు మన సంప్రదాయాల్లో వర్షం కోసం జరుపుకునే ప్రత్యేకమైన వ్రతాలు కూడా ఉండేవి. ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశ వ్యవసాయం మీద ఓ ఉద్గ్రంథమే రాయవచ్చు. అంటే మన సంస్కృతి, సంప్రదాయం, వారసత్వం, శాస్త్రీయ విజ్ఞానం ఇలా ప్రతి అంశంలోనూ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ వచ్చాం.

సాగుకు దూరమైన విజ్ఞానం

బ్రిటీష్ పాలనలో పరిస్థితులు మారాయి. చదువు లేనివారు మాత్రమే వ్యవసాయం చేస్తారనే ఓ ముద్ర పడిపోయింది. స్వాతంత్ర్యం తర్వాత కూడా ఈ పరిస్థితి ఇలానే కొనసాగింది. ఫలితంగా వ్యవసాయానికి విజ్ఞానం దూరమైంది. ఆ తర్వాత వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్నో ప్రయోగాలు జరిగినా, వాటిలో ఎక్కువభాగం విదేశాల నుంచి అరువు తెచ్చుకున్నవి కావడం వల్ల అవి మన వ్యవసాయరంగానికి సరిపడక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఒకప్పుడు ఆహారధాన్యాల కరవు ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం మిగులును సాధించుకోగలిగాం. ఈ క్రమంలో ప్రభుత్వాలు వ్యవసాయదారుల కోసం ప్రకటించిన పథకాలు కావచ్చు, చేపట్టిన కార్యక్రమాలు కావచ్చు, వాటిని రైతులు ఎంత వరకు వినియోగించుకున్నారు, ఎందువల్ల వినియోగించుకోలేకపోయారు అనేవి సమాధానం తెలిసిన ప్రశ్నలే. పరిశోధనల ఫలితాలు వ్యవసాయదారుల దాకా చేరడం, వాటిని వారు అర్థం చేసుకునే తీరుమీద వ్యవసాయం భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

భారతీయుల దృష్టిలో వ్యవసాయం అంటే సిరులు మాత్రమే కాదు సంస్కృతి కూడా. పరాయి పాలనలో ఎదుర్కొన్న ఇబ్బందుల కారణంగా చాలామంది వ్యవసాయదారులు నిరక్షరాస్యులుగా మిగిలిపోవడం బాధకరమైన విషయం. ప్రాచీన భారతదేశంలో ఈ పరిస్థితి లేదు. వ్యవసాయం ఎంతగా అభివృద్ధి చెందిందంటే అగ్ని, వాయు పురాణాల్లో వ్యవసాయ ప్రస్తావన ఉంది. వేద విజ్ఞానంలో కృత్రిమ వర్షాల ప్రస్తావన ఉంది.

రైతులకు అర్థమయ్యే భాషలో

రైతులకు అందించాలనుకున్న సమాచారాన్ని వారి భాషలోనే, వారికి అర్థమయ్యే విధంగా చేర వేయాలి. దేశంలో చాలామంది రైతులకు మాతృ భాష మాత్రమే తెలుసు. చదువుకునే స్థితిలో ఉన్న వారు కూడా చాలా తక్కువ. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం తరఫున వారికి అర్థమయ్యే భాషలో చేరవేయాలి. ఇందుకోసం సమాచార మాధ్యమాన్ని వీలైనంత మేర సులభతరం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలి. శాస్త్రవేత్తలు ఇంగ్లీషులో ప్రచురించిన పరిశోధన పుస్తకాలను వారు చదవడం, ఆచరించడం చాలా కష్టం. దీంతోపాటు రైతులకు వీడియోల రూపంలో వ్యవసాయ సమాచారాన్ని అర్థమయ్యే విధంగా రూపొందించి అందిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విషయంలో 'అన్నదాత' మాసపత్రిక చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అన్నదాత పత్రిక నా అభిమాన వ్యవసాయ పత్రిక. 50 సంవత్సరాలుగా తెలుగు భాషలో రైతుల కోసం అన్నదాత అందిస్తున్న సమాచారం ఎంతో ఉపయుక్తంగా ఉంటోంది. దీన్ని వినియోగించుకుని ఎంతోమంది రైతులు అభివృద్ధి పథంలో ముందుకు సాగారు. శ్రీ రామోజీరావుగారు అన్నదాత మాసపత్రిక ద్వారా రైతుల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయం. రైతుల కోసం ప్రారంభించిన ఈ మాసపత్రిక 50 ఏళ్ళు పూర్తిచేసుకున్న శుభసందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. వారి సమయంలో కొంతభాగాన్ని ఎప్పుడూ రైతుల కోసం కేటాయిస్తూ ఈటీవీ ద్వారా అన్నదాత, ఈటీవీ వార్తా ఛానల్ ద్వారా జైకిసాన్ ధారావాహికలను నిర్వహిస్తూ రైతులకు సరైన సమాచారాన్ని, సరైన విధంగా అందించేందుకు చక్కగా కృషి చేస్తున్నారు. అన్ని వార్తా మాధ్యమాలు ఇదేవిధంగా ముందుకు సాగితే బావుంటుందని నా అభిప్రాయం. దేశ జనాభాలో 54 శాతం మంది నేటికి వ్యవసాయం దాని అనుబంధ వృత్తుల మీద ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో పత్రికలు రైతుల కోసం కనీసం ఒక్క పేజీని కేటాయించడం, ఛానళ్ళు ఓ అరగంట సమయాన్ని కేటాయించడం లాంటి వాటి ద్వారా రైతులకు మరింత ప్రయోజనాన్ని చేకూర్చిన వాళ్లమవుతాం.

రైతు కూడా మారాలి

ఇదే సమయంలో రైతుల ఆలోచనా ధోరణిలో కూడా కొంత మార్పును ఆశిస్తున్నాను. రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లే... రైతులు కూడా ఖర్చులను తగ్గించుకునే పద్ధతులు అవలంబిస్తే ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవడం ఏమంత సాధ్యం కాని విషయం కాదు. ఎరువులు, పురుగుమందుల వాడకంతో పాటు నీరు, విద్యుత్తు లాంటి విలువైన వనరుల వినియోగంలో విచక్షణ పాటించాలి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాల్సిన అవసరముంది. ఒకప్పుడు భారతీయ సంప్రదాయ వ్యవసాయం మొత్తం ఇదే పద్ధతిలో నడిచింది. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చులను అదుపు చేసుకుని, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి ఆస్కారం ఉంటుంది. పురుగుమందుల దుష్ప్రభావం నుంచి వినియోగదారుల్ని కాపాడవచ్చు. పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం అంటే ఉత్పాదన ఖర్చు లేకుండా ఉండటం. ఈ పద్ధతిలో ఏ వస్తువును బయట నుంచి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. ఎరువులతోనూ పనిలేదు. సాధారణంగా పంటలు భూమి నుంచి 2 శాతం వరకు పోషకాలను పొందితే, మిగిలిన 98 శాతం గాలి, నీరు నుంచే పొందుతాయి. అంటే భూమి నుంచి అదనపు పోషకాలు అందించడానికి భారీ వ్యయం చేయాల్సిన అవసరం లేదు. సేంద్రియ ఎరువులను రైతే తయారు చేసుకోవచ్చు. చీడపీడల్ని వదలించుకోవడానికి రసాయనాలకు బదులు ఆవు మూత్రం, పేడతో మనమే తయారుచేసుకున్న క్రిమి వినాశకాలను వాడవచ్చు.

అనుబంధరంగాల మీద దృష్టిపెట్టాలి

రైతులు పూర్తిగా వ్యవసాయం మీదే కాకుండా అనుబంధ రంగాలమీద కూడా దృష్టి పెట్టాలి. పశుపోషణ, పాడిపరిశ్రమ, గొర్రెలు, మేకలు, కోళ్ళు, చేపలు, రొయ్యల పెంపకం మీద దృష్టి పెట్టాలి. ఇప్పటివరకూ వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకున్న రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారే తప్ప, అనుబంధ రంగాలమీద దృష్టిపెట్టిన వారెవ్వరూ ఇబ్బందులు ఎదుర్కోలేదు. ఎందుకంటే వ్యవసాయంతో పాటు దానికి దగ్గరగా మరింత ఎక్కువ సమయాన్ని, శ్రమను వెచ్చించాల్సిన అవసరం లేకుండా ఆదాయాన్ని పొందే అవకాశముంది. శ్రమను తగ్గించే విధానాలను వినియోగించుకోగలిగితే, రైతు స్వావలంబన త్వరితగతిన సాధ్యమవుతుంది.

నిల్వ వసతులు పెరగాలి

ఒకప్పుడు ఆహారధాన్యాల కొరతను ఎదుర్కొన్న దేశం మిగులును సాధించే స్థాయికి ఎదగడం ఆనందంగానే ఉన్నా, మిగులును జాగ్రత్త చేసే విషయంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. కూరగాయల్లాంటి పచ్చి పంటలు మాత్రమే కాదు, కొన్ని సమయాల్లో ధాన్యాన్ని కూడా సమర్థంగా

యువత సాగులోకి రావాలి

వ్యవసాయంలోకి యువతరం రావాలన్నదే నా ఆకాంక్ష. ఎందుకంటే వారిలో ఉండే నిజాయితీ, కష్టపడే తత్వానికి వ్యవసాయరంగం మంచి లాభాలను అందించే అవకాశం ఉంది. దాంతో పాటు సాంకేతికతను యువకులు త్వరితగతిన అందిపుచ్చుకోగలరు. నిజాయితీగా కష్టపడే యువతకు ఇదో మంచి అవకాశం. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టిపెట్టడం ద్వారా వ్యవ

సాయ రంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చు. చదువుకున్న వారు వ్యవసాయాన్ని చేపట్టడం నామోషీగా భావిస్తుంటారు. చదువుకున్న వారు ఈ రంగంలోకి రాకపోవడం వల్లే భారతదేశ వ్యవసాయరంగం చాలా నష్టపోయిందని నేను భావిస్తూ ఉంటాను. ఈ మధ్యే మనం పత్రికల్లో చూస్తున్నాం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలిపెట్టి వ్యవసాయంలో అభివృద్ధి సాధించారని, విదేశాల నుంచి వచ్చి సొంత గ్రామంలో రాజనాలు పండిస్తున్నారని చదువుతుండడం ఎంతో ఆనందంగా ఉంది. యువత వ్యవసాయంలోకి వస్తే ఇలాంటి మరెన్నో అద్భుతాలను మనం చూడగలుగుతాం. యువతరం చొరవ తీసుకుంటే వ్యవసాయరంగాన్ని ఓ పరిశ్రమగా మార్చవచ్చు. పండించడం, దగ్గరలోని పట్టణాలకు చేరవేయడం ద్వారా ఏకకాలంలో రైతులకు ఆదాయం, వినియోగదారులకు ఆరోగ్యం లభిస్తాయి. ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, ప్రభుత్వం యువతకు అందిస్తున్న పెట్టుబడి మార్గాల ద్వారా ఈ విధానంలో ఆలోచిస్తే మంచి ప్రయోజనాలు దక్కుతాయి. చదువుకున్న గ్రామీణ యువత ఇలాంటి వాటి మీద దృష్టి పెట్టడం ద్వారా అన్నదాతలు ఆర్థికంగా విజయం సాధించే రోజులు ఎంతో దూరంలో లేవు.

జాగ్రత్త చేయలేకున్నాం. ఎక్కడో పట్టణాలకు దగ్గరగా ఉండే గిడ్డంగులకు, శీతల గిడ్డంగులకు తరలించే శక్తి రైతుల దగ్గర ఉండటం లేదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. శీతల గిడ్డంగులే కాకుండా, శీతల రవాణా వాహనాలను కూడా ఏర్పాటుచేసే ప్రయత్నం చేయాలి. గ్రామాల్లో ఇలాంటి వాటి ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని అందించాలి. 'గ్రామీణ్‌భండార్ యోజన' ద్వారా ఇలా రైతులు దాచిన పంటమీద బ్యాంకు రుణం పొందే సౌకర్యం కూడా ఉంది. ఈ మార్గంలో రైతులు నష్టపోవాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వాటి పట్ల రైతుల్లో అవగాహన పెంచేందుకు కృషిచేయాలి.

పరిశోధనలు పంట పొలాలకు చేరాలి

ఈ మధ్యకాలంలో పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది. 2020 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. ఇందులో భాగంగానే నరేంద్రమోదీ ప్రభుత్వం గిట్టుబాటు ధర పెంచి, రైతులకు బాసటగా నిలిచింది. నేను ఉపరాష్ట్రపతి అయ్యాక రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఒక రైతుబిడ్డగా అది నా బాధ్యతగా గుర్తెరిగి, ఓ ప్రధాన కార్యక్రమంగా ముందుకు తీసుకుపోతున్నాను. నేను ప్రధానంగా ఎంచుకున్న కార్యాక్రమాల్లో రైతుల్ని కలవడం, శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితాలను రైతుల వరకూ చేరవేయడం. పరిశోధనా ఫలాలు ప్రయోగశాలల నుంచి పంట పొలాల వరకూ చేరినప్పుడే రైతుల సమగ్ర అభివృద్ధి

జరుగుతుందని నా వ్యక్తిగత అభిప్రాయం. 'లాభసాటి వ్యవసాయం కోసం చేపట్టాల్సిన చర్యలు-ఆచరించాల్సిన విధానాలు' అనే అంశం మీద దేశవ్యాప్తంగా అనేక సంప్రదింపులు జరుపుతున్నాను. స్వయంగా చొరవ తీసుకుని ఇప్పటికే పుణె, చెన్నైలో రెండు జాతీయ సదస్సులు నిర్వహించే ఏర్పాటు చేశాను. ఈ సమావేశాల్లో శాస్త్రవేత్తలందరినీ ఒకే వేదిక మీదకు తీసుకురావడంతో పాటు, వివిధ నేలల రకాలను బట్టి వ్యవసాయంలో జరగాల్సిన మార్పులేమిటో చర్చించాం. నా ఉద్దేశం ఒక్కటే... రైతులకు అర్థమయ్యే రీతిలో శాస్త్రవేత్తలు తమ పరిశోధనల సారాంశాన్ని అందించాలి. వాటి పనితీరును క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలి. అప్పుడే వ్యవసాయ పరిశోధనలకు అర్థం, పరిశోధనల వల్ల రైతులకు లాభం ఉంటుంది.

పంటమార్పిడి తప్పనిసరి

రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానంగా పంటమార్పిడి మీద దృష్టిపెట్టేలా రైతుల్ని ప్రోత్సహించాలి. అదే విధంగా ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలకు చేయూతనివ్వాలి. టొమాటో నుంచి కెచప్‌లు, బంగాళాదుంప నుంచి చిప్స్ తయారుచేసే పరిశ్రమలకు చేయూతనిచ్చి, వాటిని ఇక్కడే తయారుచేసేలా ప్రోత్సహించడం ద్వారా మంచి ప్రయోజనాలు ఉంటాయి. అలాగే పండ్లనుంచి రసాలు తయారుచేసే అంకుర పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దీని ద్వారా ప్రజలకు చక్కని ఆరోగ్యంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కొత్తవంగడాలు, అధిక దిగుబడి మీద పరిశోధనలు పెరగాలి. తృణధాన్యాలు, పప్పుధాన్యాల మీద ప్రభుత్వం దృష్టిపెడుతూనే ఉంది. ఇది మరింత పెరగాలి.

ఒకప్పుడు రాగి, జొన్న, సజ్జ, ఆరిగలు, అలసందలు లాంటివి విరివిరిగా తినేవారం. ఇప్పుడు ఎక్కువగా బియ్యం మాత్రమే తినడం వల్ల అటు ప్రజల ఆరోగ్యానికి, ఇటు రైతుల ఆర్థిక పరిస్థితికి మంచిది కాదు. పెసర వడలు, అలసంద వడలు, అలసంద పప్పు, రాగిసంగటి లాంటి వంటకాలను ప్రాచుర్యంలోకి తీసుకురావాలి. ఇప్పుడిప్పుడే రాగిసంగటి లాంటి వాటిపట్ల ఆసక్తి మంచి పరిణామం.

రైతుకు రుణసౌకర్యం పెంచాలి

సకాలంలో రైతులకు సరసమైన వడ్డీలకు రుణాలు అందించే ప్రయత్నాలు చాలా అవసరం. రూ.11 లక్షల కోట్లు కేంద్రం దీనికి కేటాయింపు చేసింది. ఇది మరింత పెరగాలి. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం 40శాతం మంది రైతులకు మాత్రమే ప్రభుత్వ రుణాలు అందుతున్నాయి. మిగిలిన వారంతా వడ్డీకి అప్పులు తీసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రుణాలు ఇచ్చే ప్రక్రియను మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉంది. ఏదేమైన ప్రభుత్వం కొంతకాలం రైతుల పట్ల పక్షపాతం చూపక తప్పదు. అన్ని అంశాల్లో రైతులకు, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను చట్టపరంగా అందించాలి. ప్రొటీన్ లోపం, పోషకాహారలోపం లాంటి కొత్తసవాళ్లు పెరిగాయి. ఇదే సమయంలో వ్యవసాయదారులు వ్యవసాయాన్ని వీడాలని ఆలోచించడం రానున్న ప్రమాదాన్ని సూచిస్తోంది. వ్యవసాయాన్ని లాభసాటి చేయాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాలు, కృషివిజ్ఞాన కేంద్రాల మధ్య దైనందిన సంబంధాలు నెలకొల్పాలి. ఈ మధ్యకాలంలో వ్యవసాయంలో గ్రాడ్యుయేషన్ పట్ల యువత ఆసక్తి చూపుతోంది. వారిలో బాలికల సంఖ్య అధికంగా ఉండటం మంచి పరిణామం. దీన్ని మరింత ప్రోత్సహించాలి. అదే సమయంలో వ్యవసాయ డిగ్రీ చేసే విద్యార్థులు 6 నెలల పాటు క్షేత్ర స్థాయిలో పనిచేయాలనే నిబంధన ఉండాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా, ఆకర్షణీయంగా మార్చాలంటే కేవలం నినాదాలు చాలవు. చిత్తశుద్ధితో వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలి. పార్లమెంట్, పార్టీలు, ప్రణాళికా సంఘాలు, నీతి ఆయోగ్, పత్రికలు, ప్రసార మాధ్యమాలు అన్నీ వ్యవసాయం మీద కొంతకాలం ప్రత్యేక దృష్టి పెట్టాలి...

ముప్పవరపు వెంకయ్యనాయుడు
భారత ఉపరాష్ట్రపతి

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ప్రకృతి వ్యవసాయంలో ఇప్పుడు వాడుతున్న దానితో పోలిస్తే 10 శాతం విద్యుత్, 10 శాతం నీటి వాడకం సరిపోతుంది. ఫలితంగా పెట్టుబడి బాగా తగ్గుతుంది. ఇంత పెట్టుబడి తగ్గిందంటే రైతు లాభం పెరిగినట్లే. ఈ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల మీద కూడా ఉంది. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మాత్రమే కాదు. వ్యవసాయ ఉపకరణాలు, ఎరువులు లాంటివి సరసమైన ధరల్లో లభించే ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చవచ్చు. హిమాచల్ ప్రదేశ్ రైతులు ఇప్పటికే ఈ తరహా సాగుతో ముందుకు వెళుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇప్పుడిప్పుడే ఈ పద్ధతి ఊపందుకుంటోంది. ఈ విషయంలో మరింత పరిశోధన జరగాల్సి ఉంది. శాస్త్రీయ పరిశోధనతోపాటు, ఆచరణాత్మక అనుభవాల ద్వారా దీన్ని దేశవ్యాప్తంగా విస్తృతం చేయాల్సిన అవసరముంది.



TIRUMALA

A/C Hostel Day Scholar

E.M. హైస్కూల్ | జూనియర్ కాలేజ్ | IIT & MEDICAL అకాడమి

» రాజమహేంద్రవరం ✆ : 888 614 7777, 888 664 2298

» విశాఖపట్నం ✆ : 9133332 103, 104, 105

» భీమవరం ✆ : 9133332 101, 102

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...

రాష్ట్రంలో మరే విద్యాసంస్థకు సాధ్యంకాని 2018 ఫలితాలు

2018 IIT, NIT, IIIT, BITS లలో **238** SEATS

2018 MEDICAL - NEET లలో **101** SEATS

Jr. INTER లో 10/10 CGPA సాధించిన వారు **1129** మందికి

51% విద్యార్థులకు

10వ తరగతిలో 10/10 GPA సాధించిన వారు **286** మందికి

ప్రతి ముగ్గురిలో ఇద్దరికి 10 GPA

Sr. INTER MPC లో STATE 1st MARK 992/1000

Sr. INTER BiPC లో STATE 2nd MARK 989/1000

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రతిభా అవార్డులు సాధించిన మా చిన్నారులు 11 మంది

AP POLYCET - 2018

STATE 1st RANK | STATE 1st RANK | STATE 4th RANK | STATE 8th RANK

KALYANI ADS

సాంకేతికత రైతుకు చేరడమే కీలకం

ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త **డా.ఎం.ఎస్. స్వామినాధన్‌తో** ప్రత్యేక ఇంటర్వ్యూ

మనదగ్గర అత్యాధునిక సాంకేతికత ఉన్నప్పటికీ దానిని రైతుకు చేరవేయలేకపోవడం వల్లనే వారికి ఆదాయ భద్రత కల్పించలేక పోతున్నాం. పంటల సాగులో ఉత్పాదకతను పెంచేలా పరిశోధనల్లో మార్పులు చోటుచేసుకోవాలి. అందుకు శాస్త్రవేత్తల దృక్కోణంలో మార్పు రావాలి. విలువ జోడింపు అవకాశాల గురించి అవగాహన పెంచగలిగితే రైతులు ఆదాయం రెట్టింపయ్యే అవకాశం ఉంటుంది. సుస్థిర వ్యవసాయ విధానాలతో ఆకలి రహిత ప్రపంచాన్ని సాధించే వరకు నిరంతర కృషి జరగాలి అంటున్నారు ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాధన్. స్వర్ణోత్సవం సందర్భంగా 'అన్నదాత'కు ఆయన అందించిన ప్రత్యేక ఇంటర్వ్యూ రైతుల కోసం...

ప్రశ్న: హరిత విప్లవం పంటల సాగులో ఎంతో పురోగతిని తెచ్చినమాట నిజమే అయినప్పటికీ, ప్రతికూల ప్రభావాలు, ఇతరత్రా వెల్లువెత్తిన విమర్శల గురించి మీరేమంటారు?

జ: ఆధునిక సాగుపద్ధతుల అభివృద్ధితో ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయం రూపురేఖలు మారిపోయాయి. అధిక దిగుబడి సాధించి ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అప్పట్లో అందరూ ఈ నూతన పంథాకు మళ్లారు. గోధుమతో మొదలైన ఆధునిక సాగు పద్ధతులు క్రమేపి ఇతర పంటలకు విస్తరించాయి. దీనినే విలియం గాడ్ హరిత విప్లవం అని పిలిచాడు. కానీ 1960లలో నేను, నార్మన్ బోర్లాగ్ వంటివారు చేపట్టిన కృషిని పర్యావరణవాదులు విమర్శించడం మొదలుపెట్టారు. మేము అధికస్థాయిలో పురుగుమందుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నామని వారు ఆరోపణలు చేశారు. అరవైల తొలినాళ్లలోనే రాచెల్ కార్సన్ పుస్తకం 'ది సైలెంట్ స్ప్రింగ్' వెలువడింది. వాణిజ్య కంపెనీల ప్రయోజనాల కోసమే హరిత విప్లవాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. నూతన వ్యవసాయ సాంకేతిక విధానం పర్యావరణానికి హాని చేస్తుందని పర్యావరణ వాదులు హెచ్చరించారు. అధిక దిగుబడి కోసం పెట్టుబడులు ఎక్కువ పెట్టాల్సి ఉంటుంది కనుక డబ్బులేనివారు నూతన సాంకేతిక విధానం వల్ల లబ్ధి పొందలేరని ఆర్థికవేత్తలు తీర్మానించారు. హరిత విప్లవం వల్ల చిన్నరైతులు మరింత నిరుపేదలవుతారని, పెద్దరైతులు మరింత ధనవంతులవుతారని వారు పేర్కొన్నారు. నూతన సాంకేతికతకు వనరులు అవసరమనేది వాస్తవం. అందుకే మేము అప్పటి వ్యవసాయ మంత్రి సి.సుబ్రమణ్యం చిన్న, మధ్యతరగతి రైతులు, భూమిలేని రైతు కూలీల కోసం అండగా ఏదైనా కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించాం. చిన్న రైతులకు స్వల్ప వడ్డీకి రుణసదుపాయం అందించేందుకు భారీస్థాయిలో కార్యక్రమాన్ని చేపట్టాం.

ప్ర. సేంద్రియ సేద్యానికి నేడు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. సేంద్రియ సేద్యంతో ఆహార భద్రత సాధ్యపడుతుందా ?

జ: సేంద్రియ సేద్యం ఇప్పటిది కాదు. పదివేల ఏళ్ల నుంచే ఉంది. సేంద్రియ సేద్యాన్ని మాత్రమే అనుసరిస్తే ఆహార భద్రత ప్రమాదంలో పడుతుంది. పెరిగిన జనాభాకు తగ్గ ఆహారం అందించాలంటే కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. ఈ రెండింటిలోనూ ప్రస్తుత పరిస్థితులకు సరిపడ మేలైన అంశాలను స్వీకరించాలి. సేంద్రియ సేద్యం, అత్యాధునిక వ్యవసాయ విధానాల కలబోతగా సుస్థిర సేద్య విధానాలను పాటించడం మంచిది. మెరుగైన ఆదాయాలు రావాలంటే నేలలకు అనుగుణంగా పంటల సరళిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరముంది.

ప్రశ్న: ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం పురోగతి సాధించిందనే వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. అయినా విశ్వవ్యాప్తంగా ఇంకా ఆకలి కేకలు ఆగడం లేదెందుకు?

జ: హరిత విప్లవం వల్ల భారత్‌తో పాటుగా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ దిగుబడి పెరిగింది. కానీ దురదృష్టవశాత్తూ ఇంకా ఆకలి బాధకు గురయ్యే ప్రజలున్నారు. రెండో ప్రపంచయుద్ధం కాలంలో ప్రతి ఆరుగురిలో ఒకరు ఆకలితో అలమటించేవారు. నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఆకలి బాధకు గురవుతున్నారు. ఎంతోకొంత ప్రగతి సాధించాం. కానీ ఆ ప్రగతి ఎగుడుదిగుడుగా ఉంది. ప్రపంచ ఆహార సంపద పెరిగినప్పటికీ పేదలకు ఆహారం అందుబాటులోకి రావడం విషయంలో పరిస్థితి ఇంకా మెరుగుపడలేదు. ప్రపంచ పేదల్లో నాలుగింట మూడోవంతు భూమిమీద ఆధారపడినవారే లేదా వ్యవసాయానికి దగ్గరగా ఉన్నవారే. ఈరోజు మనం ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యల్లో ఇదొకటి. సుస్థిర వ్యవసాయం ద్వారా నేడు అధిక దిగుబడి సాధించగలిగినా ఇంకా చాలామంది ఆకలి తీర్చలేకపోతున్నాం. దీనినే మనం ఆకలి చిక్కుముడి అంటున్నాం. ఈ సమస్య పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి ఆహార భద్రతా కమిటీ (సీఎఫ్ఎస్) ఓ ముఖ్యమైన ముందడుగు అనే చెప్పాలి. ఎందుకంటే అది పౌర సంఘాలను, ప్రైవేటురంగాన్ని, ప్రభుత్వాలను మేధావులను ఒక చోటుకి చేర్చింది. వీరందరి భాగస్వామ్యానికి అది ఒక వేదికను కల్పించింది. అయితే సీఎఫ్ఎస్ అనేది డబ్ల్యూటీవో తరహాలో నిబంధనలు రూపొందించే సంస్థ కాదు. అది కేవలం సిఫారసులు చేస్తుంది. దాని సిఫారసులను, తీర్మానాలను ప్రభుత్వాలు పరిశీలించే ఆస్కారముంటుంది. ఎందుకంటే ప్రభుత్వాలు కూడా ఆ వేదికలో భాగమే. మొత్తం మీద సీఎఫ్ఎస్ ప్రజా విధానాలను పరోక్ష రీతిలో ప్రభావితం చేస్తాయి. దీనిలో భాగంగానే నా నేతృత్వంలో ఆహారభద్రత పోషకాహారంపై ఏర్పాటైన ఉన్నతస్థాయి నిపుణుల

కమిటీ సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారాలు అన్వేషించేందుకు కృషి జరిపింది.

ఇక దీనికి సంబంధించి నేను రెండు విషయాలు మొదటే చెప్పాను. ఇది డిమాండ్‌ను బట్టి పనిచేస్తుంది. ప్రభుత్వాలు, పౌర సమాజం, ప్రైవేటురంగం సమస్యలను గుర్తించి మమ్మల్ని నివేదికలు కోరుతాయి. ఎందుకంటే ఈ కమిటీని నివేదికలు వండివార్చే మరో అకడమిక్ సంస్థగా నేను మార్చదల్చుకోలేదు. అందుకే నా హయాంలో రూపొందిన ఆరు నివేదికలు, తయారీలో ఉన్న మరో రెండు నివేదికలు సభ్య సంస్థలు కోరినవే. రెండోది, అంతిమ ఫలితం ఎంత ముఖ్యమో నివేదిక రూపకల్పన విధానం కూడా అంతే ముఖ్యమైనదని నా అభిప్రాయం. అందుకే విస్తృతస్థాయి సంప్రదింపుల విధానం అనుసరించాం. మొత్తమంతటినీ వెబ్‌సైటులో ఉంచాం. మా పనితీరుపై కూడా పూర్తి పారదర్శకతతో కూడిన పత్రాన్ని రూపొందించి అందరికీ అందుబాటులో ఉంచాం.

ప్రశ్న: వ్యవసాయం నుంచి వైదొలిగే వారి శాతం అంతకంతకూ అధికమవుతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారాన్ని పండించడం కష్టమై ఆహారభద్రతపై భయాలను పెంచుతోంది కదా..?

జ: జనాభా అనేది నిజంగా ఓ పెద్ద సమస్య. ప్రజలు కేవలం ఆహారంతోనే బతకలేరు. దేశంలో యువజనుల శాతం భారీగా ఉంది. 60 శాతం పైగా జనాభా 35 ఏళ్ల వయస్సు లోపు వారే. వారికి ఉద్యోగాలు, ఇళ్లు కావాలి. పర్యావరణం ఇంతటి జనాభాను ఎలా ఆదుకోగలుగుతుందన్న కోణంలో ఆలోచించాలి. పరిశ్రమలు ఎక్కువగా ఉపాధి రహిత ఎదుగుదలను సాధిస్తాయి. కాగా వ్యవసాయం ఉపాధి సహిత ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది.

ప్ర: ఇతర రంగాలతో పోలిస్తే వ్యవసాయం మీద ఆధారపడినవారు ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే ఏం చేయాలి?

జ: పంట దిగుబడిలోని ప్రతిభాగం నుంచి మరిన్ని విలువ జోడింపు కార్యకలాపాలు ఎలా చేపట్టగలం అనేది ముఖ్యం. సుస్థిర పద్ధతులను వేగవంతం చేయడానికి మనం సేంద్రియ ఎరువులు, సేంద్రియ పురుగుమందులు, వర్మికల్చర్ వంటివి ప్రోత్సహించాల్సి ఉంది. సుస్థిర వ్యవసాయానికి అనుగుణమైన రీతిలో నీటి ఉత్పత్తి చేపట్టే అంశాన్ని పరిశీలించాలి. చిన్నతరహా రైతులకు ఉపకరించే సమాచార, జీవసాంకేతికత అభివృద్ధికి ఎక్కువ పెట్టుబడులను కేటాయించాలి. ఉపాధి సహిత ఎదుగుదలను ప్రోత్సహించాలంటే వ్యవసాయంతో పాటుగా అనుబంధ విలువ వృద్ధిశృంఖలాలపై దృష్టి సారించాలి. అందుకు సాంకేతికత, జీవసాంకేతికత పరిశ్రమల సహకారం తీసుకోవాలి. వరి పంట నుంచి బియ్యమే కాదు, వరిగడ్డి, ఊక, తవుడు, ఆహారపదార్థాల వంటి విలువ జోడింపు ఉత్పత్తుల తయారీని విస్తృతంగా చేపట్టవచ్చని ఆలోచించాలి. కేవలం పంట మాత్రమే పండిస్తామంటే ఒడిదుడుకులు తప్పవు. ఉత్పత్తులకు విలువ చేర్చే దిశగా మనం ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నాం. అది మరింత విస్తృతమైతే రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

ప్ర: ఇలా ఆదాయం పెంపొందించే మెలకువల గురించి ఎందుకని రైతులకు తెలియజేయలేకపోతున్నాం. ఈ దిశగా ఎలాంటి మార్పులు రావాలంటారు..?

జ: ఆహార సాంకేతికత నేడు ఎంతో అభివృద్ధి చెందింది. దీన్ని రైతు స్థాయికి తీసుకువెళ్లే విస్తరణ వ్యవస్థ బలీయంగా ఉండాలి. ఆ సాంకేతికతను రైతులకు చేరవేయడం ముఖ్యం. ఉత్పాదకాల సమర్థతను పెంచే పరిశోధనలు అవసరం. ఖర్చులు తగ్గించుకునే విధానాలను రైతులు ఆచరించాలి. వాటిపై రైతులకు అవగాహన పెంచాలి. పండించిన పంటను అలానే విక్రయించకుండా రైతుస్థాయిలో విలువ జోడించుకునే అవకాశాల గురించి వారికి తెలియజేయాలి.

ప్ర: చాలా పంటల్లో సగటు ఉత్పాదకతను పెంచడంలో విఫలమవుతున్నాం. కొన్ని చిన్న దేశాలతో పోల్చినా మనం వెనుకబడి ఉండటానికి కారణం?

జ: సాంకేతికతను ఉపయోగించుకునే విధానంలో వ్యత్యాసాలున్నాయి. మనవద్ద సాంకేతికత ఉంది. కానీ దాన్ని రైతుస్థాయికి తీసుకువెళ్లి అమలు చేయించలేకపోవడం వల్ల ఉత్పాదకతను సాధించలేకపోతున్నాం. ఉత్పాదకాల పంపిణీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడమూ లోపమే. రుతుపవనాలు, నీటి లభ్యత ఇవన్నీ మరికొన్ని కారణాలు. అలానే రైతులు కూడా పోటీతత్వాన్ని పెంచుకోవాలి.

ప్రశ్న: వ్యవసాయ పరిశోధనలు ప్రభుత్వ పరిశోధనా కేంద్రాల్లో తగ్గిపోయి ప్రైవేటురంగంలో పెరిగిపోతున్నాయి. దీనివల్ల ఉత్పాదకాల కొనుగోలు అనేది సగటు రైతుకు భారంగా పరిణమించదా?

జ: సాంకేతికత ప్రైవేటు ఆస్తిగా మారడం అనేది సమస్యే. ప్రభుత్వ, ప్రైవేటురంగాల పాత్రల వల్ల కలిగే లాభనష్టాలను జాగ్రత్తగా బేరీజు వేసుకోవాలి. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాల్లో ప్రజల బాగుకోసం జరిగే పరిశోధనల పాలే ఎక్కువ. ఉదాహరణకు మనదేశంలో 80 శాతం వ్యవసాయ పరిశోధనా పెట్టుబడి ప్రభుత్వం నుంచే వస్తుంది. ఇక మిగిలిన 20 శాతం ప్రైవేటు నుంచి వస్తుంది. ఇందులో ఎక్కువగా విత్తనోత్పత్తి, వ్యవసాయ పరికరాల తయారీ వంటివే ఉంటాయి. ప్రభుత్వ పరిశోధన, లాభాల కోసం జరిగే పరిశోధన మధ్య ఇతర తేడాలు కూడా ఉన్నాయి. ప్రైవేటురంగం లాభాలు తక్కువగా వచ్చే పరిశోధనల వైపు మొగ్గు చూపదు. గతంలో రైతులు తమ విత్తనాలను తామే నిల్వచేసుకుని వాడుకునేవారు. కానీ ప్రైవేటు కంపెనీలు ఏటా రైతులు కొనుగోలు చేసేలా హైబ్రిడ్ విత్తనాలే అమ్మాలని చూస్తాయి.

చిన్నరైతులు దిగుబడి పెంచుకునేందుకు ఉపకరించే సాంకేతికత విషయంలో నేను మేధోపరమైన హక్కులను సమర్థించను. ఖరీదైన విత్తనాలు అమ్మే కంపెనీలు బీమా కూడా సమకూర్చాలని నేను మొదటినుంచీ వాదిస్తున్నాను. విదర్భ వంటి ప్రాంతాల్లో అధిక పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసే రైతులు నష్టం వస్తే తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం సాధారణమైపోయింది. ఏదిఏమైనా ప్రభుత్వ, ప్రైవేటురంగాల మధ్య సమతూకం అవసరం. అంతిమ లక్ష్యం పేదరైతుల సంక్షేమం. గాంధీజీ అంత్యోదయం గురించి చెప్పారు. అట్టడుగు స్థాయి వ్యక్తికి లబ్ధి చేకూరుతుందా లేదా అనేది ముఖ్యం.

ప్ర: రైతుల్ని సంక్షోభం లోంచి బయటపడేయటానికి మీ నేతృత్వంలోని రైతు కమిషన్ ఎన్నో విలువైన సూచనలు చేసినా ప్రభుత్వాలు వాటిని సంపూర్ణంగా అమలు చేయడంలో ఎందుకని శ్రద్ధ చూపడం లేదంటారు..?

జ: రైతుల్ని సంక్షోభం లోంచి బయటపడేయాలంటే ప్రభుత్వాలకు సంకల్పం ఉంటే చాలదు. గట్టి కార్యాచరణ అవసరం. కొన్ని సిఫారసులు అమలు చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. అధికారంలో ఉన్న ప్రభుత్వాల ప్రాథమ్యాలను బట్టి అమలు ఆధారపడి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పూనుకుంటే ఫలితం ఉంటుందని నా భావన. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉండటం వల్ల కేంద్రమే చొరవచూపాలి.

ప్ర: రైతులు పండించే పంటకు తగిన గిట్టుబాటుధర లభించడం లేదనేది మొదటినుంచీ ఉన్న ఫిర్యాదు. ఈ సమస్యకు పరిష్కారం?

జ: శాస్త్రవేత్తలు పరిశోధనలు మాత్రమే చేస్తారు. వాటి ఫలితాలను ప్రజలకు చేరవేస్తారు. కానీ రైతులకు న్యాయమైన ధర లభించడం అనేది పెట్టుబడి, రాబడి మీద ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వ విధానాలు వీటిని ప్రభావితం చేస్తాయి. భారత్‌లో వ్యవసాయం పూర్తిగా ప్రైవేటు వ్యవహారం. రైతు తనకు మంచిధర, మార్కెట్ సౌకర్యం ఉంటుందంటేనే ఉత్సాహంగా పంట పండిస్తాడు. ఇటు రైతుల ప్రయోజనాలు, అటు ఆహారభద్రతను సమతూకం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి.

యాభై ఏళ్లపాటు తెలుగు రైతులకు సేవలందించి స్వర్ణోత్సవం జరుపుకొంటున్న శుభసందర్భంలో 'అన్నదాత' మాసపత్రిక పాఠకులు, రైతులకు నా శుభాకాంక్షలు...



సామినేని అరుణ్‌కుమార్
ఈటీవీ, న్యూఢిల్లీ.

కోళ్ల ఫారాల నిర్వహణే ప్రధానం

కోళ్లఫారం పెట్టడానికి సరైన స్థలాన్ని ఎంచుకోవటంతో పాటు జీవ సంరక్షణ, ఫారానికి ఫారానికి మధ్య దూరాన్ని పాటించడం, శాస్త్రీయపద్ధతిలో పారిశుద్ధ్య నిర్వహణ వంటి నియమాలను పాటించాలి. ఫారాల్లోకి వ్యాధికారక క్రిముల ప్రవేశాన్ని అరికట్టి, జబ్బులు వ్యాప్తి చెందకుండా చూడవచ్చు. లాభదాయకంగా ఫారాలను నడపటానికి వ్యాధి నివారణే అత్యంత ముఖ్యమైనది.

స్థలం ఎంపిక

కోళ్లఫారం పెట్టాలనుకున్న స్థలం ఇతర ఫారాలకు, ప్రజలకు, నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలి. సరైన రోడ్డు, తాగునీటి వసతి, మంచిగాలి ప్రసరణ, సమశీతోష్ణ వాతావరణం, విద్యుత్ లభ్యత ఉన్న స్థలాలను ఎంపిక చేసుకోవాలి. బ్రూడింగ్, గ్రోయర్స్, గుడ్లు పెట్టే కోళ్ల కోసం వేర్వేరు ప్రదేశాలను ఎంచుకోవాలి. ఒక ప్రదేశంలో ఒక వయస్సు కోళ్లు మాత్రమే ఉండాలి. ఒకే ప్రదేశంలోకి అన్ని కోళ్లను ఒకేసారి తీసుకురావటం, ఖాళీ చేయటం విధిగా పాటించాలి. అంటే నిర్ణీత ప్రాంతంలో ఒకే వయస్సు కోళ్లు ఒకే ఉత్పత్తి స్థలం నుంచి వచ్చిన కోళ్లు మాత్రమే ఉండాలి. వేర్వేరు వయస్సుగల కోళ్లను కలపరాదు.

ఫారం, షెడ్ల నమూనాలు

ఆయా ప్రాంతపు వాతావరణ స్థితిగతులను బట్టి షెడ్ల నమూనా నిర్ణయించాలి. దేశంలోని అనేక ప్రాంతాల్లో పక్కన గోడలు లేని షెడ్లు ఉత్తమ ఫలితాలనిస్తాయి. వేసవిలో ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకొని సరైన యాజమాన్య పద్ధతులను పాటించటం వల్ల అధికోత్పత్తిని పొందవచ్చు. షెడ్ల పొడవును తూర్పు-పడమర దిక్కులో నిర్మించడం వల్ల షెడ్డులోకి ఎండరాకుండా నివారించవచ్చు. షెడ్డు చూరు కనీసం 5 అడుగులు ఉండాలి. షెడ్డు నలువైపుల 2 అడుగుల వెడల్పున బయటకు ప్లాట్‌ఫారం లెవల్‌లో ఎలుకల నివారణ కోసం ప్లాట్‌ఫారం నిర్మించాలి. గాలి ప్రసరణ కోసం గోడల్లో కిటికీలు ఉండాలి. షెడ్డు పొడవునా రెండువైపులా ముప్పావు చదరపు అడుగుల చైన్ లింక్ జాలి వేయాలి. పైకప్పు మధ్యలో ఖాళీగా ఉంచడం వల్ల వేసవిలో వేడి గాలి బయటకు పోయే వీలుంటుంది. పిచ్చుకలు, కాకులు వంటి పక్షులు షెడ్డులోనికి రాకుండా చూర్లు, రిడ్జిలోని ఖాళీలను మెష్‌తో మూసివేయాలి. షెడ్లను పరిశుభ్రంగా ఉంచటానికి బ్యాచ్‌కి, బ్యాచ్‌కి మధ్య షెడ్డును క్రిమిరహితంగా (డిసిన్‌ఫెక్ట్) చేయడానికి వీలుగా షెడ్ల నిర్మాణం చేపట్టాలి.

ఫారం లోనికి ప్రవేశించడానికి ఒకే మార్గం ఉండేలా చూసుకోవాలి. షెడ్డుకు షెడ్డుకు మధ్య కనీసం 100 అడుగుల దూరం ఉండాలి. ఇతర జంతువులు ఫారం లోనికి రాకుండా, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. పనివారి నివాస గృహాలను షెడ్లకు దూరంగా నిర్మించాలి.

పరిశుభ్రత, జీవ సంరక్షణ

వ్యాధికారక క్రిములు ఫారంలోకి ప్రవేశించే విధానాన్ని కనుగొని, దానిని నిరోధించడమే పరిశుభ్రత, జీవసంరక్షణ (బయోసెక్యూరిటీ) ప్రధాన లక్ష్యం.

1. ఫారం నడపటానికి అవసరమైన వ్యక్తులను మాత్రమే ఫారం లోపలికి అనుమతించాలి. ఫారం లోనికి ప్రవేశించే సందర్శకులు, ఉద్యోగులు, పనివారు ఒకే ద్వారం గుండా ఫారంలోనికి ప్రవేశించాలి. సందర్శకుల రాకపోకలను రికార్డు చేయాలి. గత 48 గంటల్లో వేరే ఫారంను సందర్శించిన వారిని ఫారం లోనికి అనుమతించరాదు.

2) ఫారంలో పనిచేసేవారు తమ ఇంటివద్ద నాటుకోళ్లను గాని, ఇతర పక్షులను గాని పెంచరాదు. కుక్కలు, పిల్లులు వంటి జంతువులను ఫారంలోనికి ప్రవేశించనివ్వకూడదు.

3) టీకాలు వేసే వ్యక్తులను, తొలగించాల్సిన కోళ్లను, కోళ్ల రెట్టలను తీసే వ్యక్తులను స్నానం చేసి, బట్టలు మార్చుకున్న తర్వాతే ఫారం లోనికి అనుమతించాలి. పనిలేనప్పుడు వారిని ఫారం లోనికి అనుమతించరాదు.

4) ఫారంలో పనిచేసే వ్యక్తులను నిర్ణీత కాలపరిధిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.

5) అమ్మకం ప్రతినిధుల(సేల్స్ రిప్రజెంటేటివ్స్)ను ఫారాల్లోకి అనుమతించరాదు.

6) వాహన డ్రైవర్లను షెడ్లలోనికి అనుమతించరాదు.

Y.V. GOPALA KRISHNA MURTHY
CMD, ACE Engineering Academy

Since 1995

ACE
Engineering Academy
Leading Institute for ESE/GATE/PSUs



ESE I GATE - 2020

Start Early, Gain Surely

- **23 Years** — *Dedicated Service*
- **1000+ Hours** — *Classroom Coaching*
- *Experienced Faculty*

Types of Batches : Long Term Program, Regular, Weekend, Short term, Spark Batches

COURSES OFFERED

Classroom Coaching | Postal Coaching | Online Test Series | Offline Test Series

OUR GATE 2018 RANKERS — 43 All India 1st Ranks in GATE

OUR ESE 2017 RANKERS — 11 All India 1st Ranks in ESE.

H.O.: Sree Sindhi Guru Sangat Sabha Association, # 4-1-1236/1/A, King Koti, Abids, Hyderabad - 500001.
Email : hyderabad@aceenggacademy.com

HYDERABAD | KUKATPALLY | DELHI | BHOPAL | PUNE | BHUBANESWAR | BENGALURU | LUCKNOW | PATNA | CHENNAI | VIJAYAWADA | VIZAG | TIRUPATHI | KOLKATA | AHMEDABAD

Ph : 040-23234418/19/20 | www.aceenggacademy.com

7) ఫారాలలో పనిచేసే ప్రతివ్యక్తి, సందర్శకులు, పరిశుభ్రమైన బట్టలు, చెప్పులు ధరించాలి.

8) ఒక షెడ్డులోని పనివారిని మరో షెడ్డులోనికి అనుమతించరాదు. సూపర్‌వైజర్లు, మేనేజర్లు ఒక షెడ్డు నుంచి మరొక షెడ్డులోనికి వెళ్లేముందు సరైన బయోసెక్యూరిటీ పద్ధతులను పాటించాలి.

9) టీకాలు వేయడానికి, ముక్కులు కత్తిరించడానికి వీలైనంత వరకు ఫారంలో సొంత పనివారికి శిక్షణ ఇచ్చి తయారు చేసుకోవాలి.

10) ముందుగా తక్కువ వయస్సు కోళ్లున్న షెడ్లను చూసిన తర్వాతే ఎక్కువ వయస్సు కోళ్లున్న షెడ్లలోకి వెళ్లాలి. అనారోగ్యపు కోళ్లను చూసిన తర్వాత మంచి కోళ్ల షెడ్లలోనికి వెళ్లరాదు.

వాహనాల కదలికలు

1. ఫారం లోపలి వాహనాలు లోపల, బయటి వాహనాలను బయట మాత్రమే ఉండేలా శ్రద్ధ చూపాలి. బయటి వాహనాల్లో వచ్చిన దాణా సరుకులు, కోడిపిల్లల పెట్టెలు, ఇతర సామాగ్రి వంటి వాటన్నింటిని ఫారం గేటులోపలి వాహనాల్లోకి మార్చాలి.

2) కోడిపిల్లల్ని తీసుకొచ్చిన వ్యాన్లు, ఏరివేసిన కోళ్లను తీసుకెళ్లే వ్యాన్లను ఎప్పుడూ ఫారంలోనికి అనుమతించరాదు. అటువంటి వాహనాలు ఫారం దగ్గరకు వచ్చేముందు సర్వీసు స్టేషన్లో బాగా శుభ్రపరచాలి. బయటి వాహనాల్లో వచ్చిన డ్రైవర్లు, క్లీనర్లు వంటి వ్యక్తులను ఫారం వాహనాల్లోనికి అనుమతించరాదు. ఫారం వాహనాలు తిరిగి ఫారంలోకి ప్రవేశించే సమయంలో వాహనాలను, టైర్లను వ్యాధి నిరోధక రసాయనాలు, కలిపిన మందునీటితో పిచికారి చేయాలి.

3) వాహనాల రాకపోకలను రికార్డు చేస్తూ అనవసర కదలికలను నిరోధించాలి.

క్రిమిసంహారక గది

బయటినుంచి వచ్చే వస్తువులను శుద్ధిచేయటానికి ఫారం గేటు వద్ద ఒక గదిని ఏర్పాటు చేయాలి. సరుకులను ఈ గదిలో ఉంచి ఫ్యూమిగేషన్ చేయాలి. ఒక ఘనపు మీటరు స్థలాన్ని ఫ్యూమిగేషన్ చేయాలి. 40 మి.లీ. (40శాతం) ఫార్మాలీన్, 20 గ్రా. పొటాషియం పర్మాంగనేట్ (ఒక ఘనపుటడుగు స్థలానికి 1.2 మి.లీ. ఫార్మాలీన్‌ను 0.6 గ్రా. పొటాషియం పర్మాంగనేట్) వాడాలి. ఒక పింగాని గిన్నెలో లేదా చిన్న మట్టికుండలో ముందుగా పొటాషియం పర్మాంగనేట్ ఉంచి తర్వాతే ఫార్మాలీన్ పోయాలి.

గమనిక: ఎప్పుడూ ఫార్మాలీన్‌లో పొటాషియం పర్మాంగనేట్‌ను కలుపరాదు. 20 నిమిషాల పాటు తలుపులు మూసి ఉంచాలి. తర్వాత ఎగ్జాస్టు ఫ్యాన్ వేసి గదిలోని ఫార్మాల్డీహైడ్ వాయువు పూర్తిగా బయటకు పోయేలా చేయాలి.

వాహనాల శుద్ధి

ఫారం గేటు వద్ద వాహనాలు కడగటానికి ఏర్పాట్లు చేయాలి. ఫారంలోనికి, ఉద్యోగస్తుల ఇళ్లదగ్గరకు వెళ్లాల్సిన ఏ వాహనమైనా ముందుగా మట్టి, సేంద్రియ పదార్థాలు పోయేలా నీటితో శుభ్రంగా కడగాలి. తర్వాత క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలి. టైర్లను అధిక పీడనం గల వాషింగ్ మిషన్‌తో కడగడం ఉత్తమం. డిప్ వాడినప్పుడు అందులోని క్రిమిసంహారక ద్రావణాన్ని రోజుకు ఒకసారైనా మార్చాలి.

బట్టలు మార్చుకునే గది

1. ఫారంలో పనిచేసే వ్యక్తులు అక్కడి క్వార్టర్లలోనే నివాసం ఉంటున్నప్పటికీ వారు ఇంటివద్దనే బట్టలు మార్చుకొని రావటానికి అనుమతించరాదు.

2. ఆడవారికి, మగవారికి వేరు వేరు బట్టలు మార్చుకొనే గదులను ఫారం గేటు వద్ద ఏర్పాటు చేయాలి. వేడినీటితో స్నానం చేసే ఏర్పాట్లు గదుల్లో ఉండాలి.

3. బట్టలు మార్చుకునే గదుల్లోకి వెళ్లేటప్పుడు పనివారిపై క్రిమిరహిత ద్రావణాన్ని మంచులా చల్లే ఏర్పాటు చేయాలి.

4. బట్టలు మార్చుకునే ప్రాంతంలో ముందుగా పనివారు తాము ధరించిన బట్టలు, చెప్పులు ఉంచుకోవటానికి ఒక పక్క ఏర్పాట్లు ఉండాలి. స్నానం చేయడానికి, ఉతికిన బట్టలు ధరించడానికి, ఫారం చెప్పులు వేసుకోవడానికి ఏర్పాట్లు ఉండాలి.

5. పనివారు విడిచిన బట్టలను రోజూ ఉతికి శుభ్రపరచడానికి తగిన వాషింగ్‌మెషిన్ల ఏర్పాట్లు ఉండాలి.

6. పనివారు ఫారంలో ప్రవేశించిన తర్వాత బట్టలు మార్చుకునే ప్రాంతాలు, స్నానాల గదులు అన్నీ శుభ్రపరచి, క్రిమిరహిత ద్రావణాన్ని చల్లాలి. వారానికి ఒకసారి ఆ ప్రాంతమంతా పొగబారించాలి.

7. ఈ పద్ధతులన్నీ అవలంబించిన తర్వాత ఎవ్వరూ మళ్ళీ ఫారం బయటకు వెళ్లకూడదు. పనివారు ఎవరైనా ఫారం బయటకు వెళ్లాల్సివస్తే ప్రతిసారి ఫారం లోనికి ప్రవేశించే ముందు స్నానం చేయాలి.

చేతులు, కాళ్ళు కడుక్కోటానికి ఏర్పాట్లు

1. ప్రతి షెడ్డు ప్రవేశం దగ్గర చేతులు, కాళ్ళు కడుక్కోవటానికి ఏర్పాట్లు ఉండాలి. అవి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి.

2. చేతులు, కాళ్ళు ముంచుకొనే తొట్టెలోని నీటిలో లీటరుకు 4 మి.లీ. వంతున సేఫ్‌గార్డు వంటి క్రిమిరహిత మందులు కలిపి ఉంచాలి.

3. షెడ్డులో ప్రవేశించే ప్రతివారు, విధిగా తమ చెప్పులను షెడ్డు బయటనే వదిలి, షెడ్డులోపల ధరించడానికి ఉంచిన చెప్పులను మాత్రమే షెడ్డలో ధరించాలి.

షెడ్డు పరిశుభ్రత, క్రిమిరహితం

కోళ్లషెడ్డు ఖాళీ అయిన ప్రతిసారి, షెడ్డును, అందులోని పరికరాలను పూర్తిగా శుభ్రపరిచి, క్రిమిరహితం చేయాలి. ఈ కార్యక్రమం సమర్థంగా నిర్వహించటం వల్ల పాత బ్యాచ్ కోళ్ళ నుంచి కొత్త బ్యాచ్ కోళ్ళకు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉండదు. ఈ శుభ్రపరిచే కార్యక్రమాన్ని 3 భాగాలుగా చేయాలి. అవి...

1. షెడ్డును శుభ్రపరచడం.
2. షెడ్డును కడగడం.
3. షెడ్డును క్రిమిరహితం చేయాలి.

షెడ్డు శుభ్రపరిచే ముందు...

1. షెడ్డును శుభ్రపరిచే పనిలో పాల్గొనే వ్యక్తులందరూ తాము చేసే పని ప్రాముఖ్యతను అర్థం చేసుకొనేలా వారికి అవగాహన కలిగించాలి.

2. షెడ్డు నుంచి కోళ్ళను తరలించి, ఖాళీ అయిన వెంటనే మేత తొట్టెల్లో మిగిలిన దాణాను ఖాళీ చేసి, శుభ్రపరచాలి.

3. షెడ్డులో అవసరం లేని వస్తువులను తీసివేయాలి.

4. షెడ్డులో మలాథియాన్ వంటి క్రిమిసంహారక మందులను లీటరు నీటికి 6 మి.లీ. చొప్పున కలిపి షెడ్డు లోపల, బయట పూర్తిగా పిచికారి చేయాలి.

5. కోళ్ల ఎరువు పైన 7 శాతం ఫార్మాలీన్ చల్లాలి.

6. ఫ్లేమ్ గన్ (బ్లోలాంప్)ను ఉపయోగించి షెడ్డులోపల, బయట బాగా కాల్చాలి.

7. నీటితొట్టెలు, పైపులన్నింటిని పూర్తిగా ఖాళీచేసి వాటిని ఆరనివ్వాలి.

వెడ్డింగ్ టైమ్స్
అద్భుతమైన శ్రేణిలో
సరికొత్త వెడ్డింగ్ కలెక్షన్
SOUTH INDIA
shopping mall
Telangana | Andhra Pradesh | Karnataka
కార్తీకమాసపు పెళ్ళిళ్ళకై కంచి, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ,
పోచంపల్లి నుండి సరికొత్త డిజైన్లలో పట్టు కలెక్షన్
Conditions apply

మాంగళ్య
కలెక్షన్
సరికొత్త వర్ణాలలో అద్భుతమైన
శ్రేణిలో వివాహ కలెక్షన్
R.S. Brothers™
Hyderabad | Secunderabad | Vijayawada
నమ్మశక్యం కాని
ధరల్లో పెళ్ళి
పట్టుచీరల అమ్మకం

షెడ్లను శుభ్రపరచటం

* షెడ్డులోపల, బయట పూర్తిగా తగిన క్రిమిసంహారక మందుగల నీటితో పరిశుభ్రంగా కడగాలి. 500 లీటర్ల నీటిని ఒక లీటరు యు.వి.సి. మందులను కలిపి కడగటానికి వాడాలి. ప్రెజరు పంపులతో శుభ్రపరచాలి. షెడ్డును పైభాగం నుంచి కింది భాగానికి కడుగుతూ రావాలి. చివరగా ఫ్లాట్ ఫారాలు, నేలను కడగాలి.

* షెడ్డు నేలపైన, ఫ్లాట్‌ఫారాల పైన కాస్టిక్‌సోడా కలిపిన 200 లీటర్ల నీటిని వాడాలి. 2 కిలోల కాస్టిక్‌సోడా కలిపిన 200 లీటర్ల నీటిని వెయ్యి చదరపు అడుగుల మట్టినేలకు వాడాలి.

8. షెడ్డులోని పరికరాల (బ్రూడింగ్ సామాన్లు, మేత, నీళ్ళతొట్టెలు, నైలాన్ తాళ్ళు వగైరా)ను తీసివేసి ఎండలో ఆరబెట్టాలి.

పరిశుభ్రత

1. షెడ్డు పరదాలను తీసి వాటిపైన, జాలీ పైన ఉన్న ధూళి, సాలెగూళ్ళు, ఈకలు మొదలైన వాటిని శుభ్రపరచాలి.
2. తగిన క్రిమిసంహారక మందులను వాడాలి.
3. షెడ్డులోని కోడిరెట్ట అంతా లిట్టరు గోనెసంచుల్లో నింపి వ్యాన్లు/ లారీల ద్వారా ఫారం బయట దూరప్రాంతాలకు తరలించాలి. నేలపైన ఉన్న రెట్టను పూర్తిగా తొలగించాలి. బయటకు తరలించేటప్పుడు రెట్టను దారిలో పడకుండా వ్యాన్లు, లారీలను టార్పాలిన్‌తో కప్పి ఉంచాలి. తరలించే ముందు కోడిరెట్ట పైన క్రిమిసంహారక మందులను చల్లాలి.
4. దుమ్ము, ధూళి, సేంద్రియ పదార్థాలన్నింటినీ పూర్తిగా తొలగించేలా షెడ్లను తుడిచి శుభ్రపరచాలి. షెడ్లలో చేయాల్సిన మరమ్మతులను పూర్తిచేయాలి. విద్యుత్తు సరఫరాను పూర్తిగా నిలిపివేయాలి.

3. **నీళ్ళ తొట్టెలు, నిప్పల్ పైపుల శుభ్రత:** షెడ్డులోని పైపులు నింపడానికి అవసరమైన నీటి పరిమాణాన్ని లెక్కించాలి. షెడ్డు ట్యాంకును పూర్తిగా నీటితో నింపి, అందులో లీటరుకు 50 మి.లీ. వంతున ఆక్వామాక్స్ కలపాలి. ఆ నీటిని నీళ్ళ పైపుల్లోకి వదిలి 24 గంటల పాటు నిల్వ ఉంచాలి. దీనివల్ల పైపుల్లోని జిగురు పదార్థం తొలగిపోతుంది. మరుసటి రోజు ఈ నీటిని వదిలేసి, పైపుల ద్వారా పరిశుభ్రమైన నీటిని పంపి శుభ్రపరచాలి. తర్వాతి బ్యాచ్ కోళ్ళు వచ్చేవరకు పైపులను పొడిగా ఉంచాలి.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

SVDN SINCE 1948

శ్రీ విజయదుర్గా నర్సరీ

ISO - 9001 - 2015 Certified Nursery

ప్రొ॥ రావిపాటి ఆదినారాయణ & సన్స్

INA బిగ్గెస్ట్ నర్సరీ అవార్డు గ్రహీత

మావద్ద No.1 క్వాలిటీ అన్నిరకముల పండ్ల, పూలమొక్కలు, ఆర్నమెంటల్, ఎవెన్యూ, ఇండోర్, అవుట్‌డోర్ మొక్కలు దేశవిదేశములకు సప్లయి చేయబడును.

SUPPLIERS OF ALL KINDS OF PLANTS

SRI VIJAYA DURGA NURSERY

KADIYAPULANKA, RAJAHMUNDRY, EAST GODAVARI DIST, A.P.

Cell: 94403 21226, 93979 22226

Website: srivijayadurganursery.com

Email: srivijayadurganursery1948@gmail.com, svdn.plants@gmail.com

4. ఏమైనా మరమ్మతులుంటే అన్నీ పూర్తి చేసుకోవాలి.
5. పైకప్పు రేకుల లోపలివైపు, గోడలు, స్తంభాలు మొదలైన వాటన్నింటికి క్రిమిసంహారక మందులను కలిపిన సున్నపు పూత పూయాలి. ఈ సున్నంలో ప్రొటెక్ట్ మందును లీటరుకు 5 మి.లీ. చొప్పున కలపాలి.
6. పంజరాలు, స్టాండులు, జాలీలు, డోర్లు మొదలగు వాటన్నింటికి కావాల్సిన రంగులు వేయాలి.
7. విద్యుత్ లైట్లకు సంబంధించిన అన్ని కనెక్షన్లు, స్విచ్‌లను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయాలి.

చివరగా...

* చివరగా క్రిమిరహితం చేయడానికి ముందు షెడ్డునుంచి గాలి బయటకు పోకుండా ప్లాస్టిక్ పరదాలను అమర్చాలి.

* షెడ్డులో ఉంచాల్సిన పరికరాలన్నింటిని అమర్చాలి.

* లీటరుకు 50 గ్రా. ఉప్పు కలిపిన నీటిని షెడ్డులో పిచికారి చేయాలి. దీనివల్ల కాక్సీడియోసిస్ వ్యాధి అదుపులో ఉంటుంది.

* లీటరుకు 4 మి.లీ. చొప్పున X-185 మందు కలిపిన నీటిని వెయ్యి చదరపు అడుగులకు 40 లీటర్ల చొప్పున షెడ్డు అంతటా పవర్ స్ప్రేయర్‌తో చల్లాలి.

* చివరిసారిగా క్రిమిరహితం కోసం పొగబెట్టే విధానాన్ని లేదా థర్మల్ ఫాగింగ్ విధానాన్ని లేదా రెండింటిని గాని వాడొచ్చు.

* పొగబెట్టే విధానంలో వెయ్యి చదరపు అడుగులకు 2.6 కిలోల పొటాషియం పర్మాంగనేట్, 5.2 లీటర్ల ఫార్మాలీన్ వాడాలి.

* షెడ్డును 24 గంటలపాటు మూసి ఉంచాలి.

* **థర్మల్ ఫాగింగ్:** థర్మల్ ఫాగర్ యంత్రంతో VFBA-400 అనే 2 లీటర్ల మందును 3 లీటర్ల నీళ్ళతో కలిపి వెయ్యి ఘనపుటడుగుల స్థలంలో చల్లాలి.

* తర్వాత 24 గంటల పాటు షెడ్ల పరదాలను మూసి ఉంచాలి.

* తదుపరి ఒకటి, రెండుసార్లు లీటరు నీళ్ళకు 5 గ్రా. బయోబస్టరు లేదా 4 మి.లీ. చొప్పున బి-904ను లేదా x-185 కాని కలిపిన నీటితో పిచికారి చేయాలి.

* తర్వాతి బ్యాచ్ కోళ్ళు లేదా పిల్లలు వచ్చేవరకు షెడ్డును మూసి ఉంచాలి.

* రావటానికి 1-2 రోజుల ముందు షెడ్డును తెరచి లీటరుకు 4 మి.లీ. చొప్పున బి-904 మందు కలిపిన నీటిని షెడ్డులో పిచికారి చేయాలి.

మరణించిన కోళ్ళ విషయంలో...

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోళ్ళషెడ్డుకు దూరంగా చనిపోయిన కోళ్ళను పరీక్షించే గదిని, వాటిని పాతిపెట్టడానికి కావాల్సిన గోతిని లేదా తగల పెట్టడానికి కావాల్సిన గదిని నిర్మించాలి. చనిపోయిన కోళ్ళను ఇతరులకు ఉచితంగా ఇవ్వటం, అమ్మటం చేయరాదు. చనిపోయిన కోళ్ళను దాణా గదుల్లో కోళ్ళ షెడ్లలో ఉంచరాదు. ఫారంలోని అన్ని షెడ్లలో చనిపోయిన కోళ్ళను తీసుకురావడానికి ఒక వ్యక్తిని కేటాయించాలి. పోస్టు మార్టం, పూడ్చి తగులబెట్టడం వంటి పనులు ఈ వ్యక్తి చేపట్టాలి..



డా.వి. సుందరనాయుడు

ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్,

శ్రీ బాలాజీ హేచరీస్ ప్రై. లిమిటెడ్,

చిత్తూరు

FMC
పంట ఎలా ఉంటుందంటే
అవుతుంది
బ్రేకింగ్ న్యూస్
బెనీవియ™
కీటకనాశని
సైజాపియర్ యొక్క శక్తితో
ఇప్పుడు
కొత్త ప్యాక్‌లో
Benevia®
INSECTICIDE
FMC
240ml
ఇప్పుడు చెయ్యండి
అసాధ్యాన్ని సాధ్యం
Benevia® is a trademark of FMC Corporation or an affiliate.

ఆక్వాకల్చర్‌తో

పోషకాహార భద్రత, గ్రామీణాభివృద్ధి

చేప మనకు కావాల్సిన ప్రొటీన్లను చవకగా సమకూర్చడమే కాకుండా అత్యవసరమైన ఫ్యాటీయాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలను అందజేస్తుంది. శారీరక ఆరోగ్యానికి ఎంతో అవసరమైన పలు అమైనో ఆమ్లాలు సైతం చేపల్లో ఉంటాయి. కొన్ని చేపల జాతుల్లో ఇనుము, విటమిన్ 'ఎ' అధిక మొత్తంలో ఉంటాయి. **ఉదా:** చేపల చెరువుల్లో సహజంగా పెంచే మోలా (ఆంబ్లీ ఫరిన్‌గోడన్ మోలా), చందా (పరంబాసిస్ బాక్యులిస్) వంటి చిన్న చేపల్లో విటమిన్ 'ఎ' అధికంగా ఉంటుంది. ఆర్థికంగా చూస్తే అంతర్జాతీయ ఆహార వాణిజ్యంలో 78 శాతం వాటా చేపలు, చేపల ఉత్పత్తులదే.

ఆక్వాకల్చర్‌తో ఆదాయం:

వ్యవసాయ పంటలతో పోలిస్తే చేపల పెంపకమే గ్రామీణ ప్రాంతాల వృద్ధికి అత్యధికంగా దోహదపడగలదని అనుభవాలు చాటుతున్నాయి. ఉదా: వియత్నాంలో ఆక్వాకల్చర్‌లో ఉన్న రైతుల్లో 50 శాతం సగటున 75 శాతం ఎక్కువగా ఆదాయం పొందగలుగుతున్నారు. ఫిలిప్పీన్స్‌లో తిలాపియా చేపలు పెంచే రైతులు వరిపండించే రైతుల కన్నా దాదాపు 50 శాతం ఎక్కువ సంపాదిస్తున్నారు. చైనాలో ఆక్వాకల్చర్ రంగంలో ఉన్నవారి తలసరి ఆదాయం గ్రామీణ రైతుల ఆదాయం కన్నా రెట్టింపు. వియాత్నంలో రొయ్యల రైతులు, ఇండోనేషియాలో గ్రూపర్, సీబాస్ రైతులు, కంబోడియాలో చేప విత్తనాల ఉత్పత్తిదారులు, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలోని సీవీడ్ రైతులు, బంగ్లాదేశ్‌లోని ప్రాన్‌ఫిష్ రైతులకు ఆక్వాకల్చర్ అధిక ఆదాయం సమకూరుస్తూ... గ్రామీణ ప్రాంతాల్లోని భూమిలేని వారికి ఆక్వాకల్చర్ అదనపు ఉపాధి అవకాశాలు కల్పించగలుగుతుంది. ఆక్వాకల్చర్‌లో మహిళల భాగస్వామ్యం వల్ల కుటుంబాలకు మంచి పోషకాహారం లభించడమే కాకుండా, మహిళా సాధికారతకు మార్గం సుగమమవుతోంది.

పెరుగుతోన్న చేపల ఉత్పత్తి:

గడిచిన కొన్ని దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా ఆక్వాకల్చర్ గణనీయంగా అభివృద్ధి చెందింది. 1950లలో అది పది లక్షల టన్నులకన్నా తక్కువే. 2016 నాటికి అది 5.2 కోట్ల టన్నులు దాటింది. రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రపంచ ఆక్వాకల్చర్‌లో 75 శాతానికి పైగా భారత్ సహా అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని చిన్న ఫామ్‌ల నుంచే వస్తోంది. ముఖ్యంగా గ్రామీణ పేదలు, భూమిలేనివారే అందుకు అధికంగా దోహదపడుతున్నారు. భారతదేశం ప్రస్తుతం మొత్తం కోటీ 80 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి చేస్తోంది. మంచినీరు, ఉప్పునీరు సముద్రపు నీటిలో చేపడుతున్న ఆక్వాకల్చర్ నుంచి అందులో 57 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తవుతున్నాయి. ప్రపంచం మొత్తం మీద 90 శాతానికి పైగా ఆక్వాకల్చర్ ఉత్పత్తి ఆసియా నుంచే వస్తోంది. ఈ ఉత్పత్తిలో చైనా మొదటిస్థానంలో, భారత్ రెండోస్థానంలో ఉన్నాయి. చేపలు ఆరోగ్యకరమైన ఆహారం కావడంతో దేశీయంగా గిరాకీ పెరుగుతున్న దృష్ట్యా 2020 నాటికి కోటిన్నర టన్నుల చేపలు ఉత్పత్తి చేయాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సముద్రాలు నదుల నుంచి ఇప్పటికే కావాల్సిన దాని



కన్నా ఎక్కువగా చేపలు పడుతున్నారు. వాటినుంచి ఉత్పత్తి పెంచే అవకాశం లేదు. అందువల్ల ఆక్వాకల్చర్ ద్వారా అదనంగా 50 లక్షల టన్నుల ఉత్పత్తి పెంచాలని భావిస్తున్నారు. దేశీయ అవసరాలు తీర్చడంతో పాటు మన ఎగుమతులు పెంచే అవకాశాలూ అద్భుతంగా ఉన్నాయి. భారతదేశం ప్రస్తుతం రూ. 45 వేల కోట్ల విలువ చేసే ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న గిరాకీని తట్టుకోవడానికి 2030 నాటికి అదనంగా మూడు నుంచి నాలుగు కోట్ల టన్నుల చేపలు అవసరమవుతాయని అంచనా. చైనాలో దేశీయ వినియోగం చాలా ఎక్కువ. అందువల్ల ఆ దేశం చేపలను దిగుమతి చేసుకోవాల్సి రావచ్చు. ప్రపంచ గిరాకీని తీర్చేందుకు వీలుగా

ఆక్వాఉత్పత్తుల ఎగుమతులను గణనీయంగా పెంచే అవకాశాలు భారత్ ముందున్నాయి. ఆక్వాకల్చర్‌కు అవసరమైన ఫ్రెష్‌వాటర్, బ్రాకిష్‌వాటర్, సాగర వనరులు దేశంలో పుష్కలంగా ఉన్నాయి. పరిశుభ్ర జలాలు (ఫ్రెష్‌వాటర్) కలిగిన చెరువుల్లో 40 శాతమే వినియోగంలో ఉన్నాయి. బ్రాకిష్ వాటర్ విషయానికి వస్తే అది అందుబాటులో ఉన్న ప్రాంతంలో 11 శాతంలో మాత్రమే చేపలు, రొయ్యలు పెంచుతున్నారు. ఆక్వాకల్చర్ పరిశ్రమను విస్తరించే అవకాశాలు అపారంగా ఉన్నాయనేది సుస్పష్టం.



తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అవకాశాలు:

జలాశయాలు, చెరువులు, వరదనీరు నిల్వఉండే ప్రాంతాలు ఉభయ తెగులు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విస్తారంగా ఉన్నాయి. వీటిలో కుటుంబపరంగానూ లేదా వాణిజ్యపరంగాను ఆక్వాకల్చర్ చేపట్టవచ్చు. ప్రస్తుత వనరులకు అదనంగా వివిధ జలవనరుల అభివృద్ధి ప్రాజెక్టులను ఉభయ ప్రభుత్వాలు చేపడుతున్నాయి. వీటిని సరిగా ఉపయోగించుకుంటే చేపల పెంపకానికి అదనపు వనరులు సమకూరుతాయి. దీనివల్ల ఉత్పత్తి పెరగడమే కాకుండా, అదనపు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి.

గడిచిన కొన్నేళ్లలో జరిపిన పరిశోధనల ఫలితంగా ఫ్రెష్, బ్రాకిష్, మెరైన్ ఆక్వాకల్చర్‌కు సంబంధించి వివిధ సాంకేతిక ప్రక్రియలు అందుబాటులోకి వచ్చాయి. పర్యవసానంగా ప్రతి యూనిట్ ఏరియాకు ఉత్పత్తి పెరిగింది. ఫీడ్ కన్వర్షన్ (దాణాపై వ్యయాల పొదుపు) మెరుగుపడింది. నీటి అవసరాలు, ఉత్పత్తి వ్యయాలు తగ్గాయి. ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ అనేది భారతీయ ఆక్వాకల్చర్‌కు మూలస్తంభం. ఇందులో వినియోగించాల్సిన శ్రమశక్తి, వ్యయం తక్కువ. ఈ సాంకేతిక ప్రక్రియ పెద్దగా నష్టకారకమైనది కూడా కాదు. బహుళ జాతులతో కూడుకొన్న ఈ ప్రక్రియ చిన్న రైతులకు తగినది. వ్యవసాయ ఉపఉత్పత్తుల నుంచి తయారుచేసిన దాణాలను ఉపయోగించుకొని హెక్టారుకు అయిదారు టన్నుల ఉత్పత్తి సాధించవచ్చు.

చేపలసాగు, విత్తనోత్పత్తి, విలువ జోడింపు, మార్కెటింగ్‌లలో గ్రామీణ మహిళలకు అపార అవకాశాలను ఆక్వాకల్చర్ కల్పించగలదు. అదే సమయంలో నిరుద్యోగ యువత వివిధ ప్రభుత్వ పథకాల మద్దతుతో ఆక్వాకల్చర్‌ను పరిశ్రమగా చేపట్టవచ్చు.

విస్తృత స్థాయిలో పెంపకం:

అధిక మొత్తాల్లో పెట్టుబడి పెట్టగల రైతుల కోసం మరింత విస్తృతస్థాయిలో ఫార్మింగ్ చేపట్టేందుకు వీలైన సాంకేతిక ప్రక్రియలు అందుబాటులో ఉన్నాయి. అందులో అధిక నిల్వ సామర్థ్యాలు, ఉండలతో కూడుకున్న ఫీడింగ్ ఉంటుంది. దానివల్ల హెక్టారుకు 10 నుంచి 15 టన్నుల ఉత్పత్తి వస్తుంది. ఇటీవలి కాలంలో రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్‌లు (ఆర్ఏఎస్), బయోఫ్లాక్ సిస్టమ్‌ల వంటి అధికసాంద్ర సాంకేతిక ప్రక్రియలు తెరమీదకు వచ్చాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధిక పెట్టుబడులతో కూడిన ఈ ప్రక్రియల వల్ల రైతులు అత్యధికంగా హెక్టారుకు 300 నుంచి 400 టన్నుల ఉత్పత్తి సాధించగలుగుతారు. దేశంలోని ప్రధాన జాతులైన కాట్లా, రొహు, మృగల్ వంటి రకాలను ఇటీవల కాలం వరకు ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్‌లో సాగుచేసేవారు.

పెంపకంలో జాగ్రత్తలు:

కొన్నేళ్లుగా పంగాసియస్ వంటి క్యాట్‌ఫిష్‌లనూ పెద్దఎత్తున సాగుచేస్తున్నారు. హెక్టారుకు 30 టన్నుల మేరకు వాటి ఉత్పత్తి సాధిస్తున్నారు. సాగు చేయడానికి అనువైన, మార్కెట్లో అధికధర పలికే మరిన్ని రకాలూ అందుబాటులో ఉన్నాయి. బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రధానంగా రొయ్యల సాగుకు సంబంధించినది. బ్లాక్ టైగర్ (పినేయస్ మోనోడాన్) నుంచి వనామీ (లిటోపెనియస్ వనామీ) రొయ్యల సాగు దిశగా బ్రాకిష్‌వాటర్ ఫార్మింగ్ పరివర్తన చెందింది. దీనివల్ల ఉత్పత్తి బాగా పెరిగింది. ఇటీవలి కాలంలో రొయ్యల సాగుకు వ్యాధులు సమస్యగా పరిణమించాయి. కాబట్టి రైతులు సమర్థమైన నిర్వహణ పద్ధతులను పాటించడం, నిల్వలను ఆరోగ్యకరమైన పరిస్థితుల్లో ఉంచడం తక్షణావసరం. వ్యాధిపీడలను తట్టుకొనేందుకు కొంతమంది రైతులు రోగనిరోధకాలను ఉపయోగిస్తున్నారు. వాటిలో అవశేషాలు మిగిలిపోతుండటంతో మన ఉత్పత్తులను కొన్ని దేశాలు తిరస్కరిస్తున్నాయి. యాంటిబయాటిక్‌ల వల్ల కలిగే నష్టాల గురించి రైతులను అప్రమత్తం చేయాలి. అత్యుత్తమ నిర్వహణ పద్ధతుల అవసరాన్ని వారికి తెలియజెప్పాలి. అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యలకు చాలా గిరాకీ ఉంది. కానీ, అందుబాటులో ఉన్న బ్రాకిష్‌వాటర్ ప్రాంతంలో 11 శాతాన్ని మాత్రమే వీటి ఉత్పత్తి కోసం ఉపయోగిస్తున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విస్తృత స్థాయిలో రొయ్యల సాగును చేపట్టాల్సిన అవసరం ఉంది.

పెరిగిన సాంకేతికత:

ఇటీవలి కాలంలో జరిపిన పరిశోధనల్లో గొప్ప ప్రగతి నమోదైంది. అదనంగా పలు రకాల చేపజాతుల కోసం ముఖ్యంగా సాగర రంగానికి సంబంధించి విత్తనోత్పత్తి, సాంకేతిక ప్రక్రియలను అభివృద్ధి పరిచారు. వివిధ రకాల కోసం వాటి జీవన చక్రంలో ఆయా దశలకోసం ఉండలుగా ఉండే దాణాను రూపొందించారు. చేపలు ముఖ్యంగా రొయ్యల్లో వివిధ వ్యాధుల్ని వెంటనే పసిగట్టి, వాటి ఆరోగ్యాన్ని కాపాడేందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సిద్ధపరిచారు. జీవసాంకేతిక పరిజ్ఞాన (బయోటెక్నాలజీ) పరిశోధనలోనూ గొప్ప పురోగతి సాధ్యపడింది. ఆ పరిజ్ఞానాలను ఆక్వాకల్చర్ నిర్వహణకు ఉపయోగించుకొంటున్నారు. వేగంగా పెరిగే, వ్యాధిని తట్టుకునే రకాలను అభివృద్ధి పరుస్తున్నారు. గిఫ్ట్ తిలాపియా, జయంతి రొహు, ఎస్‌పీఎఫ్ రొయ్య అలాంటివే. అందుబాటులో ఉన్న ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాలన్నింటినీ రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని లబ్ధి పొందాలి. రైస్-ఫిష్ ఫార్మింగ్, పౌల్ట్రీ-ఫిష్ ఫార్మింగ్, డక్-ఫిష్ ఫార్మింగ్, ఫిష్ అగ్రికల్చర్ (ఆక్వాపోనిక్స్) వంటి ఇతర సాగు కార్యకలాపాలతో ఆక్వాకల్చర్‌ను అనుసంధానించవచ్చు.

యువతకు ఉపాధి:

చెరువులు, కుంటలతో పాటు ప్రస్తుతం తక్కువ స్థాయిలో ఉత్పత్తులు ఇస్తున్న జలాశయాలు, వరద కుంటల వంటి ఉమ్మడి వనరుల్లోనూ చేపలు పెంచవచ్చు. భారత ప్రభుత్వం ఇటీవలి కాలంలో రిజర్వాయర్లలో కేజ్‌కల్చర్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. భూమిలేని వారికి దీనివల్ల చేపల ఫార్మింగ్‌లో అవకాశాలు ఏర్పడుతున్నాయి. పంగాసియస్, తిలాపియా వంటి రకాలను ఈ కే

క్‌లలో పెంచవచ్చు. చేపల పెంపకాన్ని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం జాతీయ ఫిషరీష్ అభివృద్ధి బోర్డు (ఎన్.ఎఫ్.డి.బి) ఏర్పాటు చేసింది. సామ ర్థ్యాల పెంపుదలతో పాటు ఫార్మింగ్, ఫిషింగ్, ట్రాన్స్‌పోర్ట్ విలువల జోడింపు వంటి వాటికి వివిధ రకాల సబ్సిడీలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథ కాలు అమలుపరుస్తున్నాయి. ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాల నుంచి రైతులు, జాలర్లు ప్రయోజనం పొందాలి. తమ ఆదాయాలను, పోషకాహార విలువలను జీవనోపాధులను మెరుగుపరుచుకోవాలి.

దేశంలో చేపల వినియోగం చాలా తక్కువగా ఉంది. ఏడాదికి ప్రపంచ సగటు 20 కిలోలు కాగా, భారత్‌లో అది తొమ్మిది కిలోలు మాత్రమే. పరి శుభ్ర, ఆరోగ్యకరమైన మార్కెటింగ్, బతికి ఉన్న చేపల రవాణా, ప్రాసెసింగ్ ద్వారా విలువ జోడింపు వంటి చర్యలతో దేశంలో చేపల వినియోగాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది...

డా. ఎం. విజయ్‌గుప్తా,
ఆక్వారంగ నిపుణులు,
హైదరాబాదు

చిల్లీ స్పెషల్

ORGANIC PRODUCT CERTIFIED BY biocert International IFOAM ACCREDITED
Certificate No: IFOAM/IM/YKL/017099

మిరపలో బొబ్బరముడుత, కుచ్చు ముడుత, వైరస్ తెగుళ్ళనివారణ, అధిక పూతలు, అధిక దిగుబడులకు

ఇమ్యునో + ఎన్విరో + సైటోప్లస్

నివారించు తెగుళ్లు
- వైరస్ తెగులు
- బూడిద తెగులు
- మచ్చ తెగులు
- కాయ మచ్చ
- వేరుకుళ్ళు
- పండాకు తెగులు
- తెల్లదోమ
- మిడ్జిదోమ
- పూత రాలుట

DOSAGE
1 లీటరు నీటికి ఇమ్యునో 5 మి.లీ ఎన్విరో 5 మి.లీ సైటో ప్లస్ 3 మి.లీ మూడింటిని కలిపి పిచికారి చేయవలెను.

IMMUNO® Plant Immuno Modulator
Enviro® 100% Botanical Viruicide
CYTO® PLUS

గమనిక: ప్రతి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయవలెను.

YK LABORATORIES™
HERBAL HOUSE. Sy. No. 255, Plot No. 3, East Part, Kuntloor (V), Hayath Nagar, R.R.(Dist), Hyderabad- 501505.
Email: info@yklaboratories.com | www.yklaboratories.com
Cell:9491418181, 9705129639

ఆహార ధాన్యాల్ని రక్షించుకోండి ఆదాయం పెంచుకోండి

సేవ్ గ్రెయిన్ బ్యాగులు (SaveGrain Bags) ఇవిఓహెచ్ (EVOH) అనే పదార్థమును ఉపయోగించి జపాన్ వారి సాంకేతిక పరిజ్ఞానముతో తయారు చేయబడినవి.

ఈ సేవ్ గ్రెయిన్ బ్యాగులో ఆహారధాన్యములు, విత్తనములు, పప్పుదినుసులు, పిండిపదార్థములు, మసాలాలు, సుగంధ ద్రవ్యములు, కాఫీ మరియు ఇతర గింజలను నిల్వ చేసుకోవచ్చును. తద్వారా పురుగు పట్టడం, తేమ సోకడం, దుర్వాసన, అచ్చులుగా మారడం లాంటి సమస్యలు ద్వారా ఎదురయ్యే నష్టాల నుండి రక్షించుకోవచ్చును.

ఈ బ్యాగులలో ఆహార ధాన్యాలను రసాయనాలు వాడకుండా నిల్వ ఉంచుకోవచ్చును. అలాగే ఆహార ధాన్యాల పరిమాణము, నాణ్యత, పరిమళము తగ్గకుండా మరియు ఆక్సీకరణం కాకుండా కాపాడుకోవచ్చును. తద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చును.

ఈ బ్యాగులు 25 మరియు 50 కేజీలు పట్టే సైజులలో లభించును.

పూర్తి వివరాలకు సంప్రదించవలసిన చిరునామా:

ABY Farmers LLP

ఫ్లాట్ నెం. 301, #9-1-67/4, సాయిలక్ష్మి మాన్షన్, సరోజినిదేవి రోడ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్-500 003. ఫోన్: 27715595, సెల్: 9849760171
website: aby.co.in ; Email: mail@aby.co.in

మెట్ట రైతుల వరదాయిని ఇక్రిశాట్

ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాభాకు ఆహారభద్రత లక్ష్యంగా, రైతు స్వావలంబనే ధ్యేయంగా గడిచిన నాలుగున్నర దశాబ్దాలుగా ఇక్రిశాట్ ప్రస్థానం కొనసాగుతోంది. ఎన్నో సవాళ్ళు, మరెన్నో మైలురాళ్లతో రైతు శ్రేయస్సే లక్ష్యంగా మెట్ట ప్రాంత వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి చిన్న, సన్నకారు రైతులకు అండదండగా నిలవాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్రం లోని, హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్) తమ కార్యకలాపాలను కొనసాగిస్తోంది.

వేరుసెనగ, కంది, శనగ, జొన్న, సజ్జ, ఇతర చిరుధాన్యాల పంటల్లో ఉత్పత్తి, ఉత్పాదకాలు పెంచి రైతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు చేస్తున్న ఈ అంతర్జాతీయ సంస్థ తెలుగు ప్రజల వరప్రదాయిని. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి లభిస్తున్న సహాయ సహకారాలు కూడా ఈ సంస్థ సాధించిన విజయాలకు ముఖ్య కారణమని చెప్పవచ్చు.

తెలంగాణలో విజయగాథలు:

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సుస్థిరాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో, ప్రభుత్వేతర, ప్రైవేటురంగ సంస్థలతో, స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాలయంతో, ముఖ్యంగా రైతాంగంతో కలిసి ఎన్నో బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన రైతులను మార్కెట్‌కు అనుసంధానించటం, వారి ఉత్పత్తులకు విలువ జోడించి ఆర్థికంగా బలపడేలా చేయటం జరిగింది. నూతనంగా ఏర్పాటైన వనపర్తి జిల్లాలో వేరుసెనగ రైతాంగానికి మేలు చేసేలా చిన్నతరహా ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పి వివిధ రకాల వేరుసెనగ ఉత్పత్తులను గ్రామస్థాయిలోనే తయారుచేసేలా తీర్చిదిద్దటం, దాదాపు యాభై వరకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ అంకుర పరిశ్రమలను నెలకొల్పేలా ప్రోత్సహించటం మచ్చుకు కొన్ని ఉదాహరణలు. రైతులు ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేలా సమాయత్తం చేయటం, నూతన శాస్త్రీయ పద్ధతులను త్వరితగతిన రైతులకు చేరవేయటం, వర్షాభావ పరిస్థితులను, చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులనిచ్చే వంగడాలను అభివృద్ధి పరిచి రైతులకు అందివ్వటంలో ఇక్రిశాట్ సఫలీకృతం అయిందని చెప్పవచ్చు.

కందిలో:

★ తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో దాదాపు మూడులక్షల హెక్టార్లలో వర్షాకాలంలో సాగుచేస్తున్న ఒక ప్రధాన పంట కంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారితో కలిసి మారుతి(1986), ఆశా(1993) లాంటి అధిక దిగుబడులనిచ్చే వంగడాలను అభివృద్ధి చేసి రైతులకు అందించడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో కంది సాగులో దాదాపు యాభై శాతం వాటా ఈ రెండు రకాలదే. తెలంగాణ రైతులు ఇలాంటి వంగడాలతో నూతన శాస్త్రీయ పద్ధతులతో పప్పుదినుసుల సాగులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలంగాణ విత్తనోత్పత్తికి అనువైన ప్రాంతం గనుక అనేక పంటలకు సుస్థిరమైన విత్తనోత్పత్తి నమూనాలను తయారు చేయటంలో, రైతులను ఆ దిశగా సమాయత్తం చేసి, సంఘటిత పరిచి విత్తన వ్యాపారులుగా తీర్చిదిద్దటంలో ఇక్రిశాట్ ముందుంటుంది.

సెనగలో:

★ చలిని, అధిక ఉష్ణోగ్రతలను, చీడపీడలను తట్టుకొనే రకాలను అభివృద్ధి చేయటం వల్ల ఈ ప్రాంతంలో, ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో శనగ పంట విస్తరించింది.

జొన్నలో:

తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ప్రధానంగా ఆహార, పశుగ్రాస పంటగా జొన్న సాగు చేస్తున్నారు. గడిచిన కొన్నేళ్లలో స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాల యంతో కలిసి PSV-1, PSV-16, ASH-1, PSH-1 లాంటి వర్షాకాల (ఖరీఫ్) రకాలను, NTJ-2 లాంటి రబీ రకాలను అభివృద్ధి చేసి రైతులకు అందించటం జరిగింది.

ఉంది. రాబోయే రోజుల్లో పర్యావరణ మార్పులను తట్టుకునే సుస్థిర వ్యవ సాయ పద్ధతులను రైతులకు పరిచయం చేసే దిశగా అడుగులు వేస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌తో అనుబంధం:

అనంతపురం జిల్లాలో 2002లో మొదలైన వినూత్న పథకం 'రైతులను పరి శోధనలో భాగస్వాములను చేస్తూ వారికి అనువైన రకాలను గుర్తించటం'. ఈ పథకంలో భాగంగా వేరుసెనగలో "ICGV-91114" అనే నూతన వంగ డాన్ని గుర్తించి అభివృద్ధి చేయడం జరిగింది. ఈ నూతన వేరుసెనగ రకం

★ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకం "మిషన్ కాకతీయ". ఈ పథకం వల్ల ఏ విధంగా వ్యవ సాయరంగం అభివృద్ధి చెందుతుందో శాస్త్రీయంగా పరిశోధన చేయాలని ఇక్రిశాట్‌ను కోరడం గర్వించదగ్గ విషయం.

నూతన సజ్జ రకాలు:

ఆహార పంటల్లో పోషక విలువలు పెంచి, తద్వార ప్రజల్లో పోషకాహార లోపాలను సరిదిద్దాలనే ఉద్దేశంతో ఇక్రిశాట్ పరిశోధనలు ప్రారంభిం చింది. ఈ క్రమంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా అధిక ఇనుము కలిగిన సజ్జ రకం 'ధనశక్తి'ని అభి వృద్ధి పరిచి దేశవ్యాప్తంగా రైతులకు అందుబాటులోకి తెచ్చాం. అంతేకా కుండా ICMH-1201 అనే మరొక సంకరజాతి సజ్జ రకాన్ని కూడా ఉత్తర భారతదేశ రైతులకు అందిం చడం జరిగింది.

గిరిజనులకు సాయం:

ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల్లో నివసించే గిరిజనుల్లో రక్తహీనత, పోషకాహార లోపాలను సరిదిద్దడానికి ఒక నూతన ప్రాజెక్ట్‌ను చేపట్టాం. దీనిలో భాగంగా ఐదువేల మంది మహిళలు, 3-6 ఏళ్ల వయస్సు పిల్లలు, ఎదుగుతున్న బాలికలు ఇక్రిశాట్ అందించే పోషకాహార ఉత్పత్తులను అందుకోనున్నారు.

ఆవిష్కరణల కేంద్రం:

రైతుల భవిష్యత్ అవసరాల దృష్ట్యా వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం పెంచి మరిన్ని నూతన ఆవిష్కరణలు అవ సరమని భావించి 'ఇక్రిశాట్ ఆవిష్కర ణల కేంద్రాన్ని' ప్రారంభించింది. ఇందులో దాదాపు 40 మంది సాంకే తిక నిపుణులు కూర్చునే సామర్థ్యం

ఆదర్శ వాటర్‌షెడ్ కొత్తపల్లి

నీటి సంరక్షణ, భూసార పరిరక్షణ, పొలాల్లో పోషక లోపాలను సరిదిద్దటం, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం లాంటి కార్యక్రమాలు ఒక గ్రామంలో పేదరికాన్ని నిర్మూలించి అభివృద్ధి పథంలో నడిపిస్తాయని చెప్పడానికి రంగారెడ్డి జిల్లాలోని కొత్తపల్లి గ్రామం ఒక చక్కటి ఉదాహరణ. ఇక్కడ ఇక్రిశాట్ 'ఆదర్శ వాటర్‌షెడ్' నిర్మించి వ్యవసాయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరిస్తే ఒక గ్రామం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని చెప్పడానికి కొత్తపల్లి గ్రామం ఒక వేదిక.

స్వల్పకాలంలో అంటే దాదాపు 100-110 రోజుల్లోనే చేతికి రావటం, వర్షాభావ పరిస్థితులను, చీడపీడలను తట్టుకొని మంచి దిగుబడులు ఇవ్వడంతో రైతులు ఈ రకం సాగువైపు మొగ్గుచూపేలా చేశాయి. తర్వాత ఐదేళ్ల కాలంలో (2004-2009) ఇతర వేరుసెనగ వంగడాలతో పోల్చితే ఈ రకం సుమారు 23 శాతం అధిక దిగుబడి, 36 శాతం అధిక ఆదాయాన్ని రైతులకు అందించినట్లుగా ఒక అధ్యయనంలో తేలింది.

యంత్రానికి అనువైన సెనగ రకం:

సెనగలో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో యంత్రంతో పంటకోసే శనగ (NBeG-47) రకాన్ని ఆచార్య రంగావర్శిటీలో అభివృద్ధిచేసి అందించాం. వ్యవసాయరంగంలో కూలీల కొరతను అధిగమించడం, ముఖ్యంగా మహిళా రైతులకు శ్రమ తగ్గించడం ఈ రకం ముఖ్య ఉద్దేశాలు. తక్కువ పంటకోత ఖర్చుతో, పంటకోత సమయంలో వచ్చే తుపానుల బారిన పడకుండా చాలా తక్కువ సమయంలో యంత్రాలను ఉపయోగించి కోత చేపట్టే విధంగా ఈ శనగ రకం రైతులకు ఎంతో మేలు చేయనుంది.

నీటి సంరక్షణ కేంద్రాలు:

వర్షపు నీటిని సేకరించడం, నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భజలాలను పెంపొందించే దిశగా అనంతపురం జిల్లాలో అనేక వాటర్‌షెడ్ (నీటి సంరక్షణ కేంద్రాలు)లను నిర్మించడం జరిగింది. స్థానిక ప్రభుత్వేతర సంస్థ ఆయిన 'సమతా సొసైటీ' ఆధ్వర్యంలో ఇక్రిశాట్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారి ఆర్థిక సహకారంతో వీటిని నిర్మించడం జరిగింది. వీటి ద్వారా 35,600 క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో పాటు దాదాపు 70 వేల క్యూబిక్ మీటర్ల నీటి ఉపరితల ప్రవాహాన్ని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించుకునే వెసులుబాటు కలిగింది. సాగునీటి అవసరాల కోసమే కాకుండా తాగునీటికి, జీవాల పెంపకానికి కూడా ఈ నీరు అనువుగా ఉంటుంది.

ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు:

ఇటీవలే అనంతపురం జిల్లాలో వాల్‌మార్ట్ ఫౌండేషన్ సహకారంతో రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా, వారి ఆదాయం రెట్టింపయ్యేలా వ్యవసాయరంగంలో ఒక నూతన వ్యాపార నమూనాను ఆవిష్కరించాం. దీనిలో భాగంగా చిరుధాన్యాలు, పప్పుదినుసుల ప్రాథమిక ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడం జరిగింది. వీటివల్ల దాదాపు ఆరువేల మంది రైతులకు (రెండువేల మంది మహిళా రైతులతో సహా) ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. రైతు పండించే పంటనుంచి వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయడం, తద్వార విలువను జోడించడం, వాటి మార్కెట్ పరిధిని పెంచడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశాలు.

సుస్థిర వ్యవసాయాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇక్రిశాట్‌తో భాగస్వామ్య ఒప్పందం చేసుకోవడం రాబోయే రోజుల్లో రైతులకు మరింత ఉపయుక్తంగా ఉండబోతోంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇక్రిశాట్ సౌజన్యంతో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా నూతన శాస్త్రీయ పద్ధతులతో వ్యవసాయరంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్నాం.

పంట నష్టాలను గుర్తించే మొబైల్ యాప్:

సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయరంగంలో ఎలాంటి మార్పులకు శ్రీకారం చుడుతుందో చెప్పటానికి 'ప్లాంటిక్స్' యాప్ ఆవిష్కరణ చక్కటి ఉదాహరణ. ఈ మొబైల్ యాప్ 30 పంటలకు సంబంధించి దాదాపు 5 లక్షల ఫోటోలను తనలో నిక్షిప్తం చేసుకొని, 120 రకాల పంట తెగుళ్ళు, చీడపీడల గురించిన సమాచారాన్ని రైతులకు క్షణాల్లో అందిస్తుంది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లోని రైతులకు దీనికి సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అందించాం. రైతులు ఈ ఆవిష్కరణను యాప్ రూపంలో తమ చరవాణుల్లో నిక్షిప్తం చేసుకొని పంటలకు ఆశించే చీడపీడలు, పోషక లోపాల గురించి తొలిదశలోనే తెలుసుకొని నివారణ చర్యలు చేపట్టే దిశగా వెసులుబాటు కల్పిస్తోంది. ఈ ఆవిష్కరణ వ్యవసాయ విస్తరణ విభాగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ ఆవిష్కరణను జర్మనీకి చెందిన 'పీట్' అనే ఒక అంకుర సంస్థ అభివృద్ధి చేసింది. దీనిలో ఇక్రిశాట్, ఆచార్య రంగావర్శిటీలు పాలుపంచుకోవటం తెలుగు రాష్ట్రాల రైతులకు ఒక వరం అని చెప్పుకోవచ్చు.

మెట్ట రైతుల మేలు కోసం:

ఏటా కుచించుకుపోతున్న వ్యవసాయ యోగ్యమైన భూములు, వాతావరణ మార్పులు, ఇతర వ్యవసాయరంగ సమస్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 80 కోట్ల ప్రజలకు ఆహారభద్రత, పౌష్టికాహారం అందించటం ప్రశ్నార్థకంగా మారనుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నూతన ఆవిష్కరణలు, వివిధ రంగాలకు చెందిన శాస్త్రవేత్తలు బృందాలుగా కలిసి పనిచేయటం, ప్రభుత్వరంగ తోడ్పాటు ఎంతో కీలకం కానున్నాయి. ఈ తరుణంలో ఇక్రిశాట్ 'నేను సైతం' అంటూ అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న, సన్నకారు, మెట్టప్రాంత రైతులకు నూతన ఆవిష్కరణలతో వ్యవసాయరంగ సంక్షోభాన్ని తనవంతు కృషి ద్వారా ఆశావహ దృక్పథంతో ముందుకు సాగుతోంది.

అత్యంత ప్రతిష్టాత్మకమైన 'అన్నదాత' మాసపత్రిక యాభై వసంతాలు (స్వర్ణోత్సవం) పూర్తి చేసుకొంటున్న శుభసందర్భంగా నా శుభాభినందనలు. రైతు సమాజానికి చేస్తున్న సేవలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు పాఠకులు, వ్యవసాయరంగ శ్రేయోభిలాషులకు అందిస్తున్న విలువైన సమాచారానికి సదా అభినందనీయులు. రాబోయే కాలంలో మరింత ఉపయుక్తంగా రైతులకు చేరువవుతారని ఆశిస్తున్నాను...

డా. పీటర్ కార్‌బెర్రి,
ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్,
హైదరాబాద్.


www.capitalhotel.in
CHECK INTO THE LUXURIOUS
DESTINATION AT GUNTUR
THE CAPITAL
HOTEL
ELITE COMFORT AT EASE
LUXURY ROOMS | RESTAURANT
CAFE | BANQUET HALLS
6th Lane, Brindavan Gardens, Guntur
E: info@capitalhotel.in
FOR BOOKINGS : 0863 - 234 5454

తాజాదనానికి
అతి పెద్ద చిరునామా
విజేత సూపర్‌మార్కెట్స్
విజేత
Fresh Healthy Living
SINCE
1999
In Customer Service
VIJETHA
Fresh Healthy Living
విజేత సూపర్‌మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ • విశాఖపట్నం • గుంటూరు • విజయవాడ
కస్టమర్ కేర్ : 040 2303 4165 / 4185 ఈ-మెయిల్ : customercare@vijetha.in

ఓ భూమిపుత్రుడి కల

అన్నదాత



రైతుల కోసం ప్రత్యేక పత్రిక... ఈనాడులో 45 ఏళ్ల నుంచి రైతేరాజు పేరుతో వారీ కాలమ్... రెండేళ్ల నుంచి ప్రత్యేక పేజీలు.. ఈటీవీ ఛానళ్లలో తొలిరోజు నుంచి ప్రత్యేక బులెటిన్లు. కొత్తగా వచ్చిన ఈటీవీ భారత్‌లోనూ రైతుల కోసం అన్ని భాషల్లోనూ ప్రత్యేక విభాగాలు... ఇవేవీ లాభాల్ని తెచ్చిపెట్టేవి కావు.

అయినా రామోజీరావు రైతుల కోసం ఇంతగా ఎందుకు ఆలోచిస్తున్నారు? ఎందుకంటే ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియని నేలమ్మను అమితంగా ప్రేమించే వాడాయన!!



రామోజీరావు గారిది వ్యవసాయ కుటుంబం. తాతముత్తాతల నుంచి వారి కుటుంబం వ్యవసాయంపైనే ఆధారపడి ఉండేది. వాళ్లకు కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా పెదపారుపూడి గ్రామంలో వంశపారంపర్యంగా వస్తున్న 6 ఎకరాల భూమి ఉండేది. రామోజీరావు చిన్నతనంలో ఖాళీ దొరికినప్పుడు సెలవుల్లో పొలానికి వెళ్లి వ్యవసాయ పనుల్లో పాలుపంచుకుంటూ ఉండేవారు. అలా ఆయనకు మట్టితో, నేలతో చిన్నప్పటి నుంచి బంధం ఏర్పడింది.

రామోజీరావు చదువు పూర్తయ్యాక ఉద్యోగం నిమిత్తం ఢిల్లీ చేరుకున్నారు. కొన్నాళ్లు వ్యాపార ప్రకటనల సంస్థలో పనిచేశారు. తర్వాత సొంత వ్యాపారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. అప్పుడు పెట్టుబడి కోసం విధిలేని పరిస్థితుల్లో తాతముత్తాతల నుంచి వస్తున్న పొలాన్ని అమ్మాల్సి వచ్చింది. వ్యవసాయం అన్నా, పొలం అన్నా ఎంత ఇష్టం ఉన్నా మరోమార్గం లేకపోయింది. కానీ భూమిని అమ్మినందుకు ఆయనకు అపరాధ భావన ఏర్పడిపోయింది. భూమిని, వృత్తిని, ఊరిని వదిలేసి రావాల్సి వచ్చిందనే భావన మరోవైపు ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. ఆరోజే నిర్ణయించుకున్నారు రామోజీ. తను స్థిరపడ్డాక వ్యవసాయరంగంతో నిరంతర అనుబంధాన్ని కొనసాగించాలని ఆ రంగానికి తనకు చేతనైనంత సేవ చేయాలని...

కాలం పరిగెడుతోంది. రామోజీ వివిధ వ్యాపారాల్లో ప్రవేశించారు. అప్పుడప్పుడే పుంజుకోవడం ప్రారంభించారు. ఆయన మనసు మాత్రం పొలం వైపు లాగుతోంది. కొంత భూమిని కొని సాగుచేస్తే తనకు మాత్రమే లాభం. అది ఆయన లక్ష్యం కాదు. అయన దృష్టి అంతకన్నా సమున్నతమైంది. దేశానికి అన్నం పెట్టే రైతన్నల జీవితాల్ని మార్చాలి. ఏం చేయాలి? ఏం చేయగలను? ఈ ప్రశ్నలకు సమాధానాల్ని అన్వేషిస్తూ సాగారు. ఆ క్రమంలో 1967 నుంచి 1969 వరకూ ఖమ్మం జిల్లాలో వసుంధర ఫెర్టిలైజర్స్ పేరుతో ఎరువుల వ్యాపారాన్ని ప్రారంభించారు. తద్వారా నేనూ రైతు కుటుంబీకుడినే అనే సంతృప్తి పొందారు. అయినా అంతరంగ మథనం సాగుతూనే ఉంది. ఆ సంఘర్షణలో నుంచి ఉద్భవించిందే వ్యవసాయ పత్రిక ఆలోచన. అప్పటికీ వ్యవసాయం అంతా పాత పద్ధతుల్లోనే జరుగుతోంది. పరిశోధన సంస్థలు ఉన్నా, ఎన్నో పరిశోధనలు జరుగుతున్నా వాటి ఫలితాలు రైతుల ముంగిటికి చేరడం లేదు. ఈ పరిస్థితులను మార్చాలని రామోజీరావు కంకణం కట్టుకున్నారు. దానికి ఆయన ఎంచుకున్న మార్గమే పత్రిక. అన్నదాత పత్రిక ప్రారంభించిన తర్వాత ఖమ్మంలో ఎరువుల వ్యాపారానికి స్వస్తి పలికారు. తన శక్తియుక్తుల్ని, వనరుల్ని మరింత ఉన్నత లక్ష్యానికి మళ్లించేందుకు ఈ నిర్ణయం.

1969లో అన్నదాత పత్రిక మొదలు పెడుతున్నాం అని రామోజీరావు అనగానే మిత్రులు, శ్రేయోభిలాషులు వారించారు. పత్రికలు చదివి ఎవరు వ్యవసాయం చేయరు. నష్టాలపాలవుతావు అని హెచ్చరించారు. దానికి అయన.. నేను లాభాల కోసం ఈ పత్రికను ప్రారంభించడం లేదు. మనందరం రైతు కుటుంబాల నుంచి వచ్చాం తిరిగి వాళ్లకు ఎం చేస్తున్నాం? అందుకే నేను ఎంచుకున్న మార్గం ఇది. రైతులకు ఆధునిక వ్యవసాయపద్ధతుల్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వెన్నుదన్నుగా నిలవాలన్నది నా ఆకాంక్ష. ఈ క్రమంలో నష్టాలొచ్చినా పర్వాలేదు. అని దృఢంగా చెప్పారు. ఆయన పట్టుదల చూసి ఆ తర్వాత ఎవరూ ప్రతికూలంగా మాట్లాడలేదు.

పత్రిక ప్రారంభానికి ముందు రామోజీరావు చాలా కసరత్తు చేశారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏంటి? వాటికి మనం పత్రిక ద్వారా ఎలాంటి పరిష్కారాలు చూపగలం? రైతులకు ఎలాంటి తోడ్పాటు కావాలి? ఏయే అంశాలు ఆసక్తికరంగా వారికి అర్థమయ్యేలా చెప్పాలి? అన్న విషయాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యవసాయ అధికారులు, సీనియర్ రైతులు తదితరులతో సుదీర్ఘ చర్చలు, మేధోమథనం జరిపారు. ఆ తర్వాతే అన్నదాత పత్రికకు ఒక రూపాన్ని ఇచ్చారు. ఈ కసరత్తు చేస్తున్న సమయంలో ఆయనకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డా.అప్పారావు, డా.వాసిరెడ్డి నారాయణరావు, వై.హనుమంతరావు, డా.మొవ్వ రామారావు, డా.వి.రంగారావు... ఇలా ఎందరో ఉద్దండులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆప్తమిత్రులయ్యారు. మళ్లీ ఇంతే అధ్యయనాన్ని ఈటీవీ ఛానళ్లలో అన్నదాత, జైకిసాన్ బులెటిన్లను ప్రారంభించే ముందూ చేశారు. దృశ్యరూపంగా రైతులకు సమాచారాన్ని ఆసక్తికరంగా, ప్రయోజనకరంగా అందించడం ఎలా అన్న దానిమీద విస్తృత అధ్యయనం చేశారు.

రైతులకు మేలు జరిగే అన్ని మార్గాలనూ అన్నదాత పత్రికలో సూచిస్తారు. ఉదాహరణకు

అప్పట్లో రైతులు తరాల నుంచి ఒకే పంటను పండించేవారు. లాభనష్టాలతో నిమిత్తం లేకుండా అదే పంటను సాగు చేసేవారు. ఈ పద్ధతిని విడనాడి, ప్రత్యామ్నాయ పంటల్ని ఎంచుకుంటే రైతు లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. కరివేపాకు, కొత్తిమీర, బొప్పాయి, అధిక దిగుబడులను ఇచ్చే కూరగాయల సాగు, వివిధ రకాల పూలసాగు గురించి పరిచయం చేశారు. పరిశోధన సంస్థల్లో ఉద్భవించిన వాటిలో సఫలమైన ఎన్నెన్నో రకాల విత్తనాలు, వంగడాలను ఎప్పటికప్పుడు రైతులకు పరిచయం చేసి, వాటిని పొందటం ఎలా? సాగులో జాగ్రత్తలు వంటివి తెలియజేసేవారు. కేవలం వ్యవసాయం మీదే ఆధారపడటం కాకుండా అనుబంధరంగాలైన చేపలు, కోళ్లఫారాలు, పట్టు పురుగుల పెంపకం వంటి వాటిలో ప్రవేశించి రైతులు మంచి లాభాలు ఆర్జించవచ్చని ప్రేరేపించారు. ఏది చెప్పినా, ఎంత చెప్పినా స్థానికతను, తెలుగు వారి మనోభావాలను, ఆలోచనలను దృష్టిలో పెట్టుకుని చెప్పడం అన్నదాత పద్ధతి. అందుకే కుందేళ్ల పెంపకం వంటి కొన్ని విషయాలు అంత లాభదాయకం కావన్న అంచ

అన్నదాతకు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అవార్డు

నాతో ప్రోత్సహించలేదు. ఆచరణీయత, దాంట్లో ఉండే సాధక బాధకాలను విడమరిచి చెప్పడమూ రైతు క్షేమం కోసమే. ఏదో ఒకరోజు ఈ పద్ధతి రైతన్నకు నష్టం కలిగిస్తుంది. అన్న అనుమానం కలిగితే చాలు దానికి దూరంగా ఉంటారు. మనం ఇచ్చే సమాచారం వల్ల రైతులు వేలంవెర్రిగా చేసి, నష్టాల పాల వ్వకూడదన్న జాగ్రత్త అన్నదాతలో ప్రతి అక్షరం వెనుకా ఉంటుంది.

అన్నదాత ప్రారంభంలో ఇన్నిరకాల మాధ్యమాలు లేవు. ఉన్నవాటిలో వ్యవసాయానికి సంబంధించిన విషయాల ప్రాధాన్యం చాలా తక్కువగా ఉండేది. అందువల్ల రైతులకు సమాచారం తెలిసే మార్గాలు అతి తక్కువ. ఈ కారణంగా సాగులో సంకరజాతి వంగడాలు, టిష్యుకల్చర్, షేడ్‌నెట్ ఫార్మింగ్, కొత్త పద్ధతులు ఇతర రైతుల ప్రయోగాలు, కొత్తగా ఆవిష్కరిస్తున్న పరికరాలు, ఎరువులు, పురుగుమందులు, ఆధునిక శాస్త్రీయ పద్ధతులు వంటివి తెలిసే అవకాశం ఉండేది కాదు. అయితే అన్నదాత ఈ లోటును తీర్చింది. చెక్కనాగళ్ల స్థానంలో వచ్చిన ఇనుప నాగళ్ల నుంచి గోబర్ గ్యాసు, అత్యాధునిక వరికోత నూర్పిడి యంత్రాల వరకూ ఎన్నెన్నో పరికరాలను పరిచయం చేసింది. ఏదైనా పరికరం వస్తే, అది నిజంగా రైతులకు ఉపయోగపడుతుందని నమ్మితేనే దాని గురించి తెలియజెప్పింది. తనకు నమ్మకం కలిగించని వాటిని దీర్ఘకాలంలో పెద్దగా

అన్నదాత తొలి సంచిక



అన్నదాత ప్రారంభ సంచిక ఆవిష్కరణ

పనికిరాని వాటికి దూరంగా ఉంది. అలాగే రైతులు సాగులో చేస్తున్న పొరపాట్లను తెలియజెబుతుంది. సరైన పద్ధతులను పాటించేలా, ఉత్పత్తుల్లో నాణ్యతను పెంచుకుని మంచి ధర రాబట్టుకునేందుకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించి చైతన్యాన్ని తెచ్చింది.

వ్యవసాయ పరిశోధన స్థానాలు, శాస్త్రవేత్తలు, రైతులకు మధ్య వారధిగా నిలిచింది. ఈనాడు స్థాపించిన తర్వాత ఈ బంధం మరింత పెరిగింది. ఈనాడుకున్న వేలమంది విలేకరుల యంత్రాంగం ద్వారా రైతులకు ఉపయుక్తమైన ఏ చిన్న సమాచారమూ జారిపోకుండా జాగ్రత్త తీసుకున్నారు. అలా సమాచారం మరింతగా పెరిగింది. ఎందరో అభ్యుదయ రైతులను, వారి ప్రయోగాలను, విజయాలను, వైఫల్యాలను రైతులోకానికి పరిచయం చేసింది. వారినుంచి పాఠాలు నేర్చుకుని మరెందరో రైతులు లాభాల బాటన నడిచేలా ప్రేరణ కలిగించింది. అదే కాదు రైతుల అవసరాలు, కష్టాలు, కడగండ్లనూ అన్నదాత పత్రిక ద్వారా ఎప్పటికప్పుడు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి అండగా నిలుస్తోంది.

అన్నదాత నడక కాలానికి ముందే సాగుతుంది. వచ్చే రెండు, మూడు నెలల్లో రైతులు ఏయే పంటలు సాగుచేయాలి? ఏం చేయకూడదన్న విషయాలను ముందే అప్రమత్తం చేస్తుంది. పశువులు, పక్షులు, చేపలు వంటి వాటి విషయంలో ఏం జాగ్రత్తలు తీసుకోవాలి? వాటి పోషణలో ఏం మార్పులు చేయాలి వంటి అన్ని విషయాల్లోనూ అప్రమత్తం చేస్తుంది.

ప్రతి చిన్న విషయంలోనూ రామోజీరావు ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. దానికి నిదర్శనం అన్నదాతకు తొలి సంపాదకులుగా కె. ఎస్. రెడ్డిని ఎంపిక

క్షేత్ర పర్యటనలో రామోజీరావు

చేయడం. సాధారణంగా వ్యవసాయ శాస్త్రవేత్తలకు అపార పరిజ్ఞానం ఉంటుంది. కానీ ఎంత పరిజ్ఞానం ఉన్నా దాన్ని పాఠకులకు అర్థం అయ్యేలా చెప్పలేకపోతే శ్రమంతా బూడిదలో పోసినట్టే అవుతుంది. అదే వ్యవసాయం పట్ల అపార ఆసక్తి ఉన్న ఓ పాత్రికేయుడు, ఆ పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తల నుంచి తెలుసుకుంటే చక్కగా పాఠకులకు అందించగలడు. అందుకే కె. ఎస్. రెడ్డిని ఎంపిక చేశారు. ఇదే పద్ధతిని ఈటీవీలోనూ అనుసరించారు. ఈనాడు-ఈటీవీ యంత్రాంగంలోని పాత్రికేయుల్లో వ్యవసాయం పట్ల బాగా మక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి కొద్దిపాటి శిక్షణ ఇచ్చి ఆ కార్యక్రమాల బాధ్యతలను అప్పగించారు.

1974లో ఈనాడు పత్రికను ప్రారంభించారు. అందులోనూ అదే స్ఫూర్తి. తొలిరోజు నుంచి రైతులకోసం ప్రత్యేక శీర్షిక ప్రారంభించారు. దానికి ఆయన పెట్టిన పేరు 'రైతేరాజు' మొదట్లో అప్పుడ

ప్పుడూ వచ్చిన ఈ శీర్షిక 1985 ఆగస్టు నుంచి రోజువారీగా మారింది. అప్పటినుంచి ఇప్పటివరకూ ఈనాడులో నిరాఘాటంగా వస్తున్న శీర్షిక ఇదొక్కటే. ఇటీవలే ఈ శీర్షిక విస్తృతమై జిల్లా పత్రికల్లో ప్రత్యేక పేజీలుగా రూపాంతరం చెందింది.

1995లో ఈటీవీ పెట్టగానే 'అన్నదాత' బులెటిన్ ప్రారంభించారు. రోజువారీ దృశ్యరూపంగా ఎలా ఉండాలా అన్నది కొత్తగా ఆలోచించారు. రైతులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేశారు. 2003లో ఈటీవీ2 ప్రారంభించారు. ఇందులోనూ రైతుల కోసం జైకిసాన్ పేరుతో బులెటిన్ ప్రారంభించారు. ఈటీవీ, ఈటీవీ2 రెండు ఛానళ్లలోనూ ఈ బులెటిన్లను ప్రైం టైంలో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయంలో ప్రకటనల విభాగం వారు విముఖత వ్యక్తం చేశారు. ఆ సమయాల్లో వేరే కార్యక్రమాలను ప్రసారం చేస్తే, ప్రకటనలు ఎక్కువగా వస్తాయన్నది వారి ఆలోచన. దానికి రామోజీరావు సమాధానం... 'రైతులు ఇంట్లో ఉండేది ఉదయం. రాత్రి వేళల్లో వారి కోసం ఇస్తున్న కార్యక్రమాలను వాళ్లు ఇంట్లోలేని సమయంలో ప్రసారం చేస్తే ప్రయోజనం ఏముంది? డబ్బులు రాకపోయినా పర్వాలేదు. వారికి ఉపయోగపడటానికి మించిన సంతృప్తి నాకు మరేమీ ఇవ్వదు. ఈ కార్యక్రమాలు మాత్రం ఆ వేళల్లో ప్రసారం కావలసిందే'... అప్పటినుంచి ఇప్పటివరకూ అవే వేళల్ని కొనసాగిస్తున్నారు.

తెలుగులో అన్నదాత పత్రిక అద్భుత విజయాన్ని అందుకున్న రామోజీరావు దృష్టి దేశవ్యాప్తం అయ్యింది. ఇతర రాష్ట్రాల రైతులకూ మన సేవల్ని ఎందుకు అందించకూడదన్న ఆలోచన మొగ్గతొడిగింది. ఈసారి ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ రంగాలపై అధ్యయనం మొదలు పెట్టారు. దేశమంతా పరిశీలించినా తొలిదశగా కన్నడ, మరాఠీ, బెంగాళీ భాషల్లో పత్రికలను ప్రారంభించారు. కొద్ది కాలంలోనే విజయపథంలోకి దూసుకువెళ్లారు. ఆయా రాష్ట్రాల రైతన్నల అభిమానాన్ని చూరగొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు పంపిణీ యంత్రాంగమే అన్నదాతనూ పాఠకులకు అందించేది. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి సొంత యంత్రాంగం లేకపోవడం వల్ల స్థానిక పంపిణీదారులపై ఆధారపడాల్సి వచ్చింది. కొన్నాళ్లు చక్కగా సాగినా తర్వాత పంపిణీరంగ సమస్యల వల్ల ఆ రాష్ట్రాల్లో పత్రికను నిలిపివేయాల్సి వచ్చింది. ఇది తనకు బాగా బాధపెట్టిన విషయాల్లో ఒకటిగా రామోజీరావు చెబుతారు.

సాధారణంగా శక్తికిమించిన అడ్డంకులు ఎదురైతే ఆ పనిని నిలిపివేస్తారు చాలామంది కానీ రామోజీరావు పంథా వేరు. అడ్డంకులు ఎదురైతే రెట్టించిన ఉత్సాహంతో వాటిని అధిగమించడం ఆయన నైజం. ఇతర రాష్ట్రాల్లో అన్నదాత పత్రికలు అందించలేకపోయాననే లోటును పూడ్చుకునేందుకు ఈటీవీ ఇతర భాషల ఛానళ్లలో రైతు కార్యక్రమాలను ప్రారంభించారు. తర్వాత ఆ ఛానళ్లను న్యూస్18 సంస్థకు విక్రయించారు.

దేశవ్యాప్తంగా రైతాంగానికి సేవ చేయలేకపోతున్నాననే లోటును పూరించుకోవడానికే 12 భారతీయ భాషల్లో ప్రారంభించిన సరికొత్త వార్తా మాధ్యమం ఈటీవీ భారత్‌ను ఎంచుకున్నారు. యాప్ ఆధారంగా నడిచే ఈ మాధ్యమంలో అన్ని భాషల్లోనూ వ్యవసాయ బులెటిన్లను అందుబాటులోకి తెస్తున్నారు.

అన్నదాత చదివే, జైకిసాన్ చూసే రైతులు తోటి వారికన్నా నాలుగడుగులు ముందు ఉండాలని నాలుగు రాళ్లు ఎక్కువ ఆర్జించాలన్నది రామోజీరావు ధ్యేయం. ఈ అయిదు దశాబ్దాల్లో అన్నదాత కృషి ఫలితాలను అందుకోని పల్లె తెలుగునాట లేదంటే అతిశయోక్తి కాదు. దానికి దేశంలో మరే వ్యవసాయ పత్రికకూ లేనంతగా మూడున్నర లక్షల సర్క్యులేషనే నిదర్శనం. అన్నదాత ఆధారంగా తమ జీవితాలను మెరుగు పరచుకున్న వేలాది రైతుకుటుంబాలే సాక్ష్యం.



ఎం. నాగేశ్వరరావు
సీనియర్ అసోసియేట్ ఎడిటర్,
ఈనాడు.

VIKAS The Leader In CBSE
Legacy Continues...
Founder & Chairman
Sri Surapaneni Koteswara Rao (Late)
Adish Shah
HT No. - 4099279
497/500
Xth
1st
In Telangana & Andhra States
2nd
In South India
3rd
In India
MPC
484/500
XII
BiPC
482/500
XII
Com.
473/500
XII
KALYANI ADS
Epistemo
Vikas Leadership School
Pre-Nursery to X | CBSE & Cambridge
Nallagandla, Hyderabad
www.epistemoglobal.com
+2
Integrated
Course
IIT - NEET - AIIMS
Hostel Facility Available
HOLISTIC EDUCATION BEYOND SCHOOLING
VIKAS
The Concept School
Bachupally,Hyderabad
www.vikasconcept.com

భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానిదే కీలకపాత్ర. ప్రస్తుతం వ్యవసాయ వృద్ధి చాలా తక్కువగా ఉంది. గడిచిన నాలుగేళ్ళలో అది 2.5 శాతం వార్షిక వృద్ధినే నమోదు చేసింది. వ్యవసాయోత్పత్తులకు తక్కువ ధరలు లభిస్తున్నాయి. రైతు ఆదాయం పడిపోతోంది. దీంతో మొత్తం వ్యవసాయరంగమే సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.

సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా

వ్యవసాయ వ్యూహం

వ్యవసాయ ఆదాయాలు పడిపోవడంతో గతేడాది కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రైతులు ఉద్యమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో వ్యవసాయరంగంపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగం ఇప్పటికే అనేక సమస్యలు ఎదుర్కొంటుండటంతో సుస్థిరత కొరవడింది. దిగుబడులు పెరగడం లేదు. వరద నీటి ముంపు, భూసార క్షీణత, ధరల్లో హెచ్చుతగ్గులు, ప్రకృతి విపత్తులు, చిన్న కమతాల వంటి సమస్యలు వేధిస్తున్నాయి. పంట వేసినప్పటి నుంచి మార్కెటింగ్ దాకా రైతులకు అనేక సమస్యలు, సవాళ్ళు, ఎదురవుతున్నాయి. వ్యవసాయాభివృద్ధికి సంబంధించి మూడు లక్ష్యాలను సాధించాల్సి ఉంది. అవి: 1) ఉత్పత్తి పెంచి అధికవృద్ధి సాధించడం 2) వెనకబడిన ప్రాంతాలు, చిన్న రైతులు, మహిళలపై దృష్టిసారించి సమ్మిళిత అభివృద్ధి సాధించడం 3) వ్యవసాయంలో సుస్థిరాభివృద్ధి సాధించడం. ఈ లక్ష్యాల సాధనకు వ్యూహాన్ని, కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిన విధానాలు, తీసుకురావాల్సిన సంస్కరణ లేమిటో పరిశీలిద్దాం.

భారతదేశంలో వ్యవసాయ అభివృద్ధికి అనేక సవాళ్ళు ఎదురవుతున్నాయి. వాతావరణ మార్పు, పట్టణీకరణ, వలసలు, ఆటోమేషన్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలు, పెరుగుతున్న అసమానతలు, అమెరికా విధానాలు బ్రెక్సిట్, వాణిజ్య యుద్ధాలు, ఆత్మరక్షణ వాదం వంటి దేశీయ అంశాలు వాటిలో ముఖ్యమైనవి. ఈ అంశాలతో పాటు ప్రపంచీకరణ పట్ల పెల్లుబుకుతున్న వ్యతిరేకత వల్ల ఆహార వ్యవస్థలు, వ్యవసాయరంగానికి సంబంధించి నేపథ్యం మారిపోతోంది. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాల నుంచి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. బ్రెజిల్, చైనా, ఇండోనేషియా వంటి దేశాలతో పోలిస్తే మనదేశంలో ఉత్పాదకతలో వృద్ధిరేటు తక్కువ. సాంకేతికత, విస్తరణ, విద్య, రవాణా, ఇంధనం, వ్యవస్థల మీద ఈ దేశాలు అధికంగా పెట్టుబడి పెడుతున్నాయి. ఈ విషయాలన్నింటిలో భారత్ వెనుకబడిపోయింది. వ్యవసాయరంగాన్ని సంస్కరించి, కొత్త దశ-దిశ కల్పించిన ఈ దేశాల నుంచి ఎంతో నేర్చుకోవాలి.

రెండుకాళ్ళ నడక

మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయరంగం, వ్యవసాయేతర రంగాల మీద దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల ముఖచిత్రం మారుతోంది. నాబార్డు ఇటీవల జరిపిన సర్వే ప్రకారం గ్రామీణ ఆదాయంలో 23 శాతమే వ్యవసాయం నుంచి వస్తుంది. రైతులు తమ జీవనాధారం కోసం ఒక్క వ్యవసాయాదాయం మీదనే కాకుండా అనేక వనరుల మీద ఆధారపడాల్సి వస్తోంది. జీవనోపాదుల కోసం వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టాల్సిందే. అదే సమయంలో ప్రజల్ని వ్యవసాయం నుంచి వ్యవసాయేతర రంగాలవైపు మళ్ళించాల్సి ఉంది. రైతు కుటుంబాల ఆదాయాలు పెరగాలంటే వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలు రెండు ముఖ్యమే.

ఆదాయం రెట్టింపు చేయడం

2022 నాటికి వ్యవసాయాదాయాన్ని రెట్టింపు చేయాలంటే వార్షిక ఆదాయవృద్ధి 10శాతం కన్నా ఎక్కువే ఉండాలని అంచనాలు తెలుపుతున్నాయి. 2014-15 నుంచి 2017-18 మధ్య నాలుగేళ్ల కాలంలో రైతు ఆదాయాల్లో వార్షిక వృద్ధి దాదాపు 2.5 శాతమే ఉండటంతో, ఈ లక్ష్యం కష్టసాధ్యంగా కనిపిస్తోంది. రైతు ఆదాయాల రెట్టింపుకోసం వ్యవసాయరంగం (పాడిపంటలు) మీదే ప్రభుత్వం ఆధారపడుతోందనిపిస్తోంది. కానీ, క్రమంగా వ్యవసాయేతర రంగం ప్రాధాన్యం పెరుగుతోంది. వివిధ రకాల రైతుల మధ్య విభిన్నతను ఎవరూ పరిగణనలోకి తీసుకోవడం లేదు. రైతు ఆదాయాలను రెట్టింపు చేయడంలో పర్యావరణ పరమైన అంశాలను మదింపు చేయాలి. 2022 నాటికి రైతు ఆదాయాలను రెట్టింపు చేయాలన్న లక్ష్యాన్ని సాధించినా, సాధించకపోయినా రైతు ఆదాయాలను పెంచే దిశలో ప్రయత్నాలను మాత్రం కొనసాగించాలి. ఉత్పత్తి కన్నా ఆదాయం వైపు దృష్టి సారించడమే సరైన చర్య.

రెండు రకాల వ్యవసాయాలు...

దేశంలో రెండురకాల వ్యవసాయాలు ఉన్నాయి. ఒకటి- తృణధాన్యాల మీద ఆధారపడినది. రెండోది- తృణధాన్యాల మీద ఆధారపడనిది. ప్రభుత్వ విధానాలు ముఖ్యంగా వరి, గోధుమ వంటి తృణధాన్యాలకు అనుకూలంగా ఉన్నాయి. ఈ రెండు పంటలకే పూర్తి మద్దతు లభిస్తోంది. తృణధాన్యాలే కేంద్రంగా ఉన్న ప్రస్తుత విధానాలను మార్చాలి. ఇతర ధాన్యాలమీద దృష్టి సారించాలి.

పంటలు, రైతుల స్వేచ్ఛ వెనుక

వ్యవసాయ జీడీపీని పరిగణనలోకి తీసుకున్నపుడు పంటలు పండించడంతోనే సరిపోదని స్పష్టమవుతోంది. పంటలు, టోకు అమ్మకాలు, గిడ్డం

గులు, రవాణా సదుపాయాలు, శుద్ధి, చిల్లర అమ్మకాలతో కూడుకొన్న విలువ ఆధారిత పద్ధతులను అభివృద్ధి పరచుకోవాల్సి ఉంది. మార్కెట్, ఎగుమతులకు సంబంధించిన ఆంక్షల నుంచి విముక్తి కావాలని రైతులు కోరుతున్నారు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. ప్రస్తుత వ్యవసాయ ఎగుమతులను 3000 కోట్ల డాలర్ల నుంచి 2022 నాటికి 60,000 కోట్ల డాలర్లకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకోసం సుస్థిర ఎగుమతుల విధానం అవసరం. వ్యవసాయంలో కొత్తతరం అంకుర పరిశ్రమలు వస్తున్నాయి. ఉత్పత్తి, శుద్ధి, మార్కెటింగ్, సంస్థాగత వ్యవహారాల పరంగా పలు నవీకరణలను అవి తీసుకువచ్చాయి. పారిశ్రామిక కార్యకలాపాల్లో మార్కెట్ వైఫల్యం, దానిపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరాన్ని విదేశాల్లోని అనుభవాలు చాటి చెబుతున్నాయి.

సమ్మిళిత విధానం

వ్యవసాయంలో అసమానతలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, మహిళలు, యువత, వర్షాధార ప్రాంతాలు, వర్షాభావ ప్రదేశాలు, ఎస్సీ, ఎస్టీ వంటి సామాజిక వర్గాలపై దృష్టిసారించాల్సి ఉంటుంది. వ్యవసాయంలో సమ్మిళితాభివృద్ధికి సంబంధించిన విధానపరమైన అంశాలు అనేకం ఉన్నాయి. సాగురంగంలో మహిళల పాత్ర నానాటికీ పెరుగుతోంది. మహిళాసంఘాలను, బృంద వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే మహిళా వ్యవసాయదారులకు ప్రయోజనం చేకూరుతుంది. సమాచారం, విస్తరణ, పరపతి, ఉత్పాదకాలు, మార్కెటింగ్ పరంగా కొనసాగుతున్న లింగవివక్షకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది.

వ్యవసాయ కుటుంబాలకు ఆరోగ్యం, విద్య

వ్యవసాయ కుటుంబాలు ఆరోగ్యం, విద్యకోసం గణనీయంగా ఖర్చు పెట్టాల్సి వస్తోంది. వాస్తవంగా వైద్య చికిత్స వ్యయాలు వ్యవసాయ కుటుంబాలను



మా యొక్క అధీకృత డీలర్స్ :

తెలంగాణ: ★ సిర్పూర్ కాగజ్‌నగర్ : శ్రీ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్, ★ మహబూబాబాద్ : బాలాజీ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్స్ అండ్ పవర్ టూల్స్ ★ వరంగల్ : చెన్నకేశవ వైండింగ్ వర్క్ షాపు, ★ గద్వాల్ : గణపతి ఇంజనీరింగ్, ★ఆర్మూర్ : మహాలక్ష్మీ ట్రేడర్స్, ★ ఖమ్మం : న్యూ నవరంగ్ ఎంటర్‌ప్రైజెస్, ★సికింద్రాబాద్ : ధీరజ్ ఇంజనీర్స్ ★ ఆర్.ఆర్. ఇండస్ట్రీస్, ★ ప్రైడ్ ఇంజనీర్స్ ★ ప్రైడ్‌సన్ ఇంజనీర్స్ ప్రై. లి., ★ ఆర్.ఎస్. ఎంటర్‌ప్రైజెస్, ★ మిర్యాలగూడ: సురేష్ ఏజెన్సీస్, ★ అశ్వరావుపేట: శ్రీ వెంకటేశ్వరా ఎంటర్‌ప్రైజెస్, ★ కరీంనగర్ : విఘ్నేశ్వరా ఎలక్ట్రికల్ & వైండింగ్ వర్క్స్, ★ సిరిసిల్ల : వెంకట్రాములు & కో. ★ కామారెడ్డి : వెంకటసాయి ఇంజనీరింగ్ & ఎలక్ట్రికల్స్ స్టోర్

కోస్టల్ ఆంధ్ర : ★ విజయనగరం : బాలాజీ ఆగ్రో సర్వీసెస్, ★ ఏలూరు : దేవీశంకర ఎంటర్‌ప్రైజెస్, ★ భీమవరం : చైతన్య కమర్షియల్ కార్పోరేషన్, ★ విజయవాడ : గోదావరి ఎంటర్‌ప్రైజెస్. ★ గుంటూరు : జయతీ మార్కెటింగ్, ★ ఒంగోలు : పావనీ ఎంటర్‌ప్రైజెస్, ★ కాకినాడ : రోహిణీ ఎంటర్‌ప్రైజెస్, ★ రాజమండ్రి : రైజో ఇంజనీర్స్ ★ శ్రీకాకుళం : సాయి దుర్గా సానిటరీ అండ్ హార్డ్‌వేర్, ★ విశాఖపట్నం : సారథి పవర్ సిస్టమ్స్, న్యూవే ఇంజనీరింగ్ ప్రై. లిమిటెడ్, ★ నర్సీపేట : శ్రీ రాజ రాజేశ్వరీ ఎలక్ట్రికల్స్ అండ్ మోటార్ స్పేర్స్, ★ కావలి: శ్రీ శ్రీనివాస ఇంజనీరింగ్ ★ సాలూరు : వాసవి ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్స్ ★తుని : శ్రీ వెంకటేశ్వరా ఇంజనీరింగ్ వర్క్స్, ★ శ్రీకాకుళం: వి.ఎస్.ఆర్. ఓం ఎంటర్‌ప్రైజెస్.

రాయలసీమ : ★ అనంతపురం : బాలం ఎలక్ట్రికల్స్ ★ కడప: కె.కె. ఎంటర్‌ప్రైజెస్ ★ఆదోని :శ్రీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్ ★ పోరుమామిళ్ళ : సాయి బాబా ఏజెన్సీస్ ★ తిరుపతి : శ్రీ సాయి రాం పైప్ ట్రేడర్స్ ★ చిత్తూరు : శ్రీ వినాయక టైల్స్ & సానిటరీ మార్ట్

For further Details Please Contact at
K. Srinivas - 9985251399, G.V. Satyanarayana - 9246607214
TARNAKA SECUNDERABAD - 500017.

రుణగ్రస్తుల్ని చేస్తున్నాయి. ప్రభుత్వ వ్యయం ద్వారా వైద్య, విద్యా సదుపాయాలను పెంపొందించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. అది వీలుకాని పక్షంలో సార్వత్రిక కనీస ఆదాయం తరహాలో వారికి ప్రభుత్వాలు కొంత మొత్తం చెల్లిస్తుండాలి. పోషకాహార పంటలను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయానికి-పోషకాలకు గల సంబంధాన్ని సుదృఢపరచాలి.

వాతావరణ మార్పు ప్రభావాలను తట్టుకోవడంతో పాటు వ్యవసాయంలో చురుకు పుట్టించడానికి, సుస్థిరతకు చేపట్టాల్సిన చర్యలు.

- వ్యవసాయంలో అధికవృద్ధి ఎవరైనా సాధించవచ్చు కానీ, అది సుస్థిరమైనది కావాలి. తక్కువ వనరులను, ఉత్పాదకాలను ఉపయోగించుకోవడం ద్వారా దాన్ని సాధించగలగాలి. వ్యవసాయం ఎలాంటి ప్రతికూలతలనైన తట్టుకొని నిలబడగలిగేలా చేయాలి.
- వాతావరణ మార్పువల్ల వ్యవసాయ ఆదాయాల తగ్గుదల, నీటిపారుదల సదుపాయం ఉన్న ప్రాంతాల్లో 15 నుంచి 18 శాతం వరకు, అలాంటి సదుపాయంలేని ప్రాంతాల్లో 20 నుంచి 25 శాతం వరకు ఉండవచ్చునని అంచనా. వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలను అనుసరించాలంటే, అందుకు అనుగుణంగా ముఖ్యంగా చిన్నరైతుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాల్సి ఉంటుందని ఆహార, వ్యవసాయ సంస్థ పేర్కొంది. వివిధీకరణ, పంటలబీమా, పరిశోధన, విస్తరణ వంటివి వాతావరణానుకూల వ్యవసాయానికి ముఖ్యమైనవి. మాంసం, పాల ఉత్పత్తుల కోసం అధిక వనరులను వినియోగించాల్సి వస్తుందని, పైగా వాటి వల్ల హరితవాయు ఉద్గారాలు అధికంగా వెలువడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

రైతులకు ప్రోత్సాహక ధరలు

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయినప్పటికీ రైతులకు ప్రోత్సాహక ధరలు కల్పించలేకపోతున్నాం. ధరలు, మార్కెటింగ్ విధానాలు లోపభూయిష్టంగా ఉండటంతో సాధారణ పరిస్థితులైనా, కరవు ఉరిమినా, చక్కగా వర్షాలు పడి పంటలు బాగా పండినా రైతులకు లభిస్తున్న ధర మాత్రం తక్కువే. వివిధ ప్రాంతాల్లో వ్యవసాయోత్పత్తుల ధరల మధ్య తారతమ్యాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. రైతులకు కనీస మద్దతుధరను పెంచడం మంచిదే కానీ, క్షేత్రస్థాయిలో అధిక ధర దక్కకపోతే దానివల్ల ఉపయోగం ఉండదు. రైతులకు ప్రోత్సాహక ధరలు అందేలా చూడటానికి ప్రభుత్వం ఇటీవలే పీఎం-ఆశా (పిఎం-ఏఏఎస్‌హెచ్‌ఏ) పేరుతో ఒక సమగ్ర పథకాన్ని ప్రకటించింది. అందులోని ఒక్కో పథకాన్ని మెరుగ్గా అమలు పరచడానికి వీలుగా పలు సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. వ్యవసాయ మార్కెట్లలో పరిమిత సంస్కరణలు మాత్రమే చోటు చేసుకున్నాయి. కర్ణాటక వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సంస్కరణలపై జరిపిన అధ్యయనం ప్రకారం - భారతదేశంలో సంస్కరణలు మూడు కీలకాంశాల మీద ఆధారపడి ఉంది. అవి 1) నిబంధనలను రూపొందించే సంస్థలు. 2) మార్కెట్లో చురుకుగా పాలుపంచుకొనేందుకు వీలుగా ఏజెంట్లకు ప్రోత్సాహకాలు.
3) ఆధునిక వాణిజ్య వ్యవస్థకు మద్దతుగా మౌలిక సదుపాయాల కల్పన.



సంస్థలు, నిర్వహణ

వ్యవసాయరంగంలో వృద్ధి, సమానత, సుస్థిరత సాధించాలంటే సంస్థలను, నిర్వహణను పటిష్ఠం చేయడం కీలకం. ఉప్రత్యామ్నాయ మార్కెట్లు, కాంట్రాక్టు వ్యవసాయం, స్వయం సహాయక బృందాలు, రైతు సమాఖ్యలు, రైతు ఉత్పత్తి కంపెనీలు, కేరళలో కుటుంబశ్రీ తరహా మహిళా సంఘాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు సంబంధించి ఎన్నో ఉదాహరణలు మన ముందున్నాయి. విజయవంతమైన ఈ సంస్థలు, వ్యవస్థల్లో కొన్నింటిని సుస్థిరత కోసం మనం అనుసరించాల్సి ఉంటుంది.

తాజా పరిస్థితులకు అనుగుణంగా మన విధానాలు, వైఖరుల్లో మార్పు అవసరం. అధిక విలువనిచ్చే ఉత్పత్తి దిశగా పంటలను వివిధీకరించాలి. మెరుగైన ప్రోత్సాహక ధరలు, వ్యవసాయ ఆదాయాలు లభించేలా చూడాలి. మార్కెటింగ్, వాణిజ్య సంస్కరణలు, తక్కువ ఉత్పాదకాలతో అధికోత్పత్తి, తక్కువ రసాయనాలు, పురుగుమందుల వినియోగం, వర్షాధార ప్రాంతాల్లోని మహిళలు, యువ, చిన్నరైతులను కలుపుకొని ముందుకు వెళ్లడం, పోషక విలువలు, వాతావరణ అనుకూలత, సుస్థిరత కలిగిన వ్యవసాయం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విధానాలను రూపొందించుకోవాల్సి ఉంటుంది. లక్ష్యాలు సాధించాలంటే అయిదు 'ఐ' లు - అంటే ఇన్సెంటివ్స్ (ప్రోత్సాహకాలు), ఇన్వెస్ట్‌మెంట్ (పెట్టుబడి), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (మౌలిక వసతులు), ఇనిస్టిట్యూషన్స్ (సంస్థలు), ఇన్‌ఫర్మేషన్ (సమాచారం) పరంగా సంస్కరణలు తీసుకురావాలి. భారత రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్రాల పరిధిలోకి వచ్చే అంశం. అభివృద్ధి, సమ్మిళిత పురోగతి, సుస్థిరత అనే మూడు లక్ష్యాలు సాధించాలంటే కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్రాలూ క్రియాశీల పాత్ర పోషించాల్సి ఉంటుంది...

మౌలికాంశాలను మరచిపోరాదు

విత్తనాలు, ఎరువులు, పరపతి, భూమి, నీటి నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం వంటి మౌలికాంశాలు ముఖ్యమైనవి వాటిని మరచిపోరాదు. అలాగే మౌలిక వసతులు, పరిశోధన - అభివృద్ధి (ఆర్ అండ్ డి)లో పెట్టుబడులూ అవసరం. కానీ, నీరు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన సమస్యలు, విధానాలు వ్యవసాయాభివృద్ధికి కీలకం. వ్యవసాయంలో నీరు అత్యంత ప్రధానమైన ఉత్పాదకం. 21వ శతాబ్దంలో అత్యంత ముఖ్యమైన, విధానపరమైన అంశం ఇదే. దీనిపై ఒక్క పెట్టుబడులు పెడితేనే సరిపోదు. కాల్వలు, భూగర్భజలాల సమర్థ నిర్వహణ ముఖ్యం. తక్కువ నీటిని ఉపయోగించుకొనే పంట రకాలు, సాంకేతిక పరిజ్ఞానం, బిందుసేద్యం వంటి వాటి వల్ల నీరు మరింత సమర్థంగా వినియోగమవుతుంది.

దేశంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తక్కువ స్థాయిలో ఉంది. ఫలితంగా అనేక దేశాలతో పోలిస్తే భారత్‌లో పలు పంటల దిగుబడి తీసికట్టుగా ఉంది. జన్యుమార్పిడి సాంకేతిక పరిజ్ఞానం వల్ల రైతుల ఆదాయాలు పెంపొందుతాయి. భారతీయ వ్యవసాయం ఆర్థికంగా లాభసాటిగా లేదని ఒక అధ్యయనంలో తేలింది. అందుబాటులో ఉన్న వనరులనే సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రైతుల ఆదాయాన్ని మూడింతలు చేసే అవకాశం ఉంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానం సైతం వ్యవసాయ అభివృద్ధికి బాగా ఉపకరించగలదు. నాలుగో పారిశ్రామిక విప్లవం సైతం భారతదేశానికి బాగా ఉపయోగపడుతుంది. రైతులకు అండదండగా ఉండేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా ఉపయోగించాలి.



ఎస్.మహేంద్రదేవ్
ఉపకులపతి,
ఇందిరాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్, ముంబయి.

మా కస్టమర్లకు , శ్రేయోభిలాషులకు మరియు రైతు సోదరులకు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

GENESIS
Poweronics India Pvt Ltd

Powered by:
ASHOK LEYLAND

తమ హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకొని, మాకు తిరుగులేని విజయాన్ని అందించి మమ్మును అగ్రగామిగా నిలబెడుతున్న ప్రతి రైతన్నకు, డీలర్లకు ధన్యవాదములు

GEN Samrat CL-99

వరికోత యంత్రము

- ✔ శక్తి వంతమైన ఇంజిన్
- ✔ అతి తక్కువ డీజిల్ వినియోగం
- ✔ ఎక్కువ విస్తీర్ణత - సత్వర కోత (1 ఎకరా కేవలం 45 ని..)*
- ✔ సులభతర డ్రైవింగ్
- ✔ నమ్మకమైన సేవ

Ph: 9246396543, 9848017701, 040-65458822

POWER OF PERFECTION
GENESIS

GENESIS Poweronics India Pvt Ltd
Head Office: A-46, Madhura Nagar, Ameerpet, Hyderabad, Telangana
Works: Plot No. 21 & 22, Phase - VI, IDA, Jeedimetla
Email: info@genesisinfra.com, sales@genesisinfra.com, Ph: 040-67334455

అన్నదాతా సుఖీభవ.. అన్న ఆశీర్వాదం మనకు ప్రత్యక్షంగా అన్నం పెట్టే వారికన్నా ముందు ఈ దేశంలోని రైతులకు దక్కాలి. అందుకే.. తెలుగు పత్రికారంగంలో అక్షర సేద్యానికి 'అన్నదాత' అనే పేరుతో జనాభాలో అత్యధికులు ఆధారపడిన వ్యవసాయరంగాన్ని ఎంచుకున్నందుకు రామోజీరావుగారిని ఎంతైనా అభినందించాలి. వారి కృషి ఫలించి ఈ తొలి తెలుగు వ్యవసాయ మాసపత్రిక దేశంలోనే అత్యధిక సర్క్యులేషన్ గల వ్యవసాయ మాసపత్రికగా ఎదగటం, యాభై వసంతాల మైలురాయిని చేరుకోవటం సగర్వంగా చెప్పుకోవాల్సిన విషయాలు.

వ్యవసాయం వ్యాపారమైతేనే రైతుకు గిట్టుబాటు

చైనీస్ సామెత చెప్పినట్లుగా మనం రైతులకు ఇవ్వాల్సింది దానం కాదు. పండించిన పంటకు మంచి ధర. వారి కుటుంబాలకు మంచి ఆదాయం, ఖర్చు లేకుండా పిల్లలకు మంచి విద్య, ఆరోగ్యం, ఎదిగే అవకాశం. దేశంలోని రైతులు తమ స్వేదంతో, త్యాగంతో పండించిన పంటల్ని ఇతర ప్రజానీకానికి తక్కువ ధరకే, కొన్ని సందర్భాల్లో నామమాత్రపు ధరకే, ఒక్కోసారి అది కూడా లేకుండానే అందిస్తున్నారు.

వ్యవసాయంలో అనేక అంశాలు ఇమిడి ఉన్నప్పటికీ... చిట్టచివరికి తేలే సమస్య మాత్రం రైతుకు లాభసాటి ధర లభించకపోవటం! రైతుకు న్యాయమైన ధర వచ్చే ఏర్పాటు గనక చేయగలిగితే వ్యవసాయంలోని మిగతా సమస్యలన్నీ ఒక కొలిక్కి వచ్చేస్తాయి. వ్యవసాయరంగ పరిష్కారాలన్నింటినీ 'రైతుకు ఆదాయం పెంపు' చుట్టూ తిప్పితేనే మన దేశ వ్యవసాయ రంగంలో పునరుజ్జీవనం సాధ్యమవుతుంది. కేవలం రైతుకు ఆదాయం దక్కకుండా చేస్తున్న పాలకుల తప్పుడు విధానాల వల్లే ఈవేళ మన సాగురంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది.

పెరిగిన దిగుమతులు

రైతుకు ఆదాయాన్ని పెంచేలా వ్యవసాయ ఎగుమతుల్ని పెంచి దిగుమతులను నియంత్రించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించటం వల్ల మన రైతులు ఏడాదికి రూ.1,40,000 కోట్ల మేర గిరాకీని నష్టపోవాల్సి వచ్చింది.

2013-14లో మన ఎగుమతులు 43.23 బిలియన్ డాలర్లుండగా, దిగుమతులు 15.52 బిలియన్ డాలర్లున్నాయి. అదే 2016-17 నాటికి ఎగుమతులు 33.87 బిలియన్ డాలర్లకి పడిపోగా, దిగుమతులు 25.63 బిలియన్ డాలర్లకి పెరిగాయి. అంటే ప్రతి ఏడాది ఎగుమతులు సుమారు 10 బిలియన్ డాలర్లు తగ్గగా, దిగుమతులు 10 బిలియన్ డాలర్లకి పైగా పెరిగాయి. వెరసి రైతులకు ఏటా 20 బిలియన్ డాలర్ల ఆదాయం తగ్గింది. అంటే ఏడాదికి దాదాపు రూ.1,40,000 కోట్ల మేరకు రైతులు అదనంగా నష్టపోతున్నారు. దిగుమతుల మీద 40 శాతం దిగుమతి సుంకం వేస్తే రూ.40,000 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఆ డబ్బును మన రైతులకే బోనస్‌గా ఇస్తే కర్షకుల మెరుగైన ఫలితాలు సాధిస్తారు. ఇలా చేస్తే మూడు లాభాలున్నాయి. ఒకటి దిగుమతి సుంకం వల్ల రైతుకి మార్కెట్లో ధర నిలబడుతుంది, రెండు రైతు ప్రోత్సాహకంగా ఈ డబ్బునిస్తే ఉత్పత్తి పెరిగి దిగుమతుల అవసరం ఉండదు. దేశానికి డాలర్లు మిగులుతాయి. మూడు ఈ మొత్తానికి ప్రభుత్వానికి అదనపు ఖర్చు ఉండదు. దిగుమతి సుంకం ఆదాయాన్నే రైతులకు ప్రోత్సాహకాలుగా ఇవ్వవచ్చు. క్రమంగా రైతులు పుంజుకునేలా ప్రోత్సహిస్తే మూడేళ్లలోనే దిగుమతులు అవసరం లేకుండా దేశాన్ని పప్పులు, వంటనూనెల్లో స్వయం సమృద్ధం చేస్తారు. ఖజానాపై భారం లేకుండానే ప్రభుత్వం రైతులకు ఆదాయాన్ని అందించవచ్చు, వ్యవసాయాన్ని కొంతమేర బాగు చేయవచ్చు. కానీ ఇప్పుడు ప్రభుత్వం దిగుమతి సుంకం ఆదాయాన్ని ఖజానాలో వేసుకుంటోంది తప్ప, రైతులకి ఏ ప్రయోజనమూ చేకూర్చటం లేదు.

రైతుల ఆందోళనలు

మార్చి, 2018లో నాసిక్ నుంచి పుణె వరకు రైతులు చేసిన పాదయాత్ర దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. ప్రభుత్వాలు కూడా దిగి వచ్చాయి. రైతుల్ని శాంతింప చేయటానికి కొన్ని హామీలనిచ్చాయి. చెరకుకు కేంద్రం ప్యాకేజీని ప్రకటించింది. మద్దతు ధరల్ని గతంలో కంటే ఎక్కువగా పెంచింది. కొన్ని రాష్ట్రాల హైకోర్టులు, సుప్రీంకోర్టు కూడా రైతుల సమస్యలపై ప్రభుత్వాలకు నోటీసులిచ్చి గట్టిగా ప్రశ్నించాయి. ఈ సంఘటనలు తాజాగా కనిపించొచ్చు. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పద్ధతుల్లో పోరాటాలు జరగొచ్చు. కొన్ని దృశ్యాలు మారొచ్చు.. కానీ వీటన్నిటి వెనకాల ఉన్న సమస్య పాతదే. రైతుకి ఆదాయాలు పెరగకపోవటం, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా లెక్కేస్తే ఇంకా తగ్గిపోవటం! దీన్ని కేంద్రబిందువు చేసి సమస్యను పరిష్కరించే ఏర్పాటు చేయనంత వరకూ ఎన్నేళ్లు గడిచినా, ఎన్ని భావోద్వేగాల్ని ప్రదర్శించినా వ్యవసాయ సమస్యలు తీరవు.

రైతు సేవలో 50 వసంతాలు పూర్తి చేసుకుని
స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుంటున్న **అన్నదాత** కు శుభాకాంక్షలు.

SRAMAYEVA JAYATHE
నారాయణ
విద్యాసంస్థలు

40 YEARS OF EXCELLENCE

దేశంలోనే అతిపెద్ద విద్యాసంస్థ...
విజయసాధనలో అత్యుత్తమమైన ఘనత !

16 రాష్ట్రాల్లో, 630 బ్రాంచీలతో, 40000 మంది ఉద్యోగులతో,
400,000 పైగా విద్యార్థులతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యాసంస్థలో ఒకటిగా ఖ్యాతినార్జించింది నారాయణ.
4 దశాబ్దాలుగా విద్యారంగంతో విడదీయలేని బంధాన్ని కొనసాగిస్తూ,
విద్యావ్యవస్థకు సరికొత్త సొబగులు అద్దుతూ, మరి ఏ ఇతర విద్యాసంస్థ దరిచేరలేని విజయాలు సాధిస్తూ
భావితరాల భవితకు దిక్సూచిగా అందరి మన్ననలు అందుకుంటోంది నారాయణ.



E-kidz Schools | Echamps Schools | Olympiad Schools | CO-Schools | Junior Colleges
IIT-JEE Academy | IIT/PMT Academy | Medical Academy | Engineering Colleges
Medical College | General Hospital | Super Speciality Hospital | Dental College
Pharmacy College | College of Nursing | IAS Academy | Physiotherapy | Paramedical

www.narayanagroup.com

లోపించిన దార్శనికత!

దేశ జనాభాలో అత్యధికులు ఆధారపడిన రంగమే అయినా.. వ్యవసాయాన్ని బాగుచేయటానికి స్వతంత్ర భారత తొలి పాలకులే సరైన ప్రణాళి కల్ని, దార్శనికతను ప్రదర్శించలేకపోయారు. సోషలిస్టు భావజాల ప్రభావంతో తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ యూనియన్ తరహాలో సమష్టి వ్యవసాయానికి మొగ్గుచూపినప్పుడు.. ఆచార్య ఎన్‌జీరంగా వంటి వారు గట్టిగా అడ్డుకుని నిలువరించారు. రాజాజీ, మినూ మసానీ, రంగా, గౌతు లచ్చన్న వంటివారు తమకాలం కంటే ఎంతో ముందుచూపుతో ఆలోచించి రైతుల అభ్యున్నతికోసం ప్రయత్నించారు. ఆ తర్వాత మహారాష్ట్ర షేత్కారీ సంఘటన్‌కి చెందిన శరద్‌జోషి రైతుల ఆదాయానికి - స్వేచ్ఛా మార్కెట్‌కు గల సంబంధాన్ని అర్థం చేసుకుని ఉద్యమాల్ని నడిపారు. కానీ ఇప్పటికీ వారి ఆలోచనలు ఇంకా అమల్లోకి రాకపోవటం ఈ దేశ దురదృష్టం. దేశానికి స్వతంత్రం వచ్చిన తొలినాళ్లనుంచి వ్యవసాయం, పాఠశాల విద్య, ఆరోగ్యరంగం పట్ల చూపిన నిర్లక్ష్యమే ఈ వేళ జాతికి శాపాలుగా కొనసాగుతున్నాయి. ఈ మూడురంగాలు గనక సవ్యంగా ఉన్నట్లయితే వ్యవసాయం లాభసాటి అయి ఉండేది. విషయ పరిజ్ఞానంతో రైతులు సాగును విస్తరించుకోగలిగేవారు. ఆసక్తి ఉన్నవారు వ్యవసాయం నుంచి ఇతర రంగాల్లోకి వెళ్లి ఉపాధిని పొందగలిగేవారు. వ్యవసాయం మీద ఆధారపడేవారి సంఖ్య తగ్గి ఆదాయాలు పెరిగేవి. గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం తగ్గి దేశం సుస్థిర ఆర్థికాభివృద్ధిని సాధించగలిగేది. కుల వివక్షలు అదుపులోకి వచ్చి సామాజిక వికాసం వెల్లివిరిసేది.

తప్పిదాలెక్కువ

వ్యవసాయంలో ప్రభుత్వాల ఘోరమైన తప్పిదాలు ఉత్పత్తిరంగంలో కంటే ధరల రంగంలో ఉన్నాయి. మార్కెట్లలో వైపరీత్యాలు సృష్టించటం, ఉద్దేశపూర్వకంగా, నిర్లక్ష్య ధోరణితో ధరల్ని దెబ్బతీయటం, అవినీతిమయమైన లైసెన్స్-పర్మిట్- కోటా వ్యవస్థతో రైతుల్ని అణగదొక్కటాన్ని పాలకులు ఇంకా కొనసాగిస్తున్నారు. 1973లో ఆహారధాన్యాల హోల్‌సేల్ వాణిజ్యాన్ని కొద్దికాలం జాతీయీకరించారు. ఆ ప్రయోగం ఘోరంగా విఫలమైంది. దాంతో ఆ పని ఆపేశారు. కానీ రిటైల్ వ్యాపారాన్ని మాత్రం ప్రభుత్వాలు ఇంకా అత్యుత్సాహంతో నియంత్రిస్తూనే వస్తున్నాయి. నిల్వ, రవాణా, అమ్మకాలు ఇంకా రాజకీయ నేతలు, అధికార యంత్రాంగం దయాదాక్షిణ్యాల మీదే ఆధారపడి ఉన్నాయి. మనకున్న సమస్య పౌష్టికాహార లోపం అయినప్పటికీ, ఆహారభద్రత పేరుతో భారీస్థాయి అవినీతి, అసమర్థ ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వహిస్తున్నారు. దేశ జనాభాలో నిజమైన పేదలకు ఆహారం అందించాల్సిందే. కానీ ఆ పేరుతో దేశ జనాభాలో 70-80 శాతానికి రాయితీ ఆహారధాన్యాల్ని సరఫరా చేస్తే మార్కెట్ వైపరీత్యాలు, అవినీతి పెరిగి అంతిమంగా పేదరికం కొనసాగుతుంది.

మద్దతు పెంపువల్ల పరిమిత ఫలితాలే

స్థిరమైన ఆదాయాలు రైతు మనుగడకు అత్యంత ముఖ్యం. వ్యవసాయంలో ధరలు నిలకడగా ఉండవు కాబట్టి... ఉత్పత్తుల ధరలు ఆ రిస్కును భర్తీ చేయాలి. రైతు కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలి. ఇందుకు మార్కెట్‌కు నేరుగా అవకాశం కల్పించటం ముఖ్యం ఇక్కడ మద్దతుధర పాత్ర పరిమితమే. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర పెంపువల్ల కూడా రైతుల కష్టాలేమీ తీరవు.

రైతుల శ్రమను పూర్తిస్థాయిలో లెక్కించి లాభాన్ని కలిపి మద్దతుధరను నిర్ణయించి కఠినంగా అన్ని పంటలకి అమలు చేయటం మన ఆర్థిక వ్యవస్థలో సాధ్యం కాదు.

మార్కెట్ యార్డుల ప్రక్షాళన

నిల్వ ఉండే పంటలు కూడా ధరల విషయంలో ప్రభుత్వ విధానాల వల్ల ఉత్పత్తిదారులు, వినియోగదారులను నష్టపరుస్తున్నాయి. వ్యవసాయ ఆత్మహత్యల్లో ఎక్కువశాతం ఈ నిల్వ ఉండే పంటల రైతులవే. పత్తి, మిరప, పసుపు మూడు ఉదాహరణలు. ఇందుకోసం మార్కెట్లను పూర్తిగా ప్రజాస్వామీకరించి రైతుల ప్రత్యక్ష నియంత్రణలోకి తేవాలి. మార్కెట్లను రైతు కమిటీల పరిధిలోకి తెచ్చి గిడ్డంగులు, ఇతర మౌలిక వసతుల్ని అభివృద్ధి చేసేలా చేయాలి. దిగుబడి వచ్చే సమయంలో మార్కెట్లో సరైన ధర లేకుంటే తమ పంట ఉత్పత్తులను నిల్వచేసుకుని ఆ తనఖాతో ప్లెడ్జి రుణాలు తీసుకునే అవకాశాన్ని రైతులకు కల్పించాలి. ధర పలకనప్పుడు నిల్వ చేసుకునే అవకాశం, ప్లెడ్జి రుణాల ద్వారా కుటుంబానికి, పంటకి కావాల్సిన డబ్బు అందించడం. ఈ రెండు అందితే, రైతులు గతిలేక అయినకాడికి అమ్ముకుని నష్టపోరు. మళ్లీ ధర పెరిగేదాకా నిల్వ ఉంచుకుని ఆదాయాన్ని పెంచుకోగలుగుతారు.

అధునాతన శీతల గిడ్డంగులు

ఇక ఎక్కువకాలం నిల్వ ఉండకుండా కుళ్లిపోయే టొమాటో పంట విషయంలో సమస్యల్ని అధిగమించడం వ్యవసాయ మార్కెట్‌కు పెద్దసవాలుగానే చెప్పుకోవాలి. మనదేశంలో ఇలాంటి శీతల గిడ్డంగుల సదుపాయాలు తగినంత లేకపోవడం, అధిక సరఫరా వల్ల 35 శాతం పండ్లు, కూరగాయలు వృథా అవుతున్నాయి. 2007 తర్వాత ఈ వృథా ఇంకా పెరుగుతూ భారత్‌లో ఏటా రూ. 13,300 కోట్ల విలువైన తాజా పండ్లు, కూరగాయలు వృథా అవుతున్నట్లు అంచనా. ప్రస్తుతం దేశంలో మూడుకోట్ల 11 లక్షల టన్నుల ఆహార పదార్థాలను నిల్వ చేయగల 6,300 శీతల గిడ్డంగులున్నాయి. వీటిలో చాలా గిడ్డంగులు ఆహారోత్పత్తి కేంద్రాలకు దూరంగా ఉంటున్నాయి.

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థల్లో ఏర్పాటు చేసినట్లుగా మంచి రవాణా వ్యవస్థ, నాణ్యమైన శీతల నిల్వ సదుపాయాలను ఏర్పాటు చేయాలి. వీటితోపాటు... వృథాని అరికట్టి వ్యవసాయోత్పత్తులకు అదనపు విలువను జోడించటానికి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించటానికి, ఉపాధి అవకాశాలను కల్పించటానికి చాలా పెద్దస్థాయిలో ప్రాసెసింగ్‌ను పెంపొందించాలి. ఇందుకోసం స్వదేశీ, విదేశీ అనే తేడా లేకుండా ప్రైవేటు ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించాలి.

దళారుల్లేకుండా పెద్ద ఎత్తున రిటైల్ చెయిన్లు

ఉత్పత్తిదారునికి, వినియోగదారునికి మధ్య పలు అంచెల గొలుసుకట్టు దళారీ వ్యవస్థ ఉండటం వల్ల...కొనుగోలుదారులు చెల్లించే డబ్బులో చాలా తక్కువ శాతం మాత్రమే రైతుకు దక్కుతోంది. మరోపక్క వినియోగదారుడు ఎక్కువ ధర చెల్లించి కొనుగోలు చేయడం మినహా గత్యంతరం లేకుండా పోతోంది. మార్కెట్లో దళారులను నియంత్రించగలిగితే రైతులకు, వినియోగదారులకు కూడా లాభం వస్తుందని, రైతుబజార్లు వంటి పరిమిత ప్రయోగాల్లో కూడా రుజువవుతోంది. ప్రస్తుతం చాలా పంటల్లో 20-35 శాతమే రైతుకు ఆదాయంగా వస్తోంది. రిటైల్ చెయిన్లను కూడా ప్రోత్సహిస్తే వినియోగదారులు చెల్లించే మొత్తంలో 70 శాతం రైతులకు దక్కుతుంది.

మాంసం, చేపలు, పాలు, సహకార సంఘాలు

2050 నాటికి కూడా మనదేశ ఆహార అవసరాలకు ఇప్పుడు చేస్తున్న ఉత్పత్తి స్థాయిలో సాధారణ పెంపుదల ఉంటే సరిపోతుందనే అంచనాలున్నాయి. జనాభా వృద్ధిరేటు 1 శాతమే ఉంటే సంప్రదాయ ఆహారోత్పత్తి భారీగా పెంచనక్కర్లేదు. కానీ వ్యవసాయం వ్యాపారంలా జరిగి రైతులకి లాభం చేకూరాలంటే మాత్రం ప్రపంచ మార్కెట్లోని గిరాకీ - సరఫరా పరిస్థితుల్ని కూడా దృష్టిలో పెట్టుకుని ఉత్పాదకత పెంపు ప్రణాళికలు వేసుకోవాలి.

వ్యవసాయంలోనే కాకుండా... వ్యవసాయ అనుబంధ రంగాల్లో పరపతి, మార్కెటింగ్‌లకు సహకార సంఘాల వ్యవస్థను పటిష్టంగా పెంపొందించడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యరంగంలో ఉన్న వృద్ధిని కలపటం వల్లే వ్యవసాయంలో వేగంగా వృద్ధిరేటు కనిపిస్తోంది. ఏపీ, తెలంగాణల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా చేపల పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

వర్గీస్ కురియన్ చొరవతో అమూల్... పాడి సహకార రంగంలో భారీ విజయాన్ని నమోదుచేసింది. ఈ విజయాలన్నింటిలోనూ చిన్న రైతులే భాగస్వాములు. లాభాల్లో 75 శాతానికిపైగా ఆ చిన్నవాటాదారులకే అందుతాయి. ఒకప్పుడు పాలకొరతతో బాధపడిన భారతదేశం 1998లో అమెరికాను సైతం వెనక్కునెట్టి ప్రపంచంలోనే అతి పెద్ద పాల ఉత్పత్తిదారుగా అవతరించిందంటే... దాని వెనుక అమూల్ స్ఫూర్తే కారణం.. అమూల్ స్ఫూర్తితోనే తెలుగునాట 1995లో వచ్చిన 'మ్యాక్స్' (పరస్పర సహాయ సహకార సంస్థల) చట్టంతో ఏర్పడిన పాడి సహకార సంస్థలను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగాయి. న్యాయస్థానాల్ని ఆశ్రయించటం సహా పలు పోరాటాల ద్వారా వాటిని నిలువరించగలిగాం.

పరిశోధనలకు పెద్దపీట

హరిత విప్లవం సమయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో కలిసి ఐసీఏఆర్ ప్రశంసనీయ కృషి చేసింది. కానీ ఇటీవలి కాలంలో వ్యవసాయ పరిశోధనలో చాలా విశ్వవిద్యాలయాలు చరమదశకు చేరుకున్నాయి. ఆహార భద్రతకు, రైతుల ఆదాయాలకు గ్యారెంటీ ఇవ్వడానికి కీలకమైన పరిశోధనలకు నిధుల కేటాయింపును, నాణ్యమైన శాస్త్రవేత్తలను మన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంలో, జన్యుమార్పిడితో మెరుగైన వంగడాల తయారీలో తెగుళ్ళ నియంత్రణ, భూసార నిర్వహణ, కరవును తట్టుకోవడం, దిగుబడి, అనంతర సాంకేతిక పరిజ్ఞానం, జీవ సాంకేతిక పరిజ్ఞానంలోని నూతన అంశాలపై గణనీయ పెట్టుబడులు అవసరం. ఒకే పంటపై ఒకే తరహాలో చేసే మూస పద్ధతులను ఆపేసి ఆధునిక అవసరాలకనుగుణంగా పరిశోధనల్ని చేయాలి.

భద్రతతో కూడిన భూ టైటిల్

భూ తగాదాల వల్ల ఏటా కోల్పోతున్న జాతీయాదాయం జీడీపీలో 1.3 శాతం కాగా, భూ వివాదాల్లో ఉన్న వ్యక్తులు కోర్టు వాయిదాలకు హాజరుకావడానికి చేస్తున్న వ్యయం రూ. 15,000 కోట్లు అని ఇటీవల నిపుణులు తేల్చారు. భూమిపై సరైన హక్కు పత్రాలు లేకపోవడం వల్ల ఎకరానికి రైతు రూ. 60 వేల నుంచి లక్ష వరకు (రాయితీలు, వగైరాల రూపంలో) లబ్ధి కోల్పోతున్నట్లు అంచనా. భూముల సర్వేను పకడ్బందీగా పూర్తిచేసి డిజిటలైజ్ చేయటంతో పాటు టైటిల్‌పై రైతులకు పూర్తి భద్రతతో కూడిన హక్కును కల్పించాలి.

గ్రామీణ ఉపాధి హామీ పథకం

తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా మెట్టభూముల సాగు విస్తృతంగా ఉంది. 50 శాతానికి పైగా సాగు ప్రాంతానికి నీటి సౌకర్యం లేదు. వర్షం మీదే ఆధారపడి ఇక్కడ వ్యవసాయ చేయాల్సి ఉంటుంది. ఈ సమస్యను అధిగమించడానికి వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ కార్యకలాపాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల్ని వినియోగించుకోవాలి. పంట పొలాల్లో నీటి గుంతలు తవ్వే కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టి వర్షపు నీటిని ఒడిసిపట్టాలి. భూగర్భజలాల్ని రీఛార్జి చేయాలి. భూ సంస్కరణ కార్యక్రమాల్ని అమలు చేయాలి.

> ఎరువుల పంపిణీలో రైతులకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే భూముల రికార్డులు సక్రమంగా లేవు. పొలానికి రైతుల వారీగా, పంటను బట్టి ఎరువుల వినియోగం మారుతుంది. ఎరువులు తెచ్చుకోవడానికి అవసరమైన సర్టిఫికేషన్ అవినీతికి దారితీసే అవకాశముంది. కాబట్టి రైతులకు అదనంగా సమస్యలు తేకుండా ప్రస్తుతమున్న విధానాన్నే కొనసాగించడం ఉత్తమం.

పౌరసేవలు

రైతులు కుంగిపోతున్నది కేవలం వ్యవసాయంలో ఆదాయం తగినంతగా లేకపోవడం వల్ల మాత్రమే కాదు. విద్య, ఆరోగ్యాలకు ఖర్చు విపరీతంగా పెరిగిపోవటం. ప్రజలు కట్టిన పన్నుల డబ్బుతో అందరికీ ఉచితంగా మంచి ప్రమాణాలు గల విద్య, ఆరోగ్యాన్ని అందించాల్సిన ప్రభుత్వాలు విఫలమయ్యాయి. దాంతో కేవలం పిల్లల చదువు కోసమే ఒక్కొక్క కుటుంబం ఏడాదికి రూ. 50-60 వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. అలాగే చిన్న జబ్బు చేసినా వైద్య సౌకర్యం లేక డాక్టర్లకు, వైద్య పరీక్షలకు, మందులకు వేలకు వేలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. మంచి విద్య, ఆరోగ్యాన్ని ఖర్చు లేకుండా అందించి ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తిస్తే, కోట్లాది గ్రామీణ, పేద కుటుంబాలకు భారం తగ్గుతుంది. బీదరికం అంతమవుతుంది.

దేశంలోని పలు రాష్ట్రాల్లో రైతుల తలసరి ఆదాయం వార్షిక ఆదాయం రూ. 25,000 లోపే ఉంది. అంటే నెలకు సుమారు రూ. 2,000 ఈ ఆదాయాన్ని కనీసం రూ. లక్షకు పెంచకుండా అభివృద్ధి గురించి చెప్పుకోవడం ఆత్మవంచనే అవుతుంది. రైతులకిచ్చే ప్రతి పథకాన్ని కౌలురైతుకి కూడా వర్తింపచేయాలి. వ్యవసాయంలో ఆదాయం పెరిగితే కౌలురైతుకి కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయాన్ని ధర్మబద్ధ వ్యాపారంలా చేస్తూ రైతులు ఆదాయాన్ని పెంచుకునే విధానాలను ప్రభుత్వాలు అమలుచేస్తే నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పౌరసేవల్ని అందిస్తే వారు స్వచ్ఛందంగా, సంతోషంగా పన్నులు కూడా చెల్లించి సుపరిపాలనలో తమ వంతు భాగస్వాములవుతారు. రైతు సోదరులందరికీ అన్నదాత స్వర్ణోత్సవ శుభాభినందనలు...

డా జయప్రకాష్ నారాయణ
లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు

సన్న దొండ మొక్కలు, ఒరిజినల్ నాటు కోడిపిల్లలు మరియు కొరమేను పిల్లలు అమ్మబడును.
8106796447

సిమెంటు కుండీలలో... కొర్రమేను పిల్లలను పెంచు విధానం...
8106796447

ప్రతిరోజు మీ ఆవు లేదా బర్రె 1/2 లీ నుండి 1 లీ. అధికంగా పాలు మరియు 20% వరకు అధికంగా ఫ్యాట్ ఇవ్వడానికి మరియు పశువు సంపూర్ణ ఆరోగ్యానికి 100% వనమూలికలతో తయారు చేయబడిన మోర్ మిల్క్ సప్లిమెంట్‌ని వాడండి. ఇది భారత ప్రభుత్వ సంస్థ NIPHM, HYD వారిచే రసాయనికంగా పరీక్షించబడినది. దిగుబడికి కాదు
9989425553

నాణ్యమైన అన్నిరకాల పండ్ల మొక్కలకు సంప్రదించండి
ఆంధ్ర ఫ్రూట్ నర్సరీ
రాఘవరాజాపురం వయా రైల్వేకోడూరు, కడప జిల్లా.
పపాయ రెడ్ లేడీ (786), నిమ్మ, బత్తాయి, మామిడి, సపోట మరియు అన్నిరకాల పండ్ల మొక్కలు లభించును.
ప్రొ॥ సి.రాధకృష్ణమరాజు
సెల్ : 9885165640, 7893480085.

రైతు ఆదాయం పెంచడంలో అంకుర సంస్థలు



భారత్ వ్యవసాయాధారిత దేశం. సాంకేతిక పరంగా ప్రపంచ దేశాలతో పోటీపడుతున్నా.. ఇప్పటికీ వ్యవసాయమే చాలామందికి జీవనాధారం. దేశంలో సుమారు 6.4 లక్షల గ్రామాలు ఉండగా... 68 శాతం జనాభా గ్రామాల్లోనే జీవిస్తున్నారు. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో 4.3 శాతం గ్రామాలు ఉన్నాయి. అందులోనూ 85 శాతం మంది సన్న, చిన్నకారు రైతులే. అంటే 2 హెక్టార్లలోపు భూమిని కలిగిన వాళ్లే. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం కోటి 43 లక్షల హెక్టార్ల సాగుభూమి ఉండగా.. అందులో సన్న, చిన్నకారు రైతులు సాగు చేసే భూమి 54.09 శాతంగా ఉంది. రెండు రాష్ట్రాల్లో సగటు కమతం 1.08 హెక్టార్లు. దేశ వ్యాప్తంగా మొత్తం కమతాల సంఖ్య 13.8 కోట్లు కాగా, ఆం.ప్ర., తెలంగాణలో 13 లక్షల కమతాలు ఉన్నాయి.

దేశంలో వ్యవసాయ భూమి చాలా వరకు వర్షాధారమే కావడం పెద్ద సమస్యగా మారింది. దీనికితోడు సరైన వసతులు, నిలువ సదుపాయాలు, రవాణా సౌకర్యాలు సరిగా లేక పోవడం రైతుల కష్టాలను రెట్టింపు చేస్తున్నాయి. ఇన్ని అడ్డంకుల మధ్య కూడా దేశం వ్యవసాయ రంగంలో గణనీయ వృద్ధి సాధించింది. 1960లో ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నుంచి ఇప్పుడు అవసరానికి మించిన ఉత్పత్తితో ఎగుమతి చేసుకునే స్థాయికి చేరడం గొప్ప విజయమే. ప్రస్తుతం దేశంలో వ్యవసాయోత్పత్తి 278 మిలియన్ టన్నులుగా ఉంది. ఇక 2017-18లో పాల ఉత్పత్తి 176 మిలియన్ టన్నులకు చేరింది. అయితే ఇంత వృద్ధి సాధించినా రైతుల సగటు ఆదాయం మాత్రం ఆశించిన మేర పెరగడం లేదు. ఇప్పటికీ రైతు సగటు నెలసరి ఆదాయం రూ.6498గానే ఉంది. దీని వల్ల గ్రామీణ యువత మెరుగైన ఉపాధి కోసం పట్టణ ప్రాంతాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా గ్రామాల్లోనే వాళ్లకు ఉపాధి అవకాశాలు చూపిస్తే ఈ పరిస్థితిలో మార్పు వస్తుంది. అగ్రికల్చర్ ప్రెన్యూర్‌షిప్ లేదా అగ్రి ప్రెన్యూర్‌షిప్ దీనికి ఓ పరిష్కారంగా కనిపిస్తోంది. వ్యవసాయంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పెంచడం ద్వారా పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అందులో ముఖ్యంగా...

★ వ్యవసాయంపై భారాన్ని తగ్గిస్తుంది. ★ గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ★ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలసలను తగ్గిస్తుంది. ★ జాతీయ సంపదను పెంచుతుంది. ★ గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధిని సుస్థిరం చేస్తుంది. ★ పట్టణ ప్రాంతాలపై ఒత్తిడిని తగ్గిస్తోంది.

అగ్రిప్రెన్యూర్‌షిప్, అగ్రి-స్టార్టప్స్

దేశ వ్యవసాయంలో వినూత్న పోకడలు తక్కువే. పైగా వ్యవసాయాన్ని ఓ చిన్న కుటుంబ సంస్థగా తప్ప పెద్ద వ్యాపారంగా ఎప్పుడూ చూడలేదు. కానీ గడిచిన రెండు దశాబ్దాల్లో అసాధారణ మార్పులు వచ్చాయి. సరళీకరణ విధానాలతోపాటు వినియోగదారుల జీవనవిధానంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. అందుకు తగినట్లుగా వ్యవసాయ కంపెనీలు కూడా మారాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది కొత్త ఆవిష్కరణలకు దారి తీసింది. వ్యవసాయంలోనూ వ్యవస్థాపకత అవసరాన్ని పెంచాయి. వ్యవసాయంలో వ్యవస్థాపకత అనేక రకాలుగా ఉంటుంది.

క్షేత్రస్థాయి ఉత్పత్తులు

వ్యవసాయంలో ప్రధాన భాగాలైన వ్యవసాయం/ ఉద్యానం/ పశువులు/ మత్స్య సంపద ఉంటాయి. మార్కెట్లో గిరాకీ మేరకు టెక్నాలజీని వాడుకొని ఉత్పత్తిని పెంచడమే దీని ఉద్దేశం.

సేవలు అందించేవాళ్లు: వ్యవసాయాన్ని ప్రధాన ఆదాయవనరుగా మార్చడానికి గ్రామీణ స్థాయిలో వివిధ సేవల అవసరం ఉంది. ఇందులో పెట్టుబడి రుణాలు, పంపిణీ, ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ సామాగ్రి కొనుగోలు, సాగు సదుపాయాలు కల్పించడం, కలుపు నివారణ, పంట సంరక్షణ, వేర్ హౌజ్‌ల ఏర్పాటులాంటి అవకాశాలు ఇందులో ఉంటాయి.

ఇన్‌పుట్ అందించేవాళ్లు: ఇందులో చాలా అవకాశాలు ఉన్నాయి. గ్రామ స్థాయిలో వ్యవసాయం చేసేవాళ్లకు జీవరసాయనాలు, ఎరువులు, వర్మీకంపోస్ట్, వివిధ జాతుల కూరగాయలు, పండ్ల మొక్కల పంపిణీ, వ్యవసాయ పనిముట్లు, సాగు పరికరాలు అందించే సంస్థలను ఏర్పాటు చేయవచ్చు.

వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్, ఆహారశుద్ధి

వ్యవసాయోత్పత్తుల నిర్వహణ ప్రక్రియ అనేది అత్యున్నత నైపుణ్యం, పెట్టుబడి అవసరమైన రంగం. ఇలాంటి వాటిని సాధారణంగా సహకార సంస్థలు, ఉత్పత్తి కంపెనీలు, సంయుక్త కంపెనీలు నిర్వహిస్తాయి. వ్యవసాయదారుల ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం చేయాల్సిన ముఖ్యమైన పనుల్లో ఒకటి ఉత్పత్తి సంస్థల ఏర్పాటు. వ్యవసాయం ఎన్నిసవాళ్లు ఎదుర్కొంటున్నా గత దశాబ్దకాలంగా విద్యావంతులైన యువత, కొత్త కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో వ్యవసాయ రంగాన్ని ఓ హైటెక్ రంగంగా తీర్చి దిద్దడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు.

★ వ్యవసాయంలో అంకుర పరిశ్రమలు ఎన్నో నూతన ఆవిష్కరణలకు కారణమయ్యాయి. ఇవి ఓవైపు రైతులకు సేవలు అందిస్తూనే మరోవైపు వినియోగదారుల అభిరుచులకు తగినట్లు వ్యవసాయోత్పత్తులను అందుబాటులోకి తెస్తున్నాయి. వాతావరణ సూచనలు చేయడం, వ్యవసాయంలో డ్రోన్ల విని

సత్యమేవ జయతే
R&D
Approved IN-House R&D UNIT by Government of India, Ministry of Science & Technology, New Delhi
GMP CERTIFIED
First GMP Certified Ayurveda Company in AP & TS
ISO
9001 - 2015
Certified Company
సకల జనుల
సంపూర్ణ ఆరోగ్యమే మా ధ్యేయం
VAN
ESTD 1925
• తరతరాల ఆయుర్వేద సంప్రదాయం
• ఉన్నతమైన విలువలు
• 93 సంవత్సరాల శాస్త్రీయ అభివృద్ధి
• 200కు పైగా ఆయుర్వేద ఉత్పత్తులు
VANDIGE
TRIPHALA
L-MITRA
HAEMOLAX
ASWAGANDHAADI
SARASWATHI LEHYA
VK4 DIACON
వేంకటేశ్వర
ఆయుర్వేద నిలయం లిమిటెడ్
చింతలూరు - 533232, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
TEL: (08855) 278429, MKTG: 278060 E-mail: 1925@vanchintaluru.com
Web: www.vanchintaluru.com, Shoponline: AyurAarogyam.com
Approved IN-HOUSE R&D UNIT by Government of India, Ministry of Science & Technology, New Delhi.
Toll Free No.1800 - 425 1925
మీ దగ్గరలోని మా ఆయుర్వేద షాపులలో లభించును.
డిస్ట్రిబ్యూటర్స్ కావలెను
ఆంధ్రా, తెలంగాణాలలో ప్రాతినిధ్యంలేని ప్రాంతాల నుండి డిస్ట్రిబ్యూటర్స్‌ను ఆహ్వానిస్తున్నాము.
మంచి ఆర్థిక స్తోమత, మార్కెటింగ్ నెట్‌వర్క్ కలిగి ఆసక్తి కలవారు పై ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు.

యోగం, ఆన్‌లైన్ మార్కెటింగ్ లాంటి వినూత్న ఆలోచనలతో ఆహార, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు ఈ అంకుర పరిశ్రమలు తీసుకొస్తున్నాయి. ఈ వ్యవసాయ అంకుర పరిశ్రమలు ప్రధానంగా కొన్ని అంశాలపై దృష్టి సారిస్తున్నాయి.

సమాచార సేకరణ: వ్యవసాయ భూమి, పంటల నాణ్యతకు సంబంధించిన సమాచార సేకరణకు మంచి అవకాశం ఉంది. అంకుర పరిశ్రమలు డ్రోన్లు, ట్రాక్టర్లను ఉపయోగించి భూమి, వాతావరణ పరిస్థితులను అంచనా వేసి సాగులో ఉన్న కష్టనష్టాలను అంచనా వేస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరగడం వల్ల వీటి ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చే ప్రయత్నం అంకుర పరిశ్రమలు చేస్తున్నాయి.

వ్యవసాయం ఒక సేవ! వ్యవసాయ పరికరాలను అద్దెకు ఇవ్వడం అనేది కూడా మంచి అవకాశాలున్న రంగంగా కనిపిస్తోంది. ఆధునిక పరికరాల కొనుగోలు సగటు రైతు తాహతుకు మించిన భారం కావడం వల్ల వీటిని అద్దెకు ఇవ్వడమనేది మంచి ఆలోచనగా కనిపిస్తోంది.

మార్కెట్ అనుసంధానం: వినియోగదారుల గిరాకీ మేరకు రైతులు ఎప్పుడు విత్తాలి? ఎప్పుడు పంట కోయాలనే అంశాల్లో కొత్త ఆవిష్కరణలు వ్యవసాయదారులకు ఎంతో మేలు చేస్తాయి.

ప్రస్తుతం దేశంలో 250కి పైగా వ్యవసాయ అంకుర పరిశ్రమలు ఉన్నాయి. వ్యవసాయంలో ఇన్‌పుట్, ఔట్‌పుట్, సేవలు, కీలక సమాచారం, ఆవిష్కరణలు తీసుకొచ్చిన అంకుర పరిశ్రమల్లో ఆగ్రోస్టార్, బిగ్‌హాత్, నింజాకార్ట్, సబ్జీవాలా, క్రాపిన్, కమల్ కిసాన్, నానోపిక్, సుమఆగ్రో వంటివి విజయవంతమయ్యాయి.

★ ఈ అంకుర పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ఆసక్తి చూపుతున్నారు. 2016లో మొత్తం అంకుర పరిశ్రమలు 273.6 కోట్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించగా... అందులో వ్యవసాయ రంగానికి చెందిన అంకుర పరిశ్రమలు 31.3 కోట్ల డాలర్ల పెట్టుబడులను సాధించాయి.

★ వ్యవసాయ అంకుర పరిశ్రమలు ఎక్కువగా మహారాష్ట్ర (291)లో రిజిష్టర్ కాగా... ఆ తర్వాతి స్థానాల్లో కర్ణాటక (209), ఆంధ్రప్రదేశ్ (153) ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఆహారశుద్ధి, ప్యాకింగ్, పండ్లు, కూరగాయల పరిరక్షణ, పూల సాగులాంటివి ఈ వ్యవస్థాపకతల కారణంగా ఎంతగానో లబ్ధి పొందాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కారణంగా వ్యవసాయానికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను వృద్ధి చేయవచ్చు. అందుకే ఈ రంగంలో ఔత్సాహికులను ప్రోత్సహించడానికి సులభ రుణాలు, బీమా పథకాలు, పన్ను లబ్ధిలాంటి ఎన్నో ప్రోత్సాహకాలను ప్రభుత్వం చేపట్టింది.

అనేక పథకాలు

వ్యవసాయరంగంలో అంకుర పరిశ్రమలను ప్రోత్సహించడానికి స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా, అటల్ ఇన్నోవేషన్ మిషన్, జన్‌ధన్ - ఆధార్ - మొబైల్, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, స్టాండప్ ఇండియా లాంటి ఎన్నో పథకాలను భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇప్పటికే వ్యవసాయరంగంలో రైతులు/ వ్యాపారవేత్తల కోసం ఎన్నో పథకాలు, కార్యక్రమాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా మూలధన సాయం, రుణాలు, రాయితీ లాంటివి అందిస్తోంది. సహకార సంస్థల అభివృద్ధి కోసం ఎన్సీడీసీ కార్యక్రమాలకు సాయం చేయడం, కోల్డ్ చెయిన్, కోల్డ్ స్టోరేజీ యూనిట్, డెయిరీ వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం, అగ్రిక్లినిక్స్, అగ్రిబిజినెస్ సెంటర్ల ఏర్పాటు పథకం.

అంకుర పరిశ్రమలకు కేంద్ర సాయం

కొత్త ఆవిష్కరణల కోసం పుట్టుకొచ్చే అంకుర పరిశ్రమలకు సాయం చేయడానికి వివిధ రాష్ట్రాల్లో ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటును భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇవి అంకుర పరిశ్రమలకు పెట్టుబడి సాయంతో పాటు అవసరమైన మేధోసంపత్తి, చట్టపరమైన సాయం కూడా అందిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 127 స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇలా పది ఇంక్యుబేషన్ సెంటర్లు ఉండగా.. అందులో రెండు అగ్రిబిజినెస్ ఇంక్యుబేషన్‌లో ఉన్నాయి. అందులో ఒకటి ICAR NAARM (a_IDEA) కాగా, మరొకటి ఇక్రిశాట్ అయితే ఎన్నో కా[రణాల] వల్ల ఈ అగ్రిప్రెన్యూర్‌షిప్ సాధించిన విజయాలు స్వల్ప స్థాయికే ప[రి]మితమయ్యాయి. సరైన సమాచారం లేకపోవడం, మూలధన కొరత, సాం[కే]తికత, సరైన మార్కెట్ అనుసంధానత లేకపోవడం వల్ల నిరక్షరాస్యులై[న] రైతులు తన వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చడం కష్టమవుతోంది[.] గ్రామీణ యువతకు వీటిలో స్వయం ఉపాధి కల్పించే ముందు రైతులకు ఈ సేవలపై సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పరిశ్రమల అనాశక్తి

లాభాలు తగ్గిపోతాయన్న కారణంగా వ్యవసాయ సంబంధిత పరిశ్రమల[కు] భారీ పెట్టుబడులు పెట్టడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడకాని[కి] వెనకడుగు వేస్తాయి. దీనివల్ల లాభాలు తగ్గి, పురాతన సాంకేతికతన[ు] వాడటం వల్ల రైతులకు వ్యవసాయంపై ఆసక్తి తగ్గిపోతోంది. ఇక ధర[ల] హెచ్చుతగ్గులు, ఉత్పాదకత, ప్రభుత్వ పథకాలు, వడ్డీ రేట్లలో మార్పులు రైతు[ల]కు సమస్యగా మారాయి. ఇక మార్కెట్లలో దళారులు, ఏజెంట్ల కారణంగ[ా] రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సరైన మార్కెట్ లైసెన్సులు లేకుండా[నే] వీళ్ళు రైతుల నుంచి పంట కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముకుంట[ు]న్నారు. దీనివల్ల ఇటు రైతులకు సరైన ధర రాక, అటు వినియోగదారు[లు] అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్ కమిటీల పనితీ[రు] సరిగా లేకపోవడం కూడా రైతుల పాలిట శాపంగా మారింది.

వీటన్నింటికీ అగ్రిప్రెన్యూర్‌షిప్ ద్వారా అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది[.] అయితే ఇందులో ఉన్న సాధకబాధకాలను సమర్థంగా ఎదుర్కోవాల్సిన అ[వ]సరం ఉంది. రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యవసాయ రంగంలో ఎప్పటి[కప్]పుడు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునే నైపుణ్యం సమర్థమైన అగ్రి[ప్రె]న్యూర్‌షిప్‌ను తయారుచేస్తుంది. అగ్రిప్రెన్యూర్‌షిప్ అనేది ఓ అవకాశ[ం] కాదు వ్యవసాయంలో ఉత్పత్తి, లాభదాయకతను పెంచేందుకు అవసరం అ[న]డంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే ప్రభుత్వం అగ్రిప్రెన్యూర్‌షిప్‌[ను] ప్రోత్సహించడానికి ఎన్నో చర్యలు తీసుకుంది. రానున్న రోజుల్లో దేశం[లో] అధిక సంఖ్యలో ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఈ వ్యవసాయ వ్యవస్థా[ప]కతను దగ్గర చేయడమే ప్రభుత్వం ముందున్న లక్ష్యం. దీనికోసం కొన్ని కీ[ల]కమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అవి...

★ నేలలోని పోషకాలు, సూక్ష్మపోషకాల పరిశీలనకు సరళతర, సెన్సార్ ఆ[ధా]రిత పరీక్షా పద్ధతులను వృద్ధి చేయడం. ★ రైతులు/ అగ్రిప్రెన్యూర్‌షిప్‌ల[ను] ఆహారశుద్ధి పరిశ్రమలతో అనుసంధానం చేసేందుకు ఈ-మార్కెట్లను వృ[ద్ధి] చేయడం. ★ పప్పులు/ నూనెగింజలు/ బంగాళదుంప/ ఉల్లిపా[య/] టొమాటో లాంటి పంటలను విత్తే సమయంలోనే ధరల అంచనా వ్యవస్థ[ను] ఏర్పాటు చేయడం. ★ గ్రామ లేదా వ్యవసాయ క్షేత్రం స్థాయిలో దిగుబ[డి] అంచనా వ్యవస్థ. ★ పండ్లు, కూరగాయలు, పూలు వంటి వ్యవసాయో[త్ప]త్తులు ఎక్కువ కాలం పాడవకుండా ఉండేందుకు కావాల్సిన సాంకే[తిక] పరిజ్ఞానం వాడకం. పంటకోత అనంతరం నష్టాల్ని అధిగమించేందుకు స[ం]రక్షణ మందులకు ప్రత్యామ్నాయ పరిజ్ఞానం, ఉత్పత్తుల్లో తాజాదనం పరీక్షిం[చే] పరిజ్ఞానం, ప్రత్యేకించి వరిగడ్డి తగలబెట్టకుండా సమర్థ వినియోగం.

★ కోతల తర్వాత మిగిలిపోయిన దానిని తగులబెట్టకుండా ప్రత్యామ్నాయ[ా]లపై దృష్టి సారించడం. ★ దేశంలో వ్యవసాయోత్పత్తులను పెంచడాని[కి] అందరికీ అందుబాటులో, సులువుగా వాడుకోగలిగే సాంకేతికత, ఉత్పత్తు[లు] లేదా సేవలను పెంచడం..

సి.హెచ్. శ్రీనివాసరావు, రంజిత్‌కుమార్,
పి.సి. మీన, సంజీవ్ కుమార్,
నారమ్, హైదరాబాద్.

దక్షిణభారత దేశంలో అతి పెద్ద ఆర్థోపెడిక్ టీమ్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మరియు పెన్షనర్లకు అత్యధిక మోకాలు మరియు తుంటి మార్పిడి ఆపరేషన్స్ స్పైయిన్ సర్జరీలు 'ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్' (E.H.S) ద్వారా చేసిన హాస్పటల్



గౌ॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
నారా చంద్రబాబు నాయుడు గారి
చేతుల మీదుగా ప్రపంచ రికార్డు అవార్డు అందుకుంటున్న
డా॥ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి

డా॥ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి

M.S.(Ortho), DNB(Ortho), M.Ch(Ortho)
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
Cell : 9866802892

డా॥ ఎ. శ్రీనివాసరావు
M.S. (Ortho.)
కాంప్లెక్స్‌ట్రామా, జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థోస్కోపి మరియు స్పైన్ సర్జన్

డా॥ పి. అనిల్ బాబు
M.S.(Ortho)
ట్రామా మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స వైద్యనిపుణులు



డా॥ ఎమ్. శివారెడ్డి
MBBS, DNB (Ortho)
ఆర్థోస్కోపి మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స వైద్యనిపుణులు

డా॥ Md. నయూమ్ ఆలి
M.S.(Ortho)
ఆర్థోస్కోపి మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స వైద్యనిపుణులు

డా॥ డి. శ్రీకాంత్ రెడ్డి
M.S.(Ortho), FNB (Spine Surgeon)
ఎముకల మరియు వెన్నుముక శస్త్రచికిత్స వైద్యనిపుణులు

డా॥ ఆర్. పవన్ కుమార్
MBBS, DNB(Ortho), FIAR, FIPO, FISES
ఆర్థోస్కోపి మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స వైద్యనిపుణులు

డా॥ కె. ఆకర్ష్
MS Ortho, FIJR
ట్రామా మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స వైద్యనిపుణులు

డా॥ కె. శ్రీనివాసరావు
MBBS, DNB (Ortho)
ట్రామా మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స వైద్యనిపుణులు

- మోకాలు మరియు తుంటి మార్పిడి ఆపరేషన్లు
- ఆర్థోస్కోపి
- స్పైన్ సర్జరీస్
- ఇలిజారోవ్ సర్జరీస్
- ఏమర్జెన్సీ, పాలిట్రామా మరియు యాక్సిడెంట్ కేసులు
- షోల్డర్, యల్‌బో మరియు హ్యాండ్ సర్జరీస్
- ఫుట్ & యాంకిల్ సర్జరీస్
- పిడియాట్రిక్ ఆర్థోపెడిక్స్

PATIENT SAFETY & QUALITY OF CARE
NABH (ENTRY LEVEL)
PRE ACCREDITED

KALYANI ADS

మోకాలు మరియు తుంటి మార్పిడి ఆపరేషన్లలో దక్షిణ భారతదేశంలో మంచి ఫలితాలు సాధిస్తున్న హాస్పటల్

అన్ని రకముల హెల్త్ ఇన్సూరెన్స్‌ల ద్వారా మోకాలు మరియు తుంటి మార్పిడి ఆపరేషన్లకు క్యాష్‌లెస్ సదుపాయం కలదు.

సాయి భాస్కర్ హాస్పిటల్స్

డోర్ నెం.33-25-33/బి/1, మెయిన్‌రోడ్,
పుష్పాహోటల్ సెంటర్, బి.యన్.రావు స్ట్రీట్,
సూర్యారావుపేట, విజయవాడ-2.
✆ : 0866-2433766, 2433767, 9032031675
A Unit of BMR Hospitals

సాయి భాస్కర్ హాస్పిటల్స్

6/2 అరండల్‌పేట, గుంటూరు-2.
ఓల్డ్‌క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూరు-1.
✆ : 9052345631
A Unit of BMR Hospitals

పంట రుణాల అందుబాటే పెద్ద సమస్య!

వ్యవసాయంలో అప్పులు లేని రైతులుండరు. ఒకప్పుడు వడ్డీవ్యాపారస్తుల దగ్గరే ఎక్కువగా రుణాలు తీసుకునేవారు. క్రమేణా సహకార సంఘాలు, సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల నుంచి అందుతున్నాయి. బ్యాంకుల జాతీయీకరణ పుణ్యమాని రైతులకు ఈ సౌలభ్యం ఏర్పడింది.

దేశంలో గత యాభై ఏళ్లుగా బ్యాంకులు వ్యవసాయరంగానికి రుణాలందిస్తున్నాయి. వాణిజ్య రుణాలందించే బ్యాంకులు వ్యవసాయ రంగానికి రుణాలివ్వాలంటే చాలా ఆలోచిస్తాయి. 1969 నుంచి 1971 వరకూ ట్రాక్టర్లున్న పెద్దరైతులకు, చేను పచ్చగా కనిపించిన రైతులకు మాత్రమే రుణాలు ఇచ్చేవారు. మిగతా దేశాలకు, భారత్‌కు వ్యవసాయరంగంలో చాలా వైవిధ్యం ఉంది. ఇప్పటికీ 60శాతం మంది రైతులకు వ్యవసాయమే ఆధారం. అయితే జీవనాధార వ్యవసాయానికి, వాణిజ్య వ్యవసాయానికి పెట్టుబడుల్లో, రాబడిలో చాలా తేడా ఉంది. అలానే వర్షాధారంగా పంటలు సాగుచేసే రైతులకు, సాగునీటి సౌకర్యం ఉన్న రైతులకు వ్యవసాయ దృక్పథంలో చాలా తేడా ఉంటుంది. ఈ సారుప్యాన్ని పరిగణలోకి తీసుకోకుండా బ్యాంకులు రుణాలిస్తే కష్టాల్లో ఇరుక్కోవడం ఖాయం అని గమనించాలి.



పెరిగిన బ్యాంకు రుణాలు

హరిత విప్లవంతో వ్యవసాయ సాంకేతికత పుంజుకున్న నేపథ్యంలో 1981-82 నాటికే రసాయన ఎరువుల వాడకం హెక్టారుకు 30.6 కిలోలకు చేరింది. మొత్తం సాగు భూమిలో 28.5 శాతానికి నీటివసతి ఏర్పడింది. ఏటా వ్యవసాయ పరిశోధనల్లో వచ్చే మార్పులకు అనుగుణంగా సాంకేతిక విలువలు పెరగడమే కాకుండా వ్యవసాయ పెట్టుబడులకు సంస్థాగతంగా గిరాకీ పెరిగింది. 1985 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించిన బ్యాంకు శాఖల సంఖ్య 58.4 శాతానికి (14,847) చేరుకుంది. వీటిలో సింహభాగం స్టేటు బ్యాంకు సముదాయానిదే. తర్వాత క్రమంలో జాతీయ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు విస్తరించాయి. భారతీయ స్టేట్ బ్యాంక్ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా, సిండికేట్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియా గ్రామీణ వికాస కేంద్రాల ద్వారా విస్తరించడం వల్ల ప్రత్యేక గ్రామీణ క్షేత్ర అధికారుల (వ్యవసాయ విద్యను అధ్యయనం చేసినవారు) నియామకం వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పెరిగాయి.

నాబార్డు తోడ్పాటు:

1985 వరకు రిజర్వు బ్యాంకు చేపట్టిన మార్పులు సాగుకు ఇతోధికంగా దోహదపడ్డాయి. ఈ లక్ష్యంలో సింహభాగం వ్యవసాయానికే నిర్దేశించడంతో అందులో 45 శాతం ఆ రంగానికి కేటాయించారు. ప్రత్యక్షంగా వ్యవసాయరంగానికి 35 శాతానికి తక్కువ కాకుండా, పరోక్షంగా 10 శాతం ఉండవచ్చని నిర్దేశించడం జరిగింది. శివరామన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డు)ను ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటుచేసి అంతవరకూ రిజర్వు బ్యాంకులో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ చేపట్టే అభివృద్ధి, నియంత్రణ, పర్యవేక్షణ కార్యక్రమాలు చాలా వరకూ 'నాబార్డు'కు బదలాయించారు.

'నాబార్డు' స్థాపనతో వ్యవసాయ పరపతి వ్యవస్థలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఈ సంస్థ వ్యవసాయ వైరుధ్యతకు అనుగుణంగా జిల్లాల వారీగా ఏ పంటకు, పరిస్థితులకు అనుగుణంగా, ఎంతెంత రుణం ఇవ్వవచ్చునని నిర్దేశిస్తూ వచ్చింది. ఈ రకమైన నిర్దేశాలను జిల్లాలో ఉన్న వ్యవసాయ అధికారులు, సాంకేతిక నిపుణులు, లీడ్ బ్యాంకు అధికారులతో చర్చించి నిర్ధారించేవారు. వార్షిక పరపతి ప్రణాళికల్లో వ్యవసాయ రుణాల చర్చ ప్రధానాంశం. కాలక్రమేణా ఈ ప్రణాళికలు 2005 నుంచి 10-12 శాతానికి పెంచుతూ కేవలం అంకెలకే పరిమితం చేశారు. దీంతో వ్యవసాయ అనుబంధరంగాల్లో జరుగుతున్న సాంకేతిక మార్పులకు, ఆ మార్పులకు అనుగుణమైన రుణవితరణకు పొంతన లేకుండా పోయింది.

చిన్నరైతుకు మొండిచెయ్యి

వ్యవసాయదారుల ఖాతాల సంఖ్య 1992 మార్చి నాటికి రెండు కోట్ల 77లక్షలుంటే... 2001 మార్చి నాటికి కోటి 98 లక్షలకు పడిపోయాయి. చిన్న కమతాలకిచ్చే రుణాలు కూడా కాలక్రమేణా తగ్గుతూ వస్తున్నాయి. 4 హెక్టార్లకు పైబడిన రైతులకిచ్చే రుణాలు కాలక్రమేణా పెరుగుతున్నాయి. సన్న, చిన్నకారు రైతులకిచ్చిన రుణాలు 2004-05 నాటికి 48 శాతం ఉంటే పెద్ద రైతులకిచ్చిన రుణాలు 52 శాతం ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వం 2005 నుంచి పంటరుణాల లక్ష్యం నిర్దేశిస్తూ రావడం వల్ల ఏటా బ్యాంకులు కూడా ఈ లక్ష్యాన్ని చూపిస్తూ వస్తున్నాయి. ఏటేటా రూపొందిస్తున్న వ్యవసాయ రుణాలను కూడా లక్ష్యాలకతీతంగా పంపిణీ చేస్తున్నట్లు చూపిస్తున్నప్పటికీ రైతులు మాత్రం సకాలంలో రుణాలు అందడం లేదని వాపోతున్నారు. ఇదే సమయంలో పట్టణాలు, నగరాల్లో పెద్ద రైతులకు, వాణిజ్యపంటలకు అధికంగా రుణాలను పంపిణీ చేస్తున్నారు. ఇలా పెద్ద రైతులకు, వాణిజ్య పంటలకిచ్చే రుణాలు మొత్తం వ్యవసాయ రుణాల్లో 2017-18 సంవత్సరానికి గాను సుమారు 12-14 శాతం వరకు ఉండటం గమనార్హం. అంతేకాకుండా మొత్తం వ్యవసాయ రుణాల్లో పెట్టుబడి రుణాలు గణనీయంగా పడిపోయాయి. మధ్యకాలిక రుణాలు వ్యవసాయ అనుబంధ రంగాలకే చేరుతున్నాయి తప్ప వ్యవసాయ రంగానికి చేరడం లేదు.

క్షేత్రస్థాయి అవగాహన లేకపోవడం

ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం

ఆంధ్రా బ్యాంక్
आन्ध्रा बैंक
Andhra Bank

రైతు ముంగిట్లో ఆంధ్రా బ్యాంక్

Celebrating 96th Year of Service

కిసాన్ బంధు

ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాల కొనుగోలు కొరకు

కిసాన్ సంరక్ష

గ్రామీణ గోదాముల నిర్మాణం, కొనుగోలు, మరమ్మతుల కొరకు

వ్యవసాయ ఎస్టేట్ కొనుగోలు

పండ్ల తోటలు, చేపల చెరువులు టి ఎస్టేట్స్ వగైరా కొనుగోలు కొరకు

సౌరశక్తి యంత్రాల కొనుగోలు

సౌర శక్తి ఆధారిత పంపు సెట్లు, వాటర్ హీటర్ వగైరా కొనుగోలు కొరకు

వ్యవసాయ అనుబంధ రంగాలు

పాడిపరిశ్రమ, గొర్రెలు, కోళ్ళఫారంలు వగైరా నిర్వహణ కొరకు

ఆంధ్రా బ్యాంక్
आन्ध्रा बैंक
Andhra Bank

www.andhrabank.in

Toll Free Number: 1800 425 1515

చేస్తున్న వారిసంఖ్య రోజురోజుకు విస్తరిస్తోంది... ఈ క్రమంలో స్వల్ప నీటివనరులతో అధికోత్పత్తి సాధించే వ్యవసాయ సాంకేతికతకు కావాల్సిన పెట్టుబడులను స్వల్పకాలిక రుణాలుగా ఇస్తే లక్ష్యం నెరవేరదు. అలానే రైతులు సాగు సమస్యలను అధిగమించాలంటే మిశ్రమ వ్యవసాయం తప్పనిసరి. మిశ్రమ వ్యవసాయంలో పశువులు, హరిత సంపద, మేకలు-గొర్రెలు, కోళ్లపరిశ్రమకు (100-200 సంఖ్యకు లోబడి)కిచ్చే రుణాల పంపిణీలో వైవిధ్యం తప్పనిసరి. అందుకు అనుగుణంగా విధానాలను రూపొందించుకోవాలి. ఎప్పుడైతే బ్యాంకులు కంప్యూటీకరణ చేసుకుని వ్యవసాయ క్షేత్రాధికారుల నియామకాన్ని నిలిపివేశారో అప్పటినుంచి వ్యవసాయ రుణాల పంపిణీ అంకెల గారడిగా మారిపోయింది. రుణాలందించే అధికారులకు పంటల సాగుపై సరైన అవగాహన లేకపోవడం, పై అధికారుల పర్యవేక్షణ లోపించడం ప్రధాన సమస్యగా మారింది. అక్కరకురాని వ్యవసాయ బీమా పథకాలు, మార్కెట్లో ధరల విపరీత ధోరణి వల్ల రైతు పరిస్థితి మరింత దిగజారుతోంది.

ఆర్.బి.ఐ. గణాంకాల ప్రకారం

★ సహకార బ్యాంకులు 1975-76 నుంచి 1983-84 వరకు రెండున్నర రెట్లు రుణాలు పంపిణీ చేస్తే... వాణిజ్య బ్యాంకులు మాత్రం నామమాత్రంగా పంపిణీ చేయడం విశేషం.

★ సన్న, చిన్నకారు రైతులు (రెండు లక్షల్లోపు రుణాలు పొందినవారు) 3 లక్షల 87 వేల ఖాతాలకు కేవలం 1.7 శాతం మంది మాత్రమే పెట్టుబడి రుణాలు పొందడం శోచనీయం. అంటే ఈ రైతులకు మొక్కుబడిగానో, లక్ష్యాన్ని చేరుకున్నామని చూపించడం కోసమో పంట రుణాలు ఇచ్చినట్లు చూపించారు. దీన్నిబట్టి వ్యవసాయ రుణాలను అభివృద్ధి అంశంగా పరిగణించకపోవడం స్పష్టమవుతోంది.



★ చిన్న కమతాలున్న కొద్దిమంది రైతులు వారికున్న నేల సత్తువ, నీటివసతి, ఇతర వనరులతో సంబంధం లేకుండా వాణిజ్యపంటలు సాగుచేసి నష్టపోయిన వారు కూడా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రైతుల వ్యక్తిగత రుణాల భారం వారికున్న నగదులో 90 శాతం పైబడి ఉంది. ఇందులో సంస్థాగత రుణాలతో పాటు, ప్రైవేటు వ్యక్తుల నుంచి అధికవడ్డీకి తీసుకున్న రుణాలు ఉండటం గమనార్హం.

★ వాణిజ్య బ్యాంకులిచ్చిన మొత్తం వ్యవసాయ రుణాల్లో 50శాతానికి పైబడి కేవలం 6 రాష్ట్రాల్లోనే ఇచ్చారు. ఇందులో తమిళనాడు (11.4శాతం), ఉత్తరప్రదేశ్ (11.3శాతం), మహారాష్ట్ర (9శాతం), కర్ణాటక (8.7శాతం), ఆంధ్రప్రదేశ్ (8.5శాతం), రాజస్థాన్ (8.5శాతం). దేశం మొత్తం మీద 50 శాతం పైబడి వ్యవసాయం ఇక్కడే ఉందా అంటే అంతకన్నా విడ్డూరం మరొకటి ఉండదు.

ఆత్మహత్యలు

మహారాష్ట్ర, కర్ణాటక, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ రైతుల ఆత్మహత్యలు జరగడం గమనించాం. ఈ ఆత్మహత్యలు రుణభారం వల్లనేగాక, నకిలీ విత్తనాలు, ఎరువుల కల్తీతో పంటలు సరిగా పండకపోవడంతో రుణభారం పెరగడం వల్ల జరిగాయని అనేక అధ్యయనాల్లో తేలింది.

ఆంధ్రప్రదేశ్‌లో రైతు సాధికార సంస్థ, తెలంగాణలో రైతుబంధు, రైతుబీమా పథకాల వల్ల వడ్డీ వ్యాపారుల ఆగడాలకు కొంతవరకు అడ్డుకట్ట పడింది. అయితే ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి సవరణలు చేసుకోవాలి.

కిసాన్ క్రెడిట్ కార్డులు

దేశవ్యాప్తంగా రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చినప్పటికీ మిగతా కార్డుల్లాగా వినియోగంలోకి రాకపోవడానికి కారణం రైతులపై బ్యాంకులకు నమ్మకం లేకపోవడమే. అలానే వ్యవసాయ గిడ్డంగుల్లో ఎరువులు, పురుగుమందులు, దుకాణాదారులకు ఇవ్వాల్సిన కమీషన్ మొత్తాలు చేరిస్తే వినియోగదారుడిపై విపరీత భారం పడుతుందేమోనన్న అనుమానం బ్యాంకులకు ఉంది. ఇలాంటి కారణాలతో కిసాన్ క్రెడిట్ కార్డులను రైతులు పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారు.

ఈ కార్డుల స్వరూప స్వభావాలను రైతు అవసరాలకు అనుగుణంగా మార్పుచేసే సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయం. సరుకు అమ్మగా వచ్చిన నగదు రైతు చేతిలోకి అందే సమయానికి రెండు, మూడువిడతల్లో కార్డుపై ఉన్న అసలు, వడ్డీ సరుకు కొనుగోలుదారు నుంచి వసూలు చేయాలంటే మార్కెటింగ్ వ్యవస్థలో పూర్తి సాంకేతికతను తీసుకురావాలి. అలానే ప్రతీ రైతుకు

తగ్గుతున్న రుణ సాయం

1990-91లో వ్యవసాయరంగానికి అందించిన సంస్థాగత రుణాలు 64 శాతం ఉంటే వీటిలో సింహభాగం వాణిజ్య బ్యాంకులదే కావడం గమనార్హం. ఆచార్య రొక్కం రాధాకృష్ణ నేతృత్వంలో కేంద్ర ఆర్థికశాఖ నియమించిన నిపుణుల సంఘ విశ్లేషణ ప్రకారం...వాణిజ్య బ్యాంకుల ద్వారా 2005-06 సంవత్సరాంతానికి 69.5 శాతం సంస్థాగత రుణాలు మంజూరయ్యాయి. 1993-94 నుంచి బ్యాంకింగు రంగంలో చేపట్టిన సంస్కరణల దరిమిలా మొత్తం వాణిజ్య బ్యాంకుల రుణ వితరణలో వ్యవసాయ రుణాల వాటా 18శాతం గరిష్ఠ స్థాయి నుంచి 2005-06 నాటికి 11.8 శాతానికి పడిపోయింది. దీనికి కారణం గ్రామీణ శాఖలన్నీ వాణిజ్య బ్యాంకుల్లో విలీనం కావడమే. లాభాల మోజులోపడి గ్రామీణ శాఖలను (2005లో 45.7 శాతం నుంచి 2017 నాటికి 35.25 శాతానికి) కుదించడంతో సాగు రుణాలు సకాలంలో రైతుకు లభించని పరిస్థితి.



కార్డులో నమోదైన సాగుభూమికి, సాగుచేస్తున్న పంటలకు అనుసంధానం చేసి, కార్డు వినిమయ పరపతిని నిర్దేశించాలి. ఈ రకంగా చేయడం వల్ల రైతులందరికీ స్వల్పకాలిక రుణాలందే అవకాశముంటుంది. పరిమితికి లోబడి సాగుకు కావాల్సిన ఖర్చులను ఈ కార్డు ద్వారా నగదు రూపంలో తీసుకోవచ్చు. రైతులకు మేలు చేకూర్చే ఇలాంటి మార్పులకు త్వరలోనే శ్రీకారం చుడతారని ఆశిద్దాం...



బి. ఎర్రంరాజు
ఆర్థికరంగ నిపుణులు
హైదరాబాద్

SMART CITY NOW PORT CITY



Biggest Gated Community Lay-out (Approx 300 Acres) in Tagarapuvalasa With Convention Centre & World Class Resort



Sreemitra
TOWNSHIP PVT. LTD.

#50-49-33/1,TPT Colony, NRI Hospital Back Side, Seethammadhara, Vizag-13, Ph : 9154822222

మొక్కలు పెంచండి... పర్యావరణాన్ని కాపాడండి...

praseeda

రైతుస్థాయిలో విత్తనోత్పత్తి ఆవశ్యం!

వ్యవసాయానికి విత్తనం అతి ముఖ్యమైన పెట్టుబడి. విత్తుకొద్దీ పంట, మేలైన విత్తనం విత్తితేనే అధిక దిగుబడులు సాధ్యం. కాబట్టి మంచి విత్తనం కోసం ప్రతి రైతు ఆరాటపడుతుంటారు. రైతుల అవసరాలను గమనించి మేలైన విత్తనం పేరుతో ఎన్నో మోసాలు, ధర్నాలు, దాడులు గమనిస్తూనే ఉన్నాం. ఏదో ఒక (నకిలీ)విత్తనం అమ్ముకొని వ్యాపారులు డబ్బు ఆర్జించగలరు కానీ, విత్తనం సరైనది కాకపోయినా, మొలవక పోయినా రైతులకు కలిగే నష్టం అపారం.



మనదేశం వ్యవసాయక దేశం. వేల సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తూ, భూసారం కాపాడుకొంటూ, తమవద్ద ఉన్న వనరులతోనే పైరుకు పోషణ, సస్యరక్షణ చేస్తూ ఆరోగ్యకరమైన పంటలు పండించేవారు. ఆధునిక వ్యవసాయంలో గతకొన్నేళ్ల నుంచి పైరుసాగుకు కావాల్సిన పెట్టుబడులన్నీ బయటనుంచి కొని సాగుచేయడంతో రసాయనాల వినియోగంతో భూసార సమస్యలు, చీడపీడల బెడద ఎక్కువై, ఖర్చులు పెరిగి వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. అంటే వేల సంవత్సరాల నుంచి కాపాడుకొంటూ వస్తున్న భూసారం గత 50-60 ఏళ్లలోనే నిస్సారమైనదంటే మన సాగు పద్ధతులను సమీక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుతం వ్యవసాయ దారులకు అప్పులు, ప్రజలకు జబ్బులు మిగిలాయి. భూసారం పెంచుకోవడానికి, సుస్థిరమైన వ్యవసాయం కోసం రసాయనాలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు, సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రోత్సాహమిస్తున్నట్లే. రైతులు సొంతంగా తమకు కావాల్సిన మేలైన విత్తనం వారే తయారు చేసుకోగలిగేలా చూడాలి.

విత్తనోత్పత్తిలో మెలకువలు అవసరం:

అనాదిగా రైతులు పైరులో మంచి మొక్కల నుంచి విత్తనం సేకరించుకోవడం అలవాటు. 50 ఏళ్ల క్రితం రైతులు విత్తనం కొనుగోలు చేసేవారు కాదు. ఇప్పుడు ఇతర పెట్టుబడులతో పాటు విత్తనం కూడా కొనడానికి అలవాటు పడ్డారు. సొంతంగా విత్తనం కట్టుకోవడం మరిచి పోయారు. ఎప్పుడైతే అందరూ విత్తనం కోసం ఎగబడతారో, నకిలీ విత్తనంతో మోసపోవడానికి అవకాశమెక్కువ.

ప్రస్తుతం అన్ని వ్యాపారాల కం విత్తన వ్యాపారమే వ్యవసాయరంగంలో పెద్దది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 50 బిలియన్ డాలర్లకు విత్తన వ్యాపార విస్తరించింది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో 500కు పైగా విత్తన కంపెనీలున్నాయంటే అవి ఎలాంటివో, ఎలాంటి విత్తనం అం స్తాయో, ఏ సమస్యలు తెస్తున్నాయో అందరి తెలుసు. శుభ్రపరిచిన ధాన్యాన్ని విత్తనంగ అందించడం మీరందరూ గమనిస్తూనే ఉన్నార మరి నాణ్యమైన విత్తనం సేకరించడం ఎలా?

కొత్త రకాలు, హైబ్రిడ్స్ రూపొందుతూనే ఉంటాయి కొత్త రకాల సాగును రైతులు ఆచరించాల్సిందే. కా కొత్తమోజులో ముఖ్యమైన నాణ్యతను మరిచిపోరాదు సిఫారసు చేసిన రకాల మూలవిత్తనం కొద్ది మోతాదుల అయితే అందరికీ అందించగలుగుతాయి. ప్రభుత్వ సంస్థ కొద్ది మోతాదులో సేకరించుకొన్న మూలవిత్తనం నుం రైతులు విత్తనోత్పత్తి మెలకువలు నేర్చుకొని వారికి కావాల్సి విత్తనం వారే తయారు చేసుకొంటే నకిలీ విత్తనం బారినుం తప్పించుకోవడమేగాక తక్కువఖర్చుతో ఎక్కువ దిగుబ ఆదాయం పొందగలరు.

రైతులు సొంతంగా ఎవరికి కావాల్సిన విత్తనం వా తయారు చేసుకోవడానికి పెద్దఎత్తున అవగాహన సదస్సు అవసరం. కనీసం 10 శాతం రైతులు వారి విత్తనం తయారు చేసుకొని వాడుకొంటే విత్తన సమస్యలు లేకుం అధిక దిగుబడులు పొందడమేగాక రాష్ట్రానికి వేలకోట్ల ఖ తగ్గుతుంది.

విత్తనం తయారీలో సూచనలు:

వరి, మినుము, వేరుసెనగ, శనగ, పెసరలాంటి స్వపర సంపర్కం జరిగే పైర్లలో మూలవిత్తనంతో సాగుచే పొలంలో రైతు తన అవసరాన్నిబట్టి 5 నుంచి 10 సెం విస్తీర్ణంలో పొలం వెళ్లినపుడల్లా గమనిస్తూ కేళీలను వేసి, తెగులుసోకిన మొక్కలు తీసివేసి, విడిగా కో నూర్చుకొని, ఆరబెట్టి జాగ్రత్త పరుచుకొంటే మరు ఏడాది కావాల్సిన విత్తనం సమకూరుతుంది. వేరుసెన శనగ, మినుమ, పెసర పైర్లలో కోత స యంలో బాగా కాపు ఉన్న ఆరో మైన మొక్కల నుంచి విత్తనం సేక చాలి. ఈ మెలకువలు పాట

రకాన్ని మార్చనంతవరకు ఎన్ని సంవత్సరాలైనా రైతులు వారికి కావాల్సిన విత్తనం వారే తయారు చేసుకోవచ్చు.

గమనిక: మేలైన పైరునుంచి కేళీలు ఏరివేసి, మంచి మొక్కల నుంచి మాత్రమే విత్తనం సేకరించాలి. కాని నూర్చిన పొలంలో రాశినుంచి విత్తనం సేకరించరాదు.

మిరప:

మిరప ముఖ్యమైన వాణిజ్య పైరు. సూటిరకాలు, హైబ్రిడ్స్ సాగులో ఉన్నాయి. అత్యధిక పెట్టుబడులతో సాగుచేసే పైరు. హైబ్రిడ్ రకాల విత్తనం ధర కిలో రూ. 25 వేల నుంచి 50 వేల వరకు ఉంటుంది. కొన్ని సూటిరకాల దిగుబడి హైబ్రిడ్స్‌తో సమానంగా ఉంటుంది. కాబట్టి హైబ్రిడ్స్ మాత్రమే సాగుచేయాల్సిన అవసరం లేదు. మిరపలో కొంతవరకు పరపరాగ సంపర్కం జరుగుతుంది. మేలైన రకం సాగులో ఉన్న పొలం మధ్యలో మంచి లక్షణాలు కాపుగల మొక్కలను (25-30) గుర్తించి అప్పటికి కాసిన కాయలు తుంచి, గుడ్డతో చేసిన తొడుగువేసి పరపరాగ సంపర్కం నిరోధించి వాటినుంచి విత్తనం సేకరించుకోవాలి. మిరపనారు పెంచడంలో మెలకువలు నేర్చుకొంటే అతికొద్ది మోతాదు విత్తనంతోనే (100గ్రా.) ఎకరం విస్తీర్ణంలో నాటవచ్చు. దీంతో మేలైన విత్తనం తక్కువ ఖర్చుతోనే అందుబాటులోకి వస్తుంది.

కంది పైరు కూడా మిరపలాగా కొంతవరకు పరపరాగ సంపర్కంగల పైరు. మేలైన విత్తనంతో సాగులో ఉన్న పొలం మధ్యలో మంచి కాపు లక్షణాలు గల మొక్కల నుంచి విత్తనం సేకరించాలి.

మలబారు వేపసాగు
వీడియోల కొరకు యూట్యూబ్‌లో
Kalyanabm నందు చూడవచ్చును.
B.SUDHACAR REDDY, M.Sc
9248574429, 8099086459

MTU-1153 వరి ప్రదర్శన క్షేత్రము
NLR 34449, RNR 15048 (F/S)
MTU 1262, 11RR-93 మరియు కొత్త మిని కిట్టు రకాలు, జొన్న విత్తనములు అన్ని రకాలు కలవు.
షుగర్ లెస్ బియ్యం, అన్ని చిరుధాన్యలు కలవు.
★ మా క్షేత్రంలో పనిచేయుటకు 2 కుటుంబాలు కావలెను
K.గాంధి: 94906 23039.
K.B.R.Agri FARMS, Nandyal.

TSR
శ్రీ షణ్ముఖ నర్సరీ
విజయవాడ
నాణ్యమైన శ్రీగంధం - రూ॥ 29/-
ఎర్రచందనం - రూ॥ 29/-
మలబారువేప - రూ॥ 12/-
3000 మొక్కలపై
ఫ్రీ డెలివరీ సౌకర్యం కలదు.
Contact: 97055 99599, 80966 69699

D.S. ఆగ్రో నీమ్ ప్రొడక్ట్స్
కొత్తపేట, తూ॥గో॥ జిల్లా
మావద్ద నాణ్యమైన వేపపిండి లభించును.
D.S. గార్డెన్స్
మేలురకమైన దేశవాళి (EAST COST Tall) రకము కొబ్బరి మొక్కలు లభించును.
Cont: 98493 78899, 94939 55122

అమినో యాసిడ్ / న్యూట్రియంట్
షైని రౌండ్ గ్రాన్యూల్స్
సొంత తయారీ అమినో యాసిడ్లతో తయారుచేసిన గ్రాన్యూల్స్ రిటైల్ మరియు బల్క్ సప్లయి కలదు.
8/50kg బ్యాగుల్లో లభించును.
ఫర్టిలైజర్ వాడకం తగ్గించ గల ఆర్గానిక్ న్యూట్రియంట్ గ్రాన్యూల్స్ కలవు.
93475 09999
agriorganic9999@gmail.com

మీ మెట్ట వ్యవసాయ సాగులో "కర్షక్" తోడైత ఎంతో ఫలితాన్ని పొందగలరు.

కర్షక్ గేర్ వీడర్
1లీ॥ డీజిల్ 3 గం॥ల వరకు
రూ. 85,000/-
పాదులకు-అంతరకృషికి
చెఱుకు-పొగాకు-ప్రత్తి-మిర్చి
కొబ్బరి-నల్లరేగడిలో
శక్తివంతంగా పని చేయును.
NB : ప్రత్యేక ధరలో లభ్యం
సబ్సిడి స్కీములో తక్కువ ధరలో లభ్యం
రత్నం ఇంజనీర్స్
కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి.
0883 - 2429161, 2422983
2436957. 9703888546
ఏరియాల వారిగా డీలర్ షిప్ కావలెను.
వివరాలకై పై అడ్రస్, మీ AO/HO వారిని సంప్రదించగలరు.

రైతులకు అత్యధిక రాబడినిచ్చే
జౌషద పంటలు ఎకరానికి ఏడాదికి లక్షనుండి 20 లక్షల రాబడిగల అద్భుత అవకాశం.
సాగుపద్ధతి, మార్కెటింగ్ బైబ్యాక్ వివరాలకు
BIOSTAR HERBALS
Ph: 9491112639

2019 Happy New Year
మా డీలర్లకు, కస్టమర్లకు, రైతులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
మీ వ్యవసాయమునకు, పరిశ్రమలకు మరియు గృహ అవసరములకు, ఫాల్కన్ ఉత్పాదనలు వినియోగించండి.
శాశ్వత నీటి సమస్య నుండి విముక్తి పొందండి
Falcon®
A MACHINE FOR MANKIND
Growth and Prosperity
Falcon's Promise

Mfg by: Falcon Pumps Pvt Ltd
2200 + Models
Pioneer of S.S. Technology
570+ ISI & 160+ Star Rating Models
3000 + Dealers
Exporting to 40+ Countries
Electricity saving of more than 35%
Falcon CABLES & WIRES
Falcon WORLD CLASS PIPES
www.falconpumps.in | cityenggcorp@gmail.com | 1800 123 0000
మా ఉత్పాదనలు:
* ఫాల్కన్ పంప్స్
* ఫాల్కన్ UPVC Column పైపులు
* ఫాల్కన్ HDPE పైపులు
* ఫాల్కన్ Rigid PVC పైపులు
* ఫాల్కన్ కేబుల్ వైర్స్
* ఫాల్కన్ స్టార్టర్‌లు etc.
ఇతర వివరాలకు నేడే మీ సమీప "ఫాల్కన్" అధీకృత డీలరను సంప్రదించండి.
మీ డ్రిప్ సిస్టమ్, స్ప్రింక్లర్ సిస్టమ్, సోలార్ పంప్ సిస్టమ్, కెనాల్ పంపింగ్, ఏ ఇతర బోర్‌వెల్స్‌కైనా అనువైనవి "ఫాల్కన్" ఉత్పాదనలు.
"ఫాల్కన్" సబ్‌మెర్సిబుల్ పంప్స్ 0.5 H.P నుండి 150 H.P వరకు లభించును మరియు (V-3) DIA నుండి (V-10) DIA వరకు లభించును.
డీలర్లు లేని ప్రాంతాల నుండి డీలర్ షిప్ ఎంక్వైరీ కోరడమైనది.
ఆర్థిక స్థోమత కలిగిన వారు కావలెను. వివరాలకు సంప్రదించండి.
ఆంధ్రప్రదేశ్ : 9246154885, తెలంగాణ: 9248067896
ఫాల్కన్ - ఇది పంపు కాదు - పాతాళ గంగ

హైబ్రిడ్ పేరుతో దోపిడి:

హైబ్రిడ్ విత్తనం రైతులే తయారుచేయాలంటే వాటి మూలవిత్తనం కావాలి కదా...ఎలా సాధ్యపడుతుంది? ఇది హైబ్రిడ్ యుగం. విత్తన వాణిజ్యంలో రైతులను దోచుకుంటున్న సాంకేతికత, పరిశోధనలు హైబ్రిడ్ రకాలు రూపొందించడానికి ఉపయోగపడాలా? లేదా అధిక దిగుబడినిచ్చే సూటి రకాలకా? లేదా హైబ్రిడ్ విత్తన కంపెనీలు వ్యాపారానికి ఉపయోగించుకొని రైతులను, శాస్త్రవేత్తలను కూడా మభ్యపెడుతున్నారా?

హైబ్రిడ్ రకం రూపొందించాలంటే హైబ్రిడ్ విగర్ ఉండాలి. హైబ్రిడ్ విగర్ ఏ పైర్లలో ఉంటుందంటే వేటిలో స్వపరాగ సంపర్కం చేస్తే వాటి విగర్ తగ్గుతుందో వాటిలోనే సాధ్యం. మనం పండించే పైర్లలో మొక్కజొన్నలో మాత్రమే సంతానోత్పత్తి మాంద్యం (ఇన్‌బ్రీడింగ్ డిప్రెషన్) ఉంది. మరి మాంద్యం కనిపించని వరి, మిరప, టొమాటో, కూరగాయలు, జొన్న, కంది, ఆముదం లాంటి పైర్లలో హైబ్రిడ్ విత్తనం ఎందుకు రూపొందిస్తున్నారో కారణం తెలియదు. రైతుల ప్రయోజనం కోసం మాత్రం కాదు. సంతానోత్పత్తి మాంద్యం లేని పైర్లలో సూటిరకాలు హైబ్రిడ్స్ కంటే అధిక దిగుబడినిచ్చేవి రూపొందించే అవకాశముంది. (ఉదా: అర్కామానిక్ పుచ్చ రకం). ఈ దిశగా శాస్త్రవేత్తలు దృష్టిసారించి, అధిక దిగుబడినిచ్చే లక్షణాలతో రకాలు రూపొందించి రైతులను ఆదుకోవాలి.

ప్రభుత్వ వైఫల్యం:

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న హైబ్రిడ్ రకాలన్నీ ప్రైవేట్ సంస్థలు రూపొందించినవే. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఐ.సి.ఎ.ఆర్. పరిశోధనా సంస్థలు ఎందుకు ఎక్కువగా హైబ్రిడ్స్ తయారుచేయడం లేదో గమనించాలి.

హైబ్రిడ్ విత్తనాలు కూడా రైతులు ఎవరికి కావాల్సిన మేరకు వారే తయారు చేసుకోవచ్చు. ప్రభుత్వ సంస్థలు రూపొందించిన హైబ్రిడ్ రకాల మూలవిత్తనాలను రైతులకు అందించి ఎలా సంకరపరచాలో తెలియజేస్తే, వారికి కావాల్సిన మేరకు హైబ్రిడ్ విత్తనం తయారు చేసుకోగలుగుతారు. అసలు ఏ కంపెనీకైనా హైబ్రిడ్ విత్తనం తయారుచేసేవారు రైతులు, రైతు కూలీలే కదా.

విత్తన కంపెనీలు ఎక్కువగా హైబ్రిడ్స్ రూపొందిస్తుంటారు. వారి హైబ్రిడ్స్ ఆడ, మగ రకాల విత్తనం ఇతరులకు అందుబాటులో ఉండదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ పరిశోధనా క్షేత్రాల్లో కూడా అధిక దిగుబడినిచ్చే అనేక హైబ్రిడ్స్ రూపొందించబడ్డాయి. వీటి విత్తనం ఉత్పత్తి చేసేవారులేక వాటి ఫలితాలు రైతులకు అందడం లేదు. రైతులకు హైబ్రిడ్ విత్తనం అతి కొద్ది మోతాదులో (100-200 గింజలు) ఆసక్తిగల ప్రతి రైతుకూ ప్రభుత్వం అందిస్తే ఎవరికి కావాల్సినంత హైబ్రిడ్ విత్తనం వారే తయారుచేసుకోగలుగుతారు. అప్పుడే పరిశోధనా ఫలితాలు రైతులకు చేరువవుతాయి.

మొక్కజొన్న:

మొక్కజొన్న సంకరజాతి పైరు. ఈ పైరు సాగు విస్తీర్ణమంతా హైబ్రిడ్ రకాలే. కాబట్టి ప్రతి ఏటా అందరూ విత్తనం బయటినుంచి కొనుగోలు చేయాల్సిందే. కొద్ది మోతాదులో ఆడ, మగ విత్తనాలు అందిస్తే 1 సాలు మగ, 3 సాళ్ళు ఆడ చొప్పున ఇతర పైర్ల మధ్యలో 3-4 సెంట్ల భూమిలో వేసి సుంకు రాకముందే ఆడ మొక్కలపై సుంకు కంకులు (టాసిల్స్) తీసివేస్తే ఆడ మొక్కల నుంచి వచ్చే విత్తనమే హైబ్రిడ్ విత్తనం. మగ మొక్కల నుంచి మగ రకం విత్తనం సేకరించుకోవచ్చు. అదేవిధంగా 10-15 ఆడరకం మొక్కలను వేరేచోట మొక్కజొన్న పైరుకు దూరంగా వేసి ఆడరకం విత్తనం కూడా తయారుచేసుకొంటే ఏళ్ల తరబడి ఇతరులపై ఆధారపడకుండా మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనం తయారు చేసుకోవచ్చు.

పత్తి, మిరప:

ఆడ, మగ రకాలను నీటివనరుకు దగ్గరలో దూరదూరంగా విత్తుకొని ఏపుగా పెంచాలి. సంకర పరచడానికి మరుసటిరోజు విచ్చుకొనే పూలను గుర్తించి సాయంత్రం పూట ఆడమొక్కల పూలలో పుప్పొడి తిత్తులు తీసివేసి, మరుసటిరోజు ఉదయం మగరకం పూలనుంచి పుప్పొడి సేకరించి సంకరపరచి గుర్తుపెట్టుకోవాలి. సంకరపరచగా వచ్చిన కాయలనుంచి హైబ్రిడ్ విత్తనం సేకరించుకోవాలి. ఈ విధంగా వివిధ పైర్లలో పలు గ్రామాల్లో రైతులకు మూలవిత్తనం అందించి విత్తనోత్పత్తి మెలకువలు నేర్పిస్తే రైతులు విత్తనంలో స్వయంసమృద్ధి సాధించడమేగాక విత్తన గ్రామాలుగా రూపొంది, ఇతర గ్రామాల రైతులకు కూడా మంచి విత్తనం అందించి విత్తన కొరత సమస్యను అధిగమించవచ్చు.

కర్ణాటక రాష్ట్రంలో రాణిబెన్నూరు ప్రాంతపు రైతుల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం జిల్లాను మిరప, టొమాటో హైబ్రిడ్ విత్తనోత్పత్తి హబ్‌గా మార్చవచ్చు.

గత 10-15 ఏళ్ళుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా ఆదాయం పెంచుకోవడానికి విత్తనోత్పత్తి (బ్రీడర్, ఫౌండేషన్ విత్తనం) తయారీని చేపట్టింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం బాధ్యత బ్రీడర్ విత్తనం తయారుచేసి విత్తన సంస్థలకు అందించడమే. బ్రీడర్ విత్తనం అధిక ధర ఉంటుంది కాబట్టి విత్తనోత్పత్తి క్రమం పాటించకుండా బ్రీడర్ విత్తనం అధిక మోతాదులో ఉత్పత్తిచేసి రైతులకు అమ్ముతున్నారు. రైతులు కూడా బ్రీడర్ సీడ్ వాడితే అధిక దిగుబడులు వస్తాయని అదే విత్తనం కావాలంటున్నారు. బ్రీడర్ విత్తనం అంటే నాణ్యమైన (జన్యుపరంగాను, స్వచ్ఛత పరంగాను) విత్తనం నాణ్యతా ప్రమాణాలు, విత్తనోత్పత్తి క్రమం (బ్రీడర్, ఫౌండేషన్, సర్టిఫైడ్ ద్వారా విత్తనోత్పత్తి చేస్తే ధృవీకృత విత్తనం కూడా మంచి నాణ్యత కలి ఉంటుంది. కాని నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిచ్చి బ్రీడర్ విత్తనం తయారీలోనే లోపముంటే మేలైన విత్తనం తయారు కాదు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా క్షేత్రాల నుంచి వచ్చిన విత్తనం కూడా నాణ్యత లోపిస్తే రైతులకు భరోసా ఎలా వస్తుంది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వందల ఎకరాల్లో బ్రీడర్ విత్తన ఉత్పత్తి చేస్తున్నారు కాని దానికి కావాల్సిన మూలవిత్తనం ఎక్కడ, ఎవరు తయారు చేస్తున్నారో తెలుసుకోవాల్సిన విషయం. బ్రీడర్‌సీడ్ నుంచి బ్రీడ సీడ్ మళ్లీ అదే విత్తనంతో మళ్ళీ బ్రీడర్ సీడ్ ఉత్పత్తికి వాడటం సబబుకాదు

వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల సేవలను విత్తనోత్పత్తికి వాడు ంటున్నారు. శాస్త్రవేత్తలు వారు చేయాల్సిన పరిశోధనలు వదిలి విత్తనోత్ప చేసి యూనివర్శిటీకి ఆదాయం పెంచినా, అలా వచ్చిన ఆదాయం శాస్త్రవేత్త జీతానికి కూడా సరిపోదు. శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి కొత్త ఆవిష్కరణలు రూపొంది రాష్ట్రానికి వేలకోట్ల ఆదాయాన్ని అందించగలుగుతారు. ప్రాంతీయ సమస లను అధిగమించడానికి, నూతన వంగడాలు రూపొందించి విత్తన సంస్థల బ్రీడర్ విత్తనం అందించాలి. విత్తనోత్పత్తి కార్యక్రమం విత్తన సంస్థ బాధ్యత. అత్యాశతో నాణ్యతలేని విత్తనం అమ్మి వ్యవసాయ విశ్వవిద లయం, శాస్త్రవేత్తలు వారిమీద ఉన్న నమ్మకం కోల్పోవద్దని, శాస్త్రవేత్తల సేవ నూతన ఆవిష్కరణలకు ఉపయోగపడాలని ఆశిస్తున్నాను...



డా. ఆలపాటి సత్యనారాయణ
విశ్రాంత విస్తరణ సంచాలకులు,
ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

రైతు సోదరులకు శుభవార్త ..!

భారతదేశ వ్యవసాయ రంగంలో
విప్లవాత్మక మార్పును
తీసుకు రావడానికి వచ్చేసింది
ప్రతిభ బయోటెక్ వారి
అంతర్జాతీయ ఉత్పాదన

కొకోలి

ప్రతిభ బయోటెక్
Prathibha Biotech
రైతులపాలిట - ఆత్మబంధువు

5-36/249, ప్లాట్ నెం.148, మొదటి అంతస్థు,
మైత్రినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.
Phone : 040 2372 0329,
e-mail : prathibha_biotech@yahoo.co.in

ఎవరైనా అన్నం పెడితే ‘అన్నదాతా సుఖీభవ’ అని ఆశీర్వదించడం మన సంప్రదాయం. దేశానికి అన్నం పెడుతున్న రైతు విషయంలో ఆ మాటను చేతల్లో చూపించాలి. ‘వ్యవసాయం దండగ, నా సంతానాన్ని దీనిలోకి రానియ్యను అని రైతు నిట్టూర్చే పరిస్థితి ఎందుకు తెస్తున్నాం? ప్రతిదానికి ప్రభుత్వాలను, పాలకులను నిందించడం అతి సులభమైన పని. కానీ పాలించే పార్టీలు మారుతున్నా, తాము రైతు పక్షపాతులమని ప్రతి రాజకీయపక్షమూ చెపుతూనే ఉన్నా పరిస్థితి మెరుగుపడటం లేదంటే... దీనికి మూలకారణం మన సామాజిక దృక్పథంలోనే ఉంది. అందుకే మనం మన పాలకుల దృక్కోణంలో మార్పు తేలేకపోతున్నాం.



సేద్యాన్ని సంస్కరిస్తేనే రైతుకు మేలు!

సాగే జీవనాధారం

దేశంలోని 120 కోట్ల మందిలో దాదాపు సగం మంది సన్న, చిన్నకారు రైతులే. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయంపై ఆధారపడిన వారిసంఖ్య జనాభాలో 3-4 శాతం కంటే మించి ఉండదు. కానీ మనదేశంలో సుమారు 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడ్డారు. ఇంతమందికి ఆధారభూతమైన వ్యవసాయరంగం పరిస్థితి దేశంలో నానాటికి దిగజారుతోంది. రైతుల సంఖ్య పెరిగినకొద్దీ జీడీపీలో వ్యవసాయం వాటా తరిగిపోతుండటం విషాదం. వీరంతా ఒక పంట విషయంలో ఉత్పత్తిదారులే అయినా, తక్కిన వస్తువుల విషయంలో వినియోగదారులు కూడా. అందువల్ల వారిని ఆర్థికంగా నిలబెట్టకపోతే వారు కొనుగోలు చేసే వస్తువుల ఉత్పత్తిదారులు కూడా దెబ్బ తింటారు. వారికోసమైనా రైతులను మనం కాపాడుకోకపోతే దేశఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది.

ధర నిర్ణయాధికారం ఏది?

తక్కిన రంగాలకు, వ్యవసాయరంగానికి ప్రధానమైన వ్యత్యాసం ఒకటుంది. ఎవరైనా ఏదైనా వస్తువును తయారుచేసి మార్కెట్లో ప్రవేశపెట్టినప్పుడు దాని తయారీకి అయిన ఖర్చు, పెట్టుబడిపై తగినంత లాభం కలుపుకుని అమ్మేధరను నిశ్చయించుకుంటాడు. గిరాకీ, సరఫరా మధ్య తూకం పాటిస్తూ తన ఉత్పాదనకు ధర పడిపోకుండా చూసుకుంటాడు. పాత వస్తువు ముడి సరుకు దొరక్కపోతే కొత్తరకం వస్తువు తయారుచేసి వినియోగదారుడికి అలవాటు చేసి, వ్యాపారాన్ని నిలబెట్టుకోగలడు.

అయితే ఆహారధాన్యాల విషయంలో ఉన్నది కఫేటేరియా ఎప్రోచ్. అంటే హోటల్లో తినడానికి వచ్చినవాడు ఆ సమయానికి అందుబాటులో ఉన్నవాటిల్లో ఏదో ఒకటి ఎంచుకోవాలి తప్ప, డిసెంబరు నెలలో తాజా మామిడి కాయ పచ్చడికి ఆర్డరివ్వలేడు. ఎందుకంటే పంటలు రుతువుల ప్రకారమే పండుతాయి తప్ప ఎప్పుడు కావాలంటే అప్పుడు పండవు. ఏదో ఒకటి చేసి వినియోగదారున్ని తృప్తి పరిచే సాధనం రైతుకు లేదు. (ఇక్కడే మరో విషయం కూడా గమనించాలి. రైతుకు అందుబాటులో ఉన్నది కూడా కఫేటేరియా విధానమే. పరిశోధన, పంట రుణాలు, బీమా, వాతావరణ మార్పులపై సూచనలు-ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో ప్రభుత్వం అతనికి ఏది అందిస్తే అదే తీసుకోవాలి తప్ప మార్గాంతరం లేదతనికి) అదే వస్తూత్పత్తిదారుడైతే వినియోగదారుడి మారుతున్న అభిరుచులకు అనుగుణంగా తన ఉత్పాదనకు మెరుగులు దిద్దగలడు.

ఈ సౌలభ్యం వ్యవసాయరంగానికి లేదు. ఇది వినియోగదారుడు నడిపించే వ్యాపారం. అతని ఆహారపు అలవాట్లు మారవు. నిరంతరం అతనికి అవే ఆహారపదార్థాలు అందుతూనే ఉండాలి. అందువల్ల ఏటేటా రైతు తనకున్న భూమి మొత్తాన్ని వ్యవసాయానికి అనుగుణంగా మార్చాలనీ, తన పొలానికి ఉత్పాదనాశక్తిని పెంచాలని, తద్వారా ఉత్పత్తి పెంచి ఆహారధాన్యాల కొరత రాకుండా చూడాలని ఆశిస్తాడు. ఆ విధంగా జరిగేలా చూడాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాడు. రైతుల విషయంలో జరుగుతున్న విషాదం ఏమిటంటే...విత్తనాలు, ఎరువులు వగైరా విషయాల్లో వినియోగదారుడిగానూ, పంట అమ్ముకునే విషయంలో ఉత్పత్తిదారుడిగానూ నష్టపోతున్నాడు.

ధరల నియంత్రణే అసలు సమస్య

ఇవేమీ గమనించని ప్రభుత్వం కొత్తకొత్త ఉపాయాలు అవలంభించి దిగుబడి పెంచాలని రైతుకు చెబుతూనే ఉంటుంది. పండించిన ధాన్యం ధర పెరగకపోతే ఉత్పత్తి, ఉత్పాదన పెరిగినంత మాత్రాన రైతు కష్టాలు తీరకపోగా నష్టాలు వస్తాయని ఎన్నోసార్లు రుజువైంది. ఉదాహరణకు పత్తి అధిక దిగు

బడి పెరిగిన సంవత్సరంలోనే పత్తిరైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ఎందుకంటే... రైతుకు వ్యవసాయం గిట్టుబాటుగా ఉందా లేదా అని ఎవరూ ఆలోచించటం లేదు. వ్యవసాయానికి కావాల్సిన ముడిసరుకులైన విత్తనాలు, నీటి సదుపాయం, విద్యుత్, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ కూలీల వేతనాలు వంటి వాటిపై రైతుకు నియంత్రణ లేదు. వాటిధర పెరిగినప్పుడు రైతు పండించిన పంటధర కూడా సహజంగా పెరుగుతుంది. కానీ పెంచడానికి వీలులేకుండా ఆ ధరను ప్రభుత్వం నియంత్రిస్తోంది.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ధరవరలను, గిరాకీని తెలుసుకునే సౌలభ్యం జాతీయ స్థాయిలోనే సాధ్యం. తక్కిన వ్యాపారాల్లో గిరాకీ లేకపోతే సరఫరాను నియంత్రించవచ్చు. వ్యవసాయంలో అది మనచేతిలో లేనిపని. వర్షపాతం ఎక్కువ తక్కువ కావచ్చు. అకాలవర్షం పంటను పాడుచేయవచ్చు. చీడ పట్టవచ్చు. భూమి నాణ్యత చెడిపోవచ్చు. ఒక్కోయేడు అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడి రావచ్చు. మరోఏడాది పంటచేతికి వచ్చే సమయానికి వరద వచ్చి మొత్తం కొట్టుకుపోవచ్చు. దైవాధీనం అన్నమాటకు ఉదాహరణ ఇక్కడే కనిపిస్తుంది. తక్కిన వస్తువుల విషయంలో సరైనధర వచ్చే వరకు తయారైన వస్తువులను దాచడం సులభం. వ్యవసాయంలో అది అత్యంత కష్టమైన, ఖర్చుతో కూడుకున్న పని. పండించిన పంటను నిలువచేసే సౌకర్యం, గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు లేనంత కాలం రైతుకు వ్యవసాయం లాభసాటి కాదు. అలాగని రైతుకు పూర్తిస్వేచ్ఛ ఇస్తే వినియోగదారుడికి సరుకు అందుబాటులో లేకుండా పోవచ్చు. మరి వీరిద్దరి ప్రయోజనాలూ కాపాడడం ఎలా అన్నదే పాలకుల ముందున్న అసలు సమస్య.

సన్నదొండ మొక్కలు
మా వద్ద నాణ్యమైన సన్నదొండ కాడ (విత్తనం), మొక్కలు లభించును.
డోర్ డెలివరి
రైతు: 85550 31168

మధుమేహ వ్యాధిగ్రస్తులకు శుభవార్త
మా వద్ద షుగర్‌లెస్ బియ్యము (G.I విలువ 50.99) గల సన్న బియ్యము లభించును. షుగర్ వ్యాధిగ్రస్తులు నిరభ్యంతరంగా తినవచ్చును. మామూలు బియ్యములో G.I విలువ 70% ఉన్నందున మధుమేహులు తింటే షుగర్ లెవల్స్ పెరుగును. కొర్రలు, అండుకొర్రలు మొ॥ సిరిధాన్యాలు మరియు క్వినోవ ధాన్యాలు లభించును. Stockist కొరకు సంప్రదించండి.
Healthy Foods, Nandyal
9490623039, 8885114789

వల్లీ షణ్ముఖ నర్సరీ
నాణ్యమైన మలబారు వేప -రూ. 12/-
శ్రీగంధం - రూ.30/-
ఎర్రచందనం - రూ.30/-
ఫ్రీ డెలివరీ చేయబడును. (5000 మొక్కల పైన)
వల్లీ షణ్ముఖ నర్సరీ
గొల్లపూడి, విజయవాడ
0866-3292929, 9640147777
బ్రాంచి : ఖమ్మం, 7893077778

నీటి పొదుపు | సొమ్ము ఆదా | అధిక దిగుబడి
కుమార్ డ్రిప్ & స్ప్రింక్లర్స్
IS 15298 CM/L-3793581
HDPE PIPES, FLAT EMITTING PIPES తయారీదారులు
పసుపు, అల్లం, ఆయిల్ పామ్, బత్తాయి, అరటి తోటల కొరకు మైక్రో జెట్లు లభించును.
కుమార్ డ్రిప్
AN ISO 9001:2000 COMPANY
ఇన్‌లైన్, ఆన్‌లైన్ డ్రిప్ మరియు లాండ్ స్కేపింగ్ ఇరిగేషన్ సంబంధించిన విడిభాగాలు లభించును
ఆర్థిక స్థోమత కలిగిన డీలర్లు కావలెను
రాష్ట్రం మొత్తం ఎ.పి., తెలంగాణ కర్ణాటక మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో సబ్సిడీపై గుర్తింపు కొరకు
కుమార్ ఎంటర్ ప్రైజెస్
ఐ.డి.ఎ. నాచారం, హైదరాబాద్. ఫోన్: 9848881258, 9848876229, 9848050656

GLOBAL TREE
Unfolding Overseas Opportunities
Education | Immigration | Training
#INDIA'S MOST TRUSTED CONSULTANT
WORK | STUDY | LIVE
ABROAD
USA CANADA GERMANY AUSTRALIA UK NEW ZEALAND IRELAND SINGAPORE
12+ Years of Experience | 15+ Company Owned Offices | 10,000+ Success Stories | 400+ Dedicated Staff Members | 300+ University Partners | 100+ Million Scholarships
Call Experts Now:
9160 579 579 | 8142 323 344

www.globaltree.in
AWARDS & ACHIEVEMENTS
India's Greatest Brand & Leaders 2017-18
Times Education Icon - 2017 by Times of India
Most promising Education & Immigration Consultant-2017 by Silicon India.
Best Performer Award-2017 by study group
GLOBAL TREE BRANCHES
BEGUMPET | HIMAYATH NAGAR | JUBLIEEHILLS | KUKATPALLY
TARNAKA | AHMEDABAD | BANGALORE | CHENNAI | CHANDIGARH
DELHI | GUNTUR | HYDERABAD | MUMBAI | PUNE | VIZAG | VIJAYAWADA
ACCREDITATIONS

ఒకే దేశం... విభిన్న సమస్యలు

భారతదేశం వైవిధ్య భరితం. విభిన్న ప్రాంతాల్లో రకరకాల వాతావరణం. ప్రజల అలవాట్లు, సాంఘిక స్థితిగతులను బట్టి సమస్యలు ఉన్నాయి. అన్ని రాష్ట్రాలకు కలిసి కట్టుగా ఒకే విధానం సాధ్యపడదు. ఉదాహరణకు బీహార్ వంటి రాష్ట్రాల నుంచి వ్యవసాయ కార్మికులు పంజాబ్ వెళ్లి పనిచేసేవారు. ఉపాధి హామీ (ఏడాదిలో 100 రోజుల ఉపాధి కల్పన) పథకం వల్ల వాళ్లు ఊరుదాటి వెళ్లడం మానేశారు. కూలీలు దొరక్క అక్కడ వ్యవసాయం దెబ్బ తింటోంది. ఆంధ్రప్రదేశ్‌లో క్రాప్ హాలీడే నిర్వహించిన రైతులు తమ కష్టాలకు గల కారణాల్లో కూలీల లభ్యతను కూడా పేర్కొన్నారు.

* అనంతపురం జిల్లాలో పండే పత్తికి, వరంగల్‌లో పండే పత్తికి తేడా ఉంటుంది. జులైలో బాగా వానలు పడితే అనంతపురం జిల్లాలో వేరుసెనగ రైతు సంతోషించవచ్చు. కానీ ప్రకాశం జిల్లాలో పత్తి రైతులు పంట నాశనమై నష్టపోతారు. వ్యవసాయ రుణాలు, పంటల బీమా, ఎగుమతి విధానం వంటి అనేక విధానాల రూపకల్పన జాతీయ స్థాయిలోనే చేయాలి. రైతుకి ఏం కావాలో కనుక్కోకుండా, విశాల దేశంలోని ఈ వైవిధ్యతను గుర్తించకుండా విధానాలు నిర్ణయిస్తే నష్టపోయే అవకాశముంది.

విధానాలు కేంద్రానివి, అమలు రాష్ట్రాలది...

ప్రస్తుత విధానాలు కేంద్రంలోనే రూపొందుతున్నాయి. కాని క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. నిజానికి రాజ్యాంగం ప్రకారం వ్యవసాయం రాష్ట్రప్రభుత్వ బాధ్యత. అయితే వాళ్లు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే వ్యవహారం కానిస్తున్నారు. ప్రతి రాష్ట్రమూ వ్యవసాయానికి బడ్జెట్ వేరుగా చూపాలి. అంటే జమాఖర్చుల పద్దు చూపిస్తే సరిపోదు. నిధులు కేటాయించి, వాటిని ఎలా వినియోగించాలో ప్రణాళికలు వేయాలి. రాష్ట్ర, జిల్లాస్థాయిలో వ్యవసాయరంగంలో అనేక సంస్థలున్నాయి. బ్యాంకుల నుంచి రుణం ఎలా తీసుకోవాలో, ప్రకృతి విపత్తుల నుంచి రక్షించుకోవడానికి బీమా ఎలా చేయించుకోవాలో చాలామంది రైతులకు తెలియదు. అనేక పంటలపై జరుగుతున్న పరిశోధనా ఫలితాలు రైతులకు చేరటం లేదు. సాంకేతికంగా అభివృద్ధి పరచిన వ్యవసాయ ఉపకరణాల వివరాలు చేరటం లేదు. విత్తనాలు, ఎరువులు, మార్కెటింగ్ సౌకర్యాలు ఇత్యాధి అతి ముఖ్యమైన విషయాల్లో రైతుకు సమాచారం కొరవడుతోంది. ఇవన్నీ రైతుకు చేరవేసే విస్తరణ వ్యవస్థ మనదేశంలో రూపుదిద్దుకోలేదు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను రైతులకు విశదీకరించి ఆ తర్వాత ఇంతకంటే ఏమైనా కావాలా? లేక వీటికి బదులు మరొకటి కావాలా అని వారినడిగి అప్పుడు విధానాలు సంస్కరించడం అత్యవసరం.

గ్రామస్థాయి నుంచి ప్రణాళిక ప్రారంభం కావాలి. వ్యవసాయాభివృద్ధిలో భాగస్వాములందరూ (అంటే ఉత్పత్తిదారుడు, వినియోగదారుడు, దళారిగా ఉండే వ్యాపారస్తుడు, రుణదాతలు...ఇలా అనేకవర్గాల వారు) తమలోతాము విడివిడిగా, ఆ తర్వాత కలివిడిగా చర్చించుకొని తమకు ఏం కావాలో ముక్త కంఠంతో రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పాలి. ప్రభుత్వం అన్నివర్గాల వారికీ సమన్యాయం చేయాలి. ప్రస్తుత విధానంలో ఒక్కొక్క విషయంలో ఒక్కో రంగం వైపు మొగ్గు చూపుతున్నట్టు కనబడి మొత్తానికి తూకం తప్పుతోంది. దీన్ని సవరించాలంటే మన దృక్కోణం మార్చుకోవాలి.

సాగును విశ్వవిపణిలో నిలపడం

భారతీయ వ్యవసాయరంగాన్ని ప్రపంచస్థాయిలో నిలపాలి. దానికి గాను రైతులకు ఎప్పటికప్పుడు అంతర్జాతీయ సమాచారం అందించాలి. చేతి తొడుగులకు రాయితీ తీసినందుకు స్పెయిన్‌లోని మిరపరైతులు సమ్మెచేస్తే అంతర్జాతీయంగా మిర్చికి కొరత ఏర్పడింది. ఆ ఏడాది మన మిర్చి రైతులు పంటపెంచి లాభాలు ఆర్జించాలంటే వారికి ఆ సమాచారాన్ని అందచేయాలి. ఎక్కడ ఏ పంట వేయాలో, దానికి ఉండే అవకాశాలేమిటో, దానిలో ప్రమాదాలేమిటో రైతులకు చెప్పాలి. ప్రపంచమంతా వ్యవసాయానికి రాయితీలు ఇస్తున్నారు. డబ్ల్యు.టి.ఒ. ఏర్పరిచిన పరిమితి కంటే దేశంలో తక్కువ రాయితీ ఇస్తున్నారు. ఎరువులపై ఇచ్చే రాయితీ వల్ల ఫ్యాక్టరీ కార్మికులు బాగుపడుతున్నారు. కానీ రైతులకు మేలు కలగడం లేదని ఒక అధ్యయనం ఎత్తి చూపింది.

అంతర్జాతీయ విపణిలో భారతీయ వ్యవసాయోత్పత్తులు నిలబడే స్థాయిని ఎలా సంతరించుకోవాలో ప్రభుత్వం రైతులకు చెప్పాలి. ఎందుకంటే దేశంలో ఏది ఎలా పండించినా నడిచిపోతుంది. మామిడిపండు అనే పేరుచెప్పి పసుపుపచ్చగా ఉండే దేన్నయినా మన రైతు అమ్మేయగలడు. అదే పారిస్ మార్కెట్లో మామిడిపండు అంటే దానికి నిర్దిష్టమైన రంగు, రుచి, వాసన ఉండి తీరాలి. లేకపోతే అది అమ్ముడుపోదు. మనం వాళ్ళ మార్కెట్లోకి ప్రవేశించాలంటే ఆ మేరకు నాణ్యతా ప్రమాణాలను అభివృద్ధి చేసుకుని తీరాలి. వ్యవసాయ విధానాలను దృఢంగా చేయడానికి ప్రపంచవ్యాప్తంగా 'గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్' అనే పేరుమీద 360కి పైగా పరిమితులు నిర్ణయించారు. భారతదేశానికి అన్వయిస్తూ సుమారు 90 పరిమితులు తయారుచేశారు. ప్రతి రైతు అవి అవలంబించేలా చేస్తేనే మనం ప్రపంచస్థాయిలో నిలబడగలుగుతాం. నాణ్యత నిలబెట్టాల్సిన అవసరాన్ని రైతులు గుర్తించాలంటే వారి నాయకులు, నిపుణులు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అక్కడి విషయాలు గమనించాలి.

2011లో కోనసీమ రైతులు పంట విరామం (క్రాప్ హాలీడే) ప్రకటించి, ఖరీఫ్ సీజనులో వేయాల్సిన వరిపంట వేయడం మానేయడంతో వారి సమస్యల పరిష్కారానికి మార్గాలు సూచించమని వేసిన ఐదుగురు సభ్యుల కమిటీకి నేను ఛైర్మన్‌గా వ్యవహరించాను. మా కమిటీ ఎన్నో ఆచరణాత్మకమైన సూచనలు చేసింది.

కమిటీ సూచనలు

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ఇన్‌పుట్స్ ఖర్చును దృష్టిలో పెట్టుకొని కేంద్రం కనీస మద్దతుధర ప్రకటిస్తే మంచిది. కేంద్రం ఆ పని ప్రారంభించింది. సీజనుకు ముందుగానే ఆ ధరను ప్రకటించమని చేసిన సూచన ఇంకా అమలు కాలేదు. ముందే ప్రకటిస్తే స్థానిక పరిస్థితులు చూసుకొని రైతు ఆ ఏడాది సాగుచేయాలో, వద్దో, చేస్తే గిట్టుబాటు ఉంటుందో, లేదో తేల్చుకుంటాడు. వరి వేయాలో, మరొకటి వేయాలో, లేకపోతే ఏమీ లేకుండా వదిలేయాలో అతనిదే నిర్ణయం. మద్దతుధర ప్రకటించే సమయానికి పరిస్థితి మామూలుగానే ఉండి, తర్వాత ఏదైనా ఉపద్రవం వస్తే పరిస్థితులకు అనుగుణంగా మార్కెట్లు ఉండాలని చెప్పాం. ఒకసారి మద్దతుధర ప్రకటించాక దాన్ని ఫుడ్ కార్పొరేషన్ వారు తప్పకుండా అమలు చేయాలని, రైతులను దళారుల దాక్షిణ్యానికి వదలకూడదని నివేదించాం. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వమే లెవీధాన్యం సేకరిస్తుంది. మనరాష్ట్రంలో మాత్రం మిల్లర్లను బియ్యం కొనమంటున్నారు. మిల్లర్లు ఇతర రాష్ట్రాల ధాన్యాన్ని కొనేముందు స్థానిక రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు సొమ్మును చెక్కుల ద్వారా చెల్లించాలని చెప్పాం.

అద్దె యంత్రాలు పెంచాలి

ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యవసాయ యంత్రాలు పెద్ద కమతాలకు మాత్రమే ఉద్దేశించినవి. సహకార పద్ధతిలో వాటిని కొనుక్కుని రైతులందరూ వంతులవారీగా వాడుకోవచ్చు. చిన్న సైజులో దొరికే ట్రాక్టర్లు, వరి నాటే యంత్రాలు, కోత యంత్రాలు, నూర్పిడి యంత్రాలు ఇక్కడా వాడితే కూలీల సమస్య, ఖర్చు తగ్గుతుంది. ఎవరికివారు స్వంతంగా కొనలేరు కాబట్టే కస్టమ్ హైరింగ్ విధానంలో అద్దెకు తెచ్చుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం 3000 వ్యవసాయ సేవా కేంద్రాలు పెట్టి వాటిలో ఈ యంత్రాలు అందుబాటులో ఉంచి అద్దెకు ఇవ్వవచ్చని సూచించాం.

గిడ్డంగులు అవసరం

దీర్ఘకాలికమైన మార్పులు తలపెడితే ఖర్చులు వాటంతటవే తగ్గి, మార్కెటింగ్ అవకాశాలు పెరిగి, మద్దతుధర గురించి పట్టించుకునే అవసరాలు తగ్గి

పోతాయి. సరైన ధర పలికే దాకా ధాన్యాన్ని రైతు నిల్వచేసి ఉంచాలి. అంటే గోడౌన్లు ఉండాలి. ఉదాహరణకు కోనసీమ రెవెన్యూ డివిజన్ నుంచి 3.25 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తవుతుంటే గోడౌన్ల సామర్థ్యం 17,500 టన్నులు మాత్రమే. అంటే 5 శాతం అది వినగానే అంత తక్కువా అనిపిస్తుంది. కానీ రైతులు ఉత్పత్తినంతా దాచుకోరు కదా! వాళ్లు వాడుకునేది కొంత ఉంటుంది. పైగా గోడౌన్లు కట్టగానే సరిపోదు. ఆ సౌకర్యాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం రైతులకుండేలా చూడాలి. లేకపోతే మిల్లర్లు అక్రమంగా నిల్వ చేయడానికి అవి అనువుగా ఉంటాయి. ధరలు పెరిగి వినియోగదారులు నష్ట పోతారు. అది దృష్టిలో పెట్టుకుని ఉత్పత్తిలో సగం నిల్వ చేయడానికి వీలుగా గోడౌన్లను పీపీపీ (ప్రైవేటు-ప్రభుత్వ భాగస్వామ్యం)లో కట్టమని చెప్పాం. పాలకుల బాధ్యత రైతు ఆత్మహత్య చేసుకున్నాక పరిహారం ఇవ్వడం కాదు. ఆత్మహత్య చేసుకునే అవసరమే కల్పించకపోవడం. కొనఊపిరితో ఉన్న రైతును పోరాటం చేయటం లేదని నిందించడం సరి కాదు. అతని తరపున రైతు సౌభాగ్యం కోరుకునే వారందరూ పోరాడాలి. అప్పుడు రైతే 'ప్రాణదాతా, సుఖీభవ' అని ఆశీర్వదిస్తాడు.

ప్రస్తుత వ్యవసాయంలో ప్రభుత్వ విధానాలు సంక్షోభం తలెత్తడానికి కారణ మవుతున్నాయి. అందుకు వ్యవసాయ అనుబంధ రంగాల్లో కేంద్రప్రభుత్వ ప్రమేయం, బ్యాంకింగ్, బీమా మౌలిక వసతుల కల్పన, పరిశోధనల లాంటి అంశాలకే పరిమితమవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంలో నీటి వసతుల కల్పన, విస్తరణ, విలువ జోడించడం లాంటి అంశాలకు ప్రాధాన్యమివ్వాలి. కాని వ్యవసాయరంగంలో అంతర్జాతీయ వ్యాపార అవకాశాలు, స్టోరేజ్ లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి.

సమన్వయంతోనే సాగు లాభసాటి

గతంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రభుత్వాలు పలు పథకాల ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకత విషయాల్లో గణనీయమైన ప్రగతిని సాధించినా రైతుల ఆదాయ వనరులను పెంచలేకపోయారు. ప్రధాని ఆశిస్తున్నట్లుగా రైతులకు నికరాదాయాన్ని పెంచేదిశగా కార్యాచరణ రూపొందించాలి. ముఖ్యంగా యువతను వ్యవసాయం వైపు మళ్లించాలి. యువతకు వ్యవ సాయ సాంకేతిక రంగంలో వస్తున్న ఆవిష్కరణలపై నైపుణ్యాన్ని పెంపొందిం చాలి. అంతర్జాతీయంగా వ్యవసాయరంగంలో త్వరితగతిన వస్తున్న మార్పు లకు అనుగుణంగా రైతులను సమాయత్తం చేయాలంటే ముఖ్యంగా పంటకాలంలో సత్వర నిర్ణయాలు తీసుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో వీల్లేదు. దీనికి దాదాపు 10 నుంచి 15 మంత్రిత్వశాఖల సమన్వయం అవసరం. దీనివల్ల అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా పంటకాలంలో నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీనిని అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ప్రధానమంత్రి ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి సాధికారత కమిటీ ఏర్పాటు చేసి 'జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ' (MANAGE) ను సమన్వయ కర్తగా నిర్ణయాలు అమలు జరిగేలా చూడాలి. అదే విధంగా రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సాధి కారిత ఏర్పాటు చేసి ఆ నిర్ణయాలను 'వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ' ద్వారా క్షేత్రస్థాయిలో అమలుపరచాలి. జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ ఛైర్మన్/ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 'రాష్ట్ర వ్యవసాయ విస్తరణ, శిక్షణా యాజ మాన్య సంస్థ' (ATMA) ద్వారా పటిష్టంగా అమలుపరచాలి. ఈ విధంగా వ్యవసాయరంగంలో సమూలమైన మార్పుచేసి సంస్థాగత సంస్కరణలు తీసు కువచ్చినప్పుడే వ్యవసాయం లాభదాయకంగా రూపొందుతుంది...

డా.మోహన్ కందా
విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి
హైదరాబాద్



చేసేదంతా ప్రకృతి వ్యవసాయం కాదు

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 18 ఏళ్ల క్రితం ఒక ఉద్యమంలా చేపట్టాను. దీని ప్రధాన ఉద్దేశం పెట్టుబడి రహిత (జీరో బడ్జెట్) వ్యవసాయం. ఈ గమ్యాన్ని చేరుకోవడంలో కొంత వరకు సఫలమైనా మరింత విజయం సాధించాల్సిన అవసరముంది. పంటల పెట్టుబడి వ్యయాన్ని సున్నాకు తీసుకురావడమే మన అంతిమ లక్ష్యం కావాలి. కొంత మంది రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నా అనుకుంత మేరకు ఫలితాలను సాధించడం లేదు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి.

వనరుల కొరత?

నేడు లక్షల మంది రైతులు పాలేకర్ వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ



పంటలు పండిస్తున్నప్పటికీ వారు ద్రవ జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసుకునేందుకు కావాల్సిన బెల్లం లేదా శనగపిండిని మార్కెట్లో కొనుక్కోవాల్సి వస్తోంది. ఎందుకంటే వారు చెరకు పండించరు. ఒకవేళ పండించినా బెల్లం సొంతంగా తయారు చేసుకోలేరు. పైగా నాట్లువేసి పంటలను పండించే తమ క్షేత్రాల్లో పొలమంతా నీటితో నింపుతారు కనుక అందులో శనగ పంటను అంతరపంటగా వేయలేరు. అలాంటప్పుడు రైతు తనకు కావాల్సిన ఎరువులను ఎలా సొంతంగా తయారు చేసుకోగలడు?

తగ్గుతున్న ఆహారపంటల సాగు

అనేకమంది రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సోయాబీన్, పత్తి, శనగ, గోధుమ, వేరుసెనగ, పెసర, మినుము లేదా ఏకరీతి పంటలు సాగుచేసే వాళ్లు జొన్న సజ్జ, రాగి, పొద్దుతిరుగుడు, కుసుమ పంటలను అంతరపంటలుగా సాగుచేయడం లేదు. కారణమేమిటని అడిగితే పందులు, కోతులు, పక్షులు, జింకలు, ఇతర జీవాలు, అడవి జంతువులు పంటలను తిని పాడుచేస్తాయి, దీంతో రైతులకు నష్టం జరుగుతుందంటారు. ప్రధాన పంటల్లో రైతులు అంతర పంటలను సాగుచేయనప్పుడు పెట్టుబడిలేని వ్యవసాయం ఎలా అవుతుంది.

సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయం

ఈ ప్రక్రియను రూపొందించడంలో నా జీవితాన్ని ధారపోశాను. అందుకు నా సర్వస్వాన్ని కోల్పోయాను. అనేక అవమానాలకు గురయ్యాను. ప్రభుత్వాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు నా కుటుంబంపై బహిష్కరణ విధించారు. అనేక సంస్థలు జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల ముందుంచుతారు. ఈ విధానాన్ని తామే అభివృద్ధి చేశామని ఎవరికివారు చెప్పుకుంటున్నారు. దీనివల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మొదటి నుంచి పాలేకర్ వ్యవసాయం అనే పేరు జోడించి ఉంటే ఈ చోరీకి ఆస్కారం ఉండేది కాదు. అందుకే ఇక నుంచి సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయం అని పిలుచుకుందాం.



ప్రకృతి వ్యవసాయమంటే!

పంటల సాగులో దేశవాళీ ఆవుమూత్రం, ఆవు పేడతో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారుచేసుకొని వాడుతూ, ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా చేసే వ్యవసాయాన్ని ప్రకృతి వ్యవసాయం అంటారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అనేక సంవత్సరాలుగా మేము కృషిచేస్తున్నాం. కానీ, ఇటీవల కాలంలో అనేక సంస్థలు, వ్యక్తులు ప్రకృతి వ్యవసాయ విధానాలకు నష్టం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారు. దీంతో ప్రకృతి వ్యవసాయం పట్ల అనేకమంది రైతులకు, ఔత్సాహికులకు పలు సందేహాలు కలుగుతున్నాయి. ఇలాంటి దుష్ప్రచారాలను ఖండించాలనే ఉద్దేశంతో నేను ఈ విషయాలను మీ ముందు ఉంచుతున్నాను.

చేసేదంతా పెట్టుబడిలేని వ్యవసాయం కాదు

పెట్టుబడిలేని వ్యవసాయం అంటే రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ మార్కెట్ నుంచి బెల్లం, శెనగపిండి వంటి వాటికి డబ్బు చెల్లించకూడదు. అంతరపంటల ద్వారా వాటికి కావాల్సిన పెట్టుబడిని సమకూర్చుకుంటాడు. అయితే నేడు చాలామంది రైతులు మార్కెట్ నుంచి బెల్లం, శెనగపిండి సొంతడబ్బు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. కాబట్టి అది పెట్టుబడిలేని వ్యవసాయం కాదు. అయితే మామిడి, సపోటా బత్తాయి, నిమ్మ, చింత, కొబ్బరి, పోకచెక్క, జీడిమామిడి, లిచ్చీ, అరటి, కిన్నో, సీతాఫలం, దానిమ్మ మొదలైన తోటలు పెంచుతున్న వేలాదిమంది రైతులు పాలేకర్ వ్యవసాయ పద్ధతులనే పాటిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పంటలు బాగా ఏపుగా పెరిగి చెట్ల కింద సూర్యకాంతి పడటం కూడా కష్టమవుతుంది. ఇలాంటి తోటల్లో అంతరపంటలను సాగుచేయలేరు. కాబట్టి వీరికి కావాల్సిన బెల్లం, శెనగపిండి మొదలైనవి మార్కెట్ నుంచి కొనుగోలు చేయాలి. ఒకవేళ అంతరపంటలు సాగుచేయాలని ఉన్నా వేయలేరు. కాబట్టి పెట్టుబడిలేని వ్యవసాయం అనేది ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యమయ్యే పని కాదనిపిస్తోంది.

ప్రకృతి వ్యవసాయం అని కూడా పిలవలేం

జీరోబడ్జెట్ అనే మాటలను తొలగించిన తర్వాత కేవలం ప్రకృతి వ్యవసాయం అంటే సరిపోతుంది కదా అనే సందేహం కలుగవచ్చు. నిజానికి ప్రకృతి వ్యవసాయం అనేమాటను మొదట జపాన్‌కు చెందిన పురుగుమందుల శాస్త్రవేత్త ఫుకువోకా ఉపయోగించాడు. ఆయన సిద్ధాంతం ప్రకారం పొలంలో ఏమీ వేయవద్దు. అంటే పొలంలో విత్తనాలు నాటాలి. తర్వాత ఏమీ చేయవద్దు, ఏమీ వేయవద్దు. చివరన పంట కోసుకోవాలి. ఆయన చెప్పిన ప్రయోగాన్ని మనస్ఫూర్తిగా ఆచరణలో పెట్టాం. ఫుకువోకా సిద్ధాంతం ప్రకారం విత్తనాలు వేశాం, సేంద్రియ, రసాయన ఎరువులు ఏవీ వాడలేదు. అంతర పంటలు కూడా వేయలేదు. చీడపీడల నివారణ చేపట్టలేదు. కలుపు కూడా తీయలేదు. ఎలాంటి మందులు చల్లలేదు. చివరకు పంటలను కోస్తే మాకు కలుపు తప్ప ఏమీ మిగలలేదు. తర్వాత మేం ఈ వైఫల్యం గురించి లేవనెత్తాం. లోతైన చర్చే జరిగింది. రుతువుల ఆధారంగా పంటలను సాగుచేసే భారత్‌లో తన ప్రకృతి వ్యవసాయం పనిచేయదని స్వయంగా ఫుకువోకా అంగీకరించారు. ఈ కారణంగా మన వ్యవసాయాన్ని ప్రకృతి వ్యవసాయం అని పిలవడం వల్ల రైతులకు తప్పుడు సందేశం వెళ్తుంది. ఫలితంగా కేవలం ప్రకృతి వ్యవసాయం అని పిలవొద్దని నిర్ణయం తీసుకున్నాం.

గోఆధారిత వ్యవసాయం

ప్రస్తుతం గోఆధారిత వ్యవసాయం అని మనం పిలిస్తే రైతులను గందరగోళానికి గురిచేసినవాళ్లం అవుతాం. గోబర్ ఎరువు, కంపోస్టు ఎరువు, వర్మికంపోస్టు ఎరువు, పంచగవ్య, నారాయణ దేవరావు పండరీ(నాదేప) ఎరువు ఇలా అన్నీ కూడా పేడ, గోమూత్రంతోనే తయారవుతాయి. ఈ గోఆధారిత ఎరువులు భూమి ఫలదీకరణ శక్తిని నష్టపరుస్తాయి. వాతావరణంలోకి అధిక ఉష్ణాన్ని విడుదల చేసి భూతాపానికి కారణమవుతాయి. ఇది ఖరీదైనవి కావడం వల్ల రైతులు దోపిడీకి గురవుతారు. అలానే ఒక ఆవుతోనే జీరోబడ్జెట్ వ్యవసాయం చేయలేం. ఎందుకంటే ఆవు పోషణకు వేలకు వేలు ఖర్చవుతాయన్న సంగతిని విస్మరించలేం. వాతావరణంలో ఇవి దారుణమైన మార్పులకు కారణమవుతాయి. అందువల్ల గోఆధారిత వ్యవసాయం అనికూడా పిలవలేం...

డా. సుభాష్ పాలేకర్,

అమరావతి, విదర్భప్రదేశ్, వాట్సాప్ నెం: 9850352745,

ఈమెయిల్: palekarsubhash@yahoo.com

బిందుసేద్యమే చిన్నరైతుకు ఊతం

మానవ మనుగడకు నీరు ఎంతో అవసరం. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా నీరు పెరగడం లేదు. పరిమితంగా ఉన్న నీటిని సమర్థంగా వాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అందించగలం. గడిచిన వందేళ్లలో ప్రపంచ నీటి వినియోగం ఆరు రెట్లు పెరిగిందని అంచనా. ప్రస్తుత జనాభా పెరుగుదల, ఆర్థికాభివృద్ధి, మారుతున్న ఆహార అలవాట్ల కారణంగా నీటి అవసరాలు ప్రతి ఏటా ఒక శాతం చొప్పున పెరుగుతోంది.



ప్రపంచ జనాభా 2050 నాటికి 9.4 నుంచి 10.2 బిలియన్లకు చేరుకునే అవకాశం ఉంది. అలాగే 2025 కల్లా ప్రపంచ నీటి వినియోగ అవసరాలు (వ్యవసాయం, విద్యుదుత్పాదక రంగాలకు దాదాపు 60-80 శాతం దాకా పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో నీటి సంక్షోభం మరింత తీవ్రమై వర్షాధార ప్రాంతాల్లో నీటి కొరత మరింత ఉధృతంగా, సమస్యాత్మకంగా పరిణమించే అవకాశం ఉంది.

అధిక సాగునీటి వాడకం:

ప్రపంచంలోని పలు దేశాల్లో వ్యవసాయం కోసం భూగర్భజలాల వాడకం 800 ఘ.కి.మీ.గా ఉంది. భారత్, అమెరికా, చైనా, ఇరాన్, పాకిస్తాన్ వంటి దేశాల్లోనే మొత్తం మీద 67శాతం వాడుతున్నట్లుగా తెలుస్తోంది. భూగర్భ జలాల వినియోగం విపరీతంగా పెరిగి 2050 వరకు 1100 ఘ.కి.మీ.కు చేరుకోవచ్చు. ఇది ప్రస్తుత వినియోగ స్థాయి కన్నా 39 శాతం అధికం. ప్రపంచ నీటివనరుల సంస్థ అంచనా ప్రకారం 2040 వరకు దాదాపు 36 దేశాలు అత్యంత తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కో బోతున్నాయి. మిగతా రంగాలతో పోల్చితే వ్యవసాయరంగంలో నీటి కొరత అనేది చాలా కీలకాంశం. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ అంచనాల ప్రకారం భారత్‌లో సేద్యపు నీటి అవసరాల కోసం 685 బిలియన్ల ఘ.మీ. (90 శాతం) తాజా నీటిని వినియోగిస్తున్నారు.

చిన్న, సన్నకారు రైతులకు సవాల్:

దేశంలో సన్న, చిన్నకారు రైతులు అధికంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ పంటలను సాగు చేస్తున్నారు. అందులో తగినంత పంటను ఉత్పత్తి చేయక పోవటంతో వారి ఆహార భద్రతకు కావాల్సిన ఆదాయం పొందలేక పోతున్నారు. రైతులు రెట్టింపు ఆదాయం, ఉత్పాదకతలు పొందాలంటే సాగునీరు వారికి అందుబాటులోకి తీసుకువచ్చినప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

హరితవిప్లవం వల్ల దేశంలో దిగుబడులు పెరిగినప్పటికీ, అధికంగా ఉన్న చిన్న రైతులు విస్మరించబడ్డారు. ఈ తరుణంలో బిందు సేద్యం చిన్న, సన్నకారు రైతు కమతాల్లో కూడా వెలుగు నింపగలదని తేటతెల్లమైంది. దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాల్లో వస్తున్న ఫలితాలను బట్టి చూస్తే బిందు సేద్యం చిన్న, సన్నకారు రైతుల ఆదాయం రెట్టింపు చేయగలదని, అధిక విలువగల పంటల సాగు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఫలితంగా కుటుంబ ఆహారభద్రతకు భరోసా ఏర్పడి రెండో హరితవిప్లవానికి నాంది పలుకుతోంది.

పెరుగుతున్న బిందుసేద్యం:

అంతర్జాతీయ సాగునీటి, మురుగునీటి కమిషన్ (ఐ.సి.పి.డి) అంచనాల ప్రకారం 1991లో దేశంలో కేవలం 71వేల హెక్టార్లు మాత్రమే బిందు సేద్యం ఉండగా, 2017 మార్చి నాటికి బిందు సేద్యపు సాగు విస్తీర్ణం 4.238 మి.హె.కు చేరుకోగా అందులో మహారాష్ట్ర (1 మి.హె.), ఆంధ్రప్రదేశ్ (0.75 మి.హె.), తెలంగాణ (0.59 మి.హె.), గుజరాత్ (0.50 మి.హె.), కర్నాటక (0.51 మి.హె.). రాజస్థాన్ (0.21 మి.హె.), తమిళనాడు (0.35 మి.హె.), మధ్యప్రదేశ్ (0.26 మి.హె.)లు ప్రముఖ స్థానాల్లో ఉన్నాయి. మొత్తం సాగునీటి సేద్యపు విస్తీర్ణంలో బిందు సేద్యం 6.18 శాతం మాత్రమే ఉంది.

సాగులో మార్పు:

* పంటకు కావాల్సిన మోతాదులో, పైరు పెరుగుదల దశలు పరిగణనలోకి తీసుకొని నీరు నేరుగా వేరు వ్యవస్థకు అందించడం వల్ల నేల పాక్షికంగా తడిచి, నీటి సామర్థ్యం పెరుగుతుంది. కాలానుగుణంగా నీటి అవసరం, నీరు తోడటానికి అయ్యే సమయం తగ్గడం వల్ల దాదాపు 30.5 శాతం విద్యుత్ ఆదా, 31.9 శాతం వరకు సేద్యపు నీటి ఖర్చు తగ్గుతుంది. పంట వేరువ్యవస్థ దగ్గర తరచుగా, ఖచ్చితమైన పరిమాణంలో అవసరం మేరకు మాత్రమే ప్రధాన, సూక్ష్మ పోషకాలను అందజేయడం వల్ల వడపోత, నీటి ప్రవాహం నిరోధించబడి పోషక వినియోగ సామర్థ్యం

పెరగటమే కాకుండా 28.5 శాతం వరకు పోషకాల ఆదా జరుగుతుంది.

* వివిధ క్షేత్ర పరిశోధనా ఫలితాల ప్రకారం ఈ పద్ధతి వల్ల పండ్ల తోటల్లో 42.4 శాతం, కూరగాయల సాగులో 52.7 శాతం దిగుబడులు పెరిగినట్లు గమనించారు. ఫలితంగా చిన్నకారు రైతులు అధిక ఆదాయం పొందగలిగారు. అధిక దిగుబడి, నాణ్యత, యాజమాన్యంలో సౌలభ్యం, ఉత్పాదకాల ఖర్చులో మిగులు, నూతన మార్కెట్ అవకాశాలు వంటివి రైతులను విభిన్న పంటల సాగు వైపు మళ్ళిస్తున్నాయి.

విద్యుత్, ఎరువుల రాయితీపై ప్రభావం:

దేశంలో వ్యవసాయానికి 2013-14లో దాదాపు 1,66,712 కిలోవాట్స్ విద్యుత్ ఖర్చయింది. దీనిలో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ రూ.66,988 కోట్లు. బిందుసేద్య పద్ధతి ద్వారా విద్యుత్తు సామర్థ్యాన్ని 30.5 శాతం వరకు పెంచవచ్చు. ఇది రాష్ట్రాన్ని బట్టి మారుతుంది. వివిధ అంచనాల ప్రకారం బిందుసేద్య పద్ధతి ద్వారా విద్యుత్తు సామర్థ్యం పెరగటం వల్ల సుమారుగా రూ.10,400 కోట్లు ఆదా అవుతుంది. దేశంలో రసాయన ఎరువులకయ్యే రాయితీ భారం నానాటికీ పెరుగుతూ 2013-14లో రూ.71,251 కోట్లకు చేరుకుంది. బిందుసేద్యం ద్వారా సమర్ధ పోషక వినియోగం వల్ల 28.5శాతం ఎరువులు ఆదా అయ్యాయి. తద్వారా రాయితీ ఖర్చులో దాదాపు రూ.4,427 కోట్ల వరకు ఆదా అయింది.

రైతుల ఆదాయంపై ప్రభావం:

పదమూడు రాష్ట్రాల నుంచి 5892 మంది బిందుసేద్యాన్ని అవలంభిస్తున్న రైతులపై జరిపిన విశ్లేషణ ప్రకారం...పంటలపై వచ్చిన నికరాదాయం బిందుసేద్య పరికరాలు అమర్చటానికైన ఖర్చుకంటే ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఈ పద్ధతిని అవలంభించిన రాష్ట్రాల్లో లాభం-సాగు నిష్పత్తి పండ్లతోటల్లో 1.75-2.78, కూరగాయల్లో 1.83-2.74గా నమోదయింది. ఈ 13 రాష్ట్రాల్లో రైతుల ఆదాయం సుమారుగా 42శాతం వరకు పెరిగింది. దేశంలో దాదాపు 43శాతం జనాభా మెట్ట ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఇక్కడ సాలీనా

150-1000 మి.మీ. వర్షపాతం నమోదవుతుంది. 80శాతం మెట్ట ప్రాంతాలు దేశంలోని దాదాపు 10 రాష్ట్రాల్లో (రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు) ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో తక్కువ నీటి వనరులు, సాగుకు నిరుపయోగమైన నేలలను గమనించవచ్చు. అయితే 2020 నాటికి ఈ ప్రాంతాలు మన ఆహార అవసరాల్లో దాదాపు 40 శాతం దాకా తీర్చాల్సి ఉంటుంది. ఈ ప్రాంతాల్లో వర్షాధార సేద్యం ద్వారా ఉత్పాదకత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెలంగాణలో సూక్ష్మనీటిపారుదల పథకం:

వాటర్ టెక్నాలజీ సెంటర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ పథకం సంయుక్తంగా రైతుల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం బిందుసేద్య పద్ధతి వల్ల 20.9-104 శాతం అధిక దిగుబడి, 8.8-53.3 శాతం నీటిఆదా, హెక్టారుకు 118-1532 కిలోవాట్ గంటలు విద్యుత్తు ఆదా, 30.1-110.6 శాతం ఎరువుల వినియోగ సామర్థ్యంలో పెరుగుదల ఉన్నట్లు తేలింది. వివిధ క్షేత్ర, ఉద్యాన పంటల దిగుబడి ఖర్చులో 15.4-27.3 శాతం తగ్గినట్టు గుర్తించారు. బిందుసేద్య పద్ధతి ద్వారా వివిధ రకాల వ్యవసాయ, ఉద్యాన పంటల్లో సాధారణ నీటి పారుదల పద్ధతుల కంటే హెక్టారుకు రూ.28,329 నుంచి రూ.2,44,073 నికరాదాయంలో పెరుగుదల నమోదైంది. బిందుసేద్య విధానం వల్ల బొప్పాయి, అరటి, గెర్కిన్స్, క్యారెట్, బేబీకార్న్, సొర, క్యాప్సికం, పత్తి, వేరుసెనగ, వరి, సెనగ వగైరా పంటల్లో అధిక ఆదాయం వచ్చినట్లు గుర్తించారు. బిందుసేద్యం, ఫర్టిగేషన్ పద్ధతి ద్వారా బొప్పాయి రైతులు సగటున హెక్టారుకు రూ.4,05,600 నికరాదాయాన్ని పొంది, ఈ పద్ధతికి అయిన ఖర్చును వారు కేవలం ఒక ఏడాదిలోనే పొందగలిగారు.

సమర్థ నీటి వినియోగం

ప్రస్తుత పరిస్థితుల్లో పంట సాగుకు తక్కువ నాణ్యతగల నీటి వినియోగం సర్వసాధారణమైంది. నాణ్యతగల నీటిని మున్సిపల్, పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించటం వల్ల తక్కువ నాణ్యతగల నీటిని సాగుకు వినియోగిస్తున్నారు. తక్కువ నాణ్యత గల నీటిని బిందు సేద్యానికి ఉపయోగించినపుడు వాటిలో ఉపయోగించే పరికరాలను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి. అలాగే బిందుసేద్య సాగులో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. తద్వార నీటిశుద్ధి ఖర్చు తగ్గటంతో పాటు వాటిలో ఉండే కొన్ని పోషకాలు పంటలకు ఉపయోగపడతాయి. ఉప్పునీటిని వేరే పద్ధతుల కంటే బిందుసేద్య పద్ధతి ద్వారా ఉపయోగిస్తే పండించిన పంటల దిగుబడులు, నాణ్యమైన నీటి వాడకంతో సమానంగా రావటం గమనార్హం.

ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం బిందుసేద్య పద్ధతిలో సాధారణ పద్ధతి కంటే 30-50 శాతం తక్కువ నీటి వినియోగం ఉంటుందని, నీటిముంపు, నేలలో నీటి లవణీకరణ వంటి సమస్యలుండవని, అలాగే 95 శాతం సేద్యపు నీటి పారుదల సామర్థ్యం ఉంటుందని తేలింది.

లవణాల ప్రభావం తక్కువ

- నీటిలో ఉండే లవణాలు క్రియాశీల వేరువ్యవస్థ నుంచి వడపోత ద్వారా దూరంగా వెళ్లిపోతాయి.
- మొక్కల వేర్లకు దగ్గరగా, ఎక్కువ సార్లు నీటితడులు ఇవ్వటం ద్వారా వేరువ్యవస్థ దగ్గర నీరు ఎక్కువగా ఉండి లవణాల సాంద్రత తగ్గుతుంది.
- తుంపర సేద్యంలో లవణ నీటి ప్రభావం వల్ల కలిగే ఆకులు మాడటాన్ని బిందుసేద్య పద్ధతితో తొలగించవచ్చు.

రక్షిత వ్యవసాయంలో బిందు సేద్యం

బిందుసేద్య పద్ధతిని వివిధ రకాల హరితగృహాల్లో, షేడ్‌నెట్‌లు, వాక్ ఇన్ టనెల్స్, ప్లాస్టిక్ టనెల్స్‌లో, నెట్ హౌస్‌లో కూరగాయల తోటల పెంపకానికి విరివిగా ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతి ద్వారా అధిక నాణ్యత, దిగుబడి, మార్కెట్ ధర లభించే అవకాశం ఎక్కువ. ఇండో-ఇజ్రాయిల్ పథకం, ఐ.ఎ.ఆర్.ఐ. న్యూఢిల్లీలో జరిగిన పరిశోధనల ప్రకారం 10-11 నెలల్లో సుమారుగా 200-210 ట./హె. టొమాటోలు, 80-90 ట./హె. చెర్రి టొమాటోలు ఉత్పత్తి సాధించారు. అలాగే వివిధ రకాల క్యాప్సికం సాగులో కూడా 40-45 ట./హె. దిగుబడి నమోదయింది. బిందుసేద్య పద్ధతి ద్వారా ఏడాదికి దోసలో దాదాపు 100-110 ట./హె. దిగుబడి నమోదయింది. బిందుసేద్య పద్ధతి ద్వారా ప్లాస్టిక్ టనెల్స్ సాగులో దిగుబడి వల్ల దాదాపు 1:2.96-1:4.42 ఖర్చు : లాభం నమోదయింది. అలాగే తర్బూజాలో 22 ట./హె. దిగుబడితో ఖర్చు: లాభం నిష్పత్తి 1:3.86గా నమోదయింది. అయితే రక్షిత సాగులో మామూలు పద్ధతి సాగు కంటే బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పద్ధతి ద్వారా అధిక దిగుబడి సాధించటంతో పాటు నీరు, నేల, ఎరువులను ఆదా చేసుకోవచ్చు. ఆటోమేషన్‌కు కూడా అనువైనది. ఇది వాతావరణానికి అనుకూలమైన పద్ధతి. హరిత గృహాల్లో బిందు సేద్య పద్ధతిని ఉపయోగించి అధిక దిగుబడులను సాధించటమే కాకుండా సంవత్సరం మొత్తం పంట

ప్రయోజనాలు

బిందుసేద్యం అత్యంత సమర్థ సాగునీరు/ఎరువులు అందజేసే (ఫర్టిగేషన్) పద్ధతిగా గుర్తించబడింది. 1970 నుంచి బిందు సేద్యంలో వాడే వివిధ పరికరాలు కాలక్రమేణా మార్పు చెందాయి. అంతర్జాతీయ నీటి యాజమాన్య సంస్థ నీటివాడక విధాన పత్రాలు కూడా సమర్థ నీటి వినియోగానికి బిందుసేద్యం ఏకైక సమాధానంగా పేర్కొంటున్నాయి. కూరగాయలు, పత్తి, చెరకు, ద్రాక్ష పండ్లతోటల సాగులో బిందుసేద్యం ద్వారా రెట్టింపు దిగుబడులు సాధించవచ్చు. వైవిధ్య వాతావరణ పరిస్థితులు గల భారత్, ఇజ్రాయిల్, జోర్డాన్, స్పెయిన్, అమెరికా వంటి దేశాల్లో లభించిన ఫలితాలను బట్టి బిందుసేద్యం ద్వారా 30-70 శాతం వరకు నీరు ఆదా అయి, 20-90 శాతం అధిక దిగుబడి పొందవచ్చని తెలుస్తోంది. సమర్థ నీటి వినియోగం ద్వారా సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు చిన్న చిన్న కమతాలు, అనువుగా లేని నేలల్లో కూడా సేద్యానికి అవకాశం కల్పించబడుతుంది. భారత ప్రభుత్వ సర్వే ప్రకారం (జాతీయ సూక్ష్మసేద్య మిషన్‌లో 13 రాష్ట్రాల్లోని 5,892 లబ్ధిదారులు) బిందుసేద్యం ద్వారా 8.41 శాతం అధిక విస్తీర్ణం నమోదయింది.

లను పండించడంతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు.

సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ

దేశంలో గత రెండు-మూడు దశాబ్దాలుగా బిందు సేద్యంపై జరిగిన పరిశోధనల ఫలితంగా తగిన సాంకేతిక పరిజ్ఞానం ఉంది కానీ, రైతులు మాత్రం ఈ పద్ధతిని శాస్త్రవేత్తల అంచనాలకు అనుగుణంగా స్వీకరించకపోవడం గమనించదగ్గ విషయం. ఈ సాగు పద్ధతి కేవలం 6.18 శాతం నికర నీటిపారుదల ప్రాంతాల్లోనే ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతి కొన్నిరకాల పంటల సాగుకు అనువైనది కాదు. అంతేకాకుండా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుల వద్దకు చేరవేయడానికి మనం ఉపయోగించిన విస్తరణ లోపాలు, పాలసీ విధానాలు, రైతులు, వ్యవసాయ విస్తరణాధికారులు, విద్యార్థులు మొదలగు వారికి చేరువలో లేకపోవడం, కొన్నిసార్లు ఇవి కేవలం విశ్వవిద్యాలయాలు, పరిశోధనా స్థానాలు, గ్రంథాలయాలకే పరిమితమవుతున్నాయి. అందుకే ప్రతి రాష్ట్రంలో వివిధ రకాల విస్తరణ, బోధనా పద్ధతులు అనగా క్షేత్ర దినోత్సవాలు, విజ్ఞాన యాత్రలు, ప్రదర్శనా క్షేత్రాలు, విశ్వవిద్యాలయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సమావేశాలు, పత్రికా ప్రచురణలు, దృశ్య, శ్రవణ టేపులు, ఫ్యాక్ట్ షీట్స్, విస్తరణ బులిటెన్లు, పరిశోధన వ్యాసాలు, పరిశోధన ప్రచురణలు అంతర్జాల ఆధార బోధనల ద్వారా ఈ పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విధానపర అవసరాలు

ప్రపంచ వ్యాప్తంగా నానాటికీ తరుగుతున్న నీటివనరుల నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పోకడల ద్వారా అనాదిగా ఉన్న పేదరికాన్ని నిర్మూలిస్తూ వ్యవసాయ ఆర్థిక పురోగతి మన ముందున్న కర్తవ్యం. కోట్లాది చిన్న, సన్నకారు రైతులకు నీటి వనరుల కొరత, నీటి వనరులపై నూతన పరిజ్ఞాన అవగాహన లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం నీటి వనరుల కొరత, పెరుగుతున్న నీటి అవసరాలు, ఉత్పాదకత పెంచడం, సుస్థిర వ్యవసాయం మొదలైనవి మన ముందున్న కీలకాంశాలు. వీటిని అధిగమించడానికి జాతీయ స్థాయిలో బిందు సేద్యం ఫర్టిగేషన్‌పై నూతన పాలసీ విధానాలు చాలా అవసరం. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ఉన్న ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, రాష్ట్రస్థాయిలో తెలంగాణ రాష్ట్ర సూక్ష్మనీటి పారుదల ప్రాజెక్టులు, మారుతున్న వాతావరణం, నీటి వనరుల తరుగుదల, నీటి ఉత్పాదకతను పెంచడానికి అమలు పరచడం జరుగుతోంది. వివిధ పంటలు, నేల సారం, వాతావరణ పరిస్థితులకనుగుణంగా బిందు సేద్యం ఫర్టిగేషన్ పద్ధతులను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీరు, విద్యుత్తు ఆదా, ఎరువుల వినియోగం సామర్థ్యాన్ని పెంచడం, పంట ఖర్చులు తగ్గించటం, అధిక దిగుబడులతో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయటం, హరిత విప్లవంలో లాభపడని చిన్న, సన్నకారు రైతులకు కూడా సూక్ష్మనీటి సేద్యం ఉపయోగపడితే వారి జీవన శైలి మెరుగుపడే అవకాశం ఉంది. బిందు సేద్యం, ఫర్టిగేషన్ పద్ధతిని వివిధ క్షేత్ర, ఉద్యాన పంటల్లో విరివిగా వాడుకలో తేవడం ద్వారా ప్రపంచంలోని అభివృద్ధిచెందుతున్న దేశాల్లో పేద రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశం పుష్కలంగా ఉంది. ఈ అంచనాలకు మనం చేరువ కావాలంటే వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు కలసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

వి. ప్రవీణ్‌రావు
ఉపకులపతి, ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

అందరికీ అన్నం పెట్టే రైతులు ఆత్మహత్య చేసుకోవడం నన్ను ఎంతగానో కలిచివేసింది. 'రైతే రాజు', 'గ్రామ స్వరాజ్యం' అనేవి కేవలం నేడు నినాదాలుగా ఉండిపోవడం నిజంగా దురదృష్టకరం. 72 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో మన రైతుల పరిస్థితి ఎందుకు ఈ స్థితికి నెట్టివేయబడింది? ఈ సమస్యలకు మూల కారణాలు, దీనికి బాధ్యులెవరు, పరిష్కార మార్గాల గురించి ఆలోచించాలి. రైతులు తమ పిల్లల్ని వ్యవసాయరంగం వైపు రాకుండా, వేరే రంగాల్లోకి ఉపాధి వెతుక్కోమని చెప్పడం బాధాకరం. నేను పడుతున్న కష్టనష్టాలు నా పిల్లలు పడకూడదు అనే బాధతో రైతులున్నారు.

వ్యవసాయం పండగ కాదు దండగ అనే భావన రైతుల్లో రోజురోజుకు పెరిగిపోతోంది. ఇది దేశ భవిష్యత్తుకు చాలా ప్రమాదకరం. అయిదేళ్ళ వ్యవధిలో దేశీయంగా సాగు విస్తీర్ణం 24 లక్షల హెక్టార్ల (60 లక్షల ఎకరాలు) మేర కుచించుకుపోయిందని కేంద్ర వ్యవసాయ శాఖ తాజాగా వెల్లడించింది.

యువతను తిరిగి వ్యవసాయ రంగం వైపు మళ్లించి వ్యవసాయం దండగ కాదని నిజంగా అంకితాభావంతో చేస్తే వ్యవసాయం పండగని నిరూపించాలి. గ్రామాల్లో రాజకీయపార్టీలు అమాయక గ్రామీణ ప్రజలను తమ రాజకీయ అవసరాలకోసం వారి మనసులను కలుషితం చేస్తున్నారు. గ్రామాల్లోని రైతులను సంఘటితం చేయడానికి మొదట వారికి సరైన అవగాహన కల్పించాలి. ఆలోచించే పద్ధతిలో, విధానంలో మార్పు తీసుకుని రావాలి. ప్రధానంగా రైతులతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కావాల్సిన మార్గాలను అన్వేషించాలి. మార్పుకోసం రైతులను ఒప్పించాలి.

కనీస మద్దతు ధర

వ్యవసాయం వాస్తవానికి రాష్ట్రప్రభుత్వం పరిధిలోని అంశం. కాని వ్యవసాయ అనుబంధ రంగాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సరైన సమన్వయం, సహకారం లేకపోవడంతో రైతులకు కనీస మద్దతు ధర విషయంలో అన్యాయం జరుగుతోంది. దక్షిణ మహారాష్ట్రలోని లాసల్‌గావ్‌లో ఉల్లిపాయల ధరలు పెరగటం, మార్కెట్ హెచ్చుతగ్గులతో ప్రభుత్వం పడిపోయే పరిస్థితికి వచ్చింది. దీనిని బట్టి పంటలు, రైతులు ప్రభుత్వాలను పడగొట్టగలరనే విషయం మనం అర్థం చేసుకోవాలి.

దక్షిణ మహారాష్ట్ర ప్రాంతంలో, ముఖ్యంగా నాసిక్ ప్రాంతంలో యువత, ఉన్నత



జిల్లాల వారీగా వ్యవసాయ విధానం

చదువులు చదువుకున్నప్పటికీ తనతో వ్యవసాయరంగంలోకి రావడం ఎందరినో ప్రభావితం చేసింది. లాభనష్టాలతో సంబంధం లేకుండా ఈ ప్రాంతంలోని యువత వ్యవసాయరంగంలో ఎన్నో సరికొత్త ప్రయోగాలు చేస్తూ నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు ఆధునిక, శాస్త్రీయ విధానాలను జోడించి అద్భుత ఫలితాలను ఆవిష్కరించడం ద్వారా ఇతర రైతులకు స్ఫూర్తినిస్తూ వ్యవసాయరంగాన్ని కాపాడుతున్నారు. సేవారంగంలో ఉద్యోగాలు కేవలం భృతికోసమే తప్ప యువతకు పెద్దగా సంతృప్తినివ్వడం లేదు. ఇటీవల కాలంలో ఐటీరంగ ఉద్యోగులు కూడా తాము కేవలం సైబర్ కూలీలుగా మాత్రమే పని చేస్తున్నాం తప్ప మాకు పెద్దగా ఈ పనిలో సంతృప్తి దొరకడం లేదని చెప్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో చాలామంది ఐటీ యువత సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఉన్నత ఉద్యోగాలు వదిలిపెట్టి యువత వ్యవసాయరంగంవైపు వస్తుందంటే స్వాగతించదగ్గ విషయం.

నూతన ఆవిష్కరణలు

వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో శాస్త్రీయ పద్ధతులు, నూతన ఆవిష్కరణలు జరగాలి. కొత్త సంస్థలు సృష్టించబడి ఉపాధి అవకాశాలు, జీవనోపాదులు గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగవ్వాలి. తద్వారా పల్లెల స్థితిగతులు మారాలి. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో చదువుకున్న యువత తమ ప్రాజెక్టు వర్కులో భాగంగా తమ పరి

సర ప్రాంతాల్లో ఉన్న రైతుల కష్టనష్టాలపై అధ్యయనం చేయాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు తమ పరిశోధనలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలి.

బ్యాంకింగ్ రంగం, ఎగుమతులు - దిగుమతులకు సంబంధించిన ప్రణాళికలు, బీమారంగం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. ధరల స్థిరీకరణ, మార్కెట్ ఒడుదుడుకులు, సరైన ముందుచూపు లేకపోవడంతో రైతులు తాము పండించిన పంటకు సరైన ధర పొందలేకపోతున్నారు.

ఉదాహరణకు 2014-15లో క్వింటా మినుముల ధర రూ.14వేలు ఉండగా, 2015-16లో రూ.4వేలకు పడిపోయింది. క్వింటాలు రూ.10వేలు పలికిన కంది పప్పు ధర రూ.3 వేలకు పడిపోయింది. మనదగ్గర పండిన పంటలను కూడా దిగుమతి చేసుకోవడం వల్ల రైతులు ఎకరానికి రూ.25వేలు నష్టపోయారు. కనీస పెట్టుబడి కూడా రాలేదు. దేశంలో సేవారంగానికి ఇస్తున్న ప్రాధాన్యత వ్యవసాయరంగానికి ఇవ్వటం లేదు. ప్రాథమిక రంగాన్ని నిర్లక్ష్యం చేయటం వల్ల ఇన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఉత్పత్తి రంగం, సేవారంగం అనుకున్నంత ఉపాధి అవకాశాలు అందించటం లేదు. వ్యవసాయరంగం వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లోనే అధిక ఉపాధి అవకాశాలున్నాయి.

కౌలు రైతులను ఆదుకోవాలి

కౌలు రైతుల నమోదు విధానం శాస్త్రీయంగా జరగాలి. వీరికి పంటరుణాలు మంజూరు కావాలి. కౌలు రైతులను సంఘటితం చేసి, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటుచేసి వారిని ప్రోత్సహించాలి. వీరికి కావాల్సిన వ్యవసాయ పనిముట్లు, యంత్రసామాగ్రి, పంట విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, సకాలంలో సరైన ధరకు వీలైతే రాయితీపై ఇవ్వాలి. ఈ రోజు వ్యవసాయరంగంలో 50 నుంచి 60 శాతం మంది కౌలు రైతులే ఉన్నారు. వీరిని ఆదుకోనంతకాలం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అభివృద్ధి చేయడం అసాధ్యం! రైతులకు గిట్టుబాటు ధరలు ఇస్తేనే అది సాధ్యమవుతుంది.



ఉపాధి అవకాశాలు పెరగాలి

★ ఆహారశుద్ధి కేంద్రాల ఏర్పాటు, పంటకు అదనపు విలువను సృష్టించడం, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు వంటి వాటిని ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయరంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వ్యవసాయాన్ని కూడా వ్యాపారంగా రైతు స్థాయిలో ఆలోచింపజేయగలగాలి.

సమాజంలో వ్యవసాయరంగం పట్ల చిన్నచూపు కూడా ఉంది. పౌరులకు, బుద్ధిజీవులకు, యువతకు వ్యవసాయరంగం పట్ల అవగాహన కలిగించాలి. ఉదాహరణకు ఉల్లిపాయల ధరలు ఒక్కో కిలోకి ఒక్క రూపాయి, రెండు రూపాయలు పెరిగితే గగ్గోలు పెట్టకుండా పెరిగిన ధరలతో దళారులు లాభపడకుండా, రైతులకు చేరే విధంగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. పంట పండిన దగ్గరి నుంచి వినియోగదారుడికి

నేరుగా చేరే విధంగా దళారివ్యవస్థ లేకుండా ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాం కలలు కన్నట్టు గ్రామీణ ప్రాంతాల పట్టణ వసతుల కల్పన (PURA) ప్రాజెక్టుకు ప్రభుత్వాలు మౌలిక సదుపాయాలు కల్పించి, చిత్తశుద్ధితో అమలుచేస్తే ఖచ్చితంగా మన పల్లెలు అభివృ చెందుతాయి. గ్రామాల నుంచి వలసలు ఆగిపోతాయి. పట్టణాల్లో పెరుగుతున్న జనాబా సమస్యకు పరిష్కార మార్గం లభిస్తుంది. గ్రామాలు తిరి తమ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయి.

యువతను ప్రోత్సహించాలి

వైద్య, విద్యారంగాలు ఏ విధంగా అయితే ప్రైవేటీకరణ విషవలయంల చిక్కుకొని పేదవాడికి అందుబాటులో లేకుండా పోతున్నాయో అదే విధం భవిష్యత్తులో వ్యవసాయరంగం కూడా కార్పొరేటు కంపెనీలు, బహుళజా సంస్థల చేతుల్లోకి వెళ్ళిపోతే రైతులే రైతు కూలీలుగా మారాల్సి వస్తుంది వినియోగదారులు కూడా పెరిగిన ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ పరిస్థితిలోకి వ్యవసాయరంగం నెట్టివేయబడకుండా మనమంతా కలిసి కృ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతీ గ్రామంలోని రైతులకు వ్యవసాయశాఖ నుంచి అవసరమైన సలహాలు, సూచనలు, తోడ్పాటు నిరంతరం ఉండాలి. అవసరమైతే ప్రతీ

గ్రామంలో వ్యవసాయాధికారి ఒకరు ఉంటే ఆ గ్రామంలోని రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు లభిస్తాయి. వ్యవసాయశాఖ, ఉద్యానవనశా కోళ్ళ పరిశ్రమ, పశుసంవర్ధకశాఖ ఈ నాలుగు విభాగాల్లో నిష్ణాతులైన అధికారులు గ్రామస్థాయిలో అందుబాటులో ఉంటే ఆ గ్రామంలోని యువతను రైతుల్ని వ్యవసాయ అనుబంధ రంగాలవైపు ప్రోత్సహించి, తద్వారా ఆదాయ మార్గాలు పెంచితే గ్రామాలకు, వ్యవసాయరంగానికి ఎంతో మేలు జరుగుతుంది.

డా. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి. దీనికోసం జిల్లాల వారీగా వ్యవసాయ విధానాలను రూపొందించుకొని, ప్రణాళికలను తయారుచేయాలి...

వి.వి. లక్ష్మీనారాయణ
సీబీఐ మాజీ సంయుక్త సంచాలకులు

జాన్ డియర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

విజయవాడ ఏరియా ఆఫీస్ : ప్లాట్ నం. 248, శ్రీనివాసా నగర్, బ్యాంకు కాలనీ, విజయవాడ – 520008, ఆంధ్ర ప్రదేశ్.

హైదరాబాద్ ఏరియా ఆఫీస్ : 1వ అంతస్తు, క్రిష్ సఫైర్ బిల్డింగ్, ఎంఎస్ఆర్ బ్లాక్, ఎస్ఆర్ నం. 88,
మాధాపూర్, హైటెక్ సిటి రోడ్డు, హైదరాబాద్ – 500081 తెలంగాణ.

ఫోన్ : 9966229626, 9949048784

మరింత సమాచారం కోసం నేడే 07966210773 కి మిస్డ్ కాల్ ఇవ్వండి

జీవితం యొక్క బెస్ట్ డెసిషన్!

JOHN DEERE

www.JohnDeere.co.in

పాడిపశువుల పోషణతో

గ్రామీణాభివృద్ధి

పూర్వం పశువులను ముఖ్యంగా పని, పాలు, పేడ, తమ కుటుంబాలకు కావాల్సిన పాలకోసం పరిమితంగా పాడి గేదెలను, ఆవులను పోషించే వారు. కొంతకాలం తర్వాత యంత్రాల విని యోగంతో పనిచేసే పశు వుల అవసరం తగ్గింది. రసాయన ఎరువుల లభ్యతతో పశువుల ఎరువుపై తగిన శ్రద్ధ చూపడం లేదు. కంపోస్టు తయారీ నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడిప్పుడే తిరిగి పశువుల ఎరువుపై ఆసక్తి చూపుతున్నారు. పాడికి గేదెలను, పరిమితంగా ఆవులను పోషిస్తున్నారు.

గేదె పాలకు గిరాకీ

భారతదేశంలో పశువుల ఉత్పత్తుల్లో పాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆవుపాల కంటే గేదె పాల ఉత్ప త్తిపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు, తెలుగురాష్ట్రాల్లో గేదె పాలకు గిరాకీ ఎక్కువ. ధర కూడా ఎక్కువే. ఆవు లను పూజించినా, పాలు, పాల పదార్థాల విషయంలో గేదెపాల ఉత్పత్తులకే తెలుగువారు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆరోగ్య రీత్యా ఆవుపాలే మేలు. ఆవుపాలు తల్లి పాలతో సమానం. విదేశాల్లో మాదిరిగా భారతదే శంలో పశువుల మాంసం వాడకం చాలా తక్కువ. కొన్ని ప్రాంతాల నుంచి పశువుల మాంసం విదేశాలకు ఎగు మతి చేస్తున్నారు.

పుట్టిన దూడల్లో సాధారణంగా సగం మగవి, సగం ఆడవి ఉంటాయి. పలు దశాబ్దాల నుంచీ దున్నదూడల అవసరం గణనీయంగా తగ్గింది. కొందరు దున్న దూడ లను పుట్టగానే అమ్ముకుంటున్నారు. విదేశీ సంకరజాతి కోడె దూడల పోషణపై కూడా శ్రద్ధ చూపడం లేదు. అవి పనికి ప్రయోజనకరంగా లేవని పుట్టిన కొద్ది రోజు లకే అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పరిశీలిస్తే పశుపోషకులు శ్రద్ధచూపే పశుగణ పోషణ ఎలా ఉండాలో తెలుసుకుందాం. తెలుగురాష్ట్రాల్లో కలిసి 1966-2012 సం.రాల మధ్య కాలంలో పశువుల సంఖ్య ఈ విధంగా ఉంది. 2012 గణాంకాల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆవుజాతి పశువులు 96 లక్షలు ఉన్నాయి. అందులో మూడేళ్ల వయస్సున్న ఆడ వాటి సంఖ్య 32.83 లక్షలు. అలానే మొత్తం గేదెజాతి పశువులు 106.20 లక్షలు కాగా, అందులో మూడేళ్ల వయస్సున్న ఆడ వాటి సంఖ్య 55.60 లక్షలు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 47.20 లక్షల ఆవుజాతి పశువులు, 64.60 లక్షల గేదెజాతి పశువులున్నాయి. అలానే తెలంగాణలో 48.80 లక్షల ఆవుజాతి పశువులతో పాటు, 41.60 లక్ష గేదెజాతి పశువులున్నాయి.

ఆవులు

దేశీయ ఆవులు ఈతకు పది మాసాల్లో కనీసం 180 లీటర్లు, విదేశీ సంకరజాతి ఆవులు కనీసం 2500 లీట పాలివ్వాలి. పది మాసాలు పాలిచ్చి, తిరిగి రెండు లేద మూడుమాసాల్లో ఈనాలి. అంటే ప్రతి 12-14 మాసా కోసారి ఆవు లేదా గేదె ఈనాలి. వట్టిపోయిన కాలం లేదా 3 మాసాలకు మించకుండా ఉండాలి. పెయ్యల ఒకటిన్నర, రెండేళ్ల వయసులోనే చూడి కట్టాలి.

పాడిపశువుల జాతులు

తెలుగు రాష్ట్రాల్లో పాడికి ప్రసిద్ధి చెందిన ఆవుజాతుల లేవు. వాటిలో ఒంగోలు జాతి ఆవులే కొంతవరకు మేలు. సాధారణ ఒంగోలు ఆవుపాల దిగుబడి ఈతక 700 నుంచి 800 లీటర్లు మాత్రమే. కానీ 1969-8 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుప్రదర్శ పాల పోటీల్లో పాల్గొన్న ఒంగోలు జాతి ఆవులు రోజు 14 నుంచి 17.8 లీటర్లు పాలిచ్చి రికార్డు సృష్టిం తమశక్తి సామర్థ్యాలను ప్రదర్శించాయి.

అధిక పాల సారగల ఆవులను, అధిక పాల దిగు బడినిచ్చిన ఆవులకు పుట్టిన ఆబోతుల వీర్యం వాడి, వాటికి పుట్టిన మేలైన సంతతిని పెంపొందిస్తే కొన్ని తరాల్లో లేదా సంవత్సరాల్లో అధిక పాలసార గల ఒంగోలు జాతి ఆవుల మందను వృద్ధి చేయుటకు అవకాశం ఉండేది.

అయితే తగినంత శ్రద్ధ, కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణ, పట్టుదల లోపించడం వల్ల ఒంగోలు జాతి ఆవులను పాడికి ప్రయోజనకరమైన పాడి పశువులుగా వృద్ధి చేయలేకపోయాం.

కాబట్టి పశుపోషకుల్లో ఈ విషయంలో చైతన్యం, ఆసక్తి, పట్టుదల కలుగజేయడం అవసరం. పాడికి ప్రయోజనకరంగా వృద్ధి చేస్తేనే ఒంగోలుజాతి పశువులు, పోషకుల మన్ననను పొందుతాయి.

ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధకశాఖ ఒంగోలుజాతి ఆవులపై తగిన శ్రద్ధ చూపి జాతి అభివృద్ధికి పూనుకుంటే కొన్నేళ్లలో పాడికి ప్రయోజనకరమైన జాతిగా వృద్ధి చేయవచ్చు. ప్రతీ ఏటా లేదా కనీసం రెండేళ్లకోసారైనా ఒంగోలుజాతి ఆవుల ప్రదర్శనలు, పాల పోటీలు నిర్వహించడం ఉత్తమం.

ఈతకు పాడిగేదె 10 మాసాల్లో కనీసం 2000 లీటర్ల పాలివ్వాలి. పడ్డలు 18 నుంచి 26 మాసాల వయసులోనే చూడికట్టి 3 మూడేళ్లలోగా మొదటిఈత ఈనాలి. పైన చెప్పిన ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని పాడిపశువుల యాజమాన్యంలో శ్రద్ధ చూపాలి. ఈ ప్రమాణాల కంటే తక్కువున్న పాడి ఆవులను లేదా గేదెలను పోషించటం లాభదాయకం కాదు.

అంతరిస్తున్న పలుజాతులు

పాడికి దేశీయ దూడల సంతతి కావాలనే పశుపోషకులు అధిక పాల సారగల ఆవులకు పుట్టిన ఒంగోలు ఆబోతుల వీర్యం వాడి పాడికి మేలైన ఒంగోలుజాతి పశువుల సంతతిని పెంపొందించవచ్చు. ఒంగోలు ఆవు జాతి పశువులకు అనావృష్టి, అతివృష్టి. అకాల పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోగల శక్తి ఉంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లోని కొన్ని జిల్లాల్లో దియోనిజాతి ఆవులు పరిమితంగా ఉన్నాయి. ఆ జాతి ఆవుల సగటు పాల దిగుబడి ఈతకు వెయ్యి లీటర్లు.

★ ఇవిగాక భారతదేశంలో పాడిని అభివృద్ధి చేయదగు గిర్, కాంక్రెజ్, హర్యానా, రాథి, థార్‌పార్కర్ జాతులున్నాయి. సహివాల్, సింధీ ఆవుజాతులు పాకిస్థాన్‌కు చెందినవైనా భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో పరిమితంగా ఉన్నాయి. ఈ జాతులన్నింటిలోనూ పాడికి మేలైనవి థార్‌పార్కర్, సహిపాల్, సింధి ఆవుజాతులు. హర్యానా జాతి తప్ప, మిగతావన్నీ ఈతకు 1800 నుంచి 2500 లీటర్ల వరకు పాలిస్తాయి. విదేశీజాతి ఆవులైన జెర్సీ, హోలిస్టీన్ ఫ్రీజియన్ ఆబోతులకు పుట్టి పెరిగిన సంకరజాతి ఆవులు ఈతకు 2500 నుంచి 4000 లీటర్ల వరకూ పాలిస్తాయి.

★ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన గేదెజాతుల్లో పాడికి మేలైనవి లేవు. ముర్రా దున్నలకు-నాటు గేదెలకు పుట్టిన గ్రేడెడ్ ముర్రా సంతతిని వృద్ధిచేయగా లభించిన గేదెలు పాడికి ప్రయోజనకరంగా ఉన్నాయి. ముర్రా గేదెలను, ముర్రాజాతి దున్నలను కొన్ని దశాబ్దాల నుంచి తెచ్చి తెలుగురాష్ట్రాల్లో పోషిస్తున్నారు. వాటికి జన్మించిన ముర్రాసంతతి వృద్ధి చెందుతోంది. హెచ్చు పాల సారగల ముర్రా దున్నలను గాని, వాటి వీర్యాన్నిగాని వాడి పశుసంతతిని వృద్ధి చేసుకోవడం మేలైన మార్గం. వీర్యదానం చేయబడుతున్న గేదె పాల దిగుబడికంటే - ఎంపిక చేసిన దున్నపోతు తల్లి పాల దిగుబడి అధికంగా ఉండాలి. ఇదే సూత్రం ఆవుల్లో కూడా వర్తిస్తుంది. అందుచేత వీర్యం వాడేముందు ఆబోతు (లేదా దున్నపోతు) తల్లి పాలదిగుబడి తెలుసుకోవడం అవసరం.

పాడికి ఆవులా? గేదెలా?

ఆవు పాలలో మానవునికి కావాల్సిన వెన్నశాతం ఉంటుంది. ఆవుపాలు తేలికగా జీర్ణమవుతాయి. వేసవిలో కూడా ఆవులు చూలు కట్టుతాయి, ఈనుతాయి. ఆవులపై కాలాల ప్రభావం తక్కువ. విదేశీ సంకరజాతి ఆవులు రోజుకు సగటున 9 లీటర్ల పాలివ్వగా గేదెలు 6 లీటర్ల పాలిస్తాయి. సరైన పోషణలో పుట్టిన తర్వాత పెయ్యలు ఒకటిన్నర - రెండేళ్ల వయస్సులోనే చూలు కట్టి, మూడేళ్ల లోపే ఈనుతాయి.

గేదెలు 4 ఈతలు ఈనే సమయంలో ఆవులు 6 సార్లు ఈని ఎక్కువ కాలం పాలిస్తాయి. గేదెలకు మేత ఎక్కువ కావాలి. పాల దిగుబడి తక్కువ. వేసవిలో ఈనే గేదెలు తక్కువ. వట్టిపోయే గేదెలెక్కువ. గేదెపాలలో వెన్నశాతం ఎక్కువ. కానీ పాలదిగుబడి తక్కువ. సరైన అవగాహనలేక పాల వినియోగదారులు 3 శాతం వెన్నగల టోన్డ్ పాలకు ఎగబడతారు కానీ, 4 శాతం వెన్నగల ఆవు పాలిస్తే 'అమ్మో! మాకు ఆవుపాలు వద్దు' అంటారు. దీనికి కారణం ఆవుపాల గురించి సరైన అవగాహన లేకపోవడమే. దీనిపై తగిన ప్రచారం అవసరం.

ప్రపంచంలో ముప్పాతిక భాగం ప్రజలు ఆవుపాలే వాడుతారు. గేదెలు పాలిస్తాయని కొన్ని దేశాల్లో తెలియదు. ఆవు పాలలో కెరోటిన్ (విటమిన్-ఎ) ఉంది. అన్ని శుభకార్యాలకు ఆవు పాలు, ఆవు నెయ్యి, ఆవు పంచకం కావాలంటారు. కొత్తగా నిర్మించిన ఇంట్లోకి ఆవు ప్రవేశించిన తర్వాతే ఇంట్లోకి అడుగు పెడతారు. దేవుడి పూజకు కూడా రోజూ ఆవుపాలే కావాలి.

దక్షిణ భారతదేశంలోని కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువగా ఆవుపాలే వాడతారు. ఈ విషయాలను ఇప్పుడైనా తెలుగు ప్రజలు గుర్తించి, పాడి ఆవుల పోషణ, ఆవుపాల వినియోగంపై శ్రద్ధ చూపాలి.

గ్రాసాలు

గతంలో పశువులకు పచ్చిక బయళ్లుండేవి. ప్రస్తుతం అందులో పంటలు సాగవుతున్నాయి. పూర్తిగా, ప్రత్యేకంగా సాగుచేసిన బహువార్షిక గ్రాసాలు పరిమితంగా ఉన్నాయి. పశుపోషకులు సాగులోనున్న ఏకవార్షికాలు, ధాన్యపు పంటలనుంచి లభించిన చొప్పలు, గ్రాసాలపైనే పశువులు ఎక్కువగా ఆధారపడాల్సి ఉంది. వరిసాగు యథావిధంగానే కొనసాగుతున్నా చిరు, తృణ ధాన్యపంటల సాగు గణనీయంగా తగ్గడం వల్ల చొప్పల దిగుబడి తగ్గింది. ఆరుతడి సాగులో ఒక ఎకరం నుంచి లభించే పచ్చగడ్డి రోజుకు 7 లీటర్ల పాలిచ్చే 6 ఆవులకు సరిపోగా, అంతేగడ్డి రోజుకు 5 లీటర్ల పాలిచ్చే 4 గేదెలకు మాత్రమే సరిపోతుంది...

డా. వాసిరెడ్డి నారాయణరావు
పశుసంవర్ధక శాఖ పూర్వ సంచాలకులు

ఆకలి చావులు లేని సమాజం దిశగా..!



మనిషి సాంకేతికంగా ఎంతగా దూసుకెళ్తున్నా... ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఆకలి చావులు వెక్కిరిస్తూనే ఉన్నాయి. పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా ఆహార పదార్థాల ఉత్పత్తి ఇప్పటికీ సవాలుగానే ఉంది. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని చూడాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆకలిని పారదోలుతామని ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలు, రాజకీయ నేతలు సంకల్పించాల్సిన సమయం ఆసన్నమైంది.

ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా 82.1 కోట్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు. రోజుకు 50 లక్షల మంది చిన్నారులు సరైన పోషకాహారం లభించని కారణంగా మృత్యువాత పడుతుండటం మనల్ని సిగ్గుపడేలా చేస్తూనే ఉంది. ఓవైపు ఆకలి చావులు ఇంకా కొనసాగుతుంటే... మరోవైపు ప్రపంచవ్యాప్తంగా మూడోవంతు ఆహారం చెత్తబుట్టల్లోకి చేరుతుండటం కూడా ఆలోచించాల్సిన విషయమే. ప్రపంచంలో 190 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 67.2 కోట్ల మందిని ఊబకాయం వేధిస్తుండగా... అందులో 34 లక్షల మంది ఏటా మృత్యువాత పడుతున్నారు. దీన్నిబట్టి మనకు తెలిసేది ఏమంటే... ఈ భూమిపై ఉన్న ప్రతి మనిషి ఆకలి తీర్చేంత ఆహారాన్ని మనం ఉత్పత్తి చేస్తున్నాం. చేయాల్సిందల్లా వృథాను అరికట్టి, అవసరమైన వాళ్ళ ఆకలి తీర్చడమే. ఐక్యరాజ్యసమితి దీనికోసం ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా కింది లక్ష్యాలను సాధించాలని సంకల్పించింది.

ఐరాస లక్ష్యాలు

★ ప్రతి ఏటా 31 లక్షల మంది చిన్నారుల ప్రాణాలను కాపాడటం.

★ గర్భిణీలకు సరైన పోషకాహారం అందించి బలమైన రోగనిరోధక వ్యవ కలిగిన శిశువులను ప్రపంచానికి అందించేలా చేయడం.

★ చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించగలిగితే ప్రతి దేశ స్థూ జాతీయోత్పత్తి (జీడీపీ) 16.5 శాతం మేర వృద్ధి సాధిస్తుంది.

★ ఆకలిని నివారించడానికి ఖర్చు చేసే ప్రతి డాలర్ ప్రతిగా 15 నుం 139 డాలర్లను తిరిగి అందిస్తుంది.

★ చిన్న వయసులోనే సరైన పోషకాలు అందించడం వల్ల జీవితకాలం 46 శాతం అధిక సంపాదనను సాధించగలం.

★ ప్రజల్లో ఐరన్ లోపాన్ని అధిగమించడం ద్వారా పనిచేసే ప్రదేశాల్లో 2 శాతం అధికోత్పత్తిని సాధించే వీలు కలుగుతుంది.

★ శిశు మరణాలను తగ్గించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పనిచేసే సామ ర్థ్యం ఉన్నవాళ్ళ సంఖ్యను 9.4 శాతం మేర పెంచే వీలుంటుంది.

భారత్‌లో ఆహార భద్రత

ప్రపంచ ఆకలి నివారణ కార్యక్రమం అద్భుతంగా ఉన్నా... పోషకాహ రాన్ని జనాభా మొత్తానికి అందించడం ఓ సవాలేనని చెప్పాలి. దీనిని అ గమించడానికి పరిశోధన, అభివృద్ధిలో భాగంగా అమలు చేస్తున్న ఆహారభ తను పోషకాహార భద్రతతో అనుసంధానం చేయాల్సిన అవసరముంది భారత్ విషయానికి వస్తే నాలుగు దశాబ్దాల కిందటే దేశం ఆహార కొరతన అదిగమించింది. ఆహారధాన్యాల ఉత్పత్తిలో మిగులును సాధించే స్థాయి చేరింది. 2013లో భారత్ ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసింది. గత 4 ఏళ్ళలో దేశ జనాభా రెట్టింపయ్యింది. పెరుగుతున్న జనాభాకు ఆహా కొరత లేకుండా చేసే ఉద్దేశంతో ఈ జాతీయ ఆహార భద్రత మిషన్‌ 2007 అక్టోబర్‌లో ప్రారంభించింది. ఇందులో భాగంగా ఐదేళ్ళ కాలంలో వ ఉత్పత్తిని కోటి టన్నులు, గోధుమ ఉత్పత్తిని 80 లక్షల టన్నుల పప్పుధాన్యాల ఉత్పత్తిని 20 లక్షల టన్నుల మేర పెంచాలని లక్ష్యంగా పెట కుంది. అందుకు అనుగుణంగా తీసుకున్న చర్యలు, భారీ పెట్టుబడులు లక్ష నికి మించి ఉత్పత్తిని సాధించేలా చేశాయి. దీంతో 2012లో ఆహార హక్కు చట్టాన్ని ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టగా 2013లో అది చట్టంగా రూపాంతరం చెందింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆకలి బాధితుల్లో భార వాటాను గుర్తించిన మన పాలకులు..ఆహార భద్రతా చట్టంలో భాగంగా ప్రతి వ్యక్తికి నెలకు ఐదు కిలోల ఆహార ధాన్యాలను అతి తక్కువ ధరకు ఇవ్వా లని నిర్ణయించింది. దేశంలోని అత్యంత నిరుపేదల కోసం కేంద్ర ప్రభుత్వ అంత్యోదయ అన్న యోజనను కూడా ప్రారంభించింది. ఈ పథకాల్లో భాగంగా నిరుపేదలకు పోషకాహారాన్ని కూడా అందించాలని సంకల్పించారు. దీనికోసం ప్రధాన పంటల్లో వివిధ వంగడాలను కనిపెట్టడానికి పరిశోధనలను కూడా వేగవంతం చేశారు.

పోషకాహార భద్రత దిశగా అడుగులు

2006లో జాతీయ ఆహార భద్రత మిషన్‌ను ప్రారంభించిన తర్వాత దేశంలో వరి, గోధుమ, పప్పులు, తృణధాన్యాల ఉత్పత్తి భారీగా పెరిగింది ప్రస్తుతం దేశంలో వరి ఉత్పత్తి 11.3 కోట్ల టన్నులు, గోధుమల ఉత్పత్తి 1(

కోట్ల టన్నులు, పప్పుల ఉత్పత్తి 2.5 కోట్ల టన్నులు, తృణధాన్యాల ఉత్పత్తి 4.7 కోట్ల టన్నులకు చేరింది. అంటే గడిచిన దశాబ్ధంలోనే దేశంలో వరి ఉత్పత్తి రెండుకోట్ల టన్నులు, గోధుమల ఉత్పత్తి 2.4 కోట్ల టన్నులు, పప్పుల ఉత్పత్తి 1.3 కోట్ల టన్నులు, తృణధాన్యాల ఉత్పత్తి 6.8 కోట్ల టన్నులమేర పెరగడం విశేషం. ఇక హెక్టారు పరంగా చూసుకుంటే వరి, గోధుమ, పప్పులు, తృణధాన్యాల ఉత్పత్తి వరుసగా 439, 647, 247, 778 కిలోల మేర పెరిగింది. ఆహార పంటల ఉత్పత్తిని పెంచడంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) కీలకపాత్ర పోషించింది. అధిక దిగుబడులను సాధించే వంగడాల అభివృద్ధి దిశగా జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని (ఎన్ఏఆర్ఎస్) ప్రోత్సహించింది. ఐసీఏఆర్ కృషి ఫలితంగానే దేశం గత ఐదేళ్ళలో భారీగా ఆహార పంటల ఉత్పత్తిని పెంచగలిగింది. ఈ ఐదేళ్ళ కాలంలో కొత్తగా 541 రకాల అధిక దిగుబడులు ఇచ్చే, అన్నిరకాల వాతావరణాన్ని తట్టుకునే వంగడాలను అభివృద్ధి చేశారు. 4.15 లక్షల క్వింటాళ్ళ బ్రీడర్ విత్తనాలను తయారుచేసి వివిధ రాష్ట్రాలకు సరఫరా చేశారు.

వంగడాల రూపకల్పన

వ్యవసాయ శాస్త్రంలో తమ పరిశోధనలను మరో ఎత్తుకు తీసుకెళ్ళే ప్రయత్నం కూడా జరుగుతోంది. చీడపీడలు, రసాయనాలు, వేడి, కరవు, శీతల, మంచు వాతావరణాన్ని చౌడు, ఆమ్ల పరిస్థితులను తట్టుకునేలా ఆహారపంటల వృద్ధిలో కొత్త పద్ధతులను అవలంభిస్తున్నారు. ఇలా తయారుచేసిన బాక్టీరియా ఆకు ఎండుతెగులు తట్టుకునే మొదటి వరి రకానికి అభివృద్ధి పరిచిన పూసా బాసుమతి-1 అనే పేరు పెట్టారు. ఇప్పటికే 26 రకాల కొత్త వంగడాలను వివిధ ఆహార పంటల్లో వృద్ధి చేశారు. ఇందులో 20 వంగడాలు వరిలో కాగా, మొక్కజొన్నలో నాలుగు, గోధుమలో ఒకటి, సజ్జలో ఒక వంగడం ఉన్నాయి. కరవును తట్టుకునే వరి (సహభాగి ధన్, డీఆర్ఆర్ ధన్-42, సీఆర్ఆర్ ధన్ -200), గోధుమ (పీబీడబ్ల్యూ-527, హెచ్.ఐ-1500, హెచ్.ఐ-1531, హెచ్.ఐ-2888) వంగడాలను ఇప్పటికే వాణిజ్యపరంగా సాగుకోసం ఉపయోగిస్తున్నారు. నీరు ఎక్కువగా ఉండే నీటి ముంపు ప్రదేశాల కోసం స్వర్ణ సబ్-1, ఐ.ఆర్-64 సబ్-1, లాంటి వంగడాలు అందుబాటులోకి వచ్చాయి. ఇక పప్పుధాన్య పంటల్లో అన్ని వాతావరణ

ANDHRA PRADESH PRODUCTIVITY COUNCIL
(Established by the Govt. of Andhra Pradesh in the year 1958)
OUR VISION
"Promotion of Productivity awareness& Quality of work life towards improving resource utilization and standard of living for national growth"

SERVICES OFFERED

- GOVT. AND RURAL DEVELOPMENT PROGRAMMES: Promotes rural industries & self employment units under various Govt. schemes for different target groups, provide handholding support for setting up rural units from concept to commissioning, undertake techno economic feasibility studies, establishment of Rural Artisan complexes and setting up of Training cum Production centres for the benefit of rural artisans
- SURVEYS AND IMPACT EVALUATION STUDIES: Comprehensive perspective plans for Agricultural, Horticultural and conduct of Baseline surveys in agricultural, horticultural and non farm sector. Evaluation and Impact studies for Micro Irrigation Project, Rythu Saadhikaartha Mission and create awareness for farmers on agriculture based education
- TECHNO MANAGEMENT CONSULTANCY: Provides customer service through optimization studies in various functional areas
- HRD & TRAINING: Offers tailor made In-house programmes for industries at different levels and also organizes inter-company programmes, workshops, seminars and conventions and HR Consultancy
- ENERGY CONSERVATION & AUDIT: Provides services in the areas of industrial, agricultural, transport sectors etc to conserve conventional energy sources and application of renewable energy sources
- COMPUTER SERVICES: Undertakes system studies and customized software solutions and maintain large scale data processing jobs
- CAREER DEVELOPMENT COURSES: Offers One year Post Graduate Diploma courses through distance mode in functional areas such as LSCM, PMIR&LW, MM, EHS, HRD, RD, IEM, EEM, PM and EDP for Graduates and Engineering Graduates

"PRODUCTIVITY HOUSE" Plot No.87, Road No.2, Banjara Hills, Hyderabad - 500 033 TEL: 040-23542827/ 23540289
Website: www.appc.in | E-mail: appchyd@yahoo.co.in

పరిస్థితులను తట్టుకుంటూ తక్కువ సమయంలో పంట చేతికొచ్చే జె.జి-14, జె.జి-11, జె.ఎ.కె.ఐ-9218, పూలేజి-8517 సెనగ రకాలు, ఐపీఎం-205-7 (విరాట్), ఐ.పి.ఎం-2-14, హెచ్.యు.ఎం-16, టీ.ఎం.బి-37 లాంటి పెసర వంగడాలు ఉన్నాయి.

పోషకాలున్న రకాలు

దేశంలో పోషకాహార లోపాన్ని అధిగమించడంలో భాగంగా ఐసీఏఆర్ అధిక పోషక విలువలు ఉన్న ఆహార పంటల వంగడాలను కూడా అభివృద్ధి చేసింది. జింక్ సమృద్ధిగా లభించే వరి వంగడం డీఆర్ఆర్ ధన్ -45, చత్తీస్ ఘడ్ జిక్‌రైస్-1, ప్రొటీన్ అధికంగా ఉండే వరి వంగడం సీఆర్ ధన్-310, జింక్, ఐరన్ సమృద్ధిగా ఉండే గోధుమ వంగడాలు డబ్ల్యూ. బీ-2 హెచ్‌పీబీ డబ్ల్యూ-01, మొక్కజొన్నలో అధిక ప్రొటీన్ ఉండే వంగడాలు పూసా న్యూట్రిక్యూ మక్క-1, 2, 3, 4, అధిక జింక్, ఇనుము గల ఎ.హెచ్.బి-1200, పూసా-1201, పూసా కంపోజిట్-443, హెచ్.హెచ్.బి-299 సజ్జ రకాలు అధిక ఐరన్ గల పూసా అగేతి మసూర్ లెంటిల్ లాంటి రకాలను అభివృద్ధి చేశారు. ఇప్పటివరకు ఇలాంటి పోషకాలు అధికంగా ఉండే 17 వంగడాలను రైతులకు అందుబాటులోకి తెచ్చారు. కాలీఫ్లవర్, బంగాళదుంప కూర గాయల్లో, దానిమ్మ (బగువరకం)లో అధిక ఐరన్‌గల వంగడాలు ఉన్నాయి. ఇక పోషకాలు ఎక్కువగా ఉండే సంప్రదాయ పంటలైన చిరుధాన్యాల సాగును కూడా ప్రోత్సహించారు. నీళ్లు ఎక్కువగా లభించని, తక్కువ పెట్టుబడులతో సాగుచేసే భూములకు చిరుధాన్యాలు ఒకరకంగా వరమనే చెప్పాలి.

సారం లేని భూములు, అధిక ఉష్ణోగ్రతల్లో కూడా చిరుధాన్యాలు బాగా పండుతాయి. వరి, గోధుమలతో పోలిస్తే చిరుధాన్యాల్లో పోషకాలు ఎక్కువ. ఐరన్, జింక్, భాస్వరం లాంటి ఖనిజాలు, పీచుపదార్థం కారణంగా ఊబకాయం, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలున్న వారికి మంచి ఆహారం. అందుకే 2017, జులై 18 నుంచి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం చిరుధాన్యాలను కూడా అందిస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు చిరుధాన్యాల సాగు ఎంతో శ్రేయస్కరం. ఇందులో భాగంగా మొక్కజొన్న జొన్న, సజ్జ, రాగి, కొర్ర, సామ, వరిగ, ఊదలు వంటి చిరుధాన్యాల సాగుకు 14 రాష్ట్రాల్లోని 202 జిల్లాల్లో ప్రోత్సహిస్తున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద వీటిని చేర్చి పోషకాహారాన్ని అందిస్తున్నారు. మాంసకృత్తులు అధికంగా లభించే పప్పుధాన్యాల సేద్యాన్ని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటికే 150 పప్పు ధాన్యాల విత్తన భాండాగారాలను కేంద్ర వ్యవసాయశాఖ ఏర్పాటు చేసింది. ఈ విత్తన భాండాగారాలు రెండేళ్లలో సుమారు లక్షా 63 వేల క్వింటాళ్ల విత్తనాలను ఉత్పత్తి చేశాయి. దీనికి తోడు 2016 ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల కారణంగా రెండేళ్లలోనే దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తి అసాధారణంగా 54.3 శాతం పెరిగింది. 2015-16లో 1.63 కోట్ల టన్నులుగా ఉన్న పప్పుధాన్యాల ఉత్పత్తి 2017-18 నాటికి 2.52 కోట్ల టన్నులకు పెరగడం విశేషం.

కోతానంతర నష్టాల నిర్వహణ

వ్యవసాయంలో యాంత్రీకరణ వల్ల ఆహారోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. తద్వారా పంట ఉత్పత్తి 15-20 శాతం, పంటల సాంద్రత 5-22 శాతం పెరగడంతో పాటు, సాగుఖర్చులు 20-25 శాతం మేర తగ్గి రైతుల ఆదాయం 20-30 శాతం మేర పెరుగుతుంది. ఇప్పటికీ పంటకోతల తర్వాత జరిగే నష్టాలు ఎక్కువగానే ఉన్నాయి. దేశంలో వివిధ రాష్ట్రాల్లోని 107 జిల్లాల్లో నిర్వహించిన సర్వేలో తృణధాన్యాల్లో ఆరు శాతం, పప్పుధాన్యాల్లో ఎనిమిది శాతం, నూనెగింజల్లో పది శాతం, పండ్లలో 18 శాతం, కూరగాయల్లో 13 శాతం, తోటపంటలు, సుగంధ ద్రవ్యాల్లో 9 శాతం, పశుఉత్పత్తుల్లో 11 శాతం మేర సేద్యం సమయంలో, పంటకోత తర్వాత నష్టం జరుగుతోంది. ఈ

మంత్ర వినియోగదారులకు, డిస్ట్రిబ్యూటర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
2019 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

MANTHRA soap works Shed No. F2, Industrial Park, S.Sadlapalli, Bangalore Road, Hindupur, Anantapur Dist. Cell: 7013835158
ప్రాంతాల వారీగా డీలర్లు, సేల్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను

నష్టాన్ని నివారించడంలోనూ ఐ.సి.ఏ.ఆర్. తన వంతు పాత్ర పోషిస్తోంది. దేశవ్యాప్తంగా మొత్తం 150 ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆహారశుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించాలన్న కేంద్ర వ్యవసాయశాఖ లక్ష్యంలో భాగంగా ఈ కేంద్రాలను అభివృద్ధి చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో భాగంగా వివిధ వ్యవసాయోత్పత్తుల విలువను పెంచడం, వాటికి తగిన మార్కెట్ కల్పించడానికి కృషి చేస్తున్నారు.

చీడపీడల సమస్య

పైర్లనాశించే చీడపీడలు సరిహద్దులు దాటి విదేశాల నుంచి రావడంతో ఆహారభద్రతకు ముప్పు వాటిల్లుతుంది. సరైన జీవభద్రత చర్యలు పాటించనందువల్ల గోధుమలో వచ్చే తుప్పు, అగ్గి తెగుళ్లు, ఆర్మీవర్మ్, మిడతలు, పండుఈగలు, అరటి, కర్రపెండలం తెగుళ్లు ఈ తరహాలో వచ్చి తీవ్రంగా నష్టపరిచాయి. మొత్తం 64 రకాల చీడపీడలు, 16 రకాల కలుపు మొక్కలు దేశంలోకి ప్రవేశించాయి. సాలీనా వీటివల్ల పంట దిగుబడిలో 0.1 శాతం తగ్గుదల ఉంటుందని ఐసీఏఆర్ అధ్యయనంలో తెలిసింది.

దేశంలోని 130 కోట్ల మందికి పైగా ఉన్న జనాభాకు తగిన పోషకాహార భద్రత కోసం ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. 2030 కల్లా ఆకలి చావులు లేని ప్రపంచం దిశగా తమవంతు కృషిచేస్తోంది. దీనికోసం ఆహార వ్యవస్థలో కొత్త వ్యూహాలను అమలు చేసి పోషకాహార లోపాన్ని అధిగమించాల్సిన అవసరముంది.

డా. త్రిలోచన మహాపాత్ర
భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ, (ఐ.సి.ఏ.ఆర్.)
డైరెక్టర్ జనరల్, న్యూఢిల్లీ.

పూల సాగు గుబాళించాలంటే..!

ప్రపంచంలో పూలసాగు ఊపందుకొని అంతర్జాతీయంగా పూలరంగం పరిశ్రమ హోదా కోరుకుంటోంది. అదేవిధంగా పూల విపణి జోరందుకుంటూ ఏటా 15-35 శాతం వృద్ధి సాధిస్తోంది. ప్రపంచ పటంలో కొన్ని దేశాలు తమ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పూల పెంపకాన్ని వృద్ధి చేసే అవకాశాలను అందిపుచ్చుకొనుటకు కృషి చేస్తున్నాయి.

పూలరంగం, వ్యవసాయరంగానికి దేశవిదేశాల్లో అందిస్తున్న సహాయ సహకారాలను విస్తరించాలని కోరుకుంటుంది. రోజురోజుకు అంతర్జాతీయంగా పూల ఉత్పత్తులు, ఉప ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతోంది. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనుటకు భారత్‌తో పాటు తెలుగురాష్ట్రాలు కూడా ఆ దిశగా ప్రయత్నిస్తుండటం గమనించదగ్గ విషయం.

విస్తరిస్తున్న పూలసాగు

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 7 లక్షల హెక్టార్లలో పూల తోటలు సాగులో ఉన్నాయి. ఇందులో అత్యధికంగా అంటే 6.5 శాతం విస్తీర్ణం ఆసియా ఫసిఫిక్ దేశాలకే పరిమితమైంది. అంతర్జాతీయ పూల విపణిలో 90 శాతం కూడా యూరప్, ఆఫ్రికా, ఆసియాలోని అభివృద్ధి చెందిన దేశాలకే పరిమితమైంది. అంతర్జాతీయంగా పూల విపణి ప్రతి ఏటా 10-15 శాతం పెరుగుదల నమోదు చేస్తే ఇతర పరిశ్రమల కంటే ముందు బాగాన నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా పూల ఉత్పత్తుల విలువ 55 బిలియన్ డాలర్లుగా నమోదవుతుంది.

దేశంలోని పరిస్థితులను గమనిస్తే 2010లో 1లక్షా 91 వేల హెక్టార్లలో పూలసాగు వివిధ రాష్ట్రాల్లో సాగవుతూ ప్రతి ఏటా 15-20 శాతం పెరుగుదల నమోదవుతోంది. ప్రస్తుతం 2 లక్షల 50 వేల ఎకరాల్లో పూలు సాగవుతున్నాయి.

పెరుగుతున్న ఎగుమతులు

★ దేశంలో పూలపరిశ్రమ రైతుకు ప్రతిరోజు కొంత రాబడి చూపే పరిశ్రమగా రూపాంతరం చెందింది. దేశంలో అత్యధికంగా తమిళనాడు (416.63 వేల టన్నులు), తర్వాత రెండోస్థానంలో కర్ణాటక (280.92 వేల టన్నులు) పూలదిగుబడి సాధిస్తూ ముందువరుసలో ఉన్నాయి.

★ దేశపటంలో తమిళనాడు 19శాతం, కర్ణాటక 13 శాతం, పశ్చిమబంగ 12 శాతం, మధ్యప్రదేశ్ 10 శాతం, గుజరాత్ 8 శాతం, ఆంధ్రప్రదేశ్ 6 శాతం, అదేవిధంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, అస్సాం 5 శాతం, మిగతా రాష్ట్రాలు 14 శాతం, పూల పెంపకంలో ముందున్నాయి. పూలు, పూల ఉత్పత్తులను అమెరికా, జర్మనీ, ఇంగ్లాండు, జపాన్‌లతో పాటు నెదర్లాండ్స్‌కు ఎగుమతుల ద్వారా దాదాపు 300 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడం జరిగింది.

★ పూల పెంపకాన్ని ఒక పరిశ్రమగా గుర్తించిన తర్వాత దేశంలో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమబంగ, చత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు క్రమంగా పూల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. అయినా ప్రపంచ దేశాల్లో అయ్యే ఉత్పత్తిని చూస్తే దేశంలో పూల ఉత్పత్తి చాలా తక్కువని చెప్పవచ్చు.

★ ప్రస్తుతం దేశం నుంచి యూరప్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా, మధ్యతూర్పు, గల్ఫ్ దేశాలకు తాజా కట్‌ఫ్లవర్స్, కట్ పాలియెజ్‌లను యూరప్, ఎండిన పూలు, ఆకులు, ఇతరత్రా యూరప్, జపాన్, ఆస్ట్రేలియా, రష్యా, అమెరికా, కుండీలలో పెంచిన మొక్కలను అతి కొద్ది దేశాలకు, విడిపూలు, సువాసన భరితమైన సంపంగి, లిల్లీ, మల్లె పూలను గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల కోసం ఎగుమతి చేస్తున్నాం. వీటన్నింటిలో కూడా ఎండినపూల ఎగుమతి ద్వారానే అధిక రాబడి వస్తోంది.

మరింత విస్తరించాలి

★ తోపుడు బండి దశ నుంచి చార్టర్డ్ విమానం ద్వారా పూలు రవాణా చేసే దశకు భారత పూలరంగం ఎదగటం ఒక అద్భుత విషయంగా,

భివృద్ధిగా చెప్పవచ్చు. అయితే దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లే వకాశాలను పరిశీలించాలి. వీటి ద్వారా అంతర్జాతీయ పూల వ్యాపారంలో ున వాటాను మరింతగా పెంచుకునే వీలుంది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు, ంద్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సంస్థలు పనిచేయాల్సిన అవసరముంది.

పూల పరిశ్రమలో ముఖ్యంగా విడిపూలు, కట్‌పూలు, ఎండినపూలు, ుగంధనూనెలు, ప్రాకృతిక రంగులు, అలంకరణకు వాడే ఆకులు, విత్తనం, ుక్కల పెంపకం. అంతేకాకుండా పూల ఉత్పత్తులు- ఉపఉత్పత్తులు చాలా ముఖ్యం. దేశంలో ఉన్న భౌగోళిక పరిస్థితులను అనుసరించి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పూల పెంపకం జరుగుతోంది. ప్రపంచ పటంలో ఇది 35 శాతం విస్తీర్ణంలో ఉండి ఏటా 24 శాతం పెరుగుదలను నమోదు చేస్తున్నప్పటికి మన పూలవాటా ప్రపంచ మార్కెట్లో 0.65 శాతం కూడా మించటం లేదు. దేశం నుంచి ఎగుమతి వివరాలు చూస్తే ...ఎండినపూలు 71 శాతం, కట్‌ఫ్లవర్స్ 18 శాతం, నర్సరీ మొక్కలు 9 శాతం, పచ్చిదుంపలు 1 శాతం, ఫోలియేజ్ 1 శాతం ఉన్నాయి.

సన్నీనీమ్ - ఇసి - 1500, సన్నీనీమ్ - వేపపిండి ని
పండ్లతోటలకు, వాణిజ్య పంటలకు, కూరగాయలకు వాడి
నాణ్యమైన, సరసమైన, సస్యరక్షణ పొందండి.
SUNNY NEEM
© 040-2332 0718, 98496 39747
sunnyneem@gmail.com

Good Results
వైరస్ కంట్రోల్
ఆర్గానిక్ - బ్రహ్మాస్త్రం!
100% Organic
మిరప, బొప్పాయి మొ॥
పంటలపై వచ్చు వైరస్ ను సమూలంగా
నిర్మూలించ గల ఏకైక ఆర్గానిక్ ఉత్పాదన.
అత్యుతమ మరియు దీర్ఘకాలిక పనితనం.
బల్క్ సప్లయి కలదు
93475 09999
agriorganic9999@gmail.com

Cell: 9885192243, 8639317434.
శ్రీ సాయిదేవ నర్సరీ
SSDN
Sri Sai Deva Nursery
నాణ్యమైన మొక్కలు రైతునేస్తం
బాలిరెడ్డిపల్లె రోడ్, రాఘవరాజాపురం,
రైల్వేకోడూరు మం, కడప జిల్లా.
టిష్యూకల్చర్ అరటి, శ్రీ గంధం, మలబారు
వేప, చందనం మరియు అన్నిరకాల పూల
మరియు పండ్ల మొక్కలు లభించును.
ప్రో॥ ఆర్.ప్రతాప్‌రాజు

కొబ్బర తెగులు | గుబ్బ | జెమినీ వైరస్ నివారణకు ఆర్గానిక్ మందు
GEMINI
250 ml / 1 ఎకరానికి
✦ వైరస్ సోకిన మొక్కల నుండి మిగతా మొక్కలకు సోకకుండా ఉండుటకు
✦ వైరస్ వచ్చినా కూడా మరలా కొత్త ఆకులు, చిగురు మొగ్గలు వచ్చుటకు
✦ తయారైన కాయలు పెద్దవిగా పెరిగి దిగుబడి పెంచుటకు
✦ మొదటిసారి స్ప్రేచేసిన 7 రోజులలోపు రెండవసారి స్ప్రేచేసిన యెడల 100% పనిచేస్తుంది.
గ్రీన్‌గేట్ క్రాప్‌సైన్సెస్ ప్రై.లి॥
MBR ఎస్టేట్స్, చలమయ్య స్కూల్ ప్రక్కన, సంగడి గుంట, గుంటూరు © 90 30 11 33 11

రైతు సోదరులకు శుభాకాంక్షలు
తెలంగాణ మరియు ఆంధ్ర రాష్ట్రంలో మొట్ట మొదటి
బోడకాకర (ఆకాకర) ఆడ/మగ మొక్కల నర్సరి
రైతు సోదరులకు సిరులు కురిపించే బోడకాకర / ఆకాకర/బొంత కాకర మొక్కలు (ఆడ / మగ) మరియు విత్తనములు లభించును.
నోట్ :- ఆడ మొక్క రూ. 100/-, మగ మొక్క రూ. 50/-
శ్రీ మహేశ్వర సీడ్స్
సంప్రదించవలసిన చిరునామా: ఇం.నెం.16-210/1, SBI బ్యాంక్ ప్రక్కన, మెయిన్ రోడ్, తొర్రూర్, మహబూబాబాద్.
Cell : 9618085144, 7095017181 Youtube Link: https://youtu.be/xwJYzfa3xI0

VALASUMANI FARM MACHINES (P) LTD.
వలసుమణి™ అధునాతన పంటలు నూర్పిడి యంత్రం
Tested & Certified By SRFMT & TI, Ministry of Agriculture, Govt. of India
Model: VMT 5539
Model : VMMT Standard
రూ. 3.47 లక్షల* వరకు ప్రభుత్వ సబ్సిడీ కలదు
1000 మందికి పైగా రైతులకు నమ్మకమైన వలసుమణి బహుళ పంటలు నూర్పిడి యంత్రం ప్రారంభపు ధర రూ. 2.90 లక్షలు
VMMT Standard మోడల్ పంటలు నూర్పిడి యంత్రం వరి, మొక్కజొన్న, తెల్ల జొన్న, పొద్దుతిరుగుడు, సజ్జలు, మినుములు, రాగి, ఉలవలు, సోయా, ధనియాలు మరియు వేరుశనగ వంటి ధాన్యములను వాటికై ప్రత్యేకముగా తయారు చేయబడిన పరికరములతో వేరుపరిచే సామర్థ్యం కలిగినది.
VMT 5539 మోడల్ పంటలు నూర్పిడి యంత్రం వరి, మొక్కజొన్న, తెల్ల జొన్న, మినుములు, పెసలు, శనగలు, కంది, ఉలవలు, సోయా మరియు సజ్జ వంటి ధాన్యపు రకాలను వేరుపరిచే సామర్థ్యం కలిగినది.
ఆంధ్ర ప్రదేశ్ రైతులకు మాత్రమే
వలసుమణి ఫార్మ్ మెషిన్స్ (ప్రై) లిమిటెడ్
VALASUMANI FARM MACHINES (P) LTD.
An ISO 9001:2008 Certified Company
మార్కెటింగ్ ఆఫీసు : AJ-108, 2వ వీధి, 10వ మెయిన్ రోడ్డు, అన్నానగర్, చెన్నై - 600040
రిజిష్టర్డ్ ఆఫీసు : 42, ముత్తూరు రోడ్డు, శివగిరి, ఈరోడ్ జిల్లా - 638109
ఫోన్ : 04204-240478 E-mail : sales@valasumani.com
* షరతులు వర్తిస్తాయి
ఇతర వివరాలకు 9384 85 8510
For more details: www.valasumani.com

పూల పరిశ్రమ అభివృద్ధికి...

★ దేశ వాతావరణ పరిస్థితులు, భూ భౌతిక పరిస్థితులు ప్రపంచంలో పండించే అన్నిరకాల పూలను ఏడాది పొడవునా పండించేందుకు వీలుండటం.

★ పూల పరిశ్రమలో సన్నకారు రైతుల నుంచి కార్పొరేట్ రైతులందరూ పండించుటకు వీలుగా ఉండటం.

★ ఇతర దేశాల కంటే భారత్‌లో పూల పెంపకానికయ్యే ఖర్చు చాలా తక్కువగా ఉండటం.

★ దేశంలో నైపుణ్యం లేని శ్రామికుల లభ్యత ఎక్కువగా ఉండటం.

★ ప్రపంచంలో అత్యధికంగా పూలు పండించే దేశాల్లో శీతాకాలంలో పూల పెంపకం చేపట్టకపోవటం దేశానికి బాగా లాభిస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

★ విదేశాల్లో పూల పరిశ్రమ 8-10 శాతం పెరుగుదల నమోదైతే దేశీయంగా 20-25 శాతంగా నమోదవుతోంది.

★ పూల పరిశ్రమ వల్ల ఏడాది పొడవునా ఉద్యోగ అవకాశాలు ఉండటం వల్ల కేంద్ర ప్రభుత్వం, న్యూఢిల్లీ, ముంబయి, కలకత్తా, చెన్నై, బెంగళూర్, పూణాలో పూల పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను ఏర్పాటు చేయటం జరిగింది.

★ పూల ఎగుమతిదారులకు వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (అపెడా) కూడా ఇతోధికంగా సహాయ సహకారాలను అందిస్తోంది.

పూలు పండించే రాష్ట్రాలను 9 జోన్లుగా విభజించి ఆయా ప్రాంతాల్లో లాభసాటిగా పండించే పూలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోధికంగా రైతులకు సహాయ సహకారాలను అందిస్తున్నాయి.

ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్
గులాబీ, కార్నేషన్, చామంతి, గ్లాడియోలస్

బెంగళూర్, తెలంగాణ, ఆంధ్ర.
చామంతి, కార్నేషన్, గులాబీ, ఆర్నమెంటల్ ప్లాంట్స్, ఎండుపూలు

త్రివేండ్రం, కేరళ
ఆర్కిడ్స్, ఆంథూరియం, ఫోలియేజ్ మొక్కలు

మహారాష్ట్ర, పూణే, నాసిక్
కట్‌పూలు, గ్లాడియోలస్, ఆస్టర్, ట్యూబ్‌రోజ్

సిక్కిం
ఆర్కిడ్స్, ఆంథూరియం, లిలియం, ఫోలియేజ్ మొక్కలు,

పశ్చిమబంగ (కలకత్తా)
లోటస్, కట్‌ఫ్లవర్స్, దాలియా

జమ్ముకాశ్మీర్ (శ్రీనగర్)
తులిప్స్, లిలియమ్స్, కార్నేషన్

హిమాచల్ ప్రదేశ్
కట్‌ఫ్లవర్స్, విత్తనాలు, కార్నేషన్,

తమిళనాడు-కోయంబత్తూరు
కార్నేషన్, గులాబీ, ఆర్కిడ్స్, చామంతి

తెలుగు రాష్ట్రాల్లో...

తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లో రైతులు పూల సాగు వాణిజ్య సరళిలో ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1992-93లో 3055 హెక్టార్లలో ఉన్న పూల సాగు 2010-11కు 22000 హెక్టార్లకు పెరిగి 15 ఏళ్లలో 45 శాతం సగటు వార్షిక పెరుగుదల నమోదైంది. 1998 నుంచి సురక్షిత వాతావరణంలో కట్‌ఫ్లవర్స్ ఉత్పత్తి హైటెక్ వ్యవసాయం నేపథ్యంలో అధిక పెట్టుబడులతో ప్రారంభమై పూల రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్రంలో పాలిహౌజ్‌లలో పూల పెంపకం 2014-15లో ఊపందుకొని 1500 ఎకరాలకు విస్తరించింది. అదే విధంగా ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అన్ని జిల్లాల్లో పూలు, కూరగాయలను పాలిహౌజ్‌లలో రైతులు సాగు చేస్తున్నారు.

సమస్యలు

అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఉత్పత్తి లేకపోవటం, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాకపోవటం, మౌలిక వసతులు శైశవ దశను దాటకపోవటం, పూల సాగు ఉత్సాహం మీద నీళ్లు చల్లాయి. అనేక యూనిట్లు మూతపడ్డాయి. ఆ తర్వాత కాలంలో గతానుభవాలను దృష్టిలో ఉంచుకొని పాలీహౌజ్‌ల నిర్మాణం నుంచి చివరిదశ వరకు పెట్టుబడి తగ్గించుకుంటే అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా కార్నేషన్, జర్బెరా, చామంతి, గులాబీ ఉత్పత్తి మొదలైంది.

ప్రభుత్వాల ప్రోత్సాహం

తెలుగు రాష్ట్రాల ఉద్యాన శాఖలు, ఉద్యాన విశ్వవిద్యాలయాలు అందిస్తున్న సహకారంతో 90 శాతం పాలీహౌజ్‌లలో పూలు, కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. కానీ, పూలకు సరైన మార్కెట్ ఏర్పాటు చేయకపోవటం, అధునిక శాస్త్రీయ పరిజ్ఞానం అందుబాటులో లేకపోవటం. క్రమపద్ధతిలో నాణ్యతా పరంగా గ్రేడింగ్ లేకపోవటం, వ్యాపారానికి అనువైన వాతావరణం, పూల నిల్వ చేయడానికి నిల్వ సౌకర్యం లేకపోవటం, నాణ్యమైన మొక్కలు, విత్తనాలు అందుబాటులో లేకపోవటం వంటివి తెలుగు రాష్ట్రాల్లో పూల సాగుచేసే రైతులను కుంగదీస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా పూల రైతులు మంచి దిగుబడులు లాభాలను ఆర్జించాలంటే పలు సమస్యలను పరిష్కరించాలి.

★ దేశీయంగా పాలీహౌజ్‌లలో పెంచుటకు అనువైన పూలు, కూరగాయ రకాలను వృద్ధి చేయాలి. ఈ రకాలు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండాలి.

★ పాలీహౌజ్‌లలో కూరగాయలు, పూలు, పండ్ల పెంచుటకు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని రైతులకు విశదపరచాలి.

★ ప్రాథమిక ఉత్పాదకాలు (ఎరువులు, మొక్కలు పాలిహౌజ్ నిర్మాణం వంటివి) తెలుగు రాష్ట్రాల్లో అందుబాటులో లేవు. వీటి ధరలు అమాంతంగా పెరిగాయి. అందువల్ల ఈ పరిశ్రమను అందుబాటులోకి తేవాలి.

★ ఎగుమతులకు అనువైన కట్‌ఫ్లవర్స్, ఉత్పత్తి కోసం అవసరమైన రకాలు దిగుమతి చేసుకోవాలి అంతే కాకుండా ఎగుమతులను సరళీకృతం చేయుటకు తోటల వద్దే వ్యాధిరహిత నిర్ధారణ పూర్తి చేయించాలి.

★ పూలకు గిరాకీ లేని సమయంలో నిల్వ చేయుటకు, ఎగుమతులకు అనుగుణంగా పూల రవాణాకు, శీతల గిడ్డంగులు, శీతల రవాణా వాహనాలను రాయితీ మీద ఏర్పాటు చేయాలి.

★ మార్కెట్ పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించడం, అంతర్జాతీయ గిరాకీకి తగ్గట్టు ఉత్పత్తిని సకాలంలో, సరైన పరిమాణంలో ఉత్పత్తి చేయటం వంటి విషయాలను రైతులకు సదస్సులు, పూల ప్రదర్శనల ద్వారా చేరవేయాలి.

★ అధునిక పద్ధతిలో పూలసాగు గురించి ఉత్పత్తి స్థాయిలో ముఖ్యంగా గ్రీన్‌హౌజ్‌లలో గ్రేడింగ్ ప్యాకింగ్, నిల్వ అంశాల్లో స్పష్టత కల్పించాలి.

★ రాష్ట్రాల్లో, దేశంలో కూడా పూల వినియోగం బాగా పెరిగింది. పట్టణీకరణ వ్యవస్థలో వినియోగదారునికి అందుబాటులో పూల లభ్యత పెంచితే దేశీయ మార్కెట్‌ను బాగా పెంచవచ్చు.

★ ప్రభుత్వ సంస్థలైన జాతీయ ఉద్యాన బోర్డు జాతీయ ఉద్యాన మిషన్, అపెడా, నాబార్డు ఇతోధికంగా రైతుకు సహాయ సహకారాలు అందిస్తే రైతు, దేశం బాగా వృద్ధి చెందుతాయి.

డా. రావి చంద్రశేఖర్,
విస్తరణ మాజీ సంచాలకులు,
తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం


G. GAYATHRI
GOT STATE 1ST RANK
IN TS INTER MEC EXAMS
(2018 RESULTS)
STATE 1 ST
MEC
RANK
G. GAYATHRI
HT.NO. 1861129064
MEC
Marks
495
500
AS YOU ALL KNOW THAT
AP INTER BOARD STARTED
GIVING GRADES INSTEAD OF
MARKS FROM THIS YEAR.
OUR 2018 AP INTER MEC RESULTS.
393 STUDENTS
10/10 GPA
217 STUDENTS
9.83/10 GPA
MARVELLOUS VICTORY.
Our students secured
State 1st
in Inter MEC for 15 times.
OUR STUDENTS WHO TURNED AS ALL INDIA
TOPPERS IN THE LAST 3 CA CPT EXAMS
N. Sai Krishna
H. No. 755581
197/200
B. Thriveni
H. No. 738668
197/200
N. Sai Ramakrishna
H. No. 738764
197/200
K. RAMYA SRI
H. No. 754426
196/200
M. Viswanatha Reddy
H. No. 752964
195/200
M. Sai Nithish
H. No. 740258
195/200
S. Akhil Nandan
H. No. 739230
195/200
J. Gnana Pradeep
H. No. 749142
195/200
T. Hemant Kumar
H. No. 128036
195/200
K. Deepak Jain
H. No. 826236
191/200
K. Vamsi
H. No. 826146
191/200
THE SUPREME OF CA CPT RESULTS
MASTER MINDS
CA • CMA • CS • MEC • CEC
GUNTUR | RAJAHMUNDRY | KURNOOL | VIZAG | NELLORE
HYDERABAD | VIJAYAWADA | TIRUPATHI
Cell:
98851
25025/26
www.mastermindsindia.com
masterminds for ca
YouTube masterminds forca



ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం

కొన్ని పనులు ఎంత అనుకున్నా కావు. దశాబ్దాలుగా కాగితాల్లోనే మగ్గిపోతాయి. కానీ కొన్ని మాత్రం అనూహ్యంగా తెరమీదకు వచ్చి కార్యరూపం దాల్చుతాయి. అటువంటిదే పోలవరం ప్రాజెక్టు. రాష్ట్ర విభజన తదనంతర పరిణామాల్లో రాష్ట్రానికి దక్కిన ఏకైక వరం పోలవరం. వాస్తవానికి ఈ ప్రాజెక్టు ప్రతిపాదన ఇప్పటిది కాదు. ఇది 1941లోనే తెరమీదకు వచ్చింది. ఆంధ్ర ప్రాంతం అప్పుడు మద్రాసు రాష్ట్రంలో భాగంగా ఉంది. మద్రాసు రాష్ట్ర చీఫ్ ఇంజనీరు ఎల్.వెంకటకృష్ణ అయ్యర్ దీనిపై సర్వే చేసి పోలవరం ప్రాజెక్టు కడితే 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చుని, 40 మెగా వాట్ల జలవిద్యుత్ అందుబాటులోకి వస్తుందని ప్రతిపాదించారు. అప్పటి ధరల ప్రకారం రూ.6.5 కోట్ల వ్యయం అవుతుందని లెక్కించారు. కానీ దీనిపై ఏళ్ల తరబడి అడుగు ముందుకు పడలేదు. అదిగో పోలవరం.. అంటూ గత ప్రభుత్వాలు హడావుడి చేశాయి కానీ చేసిందేమీ లేదు. రాష్ట్ర విభజనతో నష్టపోతున్న ఆంధ్ర ప్రజల కన్నీళ్లు తుడవడానికి 'విభజన చట్టం'లో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. దీంతో ఈ ప్రాజెక్టుకు కదలిక వచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎలాగైనా దీన్ని పూర్తిచేయాలనే పట్టుదలను ప్రదర్శిస్తోంది. దీంతో పోలవరం సార్థకమయ్యే సానుకూలత వచ్చింది. ఇతర రాష్ట్రాల నుంచి అభ్యంతరాలు, పర్యావరణం-పునరావాసం ఇబ్బందులు, నిధుల కొరత ఉన్నప్పటికీ.. వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది చివరి నాటికి దీన్ని పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని తపన పడుతోంది. అదే జరిగితే ఒక ఇంజనీరింగ్ అద్భుతాన్ని ఆవిష్కరించినట్లు అవుతుంది. స్వతంత్ర భారతావనిలో ఇంత త్వరగా ఒక బహుళార్థక సాధక నీటిపారుదల ప్రాజెక్టు పూర్తయిన దాఖలాలు లేవు.

ఇదీ చరిత్ర..

★ గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్ ఒప్పందం నిబంధనలను పాటించడానికి.. అన్నట్లుగా 1980లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి టి.అంజయ్య పోలవరం ప్రాజెక్టు శంకుస్థాపన చేశారు. కానీ దాన్ని చేపట్టాలని ఏనాడూ అనుకోలేదు.

★ 2004 నుంచి 2014 వరకూ కొన్ని పనులు జరిగాయి. కానీ ఆ పనులు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించినవి కావు. కాలువల తవ్వకం వంటి మట్టి పనులు మాత్రమే. హెడ్‌వర్క్స్, స్ట్రక్చర్లు, టన్నెల్స్ నిర్మాణం తదితర ముఖ్యమైన ప్రాజెక్టు పనుల్లో ప్రగతి లేదు.

★ 2014 తర్వాత ప్రాజెక్టు నిర్మాణం వేగాన్ని సంతరించుకుంది. కేంద్రం దీన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడంతోపాటు ప్రాజెక్టుకు అడ్డంకులు ఎదురుకాకుండా 7 ముంపు మండలాలను విభజిత ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రత్యేకంగా పోలవరం అథారిటీని ఏర్పాటు చేసింది.

★ అన్నింటికీ మించి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంకల్పించింది.

★ గత రెండేళ్లలో పోలవరానికి ఒక రూపు వచ్చింది. ప్రధాన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పోలవరం కల నిజమవుతుందనే నమ్మకం కలుగుతోంది.

నిజంగా వరమే... పోలవరం ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. కొత్తగా లక్షలాది ఎకరాల భూమికి సాగునీరు అందించడంతో పాటు

ష్ణా, గోదావరి డెల్టా ఆయకట్టు ప్రాంతాన్ని స్థిరీకరించవచ్చు. నదుల నుసంధానం- అనే జాతీయ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా, గోదావరి నదు ను కలిపినట్లు అవుతుంది. దీనివల్ల గోదావరి నుంచి కృష్ణానదికి 80 ఎంసీల నీరు మళ్లించే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రానికి ఆర్థికంగా ంతో ప్రాధాన్యం ఉన్న 'జ్యూవెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్' అని పేరున్న శాఖ నగరానికి తాగునీరు అందించవచ్చు. ఇదే కాకుండా పోలవరం లువలకు సమీపంలోని 540 గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు ర్చవచ్చు. పోలవరం వద్ద గోదావరి నీటిని తీసుకొని కృష్ణానదికి తీసుకు చ్చి, అక్కడి నుంచి పెన్నా వరకూ ఈ నీటిని తీసుకువెళ్లే అవకాశం ంది. తద్వారా ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతటికీ గోదావరి టిని అందించినట్లు అవుతుంది. ఇదొక్కటే కాదు. పోలవరం ప్రాజెక్టు ద్ద అతిపెద్ద జలవిద్యుత్తు కేంద్రాన్ని నిర్మిస్తున్నారు.

ప్రాజెక్టు ప్రత్యేకతలు

ంచనా వ్యయం: (2013-14 లెక్కల ప్రకారం): రూ. 58,319 కోట్లు.

ేకరించాల్సిన భూమి: 1.62 లక్షల ఎకరాలు.

టి సామర్థ్యం: 194 టీఎంసీలు.

ద్యుదుత్పత్తి: 960 మెగావాట్లు.

ాగునీరు: 15.20 లక్షల ఎకరాలు.

ఆయకట్టు స్థిరీకరణ: 23.50 లక్షల ఎకరాలు.

శాఖకు నీటి అవసరాలు: 23.44 టీఎంసీలు.

డమకాల్వ: 1815 కిలోమీటర్ల పొడవు. తూర్పు గోదావరి, విశాఖ జిల్లా ల్లోని పొలాలకు సాగునీరు.

కుడి కాల్వ: 174 కిలోమీటర్లు. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో డెల్టాకు సాగునీరు.

స్పిల్‌వే: 48 ఇనుప గేట్లతో స్పిల్ వే నిర్మాణం.

డయాఫ్రం వాల్: పోలవరం ప్రాజెక్టు వద్ద భూమిలోపల రాతిపొర తగిలే వరకూ నిర్మించే అడ్డుగోడ. దీన్ని 1.5 మీటర్ల మందంతో 1440 మీటర్ల పొడవున నిర్మిస్తున్నారు.

ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్: డయాఫ్రం వాల్ పైన మట్టి, రాళ్లతో చేపట్టే నిర్మాణం.

జాతీయ ప్రాజెక్టుల్లో ప్రత్యేకం

దేశవ్యాప్తంగా 16 జాతీయ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అందులో పోలవరంతో పాటు పశ్చిమ బెంగాల్‌లోని తీస్తా బ్యారేజ్, ఉత్తరప్రదేశ్‌లోని సరయూ సహర్ పరియోజన, మహారాష్ట్రలోని గోసిఖుర్ద్ ఇరిగేషన్ ప్రాజెక్టు, పంజాబ్‌లో షాపూర్‌కంది డ్యామ్.. తదితర ప్రాజెక్టులు ఉన్నాయి. కానీ ఇతర జాతీయ ప్రాజెక్టులతో పోల్చితే అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేసుకుంటున్నదిగా పోలవరానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికి ప్రధాన కారణం ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం. రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు జీవనాడి అవుతుందని గుర్తించి నిధుల కొరత ఎదురైనా అన్ని శక్తియుక్తులు కూడదీసుకొని పనులకు అంతరాయం లేకుండా కొనసాగిస్తోంది. ప్రభుత్వం దీనిపై 06.10.2018 నాటికి రూ.14,902 కోట్లు ఖర్చు చేసింది. దీన్ని కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత పెట్టిన వ్యయం రూ.9,766 కోట్లు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు రూ.6,727 కోట్లు ఇచ్చింది. ఇంకా రూ.3,039 కోట్లు రావాల్సి ఉంది.

భూసేకరణ-పునరావాసం

★ పోలవరం ప్రాజెక్టు ముంపువల్ల ఖాళీ చేయాల్సిన గ్రామాలు, ప్రజల సంఖ్య ఎంతో అధికం. దాదాపు తొంభై వేలకు పైగా కుటుంబాలు లక్షన్నర ఎకరాల భూముల్ని వదులుకొని పక్కకు వెళ్లాల్సి వస్తుంది. అందువల్ల పునరావాస చర్యలపై ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోంది.

★ పదేళ్ల క్రితం వేసిన ప్రాజెక్టు అంచనాల్లో 20 శాతం నిధులను మాత్రమే రైతులకు, ఇతరులకు పునరావాసం కింద అందించాల్సి వస్తుందని ప్రతిపాదించారు. కాని ధరలు అధికం కావటం, కొత్త భూసేకరణ చట్టం కింద పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అంచనా వ్యయం పదిరెట్లు పెరిగింది.

★ 2010-11 అంచనాల ప్రకారం భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ (రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) కోసం రూ.2,934 కోట్లు అవుతుందని భావించగా, 2013-14 నాటికి అది రూ.33,051 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకూ ప్రభుత్వం- భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.5,876 కోట్లు ఖర్చు చేసింది. రైతులకు ఎకరాకు ఇచ్చే నష్టపరిహారం రూ. ఒక లక్ష - ఒకటిన్నర లక్షల నుంచి రూ.10 లక్షలు - రూ.15 లక్షలకు పెరిగింది.

★ పునరావాసం పొందిన లబ్ధిదారుల్లో ఎస్సీలు 25,782 మంది, ఎస్టీలు 94,370 మంది ఉన్నారు.

★ ఈ ప్రాజెక్టు వల్ల ముంపునకు గురయ్యే 371 గ్రామాల్లో ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రాంతంలో ఉన్న 15 గ్రామాల ప్రజలకు ముందుగా పునరావాసం కల్పించారు.

★ మొదటి దశలో చేపట్టాల్సిన 74 పునరావాస కాలనీల నిర్మాణంలో 26 పూర్తి కాగా, మరో 46 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయి. పునరావాస కాలనీ నిర్మాణాలన్నింటినీ వచ్చే ఏడాది వ్యవధిలోగా పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

★ ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ముంపు నివారించటానికి రక్షణ కట్టలు కట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు సాగిస్తున్నారు. అంతేకాక దీనికి తగిన పరిష్కారాన్ని చూపాల్సిందిగా కేంద్ర అటవీ- పర్యావరణ మంత్రిత్వశాఖను కేంద్ర ప్రభుత్వం కోరింది.

ప్రతి సోమవారం పోల'వారం' వచ్చే మార్చి నాటికి గ్రావిటీ ద్వారా పోలవరం నీరందించాలని, వచ్చే ఏడాది చివరి నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలగా ఉంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ప్రతి సోమవారాన్ని పోల'వారం'గా మార్చుకున్నారు. ఆ రోజున ప్రాజెక్టు పనులను సమీక్షిస్తున్నారు. ఈ సమీక్షల్లో ప్రాజెక్టు పనుల తీరుతెన్నులను వి శ్లేషించడంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలును ప్రధానాంశంగా తీసుకుంటున్నారు. టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించి ప్రాజెక్టు యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఆయన దాదాపు పాతిక సార్లు ప్రాజెక్టు సైట్‌ను సందర్శించారు. ఇప్పటి వరకూ హెడ్‌వర్క్స్‌లో 45.31 శాతం, కనెక్టివిటీ విషయంలో 59.04 శాతం, ఎడమకాల్వ పనులు 65 శాతం, కుడికాల్వ పనులు 91 శాతం పూర్తయ్యాయి. ప్రాజెక్టు మొత్తం మీద అన్ని విభాగాల్లో కలిసి దాదాపు 58 శాతం పనులు పూర్తయ్యాయి.

'ఉక్కు' సంకల్పం

పోలవరం ప్రాజెక్టులో ఎన్నో రికార్డులు నమోదవుతున్నాయి. ఈ ప్రాజెక్టులో 'స్పిల్‌వే' అత్యంత ముఖ్యమైన నిర్మాణం. దీనికి భారీ పరిమాణంలో స్టీలు, సిమెంటు, ఇసుక అవసరమే కాకుండా ప్రణాళికాబద్ధమైన కృషి, అమలు కీలకం. దీన్ని ప్రాజెక్టు ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు రికార్డు స్థాయిలో నిర్మించారు. ఈ ఏడాది జూన్‌లో 24 గంటల వ్యవధిలో 11,158 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు పనిని విజయవంతంగా పూర్తిచేసి రికార్డు సృష్టించారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ప్రాజెక్టుల నిర్మాణంలో నమోదైన రెండో రికార్డు. చైనాలో యాంగ్జీ నదికి అడ్డంగా నిర్మించిన త్రీ గోర్జెస్ డ్యామ్ నిర్మాణ సమయంలో అక్కడి ఇంజినీర్లు 13,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు పని పూర్తి చేసి రికార్డు నెలకొల్పారు. ఆ తర్వాత రికార్డు పోలవరానిదే. దీనికోసం 6,500 మంది కార్మికులు అలుపు అనేదే లేకుండా శ్రమించారు. మూడు బ్యాచింగ్ ప్లాంట్లు విరామం లేకుండా పనిచేశాయి. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే, స్పిల్‌వే చానల్ నిర్మాణం కోసం 30 లక్షల క్యూబిక్ మీటర్ల సిమెంటు కాంక్రీటు అవసరమని అంచనా. దీన్ని వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

గోదావరి, పెన్నా వయా కృష్ణా

నదుల అనుసంధానం మనదేశంలో ఎన్నో ఏళ్లుగా ప్రతిపాదనలో ఉన్న అంశం. ఈ దిశగా చేసింది శూన్యం. దక్షిణాది రాష్ట్రాల్లో అయితే నదుల అనుసంధానం విషయంలో ఒక్క అడుగు అయినా ముందుకు పడలేదు. కానీ పోలవరం ప్రాజెక్టుతో దానికి శ్రీకారం చుట్టినట్లు అవుతోంది. గోదావరిలో మిగులు జలాలు దాదాపు 90 శాతం వరకూ ఏటా వృథాగా సముద్రంలో కలిసిపోతున్నాయి. ఈ నీటిని వాడుకుని వృథాను అరికట్టేందుకు ఇంతవరకు గట్టి ప్రయత్నాలు జరగలేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో వృథాను అరికట్టి గోదావరి జలాలను కృష్ణా నదిలోకి తరలించవచ్చు. అంతటితో ఆగకుండా అక్కడి నుంచి పెన్నా నదికి తీసుకువెళ్లటానికి అవకాశం ఉంది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రధానమైన నదులను అనుసంధానం చేసి దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు అవుతుంది. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ కృషిని అక్కడితో నిలిపివేయకుండా నదుల అనుసంధానంపై దృష్టి పెట్టేందుకు సిద్ధమవుతోంది. గోదావరి నీటిని కృష్ణా మీదుగా పెన్నా నది వరకూ తీసుకువెళ్లేందుకు రూ.1 లక్ష కోట్ల అంచనా వ్యయంతో ఒక బృహత్కార్యానికి శ్రీకారం చుట్టబోతోంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా.. ఒకటి, రెండు దశాబ్దాల నాటికి అయినా ఈ కల పూర్తయితే 'అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్' అనే సార్థక నామాన్ని రాష్ట్రం సుస్థిరం చేసుకోగలుగుతుంది...

డి. ఎన్. ప్రసాద్
సీనియర్ అసోసియేట్ ఎడిటర్, ఈనాడు



Enquiry For
Borewell and Casing Pipes

A.P :7893858899,7093323467
Telangana :9959094078

Enquiry For
Agriculture Pipes

A.P : 8790308899
Telangana : 7893798899

తెలంగాణ వరం కాళేశ్వరం

తెలంగాణలో అత్యధిక ఆయకట్టుకు నీటిని సరఫరా. హైదరాబాద్ జంట నగరాలతో సహా వందల గ్రామాలకు తాగునీరు. దేశంలోనే అత్యధిక వ్యయంతో అతివేగంగా నిర్మితమవుతున్న ప్రాజెక్టు. ఒక ఎకరా ఆయకట్టుకు నీటి సరఫరా చేయడానికి అత్యధికంగా విద్యుత్తు ఛార్జీ. నిర్వహణ వ్యయమయ్యే ప్రాజెక్టు.. ఇన్ని ప్రత్యేకతలతో కూడింది కాళేశ్వర ఎత్తిపోతల పథకం. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి నిర్మాణం పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోంది. కేవలం మూడేళ్లలోనే సుమారు రూ. 40 వేల కోట్లు ఈ ప్రాజెక్టుపైనే ఖర్చు చేసింది. దేశంలో ఇప్పటివరకు ఒక ప్రాజెక్టుపైన ఇంత తక్కువ సమయంలో ఇంత భారీ మొత్తం ఖర్చు పెట్టిన ప్రాజెక్టు ఇంకొకటి లేదు. ఒక్కో ప్రాజెక్టు పూర్తి చేయడానికి దశాబ్దాలు పడుతుండగా, ఈ భారీ ప్రాజెక్టును మాత్రం ఐదారేళ్లలో పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. నిర్మాణంలో ఉండగానే ఈ ప్రాజెక్టు జాతీయ దృష్టిని ఆకర్షించింది. తెలంగాణలో 31 జిల్లాలు ఉండగా, 13 జిల్లాల్లోని 18.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు ఈ ప్రాజెక్టు పరిధిలో ఉంది. తరచూ నీటి సమస్యను ఎదుర్కొనే శ్రీరామసాగర్, నిజాంసాగర్, సింగూరు ఆయకట్టు స్థిరీకరణకు కూడా ఈ ప్రాజెక్టు దోహద పడుతుంది. నామమాత్రంగా కూడా సాగునీటి వసతి లేని ఉమ్మడి మెదక్ జిల్లాకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

చరిత్ర ఇదీ..

వర్షాధారంపై ఆధారపడిన ప్రాంతానికి సాగునీటిని సరఫరా చేసేందుకు 2007 మే లో అప్పటి ప్రభుత్వం ప్రాణహిత - చేవెళ్ల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజి నిర్మించి 12 లక్షల ఎకరాల ఆయకట్టుకు, హైదరాబాద్ తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీటిని సరఫరా చేసేందుకు రూ. 17.875 కోట్లతో పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఏడాదిన్నరకే దీనిని సవరించి ఎల్లంపల్లి రెండోదశ కిం ఉన్న ఆయకట్టును కూడా కలిపి 16.4 లక్షల ఎకరాలతో 2008 డిసెంబరు సవరించిన పరిపాలనా అనుమతి ఇచ్చింది. మళ్లీ దీనిని రూ. 40,300 కోట్ల పెంచింది. పనులకు టెండర్లు కూడా పిలిచింది. కొన్ని పనులు ప్రారంభ య్యాయి. 2012లో మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల మ ఒప్పందం కూడా జరిగింది. అయితే తుమ్మిడిహట్టి వద్ద నిర్మించే బ్యారేజీ వ మహారాష్ట్రలో ముంపు ప్రాంతం ఎక్కువగా ఉందంటూ ఆ రాష్ట్రం, నీ లభ్యత విషయంలో జలసంఘం, నీటిపారుదల శాఖ అధికారుల మధ్య ఉత్త ప్రత్యుత్తరాలతో ముందుకు పడలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణ అవసరాలకు త ట్లుగా నిధులు కేటాయించలేని పరిస్థితి కూడా నెలకొంది. మహారాష్ట్ర భాజపా, తెలంగాణలో తెరాస అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రుల ముఖ్యమంత్రుల స్థాయిలో సమావేశాలు జరిగాయి. అయితే ముంపు వి యంలో మహారాష్ట్ర గట్టిగా ఉండటంతో తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణ జాప్యం జరిగే అవకాశం ఉందన్న నిర్ణయానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆ ప్రత్యామ్నాయంపై దృష్టిపెట్టారు. చర్చలు, సంప్రదింపుల తర్వాత ప్రాణహి నది గోదావరిలో కలిసే కాళేశ్వరం దిగువన బ్యారేజి నిర్మించి నీటిని మళ్లి చాలని నిర్ణయం తీసుకుంది. దీనికి మహారాష్ట్ర కూడా సానుకూలంగ స్పందించడంతో రీ డిజైన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

శరవేగంగా...

ప్రాణహిత - చేవెళ్లను రీ డిజైన్ చేసి కాళేశ్వరం ఎత్తిపోతల పథకంగా చే

ట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం శరవేగంగా పనులను చేపట్టింది. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు గోదావరి నదిలోనే నీటి నిల్వ చేసి ఎల్లంపల్లికి ఎత్తిపోయడానికి వీలుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద మూడు బ్యారేజీలను, మూడు ఎత్తిపోతల పనులను చేపట్టి రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. ఈ పనులను ఊహించని వేగంగా గుత్తేదారులతో చేయించింది. ఇప్పటికే ప్రధాన పనులు పూర్తయ్యి మోటార్లు అమర్చే పనులు జరుగుతున్నాయి. కొన్ని లిఫ్టుల్లో మోటార్లను ప్రయోగాత్మకంగా పరిశీలించడం కూడా పూర్తయ్యింది. వచ్చే ఖరీఫ్ నాటికి మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నీటిని మళ్లించే అవకాశాలున్నాయి. రోజుకు రెండు టీఎంసీల చొప్పున 90 రోజుల్లో 180 టీఎంసీలను మేడిగడ్డనుంచి ఎల్లంపల్లికి మళ్లిస్తారు. భవిష్యత్తులో రోజూ మూడు టీఎంసీల నీటిని మళ్లించాలన్నది లక్ష్యం. ఎల్లంపల్లి నుంచి శ్రీరాంసాగర్ వరద కాలువలో భాగంగా నిర్మించిన మిడ్‌మానేరుకు మళ్లించి, అక్కడి నుంచి దిగువన కొత్తగా నిర్మిస్తోన్న రిజర్వాయర్ల ద్వారా ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తారు. ఎల్లంపల్లి నుంచి మధ్యమానేరు వరకు సొరంగమార్గాలు, ఎత్తిపోతల పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఒక్కో మోటారు 135 మెగావాట్ల సామర్థ్యంతో ఒక్కో పంపుహౌస్‌లో ఆరు మోటార్లను అమర్చుతున్నారు. ఇప్పటి వరకు ఎత్తిపోతల పథకాల్లో అత్యధిక సామర్థ్యం కలిగిన మోటార్లను అమర్చుతున్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఒక్కో మోటారు 145 మెగావాట్ల సామర్థ్యంతో అమర్చనున్నారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు పనులను అత్యంత వేగంగా పూర్తి చేయించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంది. అన్ని పనులను సమాంతరంగా చేయించడమే కాదు రోజువారీ లక్ష్యాలను కూడా నిర్దేశించింది.

మధ్యమానేరు దిగువన రిజర్వాయర్ల నిర్మాణ పనులను, సొరంగాలు, కాలువల పనులను కూడా వేగంగా చేయిస్తోంది. వచ్చే ఖరీఫ్‌లో మేడిగడ్డ నుంచి నీటిని మళ్లించినా, ఈ ప్రాజెక్టు కింద నిర్దేశించిన ఆయకట్టుకు నీరందడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ఈ పనులను నిధుల సమస్య రాకుండా ఉండేందుకు ప్రభుత్వం బ్యాంకుల నుంచి రుణం తీసుకుంది. ప్రతి సంవత్సరం సాగునీటి రంగానికి బడ్జెట్‌లో రూ. 25వేల కోట్లు కేటాయించినా, ఇందులో రూ. 15వేల కోట్లకు మించి ఇచ్చే పరిస్థితి లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి అత్యధికంగా ఇచ్చినా రూ. నాలుగైదువేల కోట్లకు మించి బడ్జెట్ నుంచి ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. ఏటా కనీసం రూ. 20వేల కోట్లు ఖర్చు చేస్తే కానీ పనులు అనుకొన్నట్లుగా జరగవు. దీంతో బ్యాంకుల నుంచి తీసుకొన్న రుణంపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడింది. ఇప్పటివరకు రూ. 40 వేల కోట్లు ఖర్చు చేస్తే ఇందులో రూ. 25వేల కోట్లకు పైగా బ్యాంకులనుంచే.

పెరిగిన రిజర్వాయర్ల సామర్థ్యం...

ప్రాణహిత-చేవెళ్లలో తక్కువ సామర్థ్యం గల ఆన్‌లైన్ రిజర్వాయర్లను మాత్రమే ప్రతిపాదించారు. వచ్చిన నీటిని వచ్చినట్లుగా ఆయకట్టుకు విడుదల చేస్తాం కాబట్టి ఎక్కువ నీటి నిల్వతో రిజర్వాయర్లు అవసరం లేదంటూ కేవలం 16 టిఎంసీల సామర్థ్యంతో చేపట్టారు. అయితే ఇంత ప్రాజెక్టులో రిజర్వాయర్లు అవసరమని భావించిన ప్రభుత్వం 16 రిజర్వాయర్లను నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు. ఇందులో 50 టీఎంసీలతో చేపట్టిన మల్లన్నసాగర్, 15 టీఎంసీలతో చేపట్టిన కొండపోచమ్మ సాగర్ పెద్దవి. రిజర్వాయర్ల వల్ల నిర్వాసితులయ్యే గ్రామాల ప్రజలు వీటిని తీవ్రంగా వ్యతిరేకించారు. రోజుకు రెండు టీఎంసీల నీటిని మళ్లిస్తే అంతకంటే ఎక్కువ అవసరాలు ఉన్నాయి. అలాంటప్పుడు ఇంత భారీ రిజర్వాయర్ల అవసరమా అంటూ ఆందోళనకు దిగారు. దీంతో ప్రభుత్వం 2013 భూసేకరణను పక్కనపెట్టి, రైతులే స్వయంగా ప్రాజెక్టుకు భూములు ఇస్తూ ప్రభుత్వానికి రిజిస్టర్ చేయించేలా జీఓ తెచ్చింది. దీనికి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లడంతో ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి మరో చట్టం తెచ్చింది. దీనికి కేంద్రం కూడా ఆమోదం తెలిపింది. ఇందులో పునరావాసాన్ని చేర్చింది. దీనిని కూడా వ్యతిరేకిస్తూ 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని నిర్వాసితులు ఆందోళన చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం చట్టం ద్వారా భూములను సేకరిస్తూ రిజర్వాయర్ల నిర్మాణాలను కొనసాగిస్తోంది.

వేగంగా అనుమతులు...

కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి కేంద్ర జలసంఘం నుంచి అన్ని అనుమతులు వేగంగా వచ్చాయి. ప్రాణహిత - చేవెళ్ల ఎత్తిపోతల పథకానికి మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఒప్పందం జరిగినా, కేంద్ర జలసంఘం అవసరమైన అనుమతులు పూర్తిస్థాయిలో రాలేదు. మహారాష్ట్ర అంగీకార సమస్య, నీటి లభ్యతను పరిగణలోకి తీసుకొని పునరాకృతి ద్వారా కాళే

అమరావతి ప్యూర్ ఫుడ్స్
(A Unit of Service Health Organisation - S.H.O.)
A.O.: S.H.O. బిల్డింగ్, 2/1, బ్రాడీపేట, గుంటూరు - 2, , Ph: 0863-2242995, Cell: 98483 91212
E-mail: sevasho@gmail.com ★ visit us: www.amaravathipurefoods.com
Manufactures of Chilli Powder, Turmeric Powder, Millets, Flour, Ravva and Millet Biscuits.
రైతులకు మనవి: రాగులు, సజ్జలు, జొన్నలు, సామలు, ఊదలు, కొర్రలు, వరిగలు, అరికెలు బల్క్‌గా కొనబడును. స్వయంగా సంప్రదించగలరు.
Flot No. 101 & 102, Amaravathi Towers, Dharanikota(Vil), Amaravathi (Md), Guntur Dt. A.P.
Dr. Tata Seva Kumar, M.B., B.S., Chief Executive Officer

ప్రతిపాదిత ఆయకట్టు వివరాలు

జిల్లా		ఆయకట్టు (ఎకరాల్లో)
కరీంనగర్	-	800
రాజన్న సిరిసిల్ల	-	141205
సిద్దిపేట	-	380399
మెదక్	-	259808
యాదాద్రి	-	232993
నల్గొండ	-	29169
సంగారెడ్డి	-	180026
నిజామాబాద్	-	167800
జగిత్యాల	-	19500
కామారెడ్డి	-	234000
నిర్మల్	-	100000
మేడ్చల్	-	50000
పెద్దపల్లి	-	30000
మొత్తం	-	18,25,700
శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండో దశ, నిజాంసాగర్, సింగూరు ప్రాజెక్టుల కింద ఆయకట్టు స్థిరీకరణ	-	1882970
కొత్త ఆయకట్టు + స్థిరీకరణ	-	37,08,670

ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.80,500కోట్లు

నిర్మాణాలు	-	3 బ్యారేజీలు,
రిజర్వాయరు	-	15
లిఫ్టులు	-	20
నీటి నిల్వ సామర్థ్యం	-	141 టీఎంసీలు
భూ సేకరణ	-	80 వేల ఎకరాలు
అటవీ భూమి	-	3050 హెక్టార్లు
నిర్వాసిత కుటుంబాలు	-	6200

నీటి వినియోగం ఇలా...

కొత్త ఆయకట్టుకు	-	134.5 టీఎంసీలు
స్థిరీకరణకు	-	34.5 టీఎంసీలు
హైదరాబాద్ తాగునీటికి	-	30 టీఎంసీలు
నీటి ప్రవాహ మార్గంలో గ్రామాలకు	-	10 టీఎంసీలు
పరిశ్రమలకు	-	16 టీఎంసీలు
ఆవిరి నష్టాలు	-	12 టీఎంసీలు
మొత్తం నీటి వినియోగం	-	237 టీఎంసీలు

శ్వరం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం కేంద్రం నుంచి అన్ని అనుమతులను వేగంగా తెచ్చింది. 2017 అక్టోబరు 30న నీటి లభ్యత అనుమతి లభించింది. పునరాకృతిలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద 284.3 టీఎంసీల నీటి లభ్యత ఉందని అనుమతి ఇచ్చిన జల సంఘం తర్వాత వరుసగా అన్ని అనుమతులు ఇచ్చింది. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల భాగంగా తుమ్మిడిహట్టి నిర్మించ తలపెట్టిన బ్యారేజీ వద్ద 165.38 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని 2015లో జలసంఘం నివేదించింది. దీనికంటే ఎక్కువగా మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఉంటుందని పేర్కొంది. ఈ ఏడాది జూన్ 14న జలసంఘం సాంకేతిక సలహా మండలి (టీఏసీ) అనుమతి లభించింది. దీంతో అన్ని అనుమతులు వచ్చినట్లయ్యింది. ఇంత భారీ ప్రాజెక్టుకు, అంతర్ రాష్ట్ర ప్రాజెక్టుకు ఇంత వేగంగా జలసంఘం నుంచి అన్ని రకాల అనుమతులు రావడం విశేషం.

అధికంగా విద్యుత్తు ఖర్చు

ఈ భారీ ఎత్తిపోతల పథకం నిర్వహణకు భారీగా విద్యుత్తు అవసరం అవుతుంది. మొత్తం 13558 మిలియన్ యూనిట్ల విద్యుత్తును వినియోగించాల్సి ఉంది. 18.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 18,82,970 ఎకరాల స్థిరీకరణ లక్ష్యం. స్థిరీకరణ ఆయకట్టుకు 25 శాతం నీటిని కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా సరఫరా చేయాల్సి ఉంటుంది. మోటార్లు అన్ని రోజులూ 24 గంటలు నడవాల్సిన అవసరం ఉండదని, 75 శాతం విద్యుత్తుతో ఆయకట్టుకు నీటిని సరఫరా చేయవచ్చని నీటిపారుదల శాఖ అంచనా వేసింది. యూనిట్ విద్యుత్తు ధర రూ. మూడు చొప్పున రూ.4,067 కోట్లు ఖర్చు వస్తుందని డీపీఆర్‌లో వెల్లడించింది. అయితే ఇందులో 75 శాతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలంటూ ఎకరాకు రూ. 13,284గా పేర్కొంది. రెగ్యులేటరీ కమిషన్ ఇటీవల ఆమోదించిన ప్రకారం ఎత్తిపోతల పథకాలకు సరఫరా చేసే యూనిట్ విద్యుత్తు ధర రూ.6.40. దీని ప్రకారం ఏడాదికి మొత్తం రూ. 6,508 కోట్లు ఖర్చు కానుండగా, ఎకరాకు నీటిని సరఫరా చేయడానికి అయ్యే ఖర్చు రూ. 28,339గా నీటిపారుదల శాఖ అంచనా వేసింది. అయితే ఇది ఇంకా ఎక్కువగా ఉంటుందని విద్యుత్తు రంగ నిపుణుల అంచనా. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద నీటిని సరఫరా చేయాల్సిన ఆయకట్టులో వరి 20 శాతం లోపే ఉంది. మిగిలినవి ఆరుతడి పంటలే. దశాబ్దాల పాటు వర్షాభావంతో ఆరుతడి పంటలు సాగు చేసుకొని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు, ఈ ప్రాజెక్టు ద్వారా అందే నీటితో వరిసాగుకే ఎక్కువగా మొగ్గుచూపే అవకాశం ఉంది. ఇది జరిగితే పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీటిని స[illegible] ఫరా చేయడం వీలుకాక విద్యుత్తు వ్యయ[illegible] మరింత పెరిగే అవకాశం ఉంది.

ఇంకా పెరగనున్న వ్యయం...

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణ వ్యయ[illegible] ఇంకా పెరగనుంది. ప్రాణహిత - చేవెళ్ల అం[illegible] నాలు మూడుసార్లు మారి రూ.40,300 కోట్లక[illegible] చేరగా, తెలంగాణ ప్రభుత్వం అధికారంలో[illegible] వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టును రీ డిజైన్ చేసింది[illegible] ప్రాణహిత - చేవెళ్లను ప్రాజెక్టును ప్రాణహి[illegible] ప్రాజెక్టుగా మార్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా[illegible] పరిమితం చేసింది. ప్రాణహిత నది గోదావరిల[illegible] కలిసిన తర్వాత కాళేశ్వరం దిగువన మేడిగడ్డ వ[illegible] బ్యారేజి నిర్మించి ఎల్లంపల్లికి నీటిని మళ్లించేల[illegible] పునరాకృతి చేసింది. ఇందుకోసం మేడిగడ్డ[illegible] అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీలు, లిఫ్టు[illegible] నిర్మాణం చేయడం, ఎల్లంపల్లి దిగువన రిజర్వా[illegible] యర్ల సామర్థ్యాన్ని పెంచడం ఇలా అనే[illegible] మార్పులు చేసింది. ప్రాణహిత - చేవెళ్ల పథకంల[illegible] రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఆయకట్టును తొలగించి[illegible] ఇతర జిల్లాల్లో ఆయకట్టును పెంచింది. దీంత[illegible] నిర్మాణ వ్యయం అంచనా రూ. 80,500 కోట్లక[illegible] పెరిగింది. ఎల్లంపల్లి - మధ్యమానేరు ప్రాజెక్టుక[illegible] మధ్యభాగం నుంచి రోజుకు 0.75 టీఎంసీ నీటి[illegible] శ్రీరామసాగర్ అవసరాలను మళ్లించేలా మర[illegible] ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. ఈ నీటిని మి[illegible] హాయిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు అవసరాలకు[illegible] ప్రస్తుతం అందుబాటులో ఉండేది రోజూ 1.2[illegible] టీఎంసీ మాత్రమే. ఆయకట్టు, తాగు, పారిశ్రామి[illegible] అవసరాలు, హైదరాబాద్ తాగునీటి లక్ష్యాన్ని ప[illegible] గణలోకి తీసుకొంటే ఈ నీరు సరిపోదు. మేడిగడ్డ[illegible] నుంచి ఎల్లంపల్లి వరకు ఉన్న మూడు లిఫ్టుల్ల[illegible] సివిల్ పనులను మూడు టీఎంసీల సామర్థ్యానిక[illegible] చేసిన పంపులు, మోటార్లు మాత్రం రెండు టీఎం[illegible] సీలకు మాత్రమే. ఎల్లంపల్లి నుంచి దిగువన మర[illegible] టీఎంసీ నీటిని మళ్లించేందుకు సొరంగ మార్గాల[illegible] తవ్వడంతోపాటు అదనంగా పంపులు, మోటార్ల[illegible] ఏర్పాటు చేయాల్సి ఉంది. కాలువల సామర్థ్యాన్ని[illegible] పెంచాల్సి ఉంటుంది. ఇప్పటికే మేడిగడ్డ[illegible] అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ వ్యయ[illegible] పెరిగింది. ఈ ప్రాజెక్టు లక్ష్యాలు పూర్తి స్థాయిల[illegible] అమలుకు నోచుకొనేలా పనులు జరగాలంటే రూ[illegible] లక్ష కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది..

ఎల్.నరసింహారెడ్డి
ఈనాడు, హైదరాబాద్.

Veedol
Modern-గా ఉండటం ఒక సాంప్రదాయం
వీడాల్ ఎల్లప్పుడు ఇంజన్ టెక్నాలజీలో వచ్చిన మార్పులతో పాటు అడుగులో అడుగు వేస్తూ ముందుకు పోతోంది
మరియు తరతరాల ట్రాక్టర్ల యజమానులకు ఇష్టమైన ఇంజన్ ఆయిల్ అయివుంది
Veedol
API CF-4
HDB Prima
PREMIUM MULTIGRADE DIESEL ENGINE OIL
20W-40
4 ka DUM
Veedol
HDB Prima
15W-40 CF-4
SPECIALISED MULTIGRADE ENGINE OIL FOR TURBOCHARGED TRACTORS
Veedol
Prima Shakti
15W-40 CI-4 PLUS
TOP-TIER ENGINE OIL FOR TURBO CHARGED TRACTORS
మారుతున్న ట్రాక్టర్ల టెక్నాలజీ తోపాటు మారుతుంది ఇంజన్ ఆయిల్
TIDE WATER OIL CO. (INDIA) LTD.
Seshachalam Centre | 10th Floor | 636/1, Anna Salai, Nandanam | Chennai-600 035
Ph: 044-30969000/9050 | Email: kjanil@tidewaterindia.co.in / savithri@tidewaterindia.co.in | Website: www.veedolindia.com



స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటింది. రైతులు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితిని అందుకోలేకపోయారు. వ్యవసాయకంగా దేశం ఎంతో అభివృద్ధి చెందింది. వ్యవసాయరంగంపై ఆధారపడిన సాగేతరులు లబ్ధి పొందుతున్న స్థాయిలోనూ రైతులకు మేలు జరగటం లేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ పార్టీలకు రైతుల గురించిన ధ్యాసే. అన్నదాతల శ్రేయం కోసం ఎంతో చేస్తున్నామనే వారు తప్ప సగటు రైతుల సమస్యలకు మూలాలను గుర్తించి వాటిని పరిష్కరించడంపై ఏ ఒక్కరూ దృష్టి పెట్టలేకపోవడమే పెద్ద సమస్య.

సంక్షోభం నుంచి రైతు బయటపడాలంటే...!

సేద్యంలో పైసా మిగలటం లేదు. ఏ రైతును కదిలించినా ఇదే మాట. వ్యవసాయం మరీ దండుగలా మారిపోయిందా..? ఎవరిని కదిలించినా వ్యవసాయరంగం సంక్షోభంలో ఉందన్నమాటే వినిపిస్తోంది. నిజానికి వ్యవసాయ రంగం సంక్షోభంలో లేదు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన ఎందరో బాగున్నారు. పంట ఉత్పాదకాలను అమ్మేవారి నుంచి పంటను కొనుగోలు చేసే వారంతా లాభాలు పొందుతూనే ఉన్నారు. ఒక పంట పండించాలంటే రైతులు ఆరుగాలం కష్టపడాలి. అన్ని ప్రతికూలతలను అధిగమిస్తే మద్దతు ధర కూడా రాకపోతే అతని పరిస్థితి అప్పుల పాలే. ఏ కష్టం లేకుండానే అన్ని రకాల సాకులు చూపి రైతుల్నుంచి తక్కువ ధరకు పంటను కొనేసే వారంతా లాభాలు పోగేసుకుంటున్నారు. రైతు కష్టాలకు మాత్రం అప్పుల తిప్పలు తప్పడం లేదు. ఈ కారణంగానే వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు మాత్రమే సంక్షోభంలో ఉన్నారన్నది వాస్తవం.

విత్తు నుంచే మొదలు...

ప్రతి పంట నుంచి విత్తనాలను జాగ్రత్తగా సేకరించి తదుపరి పంట కోసం దాచుకోవడం మన రైతులకు అలవాటైన సంగతి. విత్తనంపై కార్పొరేట్ పెత్తనాలను మన పాలకులు స్వాగతించారు. ప్రపంచీకరణ తర్వాత అంగీకరించక తప్పని పరిస్థితుల్లో విత్తనంపై ప్రైవేటు పెత్తనాలు, బహుళజాతి కంపెనీల ఆధిపత్యాలు పెరిగిపోయాయి. వివిధ పంటల్లో అధిక దిగుబడినిచ్చే వంగడాలు వెలుగుచూసి ఉత్పత్తి పెరిగినా.. అదే సమయంలో విత్తన ధరల్ని ప్రభుత్వాలు చాలా వరకు నియంత్రించలేని స్థితి వచ్చింది. సంకరజాతి వంగడాల్లో అయితే ఒకసారి వాడాక తిరిగి మళ్లీ వాడితే దిగుబడులు పడిపోతాయి కాబట్టి ప్రతిసారీ విత్తుల కోసం కంపెనీలను ఆశ్రయించే పరిస్థితులు వచ్చి రైతు జేబుకు చిల్లులు పడ్డాయి. అధిక దిగుబడులు ఇస్తాయని, చీడపీడల్ని తరిమికొడతాయంటూ రకరకాల ప్రచారాలతో రైతుల్ని మభ్యపెట్టి అమ్మే పలు కంపెనీలకు తోడు వాటిని అచ్చుగుద్దినట్టుండే నకిలీల విత్తనాల అందుబాటు రైతుల శ్రమను హరించి వేస్తోంది. అక్షరాస్యత, అవగాహన లేని మెజారిటీ రైతులు ఈ సంస్కృతికి అలవాటైపోవడంతో సేద్యంలో పెట్టుబడులు చేయిజారిపోయాయి. ఇదంతా తమ దురదృష్టంగా రైతులు భావించారే తప్ప విత్తు సమస్యలపై పోరాడే శక్తి కూడా లేని అసంఘటిత కార్మికుల్లా మిగిలిపోయారు. రైతు కష్టాలకు ఇది తొలి కారణం.

ఖర్చును తగ్గించే సహజ పద్ధతులు

హరితవిప్లవం తర్వాత దేశంలో ఎరువులు, క్రిమిసంహారకాల విచ్చలవిడి వాడకం మొదలైంది. ఎరువుల సబ్సిడీల భారం భరించలేని స్థితికి కేంద్రం చేరుకుంది. నేరుగా పోషకాధారిత ఎరువుల విధానాలు అంటూ ప్రయోగాలు సైతం చేసింది. అలవాటు పడ్డ రైతులేమో ఒకర్ని చూసి ఒకరు అధికంగా వాడే పరిస్థితికి వచ్చారు. ఒకప్పుడు రెండు పంటలు తీశాక పశువుల ఎరువును చేలకు చల్లి ఎరువుల ఖర్చు పెరగకుండా చూసుకున్న రైతులు తర్వాతి కాలంలో ఆ పశువులకూ దూరమయ్యారు. భారమైన ఎరువుల ఖర్చులు పెరిగి అప్పుల ఊబిలో చిక్కుకుపోయారు. ఇది రెండో కారణం.

అందని సాగునీరు

ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించుకున్నాం. సాగునీటి వసతి కల్పించిన భూమి విస్తీర్ణం ఆశించినంతగా పెరగలేదు. లక్షల కోట్ల ప్రజాధనం మాత్రం వాటి నిర్వహణ, మరమ్మత్తులకు ఖర్చయిపోతోంది.

ప్రకృతి హననం ఫలితంగా రుతువులు గతి తప్పి వానలు కురుస్తున్నాయి. పంటకు అవసరమైన కాలంలో కాకుండా అకాలంలో కురుస్తుండటం, సీజన్లో కురవాల్సిన మొత్తం ఒకటి రెండు దఫాలుగా కుమ్మరించి పోతుండటం వల్ల పంటల ఉత్పత్తులు దారుణంగా పడిపోతున్నాయి. ఏటా ఏదో ఒక సీజన్‌లో ఈ తరహా అపసవ్య వర్షాల కారణంగా దిగుబడుల్ని కోల్పోయేలా చేస్తుండటం రైతుల అప్పుల్ని ఏటికేడూ పెంచేస్తోంది. భూమి, నీటి ఆధారంగా పంటల ప్రణాళికలు లేక నీరుంటే అందరూ వరినే పండించడంతో చివరి భూములకు నీరందడం లేదు. అవగాహన లేని నీటి నిర్వహణతో భూములు చౌడుబారుతున్నాయి.

విస్తరించని సేవలు

విస్తరణ విధులు చేయనీయకుండా అధికారుల్ని ఇతర పనులకు ఉపయోగించడం పెద్ద తప్పు. ప్రస్తుతం మండలానికొక వ్యవసాయాధికారి కూడా లేదు. అంటే దాదాపు 15 గ్రామాలకు ఒక్కరు కూడా లేని దుస్థితిలో రైతుకు ఎప్పుడు ఏం చేయాలో చెప్పే వ్యవస్థ స్థిరపడలేదు. పంటకాలంలో ఆశించే చీడపీడల నుంచి విపత్తులను ఎదుర్కొనే వరకు సాగు సలహాలు అందక రైతులు నష్టపోవాల్సి వస్తుంది. అధికారులు ఉన్న చోట్ల పలువురు కంపెనీలిచ్చే తాయిలాలకు లొంగి వాటినే వాడమంటూ సలహాలు ఇస్తుండటం కూడా రైతు జేబుకు చిల్లు పడేందుకు కారణమవుతోంది. పంట ప్రతి దశలో సలహాలందించే విస్తరణ యంత్రాంగం అందుబాటులో లేకపోవడంతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించే డీలర్లే విస్తరణ అధికారుల పాత్ర వహిస్తున్నాయి. తమకు బాగా కమీషన్ ఇచ్చే కంపెనీల ఉత్పత్తులను విక్రయించుకోవడం కోసం ఇష్టానుసారం రైతులకు అరువుగా అంటగట్టడం, వాళ్లే పలువురు రైతులకు పెట్టుబడులు ఇస్తుండటం... ఈ కారణాలే రైతుల్ని అప్పుల పాల్జేస్తున్నాయి.

విపత్తులు

పులి మీద పుట్రలా ముంచుకువచ్చే విపత్తులు తెచ్చే నష్టాల కారణంగా రైతులు ఒక్కోసారి 40 శాతం పంటను నష్టపోతున్నారు. కురవాల్సిన సమయంలో వానలు కురవటం లేదు. అవసరం లేని సమయాల్లో సీజన్‌లో కురవాల్సిన మొత్తం ఒకటి రెండు దఫాల్లో కురిసేసి వెళ్ళిపోవడం జరుగుతోంది. వీటికితోడు పంట పాలు పోసుకునే దశలో లేదా కోత దశలో సంభవించే తుపాన్లు రైతుల సర్వస్వాన్ని ఊడ్చేస్తున్నాయి. ఈ తరుణంలో వెంటనే పరిహారం ఇవ్వాల్సిన యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తుండటం కూడా సమస్యలకు దారితీస్తోంది. ఏడాది తర్వాత అందే పరిహారాలతో రైతులు అప్పుల మీద అప్పులు చేయాల్సి రావడం వారు రుణ ఊబిలో కూరుకుపోవడానికి కారణమవుతోంది.

మందగించిన పరిశోధనలు

పలు పంటల్లో రెండు దశాబ్దాలుగా ఒకే రకాలను వాడుతున్నాం. ప్రైవేట్ రంగంలో వెలుగు చూస్తున్న రీతిలో ప్రభుత్వరంగ పరిశోధనలు సాగటం లేదు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి సహా దేశంలోని పరిశోధనా స్థానాలు ఎన్నోఉన్నా వివిధ పంటల్లో సగటు ఉత్పాదకత పెంపొందించడంలో విఫలమయ్యాం. మనలాంటి అభివృద్ధి చెందుతున్న ఈజిప్టు వంటి దేశాలతో పోల్చినా భారత్ పరిస్థితి తీసికట్టుగా ఉండటం ఆందోళనకరం. దేశంలో పరిశోధనలకు నిధులు తగ్గుతుండటం ఒకటైతే చేస్తున్న పరిశోధనలకు ఆడిటింగ్ లేకపోవడం మరో తప్పిదం. సగటు ఉత్పాదకత, దిగుబడులు ఆశించిన మేర పెరగకపోవడం వల్ల పెట్టుబడులతో పోల్చినప్పుడు ఆదాయాల్లో మిగులుబాటు లేకుండా పోతోంది. స్థిరమైన ఆదాయాలు పొందే క్రమంలో పరిశోధనా తోడ్పాటు లేమి రైతు సంక్షోభానికి మరో కారణమవుతోంది. అధిక శాతం పరిశోధనా క్షేత్రాలు పరిశోధనలకు అనువుగా లేవు. శాస్త్రవేత్తలకు సమకాలీన శాస్త్రంపై అవగాహన లేకపోవడం, వారిని ఇతర సేవలకు వాడుతూ ఉండటం దురదృష్టం.

రుణాలెక్కడ...?



కేంద్రం ఏటా 10 లక్షల కోట్ల పంట రుణాలను ఇస్తున్నామని ఏటా బడ్జెట్లో ఘనంగా లెక్కలు చెబుతోంది. దేశంలోని మొత్తం రైతుల్లో 29 శాతం మందికి కూడా సంస్థాగత పరపతి అందటం లేదని గణాంకాలు చెబుతున్నాయి. మిగిలిన 71 శాతం మంది పరిస్థితి ఏమిటి...? బ్యాంకులు అందించే రుణాల్లో 18 శాతం సేద్యానికి విధిగా ఇవ్వాలంటూ రిజర్వుబ్యాంకు నిబంధనలు సృష్టం చేస్తున్నా ఎన్ని జాతీయ బ్యాంకులు దీన్ని పాటిస్తున్నాయో కనీసం పాలకులు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారా అన్నది ప్రశ్న! ఇస్తున్న పంట రుణాల్లోనూ పుస్తక సర్దుబాట్లే అధికం అన్నది అందరికీ తెలిసిన సత్యమే.

పంట పండించేవాడికి రుణాలందక గ్రామాల్లో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అవి తీర్చడం కోసం హీనపక్షం ధరలకు పంటల్ని వారికే ఇచ్చేసుకుంటున్న పరిస్థితులు రైతుల్ని రుణ ఊబిలోకి దించేస్తుండటం మూడో కారణం.

ఈ దుస్థితి వల్ల రైతులు దర లేనప్పుడు పంటను నిల్వ చేసుకునే శక్తి కూడా లేకుండా నిస్సహాయులవుతున్నారు.

రాజకీయ జోక్యం

యంత్రాలు, పనిముట్లు, భూమి సమస్యలు, పాసు పుస్తకాల పంపిణీ, అడంగల్ కాపీలు.. ఇలా రైతుకు అందించాల్సిన సేవల్లో చిలక్కొట్టుడు ఎక్కువవుతోంది. చేయి తడపందే పనులు కావడం లేదు. పాసు పుస్తకం, అడంగల్ కాపీ కావాలన్నా, చివరకు తుపాను పరిహారం చెక్ తీసుకోవాలన్నా చేయి తడపాల్సిన దుస్థితి రైతుది. వచ్చే అరకొర పరిహారం 2500 ఉంటే అందులోనూ 500 ఇచ్చుకోవాల్సిన దుర్మార్గపు వ్యవస్థ రైతుల కష్టాలకు కారణమవుతోంది. పైగా వీటి కోసం గ్రామస్థాయి రాజకీయ నాయకులను ఆశ్రయించాల్సి రావడం రైతులు చేసుకున్న దౌర్భాగ్యం. యంత్రాలు, పనిముట్లు కావాలంటే ఎమ్మెల్యే సిఫారసు లేకుంటే రావనే ధోరణులు వ్యవసాయరంగంపై రాజకీయ నాయకుల పెత్తనం, వారి జోక్యానికి నిదర్శనాలు. విత్తనాలు, ఎరువులు, మందులు, చివరకు మార్కెట్లలోనూ వీరి జోక్యం కారణంగానే రైతులు పార్టీల వారీగా చీలిపోయి తమ బతుకుల్ని తామే బాగు చేసుకోలేనంతగా వీళ్ల కబంధ హస్తాల్లో చిక్కుకుపోయారు.

ఇవీ పరిష్కారాలు...

- రైతు స్థాయిలో ఎవరి విత్తనాన్ని వారు ఉత్పత్తి చేసుకోవాలి. కొంత మెలకువలతో హైబ్రిడ్ వంగడాలనూ స్వయంగా తయారు చేసుకోవచ్చు. మంచి దిగుబడినిచ్చే వంగడాల గురించి నేలల వారీగా విస్తరణ యంత్రాంగం విస్తృత అవగాహన కల్పించగలిగితే రైతులు అనుసరిస్తారు. అలానే పరిశోధనా స్థానాలు అందించే విత్తనాల చిరుసంచులను మెజారిటీ రైతులకు అందించి సాగు దశల్లో సలహాలందించడం ద్వారా అధిక దిగుబడులకు చేయూతనివ్వాలి.

- ఎప్పుడూ ఒకే పంట కాకుండా పంటమార్పిడి పాటిస్తుండాలి. దీనివల్ల నేల నుంచి ఒక పంట తీసుకున్నా మరో పంట జీవాన్ని ఇస్తుంది కాబట్టి భూసారం క్షీణించకుండా ఉంటుంది.

మోసాలకు నెలవు...మార్కెట్లు

అన్ని గండాలను అధిగమించి పంటను మార్కెట్లకు తీసుకుపోతే అడ్తీ దారులు, కమీషన్ ఏజెంట్లు చేసే మాయలకు సాక్షాత్తూ అధికారులే వంత పాడుతుండటం విస్తుగొలుపుతుంది. ప్రభుత్వరంగ కొనుగోలు సంస్థలే దళారులతో కలిసిపోయి నాటకాలు ఆడే పరిస్థితి రైతులకు వ్యవస్థలపైనే నమ్మకం కోల్పోయేలా చేస్తుంది. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి పరిస్థితులు ప్రకటిత ధరలు కూడా దక్కక రైతుల్ని నిస్సహాయుల్ని చేస్తు న్నాయి. తరుగు పేరిట అన్యాయంగా కిలోల కొద్దీ పంటను సంగ్రహి స్తున్నా ఏమీ అనలేని రైతుల నిస్సహాయత పేదవాని కోపం పెదవికి చేటు చందంగా మారుతోంది. సంస్థాగత రుణాలు అందని 71 శాతం రైతుల్లో సింహభాగం తమకు అప్పులు పెట్టిన వారికే పంటను విక్రయిం చాల్సి రావడంతో అసలు మార్కెట్లకు వచ్చే పరి స్థితి లేకుండా పోతోంది. ఒక వేళ వెళ్లినా దక్కే అరకొర ధరలతో అప్పులు తీర్చలేని దుస్థితి రైతు సంక్షోభానికి ఏడో కారణం. మార్కెట్ సంస్కరణల గురించి దశాబ్దా లుగా వల్లెవేస్తున్న పాలకుల నిర్లక్ష్యం సాగుదార్లను సంక్షోభం దిశగా నెడు తూనే ఉంది.



☛ సంస్థాగత పరపతి సదుపాయం కౌలుదార్లు సహా సాగు చేసే ప్రతి రైతుకూ అందేలా పాలకులు చొరవ చూపాలి.

☛ భూసార పరీక్షలు చేయించి నేలకు ఏయే లోపాలున్నాయో తెలుసుకుని వాటిని మాత్రమే సరిచేయాలి. పచ్చిరొట్ట పంటలు వేసి వారినాట్లకు ముందు కలియదున్నితే అదనంగా ఎరువులు వాడాల్సిన అవసరం ఉండబోదు. నేల అవసరాన్ని బట్టి మాత్రమే ఎరువులు చల్లడం, సేంద్రియ సేద్య పద్ధతులను అనుసరించడం వల్ల సాగు ఖర్చులు తగ్గుతాయి. సమగ్ర సస్యరక్షణ పద్ధ తులు, సమగ్ర పోషక యాజమాన్యాలను ఆచరించేలా రైతులకు విస్తరణ యంత్రాంగం వెన్నుదన్నుగా నిలవాలి. సహజ నియంత్రణ పద్ధతులు రైతుకు ఖర్చును తగ్గిస్తాయి. భూసార లోపాలు ఎందుకు వస్తున్నాయో అవి రాకుండా ఎలాంటి పద్ధతులు అనుసరించాలనే అంశంపై పరిశోధనలు చేపట్టి, భూసార సమస్యలను శాశ్వతంగా అధిగమించి ఆరోగ్యకరమైన పంటలు పండించగలగాలి.

☛ పంటతో పాడి, జీవాలను పెంచడం వల్ల వాటి ఎరువే చేలకు ఉపకరి స్తుంది. పంట దెబ్బతిన్నా పాడి రైతుల్ని ఆదుకుంటుంది. ఆదాయానికి లోటుండదు. కవ్వమాడిన ఇంట కాసులెప్పుడూ ఉంటాయి.

☛ చేలల్లోనే ఫారం పాండ్స్ తవ్వి వర్షాలు బాగా కురిసినప్పుడు నీటిని నిల్వ చేసుకుని సేద్యం సాగించడం వల్ల అపత్కాలంలో అవి చేనుకు దన్నుగా నిలుస్తాయి.

☛ ఆరుతడి సాగులో కమతాన్ని విభజించి బహుళ పంటలను ప్రణాళికాబ ద్ధంగా పండించడం వల్ల ఒక పంట తర్వాత ఒక పంట తీసేలా చేసుకోగలి గితే క్రమానుగత ఆదాయం సాధ్యమవుతుంది. పెరటి తోటల పెంపకం దోహదపడుతుంది. ఇంటికి కావాల్సిన కాయగూరలు మినహా మిగతా వాటిని సమీప మార్కెట్లకు తరలించి అదనపు ఆదాయం పొందవచ్చు. తద్వారా ఆరోగ్యం, ఆదాయం రెండూ సొంతమవుతాయి.

☛ పండించే ప్రతి పంట బీమా పరిధిలోకి రావాలి. కౌలుదార్లు సహా ప్రతి కమతం బీమా పరిధిలోకి వెళ్లేలా రైతు లేదా కమతం ఒక యూనిట్‌గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. విపత్తులు సంభవిస్తే పరిహారాన్ని తక్షణం రైతులు ఖాతాల్లో వేయాలి.

☛ చాలా ప్రాంతాల్లో పురుగుమందులు చల్లే రైతులు అనారోగ్యానికి గురై ఆస్తులు తెగనమ్ముకుంటున్నారు. క్యాన్సర్ వంటి రోగాలతో జీవితాలనే కోల్పో తున్నారు. పైన పేర్కొన్న పలు చర్యలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆధునిక వ్యవసాయంతో రైతులకు అప్పులు, జబ్బులు కాకుండా ఆనందం నిలిచేలా ఉండాలి.

☛ పాడి-పంటతో స్థిరమైన ఆదాయాలు పొందితే రైతుకు అప్పులు తేవాల్సిన దుస్థితి తప్పుతుంది. పైగా పంటను కల్లాంలోనే అయినకాడికి విక్రయించే పరి స్థితి తప్పుతుంది. ఫలితంగా మంచి ధర వచ్చే వరకు వేచి చూసే మార్కెట్ నైపుణ్యాలను రైతులు పాటించడం వల్ల ధరలు గిట్టుబాటై మంచి ఆదాయాలు అందుతాయి. ఇక్కడే రైతులు వ్యాపారుల్లా ఆలోచించాలి. సాగు చేసే ప్రతి రైతుకూ రుణాలందించి మార్కెట్ నైపుణ్యానికి తోడు వ్యాపార దృక్పథాన్ని అలవర్చుకోగలిగితే రైతులకు రుణమాఫీలు అమలు చేయాల్సిన అవసరమే ప్రభుత్వాలకు ఉండబోదు.

☛ పంటను మార్కెట్లకు తీసుకొచ్చే రైతుకు దయనీయ పరిస్థితులు ఎదురుకాకుండా పాలకులు మార్కెట్ సంస్కరణలు అమలు చేయాలి. గ్రామగ్రామాన స్వయం సహాయక సంఘాలతో కొను గోళ్లు చేయిస్తే మంచి ఫలితాలు అందుతాయి. ప్రభుత్వరంగ కొనుగోలు సంస్థలు వ్యాపారులతో కుమ్మక్కు కాకుండా కఠిన చర్యలు తీసుకుని రైతుకు లాభసాటి ధరలు అందించేలా పర్య వేక్షించాలి.

☛ ప్రతి గ్రామంలో లేదా కనీసం నాలుగైదు గ్రామాలకు ఒకటి చొప్పున ఆ ప్రాంతంలో పండించే పంటల ఆధారంగా విలువ జోడింపు పరి శ్రమలు లేదా ఆహారశుద్ధి యూనిట్లను విస్తృత స్థాయిలో ఏర్పాటు చేయగ లిగితే ఆదాయాలు స్థిరంగా ఉంటాయి. స్వయం సహాయక, డ్వాక్రా సంఘా లకు ఎగుమతి అవకాశాలు కల్పించేందుకు, వీటిని సమన్వయ పరిచేందుకు నోడల్ అధికారులను నియమిస్తే ఎగుమతులు పెరిగి, మంచి ఆదాయాలు అందుతాయి. తద్వారా రైతులు మెరుగైన ధరలు అందిపుచ్చుకోగలుగుతారు.

☛ అంకాపూర్, ములకనూర్, సాంగ్లి వంటి ఉత్పత్తిదారుల సహకార సంఘాలు సాధించిన ప్రగతిని చూసి ప్రతి గ్రామంలో ఇలాంటివి పార్టీలకు అతీతంగా ఏర్పడాలి. ఈ సంఘాలే తమ సభ్యులకు కావలసిన విత్తనాలు, రుణాలు, ఎరువులు, మార్కెట్ సదుపాయాలను కల్పించే వ్యవస్థలుగా రూపొందుతాయి. వీటి కోసం తమ శక్తియుక్తుల్ని, సమయాన్ని వృథా చేసు కోవడం అనే ప్రశ్నే ఉండబోదు. పైగా నేరుగా కంపెనీల నుంచే నాణ్యమైన ఉత్పాదకాలు సకాలంలో అందడం వల్ల అధిక దిగుబడులు సాధ్యమై రైతుకు లాభాలు అందుతాయి. పంటల వారీగా అవసరమైన యంత్రపరికరాలు, పని ముట్లు సంఘంలోనే అందుబాటులో ఉండటం వల్ల అదనులో కూలీల సమస్య అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. కార్పొరేట్ వ్యవసాయం కంటే ఇలాంటి సహకార సంఘటిత ధోరణి మంచి ఫలితాలను ఇస్తుంది. సంఘటితమైన రైతులు తమ హక్కుల్ని తాము స్వయంగా సాధించుకోగలుగుతారు. అయితే ఇందులో రాజకీయాలకు రాజకీయపార్టీలకు ఎలాంటి ప్రవేశం కల్పించరాదు. వారి జోక్యానికి తావుండరాదు.

అంతిమంగా రైతుకేదైనా మేలు జరుగుతుంది అంటే ఏ పనిలోనూ రాజ కీయ జోక్యం లేకుండా నివారించగలగటమొక్కటే సమస్త సమస్యల నుంచి వారిని బయటపడేయగలుగుతుంది. సమస్యలను వారు సంఘటితంగా ఎదు ర్కోగలుగుతారు. తమ హక్కుల్ని సాధించుకోగలుగుతారు...



అమిర్నేని హరికృష్ణ

Mahindra
Rise.
mahindraboleropickup.com
mahindraboleromaxitruck.com
ఇండియాలో
నం.1* పిక్-అప్
BIG PICKUP ప్రత్యేకతలు :
9 ఫీట్ల పొడవైన బాడీ
1700 Kgs,1500 Kgs. మరియు 1250 Kgs. పేలోడ్ సామర్థ్యాలలో లభ్యం.
2 సం॥ /1,00,000 కి.మీల వారంటీ
BMT ఇప్పుడు అదనపు ధృడత్వం గల 10MM సస్పెన్షన్‌తో
BMT ప్రత్యేకతలు :
63 హార్స్‌పవర్ - దమ్మున్న ఇంజన్
1200 Kgs. లోడ్ సామర్థ్యంతో సిటీకి అనువైనది
ధృఢమైన లీఫ్ స్ప్రింగ్ సస్పెన్షన్
BOLERO PIK-UP FB
నేడే మీకు దగ్గర్లోగల డీలర్‌షిప్‌ని సంప్రదించండి.
100%** ఫైనాన్స్
NEW EXTRA STRONG BOLERO MAXITRUCK PLUS
Mahindra with you hamesha 1800-209-6006
UDAY
10 లక్షల రూపాయల దుర్ఘటన ఇన్స్యూరెన్స్ మరియు ఇతర ఆకర్షణీయమైన నదుపాయాలు కేవలం ఉదయ్ సభ్యులకై.
*SIAM ద్వారా 2 నుండి 3.5 టన్‌ల కమర్షియల్ వాహనాలకై పేర్కొనబడిన వాల్యూమ్‌ని అనుసరించి. ^₹4 లక్షల బై బ్యాక్ కేవలం బొలెరో పిక్-అప్ యొక్క పవర్ స్టీరింగ్ ఫ్లాట్-బెడ్ వేరియంట్స్‌పై చెల్లుబాటు అవుతుంది, ₹3 లక్షలు బై బ్యాక్ బొలెరో మ్యాక్సీట్రక్ ప్లస్‌కై చెల్లుతుంది. ʼయజమాని యొక్క మాన్యువల్‌ని అనుసరించి, 2 సంవత్సరాల ఉచిత మెయింటెనెన్స్ కేవలం ప్రివెంటివ్ మెయింటెనెన్స్‌ని కవర్ చేస్తుంది. ఒకవేళ ఈ ఆఫర్‌ని కనక తీసుకుంటే, (గ్యారంటీ పుస్తకంలో నిర్వచించిన విధంగా), ప్రస్తుతం అమలులో ఉన్న మరే ఇతర స్కీమ్‌గానీ, క్యాష్ డిస్కౌంటు/ఎక్స్‌ఛేంజ్ బోనస్‌గానీ చెల్లుబాటు అవవు. **ఎక్స్-షోరూమ్ హైదరాబాద్ బొలెరో మ్యాక్సీట్రక్ ప్లస్ స్టాండర్డ్ BSIV. క్రెడిట్స్ మరియు లోన్స్‌కి అర్హత, ప్రైవేట్ ఫైనాన్షియర్స్‌తో ప్రమేయం లేకుండా ఉంటుంది.లోన్ స్కీము M&M వారి షరతులు, నిబంధనల ప్రకారం ఉంటుంది. అధిక సమాచారానికై దయచేసి మీకు దగ్గర్లోగల డీలర్‌ని సంప్రదించండి.***ఇతర షరతులు, నియమాలు గ్యారంటీ పుస్తకంలో ఉన్నవాటిని అనుసరించి.

భారత్ మరింత 'సుగంధ' భరితంగా..!

60 లక్షల టన్నులకు పైగా శుద్ధి, వివిధ శ్రేణుల ఉత్పత్తుల తయారీకి వినియోగిస్తుండగా, మరో 10 లక్షల టన్నులకు పైగా ఏటా విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇలా పరిమాణం, విలువ పరంగా అంతర్జాతీయ విపణిలో భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతి వాటా 45 శాతానికి పైగా ఉండటం మరో విశేషం.

అంతర్జాతీయ సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా సుమారు 40 లక్షల హెక్టార్లకు పైగా రకరకాల సుగంధ ద్రవ్యాలు సాగులో ఉండగా ఏటా 80 లక్షల టన్నులకు పైగా దిగుబడి నమోదవుతోంది. దేశం బహుళ వ్యవసాయిక వాతావరణ మండళ్లకు నెలవు కావడం వల్ల రైతులు విభిన్న రకాల సుగంధ ద్రవ్యాలను, ఔషధ మూలికలను సాగు చేయగలుగుతున్నారు.

కొత్త ప్రాంతాలకు విస్తరణ

నూతన సాంకేతిక పరిజ్ఞానంతోపాటు సరికొత్త లాభదాయక పంటలసాగుకు రైతులు మొగ్గుచూపుతున్నందువల్ల సంప్రదాయకంగా సాగయ్యే ప్రాంతాల్లోనే గాక సంప్రదాయేతర ప్రాంతాలకూ కొత్త పంటలు విస్తరిస్తున్నాయి. అయితే కొన్ని పంటలు సహజంగానే సమృద్ధిగా పండే కీలక ప్రాంతాల్లో చీడపీడల బెడద పెనుసవాలుగా మారడం వల్ల పంటల అదనపు సంరక్షణ చర్యలపై అనాసక్తి ధోరణికి దారితీస్తోంది. ఒకప్పుడు గుజరాత్, రాజస్తాన్ వంటి రాష్ట్రాల్లో విరివిగా సాగయ్యే జీలకర్ర, సోంపు, మెంతులు లాంటి విత్తన రకాలు నేడు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వాతావరణంలోనూ సులభంగా సాగుచేయగలిగేలా రూపాంతరం చెందాయి. అలాగే కర్ణాటక, కేరళ రాష్ట్రాల పరిధిలోని పడమటి కనుమలు నల్లమిరియాల సాగుకు పెట్టింది పేరు కాగా, ఇప్పుడు తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లోనూ పండుతున్నాయి. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దులోని గిరిజనులు నివసించే కొండ ప్రాంతాలతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో కొన్నిచోట్ల ప్రధాన పంటగా మారుతోంది. కేరళ, దక్షిణ కర్ణాటక ప్రాంతాల్లో అల్లం విరివిగా సాగువుతుండగా నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోనూ సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం కూడా సాగుకు యోగ్యంగా మారింది. ఈ లక్షణాలను పసిగట్టిన ఆంధ్రప్రదేశ్ రైతులు విజయవంతంగా పండించడంతో పాటు పుదీనా నూనె ఉత్పత్తి కూడా ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

సుగంధ ద్రవ్యాల పంటలతోపాటు వాటితో వివిధ ఉత్పత్తులు తయారుచేసే పరిశ్రమలు, కొనుగోలు కేంద్రాల వలస కూడా మొదలైంది. మొదట్లో గుజరాత్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల వ్యాపారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కేరళ మారుమూల ప్రాంతాల నుంచి సుగంధ ద్రవ్యాలను కొనుగోలు చేసేవారు. ఇది గమనించిన స్థానిక వ్యాపారులు కూడా సుగంధ ద్రవ్యాల రూపాంతరీకరణ, ఉత్పత్తుల తయారీరంగంలోకి దిగారు. ఈ రంగంలో గల అపార అవకాశాల జాడ పసిగట్టిన పారిశ్రామికవేత్తలు దేశవ్యాప్తంగా శుద్ధి, వివిధ ఉత్పత్తుల తయారీ కర్మాగారాలను భారీస్థాయిలో ఏర్పాటు చేశారు. తొలినాళ్లలో ప్రాథమికంగా ముడి సుగంధ ద్రవ్యాలతోనే వ్యాపారం నడిచేది. కాబట్టి వాటి శుద్ధి సహా రవాణా కోసం గోతం సంచుల్లో నింపడం వంటి పనులను మానవ శ్రమతోనే చేసేవారు. అయితే సుగంధ ద్రవ్యాలను దిగుమతి చేసుకునే దేశాలు నాణ్యతపరంగా షరతులు విధించడం ప్రారంభించాయి. దీంతో వ్యాపారులు సాధారణ యంత్రాలను ఏర్పాటుచేసి సుగంధ ద్రవ్యాలను శుద్ధి చేయడం మొదలు పెట్టారు. తదనంతర కాలంలో అమెరికా, ఐరోపా దేశాలు ప్రాథమిక నాణ్యతపైనే కఠిన షరతులు పెట్టాయి. సుగంధ ద్రవ్యాలను అన్నివిధాలా లోపరహితం చేయాలని, ముఖ్యంగా వాటినుంచి శిలీంద్ర విష కలుషితాలను తొలగించాలని డిమాండ్ చేశాయి. దీంతో వ్యాపారులు వైవిధ్య భరిత పద్ధతులవైపు మళ్లక తప్పలేదు.



సుగంధ పార్కుల ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై చొరవ చూపిన ఫలితంగా 1990 దశకం చివరన సుగంధ ద్రవ్యాల దిగుబడి అనంతర శుద్ధి, ఉత్పత్తుల తయారీలోకి కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టాయి. కొత్త శుద్ధి మార్గాలతో పాటు కర్మాగారాల్లో అత్యాధునిక యాంత్రిక శుద్ధి, ఉత్పత్తి ఉపకరణాలు ఏర్పాటయ్యాయి. అప్పటినుంచి సుగంధ ద్రవ్యాలకు విలువ జోడింపు ద్విగుణీకృతమైంది. పొడి, తడి సుగంధ ద్రవ్యాలను వాటి సహజ రూపంలోనేగాక బ్రైన్ ద్రావణంలో నిర్జలీకరణ, పొడి ఘనీభవన, చూర్ణం, నలగ్గొట్టిన, పిండి, గొట్టాల్లో నింపిన రూపాల్లో వివిధ దేశాలకు ఎగుమతి చేశారు. దేశంలో సుగంధ ద్రవ్యాలు పండే ప్రాంతాలకు సమీపంలో సుగంధ ద్రవ్యాల శుద్ధి, ఉత్పత్తుల తయారీ కేంద్రాల ఏర్పాటు లక్ష్యంగా సుగంధద్రవ్య పార్కులు ఏర్పాటయ్యాయి. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, తమిళనాడులోని శివగంగ, కేరళలోని పుత్తడి, మధ్యప్రదేశ్‌లోని చింద్వారా, గుణ, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, కోటలలో పార్కులు ఏర్పడ్డాయి. వీటితోపాటు నాణ్యత నిర్ధారణ కోసం కొచ్చి, గుంటూరు, చెన్నై, ముంబయి, దిల్లీ, కాండ్లా ప్రాంతాల్లో ప్రయోగశాలలు

ఏర్పాటయ్యాయి. ఎగుమతికి ఉద్దేశించిన సుగంధ ద్రవ్యాల నాణ్యతను రవాణాకు ముందే తనిఖీ చేయడం వీటి బాధ్యత.

ఈ చర్యలన్నింటి ఫలితంగా గడిచిన ఐదేళ్లకాలంలో సుగంధ ద్రవ్యాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతూ వచ్చాయి. తద్వారా రూపాయిపరంగా వార్షిక సగటు వృద్ధిరేటు విలువ 7 శాతంగా, డాలరు పరంగా 5 శాతంగా నమోదు కావడంతో ప్రపంచ సుగంధ ద్రవ్యాల విపణిలో భారత్ పోషిస్తున్న పాత్ర ప్రధానమైంది. తదనుగుణంగా 2017-18లో మొత్తం రూ. 17,929 కోట్ల విలువైన 10,28,060 టన్నుల సుగంధ ద్రవ్యాలు, సంబంధిత ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. భారత్ నుంచి మిరియాలు, యాలకులు, మిరప, అల్లం, పసుపు, ధనియాలు, జిలకర, మెంతులు, అల్లం, కరివేపాకుపొడి, పుదీనా ఉత్పత్తులు, సుగంధ నూనెలు వగైరా సుగంధద్రవ్యాల ఎగుమతి జరుగుతోంది. 2016లో 1.05 లక్షల హెక్టార్లలో మిరియాలు సాగై (నల్ల, తెల్ల మిరియాలు), 1.65 ల.ట. ఉత్పత్తి లభించింది. మరోవైపు సింగపూర్, అమెరికా, నెదర్లాండ్స్, జర్మనీ, బ్రిటన్ దేశాలు తాము దిగుమతి చేసుకున్న సుగంధ ద్రవ్యాలను తమ అనుకూల భాగస్వామ్య దేశాలకు తిరిగి ఎగుమతి చేస్తున్నాయి.

విస్తరణ లోపాలు

పరిశోధనలు, ప్రయోగశాలల ఫలితాలు పొలాలకు విస్తరించడంలో కొన్ని లోపాలున్నాయి. దీంతో పాటు రైతులకు సకాలంలో తగిన సాంకేతిక సలహాలు అందకపోవడం వల్ల వారు సంప్రదాయ పద్ధతులను అనుసరించక తప్పని పరిస్థితులు కొనసాగడం కూడా మరొక కారణంగా చెప్పవచ్చు. ఫలితంగా చీడపీడల నివారణ కోసం వారు అనుసరించే పద్ధతుల్లోని లోపాలు దిగుబడి, నాణ్యత దిగజారేందుకు దారితీయవచ్చు. అలాగే రైతుల ప్రమేయంతో నిమిత్తం లేని పంట అనంతర పరిస్థితులు, శుద్ధి, నిల్వ, మార్కెట్ స్థాయి కూడా నాణ్యత క్షీణతకు కారణమవుతున్న మరికొన్ని అంశాలు. ఏదిఏమైనా భారత సుగంధ ద్రవ్యాలకు తిరస్కరణ ఎదురుకావడానికి శిలీంద్ర నాశకాలు, సాల్మొనెల్లా బ్యాక్టీరియా ప్రధాన కారణాలన్నది స్పష్టమవుతోంది. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం... వారు పరీక్షించిన 20 వేల ఆహార పదార్థాల ఎగుమతులకుగాను దాదాపు 7 శాతంలో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉన్నట్లు తేలింది. ఇందులో భారత్ నుంచి వెళ్లిన సరుకులో 9 శాతం ఈ బ్యాక్టీరియా ఉనికి ఉన్నట్లు వెల్లడైంది. సుగంధ ద్రవ్యాలు, మూలికల ఎగుమతులపైనా ఐరోపా సమాఖ్య పంపే తక్షణ హెచ్చరికలను భారత సుగంధ ద్రవ్యాల బోర్డు పర్యవేక్షిస్తోంది. అఫ్లోటాక్సిన్స్, పురుగుమందుల అవశేషాలు, సాల్మొనెల్లా ఉనికికి సంబంధించి ఐరోపా సమాఖ్య ప్రధానంగా తక్షణ హెచ్చరికలు జారీచేస్తుంటుంది. సమాఖ్య ప్రమాణాల ప్రకారం అఫ్లోటాక్సిన్ల ఉనికి గరిష్ఠంగా 10 పీపీబీ (పార్ట్స్ పర్ బిలియన్) ఉండాలి. అలాగే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రమాణాల ప్రకారం ఇది 30 పీపీబీగా ఉంటుంది. కాగా, భారత్ నుంచి ఎగుమతయ్యే కరివేపాకు విషయంలో తగిన ఆరోగ్య ధ్రువీకరణ పత్రం లేకపోవడం వల్ల కూడా ఐరోపా సమాఖ్య నుంచి తక్షణ హెచ్చరికలు వస్తున్నాయని సమాచారం. సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసే మలేషియా, మెక్సికో, చైనా, ఈజిప్ట్, ఇండోనేషియా, బ్రెజిల్ వంటి దేశాలు కూడా ఇలాంటి సమస్యలనే ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో సుగంధ ద్రవ్యాలకుగల అంతర్జాతీయ గిరాకీ దృష్ట్యా నాణ్యతను మెరుగుపరిస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తృత ఆమోదం లభిస్తుంది.

తిరస్కరణకు దారితీస్తున్న ప్రధాన కారణాల్లో అత్యధికం సాగుదశలోనివే కాగా, మరికొన్ని శుద్ధికి సంబంధించినవి. కాబట్టి సాగు దశనుంచే పరిశ్రమ వర్గాలు ఈ సమస్యలపై నిశితంగా దృష్టి సారించాలి. ముఖ్యంగా సుగంధ ద్రవ్యాలు సాగుచేసే రైతులకు అవసరమైన సహాయ, సహకారాలను నిలకడైన రీతిలో మరింత విస్తృతం చేయాలి. ఇక రైతుల విషయానికొస్తే... ఆర్థిక స్థిరత్వం తక్కువైన కారణంగా తమ ఉత్పత్తులను వారు అందినకాడికి తెగనమ్ముకోవాల్సి వస్తోంది. రైతుల రుణ చెల్లింపు సామర్థ్యంపై బ్యాంకుల వంటి ఆర్థిక సహాయ సంస్థలు సందేహాస్పదంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతు సహకార సంఘాలు లేదా ఉత్పత్తుల కొనుగోలుదారులు ముందుకు రావాలి. ఆ మేరకు పొలాల వద్దనే నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఏకమొత్తపు కొనుగోళ్ల దిశగా రైతులతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా వారికి గిట్టుబాటు ధర కల్పించవచ్చు. అలాగే సుగంధ ద్రవ్యాల బోర్డు ఏర్పాటుచేసిన ఎస్పైస్‌బజార్.కామ్ (espicebazaar.com) వంటి రైతు పోర్టళ్ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే సుగంధ ద్రవ్యాల పరిమాణం గురించి కొనుగోలుదారులకు సమాచారం అందించవచ్చు..

ఎగుమతుల తిరస్కరణ

అంతర్జాతీయంగా వివిధ మార్కెట్లలో భారత సుగంధ ద్రవ్యాలకు నాణ్యతాపరమైన తిరస్కరణ ఒక సవాలుగా మారింది. దేశం నుంచి ఎగుమతులు మొత్తం దిగుబడిలో 10 శాతం కన్నా తక్కువే అయినా, మార్కెట్లకు చేరుతున్న ఎగుమతుల్లో ప్రమాణం, పరిణామాల పరంగా 45 శాతంగా ఉండటం గమనార్హం. కానీ, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు రెండింటా నాణ్యత తనిఖీ కఠినంగా ఉండాలి. ఆ మేరకు అనేక చర్యలు తీసుకున్నప్పటికీ పరిశుభ్రత, వృక్ష సంబంధ పరిశుభ్రత వంటి సమస్యలపై దిగుమతి దేశాల నుంచి తిరస్కరణ ఎదురవుతోంది. భారత సుగంధ ద్రవ్యాలు ప్రధానంగా అమెరికా, ఐరోపా, జపాన్, మధ్యప్రాచ్యం, తూర్పు ఆసియా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ దేశాల నుంచి వస్తున్న హెచ్చరికలను కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూనే ఉంది. అయినప్పటికీ తిరస్కరణల్లో అత్యధిక శాతం అమెరికా, ఐరోపా ప్రాంత దేశాల నుంచే కావడం గమనార్హం. అఫ్లోటాక్సిన్, సాల్మొనెల్లా బ్యాక్టీరియా, మలినాలు, ఓక్రాటాక్సిన్, కల్తీలు, చెడిపోవడం, పురుగుమందుల అవశేషాలు, బ్రాండింగ్ లోపం వంటివే ఈ తిరస్కరణలకు మూలకారణాలు. నాణ్యతపై ఇలాంటి అవిశ్వాసం వల్లనే ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహిస్తున్నా వాటి పరిమాణం పెరగడం లేదని అర్థం చేసుకోవాలి.



డా. పి.ఎస్. శ్రీకంఠన్ థంపి
విశ్రాంత ఉపసంచాలకులు,
భారత సుగంధద్రవ్య సంస్థ, కేరళ

ఆహారశుద్ధి విస్తరిస్తేనే రైతుకు మహార్దశ !

ప్రస్తుతం వ్యవసాయంలో వ్యయం తుంచి సాయం చేయాలి. అంటే వ్యవసాయోత్పత్తులకు విలువ జోడించడమే తరుణోపాయం. ఎందుకంటే సేద్యంలో ఉత్పాదకత ఒక దశకు చేరిన తర్వాత పెరుగుదల అంతగా ఉండదు. తిరోగమనం పొందే అవకాశం ఎక్కువ అనేది జగమెరిగిన సత్యం. ప్రస్తుతం వ్యవసాయరంగం ఈ స్థితిలోనే కొట్టుమిట్టాడుతోంది. మరోవైపు ప్రపంచీకరణ కారణంగా విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి ఊపందుకుంది. ఈ తరుణంలో రైతుకు రొక్కం కలిగించాలంటే వ్యవసాయోత్పత్తులకు విలువ జోడించే వ్యవసాయ ప్రాసెసింగ్ ఆవశ్యకత ఎంతో ఉంది.

వ్యవసాయోత్పత్తులకు విలువ జోడించాలంటే వినియోగదారులకు నచ్చినట్లు, ఉత్పత్తుల స్వరూపం మార్చి, తద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చు. ప్రస్తుతం అన్ని దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఆదా చేసుకునే సరళి నుంచి 'ఖర్చు పెట్టే' సరళివైపు పయనిస్తున్నాయి. భారత్‌లో కూడా అదే పరిస్థితి. దీనికి తోడు వేగవంతమైన జీవన శైలిలో ఆహారం వండుకోవడానికి సమయం ఉండటం లేదు. అందుకే నేరుగా వినియోగించే ఉత్పత్తుల గిరాకీ ఎక్కువగా ఉంది. దీనికి చక్కటి ఉదాహరణ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు.

విలువ జోడింపు

వ్యవసాయోత్పత్తులకు విలువ జోడించడం అంటే... వినియోగించని రూపం నుంచి వినియోగించే రూపంలోకి తీసుకొనిరావడం. అంటే వ్యవసాయోత్పత్తులను (ప్రాసెసింగ్) చేయాలి. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ల మధ్యగల తేడా. ఉత్పత్తి చేయడం అంటే అప్పటివరకు లేని వస్తువును సృష్టించడం లేదా మనుగడలోకి తీసుకురావడం. ప్రాసెసింగ్ అనగా ఉన్న ఉత్పత్తులను వినియోగానికి అనుగుణంగా మలుచుకోవడం. ఉత్పత్తుల ప్రాసెసింగ్, యంత్రాల ఉపయోగం అనేవి విడదీయలేని అంశాలు. వివిధ రకాల ప్రాసెసింగ్‌కు వివిధ రకాల యంత్రాలు ఉపయోగించాలి. ఇది ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఆచరణలోకి తీసుకుని రావడం తప్పనిసరి.

భారతదేశంలో మొత్తం పంటలు సాగుచేసే విస్తీర్ణం 195.25 మి.హె. కాగా, దానిలో 62.26 మి.హె.లో సగటున సాగునీటి కింద ఉంది. దేశంలో 127 వ్యవసాయ, వాతావరణ ఆధారిత మండలాలుగా విభజించారు. ఇంత భిన్నత్వం ఉన్న కారణంగానే ఆహార పరిశ్రమలకు ముడిసరుకులు విరివిగా ఉన్నాయి. కానీ ఇక్కడ ఆహార పదార్థాల ప్రాసెసింగ్

మాత్రం 2.2 శాతం మాత్రమే. మిగతా దేశాల్లో అయితే 80 శాతం వరకు మలేషియాలో, 78 శాతం ఫిలిప్పైన్స్‌లో, 70 శాతం బ్రెజిల్, 40 శాతం వరకు చైనాలో జరుగుతోంది.

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ అనేది వ్యవసాయ, తయారీ రంగాల మధ్య సేతువు. దేశంలో ఈ పరిశ్రమ, మొత్తం పారిశ్రామిక రంగంలో ఐదో స్థానంలో ఉంది. ఆహారపదార్థాల ఉత్పత్తి పరంగా పరిశీలిస్తే నాలుగో ముందస్తు అంచనా ప్రకారం 2017-18 సీజన్‌కు ఆహారధాన్యాల ఉత్పత్తి 284.83 మి.ట. ఉండవచ్చు. దీనికి తోడు దేశం ప్రపంచ దేశాల్లోనే పాలు, పప్పుదినుసులు, అల్లం, అరటి పళ్ళు, జామకాయలు, బొప్పాయి, మామిడిపండ్ల ఉత్పత్తుల్లో ప్రథమస్థానంలో, బియ్యం, గోధుమ, కాయగూరలు, మరికొన్ని ఉద్యాన పంటల్లో రెండో స్థానంలో ఉంది. ఇంత సామర్థ్యం ఉండి కూడా మనం ఎగుమతుల్లో వెనుకబడిపోయాం. అందువల్లనే ఈ పరిశ్రమ ద్వారా అంతగా విదేశీమారక ద్రవ్యం పొందలేకపోతున్నాం. దీనికి కారణాలు తెలుసుకొని, అవరోధాలను అధిగమించాలి.

ప్రస్తుత ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాలి. దేశంలో ఈ రంగంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థక, మత్స్యరంగాలు ఉన్నాయి. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలను ముఖ్యంగా ఐదు విభాలుగా వర్గీకరించారు. అవి.

★ పాలు, పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్.
★ ధాన్యాల ప్రాసెసింగ్.
★ కోళ్ళు, మాంసం ప్రాసెసింగ్.
★ చేపలు.
★ వినియోగదారునికి సరిపడే విధంగా ఉత్పత్తి చేసే ప్రాసెసింగ్ సెంటర్లు.

ప్రస్తుత సమాచారం ప్రకారం దేశంలో ఆహార ప్రాసెసింగ్ కేంద్రాలు 2013-14లో మొత్తం 37,445 ఉన్నాయి. వాటిలో 5,739 కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో, 3,850 కేంద్రాలు తెలంగాణలో ఉన్నాయి. ఈ రంగం ద్వారా ఉత్పత్తయ్యే వాటిలో సింహభాగం ఆహారధాన్యాల నుంచి వచ్చే ఉత్పత్తులే ఉన్నాయి. అంటే మనదేశం ఏ ఉత్పత్తుల్లో ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నాయో వాటిలో ప్రాసెసింగ్ తక్కువగా ఉంది. అందువల్లనే ఆహారధాన్యేతర ఉత్పత్తుల ఎగుమతులు అంతగా ఊపందుకోలేక, ఫుడ్‌ప్రాసెసింగ్ కేంద్రాలు కూనరిల్లుతున్నాయి. దీనికి మరో ప్రధానకారణం 75 శాతం వరకు ఈ రంగం అసంఘటితంగా ఉండిపోవడమే.

ప్రస్తుతం ప్రాసెసింగ్ రంగాన్ని 'సూర్యోదయరంగం'గా పరిగణిస్తున్నారు. ఎందుకంటే ఈ రంగమే దేశ ఆర్థికవ్యవస్థ ముఖ్యమైన రెండు మూలాలను అనగా వ్యవసాయ, తయారీరంగాన్ని జోడిస్తుంది. ప్రస్తుతం 110 బిలియన్ డాలర్ల ఉత్పత్తులతో ఈ రంగం మొత్తం ఆహార విస్తీర్ణంలో 31 శాతం వరకు విస్తరించింది. గత కొన్నేళ్ళుగా ఈ రంగం సుమారు 14శాతం వృద్ధిని సాధిస్తోంది. ఉత్పత్తితో పాటు ఎగుమతులు కూడా ఊపందుకొని 5.5 బిలియన్ డాలర్లను చేరాయి. దీనికి ప్రధాన కారణాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సరఫరా-గిరాకీల మధ్య గల కేంద్రాలను సమన్వయం చేసుకోగలగడం మరీ ముఖ్యంగా ప్రభుత్వ విధానాల్లో మార్పు.



అవకాశాలు

సరళీకృత ఆర్థిక విధానాల వల్ల వ్యవసాయ ప్రాసెసింగ్ రంగానికి కొత్త ఊపిరి లభించింది. తద్వారా దేశంలోని వివిధరకాల ముడిసరుకులు సరఫరా చేసే సామర్థ్యం వల్ల ప్రపంచంలోనే కేంద్ర బిందువుగా ఎదిగే దిశగా పయనిస్తోంది.

దీనికి దేశీయంగా కూడా అనేక అంశాలు దోహదం చేస్తున్నాయి.

★ 2011 జనాభా లెక్కల ఆధారంగా దేశంలో 6 కోట్ల మంది 24 ఏళ్ళ లోపు వయసు వారు ఉండటం వల్ల ఫాస్ట్‌ఫుడ్ గిరాకీ ఎక్కువగా ఉండే ఆస్కారముంది.

★ 2020 కల్లా సుమారుగా మూడింట ఒక వంతు పట్టణంలో నివసించే అవకాశముంది.

★ చిన్నకుటుంబాలు, పనిచేసే స్త్రీలు ఎక్కువ అవడం.

★ పాశ్చత్య జీవన విధానాలను అనుకరించడం.

తెలుగు రాష్ట్రాల్లో

తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమకు ఎక్కువగా అవకాశాలున్నాయి. ఎందుకంటే రాయలసీమలో సాలీన 8 ల.ట. బొప్పాయి, 15 ల.ట. వేరుసెనగ కాయలు, 9 ల.ట. మామిడి పండ్లు ఉత్పత్తవుతున్నాయి. వీటికి చీనీబత్తాయి పండ్లు ఉత్పత్తి కూడా తోడవుతోంది.

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం 2016-17 వార్షిక నివేదికలో మరికొన్ని నూతన అవకాశాలను పేర్కొంది. దీనిలో ముఖ్యమైన పథకం ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన. 2016-20 సంవత్సరాలకు గాను రూ. 6 వేల కోట్లు కేటాయించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం 'ఒక విశాలమైన విధానం ద్వారా సమర్థమైన సరఫరా వ్యవస్థ కోసం నూతన మౌలిక సదుపాయాలను సృష్టించడం'.

ఈ విధానంలో ముఖ్యమైన పథకాలు

★ పెద్ద పెద్ద ఫుడ్‌పార్కులను ఏర్పాటు చేయడం.

★ సమీకృత శీతలీకరణ, విలువలను పెంపొందించే మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం.

★ ఆహార ప్రాసెసింగ్ కేంద్రాల సామర్థ్యాలను ఏర్పాటు లేదా అధికం చేయడం.

★ వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాల ఏర్పాటు.

★ ఉత్పత్తులను, ముడి సరుకులను, మార్కెట్లతో అనుసంధానం చేయడం.

★ ఆహార తయారీలో భద్రత, నాణ్యతా పరమైన ప్రమాణాలు పాటించడం.

★ మానవ వనరులను, సంస్థలను ఏర్పాటు చేయడం.

దీర్ఘ కాలిక ప్రయోజనాల కోసం

★ 12వ ప్రణాళికా కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్‌పై జాతీయ కమిషన్ తీసుకురావడం.

★ మెగా ఫుడ్‌పార్కుల విస్తరణ.

★ నైపుణ్యతను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడం. దీనికోసం స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన (SGSY)ను ఆసరాగా తీసుకోవడం.

★ ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించే కేంద్రాల ఏర్పాటు.

★ కొంగొత్త, సాహసోపేత భావాలతో వచ్చే వారికి చేయూత అందించడం.

స్వల్పకాలిక ప్రయోజనాల కోసం

★ పన్నులు, సుంకాలలో రాయితీలు.

★ కొత్తగా ఏర్పాటుచేసే కేంద్రాలకు రుణాలను అందించడం.

★ సాంకేతకత, మానవ వనరుల అభివృద్ధి.

★ నాణ్యతా ప్రమాణాల భరోసా.

★ పరిశోధన, అభివృద్ధి.

★ ప్రాసెసింగ్ చేసిన ఉత్పత్తుల గురించి విరివిగా ప్రచారం చేయడం.

అవరోధాలు

దేశంలోని మిగతా రంగాల్లో లాగే, ఆహార పదార్థాల ప్రాసెసింగ్ రంగంలో కూడా చాలా అవరోధాలు ఉన్నాయి. వాటిలో...

మౌలిక సదుపాయాల కొరత

దేశంలో ఆహార పదార్థాల సరఫరా వ్యవస్థ నిడివి ఎక్కువగా ఉండటం వల్ల వృథా కూడా ఎక్కువగా ఉంటోంది.

ప్రస్తుత వ్యవస్థ

రైతులు-సమీకరించే వాళ్ళు - కమీషన్ ఏజెంట్లు- టోకు వ్యాపారులు- ఉపటోకు వ్యాపారులు- చిల్లర వర్తకులు - వినియోగదారులు.

ఈ సరఫరా వ్యవస్థ వల్ల ఎంత నష్టం కలుగుతుందో తెలియాలంటే ఒక ఉదాహరణ చూద్దాం... 2013-14లో కేంద్ర పంటకోత అనంతర ఇంజినీరింగ్, టెక్నాలజీ సంస్థ సమర్పించిన నివేదిక ప్రకారం... 45 పంటల్లో జరుగుతున్న వృథాను తెలియజేసింది. మొత్తం నష్టం రూ. 92, 651 కోట్లు కాగా దీనిలో సింహభాగం ఆహారధాన్యాల్లో (రూ. 20,698 కోట్లు), పశుసంవర్ధక ఉత్పత్తుల్లో (రూ. 18,987 కోట్లు), పండ్లు (16,664 కోట్లు), కూరగాయలు (రూ. 14,842 కోట్లు) నష్టం జరుగుతోంది. ఇంతటి వృథాను అరికట్టాలంటే సరఫరా వ్యవస్థలో మార్పులు తీసుకొని రావాలి. రైతుల నుంచి వచ్చే ఉత్పత్తులను వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించి అక్కడి నుంచి వినియోగదారులకు అందించాలి.

అధిగమించే మార్గాలు

అవరోధాలను ఎదుర్కొనేందుకు కొన్ని దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలను అమలుచేయాలి. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలుసుకుందాం.

- శిక్షణ పొందిన, నైపుణ్యం కలిగిన మనుషులు తక్కువగా ఉండటం.
- నాణ్యమైన ముడిసరుకులు లభించక పోవడం.
- ఉత్పత్తి, ప్రాసెసింగ్ కేంద్రాల మధ్య సమన్వయం కొరత.
- వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు లేకపోవడం.
- ప్రాసెసింగ్ కేంద్రాలు తమ సామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకోక పోవడం.
- ప్రాసెసింగ్ కేంద్రాలు ఏడాది పొడవునా పని చేయక పోవడం.

తాజా నివేదిక ప్రకారం 2020 నాటికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగం సుమారు 35 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది. తద్వారా 90 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వీలుంది. అందుకే ఈ రంగాన్ని సూర్యోదయరంగంగా పరిగణిస్తున్నారు. శుభసూచకం ఏమిటంటే మేకిన్ ఇండియా నినాదంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలన్నింటి వల్ల ఈ రంగం సాంకేతికత, మౌలిక సదుపాయాల్లో ఉన్న అవరోధాలన్నింటిని అధిగమించి, తద్వారా వృథా అరికట్టడం, విలువ జోడించడం, పంటల సరళిలో భిన్నత్వం, ఉపాధి అవకాశాలు పెరగడం, విదేశీ మారకద్రవ్యం పెంచడం వంటివి జరగవచ్చు. వీటన్నింటి ద్వారా రైతుకు రొక్కం లభిస్తుందని ఆశిద్దాం...

డా. ఐ.వి.వై. రామారావు,
వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్త,
వ్యవసాయ పరిశోధన స్థానం,
అనకాపల్లి, విశాఖ జిల్లా

ఇలెక్ట్రో బ్యాటరీ స్ప్రేయర్
1600
డీలర్స్
దేశవ్యాప్తంగా
ELECTRO
BATTERY SPRAYER
A PRODUCT OF ASPEE
ఆస్పీ కె సాథ్
సర్వీస్ కా హాథ్
ఇలెక్ట్రో బ్యాటరీ స్ప్రేయర్: • 16 లీటర్ల ట్యాంక్ సామర్థ్యం
• 40 పిఎస్ఐ కార్యచరణ ఒత్తిడి
స్ప్రేయర్స్ అండ్ ఫామ్ మెకానైజ్డ్ ఎక్విప్‌మెంట్
ఏఎస్‌హెచ్-799 (యునిబ్లాస్ట్)
హై-టెక్
హెచ్‌టిపి
Customer Care:
9833879797
ASPEE
SINCE 1946
Aspee ka India, Hara bhara India
3BF/AS/62-18 TEL
Head Office: Aspee House, B. J. Patel Road, Malad (W), Mumbai - 400 064 • Tel: 022-67745700 • aspee@aspee.net • www.aspee.com
Distributors :
Annapurna Agri Corporation: Halia - 508 202, District - Nalgonda, Tel: 08680-278840, Mob: 9440480639
Nalumachu Kondaiah & Company, (Agencies): Karimnagar - 505 001, Tel: 0878-2243532, Mob: 9849059932
Jai Hanuman Engineering Woks, Prakasam, Inkollu-523 167, Andhra Pradesh, Tel: 08594-244784, Mob: 9642262019 / 9948190366 / 9440244784
Durga Mahalaxmi Enterprises, Srikakulam, Srikakulam-532 427, Andhra Pradesh, Tel: 08942-278499 / 27263 Mob: 9389699999 / 9333456789

ఉద్యాన పంటలతోనే అధిక ఆదాయం

తెలుగు రాష్ట్రాల్లో ఉద్యానపంటల విస్తీర్ణం రోజురోజుకూ పెరుగుతూ ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ఉద్యాన పంటల్లో అధిక దిగుబడులను సాధించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా ఈ పంటలు భవిష్యత్తులో రైతులను ఆదుకోనున్నాయి. స్వల్పకాలిక ప్రయోజనాల దృష్ట్యా అధిక దిగుబడులు, ఆదాయాలు ఎంత ముఖ్యమో, దీర్ఘకాలపు ప్రయోజనాల దృష్ట్యా భవిష్యత్తు తరాల అవసరాలను తీర్చేవిధంగా, సహజ వనరుల సంరక్షణ కూడా అంతే ముఖ్యం. ఉద్యాన ఉత్పత్తుల్లో అనుమతికి మించిన అవశేషాలు, తద్వారా నాణ్యతలో క్షీణత మొదలైన అంశాలవల్ల అంతర్జాతీయ విపణిలో భారత్ ఉత్పత్తులు సరైన గుర్తింపు, ధరలు పొందడం లేదు. ఈ విషయంలో జాగ్రత్త పడాల్సిన అవసరముంది. మనం ఎగుమతి చేసే పండ్లు, నిల్వచేసిన పండ్లరసాలు, పచ్చళ్ళలో నాణ్యతా ప్రమాణాలు, సహజరుచి, రంగు, సువాసనలు ఒకేరకంగా ఉండకపోవడంతో 'బ్రాండ్ ఇమేజ్' దెబ్బతింటుంది. దీనికి అనేక కారణాలు ఉన్నా నివారణకు మార్గాలున్నాయి.

అంటుమొక్కల నాణ్యత:

మనదేశం ఉష్ణమండలంలో ఉన్న సమశీతోష్ణ పరిస్థితులు, శీతల వాతావరణం, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో నెలకొని ఉంది. అందువల్ల ప్రపంచంలో వివిధ వాతావరణ పరిస్థితుల్లో పండించే పంటలను దేశంలో ఏదో ఒక ప్రాంతంలో పండించే అవకాశాలున్నాయి. అందువల్లనే ప్రపంచంలో సాగయ్యే ఉద్యాన పంటలన్నీ భారత్‌లో పండే అవకాశం ఉంది. సువిశాలమైన ఈ దేశంలో ఈ వనరులను ఉపయోగించుకుని ప్రపంచం నలుమూలలకు ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేయగల సౌకర్యం ఈ దేశానికే ఉంది. ఉద్యానపంటల్లో ప్రపంచంలో చైనా తర్వాత స్థానం మనదే. అయినా ఎకరా దిగుబడుల్లో చాలా దేశాల కంటే వెనుకబడి ఉన్నాం. దీనికి ప్రభల కారణం ఒకేరకం తోటల్లో, ఒకే చేలో వ్యత్యాసాలు, నాణ్యతా లోపాలు అధికంగా ఉండటమే. ఒకే తల్లి చెట్టు నుంచి గ్రహించిన కాడలతో కట్టిన అంట్లు ఒకే రకంగా పెరుగుదల, నాణ్యత, దిగుబడి కలిగి ఉంటాయి. సరిగా కాయని చెట్ల నుంచి తీసుకున్న కాడలతో అంటుకట్టిన మొక్కలు సరిగా కాపు కాయవు. నాణ్యతలో కూడా తేడాలుంటాయి. ఇలాంటి తోటల్లో సగటు దిగుబడులు బాగా తగ్గిపోతాయి. ఈ తేడాలను నివారించగలిగితే ప్రపంచంలో మొదటిస్థానాన్ని చేరడం కష్టం కాదు. దీనికి మార్గం... పండ్లమొక్కల నర్సరీలపై అజమాయిషీ ఉండాలి. దీనికి తోడు అంటుకట్టే మొక్కలతో తేడాలు కూడా కొంతవరకు కారణమే. ఎంపిక చేసిన చెట్ల టెంకలు, గింజల నుంచి మొలిపించిన మొక్కలపైనే అంట్లు కడితే తేడాలు తగ్గుతాయి. పండ్ల మొక్కల నర్సరీలు సంపాదనకే గానీ, నాణ్యతకు, అధిక దిగుబడులకు, జవాబుదారీ లేనంత కాలం పరిస్థితుల్లో మార్పులు రావు. ప్రభుత్వం నర్సరీల సర్వే నిర్వహించి, వాటికి తాయిలాలు ఇస్తున్నా పెద్దగా అభివృద్ధి లేదు. సర్టిఫైడ్ నర్సరీలు వేలలో ఉన్నా నాణ్యమైన తల్లి చెట్టుగల నర్సరీలను వేళ్ళపై లెక్కపెట్టవచ్చు. ఇది నేటి పండ్లతోటల పరిస్థితి. అందువల్ల పండ్లతోటలు నాటదల్చుకున్న రైతులు తమకు తెలిసిన మంచిచెట్లను గమనించి, ఆ చెట్ల నుంచి కాడలను తెచ్చి నర్సరీలో అంట్లు కట్టించుకుని నాటుకుంటే సగటు దిగుబడులు, నాణ్యత పెరుగుతాయి.

హైబ్రిడ్ రకాలు:

హైబ్రిడ్ విత్తనాలు మనకు పరిచయమే. అధిక దిగుబడులనిచ్చే మాట వాస్తవమే. వీటి తల్లిదండ్రులను స్వచ్ఛ పరిచాక సంకలనం చేసి తయారుచేసిన కూరగాయ, పూల విత్తనాలను అమ్ముతారు. అందులో లోపాలు తక్కువ. అలాగే మామిడి పండ్లలో హైబ్రిడ్ 1960వ దశకంలో అనంతరాజుపేట ఫల పరిశోధన స్థానం నుంచి విడుదలయ్యాయి. నీలం రకం ప్రతి సంవత్సరం కాపు కాస్తుంది. అలాగే ప్రతి ఏటా ఒకే రకంగా కాకపోయినా బనేషాన్ (బంగినపల్లి) రుచిలోనూ, పరిమాణంలోనూ పెద్దది. ఈ

రెండింటి సంకరణం నీలేషాన్. ఇది తొలినాళ్ళలో బాగా ప్రాచుర్యం పొందింది. క్రమేనా ప్రైవేటు నర్సరీలు నీలం, బనేషాన్‌లు సంకరపరిచి వచ్చిన కాయలనుంచి మొక్కలను మొలిపించి అంట్లుకట్టిన మొక్కలను నీలేషాన్‌గా అమ్మడం జరిగింది. హైబ్రిడ్ మొక్కలన్నీ ఒకేరకంగా ఉండాలి. కొన్నింటిలో తేడాలు వచ్చాయి. వివిధ నర్సరీలు తల్లి చెట్లనుంచి వాడిన కాడల్లో జన్యు తేడాలు ఉండడమే దీనికి కారణం.

అంతర పంటలు:

ఉద్యాన పంటల్లో ముఖ్యంగా పండ్లతోటలు దీర్ఘకాలం దిగుబడులిస్తాయి. ప్రతి సంవత్సరం ఎక్కువగా పెట్టుబడులు పెట్టనవసరం లేదు. మొదటి పంటకు వచ్చేందుకు కనీసం 2 లేదా 3 సంవత్సరాలు పడుతుంది. ఈ మధ్య కాలంలో అంతర పంటలు పండించుకొని చెట్లమధ్య స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో కొత్త పంటలను ప్రవేశపెట్టి, శ్రమతో అధిక ఆదాయాన్ని పొందే వీలుంది. పండ్లు, కూరగాయలు, దుంపలు, పూలు, సుగంధ పంటలు, ప్లాంటేషన్ పంటలు అన్ని ఉద్యానపంటలే. వీటి సాగు వినియోగం మనదేశంలో, తెలుగు రాష్ట్రాల్లోనూ ఎక్కువే. ఉద్యానపంటలు జాతీయ సంపదను పెంచుతాయి. విదేశాలకు ఎగుమతి అయ్యేందుకు ఉపయోగపడతాయి. మనదేశం నుంచి టీ, కాఫీ, మిరియాలు, కొబ్బరి, యాలకులు, కోకోలాంటి ఉత్పత్తులు విదేశీ వాణిజ్యంలో చెప్పుకోదగ్గవి. భారత్ వ్యవసాయక దేశం. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల ద్వారా ఆదాయం పెరగనిదే వ్యవసాయంపై ఆధారపడిన 60 శాతం జనాభా ఆర్థికంగా ఎదగలేరు...

డా. మొవ్వ రామారావు,
పరిశోధనా సహ సంచాలకులు (విశ్రాంత),
హైదరాబాదు



స్వతంత్ర భారత్‌లో...
రైతుకు ఆదాయభద్రత కరవు!



దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానిదే కీలకపాత్ర. గ్రామీణ భారతంలో 70 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. దేశ జీడీపీలో వ్యవసాయం 14 శాతంగా ఉంది. 58 శాతం మంది వ్యవసాయం ద్వారానే ఉపాధి పొందుతున్నారు. అలాంటి వ్యవసాయాభివృద్ధికి స్వతంత్ర భారతావనిలో పలు విధానాలను అమలు చేశారు. వీటిని ముఖ్యంగా నాలుగు దశలుగా విభజించవచ్చు.

మొదటి దశ స్వాతంత్ర్యం వచ్చిన 1947 నుంచి 1960ల మధ్య దశకంగా ఉంది. ఇందులో భాగంగా భూసంస్కరణలు, సంస్థాగత మార్పులు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, సహకార వ్యవస్థ బలోపేతానికి కృషిచేశారు. అత్యుత్తమ సాంకేతికతను రైతులు పొందటానికి వీలుగా 1964లో ప్రోత్సాహక ధరల విధానాన్ని అమలు చేశారు. ఇందులో భాగంగా వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు చేశారు. కనీస మద్దతు ధరలను నిర్ణయించడంలో ఈ కమిషన్ కీలకపాత్ర పోషించింది. అయితే, ఎన్ని వ్యవసాయ సంస్కరణలను చేపట్టినా ఈ దశలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా దేశం ఎక్కువగా విదేశీ దిగుమతులపైనే ఆధారపడాల్సి వచ్చింది.

రెండో దశలో భాగంగా 1980 వరకు సరికొత్త విధానాన్ని అమలు చేశారు. ఇందులో అధిక దిగుబడులను అందించే పంటలతో పాటు బహుళ పంటలు, ఆధునిక వ్యవసాయ విధానాలను అమలు చేశారు. దీంతో ఆహారధాన్యాల విషయంలో భారత్ జనాభాకు సరిపడా దిగుబడులను సాధించింది. ఈ విధానంలో భాగంగా పరిశోధనలు, ఇన్‌పుట్ సరఫరా, రుణాలు, మార్కెటింగ్, మద్దతు ధర, సాంకేతికత వినియోగంపై దృష్టి సారించారు.

మూడో దశ 1980ల నుంచి 1991 వరకు కొనసాగింది. ఈ దశలో ఆహారేతర పంటల వృద్ధి గణనీయంగా పెరిగింది. పాలు, మత్స్యసంపద, కూరగాయలు, పండ్లు లాంటి పంటలపై ఈ విధానం ఎక్కువగా దృష్టి సారించింది. ఇక 1991 తర్వాత వ్యవసాయ విధానంలో **నాలుగోదశ** ప్రారంభమైంది. అయితే ఆర్థిక సంస్కరణలు వ్యవసాయంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించాయి. ద్రవ్యోల్బణంతో పాటు పెట్టుబడులు పెరిగిపోవడం సగటు రైతుకు భారంగా మారాయి. అంతే కాదు సగటు కమతం విస్తీర్ణం కేవలం 1.08 హెక్టార్లుగా మాత్రమే ఉంది. ఇక దేశంలో చిన్న, సన్నకారు రైతులే ఎక్కువ శాతం ఉన్నారు. గడిచిన దశాబ్దాల్లో ఆహారపంటల సాగు శాతం తగ్గుతుండగా, ఆహారేతర పంటల సాగువిస్తీర్ణం పెరుగుతోంది. ఇది క్రమంగా వాణిజ్య పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచింది.

దిగుబడిలో వెనుకబాటు

1965-66 ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధికి సాగుభూమిలో వృద్ధి సాయం చేయగా.. తర్వాతి కాలంలో వ్యవసాయ ఉత్పత్తుల్లో పెరుగుదల దోహదం చేసింది. అయితే ఇన్నేళ్ళయినా ప్రధాన పంటల దిగుబడిలో మాత్రం పెద్దగా వృద్ధి కనిపించడంలేదు. వరి సాగు విషయంలో ప్రపంచ సగటుతో పోలిస్తే భారత్ కేవలం 75 శాతమే దిగుబడి సాధిస్తోంది. కందులు, వేరుసెనగ పత్తి విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ పంటల్లో అత్యధిక దిగుబడి సాధిస్తున్న దేశాలతో పోలిస్తే దేశం ఎంతో వెనుకబడి ఉంది. వరి పంటలో చైనా అత్యధికంగా హెక్టారుకు 6661 కిలోల దిగుబడి సాధిస్తుంటే.. భారత్ మాత్రం కేవలం 3514 కిలోల దిగుబడి మాత్రమే సాధిస్తోంది. ఇక కందుల విషయంలో అత్యధిక దిగుబడి సాధిస్తున్న మయన్మార్ (హెక్టారుకు 1680 కిలోలు) కంటే భారత్ సగం దిగుబడి (హెక్టారుకు 681 కిలోలు) కూడా సాధించడం లేదు. ఇక పత్తి దిగుబడిలో ఆస్ట్రేలియా (హెక్టారుకు 1920 కిలోలు) అగ్రస్థానంలో ఉండగా... భారత్ కేవలం 517 కిలోల దిగుబడితో ఎక్కడో అట్టడుగున నిలుస్తోంది. వేరుసెనగ విషయానికి వస్తే అమెరికా (హెక్టారుకు 4020 కిలోలు)తో పోలిస్తే భారత్ (హెక్టారుకు 1212 కిలోలు) వెనుకబడి ఉంది.

సాగుకు దూరమవుతున్న రైతులు

1991 తర్వాత దేశంలో వ్యవసాయ వృద్ధి దారుణంగా పతనమైనట్లు వివిధ అధ్యయనాలు తేల్చి చెప్పాయి. అవకాశం వస్తే వ్యవసాయం వదిలి మరో పని చేసుకోవడానికి దేశంలో 76 శాతం మంది సిద్ధంగా ఉన్నట్లు సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ అధ్యయనం స్పష్టం చేసింది. 1991తో పోలిస్తే రైతుల సంఖ్య ప్రస్తుతం కోటి యాభై లక్షల మంది తగ్గిపోయినట్లు తేలింది. వ్యవసాయం చేసే కంటే రోజు కూలీగా పనిచేయడమే మేలనే దుస్థితి నెలకొంది. నిజానికి రైతుల కంటే రైతు కూలీలే ఎక్కువ సంపాదిస్తున్నట్లు తాజాగా నీతి ఆయోగ్ చేసిన సర్వేలో తేలడం గమనార్హం. గ్రామీణ జనాభాలో వ్యవసాయమే ప్రధాన వృత్తిగా కలిగిన జనాభాలో ఐదోవంతు మంది దారిద్ర్యరేఖ కంటే దిగువ ఆదాయాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు. అందుకే ప్రస్తుత ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం రూ. 96 వేలుగా ఉన్న ఆదాయాన్ని 2022 నాటికి రూ. 2,19,000గా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే అది అంత సులువు కాదు. దీనికోసం వ్యవసాయంలో పెట్టుబడులు పెంచాల్సిన అవసరం ఉంది. మౌలిక సదుపాయాలతో పాటు నిల్వ వసతులు మెరుగుపరచాల్సి ఉంటుంది. ఇప్పటికే పప్పుధాన్యాల విషయంలో విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా పోయింది. పంట చేతికొచ్చే కాలాన్ని తగ్గించే వంగడాలను శాస్త్రవేత్తలు కనుగొనడం, కనీస మద్దతు పెరగడం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

ఎగుమతిలో వృద్ధి ఏది?

దశాబ్దాలుగా దేశ వ్యవసాయ ఎగుమతుల్లో

పెద్దగా మార్పు రాలేదు. ఇజ్రాయెల్ లాంటి చిన్న చిన్న దేశాలు కూడా ఆధునిక సాంకేతికత, ప్రపంచీకరణ సాయంతో కొత్త ఉత్పత్తులు, కొత్త మార్కెట్లను సొంతం చేసుకుంటున్నాయి. 2016-17 కాలానికి ఇండియా వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల విలువ 3338 కోట్ల డాలర్లుగా ఉంది. ఇది మొత్తం దేశ ఎగుమతుల్లో (27628 కోట్ల డాలర్లు) 12 శాతంగా ఉంది. ఇందులో 1628 కోట్ల డాలర్ల ఎగుమతులు ఆహార ధాన్యాలకు సంబంధించినవి. దేశంలో వివిధ రకాల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎన్నో రకాల నూతన ఉత్పత్తులను సాధించే అవకాశం మన రైతులకు ఉంది. అయితే కొన్ని దశాబ్దాలుగా ఒకే రకమైన పంటలతో పాటు వాటిని కేవలం సౌదీ అరేబియా, యూఏఈ, యెమన్, వియాత్నం, మలేషియా, నెదర్లాండ్స్ దేశాలకు మాత్రమే ఎగుమతి చేస్తోంది. దేశంలో వ్యవసాయోత్పత్తుల కొరత లేకపోయినా ప్రపంచవ్యాప్తంగా మన రైతులకు మాత్రం తగిన గుర్తింపు రావడం లేదు. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. మార్కెట్ గిరాకీ, అధిక దిగుబడులు, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడలేకపోవడం, సరుకు రవాణాకు పాత పద్ధతులనే అవలంబించడం లాంటి కారణాలు మన రైతులను ప్రపంచ మార్కెట్లో ఎక్కడో దిగువన నిలబెడుతున్నాయి.

ప్రభుత్వాల నియంత్రణ

వ్యవసాయం రాష్ట్ర జాబితాలోని అంశమైనా.. విధానాల రూపకల్పన కేంద్ర పరిధిలో ఉంటుంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓ సమగ్రమైన విధానాన్ని రూపొందించలేకపోతున్నాయి. క్లిష్టతరమైన దేశీయ మార్కెట్ నియంత్రణలు, ఎగుమతి, దిగుమతి వాణిజ్య నియంత్రణల కారణంగా మన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నియంత్రణల కారణంగా మన వ్యవసాయోత్పత్తుల ధరలు అంతర్జాతీయ స్థాయితో పోలిస్తే చాలా తక్కువగా ఉంటున్నాయి. ఆహార భద్రతలో భాగంగా పౌరులకు సరసమైన



యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

యునైటెడ్ ఇండియా
UNITED INDIA

SARAS

విశాఖపట్నం మరియు హైదరాబాద్ క్షేత్రీయ కార్యాలయములు



యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ
మరియు
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ
సంయుక్తంగా అమలు చేస్తున్న

"సమగ్ర పశువుల, గొర్రెల బీమా పథకం"

గ్రామీణ బీమా రంగంలో అగ్రగామి
ప్రమాదాలలో ఆదుకొనే ఆపన్న హస్తం
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కం.లి.

వ్యవసాయ పంటలు, పంప్ సెట్‌లు
మరియు
ట్రాక్టర్స్‌కు బీమా సౌకర్యం కలదు

మరిన్ని బీమా సౌకర్యములకు
మీ సమీపమున గల డివిజనల్ ఆఫీస్, బ్రాంచ్ ఆఫీసులను సంప్రదించగలరు

ధరలకే ఆహార ధాన్యాలను అందుబాటులో ఉంచాలన్న విధానం కారణంగా రైతులు నష్టపోతున్నారు.

పంటల బీమాలో మార్పులు చేయాలి

ఇక పంటల బీమా విషయానికి వస్తే ప్రస్తుతం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అమలవుతున్న తీరును సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం బీమా సొమ్ములో కొంత మొత్తాన్ని భరిస్తోంది. అయితే ఈ బీమా పథకాన్ని రాష్ట్రాలు తమకు అనుగుణంగా అమలుచేసే వీలు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వ ప్రీమియాన్ని అందుకుంటూనే రాష్ట్రాలకు ఈ స్వేచ్ఛ ఇస్తే ఈ పథకం అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతుంది. 2011 వరకు దేశంలో కేవలం పదిశాతం మంది రైతులు మాత్రమే ఈ పంటల బీమా పథకంలో భాగమయ్యారు. ఈ బీమా పథకాలపై సరైన అవగాహన లేకపోవడం, వీటికి తగిన ప్రచారం కల్పించకపోవడం, పంట నష్టాన్ని సరైన సమయంలో అంచనా వేయలేకపోవడం, నష్ట పరిహారాన్ని సమయానికి అందించకపోవడం లాంటి సమస్యల కారణంగా రైతులు పంటల బీమా పథకాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. అందుకే పంట నష్ట పరిహారాన్ని సరైన సమయానికి అంచనా వేసి పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని స్టాండింగ్ కమిటీ ఆన్ ఫైనాన్స్ సిఫారసు చేసింది. దీనికితోడు అనవసర పంట రుణాలను తగ్గించేందుకు నేల నాణ్యత, వర్షపాతాన్ని బట్టి ఏ పంటలు వేయాలో ముందే రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కూడా స్టాండింగ్ కమిటీ నొక్కి చెప్పింది.

గిడ్డంగులు పెరగాలి

పంట చేతికి వచ్చిన తర్వాత వివిధ వాతావరణ పరిస్థితులు, సరైన రవాణా వసతులు లేని కారణంగా కలిగే నష్టాలను నివారించడానికి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెంచాల్సి ఉంది. గత ఐదేళ్లుగా పంట పండించే సమయంలో, పంట చేతికి వచ్చిన తర్వాత చేపడుతున్న ప్రక్రియలో నష్టాలు తీవ్రంగా ఉంటున్నాయి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, నూనెగింజల విషయంలో ఈ నష్టం ఎక్కువగా ఉంటోంది. పంట నష్టం, సరైన రవాణా, ప్యాకేజింగ్, నిల్వ వసతులు లేకపోవడం కారణంగా ఈ వృథా ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా గిడ్డంగుల నిర్వహణ సరిగా లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో ఈ గిడ్డంగులు నడుస్తాయి. 2016 డిసెంబర్ నాటికి సెంట్రల్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గిడ్డంగుల్లో 97 లక్షల టన్నుల ధాన్యాన్ని, రాష్ట్రాల ఆధ్వర్యంలో నడుస్తున్న గిడ్డంగుల్లో 2.6 కోట్ల టన్నుల ధాన్యాన్ని నిల్వచేసే సామర్థ్యం ఉంది. ఇక వీటిలో వేర్‌హౌజింగ్ రెగ్యులేటరీ అండ్ అథారిటీ ఆధ్వర్యంలో నడిచే గిడ్డంగుల్లో పంటను నిల్వచేసే రైతులకు రశీదు ఇస్తారు. వీటి ఆధారంగా వాళ్లకు బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. ఈ అథారిటీ కింద 2015 నాటికి మొత్తం 11.8 కోట్ల టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న గిడ్డంగులు ఉన్నాయి. ఇక పండ్లు, కూరగాయల్లాంటి త్వరగా పాడయ్యే పంటల కోసం శీతల గిడ్డంగి వసతులు కూడా ఉన్నాయి.

మద్దతు ధరల్లో మార్పు రావాలి

దేశంలో వ్యవసాయోత్పత్తులను పెంచడానికి కనీస మద్దతు ధర విధానంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. రైతులు పంట వేసే సమయంలోనే వాటికి లభించే కనీస మద్దతు ధర గురించి తెలిస్తే దీని ద్వారా అధిక ప్రయోజనం ఉంటుంది. అయితే ఈ కనీస మద్దతు ధరపై రైతులకు సరైన అవగాహన ఉండటం లేదు. దీనికితోడు పంట సేకరణ కేంద్రాలు చాలా దూరంగా ఉండటం, సరైన రవాణా వసతులు లేకపోవడం, మద్దతు ధరలు సరైన సమయానికి రైతులకు అందకపోవడం లాంటి సమస్యలు కూడా ఉన్నాయి. ఈ సమస్యలకు ఓ పరిష్కారం ఉంది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో పంట ధర తగ్గితే ఆ మేరకు రైతులకు పరిహారం చెల్లించడం ఇందులో ఒక భాగం. దీనివల్ల రైతులు పంటధర పెరిగే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేయాల్సిన అవసరం రాదు. అంతేకాదు రైతులను వివిధ రకాల పంటల సాగు దిశగా ఇది ప్రోత్సహిస్తుంది. ఇక రైతుల ఆధార్ నంబర్ల ఆధారంగా వాళ్ల ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేయడం మెరుగైన ఫలితాలను ఇస్తుంది.

> **మార్కెటింగ్ సంస్కరణలు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రస్తుత పరిస్థితులు నొక్కి చెబుతున్నాయి. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల పొరుగునే ఉన్న కర్ణాటక దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. వ్యవసాయ లావాదేవీలకు ఓ కొత్త ప్రణాళికను రూపొందించాల్సిన అవసరముంది. ప్రస్తుతం వ్యాపారస్తులు, రైతుల మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న కమిషన్ ఏజెంట్లను సమర్థంగా ఎలా వాడుకోవాలన్న అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

కౌలు రైతుకు సాయం పెరగాలి

కౌలు రైతులకు సంస్థాగత రుణాలను ఇవ్వడం కూడా సమస్య పరిష్కారానికి దోహదం చేస్తుంది. చివరిగా చేసిన వ్యవసాయ గణన ప్రకారం 17 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వీళ్లలో మూడోవంతు మందికి అసలు భూమే లేదు. సగం మందికి ఎకరం కన్నా తక్కువ భూమి ఉంది. ఇలాంటి వాళ్లకు బ్యాంకు రుణాలు, పంట బీమా, రుణమాఫీ, రాయితీలు వర్తించవు. కానీ రైతు ఆత్మహత్యల్లో కౌలు రైతులే 80 శాతం ఉండటం ఆందోళన కలిగించే విషయం. కౌలు రైతుల్లో 90 శాతం మందికి బ్యాంకు రుణాలు అందడం లేదని ఏపీలో రాధాకృష్ణ కమిషన్ తేల్చి చెప్పింది. భూ యజమాని యాజమాన్య హక్కులకు భంగం కలగకుండా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయించడం అన్నది ఇప్పటికీ ఓ సవాలుగానే మిగిలిపోయింది. ఈ విషయంలో కేరళ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అక్కడ గ్రామ పంచాయితీలే భూ యజమానులు, కౌలు రైతుల మధ్య మధ్యవర్తిగా వ్యవహరిస్తోంది. కొంత కాలానికిగాను సదరు భూయజమానుల నుంచి కౌలు రైతులకు భూమిని లీజుగా ఇప్పించి బ్యాంకు రుణాలు మంజూరయ్యేలా గ్రామ పంచాయితీలు క్రియాశీలక పాత్ర నిర్వహిస్తున్నాయి. లీజు గడువు ముగిసిన తర్వాత ఆ భూమిని భూ యజమానికి అప్పగించే బాధ్యతను గ్రామ పంచాయితీలే తీసుకుంటున్నాయి. ఆ రాష్ట్రంలో సుమారు 60 వేల మంది కౌలు రైతులు ఈ పద్ధతిలో సుమారు లక్షా 30 వేల ఎకరాల భూమిని సాగు చేస్తున్నారు. ఇప్పటివరకు కౌలు రైతులు, భూ యజమానుల మధ్య ఎలాంటి వివాదాలు తలెత్తలేదు.

దేశ ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్న రైతన్నకు మనం ఎంతో రుణపడి ఉన్నామన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఓ దేశంగా మనం కేవలం ఆహార భద్రత గురించి మాత్రమే కాకుండా రైతన్నకు ఆదాయ భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు తమ విధానాలు, వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంది...

ఆచార్య పరిటాల పురుషోత్తం
సామాజిక, ఆర్థిక అధ్యయన కేంద్రం (సెస్),
హైదరాబాద్

చర్మ సమస్యలకు హోమియో చికిత్స

చర్మం శరీరంలో ముందస్తు రక్షణ కవచాలలో ఒకటి అయినందున ఆరోగ్యకరమైన శరీరానికి సంకేతం ఆరోగ్యకరమైన చర్మం. చర్మం అంతర్గత భాగాలకు సంధానకర్తగా కూడా వ్యవహరిస్తుంది మరియు ఇంద్రియజ్ఞానం దానిపనిగా పేరుగాంచినది. చర్మం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని, పాజిటివ్ హోమియోపతి తమ అన్ని క్లినిక్ లలో ఉన్న అనుభవంగల మరియు స్పెషలిస్ట్ హోమియోపతిక్ డాక్టర్లతో చర్మ వ్యాధులకు ప్రత్యేక చికిత్సను అభివృద్ధి చేసినది.

డా || టి. కిరణ్ కుమార్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
పాజిటివ్ హోమియోపతి
& హోమియో లైఫ్

వివిధ రకాల వ్యక్తులు వివిధ రకాల చర్మ కణజాలాలు కలిగిఉన్నందున చర్మవ్యాధులలో కూడా వివిధ రకాల ఉన్నయి. ఎటువంటి ఆహార నియమాలు లేకుండ శాశ్వత ప్రరిష్కరం కొరకు చర్మవ్యాధులుకు సంభందించిన అన్ని అలాంటి అంశాలను పాజిటివ్ హోమియోపతి చేబడుతున్నది.

అటోపిక్ డెర్మటైటిస్ అనేది చర్మ అలెర్జి కలిగిన ఒక చర్మస్థితి, దీనివలన చర్మం మీది వుండుబడుతుంది, పోడిబారుతుంది, దురదపెడుతుంది మరియు బుగ్గలు, చేతులు మరియు కాళ్ళు ఎరుపెక్కుతాయి. ఈ స్థితి ఎక్కువ పిల్లలు మరియు యువకులలో చూడవచ్చును. తెలియని అలెర్జిక్ కాంపోనెంట్ అయిన అటోపిక్ డెర్మటైటిస్ ముదురుతుంది మరియు అస్తమా లేదా ఇదే తరహ ఊపిరితిత్తుల సమస్యలతో కూడా జతకత్తవచ్చును. పాజిటివ్ హోమియోపతి అటోపిక్ డెర్మటైటిస్ పూర్తిగా నివారించటానికి అలెర్జిక్ ధోరణిని పోగొట్టే మందులను కలిగియున్నది. సోరియాసిస్ సాధారణ దీర్ఘకాలిక చర్మవ్యాధిగా పరిణమించినది. మచ్చలతో ఎర్రటి బేస్ మీద వెండి-తెలుపు పొలుసులుగా చర్మం మీది కనబడుతుంది. స్వియరోగనిరోధకశక్తి దీనికి కారణము, ఇందులో శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ పొరబాటున ఆరోగ్యకరమైన కణలమీద దాడిచేస్తుంది. సోరియాసిస్ 10కిపైగా వివిధ రకాలు ఉన్నాయి, సత్వర చికిత్స కొరుకు ప్రథమ దశలలోనే వంటి వ్యాధి మూలాన్ని కనుక్కోవలసిఉంటుంది. పాజిటివ్ హోమియోపతి చాల సంవత్సరాలుగా సోరియాసిస్ సోకిన రోగులకు రోగనిర్ధారణచేస్తూ మరియు వారికి చికిత్సనందిస్తూ సోరియాసిస్ మరియు సోరియాటిక్ ఆర్తరైటిస్ యొక్క చికిత్సలో మంచి పేరును సంతరించుకున్నది.

చర్మంపై తెల్లమచ్చలు కన్పించడమనేది ఎవరికైనా భయానకంగా ఉంటుంది. అలాంటి తెల్లమచ్చలు బొల్లి అయి ఉండవచ్చును మరియు అవి చర్మానికి వర్ణాన్నిచ్చే కణాలు శిధిలమవడంతో వృద్ధి చెందుతాయి. బొల్లికి కారణం ఇప్పటికి తెలియరాలేదు కాని అందుకు కారకంగా అటో ఇమ్యూనిటి పరిగణించబడినది. అలంటి వృద్ధి చెందే తెల్లమచ్చలు ఇతరులకు సంక్రమించవు. కాని అవి వాటం తటవే తగ్గిపోవు కనుకు చికిత్స చేయించుకోవలెను. బొల్లితో బాధపడేవారికి శరీరతత్వాన్ని బట్టి చికిత్స అవసరమవుతుంది. అదే బొల్లి చికిత్సలో పాజిటివ్ హోమియోపతి విజుయానికి హాల్ మార్క్.

హెర్పెస్ సింప్లెక్స్ తో బాధపడుతున్నవారి చర్మం, ఆదిసోకిన ప్రదేశంలో ఎర్రబారిపోయి ద్రవంతో నిండి ఉండి చిట్లిపోయి ద్రాక్షగుత్తులను పోలిఉంటుంది. వైరస్ ల వలన కలిగే హెర్పెస్ సహజంగా రెండు రకాలుగా ఉంటుంది... ఒకటి హెర్పెస్ సింప్లెక్స్, రెండవది హెర్పెస్ జోస్టర్. హెర్పెస్ జోస్టర్ మసూచిగా పిలువబడుతున్నది మరియు హెర్పెస్ సింపుల్స్ ను సర్పి అనిఅంటారు. వైరస్ ల వలన కలిగే ఈ చర్మ వాధులను త్వరితంగా నయంచేసే మరియు అవి అంటువ్యాధులుగా ప్రబలకుండా నివారించే ఒక నిర్దిష్ట చికిత్సవిధానం హోమియోపతిలో ఉన్నది.

అందువలన, ఆరోగ్యకరమైన జీవనం కోసం మన శరీరంలో అతిపెద్ద గ్రంధి అయిన చర్మాన్ని సంరక్షించుకోవటం ఎంతైనా అవసరం. పాజిటివ్ హోమియోపతిలో ఆరోగ్యవంతమైన మరియు కాంతివంతమైన చర్మం కోసం ఉద్దేశించబడిన ఒక ప్రత్యేక డైట్ ప్రోగ్రామ్ రోగులకు వివరించబడుతుంది. దీనితోపాటు ఆరోగ్యవంతమైన చర్మ సంరక్షణ పట్ల అవగాహన కల్పించబడుతుంది. అప్పుడు పాజిటివ్ హోమియోపతి వైద్యులందించే చికిత్స వలన సమకూరే మెరుగైన చర్మ సమృద్ధి కోసం దీర్ఘకాలిక చికిత్స పొందవల్సిందిగా సూచించటం జరుగుతుంది. ఒక్కో రోగి చర్మ స్థితికి కాన్స్టిట్యూషనల్ హోమియోపతి మందులు అవసరం. తగిన మందులు సూచించి, రోగులలో అవసరమైన ఫలితాలను రాబట్టటంలో పాజిటివ్ హోమియోపతి వైద్యులు అత్యంత అనుభనజ్ఞులు.

ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ కొరకు సంప్రదించండి టోల్ ఫ్రీ : 1800 313 1818

పాజిటివ్ హోమియోపతి
www.positivehomeopathy.com

డా. కిరణ్ హోమియో లైఫ్
www.homeolife.in

ఆంధ్రప్రదేశ్ : నెల్లూరు ▪ విజయవాడ ▪ రాజమండ్రి ▪ వైజాగ్ ▪ తిరుపతి ▪ కర్నూలు ▪ గుంటూరు ▪ కాకినాడ | కర్ణాటక

తెలంగాణ (హోమియో లైఫ్) : అమీర్‌పేట ▪ కేపీహెచ్‌బి ▪ సికింద్రాబాద్ ▪ మలక్‌పేట ▪ వరంగల్

రైతుకేం కావాలి చేయాలి ?

రైతులు అభివృద్ధి చెందినప్పుడే దేశం ప్రగతి సాధిస్తుంది. రైతుల అవసరాలను గుర్తించి కాలానుగుణంగా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలియజేసినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.

సమయానికి సాగునీరిస్తే చాలు:

ఈ మాట ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో పనిచేసేటప్పుడు రైతులు అనేవారు. ప్రాజెక్టులు నిండడం, నిండినా సమయానికి నీళ్లు ఇవ్వకపోవడం వ్యవసాయానికి ప్రధాన అవరోధంగా ఉండేది. సమయానికి నీళ్లు ఇవ్వండి, పంటలు తొందరగా వేసుకుంటాం. దీంతో చీడపీడలు తక్కువగా ఆశిస్తాయి అనేవారు. కానీ కాలువల రిపేర్లు చివరి రోజుల వరకు కొనసాగడంతో రైతులకు సకాలంలో నీళ్లివ్వడం కుదిరేది కాదు. ఇటువంటి సమస్యలను చాలావరకు సమన్వయంతో నివారించవచ్చు. అలాగే బోరునీళ్లపై ఆధారపడి సాగుచేస్తున్న రైతులకు సకాలంలో పంటలకు విద్యుత్తు సరఫరా చేయాల్సి ఉంటుంది. దీనికోసం వ్యవసాయశాఖ, విద్యుత్తు శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది. ఈ మధ్య ప్రభుత్వాలు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నాయి. దీనివల్ల రైతులకు దీర్ఘకాలంలో చాలా నష్టాలున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోయి, హానికరమైన లవణాలు బయటకు వచ్చి భూమిని పాడుచేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఎక్కువ ధాన్యం పండించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడం వల్ల ఎటువంటి లాభం లేదు కాబట్టి ఉచిత విద్యుత్తును ఒక పంటకు ఇస్తే కొంతవరకు లాభం ఉండవచ్చు.

నాణ్యమైన విత్తనాల సరఫరా:

రైతుల నుంచి వచ్చే విజ్ఞప్తుల్లో ప్రధానమైనది నాణ్యమైన విత్తనాల సరఫరా. అనేక పంటలు, వాటిలో ఉన్న మేలైన రకాలను శాస్త్రవేత్తలు సూచిస్తారు. కానీ ఆ విత్తనాలు చాలావరకు రైతులకు అందుబాటులో ఉండవు. ప్రైవేటు కంపెనీలు విపరీతమైన ధరలకు వాటిని అమ్ముతారు. వీటికి పరిష్కారం ఏమంటే రైతులకు సంబంధించిన చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. నిజాయితీగా పనిచేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది. విత్తన నాణ్యత కాపాడటంలో ఇది చాలా అవసరం. కానీ దురదృష్టవశాత్తు ఈ పరిస్థితి ప్రస్తుతం లేదు. రైతులకు రాయితీపై విత్తనాలు అందించే బదులు సరసమైన ధరల్లో నాణ్యమైన విత్తనాలు అందించి నిజాయితీగా పనిచేసే వ్యవస్థ చాలా అవసరం.

కల్తీ నివారించాలి:

ఇదే విషయం పురుగుమందులకు కూడా వర్తిస్తుంది. చాలావరకు పురుగుమందులు నాణ్యమైనవి ఉండవు. డీలర్లు వారికి ఎక్కువ లాభం వచ్చే మందులను రైతుకు అంటగట్టి లాభం పొందుతారు. ప్రత్యామ్నాయంగా 'జీవ నియంత్రణ మందులు' ఎన్నింటినో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. కానీ ఇవేవీ గ్రామస్థాయిలో అందుబాటులో లేవు. రైతు ఏదైనా కొనాలంటే మండల కేంద్రానికి వెళ్లాలి. గ్రామస్థాయిలో రైతుకు కావాల్సినవి అందుబాటులో ఉంటే వ్యవసాయం లాభసాటిగా ఉంటుంది.

ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు గ్రామాల్లో చాలావరకు అంతరించాయి. ఒక రైతు వ్యవసాయానికి కావాల్సినవన్నీ సమకూర్చుకోవాలంటే సామాన్య విషయం కాదు. బ్యాంకు రుణం పురుగుమందుల కోసం మండల కేంద్రానికి వెళ్లాలి. దీనివల్ల వ్యవసాయం అనేది ఒక క్లిష్ట సమస్యగా మారింది. వ్యవసాయశాఖ వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కటి గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలి. ఇది కష్టమైన పని కాదు కానీ చాలా వరకు ప్రభుత్వాలు రైతులను ఉచిత మాయలో ఉంచుతాయి వారికి కావాల్సిన అవసరాలను సకాలంలో అందుబాటులో ఎలా ఉంచాలనే విషయం మీద దృష్టిపెట్టవు. గ్రామాల్లో యువకులకు సరైన శిక్షణనిచ్చి వారికి లైసెన్సు ఇస్తే గ్రామస్థాయిలోనే వీటిని సమకూర్చుకోవచ్చు. వ్యవసాయం ఇతర రంగాలతో పోలిస్తే భిన్నమైనది. కాలంతో సమానంగా రైతు స్పందించాలి. ఆలస్యం చేస్తే రైతు నష్టపోయే అవకాశముంది.

గ్రామస్థాయిలో విస్తరణ వ్యవస్థ:

ప్రస్తుతం ప్రపంచమంతా ఇంటర్నెట్ విప్లవంలో నడుస్తోంది. ఉదా: రైతుకు కావాల్సిన వాతావరణ వివరాలు, సూచనలు, పంటలు పండించే మెలకువలు, మార్కెట్ ధరలు, గిడ్డంగుల వివరాలు సమస్తం అంతర్జాలంలో అందుబాటులో ఉన్నాయి. ఈ వివరాలు రైతులకు తెలిసినప్పుడే ఆ రైతులు మిగతా వారితో సమానంగా పురోగమిస్తారు. అలాగే రైతు మెరుగైన ఆదాయం, జీవన ప్రమాణాలను పెంచుకోవాలంటే పండించిన పంటలను చక్కగా నాణ్యతతో పండించి, ప్యాకింగ్ చేసుకోవాలి. ఉత్పత్తుల నుంచి అనేక విలువ ఆధారిత పదార్థాలను గ్రామస్థాయిలో కూడా తయారు చేసుకోవచ్చు. వాటిని ఆన్ లైన్ మార్కెట్ల ద్వారా కూడా అమ్ముకోవచ్చు. బియ్యం ప్యాక్‌చేసి అమ్మే రైతులు ఎందరినో మనం చూస్తున్నాం. రైతులు సంఘాలుగా కూడా ఏర్పడి ఈ ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చు. ఇవే కాకుండా ప్రకృతి సహజ సిద్ధమైన ఉత్పత్తులు ఉదాహరణకు వేప పిండి, వేపనూనె, నేరేడు గింజల పొడి, హెన్నా తదితర వ్యవసాయ ఉత్పత్తులను ప్యాక్‌చేసి ఆన్‌లైన్‌లో అమ్ముకో

Good Results
100% Organic
ఆర్గానిక్ స్పెషల్ - ప్లాంట్ ప్రొటెక్టర్
వేపనూనె-కానుగునూనె-పసుపు నూనె-శీతాఫలం గింజల Extract తో తయారు చేసిన ఆర్గానిక్ ప్రొడక్ట్.
కెమికల్ ప్రొడక్ట్స్ కు ధీటుగా పనిచేయును. బల్క్ సప్లయి కలదు
పసుపు నూనె విడిగా కూడా లభించును
93475 09999
agriorganic9999@gmail.com

మలబారు వేప
4 అడుగుల సైజుకు పెంచండి.
అధిక ధరకు కొనబడును.
నాణ్యమైన, నమ్మకమైన మలబారు వేపమొక్కల కొరకు సంప్రదించండి.
కె.వి.సుబ్బారావు
సంతోష్ అగ్రి ఇన్‌ఫ్రా
పి.బోయలపల్లి, యర్రగొండపాలెం మం., ప్రకాశం జిల్లా.
సెల్ : 9701077808

'సంతోషం' బ్రాండ్ వేపపిండి
నత్రజని, అధిక మొత్తంలో గల వేపపిండి మిశ్రమం
వేపపిండి : 8%, 12% & 16%
ఆయిల్ శాతం & వేపనూనె (ముడి)
అన్ని రకాల తోటలకు, పంటలకు, చేపల చెరువులకు "వేప పిండి" మిశ్రమం వాడి, అధిక లాభాలు పొందండి.
తయారీదారులు E-mail : vempaty1968@gmail.com
సాయి మాధవ్ బయోటెక్
2-4-160, హర్కారబావి రోడ్, ఖమ్మం-3
Cell : 9866128610

AQUROL®
BALAJI SALES CORPORATION
Distributors : AUTOMAT & K-RAIN
Dealers : JAIN IRRIGATION & RAINBIRD
Manufacturers : AQUROL BRAND
IRRIGATION PRODUCTS, INLINE & ONLINE LATERAL PIPES & IRRIGATION PRODUCTS

#5-1-512, Opp. Central Bank, Hills Streets, RANIGUNJ, SECUNDERABAD-500003.
E-mail : dsvinayak84@gmail.com ; Website : www.aqurol.com
Ph: 040-27711153, 40148219, Cell: 9000376000

Cell: 9885183608, 9121646427, 9603311076
రాయలసీమ హార్టికల్చర్ నర్సరీ
(Regd. No. NA/KDP 2/15) (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యానవన శాఖ)
బాబు గార్డెన్స్, రాఘవరాజపురం (సత్రం), గ్రామం & పోస్ట్, రైల్వేకోడూరు, కడప జిల్లా.
మా ప్రత్యేకత: రంగపూర్ నిమ్మ మీద అంటుకట్టిన చీని అంట్లు, నిమ్మ అంట్లు
మరియు మిగిలిన ఇతర పండ్ల రకాలు లభించును.

అధిక సాంద్రత పద్ధతిలో నాటుటకు అనువైన తైవాన్ పింక్ మరియు వైట్ జామ రకములు
సన్న రకమైన దాండ మొక్కలు
(ఉద్యాన వన శాఖ వారిచే లక్ష రూపాయల వరకు సబ్సిడీ కలదు)
అధిక సాంద్రత పద్ధతిలో ఎకరానికి 600 మొక్కలు నాటి సంవత్సరమునకు 5 లక్షల రూపాయల ఆదాయం పొందుటకు అనువైన తైవాన్ పింక్ & గ్రీన్ యాపిల్ బేర్ మొక్కలు
నెం: 7, 3,316.413 వెరైటీ జామాయిల్ క్లోన్స్ మరియు కూరగాయ మొక్కల నార్లు లభించును.
ప్రకృతి క్లోనల్ నర్సరీ
జంగారెడ్డిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా - 534447
99488 55505, 99120 99380
మా నర్సరీని సందర్శించి మా రైతుల పొలములు చూసి సంతృప్తి చెందిన తర్వాత మొక్కలు ఆర్డర్ ఇవ్వగలరు.

రైతు సోదరులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు మరియు మా డీలర్లకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

• అధిక అనుభవము, సమర్థత, అత్యుత్తమ సాంకేతిక నైపుణ్యాన్ని కలిగివున్న నిపుణుల పర్యవేక్షణలో పశువుల దాణా తయారు చేయబడును.
• పశువుల దేహధారుడ్యానికి, పెరుగుదల, గర్భధారణ, అధిక పాల ఉత్పత్తి మొదలగు వాటి కొరకు నాణ్యమైన ముడిసరుకుల కలయికతో అత్యుత్తమంగా భవాని ఫీడ్స్ పశువుల దాణాలని తయారు చేయబడుతుంది.
• అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు సమపాళ్లలో ఉంచబడును.
• భవాని ఫీడ్స్ వారి పశువుల దాణా వాడి మీ పశువుల పాల ఉత్పత్తి మరియు వెన్న శాతం ఎక్కువ పొందండి. పునరుత్పత్తి సామర్థ్యము పెంచండి ఎదుగుదల ఎక్కువ చేయండి.
గమనిక : ప్రాతినిధ్యం లేని ప్రాంతాల్లో డీలర్స్ కొరకు సంప్రదించగలరు
BHAVANI AGROVET
తక్కువ దాణా వినియోగంతో ఎక్కువ ఉత్పత్తి
భవాని ఆగ్రోవెట్ ప్రై లిమిటెడ్
Cattle feed
కోళ్ళ మరియు పశువుల దాణా ఉత్పత్తిదారులు
ఇ.నం.16-11-511/డి/409, మొదటి అంతస్థు, 9వ వీధి, శాలివాహననగర్, మోసరాంభాగ్, హైదరాబాద్-500036, తెలంగాణ ఫోన్ : 040-65579499, 9866557791
పాడి పశువుల ఆరోగ్యం మరియు అధిక పాల ఉత్పత్తి

వచ్చు. దీనికోసం గ్రామస్థాయిలో పనిచేసే విస్తరణాధికారులు రైతులను ప్రోత్సహించాలి. గ్రామ పంచాయితీలు కూడా ఇటువంటి సేవలను ప్రోత్సహించవచ్చు. ఇది కష్టమైన విషయం ఎంతమాత్రం కాదు. కావాల్సింది చిత్త శుద్ధి మాత్రమే.

★ రైతుకు గ్రామస్థాయిలో సరైన సేవలు అందితే వ్యవసాయ రంగంలో అద్భుతాలు జరుగుతాయి. ప్రతి 250 మంది రైతులకు ఈ విస్తరణ సేవలు ఉండాలి. ప్రతి గ్రామ పంచాయితీలో రైతులకు అందుబాటులో అంతర్జాల సౌకర్యంతో కూడిన కంప్యూటర్ ఉంటే వ్యవసాయానికి కావాల్సిన వస్తువులను సరసమైన ధరలకు కొనుక్కోవచ్చు. పండించిన పంటలను అంతర్జాలం ద్వారా అమ్ముకోవచ్చు. దీనికి చేయూతనివ్వడానికి గ్రామస్థాయిలో అధికారుల సహకారం ఎంతో అవసరం.

★ గ్రామస్థాయిలో పటిష్ట పరచకుండా మండలస్థాయిలో ఎంతమంది అధికారులు ఉన్నా ప్రయోజనముండదు. ప్రస్తుత విస్తరణ అధికారులకు కూడా వ్యవసాయ బాధ్యతలు కాకుండా వేరే బాధ్యతలు వారిపై ఎక్కువగా పెడుతున్నారు. దీనివల్ల వారికి ప్రస్తుత పరిస్థితుల గురించి అవగాహన తక్కువగా ఉంటోంది. ఈరోజు మన రైతులకు కావాల్సింది చక్కటి మార్కెటింగ్ వ్యవస్థ. దాని కోసం ప్రైవేటు సంస్థలతో విస్తరణాధికారులు రైతులను అనుసంధానం చేయడం లేదు. వ్యవసాయం లాభదాయకంగా ఉండాలంటే ఇవి చాలా అవసరం.

ప్రభుత్వాల బాధ్యత:

కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ వ్యవసాయం రాష్ట్రపరిధిలో ఉందని భావిస్తూ సంక్షేమ పథకాలతో కాలం వెళ్లదీస్తోంది. వ్యవసాయరంగంలో ఎగుమతి అవకాశాలు కానీ, వాటి సమాచారం కానీ రాష్ట్ర ప్రభుత్వాలకు చేరవేయడం లేదు. అసలు కేంద్ర వ్యవసాయ శాఖకు, వాణిజ్య మంత్రిత్వశాఖకు, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమన్వయం లేదు. పైమూడు శాఖలు వ్యవసాయోత్పత్తులకు గల ఎగుమతుల అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తే వ్యవసాయరంగంలో అద్భుతాలు జరుగుతాయి. రాష్ట్ర ప్రభుత్వం విస్తరణాధికారుల ద్వారా మంచినాణ్యత గల అంతర్జాతీయ ప్రమాణాల మేరకు వ్యవసాయం గురించి రైతులకు శిక్షణ ఇచ్చి వారిని సన్నద్ధం చేస్తే మనరైతులు ఎంతో లాభాలు పొందుతారు.

అద్దెయంత్రాలు:

కూలీల కొరత దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. మనదేశంలోని అనేక పట్టణాల్లో పనులు దొరకడంతో వ్యవసాయం పట్ల యువత ఆసక్తి కనబర్చడం లేదు. దీనికి పరిష్కారం గ్రామీణ యువతను 'అద్దె ప్రాతిపదికన యంత్రాలనిచ్చే కేంద్రాలను' పెట్టడానికి ప్రోత్సహించాలి. ఈ విషయంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం చాలా చక్కగా ప్రతి గ్రామంలో యంత్రాల స్టేషన్లను ఏర్పాటు చేసింది. అన్ని రకాల యంత్రాలు రైతులకు అందుబాటులో ఉండటం వల్ల వ్యవసాయాన్ని కష్టంగా కాకుండా, ఆనందంగా చేయడానికి అవకాశం లభిస్తుంది. కానీ చాలా ప్రభుత్వాలు వ్యవసాయ యంత్రాలు అంటే ట్రాక్టర్ మాత్రమే అనుకుంటాయి. మనదేశంలో చిన్న కమతాల వల్ల ట్రాక్టర్‌తో చేసే పనికన్నా మినీ ట్రాక్టర్లు, వాటికి జోడించిన ఉపకరణాల ద్వారా మెరుగైన పనిని సాధించవచ్చు. అలాగే ఉన్న నిధులన్నీ అనేక రాష్ట్రాల్లో కేవలం ట్రాక్టర్లు ఇవ్వడానికే అన్నట్లు భావిస్తూ బడ్జెట్‌ను వృథా చేస్తున్నారు.

ప్రతి రైతుకు రాయితీ మీద స్ప్రేయర్ ఇవ్వడం అసాధ్యం. ఒకటే స్ప్రేయర్ నాజిల్‌ను పురుగుమందులకు, కలుపు మందులకు వాడరాదు. ప్రతి గ్రామంలో స్ప్రేయర్ స్టేషన్లను ఏర్పాటుచేసి యువతకు శిక్షణ ఇస్తే రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుంది. దీనివల్ల తక్కువ బడ్జెట్‌తో ఎక్కువమంది రైతులకు మెరుగైన సేవలు అందించవచ్చు.

వ్యవసాయేతర ఆదాయం:

రైతులు కేవలం వ్యవసాయం మీద ఆధారపడకుండా వ్యవసాయేతర ఆదాయం పట్ల ఉత్సాహం చూపాలి. కేవలం ఒకపంట మీద ఆధారపడితే రైతు సంవత్సరంలో చాలాకాలం ఖాళీగా ఉంటారు. ఖాళీగా ఉంటే ఆదాయం పెరగదు. కాబట్టి వారు అనుబంధ వృత్తుల్లో కష్టపడితే ఆదాయం రెట్టింపవుతుంది. రైతు పంటకాలంలో ప్రతిరోజూ పొలానికి వెళితే అతనికి విజ్ఞానం అనుభవం పెరుగుతుంది. దీనివల్ల ఆదాయం కూడా పెరుగుతుంది. ఈరోజుల్లో ఏ పనిచేసినా వ్యక్తిగతంగా పాల్గొనకపోతే ఆ పని లాభసాటిగా ఉండదు. ఈ విషయం వ్యవసాయానికి కూడా వర్తిస్తుంది.

కాబట్టి రైతులు సంవత్సరంలో అనుబంధ వృత్తులు (పాడి పరిశ్రమ గొర్రెల పెంపకం మొదలైనవి) ఆదాయం మాత్రమేగాక వ్యవసాయానికి కూడా ఉపయోగపడతాయి. ఎక్కువకాలం పనిదినాల్లో నిమగ్నమై ఉంటూ అనేక వ్యవసాయేతర విషయాల్లో కూడా ఆసక్తి చూపాలి. గ్రామీణ పరిశ్రమలకు ఈ రోజుల్లో ఎంతో ఆస్కారం ఉంది. గ్రామాల్లో కావాల్సిన అనేక ఉత్పత్తులను తయారు చేయవచ్చు. దీనివల్ల రైతు ఆదాయం పెరగడమే కాకుండా గ్రామాలు వికసిస్తాయి.

రోజురోజుకు విజ్ఞానం పెంచుకోవడమే నేడు రైతు ముందున్న ప్రత్యామ్నాయం. విజ్ఞాన పెంపుదల అనేది కోట్ల రూపాయల రాయితీతో సమానం. ప్రతి గ్రామానికి మంచి రోడ్లు ఏర్పాటు చేయడం ప్రభుత్వాల బాధ్యత. రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం కోసం కృషిచేయాలి. రైతులను ఓటు బ్యాంకులుగా చూడకుండా వారి అభివృద్ధికి కృషిచేయాలి. వారిని ఉద్దేశించిన పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయాలి...

వి.ఉషారాణి, ఐ.ఎ.ఎస్.

డైరెక్టర్ జనరల్, జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ (మేనేజ్), రాజేంద్రనగర్, హైదరాబాద్.

సేంద్రియ/సహజ/సుస్థిర/ ప్రకృతి వ్యవసాయం చేయాలనుకుంటున్నారా?

గుంటూరులో 'రైతునేస్తం ఫౌండేషన్' వారి రైతు శిక్షణా కేంద్రంలో ప్రతి ఆదివారం రైతులకు శిక్షణ

రైతునేస్తం ఫౌండేషన్

గుంటూరు. ✆ 0863-2286255

ఆధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని అందించే రైతుల కరదీపిక...

రైతునేస్తం

వ్యవసాయ కుటుంబ మాసపత్రిక

పాడి, పశుపోషణ, కోళ్ళ పెంపకం, మత్స్యరంగాలపై తెలుగులో వెలువడుతున్న ఏకైక మాసపత్రిక

పశునేస్తం

పశు, మత్స్య, రైతు కుటుంబ మాసపత్రిక

సుస్థిర వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, రాబోయే తరాలకు పరిశుభ్రమైన గాలి, నీరు, నేల అందించేందుకు కృషి చేసే ప్రకృతి వ్యవసాయ ప్రేమికుల మాసపత్రిక

ప్రకృతి నేస్తం

సుస్థిర వ్యవసాయ, ఆరోగ్య, పర్యావరణ మాసపత్రిక

పుల్లడిగుంట దగ్గర, కొర్నెపాడు, వట్టిచెరుకూరు మం॥, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. - 522 017

6-2-959, దక్షిణ భారత హిందీ ప్రచార సభ కాంప్లెక్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004

ఫోన్: 040-23395979, 9676797777

సైనస్ సమస్యను శాశ్వతంగా నయం చేయవచ్చు





సైనసైటిస్ లక్షణాలు ఏమిటి?

- జలుబుగా ఉండటం
- తల భారంగా ఉండటం
- ముక్కులో నుండి గొంతులోకి తెమడ రావడం
- ముక్కు ద్వారా సరిగా గాలి పీల్చలేక పోవడం.

సైనసైటిస్ ఎందుకు వస్తుంది?

మన ముక్కు లోపల ఉండే నాలుగు జతల గాలి గదుల సమూహాన్ని సైనస్ అంటారు. ముక్కు నిర్మాణ లోపం, ముక్కు దూలం వంకర, వయస్సుతో పాటు ముక్కు లోపల పెరిగే కండరాలు, ముక్కు లోపల పాలిప్స్, అనుకోకుండా తగిలిన గాయాలు వంటి కారణాల వల్ల బ్యాక్టీరియా సైనస్ గదులలోకి చేరడం వలన సైనస్ గదులను ఇన్ఫెక్షన్‌కి గురి చేస్తాయి. ఈ సైనస్ గదుల ఇన్ఫెక్షన్‌ని సైనసైటిస్ వ్యాధి అంటారు.

సైనసైటిస్ నిర్ధారణకు ఆధునిక పద్ధతులు ఉన్నాయా?



ఉన్నాయి! మొదటగా ఇ.ఎన్.టి. వైద్యుల పర్యవేక్షణ. Endoscopy, CT Scan వంటి పరీక్షల ద్వారా నిర్ధారించవచ్చు.

సైనసైటిస్ నిర్లక్ష్యం చేయడం వలన ఏమైనా ఇతర సమస్యలు రావచ్చా?

సైనసైటిస్‌ని నిర్లక్ష్యం చేయడం వలన సైనస్ గదులలోని ఇన్ఫెక్షన్ క్రమంగా చెవి, గొంతు, కన్ను మరియు మెదడు వంటి సున్నితమైన భాగాలపై పడి వాటిని అనారోగ్య పరిచే ప్రమాదం ఉంది. కావున సైనసైటిస్ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక స్థాయిలోనే నివారించడం ఉత్తమం.

చికిత్స తరువాత కూడా సైనసైటిస్ మళ్ళీ మళ్ళీ వచ్చే అవకాశం ఉందా?

లేదు. మళ్ళీమళ్ళీ వస్తుంది అనేది అపోహ మాత్రమే! ఇప్పుడు సైనసైటిస్‌ను శాశ్వతంగా నయం చేయవచ్చు.

ప్రథమ స్థాయిలో ఉన్న సైనసైటిస్ వ్యాధిని మందులతో నియంత్రించవచ్చు.

తగ్గని పక్షంలో మా వద్ద అందుబాటులో ఉన్న ఆధునిక పద్ధతులైన

- ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరి
- బెలూన్ సైనోప్లాస్టి
- లేజర్
- మైక్రో డిబ్రైడర్ వంటి చికిత్సలతో శాశ్వతంగా నయం చేయవచ్చు.

తీరైన ముక్కుకి సరైన శస్త్ర చికిత్స రైనోప్లాస్టి

Before After

Before After

కేవలం ఒక్క రోజులోనే ముక్కుని అందంగా మార్చటం సాధ్యమా?

అవును సాధ్యమే. కేవలం ఒకే ఒక్క రోజులో మీ ముక్కును అందంగా మార్చుకోవచ్చు. సర్జరీతో మీ ముక్కును మీకు కావల్సిన విధంగా సవరించుకోవచ్చు అంటూ అన్నదాతతో ముచ్చటించారు మైక్రోకేర్ ఇ.ఎన్.టి. హాస్పిటల్ వ్యవస్థాపక **చీఫ్ సర్జన్ డా॥ విన్నకోట శ్రీప్రకాశ్ గారు.** మరి ఆలస్యమెందుకు వారు వివరించిన విషయాల్ని చదివి మన ముక్కు ఆకారాన్ని ఎలా చక్కదిద్దుకోవచ్చో తెలుసుకుందాం.

రైనోప్లాస్టి అంటే ఏమిటి?

మనిషి అందానికి ప్రతీక ముఖం, ముఖ అందానికి ప్రతీక ముక్కు మరి పుట్టుకతో గాని, ప్రమాదవశాత్తు గాని ముక్కు బాహ్య ఆకృతి దెబ్బతిని చప్పిడి, నడ్డి, చట్టి, వంకర టింకర, దొబ్బ దొడ్డు, గ్రద్దముక్కు వంటి వికారమైన ముక్కు బాహ్య ఆకార సమస్యలను సర్జరీ ద్వారా మీరు కోరుకున్న విధంగా మీ ముఖ అందానికి అనుగుణంగా తీర్చిదిద్దే శస్త్ర చికిత్సనే వైద్య పరిభాషలో రైనోప్లాస్టి అంటారు.

రైనోప్లాస్టి సర్జరి ఎవరికి అవసరం?

రైనోప్లాస్టి సర్జరీ ముక్కు ఆకారాన్ని మార్చుకొని మరింత అందంగా కనిపించాలన్న ఆశగల ప్రతి వ్యక్తికి చేసే అవకాశం ఉంది. వారి వ్యక్తిగత సమస్యను బట్టి, వారి అభిరుచికి అనుగుణంగా చిన్నగా వున్న ముక్కును పెద్దగా, పెద్దగా వున్న ముక్కును చిన్నగా, ముక్కు యొక్క ముందటి భాగాన్ని, వెనుక భాగాన్ని తగ్గించడం, పెంచడం, ముక్కు వంకరను సరిచేయడం, గ్రద్ద ఆకార ముక్కును సరిచేయడం ఈ రైనోప్లాస్టి సర్జరీతో చేయవచ్చు.

అందమైన ముక్కుగా ఎలా చేస్తారు?

దీనికి సంబంధించి గతంలో ఈ సర్జరీని చేయించుకున్న వ్యక్తుల యొక్క ముందు, తరువాత తీసిన ఛాయా చిత్రాలను చూపించి, మీకు ఉన్నటువంటి సమస్యకి పరిష్కారం ఎంత వరకు అవుతుందని ముందుగానే వివరించి మీకు అన్ని విధాలుగా ఆలోచించే సమయాన్ని ఇచ్చి ఆఖరుగా మీరు ఆమోదించిన తరువాతే సర్జరీ చేయటం జరుగుతుంది.

రైనోప్లాస్టి సర్జరీ వలన ఏమైనా ఇతర సమస్యలు వస్తాయా?

ఎటువంటి సమస్యలు రావు. ఎందుకంటే మా మైక్రోకేర్ ఇ.ఎన్.టి. హాస్పటల్ NABH Accredited పొందిన మొట్టమొదటి ఇ.ఎన్.టి. హాస్పటల్, మరియు అనుభవజ్ఞులు, నిపుణులైన స్పెషలిస్ట్‌లతో ఆధునిక పరికరాలతో సర్జరీలు నిర్వహిస్తాము కాబట్టి ఎటువంటి ఇతర సమస్యలు తలెత్తే అవకాశం లేదు.

MicroCare® ENT
Hospital & Research Institute
MIG-244 & 245, Road No.4, KPHB Colony, Kukatpally, Hyd-72. **Ph: 040 - 42 43 1234, 94 94 94 0725**
info@microenthospital.com; www.microenthospital.com

PATIENT SAFETY & QUALITY OF CARE
NABH
ACCREDITED



Dr. Vinnakota Sriprakash MS(ENT)
Chief Consultant Micro Surgeon

మనదేశంలో సుమారు 2 లక్షల 55 వేల హెక్టార్ల విస్తీర్ణంలో పూలు సాగవుతున్నాయి. సుమారు 98.5 శాతం పూలు ఆరు బయట పొలాల్లో సాగుచేస్తుండగా కేవలం 1.5 శాతం మాత్రమే గ్రీన్‌హౌస్‌లలో పండిస్తున్నారు.

మార్కెట్ నైపుణ్యంతోనే పూలసాగు లాభసాటి!

దేశంలో పూల వ్యాపారం వల్ల దాదాపు సాలీన రూ.455 కోట్లు లభిస్తుంది. ఈ రాబడి సాలీన 20-30 శాతం అధికంగా పెరుగుతుంది. పరిశోధన ఫలితాలకు సంబంధించిన సమాచారం రైతులకు అందజేసి వారికి తగిన శిక్షణ ఇవ్వడం ద్వారా పూల ఉత్పత్తి, నాణ్యత పెరగడానికి, రైతుల జీవన విధానం మెరుగుపడటానికి తోడ్పడవచ్చు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు పూల పెంపకంలో ఇంకా పాత పద్ధతులనే అనుసరిస్తున్నారు. వారికి ఆధునిక పద్ధతులకు సంబంధించి అవగాహన కలుగజేసి పూల పెంపకంలో తోడ్పడటానికి ముఖ్యంగా ఐ.సి.ఏ.ఆర్. సంస్థలైన డైరెక్టరేట్ ఆఫ్ ఫ్లోరికల్చరల్ రీసెర్చి, పుణె, నేషనల్ రీసెర్చి సెంటర్ ఫర్ ఆర్కిడ్స్, సిక్కిం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చి, బెంగళూరు, ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ న్యూఢిల్లీ, వివిధ రాష్ట్రాల అగ్రికల్చరల్ యూనివర్శిటీలు కృషి చేస్తున్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పూల పెంపకాన్ని ఒక ముఖ్యమైన పరిశ్రమగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ పూల పెంపకంలో గులాబీ, మల్లె, బంతి చామంతి, ట్యూబ్‌రోజ్, పాలీహౌస్‌లలో, షేడ్‌నెట్‌ల కింద పండించే జర్బెరా ఆర్కిడ్‌లు ముఖ్యమైనవి.

గులాబీ

పూలన్నింటిలోకి అందమైన పూవు గులాబీ. ఎక్కువగా సాగుచేసే హైబ్రిడ్ టీ గులాబీలు కట్‌ఫ్లవర్స్‌కు చాలా అనువైనవి. ఫ్లోరిబండాలు విడిపూల అమ్మకానికి అనువుగా ఉంటాయి. ఇవేగాక పాలియాంథియా, గ్రాండీఫ్లోరా డమాస్క్ రకాలు (పూల నుంచి నూనె తీయడానికి) అనువైన రకాలు. బరువైన రేగడి భూములు, సేంద్రియ పదార్థాలు ఎక్కువున్న నేలలు మంచివి. ఉదజని సూచిక 6.0-7.5 ఉండాలి. రంగు, సువాసన, కాడపొడవు, తాజాదనం వంటి అవసరాన్నిబట్టి రకం ఎంపిక చేయాలి. గులాబీలో 'T' ఒడ్డింగ ద్వారా ప్రవర్ధనం చేసుకొని సెప్టెంబరు-అక్టోబరు నెలల్లో నాటుకోవాలి. అంటు భూమికి 3-5 సెం.మీ.ల ఎత్తులో ఉండేలా చూడాలి. వరుసల మధ్య 60 సెం.మీ., మొక్కల మధ్య 75 సెం.మీ. పాటించాలి. కలుపు నివారణ ఎరువుల యజమాన్యం, నీటి యాజమాన్యం, సస్యరక్షణ చర్యలను సరైన సమయంలో సాంకేతిక నిపుణుల సలహాలు పాటించాలి. ఒక్కొక్క మొక్కకు వేరుసెనగ పిండి 5 కిలోలు, ఎముకల పొడి 5 కిలోలు, అమ్మోనియం సల్ఫేటు 1 కిలో, అమ్మోనియం ఫాస్ఫేటు 2 కిలోలు, సింగిల్ సూపర్ ఫాస్ఫేటు 2 కిలోలు, పొటాషియం సల్ఫేటు ఒక కిలో చొప్పున వేసుకోవాలి.

చామంతి

పూలు చాలా ఆకర్షణీయంగా, అందంగా ఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద నగరాలైన హైదరాబాద్, విశాఖపట్నం పరిసర ప్రాంతాలు, రంగారెడ్డి తిరుపతి, తూర్పుగోదావరి జిల్లాల్లో చామంతి సాగు చేస్తున్నారు.

చామంతుల్లో నక్షత్రం లేదా కస్తూరి చామంతి (చిన్నపూలు), పట్నం చామంతి (మధ్యస్థ) పెద్ద చామంతి అలంకరణకు ఉపయోగపడే రకాలు ముఖ్యం. తేలికపాటి ఇసుకతో కూడిన గరపనేలలు ఉదజని సూచిక 6.2-6.7, నీరు నిల్వఉండని భూములను ఎంచుకోవాలి. పిలకలు లేదా కాండపు ముక్కల ద్వారా ప్రవర్ధనం చేసుకోవాలి. చామంతి శీతాకాలపు పంట. జూన్-జులై మాసాలు నాటుటకు అనుకూలం. ఫాల్గుణ-చైత్ర మాసాల్లో నేలను 3, 4 సార్లు దున్నుకొని ఎకరాకు 10-12 టన్నుల చివికిన పశువుల ఎరువు వేసి భూమిలో కలిసేలా దున్నాలి. ఎకరాలో నాటడానికి 50,080 వేరు తొడిగిన కటింగ్‌లు అవసరం. నారు మొక్కలను ఎటూ 30 సెం.మీ. దూరం ఉండేలా నాటాలి. చివరి దుక్కిలో 50 కిలోల నత్రజని, 160 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్ నిచ్చే ఎరువుల్ని వేసుకోవాలి. పైపాటు ఎరువుగా 50 కిలోల నత్రజని మొదటిసారి నాటిన 4 వారాలకు, తిరిగి 30 రోజుల తర్వాత వేయాలి. నాటిన 4, 7 వారాలకు మొక్కల చిగుర్లు తుంచి కలుపు నివారణ, ఎరువులు, నీటియాజమాన్యం, సస్యరక్షణ వంటి పనులు చేపట్టాలి. విడిపూల దిగుబడి ఎకరానికి 9-10 టన్నుల వరకు ఉంటుంది. రకం, యాజమాన్య పద్ధతులను బట్టి దిగుబడి ఆధారపడి ఉంటుంది.

చైనా ఆస్టర్

చైనా ఆస్టర్ ఆకర్షణీయమైన వివిధరంగుల్లో (వయోలెట్, పింక్, వైట్) పూలుపూసే ఏకవార్షికం. పెరిగే అలవాటును బట్టి పొడవు రకం (70-90 సెం.మీ.), మధ్యస్థ రకం (40-60 సెం.మీ.), పొట్టిరకం (20-40 సెం.మీ.) ఉంటాయి. ఉదజని సూచిక 6.8-7.5 కలిగిన తేలికపాటి గరప లేదా తోటభూములు శ్రేష్ఠం. ఎకరాకు 120×160×10 సెం.మీ. సైజు గల నారుమడులు, 1.5 కిలోల విత్తనం ఒక ఎకరాకు కావాలి. 3-4 సార్లు మంచి దుక్కి వచ్చేంత వరకు దున్నాలి. పశువుల పెంట, రసాయన ఎరువులు దుక్కి తయారుచేసే సమయంలో ఎకరాకు 36 కిలోల నత్రజని, 48 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువుల్ని వేయాలి. మొక్కలు నాటిన 40వ రోజున పైపాటు ఎరువుగా 36 కిలోల నత్రజని వేస్తే ఉపయోగం. నాటేముందు మడుల్లో నీరు పెట్టాలి. 3-4 ప్రధాన ఆకులు కలిగి ఉన్న నారుమొక్కలను సుమారు 30 రోజుల వయసున్నవి ఎన్నుకొని నాటుకోవాలి. నెలకోసారి మొక్కల మొదళ్ళకు మట్టిని ఎగదోయాలి. నీరు కట్టడం, కలుపు తీయడం, సస్యరక్షణ వంటి అంతరకృషి పనులను సరైన సమయంలో చేయాలి. ఆస్టర్ పూలను కొబ్బరి తోటల్లో కూడా అంతరపంటగా పండించుకోవచ్చు. సాధారణ పరిస్థితుల్లో ఎకరాకు 4000-4800 కిలోల వరకు పూల దిగుబడి వస్తుంది.

గ్లాడియోలస్

గ్లాడియోలస్ దుంప రకానికి చెందిన అతి ముఖ్యమైన పూల జాతి మొక్క. పూలు పొడవైన గుచ్ఛాల మీద 18-20 వరకు ఉండి అద్భుతమైన అనేక రంగులతో లభిస్తాయి. కట్‌ఫ్లవర్‌గా ఫ్లవర్‌వాజ్‌లలో అలంకరణ, బొకేలు కట్టడానికి ఉపయోగిస్తారు. ఉదజని సూచిక 5.5-6.5 మధ్యగల ఒండ్రునేలలు, గుల్లబారు నేలలు అనుకూలం. మే-జూన్ మాసాల్లో నేలను బాగా దున్నుకోవాలి. ఎకరానికి 160 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కి. పొటాష్ రసాయన ఎరువుల్ని వాడాలి. నత్రజని ఎరువును 40 కిలోల చొప్పున ఎకరానికి నేల తయారీ సమయంలో, 2-3 ఆకులు వచ్చిన తర్వాత, పూగుచ్ఛం ఏర్పడే సమయంలో, పూత ఏర్పడిన 2 వారాల తర్వాత వేయాలి. ఎకరాకు 10 × 0.5 మీ. సైజుగల 160 మళ్ళు తయారు చేసుకోవచ్చు. కనీసం 4.5 సెం.మీ. వ్యాసం కలిగి నిద్రావస్థలో లేని దుంపలను ఎన్నుకొని జూన్-అక్టోబర్ నుంచి నవంబరు మాసాల్లో నాటుకోవాలి. దుంపల పొలుసులను తీసివేసి 0.2 శాతం కాప్టాన్ ద్రావణంలో అరగంట నానబెట్టాలి. కలుపు నివారణ, నీటియాజమాన్యం, మట్టి ఎగదోయడం (మొక్కలు మొలచిన 30-40 రోజుల తర్వాత) వంటి పనులను చేపట్టాలి. పూలకోత అయిన 6-8 వారాల తర్వాత దుంపలను తవ్వుకోవచ్చు. దుంపలను శీతల గిడ్డంగుల్లో 4-10 డిగ్రీల సెం.గ్రే., 80-90 శాతం తేమ కలిగిన పరిస్థితుల్లో నిల్వ ఉంచుకోవాలి. ఒకే భూమిలో గ్లాడియోలస్‌ను తరచుగా సాగుచేయరాదు. మూడేళ్లకోసారి పంటమార్పిడి పద్ధతిలో గ్లాడియోలస్‌ను సాగుచేయాలి.

ట్యూబ్‌రోజ్ (నేల సంపంగి)

ట్యూబ్‌రోజ్ పూలను నేల సంపంగి లేదా లిల్లీ పూలు అంటారు. ఈ పూలను తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, రంగారెడ్డి జిల్లాల్లో వాణిజ్యపరంగా పండిస్తున్నారు. ఈ పూలను ఎక్కువగా దండలు, బొకేల తయారీలో వాడతారు.

వీటిలో ఒంటిరేఖ (సింగిల్), డబుల్ రకం (డబుల్) రకాలు ముఖ్యమైనవి. సింగిల్ రకాలు ఆకర్షక పత్రాలు ఒకే వరుసలో ఉంటాయి. విడిపూలుగా, పరిమళ ద్రవ్యాల తయారీకి ఉపయోగిస్తారు. ఇవి సువాసన కలిగి ఉంటాయి. డబుల్ రకాలు ఆకర్షణ పత్రాలు 3 కంటే ఎక్కువ వరుసల్లో ఉండి కట్‌ఫ్లవర్ బొకేలకు వాడతారు. వీటి ఆకర్షక పత్రాలు తెల్లగా ఉండి కొద్దిగా గులాబీరంగును కలిగి ఉంటాయి. ఇసుకతో



వేలాడే కుండీలతో అందం

సాధారణంగా వేలాడే కుండీల (హ్యాంగింగ్ బాస్కెట్స్)ను అలంకరణ కోసం ఏర్పాటు చేసుకొని వాటిలో అందమైన పూలుపూసే మొక్కలు లేదా ఫోలియేజ్ మొక్కలను పెంచుకుంటారు. వీటిని బాల్కనీలలో, ఇంటిముందు లేదా పూలతోటల్లో ప్రత్యేకమైన స్టాండ్ల నుంచి గాని, చెట్లనుంచి గాని వేలాడదీస్తారు.

గాలిలో తేలియాడుతున్న అలంకరణ మొక్కలతో చూడముచ్చటగా కనిపిస్తాయి. పర్యావరణ కాలుష్యం తగ్గించడంలో ఉపయోగపడతాయి. వీటిని ప్లాస్టిక్ వైర్లతోగాని, ఇనుప తీగలతోగాని తొట్లను తయారు చేసి వాటి లోపలి భాగంలో లైనింగ్ కోసం ప్లాస్టిక్ లేదా షేడ్‌నెట్ ముక్కలను కుండీల మిశ్రమం (మన్ను+కోకోపీట్+కంపోస్టు) పడిపోకుండా ఆపడానికి వాడతారు. ఈ మిశ్రమంలో తేమ నిలబెట్టడానికి జెల్ పదార్థాలను కలుపుతారు. వీటిలో ఎరువు గుళికలను కూడా వేసుకోవచ్చు.

వేలాడే కుండీల్లో పెంచుకోడానికి: నస్టీషియం, పెటూనియా, పోర్టులాకా, బిగోనియా, ఫిలో డెండ్రాన్, డయాసియా, జెరేనియం, వెర్బెనా, ఫుక్సియా, ఇంపేషన్స్, డయాంథస్, ఐవి, పాంజీ, లోబేలియా, స్వీట్ఎలైసమ్, లాంటానా, కాలిబ్రోచోయా, నెమేసియా వేలాడే కుండీలను తగిలించే ప్రదేశంలో లభించే వెలుతురు, నీడను బట్టి అనువైన జాతి మొక్కలను ఎంపిక చేసుకోవాలి.

కూడిన గరపనేలలు, సారవంతమైన ఒండ్రునేలలు ఎన్నుకోవాలి. ఉదజని సూచిక 6.5-7.5 ఉండాలి. అధిక చలి, వేడిమిలేని ప్రదేశాలు సాగుకు అనుకూలం. 3-4 దఫాలు దుక్కి వచ్చేంతవరకు దున్నుకోవాలి. చివరి దుక్కిలో పశువుల పెంటను కలపాలి. బోదెలు లేదా మడుల్లో నాటుకోవాలి. దుంపలు నాటడానికి 2-3 వారాల ముందు ఎకరానికి బాగా చీకిన పశువుల ఎరువు 3-4 టన్నులు చివరి దుక్కిలో వేయాలి. నత్రజని ఎరువును 3 దఫాలుగా సమపాళ్లలో నాటిన 30, 60, 90 రోజుల్లో వేయాలి. దుంపలు నాటడానికి ముందు భూమిని తడపాలి. దుంపల వరుసల మధ్య 30-20 సెం.మీ., వరుసల్లో 20-10 సెం.మీ.లలో 2 సెం.మీ.ల వ్యాసం కలిగిన దుంపలను నాటుకోవాలి. నేలను బట్టి 4-9 సెం.మీ. లోతులో నాటుకోవాలి. 30, 60, 90 రోజుల్లో నత్రజని ఎరువు వేయాలి. నాటిన 80-100 రోజుల్లో పూలు కోతకొస్తాయి. వీటిని ఉదయం లేదా సాయంత్రం పూట కోయాలి. విడిపూలను వెదురు బుట్టల్లో, గోనెసంచుల్లో ప్యాక్ చేయాలి. సగటు విడిపూల దిగుబడి ఎకరాకు 20-25 క్వింటాళ్ల వరకు ఉంటుంది. కట్‌ఫ్లవర్ కాడలు 1-2.5 లక్షల వరకు పొందవచ్చు.

పూలలో మేలైన రకాలు

మనదేశంలో వివిధ పరిశోధన కేంద్రాల్లో జరిపిన పరిశోధనల ఫలితంగా అనేక కొత్త రకాలను రూపొందించి రైతుల కోసం విడుదల చేశారు. ఈ కొత్త రకాలను వివిధ ప్రాంతాల్లో పండించి ఆయా ప్రాంతాలకు అనువైన రకాలను సిఫార్సు చేశారు.

అధిక పూల దిగుబడి, రోగాలను తట్టుకునే గుణం, అధిక పూలసంఖ్య వంటి విషయాలను దృష్టిలో ఉంచుకుంటారు. పూల రకాల ఎంపికలో...

★ వాణిజ్యపరంగా గిరాకీ ఉన్న రకాలను ఎంచుకోవాలి.

★ ఆయా ప్రాంతాల ప్రజల అలవాట్లు, అభిరుచులకు తగ్గట్లుగా రకాల ఎంపిక జరగాలి.

★ కుండీల్లో అమ్మకానికి అనువైన రకాలు పొట్టిగా, గుబురుగా ఉండాలి.

★ ఆకర్షణీయమైన పూలరంగు ఉండాలి.

★ కట్‌ఫ్లవర్ కోసం సాగుచేస్తే రకాలు ఎక్కువకాలం పూలు తాజాగా ఉండాలి.

★ ఆకర్షణ పత్రాలు దృఢంగా ఉండాలి.

★ అధిక దిగుబడినిచ్చి, రోగనిరోధక శక్తి కలిగిన రకాలను ఎంచుకోవాలి.

గులాబీ: డా. జి. ఎస్. రంధావ, కిరణ్, అర్క పరిమళ.

చామంతి: చంద్రిక (తెలుపు), పంకజ్ (పింక్), రవికిరణ్ (ఎరుపుతో కూడిన గోధుమరంగు), కీర్తి (తెలుపు), నీలిమ (ఎరుపు ఊదా), ఎల్లోస్టార్ (పసుపు), అర్కరవి (పీచ్), అర్క గంగ (తెలుపు), అర్కస్వర్ణ (పసుపు ముద్ద పూలు), ఉషాకిరణ్ (పసుపు), పూసా సోనా, పూసా చిత్రాక్ష, పూసా ఆదిత్య.

చైనా ఆస్టర్: కామిని (పింక్), పూర్ణిమ (తెలుపు), శశాంక్ (క్రీమ్ తెలుపు) వైలెట్ కుషన్ (వైలెట్), అర్కఆద్య(పింక్), పూలే గణేష్ పింక్, అర్క అర్చన

బంతి: పూసా నారంగి గేందా, అర్క అగ్ని, పూసా అర్పిత.

గ్లాడియోలస్: పూసాకిరణ్, పూసా మన్‌మోహన్, పూసారెడ్ వాలెంటైన్, పూసా సింధూర్, ధీరజ్, కుంకుమ్, శోభ.

ట్యూబ్‌రోజ్: శృంగార్, సువాసిని (డబుల్), ప్రజ్వల్ (సింగిల్), వైభవ్ (డబుల్).

కనకాంబరం: అర్క అంబిక.

పూల మార్కెటింగ్

రైతులు పూలను పండించినంత మాత్రాన సరిపోదు. అమ్ముకోవడం చాలా ముఖ్యం. పూల అమ్మకం ద్వారా రైతుకు లభించే లాభాలు రైతు అనుసరించే మార్కెటింగ్ విధానాలపై ఆధారపడి ఉంటుంది. మార్కెటింగ్ అనేది పూల రకం, సరుకు ప్రయాణం, పూల నిల్వకాలాన్ని బట్టి మారుతూ ఉంటుంది. వ్యాపారం కొద్దిమంది చేతుల్లో పరిమితమై ఉండటం వల్ల మార్కెటింగ్‌లో కొంత కష్టమవుతుంది. మార్కెట్ ధర ఉత్పత్తిదారులను, కొనుగోలుదారులను ఇబ్బంది పరుస్తుంది.

సాధారణంగా రెండు విధానాల ద్వారా పూలను పెంచే రైతులు తమ పూలను మార్కెటింగ్ చేస్తారు.

1. కోతకు ముందు కాంట్రాక్టరుకు తోటను అమ్ముకోవడం.
2. కమీషన్ ఏజెంట్ల ద్వారా అమ్మటం.

ఈ రెండు విధానాలు కూడా పూల రైతుల్లో ఆదరణ పొందాయి. ఉదాహరణకు చామంతుల్లో ఈ విధానాలను రైతులు సరిసమానంగా అవలంబిస్తారు. మల్లెతోటల్లో కాంట్రాక్టరుకు ఇస్తుంటారు.

గమనించాల్సిన విషయాలు

★ పూల తోటలను కాంట్రాక్టరుకు ఇవ్వడం లాభదాయకం కాదు.

★ స్వయంగా రైతులు మార్కెటింగ్ చేసుకుంటే కాంట్రాక్టరుకు ఇచ్చిన దాని కన్నా రెట్టింపు ఆదాయాన్ని పొందే వీలుంటుంది.

★ కమీషన్ ఛార్జీలు మార్కెటింగ్ ఛార్జీలో అయ్యే ఖర్చుల్లో అధిక భాగాన్ని కలిగి ఉంటాయి.

★ కమీషన్ ఛార్జీలు దాదాపు 65-79 శాతం వరకు ఉంటుంది.

★ పూల మార్కెటింగ్‌లో కమీషన్ ఏజెంట్ల పాత్ర ఎక్కువగా ఉంటుంది.

★ మల్లెపూలకు ప్యాకింగ్ ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.

★ మల్లెపూలను సాధారణంగా ఎండుఆకుల్లో కట్టి ప్యాక్ చేస్తారు. ఒక్కొక్క ప్యాకెట్‌లో 250-300 గ్రా. పూలను ప్యాక్ చేస్తారు.

★ బంతి, చామంతి, నేల సంపంగి పూలను సాధారణంగా వెదురు బుట్టలు, గోనెసంచుల్లో ప్యాకింగ్ చేస్తారు.

మార్కెటింగ్ - సమస్యలు

★ కమీషన్ ఛార్జీలు ఎక్కువ.

★ చిన్న మొత్తంలో సరుకును పండించడం.

★ పూలు ఎక్కువకాలం నిల్వ ఉండకపోవడం.

★ ఇతర వ్యవసాయోత్పత్తులతో పోలిస్తే పూల మార్కెటింగ్ వ్యవస్థ సరైన పద్ధతుల్లో లేకపోవడం.

★ పూల ఉత్పత్తి పెద్ద మొత్తంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉండటం.

★ సాధారణంగా చిన్న ప్రాంతాల్లో పూలను రైతులు రిటెయిల్ మార్కెట్లో అమ్ముకొంటారు. కొన్ని సమయాల్లో రైతులనుంచి నేరుగా కొనుగోలుదారులు కొనుగోలు చేస్తారు.

మెలకువలు

★ ఇంటర్నెట్ ద్వారా మార్కెట్ ధరలను గమనిస్తూ ఉండడం.

★ పెళ్లిళ్లు, పండగల సమయాల్లో కోతకు వచ్చేలా పంటలను వేసుకుంటే మంచి గిరాకీ, ధర ఉంటుంది.

★ వేలం పాట కేంద్రాలతో అనుబంధంగా ఉండి వాటిలో సభ్యత్వం పొందడం ద్వారా మార్కెటింగ్ సులభమవుతుంది.

(ఉదా: బెంగళూరు అంతర్జాతీయ పూల వేలం పాట కేంద్రం)

వివరాలకు...

1. డైరెక్టరేట్ ఆఫ్ ఫ్లోరికల్చరల్ రీసెర్చి, కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ క్యాంపస్, శివాజీనగర్, పుణె- 411015, మహారాష్ట్ర, ఫోన్: 020-25537025.
2. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చి, హెసరఘట్ట లేక్‌పోస్ట్, బెంగళూరు - 560089, ఫోన్: 080-28466353.
3. నేషనల్ రీసెర్చి సెంటర్ ఫర్ ఆర్కిడ్స్, పాక్యాంగ్, గ్యాంగ్‌టక్-737106, ఈస్ట్ సిక్కిం. ఫోన్: 03592-257954.
4. ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, పూసా, న్యూఢిల్లీ - 110012, ఫోన్: 011-25841929.

డా.టి.జానకిరామ్,
అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (హార్టికల్చర్),
ఐ.సి.ఎ.ఆర్, న్యూఢిల్లీ

రైతులకు శుభవార్త

ఈ ప్రత్యేకమైన ఉత్పత్తులను వాడి అత్యధిక నాణ్యమైన దిగుబడి పొందండి

ఎకోడాన్ : ఇది ఒక పర్యావరణ అనుకూలమైన, అడవి పందులు, ఎలుకల నివారిణి. పంట పొలాలు నుండి అడవి పందులను, ఎలుకలను పారద్రోలుతుంది. ఒక హెక్టారుకు ఒక లీటరు ఎకోడాన్ సరిపోతుంది. కేవలం పంటపై చల్లండి లేదా ఎకోడాన్‌లో నానబెట్టిన తాడును పొలం చుట్టూ కట్టండి.

పొటాషియం సల్ఫేట్ : ఇది ఒక ముఖ్యమైన పొటాష్, గంధకం కలిగిన ఎరువు. క్లోరైడ్ లేనిది. బంగాళదుంపలు, ద్రాక్ష మరియు అన్ని ఉద్యానవన పంటలకు (బత్తాయి, నిమ్మ, జామ, బొప్పాయి, దానిమ్మ, అరటి, మొదలగు) మంచి నాణ్యత మరియు అధిక దిగుబడులకు ఉపయోగించవచ్చును.

పొటాషియం షియోనైట్ : దీనిలో అతిముఖ్యమైన ప్రధానమైన పోషకం, పొటాషియం మరియు రెండు ముఖ్యమైన ద్వితీయ శ్రేణి పోషకాలు అయిన సల్ఫర్ మరియు మెగ్నీషియం లు ఉన్నాయి.

అన్ని రకాల ఉద్యానవన పంటలకు మంచినాణ్యత ఉత్తమమైన దిగుబడికి ఉపయోగించబడుతుంది.

ఒకే ప్రదేశంలో అన్ని రకాల "సూక్ష్మ పోషక ఫార్ములేషన్లు" మరియు "సూక్ష్మపోషకాలు (Fe, Mn, Zn, Cu, B, Mo)" కూడా లభిస్తాయి.

వివరాలకు సంప్రదించండి :
హైగ్రో ఫ్లోరిస్ కెమికల్స్ ప్రైవేట్ లి॥
FLORIS
యూనిట్ : అమ్మేపల్లి, నిడదవోలు మండలం, ప॥గో॥జిల్లా
రిజిష్టర్డు ఆఫీసు : 104, మైత్రీ నివాస్, బి.యస్.మక్తా, బేగంపేట, హైదరాబాద్ - 500016
ఈ-మెయిల్ : rao@florischemicals.com
సెల్ : 7729996000 / 7729996003 / 7729996004 / 7729996008 / 7729996009

రైతుసేవలో ఎన్.జి.రంగా వర్శిటి

వాతావరణ మార్పులు, రైతుల అవసరాలకు అనుగుణంగా బోధన పరిశోధన, విస్తరణ రంగాల్లో కార్యచరణలను రూపొందించుకుంటు 54 సంవత్సరాలుగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం రైతుసేవలో ముందుంది. 1964లో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం 2014లో స్వర్ణోత్సవాలను జరుపుకుంది సాగు ఖర్చును తగ్గించుకుంటు నాణ్యమైన ఉత్పత్తిని పండించ దిశగా రైతులు ముందడుగు వేస్తున్నారు



వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మొత్తం 10 (ఐదు వ్యవసాయ రెండు వ్యవసాయ ఇంజనీరింగ్, రెండు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఒ గృహ విజ్ఞాన) కళాశాలలున్నాయి. వీటికి అదనంగా 2 ఉన్నత విద్యా కళ శాలలు (గుంటూరు, తిరుపతి) ఉన్నాయి. అంతేకాకుండా ఆరు ప్రైవేటు వ్య సాయ కళాశాలలు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయి. దేశంలో ప్రథమంగా 'గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం (రావేప్)న విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఘనత వ్యవసాయ విశ్వవిద్యాలయ దక్కించుకుంది. ప్రస్తుతం 'రావేప్'తో పాటు వ్యవసాయ అనుభవ అభ్యస కార్యక్రమం (ఎ.ఇ.ఎల్.పి) కూడా విశ్వవిద్యాలయం విద్యార్థుల కోసం చే ట్టింది. గృహ విజ్ఞానశాస్త్ర విద్యార్థినుల కోసం గ్రామీణ గృహ విజ్ఞానశా పనిఅనుభవ కార్యక్రమం (ఆర్.హెచ్.డబ్ల్యు.ఇ.పి), బిటెక్ (ఫుడ్‌సైన్స్), బిటె (వ్యవసాయ ఇంజనీరింగ్, టెక్నాలజీ) విద్యార్థుల కోసం 'ఇంటర్న్‌షిప్' అవ లుపరుస్తున్నారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యను 19 వ్యవసాయ పాలిటె క్నిక్ కళాశాలల ద్వారా అందిస్తుంది. వీటితో పాటు 81 ప్రైవేటు పాలిటెక్ని కళాశాలలు విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో ఉన్నాయి. 'అగ్రి కార్నివాల్స్'న అన్ని కళాశాలల్లో విద్యార్థులు చేపట్టి తమ ప్రతిభను చాటుతున్నారు. విద్య ర్థుల్లో పని నైపుణ్యాన్ని పెంచడానికి 'స్టూడెంట్ రెడీ' (గ్రామీణ, ఎంటర్ప్రె న్యూర్ షిప్ అవగాహన అభివృద్ధి యోజన) కార్యక్రమాన్ని అన్ని కళాశాలల అమలు పరుస్తున్నారు. సార్వత్రిక, దూర విద్యాకేంద్రం ద్వార మూడునెలల సర్టిఫికేట్ కోర్సు (సేంద్రియ వ్యవసాయం, మిద్దె తోట పెంపకం)లను రైతులు, గ్రామీణ యువతకు అందిస్తున్నారు. త్వరలో తే టీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చిరుధాన్యాల్లో విలువ ఆధారి ఉత్పత్తుల తయారీపై కూడా సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించనున్నారు.

పరిశోధన:

సహజవనరుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర నీటి యాజమాన్యం, ఉత్తమ యాజమాన్య పద్ధతుల్లో వ్యవసాయ యాంత్రీకరణ లక్ష్యాలు పరిశోధనా విభాగం ముందడుగు వేస్తుంది. ఆరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, 30 వ్యవసాయ పరిశోధన స్థానాలను విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని ఆరు వ్యవసాయ మండలాల్లో కలి ఉంది. శాస్త్రవేత్తలు తమ కృషితో ఇప్పటివరకు వివిధ పంటల్లో 416కు పైగ రకాలను విడుదల చేశారు. వరి రకాలైన స్వర్ణ, కాటన్‌దొర సన్నాలు, విజేత సాంబామసూరి, వేరుసెనగ రకాలైన కదిరి-6, కదిరి-9, నారాయణ దేశవ్యాప్తంగా మన్నలను పొందాయి. వివిధ పరిశోధనా స్థానాల్లో ప్రజ ననకారుని (బ్రీడరు) విత్తనం, ఫౌండేషన్ విత్తనం ఉత్పత్తవుతోంది. వారాని రెండుసార్లు విశ్వవిద్యాలయం 'వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచన బులిటెన్'లను విడుదల చేస్తుంది. సార్వా, దాళ్వా సీజన్‌లలో 16 ముఖ్యమైన పంటల్లో ధరలను అంచనా వేస్తుంది. విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన

సురక్షితమైన కుటుంబం కోసం విత్తనం నాటండి!

జీవన్ రక్షక్‌తో మీ కుటుంబం కోసం అత్యుత్తమమైనది అందించండి.

ఎల్ఐసి వారి
జీవన్ రక్షక్
Plan no. 827
UIN: 512N289V01

నష్టావకాశాల నుంచి రక్షణ

ఈ క్రిందివాటిలో అధికమైనది, లాయల్టీ ఎడిషన్‌తోపాటు (ఏదైనా ఉంటే)

a) హామీఇవ్వబడిన ప్రాథమిక మొత్తం; లేదా
b) సాలుసరిచేయబడిన ప్రీమియమ్‌కి 10 రెట్లు; లేదా
c) మరణం తేదీ నాటికి చెల్లించబడిన అన్ని ప్రీమియమ్‌ల యొక్క 105%

పరిణితి ప్రయోజనాలు

హామీఇవ్వబడిన ప్రాథమిక మొత్తం, పైగా లాయల్టీ ఎడిషన్ (ఏదైనా ఉంటే)
వయసు అర్హత: 8 - 55 ఏళ్లు
పాలసీ అవధి: కనిష్టంగా 10 ఏళ్లు; గరిష్టంగా 20 ఏళ్లు
హామీఇవ్వబడిన కనిష్ట మరియు గరిష్ట మొత్తం: ₹75,000 – ₹2,00,000

మా వెబ్‌సైట్ www.licindia.inని దర్శించండి లేదా ఇక్కడ ఫాలో చెయ్యండి: f YouTube LIC India Forever

నకిలీ ఫోన్ కాల్స్/ఇమెయిల్స్ మరియు అవాస్తవికమైన/దగాకోరు ఆఫర్ల విషయంలో జాగ్రత్త వహించండి.
IRDAI ప్రజలకి స్పష్టపరుస్తున్నది ఏమిటంటే – IRDAI లేదా దానికి చెందిన ఉద్యోగస్తులు ఏ రకమైన ఇన్సూరెన్స్ లేదా ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ యొక్క అమ్మకాలు లేదా ఇన్వెస్ట్ ప్రీమియమ్‌ల లాంటి కార్యకలాపాలలో పాల్గొనరు. IRDAI బోనస్‌ని ప్రకటించదు. అటువంటి ఫోన్ కాల్స్ అందుకున్న ప్రజలు ఫోన్ కాల్ నంబరు యొక్క వివరాలతోపాటు పోలీసులకి ఫిర్యాదుచెయ్యవలసిందిగా మనవి.

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

LIC/07/16-17/75/TEL

నష్టావకాశాలు, నియమ నిబంధనల గురించిన మరిన్ని వివరాల కోసం దయచేసి సేల్స్ బ్రోషర్‌ని జాగ్రత్తగా చదవండి. ఆ తర్వాత సేల్‌ని పూర్తిచేయండి.

IRDAI రిజిస్ట్రేషన్ నంబర్ 512

'పోర్టబుల్ మట్టి పరీక్ష కిట్' ద్వారా వివిధ భూసార పరీక్షలను నిర్వహించవచ్చు. కృషివిజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు భూసార పరీక్షలు నిర్వహించి భూ ఆరోగ్య పత్రాలను (సాయిల్ హెల్త్‌కార్డ్స్) రైతులకు అందజేస్తున్నారు. అత్యల్ప, అత్యధిక వర్షాలు నమోదైనప్పుడు పరిశోధనా విభాగం అత్యవసర పంట ప్రణాళికలను రూపొందించి రైతులకు వివిధ మాధ్యమాల ద్వారా తెలియపరుస్తుంది. తిరుపతిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రాంటియర్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీలో పరిశోధనలు చేపడుతోంది. వరిలో యంత్రం ద్వారా "శ్రీ వరి పద్ధతి" (ఎం.ఎస్.ఆర్.ఇ.)ని ప్రోత్సహించడానికి ఎనిమిది సెంటర్లను రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసింది. చెరకు పంటలో బడ్‌చిప్ విధానాన్ని ప్రవేశపెట్టింది.

వేరుసెనగలో యాంత్రీకరణను ప్రోత్సహించడానికి రెండు కస్టమ్ హైరింగ్ సెంటర్లను వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసింది. ఉపరితల మురుగునీటి పారుదల, వరిలో డ్రమ్‌సీడర్ ద్వారా విత్తడం, వరిలో రొటేషనల్ ఇరిగేషన్, తక్కువ ఖర్చుతో లభ్యమయ్యే తుంపర సేద్య పరికరాలు, ఓపెన్ కెనాల్‌లో అభివృద్ధి చేసిన క్రస్టర్ వియర్స్ వినియోగం, మాగాణి తర్వాత అపరాల సాగు మొదలైనవి ప్రోత్సహించడం ద్వారా విశ్వవిద్యాలయం గుర్తింపు పొందింది. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన విష్ణుపడ్లర్, అనంత ప్లాంటర్ ట్రాక్టర్‌తో నడిచే విత్తనం, ఎరువుల డ్రిల్, నాలుగు వరుసల ఆటోమేటిక్ వేరుసెనగ ప్లాంటర్, ట్రాక్టరుతో నడిచే ప్లాంటర్, బూమ్ స్ప్రేయర్, వరి కోసం ట్రాక్టరుతో నడిచే పడ్లర్, శ్రీవరి కోసం నాలుగు వరుసల చక్రాలతో నడిచే పవర్‌వీడర్ రైతుల్లో ప్రాచుర్యం పొందాయి. పంటకోత అనంతరం ఉపయోగించే యంత్రాలైన బహుళ ప్రయోజన • పాలీహౌస్ సోలార్ డ్రయర్ (మిరప పంట కోసం) అభివృద్ధి చేసిన పసుపు పంటకు ఉపయోగపడే ఆవిరి బాయిలర్, పసుపు పాలీషర్, గ్రేడర్ మొ.వి రైతులకు అందుబాటులో ఉన్నాయి. పారాబాయిల్డ్ బియ్యంలో రంగును నిలిపే టెక్నాలజీ, బెల్లం పొడి తయారీ టెక్నాలజీ కూడా విశ్వవిద్యాలయం పరిశోధనా ఫలాలే. సమీకృత వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పరిశోధనలను విశ్వవిద్యాలయం చేపడుతుంది. సూక్ష్మసేద్య నీటివినియోగ పరిశోధనలను, పంటకోత అనంతర విజ్ఞాన పరిశోధలను కూడా విశ్వవిద్యాలయం విస్తృతంగా చేపడుతుంది. అత్యల్ప వర్షపాత మండలంలో నీటికుంటల ద్వారా నీరు ఆదానే కాకుండా వేరుసెనగలో 20-30 శాతం వరకు దిగుబడులు పెరిగాయి. చిరుధాన్యాలు, అపరాలు, నూనెగింజల పరిశోధనల్లో కూడా కూడా విశ్వవిద్యాలయం ముందడుగు వేస్తుంది. ఎత్తయిన గిరిజన ప్రాంత మండలంలో గిరిజనుల వ్యవసాయాభివృద్ధి కోసం వివిధ పరిశోధనలు చేపడుతున్నారు.

విస్తరణ:

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 13 ఏరువాక కేంద్రాలు, 13 కృషివిజ్ఞాన కేంద్రాలు రైతులసేవకు అందుబా టులో ఉన్నాయి. ఈ కేంద్రాలు అనుబంధ సంస్థ అధికారులు రైతులతో కలిసికట్టుగా పనిచేస్తూ శాస్త్రజ్ఞులు-రైతులు-విస్తరణాధికారుల మధ్య సత్స బంధాలను మెరుగుపరుస్తున్నాయి. రైతుపొలాల్ ప్రథమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించటం వివిధ వృత్తుల్లో నైపుణ్య ఆధారిత శిక్షణ నివ్వటం క్షేత్రస్థాయిలో సాంకేతిక విజ్ఞానాన్ని పరీక్షించడం మార్పులు చేయడం, రైతులు, మహిళలు, యువ కులకు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో తర్ఫీదు నివ్వటం, అధునాతన సాంకేతిక పద్ధతులను పంట పొలాల్లో ప్రదర్శించడం కృషివిజ్ఞానకేంద్రాల ముఖ్య ఉద్దేశాలు. వనరుల ఆధారిత కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయటం, సాంకేతిక ప జ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో పరీక్షించటం, ఇతర శాఖల సమన్వయంతో రోగ నిర్ధారిత క్షేత్ర సందర్శనలు భాగస్వాముల విజ్ఞాన, నైపుణ్య శక్తిని పెంపొంది చటం, వివిధ అభివృద్ధి సంస్థలు, సమాచార వ్య

భవిష్యత్ ప్రణాళికలు:

★ విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల్లో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ, భారత వ్యవసాయ పరిశోధనా మండలి వారు వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు ఇచ్చే ర్యాంకింగ్‌లో మొదటి స్థానాన్ని పొందడం.

★ వ్యవసాయరంగంలో రెండంకెల అభివృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించడం.

★ రాష్ట్ర రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి ఏడు సూత్రాల ప్రణాళికను దృష్టిలో ఉంచుకుని పరిశోధన, విస్తారణ కార్యక్రమాలను చేపట్టడం.

★ వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించడానికి, ఆధునిక యంత్రీకరణను ప్రోత్సహించడం, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే యంత్రాలను అభివృద్ధి పరచడం.

★ వ్యవసాయరంగంలో డ్రోన్స్‌ను ఉపయోగించి రాష్ట్రంలోని ఆరు వ్యవసాయ మండలాల్లో తక్కువ సమయంలో ఎక్కువ కమతాల్లో పంట స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించడం, చీడపీడల నిర్ధారణ, మందులు పిచికారి చేసే అవకాశాలు నిర్ణయించడం.

★ చిరుధాన్యాల్లో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై విస్తృత పరిశోధనలు.

★ సమీకృత వ్యవసాయంపై పరిశోధనలను విస్తృతపరచడం.

★ విద్యార్థిని, విద్యార్థుల్లో నైపుణ్యత, వ్యవస్థాపకత పెంచి అంకుర వ్యాపారాలు (స్టార్టప్స్) చేపట్టే దిశగా ప్రోత్సహించడం.

స్థలను సమన్వయ పరచుకోవటం ఏరువాక కేంద్రాల ముఖ్య ఉద్దేశాలు. వత్తత గ్రామాలను ఎంపికచేసి మూడు సంవత్సరాల కాలంలో ఆ గ్రామాల్లో వివిధ వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయంపై పరిశోధనలను కూడా నేషనల్ ఇనిషియేటివ్ ఆన్ క్లైమేట్ రెసిలియంట్ అగ్రికల్చర్ (నిక్రా) ప్రాజెక్ట్ ద్వారా ఎంపికచేసిన గ్రామాల్లో కె.వి.కె.లు చేపడుతున్నాయి.

గుంటూరులోని వ్యవసాయ సమాచార, ప్రసార కేంద్రం ద్వారా విశ్వవిద్యాలయం 'వ్యవసాయ పంచాంగం' పుస్తకం, 'వ్యవసాయం' మాసపత్రికను ముద్రించి రైతులకు తక్కువ ధరకు అందించడం జరుగుతుంది. ఇ-న్యూస్ లెటర్‌లో విశ్వవిద్యాలయంలో జరిగే అన్ని విషయాలు గుర్తించి, ప్రచురించి విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో పెట్టడం జరుగుతుంది. ఫార్మర్స్ కాల్ సెంటర్ ఉచిత ఫోన్ నెం. 1800 425 0430) శాస్త్రవేత్తలు రైతుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరుగుతుంది. టెలివిజన్‌లో ఫోన్ ఇన్ కార్యక్రమాల ద్వారా రైతులు అడిగే సమస్యలు, సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు చెబుతున్నారు. అలాగే రిలయన్స్ ఫౌండేషన్ వారి సహకారంతో వివిధ జిల్లాల్లో సిటీ కేబుల్ ఛానల్ ద్వారా కూడా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారు. ఆల్‌ఇండియా రేడియోలో 'వ్యవసాయ సూచనలు', 'వ్యవసాయ పాఠశాల' కార్యక్రమాలకు శాస్త్రవేత్తలు సాంకేతిక సమాచారాన్ని అందిస్తున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు కిసాన్ మేళాలు నిర్వహిస్తూ, వాటిలో భాగంగా వ్యవసాయ ప్రదర్శనలు, క్షేత్ర ప్రదర్శనలు, రైతు సదస్సులు, రైతులకు క్విజ్‌పోటీలు నిర్వహిస్తారు. వినూత్న విస్తరణ పద్ధతులైన జెండా పద్ధతి, నిష్ణాతులైన రైతుశిక్షణ కారులను అభివృద్ధి పరచడం, సృజనాత్మక రైతుల అనుసంధానం, దినపత్రికల్లో ఈ వారం వ్యవసాయ సూచనలు, కళాజాత బృంద కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. సరికొత్త సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన పద్ధతులు (ఐ.సి.టి.), మొబైల్ యాప్స్ (ఏరువాక, కృషి విజ్ఞాన్, గ్రీష్మ, మన వేరుసెనగ యాప్‌లను గూగుల్ ప్లేస్టోర్ నుంచి పొందవచ్చు), అన్నపూర్ణ కృషి ప్రసార సేవ (ఉచిత ఫోన్ నెం: 1800 425 3141) ద్వారా శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా మాట్లాడి వారి సందేహాలకు సలహాలను పొందవచ్చు. అంతర్జాలంలో అంగ్రు యూ ట్యూబ్ ఛానల్ లు, ఫాం రేడియో వెబ్‌సైట్‌లను సందర్శించి రైతులు వీడియోలు, శబ్ద సమాచారాలను పొందవచ్చు. ఇవేకాకుండా, శాస్త్రవేత్తలు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలైన పొలం పిలుస్తుంది, జన్మభూమి-మాఊరు, విపత్తు యాజమాన్యం కార్యక్రమాల్లో కూడా పాలు పంచుకుంటున్నారు.

రైతుల కోసం...

★ వ్యవసాయ విశ్వ విద్యాలయంలోని అన్ని కార్యాలయాల్లో సౌర విద్యుత్ వినియోగం.

★ జియో స్పేషియల్ టెక్నాలజీ ప్రాజెక్టును గుంటూరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏర్పాటుచేశారు. ఈ సెంటరు ద్వారా వరి పంటను ఉపగ్రహం ఆధారంగా పర్యవేక్షించవచ్చు.

★ ఏరువాక కేంద్రాలను కె.వి.కె. లలో ఏర్పాటు చేయడం ద్వారా కె.వి.కె.లు బలపడి విస్తరణ కార్యక్రమాలు విస్తృతమయ్యాయి.

★ కర్నూలు జిల్లాలోని తంగెడంచలో ఏర్పాటు చేయనున్న మెగాసీడ్ పార్కు అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనలో సహాయ సహకారాలను అందించనుంది.

★ అనంతపురంలోని ఆగ్రోమెట్రియాలజీ క్షేత్ర యూనిట్‌కు 'అంతరిక్షం, ఆగ్రోమెట్రియాలజీ, భూమి ఆధారిత పరిశీలన ద్వారా వ్యవసాయ అవుట్‌పుట్‌ను అంచనా వేయడం (ఫసల్) ప్రాజెక్టును భారత వాతావరణ డిపార్ట్‌మెంట్ (ఐ.ఎం.డి) మంజూరు చేసింది. అలాగే, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతికి "నానో నలుసుల ద్వారా వేరుసెనగ మిరప పంటల్లో పోషకాలు, పురుగు మందులు, శిలీంద్రనాశనులను సమర్థంగా అందించడం" ప్రాజెక్టును జాతీయ వ్యవసాయ శాస్త్ర నిధులు (ఎన్.ఎ.ఎస్.ఎఫ్) ప్రాజెక్ట్ మంజూరు చేసింది...

డా. వి.దామోదరనాయుడు
ఉపకులపతి, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు.

CELL : 9848843263, 9000615141
రవి ఫ్రూట్ నర్సరీ
రాఘవరాజాపురం (కడప రోడ్డు), రైల్వేకోడూరు, కడప జిల్లా.
● పపాయ రెడ్‌లేడి (తైవాన్ 786) బొప్పాయి మొక్కలు లభించును.
● పపాయ రెడ్‌లేడి 786 విత్తనాలు అమ్మబడును.
● మా వద్ద మామిడి, నిమ్మ, రంగపూర్ నిమ్మ, బత్తాయి, జామ, శ్రీగంధం, ఎర్రచందనం, టేకు మొక్కలు అన్నిరకాల పండ్లు మరియు పూలమొక్కలు లభించును. ● డోర్ డెలివరి ఇవ్వబడును.

ప్రొ॥ యస్.రవికుమార్‌రాజు

Cell : 9705006676, 9440177051, 9948129948
తేజశ్రీ నర్సరీ
(Regd No: NA/KDP 2/13)
తిమ్మిశెట్టిపల్లి గ్రామం, రైల్వేకోడూరు (మం), కడప జిల్లా
ప్రొ॥ వెంకటేశ్వర్
★ మా వద్ద బత్తాయి (రంగపూర్ నిమ్మ మరియు జంబేరి వేరుమూలముపై అంటుకట్టబడిన నిమ్మ (కాంకర్‌లెస్) బాలాజీ నిమ్మ, పెట్లూరు నిమ్మ, సపోట (పాల మరియు కాలాపత్తి) మామిడి, జామ మరియు అన్ని రకాల పండ్లు, పూల మొక్కలు లభించును.
★ పపాయ రెడ్ లేడి (తైవాన్-786) బొప్పాయి మొక్కలు, శ్రీగంధం, ఎర్రచందనం మరియు టేకు మొక్కలు లభించును.
మార్గము : రైల్వేకోడూరు నుండి చిట్వేలికి పోవు దారిలో 5వ km వద్ద.

మార్కెట్ విశ్లేషణ, మీ అరచేతిలో...
AgMart
AGRI MARKET APP
"AGRI MARKET INFORMATION AND ANALYSIS"
Google Play
AGMART MOBILE APP
డౌన్లోడ్ చెయ్యండి.
+97433 01234

IAS BRAINS
Creating Future Civil Servants
దేశానికి వెన్నుముకయైన రైతు సోదరులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు...
IAS, IPS, IFS, IRS
అవ్వలనే మీ కలని సకారం చేసుకొండి,
అతి తక్కువ ఫీజుతో క్వాలటీ క్లాసులు మరియు
బ్యాచ్‌కి 60 మంది మాత్రమే.
గత ఏడాది ర్యాంకులు 144, 484, 607, 603
మరిన్ని వివరాలకు సంప్రదించండి.
401, 403, & 404, 4th Floor, Aishwarya Towers, Above Bake Zone Bakery, Domalguda, Hyderabad - 500 029. Telangana
Ph: 040-66552100, 9133999924, 9948999924

దేశ జనాభాలో ఎక్కువ శాతం మంది వ్యవసాయరంగంపై ఆధారపడినప్పటికీ దేశ స్థూలజాతీయోత్పత్తి (జి.డి.పి.) 17 శాతం మాత్రమే వ్యవసాయ రంగం అందిస్తోంది. దేశంలో సాగులో ఉన్న 140 మిలియన్ హెక్టార్లలో 17 శాతం ఉద్యానపంటలు సాగుచేస్తుండగా వ్యవసాయరంగం నుంచి వచ్చే ఆదాయంలో 30 శాతం ఉద్యానపంటల నుంచి వస్తోందంటే ఉద్యాన పంటల ప్రాముఖ్యత ఏమిటో మనం అర్థం చేసుకోవచ్చు. గతేడాది ఆహారధాన్యాల ఉత్పత్తి (275.11 మి.ట.) కన్నా పండ్లు, కూరగాయల ఉత్పత్తి (305.40 మి.ట.) ఎక్కువగా పొందడం జరిగింది.

ఉద్యాన పంటలతో రైతులకు రెట్టింపు ఆదాయం !

ఆంధ్రప్రదేశ్‌లో

ఉద్యాన పంటల సాగు ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు వ్యవసాయ అనుబంధ రంగంగా ఉన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక, సామాజిక అవసరాల రీత్యా ప్రత్యేక విభాగంగా ప్రాముఖ్యత పొందింది. గతేడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఉద్యానపంటలు 7.4 శాతం భాగ స్వామ్యంతో 42.67 లక్షల ఎకరాల్లో ఆక్రమించి 255.84 లక్షల టన్నుల దిగుబడి లభించింది. ఆంధ్రప్రదేశ్ మిరప, కోకో, నిమ్మ, ఆయిల్‌పామ్, బొప్పాయి, టొమాటో ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో జీడిమామిడి, మామిడి, బత్తాయి ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలో ఉంది. ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని కోటి ఎకరాలకు విస్తరించి రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పండ్లు, కూరగాయలు, పూలు, తోటపంటలు, ఔషధ సుగంధతైల పంటలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగుకు అనుకూలతలను కలిగి ఉన్నాయి. వ్యవసాయ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటల సాగు వాణిజ్యపరంగా లాభసాటిగా ఉంటుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచడం చాలా అవసరం. దీనికి తగినట్టుగా వివిధ ఉద్యానపంటల సాగులో నూతన సాంకేతిక విధానాలు అవలంబించడం ద్వారా ఎగుమతులకు అనువైన ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తున్నాం. ప్రాథమిక రంగ మిషన్ (రైతుకోసం)లో ఉద్యాన శాఖ ముఖ్యమైన గ్రోత్ ఇంజన్‌గా గుర్తించింది. 2016-17లో రాష్ట్ర స్థూల ఆదాయ విలువలో 16.79 శాతంగా ఉన్న ఉద్యానరంగ వాటా 2017-18లో 17.16 శాతానికి పెరిగింది. రాష్ట్ర స్థూల ఆదాయంలో ఉద్యానరంగ వాటా రూ.42,462 కోట్లు. 2018-19 సంవత్సరానికి 25 శాతం వృద్ధిని లక్ష్యంగా ప్రతిపాదించడం జరిగింది.

ఉత్తమ సాంకేతికత వినియోగం

ఉద్యాన పంటల విస్తీర్ణం రోజు రోజుకు పెరుగుతూ ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ఆహార భద్రతకు పెనుసవాలుగా మారిన పంటల ఉత్పాదకతలో స్తబ్ధతను తొలగించడానికి రైతు స్వీయ అనుభవానికి తోడు ఆధునికతను గణనీయంగా పెంచవచ్చు. నూతన పరిశోధనల ఫలితంగా రైతులకు అందుబాటులోకి వస్తున్న వివిధ ఉత్పత్తి కారకాలు (ఎరువులు, సస్యరక్షణ మందులు, హార్మోన్లు), సాంద్ర వ్యవసాయ పద్ధతులు, సమగ్ర యాజమాన్య పద్ధతులు, జీవనియంత్రణ పద్ధతులు వగైరా నూతన పద్ధతులను సాగుకు అనుసంధానించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయవచ్చు.

ఉద్యాన పంటల ఉత్పత్తి కాలానుగుణంగ ఉండటమే కాకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉం కపోవడం ఒక సమస్య. సహజ వనరులు, ఎర వులు, క్రిమిసంహారక మందులను సమర్థంగ సురక్షితంగా వాడుకునేందుకు కావాల్సిన సమ వ్యవసాయ పద్ధతులను రూపొందించి రైతుల చేరవేయడం ద్వారా అధిక ఆదాయం చేకూర్చ నికి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో పాటు పో కాహార భద్రత కల్పించడం, వాతావరణాన్ని ప రక్షించుకోవడం, ఏడాది పొడవునా ఉద్యాన పంట సాగుకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైత లకు అందించడానికి ఉద్యాన విశ్వవిద్యాలయ కృషి చేస్తోంది. ఆయా ఫలితాలను, నూత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే దిశగ ఉద్యానశాఖ పనిచేస్తోంది.

ప్రభుత్వ ప్రోత్సాహకాలతో సత్ఫలితాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉద్యాన పంట ప్రాధాన్యతను గుర్తించి జాతీయ స్థాయిలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్, రాష్ట్రీయ కృషివికా యోజన, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథక వంటి వివిధ పథకాల ద్వారా రైతులకు సాంకేతి పరిజ్ఞానాన్ని, ఆర్థిక పరమైన రాయితీలు అందిం రైతుల ఆదాయాన్ని పెంచగలుతున్నాయి. ఉద్యా పరిశోధన, విస్తరణ కార్యక్రమాల నిర్వహణలో ఎ టికప్పుడు అవసరమైన మార్పులు చేసుకొంటు క్షేత్రప్రదర్శనలు, కిసాన్ మేళాలు నిర్వహించడం

ఆదాయం రెట్టింపు కోసం

రైతు ఆదాయం రెట్టింపు చేయడానికి ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడంతో పాటుగా, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం ముఖ్యం. ఎగుమతులు పెంచి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించాలంటే అంతర్జాతీయ మార్కెట్లో గిరాకీ ఉన్న జీడిమామిడి, మామిడి, పసుపు, సుగంధ తైలం పంటలను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నాం. ప్రాసెసింగ్ సౌకర్యాలు పెంపొందించడం ద్వారా మామిడి, జామ, టొమాటో పంటల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచవచ్చు. ఉత్పాదకత, నాణ్యత పెంచడం కోసం చేపట్టిన చర్యలు సఫలీకృతం అవుతుండటంతో రైతుల్లో ఉద్యానపంటల సాగు ద్వారా ఆదాయం పెంచుకోవచ్చుననే నమ్మకం ఏర్పడింది.

సాగు ఖర్చుల తగ్గింపు

ఉద్యాన పంటల్లో అధిక దిగుబడులు సాధించడం ఎంత ముఖ్యమో సాగులో వృథా ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా నికరాదాయాన్ని పెంపొందించుకోవడం కూడా అంతే ముఖ్యం. వివిధ పంటల్లో అందుబాటులో ఉన్న, తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను సమర్థంగా వినియోగించుకోవాలి. రసాయన ఎరువుల వాడకం సిఫారసు చేసిన పరిమితి మించకుండా జాగ్రత్త పడాలి. అదే సమయంలో వివేచనతో కూడిన సస్యరక్షణ మందుల వాడకానికి సరైన మందు, సరైన సమయం, సరైన మోతాదు అనే అంశాలు ప్రాతిపదిక కావాలి. స్వల్పకాలిక ప్రయోజనాల దృష్ట్యా భవిష్యత్ తరాల అవసరాలను తీర్చే విధంగా సహజ వనరుల సంరక్షణ కూడా అంతే ముఖ్యం.

ఉత్పాదకత పెంచడం

పండ్లు, కూరగాయల ఉత్పాదకత ఆహార, వాణిజ్యపంటల ఉత్పాదకత కంటే బాగా ఎక్కువ. అరటి, బొప్పాయి, దానిమ్మ, జామ, పుచ్చ, ఖర్బూజ వంటి పంటల్లో కొద్దిగా పెట్టుబడి ఎక్కువగా ఉన్నప్పటికీ మనం ఖర్చుచేసే ప్రతి రూపాయి మీద వచ్చే ఆదాయం అధికంగా ఉంటుంది. మామిడి, జీడిమామిడి, నేరేడు, సీతాఫలం, ఉసిరి వంటి పంటలు వాతావరణంలోని ఒడుదుడుకులను తట్టుకొని నిలకడగా మంచి దిగుబడిని ఇవ్వగలుగుతాయి. వర్షాధారంగా పండించే ప్రాంతాల్లో ఉసిరి, నేరేడు, చింత, సపోటా వంటి పంటలు మంచి ఆదాయాన్నిస్తాయి.

…టు పొలం పిలుస్తోంది, రైతుకోసం, భూసార పరిక్షణ ప్రచార ఉద్యమాల ద్వారా రైతుల్లో చైతన్యం రగిలించటంలో ఉద్యానశాఖ, ఉద్యాన విశ్వవిద్యాలయాలు సఫలీకృతం అవుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేడు బిందుసేద్యం అమలులో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. అంతేకాకుండా నాణ్యమైన మొక్కలను రైతులకు అందించటం, మంచి యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించడం, రక్షిత సాగు, జీవనియంత్రణ పద్ధతులు, నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా రైతులకు ఉద్యాన విశ్వవిద్యాలయం సహకారం అందించి ఆదాయం పెంచటంలో తోడ్పడుతోంది.

అధిక సాంద్ర పద్ధతిలో పండ్ల తోటల సాగు, జీవ నియంత్రణ పద్ధతిలో తెగుళ్ళు, పురుగుల నిర్మూలన ద్వారా పురుగుమందుల అవశేషాలను తగ్గించడం, మల్చింగ్, ఊతం ఇవ్వడం, పందిళ్ళపై తీగజాతి కూరగాయల పెంపకం వంటి మెరుగైన పద్ధతులను అవలంబించడం ద్వారా పంట దిగుబడులను పెంచుకోవడం, సాధ్యమవుతుంది.

కొబ్బరి, ఆయిల్‌పామ్ వంటి బహువార్షిక తోట పంటల్లో అధిక సాంద్రతలో వివిధ పంటలను ఒకేసారి సాగుచేయటం వల్ల అదే విస్తీర్ణం నుంచి అధిక ఆదాయం పొందవచ్చు. కోకో, అరటి, మిరియం, దాల్చిన చెక్క, జాజికాయ, పైనాపిల్,

కంద, పసుపు మొదలైన పంటలను నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం కొబ్బరితోటల్లో సాగుచేస్తే ఏడాది పొడవునా కొబ్బరితో పాటు ఆదాయం పొందవచ్చు. మార్కెట్ ఒత్తిడిని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవడమేగాక సూర్యరశ్మి, నీరు, పోషకాల సమర్థ వినియోగం, అధిక కొబ్బరి దిగుబడి, ఎక్కువ పనిదినాలతో సుస్థిర జీవనోపాధితో పాటు అధిక ఆదాయం పొందవచ్చు. ఈ దిశగా ఉద్యానశాఖ రైతులను ప్రోత్సహిస్తోంది.

పంట వృథా తగ్గించడం

అప్పుడప్పుడు మార్కెట్లోకి అధికంగా, ఒకేసారి పంట రావడం వల్ల టొమాటో, మామిడి పంటలకు గిట్టుబాటు ధర రాక నష్టపోతున్నారు. ఈ సమస్యను తగ్గించుకోవడానికి శీతల గిడ్డంగులు అందుబాటులోకి తేవడం ద్వారా పండ్లు, కూరగాయలను నిల్వ చేసుకొని సకాలంలో అమ్ముకోవడం, పంట పండించిన దగ్గర నుంచి వినియోగదారునికి చేరే వరకు అవసరమైన నిల్వ సౌకర్యం ఏర్పాటు చేయటం ద్వారా పంట వృథాను తగ్గించి, నాణ్యతను కాపాడుకోవడం ద్వారా సత్ఫలితాలను పొందవచ్చు. విలువ ఆధారిత పదార్థాలను తయారుచేసే పరిశ్రమలను ప్రోత్సహించటం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉద్యాన పంటలకు ఉంది. మార్కెట్ అవసరాలు, పలు రకాల ఉద్యాన పంటల ఉత్పత్తి అవకాశాలను అంచనావేసి పంటల సాగును, ఉత్పత్తులను క్రమబద్ధీకరించడటం ద్వారా పంట ధరల్లో వ్యత్యాసాలను తగ్గించి ఆదాయం పెంచవచ్చు.

పటిష్ట మార్కెటింగ్ వ్యవస్థ

మార్కెట్ ధరల్లో ఉండే వ్యత్యాసాన్ని తగ్గించడానికి దళారుల ప్రమేయ తగ్గించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడానికి రైతులను సంఘటిత పరి రైతులు పండించిన పంటను వారే అమ్ముకొనే వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం చేసే ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి ఒకే రకమైన ఉద్యాన పంటలను పండించే రైతులతో రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఏర్పాటు చేసి వారి పంటనిల్వకు కావాల్సిన సౌకర్యాలను ఏర రచి, మంచిధరకు అమ్ముకోవడానికి ఏర్పాట్లు కల్పిస్తే రైతు ఆదాయం మెరుగుపడుతుంది.

ఉద్యానశాఖ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బహుళజాతి సంస్థలతో సమన్వయ పరచడం ద్వారా నాణ్యమైన పంటలు పండించటం, అత్యాధుని సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవటం, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలను పెంపొందించటంలో ఉద్యానశాఖ ప్రధానపాత్ర పోషిస్తోంది.

ఉద్యాన పంటలతో లాభాలు

★ ఉద్యాన పంటల ద్వారా తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ఉత్పత్తి సాధించే అవకాశం ఉంది. వరి పంట ద్వారా హెక్టారుకు 30 క్వింటాళ్ళ దిగుబడి వస్తుండగా, అరటి నుంచి 300-500 క్వింటాళ్ళ దిగుబడి సాధ్యమవుతుంది.

★ ఏడాది పొడవునా పని కల్పించవచ్చు. కూలీలకు ఎక్కువ పనిదినా కల్పించి జీవనోపాధి కల్పించవచ్చు.

★ నిస్సారమైన, పంటల సాగుకు అంతగా అనుకూలించని నేలల్లో కూడా రేగు, వాక్కాయ, సీతాఫలం ఉసిరి, చింత, నేరేడు, వెలగ వంటి పంటలన సాగుచేయటం ద్వారా ఎక్కువ భూమిని సాగులోకి తేవచ్చు.

★ మామిడి, జామ, జీడిమామిడి వంటి పండ్ల తోటలను అధిక సాంద్ర పద్ధతిలో సాగుచేస్తే త్వరగా పంటకోత ప్రారంభమై ఎక్కువ దిగుబ పొందవచ్చు.

★ అధిక విలువగల కూరగాయలు, ఆకుకూరలు, విదేశీ కూరగాయలన పండించి ఎగుమతి చేసి ఆదాయాన్ని పెంచుకోవచ్చు.

★ జర్బెరా, కార్నేషన్స్, గులాబీ, మల్లె, చామంతి వంటి పూల పంటల సా ద్వారా ఎగుమతులు పెంచుకొని ఎక్కువ ఆదాయం పొందే అవకాశముంది.

★ సూక్ష్మసేద్యం, రక్షితసాగు, మల్చింగ్, ట్రెల్లిసింగ్ వంటి పద్ధతులు అందుబాటులోకి వచ్చినందువల్ల రెట్టింపు దిగుబడి పొందే అవకాశం ఏర్పడింది. సూక్ష్మ సేద్యం వల్ల 50-60 శాతం నీటిని ఆదా చేసుకోవడంతో పాటుగా 40-50 శాతం ఎక్కువ దిగుబడి పొందవచ్చు.

★ సేంద్రియ పద్ధతిలో కూరగాయలు, పండ్లు పండించి సమర్థంగా అమ్ముకోవడం ద్వారా ఆదాయం రెట్టింపు చేసుకోవచ్చు.

★ వివిధ రకాలైన విలువ ఆధారిత పరిశ్రమలకు కావాల్సిన ముడిసరుకు ఉద్యాన పంటల ద్వారా అందించవచ్చు. గుజ్జు, డిహైడ్రేటెడ్ కూరగాయల మొదలగు పరిశ్రమలకు అవసరమైన పంటలను పండించి స్థిరమై ఆదాయం పొందవచ్చు.

★ పొలంలో నీటికుంటలను ఏర్పాటు చేసుకొని వర్షం నీటిని ఒడిసి పట్టి నిల్వ చేసుకొని సమర్థంగా నీటిని వినియోగించుకోవచ్చు.

అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, ఆధుని పద్ధతులను అవలంభించి ఉద్యాన పంటలను సాగుచేసుకున్నట్లయితే రైతు ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశముంటుంది...

చిరంజీవ్ చౌదరి
ఉపకులపతి, డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం,
ఉద్యాన కమిషనర్, ఆంధ్రప్రదేశ్.

CELL: 9493139129 9440134096

శ్రీ దుర్గా హార్టికల్చర్ నర్సరీ
Regd No: NA/ KDP2/9 (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యాన శాఖ)
YSR హార్టికల్చర్ కాలేజ్ ఎదురుగా, అనంతరాజుపేట,(Vil & Po) రైల్వేకోడూరు, కడప జిల్లా., A.P.,
గత 10సం॥ గా నాణ్యమైన శ్రీగంధం మొక్కలు, మలబారు వేప
ఎర్రచందనం మొలకలును సరఫరా చేయుచున్న ప్రముఖ నర్సరీ
మరియు చినీ, నిమ్మఅంట్లు, నిమ్మమొలకలు, మామిడి అంట్లు,
ఇతర పండ్ల మొక్కలు మరియు పూలమొక్కలు లభించును.



మీకు నచ్చిన విధంగా, కావలసిన సైజులలో తక్షణమే పౌచస్ తయారు చేసి ఇవ్వబడును.
తెలుగు రాష్ట్రాలలో పేరెన్నికగన్న అగ్రగామి సంస్థలలో ఒకటిగా ఉండి, ఆధునిక యంత్రాలతో వివిధ రకాలైన వ్యాక్యుమ్, స్టాండీ, జిప్పర్, రోల్ పౌచ్ లు తయారు చేయబడును.
మెరుగైన నాణ్యత, పోటుపైన ధరలు మా ప్రత్యేకత
వరి, మొక్క జొన్న, ఎరువులు, పాలు మొదలగు వాటిని 1,2,3,4,5 kg (వివిధ సైజులలో) అందించే విధంగా పౌచస్ తయారుచేయబడును.
మీరు కోరిన సమయానికి నాణ్యమైన పౌచస్ తయారు చేసి అందించడం మా ప్రత్యేకత.

A FASTEST GROWING INDIAN COMPANY AWARDEE FOR THE YEAR 2018, BY THE INTERNATIONAL ACHIEVERS FOUNDATION.
CORAL PRINT PACK PVT. LTD.
Plot No. 45 & 46, Phase V, IDA Cherlapally, Hyd - 51.
E.mail: cppl2012@gmail.com,info@coralprintpack.com
Cell: 98490 30308, 99590 71425, 92462 24815.

ఒకే క్యాంపస్ నుండి 2018లో

SINGLE CAMPUS SENSATION

142 MBBS SEATS

240 IIT, NIT, BITS SEATS

SASI EDUCATIONAL INSTITUTES VELIVENNU - 534328

శశి

వేలివెన్ను, ప.గో.జిల్లా
ఫోన్ : 08819-242222
సంగివలస, విశాఖపట్నం
సెల్ : 97059 25599

THE ANDHRA SUGARS LTD. TANUKU

THE ANDHRA SUGARS LIMITED

VENKATARAYAPURAM - 534 215, Tanuku Mandal, W.G.Dist., (A.P.)
Phones : 08819-224911 (7 lines), Fax : 08819-224168; E-Mail : info.tnk@theandhrasugars.com

Manufacturers of
Sugar, Industrial Alcohol, Aspirin, Salicylic Acid, Sodium Salicylate,
Potassium Carbonate (Granules & Powder),
Sulphuric Acid, Superphosphate, Caustic Soda / Caustic Potash (Lye & Flakes),
Liquid Chlorine, Hydrochloric Acid, Sodium Hypochlorite, Hydrogen Gas,
Poly-aluminium Chloride (18%, 14%, 12%, 10% or other Concentration below 18%).

HYDERABAD: Phone : 040-24758283/4, 24755647, Fax : 040-24752703
E-Mail: info.hyd@theandhrasugars.com

NEW DELHI: Phone : 011-24119278, 24119279, Fax : 011-24119277
E-Mail: info.del@theandhrasugars.com

అన్నదాత పుస్తకం తెలుగు రైతులకు పెద్ద బాలశిక్ష లాంటిది. నేను అన్నదాత ద్వారా అనేక విషయాలు తెలుసుకున్నాను. పౌల్ట్రీరంగం కాని, వ్యవసాయం కాని, రైతులకు సమకాలీన పద్ధతులను, మెలకువలను తెలియజేయడం, వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కార మార్గాలను సమగ్రంగా పరిష్కరించడంలో అన్నదాత పాత్ర మరువలేనిది.

విస్తరిస్తున్న కోళ్ళ పరిశ్రమ

ముఖ్యంగా భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్య రైతులకు గిట్టుబాటు ధర. వాతావరణ కాలుష్యం, భూతాపం తద్వారా తలెత్తుతున్న ఇతర దుష్పరిణామాలు ముఖ్యంగా దేశంలో వ్యవసాయ రంగంలో, పౌల్ట్రీరంగంలో అనేక మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారోత్పత్తులను పెంచాలి. అదే సమయంలో ఉత్పత్తి చేసిన ఆహారాన్ని ప్రాసెసింగ్ చేసి దాచుకోగలగాలి. అలాగే ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగాన్ని గుర్తించి ముందుకు సాగాలి.

ఆహారంలో వృథాను తగ్గించాలి

ప్రస్తుతం దేశంలో ఉత్పత్తయిన ఆహారంలో అధికశాతం వృథాగా పోతోంది. కాబట్టి ఆహారాన్ని వృథాకాకుండా దాచుకునే వ్యవస్థను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాలి. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాలు ముందున్నాయి. శీతల గిడ్డంగులు, డ్రై వేర్‌హౌస్‌లు, ఫుడ్‌పార్కుల ఏర్పాటును ముమ్మరంగా చేపడుతున్నాయి. మరోవైపు దేశంలోని పిల్లలు, వృద్ధులతో పాటు అనేకమంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్లను ఆహారంగా ఇవ్వడం ద్వారా తక్షణమే ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కోళ్ల రైతుల ప్రధాన సమస్య ఈ రంగానికి వ్యవసాయ హోదా ఇవ్వకపోవడం. ధరల్లో వచ్చే ఒడిదుడుకులు, అలాగే పౌల్ట్రీ వినియోగదారులకు ఎలాంటి అవశేషాలు లేని ఫారంకోడి మాంసం ఉత్పత్తి చేసి దానిని తగిన విధంగా ప్రాసెస్ చేసి అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడడం అనేవి ముఖ్యమైన అంశాలు.

విస్తరిస్తున్న కోళ్ల పరిశ్రమ

1960 కంటే ముందు దేశంలో కోళ్ల పరిశ్రమ లేదు. నేడు భారత కోళ్ల పరిశ్రమ రూ. లక్షా 20 వేల కోట్ల విలువైనది. ఎటువంటి ప్రభుత్వ సహకారం లేకుండా కేవలం రైతు అభ్యుదయమే ధ్యేయంగా పరిశ్రమను అభివృద్ధి చేయడం వల్లే ఇదంతా సాధ్యమైంది. ఈ పరిశ్రమలో 67శాతం వాటా బ్రాయిలర్ (మాంసం) కోళ్లదైతే, 33 శాతం లేయర్ (గుడ్లు) కోళ్లదిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా కోళ్ల పరిశ్రమ వృద్ధి ఏడాదికి 3 నుంచి 4 శాతం ఉంటే మనదేశంలో మాత్రం అది ఏటా 8 నుంచి 9 శాతంగా ఉంది.

ప్రపంచ దేశాలతో పోలిస్తే దేశంలో కోళ్లధర చాలా ఎక్కువ. బ్రెజిల్‌లో ఖరీదు మనదేశంతో పోలిస్తే సుమారు 30 శాతం తక్కువ. అయినా మన ఉత్పాదకత ఇతర దేశాల స్థాయికి ఏమాత్రం తగ్గలేదు. దేశంలో కోడిగుడ్డు, కోడిమాంసం ధర అనేక దేశాల కన్నా చాలా తక్కువ. ప్రభుత్వ సహకారం కావాల్సినంత లేకున్నా ఇలాంటివి సాధించడమనేది కేవలం మార్కెట్లో ఉన్న క్రమశిక్షణ వల్లే సాధ్యమైంది.

తలసరి వినియోగం పెరగాలి

జాతీయ పోషకాహార సంస్థ వారి ప్రమాణాల ప్రకారం దేశంలో తలసరి కోడిగుడ్ల వినియోగం ఏడాదికి 180, కోడిమాంసం వినియోగం 11 కిలోలుగా ఉండాలి. కాని అవి 69, 3 కిలోలుగా ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వాలు వీటి వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా దాణాల ధరను తగ్గించాలి.

కోళ్ల పరిశ్రమలో ఉన్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించేలా పరిశ్రమలో భాగమైన అందరూ వాటాదారులను ఏకంచేసి ఒక వేదికను ఏర్పాటు చేయాలి. ఆ వేదిక ద్వారా కనీసం ఏడాదికి ఒకసారైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమావేశమై పరిశ్రమ సమస్యలపై, అలాగే గుడ్లు, కోడిమాంసం ప్రాముఖ్యతలపై అవగాహన కల్పించాలి. ముందు అవగాహన కల్పిస్తే తర్వాత సమస్య ఏమిటో వారికి అర్థమవుతుంది.

ప్రపంచ దేశాలతో పోటీ

ప్రపంచ స్థాయిలో కోళ్ల పరిశ్రమ

KL

(DEEMED TO BE UNIVERSITY)

Koneru Lakshmaiah Education Foundation

AWARDED HIGHEST GRADE

A++

by

NAAC

An Autonomous Institution of UGC under MHRD, Govt. of India

ENGINEERING
MANAGEMENT
PHARMACY
ARCHITECTURE
FINE ARTS
LAW
SCIENCE & HUMANITIES

CGPA 3.57 / 4

Highest Amongst Private Deemed to be Universities in India

as per revised assessment & accreditation framework, July 2017

ADMISSIONS OPEN 2019

www.kluniversity.in

KL (DEEMED TO BE UNIVERSITY)

Vijayawada Campus:
Green Fields, Vaddeswaram
Andhra Pradesh 522502
Tel: 0863 2399999
Director(Admissions): 9490361111

Administrative Office:
Museum Road, Governorpet
Vijayawada,
Andhra Pradesh 520 002.
Tel: 0866 2577715

Hyderabad Campus:
Aziz Nagar, Chilkur Road
Hyderabad,
Tel: 99666 95455
Director(Admissions): 9640101133

Hyderabad Corp Office:
103, Parkview,
Jubilee Hills, Hyderabad
500033
Tel: 040 2354 2127

పంజర పద్ధతే మేలు

కోళ్లను కేజెస్‌లో పెంచడం మంచి పద్ధతి కాదని యూరోప్ దేశాల వాదన. ప్రస్తుతం భారత్‌లో అది సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే కోళ్లను బయటకు వదలడం వల్ల అవి తమ విసర్జితాలను తాకడం, తినడం వల్ల అనేక రోగాలు వస్తాయి. వాటిని తగ్గించడానికి మందుల వినియోగం అమాంతం పెరుగుతుంది. తద్వారా కోళ్ల ధర కూడా పెరుగుతుంది. ప్రస్తు తం భారతదేశ వినియోగదారుల తలసరి ఆదాయం యూరోప్ దేశస్తులతో పోలిస్తే చాలా తక్కువ కాబట్టి ప్రస్తుతం పంజరాలలో పెంచడమే ఉత్తమమైన పద్ధతి.

అనేక విధాలుగా అభివృద్ధి చెందింది. జన్యుపరంగా, యాంత్రీకరణ దిశగా, విలువను జోడించే క్రమంలో స్థిరీకరణ దిశగా ఇలా అనేక విషయాల్లో భారతదేశ కోళ్ల పరిశ్రమ ఇతర దేశాలతో పోటీపడుతోంది. ప్రపంచ స్థాయి కోళ్ల రకాలు ఎన్నో మనదేశంలో జన్యుపరంగా అభివృద్ధి చెంది మేలైన ఉత్పాదకతకు దోహదం చేశాయి. భారతదేశంలో విలువను జోడించిన కోడిగుడ్లు, కోడిమాంసం ఉత్పత్తుల వినియోగ అభివృద్ధి సుమారు 25 శాతంగా ఉండబోతోంది. వాతావరణ నియంత్రిత కోళ్ల ఫారాల వాడకం, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వ్యవహారాల్లో ఆధునిక యంత్రాలను ఉపయోగించడం ద్వారా ఉత్పాదక సామర్థ్యాన్ని అనూహ్యంగా పెంచుకోవచ్చు.

వినియోగదారుల విశ్వాసమే కీలకం

కోడిమాంసం, గుడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో ఇటీవలి కాలంలో అనేక అనుమానాలు రేకెత్తాయి. దేశంలో కోళ్ల బరువు పెరగడానికి ఎటువంటి హార్మోన్లు, ఉత్ప్రేరకాలు వినియోగించరు. రోగనిరోధకాల వినియోగం కూడా కేవలం కోళ్లకు వచ్చే వివిధ వ్యాధులను తగ్గించడానికే వాడతారు. రోగనిరోధకాల అవశేషాలు కోడి ఉత్పత్తుల్లో ఉంటే ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయో వినియోగదారులకు సవివరంగా తెలియజేయాలి. ప్రతి స్థాయిలో అవశేషాలను గుర్తించే సాధనాలను వినియోగించాలి. ఒక పరిశ్రమ ప్రామాణిక స్థాయిని ఏర్పాటు చేసుకొని ఆ ప్రామాణికతను తప్పనిసరిగా పాటించాలి. భారతదేశంలో ఇలాంటి చట్టాలను పాటించే FSSAI (భారత ఆహార భద్రత నియంత్రణ సంస్థ) లాంటి సంస్థలతో కూలంకషంగా చర్చించి తక్షణం నిర్ణయాన్ని తీసుకోవాలి. ఇది వినియోగదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి వినియోగాన్ని పెంచుతుంది.

దిగుమతులు తగ్గించాలి

అలాగే ధర తక్కువగా ఉందని కోడిమాంసం దిగుమతి చేసుకోవడం సరైన పద్ధతి కాదు. అనేక దేశాలు కేవలం కోడి కాళ్లను మాత్రమే ఎగుమతి చేస్తాయి. ఎందుకంటే అక్కడ ఎక్కువగా ఛాతి మాంసాన్నే ఇష్టపడతారు. కానీ విదేశాల్లో చాలావరకు కోళ్లదాణా జన్యుమార్పిడి పంటలద్వారా లభించిందే. అది మనదేశంలో నిషిద్ధం. అలాగే దిగుమతి అయిన మాంసం ప్రామాణికతను తనిఖీ చేసే సరైన వ్యవస్థ ఇంకా అంతగా అభివృద్ధి చెందలేదు.

అంతర్జాతీయ ఎగ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా గతేడాది నవంబరు నెలలో భారత్‌లో ఒక సదస్సును నిర్వహించాం. అందులో భాగంగా మనదేశ కోళ్ల పరిశ్రమ స్థితిగతులను వారికి తెలియజేయడం జరిగింది. ఇలా చేయడం ద్వారా వారు ప్రకటించబోయే విధివిధానాల రూపకల్పనలో మన ప్రయోజనాలు కూడా జోడించబడతాయి. కోళ్ల ఉత్పత్తుల వినియోగం సంవత్సరానికి 10 శాతం పెరుగుదలను, అలాగే విలువ జోడించిన కోళ్ల ఉత్పత్తుల వినియోగం 25 శాతంగా ఉండబోతోంది. రాబోయే 10 ఏళ్లలో మన కోళ్ల పరిశ్రమ 3 లక్షల కోట్లకు విస్తరించి మూడింతలవుతుందనే విశ్వాసముంది.

భవిష్యత్తులో మరింత వృద్ధి

అటు కోళ్ల రైతుల సమస్యలను, ఇటు వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్‌రంగంలో తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని ఆధునిక ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో సుమారు 150 కోట్లతో ఒక మెగాఫుడ్ పార్క్‌ను ప్రకాశం జిల్లాలో అభివృద్ధి చేయనున్నాం. అనేక ముడిసరుకులను రైతుల వద్ద నేరుగా కొని వారికి గిట్టుబాటు ధరను అందిస్తూ, ఆ ప్రాంతంలో ఎందరో యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుంది. అలాగే పరిశుభ్ర వాతావరణంలో కోడిమాంసాన్ని ప్రాసెస్ చేసే ఆధునిక యూనిట్‌ను మెదక్ జిల్లాలో నెలకొల్పి, సొంత చిల్లర వర్తక దుకాణాల ద్వారా హైదరాబాద్‌లోని అనేకమంది మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాల్లో సరసమైన ధరలకు విక్రయించడం జరుగుతుంది. దీనివల్ల ఎక్కువమంది వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అనేకమంది నగర యువకులకు ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే నాణ్యమైన కోళ్లదాణాను కూడా ఉత్పత్తి చేయడం సాధ్యమవుతుంది. కోళ్ల ఫారాల్లో పేరుకుపోయే కోళ్ల పెంట, అనేక ఇతర వ్యర్థాల వల్ల పర్యావరణం దెబ్బతినకుండా అనేక మార్పులుచేసి వాటితో విద్యుత్తును, రైతులకు సేంద్రియ ఎరువులను తయారుచేసే కృషి జరుగుతోంది. నూటికి నూరు శాతం యాంటీబయాటిక్ అవశేషాలు లేని కోడిమాంసం ఉత్పత్తే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. మొత్తంగా కోళ్ల పరిశ్రమ ఆధునిక హంగులతో ముందడుగు వేస్తోంది. దాణా ధరలను తగ్గించటంతో పాటు పరిశ్రమ వృద్ధికి అవసరమైన చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించగలిగితే దేశీయ కోళ్ల పరిశ్రమ మరింతగా విస్తరిస్తుంది...

చిట్టూరి సురేష్ రాయుడు,
అంతర్జాతీయ ఎగ్‌కౌన్సిల్ ఉపాధ్యక్షుడు.

www.swarajtractors.com
SWARAJ SOLID POWER SOLID BHAROSA
సమర్పిస్తున్నాం కొత్త స్వరాజ్ 963 FE
పవర్‌కి పవర్‌హౌస్
ట్రాక్టర్ మౌంటెడ్ కంబైన్డ్ హార్వెస్టర్
SWARAJ 963 FE
SWARAJ
ULTIMATE
11030293
PTO: 540 PTO, 540 ఎకానమీ PTOలు, ఇంకా మల్టీ స్పీడ్ మరియు ఫార్వర్డ్ రివర్స్ PTO, డీజిల్‌ని ఆదా చేస్తాయి.
ఆపరేటర్ సౌకర్యం: ట్రాక్టర్ స్పీడ్ రేంజ్ ఎలా డిజైన్ చెయ్యబడిందంటే, రైతు ఒకే గేర్‌లో హార్వెస్టర్‌ని ముందుకి, వెనకకి నడపగలడు.
నా SWARAJ
టోల్ ఫ్రీ నం. 1800 425 0735

ప్రపంచ జనాభాలో ప్రథమ స్థానంలో ఉన్న చైనాను 2050 నాటికి భారతదేశం అధిగమించే అవకాశముంది. అయితే పెరుగుతున్న జనాభాకు ఆహార భద్రత కల్పించడం అత్యంత ప్రధానం.

ఆకలి రహిత సమాజంతోనే ఆరోగ్య భారతావని

అభివృద్ధి చెందుతున్న చాలా దేశాల్లో సరైన తాగునీరు, పోషకాహారం అందకపోవడంతో అనేకమంది ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. ఇలాంటివారికి పోషకాహార భద్రత కల్పించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఆవిర్భవిస్తుంది. భారతదేశం గతంతో పోల్చితే పలు పంటల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించింది. హరితవిప్లవం, శ్వేతవిప్లవం, నీలివిప్లవం వల్లనే ఇది సాధ్యమైంది. కానీ నేటికి 200 కోట్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో పలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ జాబితాలో భారతదేశం కూడా ఉంది.

ఆరోగ్య భద్రతతోనే ముందడుగు

ఆహారోత్పత్తిని పెంచడం ద్వారా దేశం అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు ఆహారభద్రత చేకూరి తద్వారా ఆరోగ్యభద్రత ఏర్పడుతుంది. అప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుంది. గత కొన్నేళ్లుగా పెరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామికీకరణ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న, సన్న రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం దేశంలో ఆకలి, పోషకాహార లోపం వంటివి తీవ్ర సమస్యలుగా మారాయి. ఈ రెండు అంశాలను ప్రభుత్వమే చూసుకొంటుంది. ఆహారభద్రతలో భాగంగా ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రభుత్వం ఒక మార్గంగా ఎంచుకొంది. వ్యవసాయరంగంలో రైతుల ఆదాయాన్ని పెంచాలంటే... ఉత్పత్తితో పాటు సరైన ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ చేయగలగాలి. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించాలి. అలాగే స్థానికంగా లభించే పంట ఉత్పత్తుల్లో ఉండే పోషక విలువలు, అలాగే విద్య, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, సామాజిక సేవల పట్ల మహిళలకు అవగాహన కల్పించాలి.

గ్రామాల్లో పేదరికాన్ని తగ్గించాలి

జనాభా పెరుగుదల, పర్యావరణ మార్పులు వంటివి గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధిని సంక్లిష్టం చేయడమేగాక ఆదాయ అసమానతలకు

మనదేశంలో రోజుకు 7000 మందికి పైగా పోషకాహార లోపంతో మరణిస్తున్నారని అంచనా.

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ 1.2 బిలియన్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారని అంచనా.



దారితీస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆహారశుద్ధి పరిశ్రమల కోసం చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయడం వల్ల మహిళల జీవనోపాధికి భద్రత ఏర్పడుతుంది. అలాగే ఆహార సాంకేతికత వల్ల అదనపు విలువ కలిగి ఆదాయం పెరుగుతుంది. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. అలాగే పట్టణాలు, గ్రామాల మధ్య అంతరాలు పోయి వలసలు తగ్గుతాయి.

వ్యవసాయంలో మార్పులు

మనదేశ వ్యవసాయరంగంలో వేగవంతమైన ప్రగతి ఉన్నప్పటికీ ఇంకా అనేక ప్రాంతాల్లో వెనుకబడి ఉంది. ఇలాంటి ప్రాంతాల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా వ్యవసాయంలో మంచి విద్యను అందించడానికి భారత ప్రభుత్వం ముందుకొచ్చింది. వ్యవసాయంలో ప్రైవేటు పెట్టుబడుల పాత్ర, రైతులకు రుణ సౌకర్యాలపై అవగాహన, నీటివనరుల వినియోగం, ఉపయోగం, మార్కెట్ సౌకర్యాలు, సమర్థమైన ఆహారశుద్ధి, వరదలు, కరవు నివారణ, వ్యవసాయంలో ఉన్న చట్టాలు, నిబంధనలు, నేల, నీటి పరీక్ష ప్రయోగశాలలు, మద్దతు ధరలు వంటి అంశాలకు వ్యవసాయ విద్యలో ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగాలి

ప్రపంచ జనాభాకు కావాల్సిన ఆహారంలో 60 శాతం అదనంగా ఉత్పత్తి చేయాల్సిన అవసరముంది. అయితే దీనికి ప్రతికూల వాతావరణం, క్షీణిస్తున్న నేల సారం, తగ్గుతున్న నీటివనరులు వంటివి ప్రతిబంధకాలుగా ఉన్నాయి. ఇప్పటికీ ప్రపంచంలో 80 కోట్లమంది ప్రజలు పోషకాహార లోపాలతో, ఊబకాయంతో బాధపడుతున్నారు, ఆహార, వ్యవసాయంలో స్థిరత్వం సాధించడం నేడు ఒక సవాలుగా మారింది. ఇది దీర్ఘకాలిక ప్రక్రియ. అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించుకొని సమస్యలను అధిగమించాల్సిన అవసరముంది. అందుకు విశ్వాసం, రాజకీయ నిబద్ధత, పరిజ్ఞానం, వ్యక్తుల భాగస్వామ్యం కలిగి ఉండాలి. భారతదేశంలో 2030 నాటికి తృణధాన్యాల గిరాకీ 11 శాతం, కూరగా



యల గిరాకీ 37 శాతం, పాలు, పాలపదార్థాలు 52 శాతం, పౌల్ట్రీ ఉత్పత్తుల గిరాకీ 100 శాతం పెరుగుతుందని అంచనా. నీటి వనరుల కొరత వల్ల సాగు విస్తీర్ణం తగ్గి ఆహారధాన్యాల ఉత్పత్తి, ఉత్పాదకత వేగంగా తగ్గుతోంది. నేడు చాలామంది గ్రామాలను వదిలి పట్టణాలకు వలస పోవడం వల్ల వ్యవసాయ కార్మికుల కొరత పెరగడం వంటివి కూడా పంటల సాగుపై ప్రభావం చూపుతున్నాయి. అయితే అందుబాటులో ఉన్న నూతన విధానాలైన సమగ్ర వ్యవసాయం, శ్రీ పద్ధతిలో పంటల సాగుతో ఉత్పాదకతను పెంచవచ్చు.

పెరుగుతున్న ధరలు

ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఆహార పదార్థాల ధరలు వేగంగా పెరగడం. ఆహార ద్రవ్యోల్బణం గత కొన్నేళ్ళలో 18-20 శాతం అధికమైంది. పెరుగుతున్న ధరలతో లక్షలమంది ఆకలితో పస్తులుంటున్నారు. ఆహార పదార్థాల గిరాకీ, సరఫరా మధ్య ఉన్న వ్యత్యాసమే ధరల పెరుగుదలకు కారణమవుతోంది. కొన్ని ప్రాంతాల్లో విపరీతంగా పెరుగుతున్న ఆర్థికవృద్ధి కూడా ఒక కారణమే. ప్రపంచీకరణ వల్ల ఆహార వస్తువుల వాణిజ్యంపై సరైన తనిఖీలు లేకపోవడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది. అలాగే రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించకపోవడం, పండించిన పంటలను నిల్వచేసుకోవడానికి తగిన అవకాశం లేకపోవడం, సరైన రవాణా వసతి లేకపోవడం, సకాలంలో పెట్టుబడి దొరక్కపోవడం. నేల స్థితిగతులు వంటివి కూడా కారణమవుతున్నాయి.

ఆకలి రహిత భారత్

ఆకలి రహిత భారత్ కోసం పలు సంస్కరణలు చేపట్టాల్సి ఉంది. అందులో జీవనచక్రం ఆధారంగా పోషకాహారాన్ని అందించేందుకు అవసరమైన పంపిణీ వ్యవస్థను పునరుద్ధరించాలి. గర్భిణీలు మొదలుకొని వృద్ధుల వరకు వారి బలహీనతలను దృష్టిలో పెట్టుకొని అవసరమైన ఆహారాన్ని అందించాలి. గర్భిణీలు, శిశువులు, పాఠశాలకు వెళ్ళే పిల్లలకు అవసరమైన పోషకాహాన్ని సరఫరా చేయాలి. అలాగే రైతులు సమూహంగా ధాన్యాన్ని నిల్వచేసుకోవాలి. నీటిబ్యాంకుల ఏర్పాటులో పంచాయితీలు, స్థానిక సంస్థలు పాల్గొనేలా ప్రోత్సహించాలి. ఆకలిని నిర్మూలించడమే ఈ కార్యక్రమ అంతిమ ధ్యేయం కావాలి. పాఠశాల విద్యలో పోషకాహారానికి చెందిన పాఠ్యాంశాలను పొందుపరచాలి. అలాగే ఆహారభద్రతా చట్టానికి రూపకల్పన చేయాలి. దీనివల్ల వరదలు, కరవులు సంభవించినప్పుడు సామూహిక ధాన్య నిల్వ కేంద్రాలు ఆదుకుంటాయి.

మారిన ఆహారపు అలవాట్లు

గత రెండు దశాబ్దాల్లో పెరిగిన జనాభా, వాణిజ్య సౌకర్యాలు, ప్రసార మాధ్యమాల ప్రభావంతో ఆహార సంస్కృతిలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. దీనివల్ల విభిన్న ప్రాంతాల్లోని ఆహార అలవాట్లను అనుసరించే అవకాశం ప్రజలకు ఏర్పడింది. ఇందులో సంప్రదాయ ఆహారం, సాంస్కృతిక ఆహారం, పాతకాలపు ఆహారపు అలవాట్లు, దేశీయ ఆహారం, వారసత్వ ఆహారం వంటి వాటిని తినే వెసులుబాటు కలిగింది. ఇదే సమయంలో 50 నుంచి 60 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు గోదాముల్లో నిల్వ ఉన్నా వాటిని కొనే శక్తిలేక దారిద్ర్యరేఖకు దిగువనున్న 28 కోట్ల ప్రజలు ఒక పూట తిండికీ నోచుకోలేకపోతున్నారు.

అనుబంధరంగాల తోడ్పాటు

ఆహారభద్రతను కల్పించడం వల్ల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. పంటలతో పాటు పాడిపశువుల పెంపకం, చేపల పెంపకం వంటివి దేశ భవిష్యత్ ఆహార అవసరాలను తీర్చడంలో ప్రధానపాత్ర పోషిస్తాయి. ప్రపంచ అవసరాలను గుర్తించి అందుకు అవసరమైన ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తే మంచి ఆదాయాన్ని పొందే అవకాశముంది. అందుకోసం సాగులో అవసరమైన సాంకేతిక మార్పులను చేపట్టాలి. వ్యవసాయోత్పత్తులను స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలంటే ఆన్‌లైన్ వ్యాపారాన్ని అందిపుచ్చుకోవాలి. అందుకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో నూతన నమూనాను రూపొందించాలి. దేశంలోని వ్యవసాయ విద్యలో కూడా అనేక సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముంది. లేదంటే ప్రపంచ ఆర్థికవ్యవస్థతో పోటీపడలేక వెనుకబడిపోతాం. సమగ్ర వ్యవసాయం, పోషకాహార సాంకేతికతకు అనుగుణంగా పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. దీనివల్ల పంటల ఉత్పత్తి ఖర్చు తగ్గి నాణ్యత పెరుగుతుంది. అలాగే ఉత్పత్తి, ప్రాసెసింగ్, తయారీ, మార్కెటింగ్‌కు సంబంధించిన కార్యకలాపాల్లో మహిళలు విస్తృతంగా పాల్గొంటారు.

ప్రజలకు ఏడాది పొడవునా ఉపాధి, మెరుగైన ఆదాయం, పోషకాలతోకూడిన ఆహారం, ఆరోగ్యభద్రత కల్పించేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. 2050 నాటికి ప్రపంచ ఆహార గిరాకీ రెండింతలకు చేరుకునే అవకాశముంది. వాతావరణంలో గ్రీన్‌హౌజ్ వాయువుల వృద్ధి కారణంగా ఉష్ణోగ్రత పెరుగుతోంది. శీతోష్ణస్థితిలో మార్పులు ఆహార భద్రతకు పెనుసవాల్‌గా మారనున్నాయి. దీనిని ఎదుర్కొంటూ జనాభాకు అవసరమైన ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసుకోవాల్సిన అవసరముంది. అప్పుడే ఆరోగ్య భారతావని సిద్ధిస్తుంది...

ప్రొ. విజయాఖాదర్,
విశ్రాంత డీన్, గృహవిజ్ఞాన కళాశాల,
హైదరాబాద్

Toll Free No. 1800-102-4707
Supreme®
People who know plastics best
TOTAL PIPING SOLUTION
సుప్రీం పైప్స్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోండి
ANDROID APP ON Google play
Available on the App Store
యూ పివిసి పైపింగ్ సిస్టమ్
MCGM APPROVED
IS 15801:2008
CM/L 7989319
విశిష్ఠ లక్షణాలు
• దుర్వాసన రాదు మరియు ఆరోగ్యకరం
• తుప్పుపట్టవు & రసాయనాలను తట్టుకుంటాయి
స్మూత్ బోర్
• సెల్ఫ్ ఎక్స్‌టింగ్విషింగ్
• ఎక్కువకాలం మన్నే విధంగా తీర్చిదిద్దబడ్డాయి
• తక్కువ ఖర్చు
హెచ్ డి పి ఇ పైపులు
విశిష్ఠ లక్షణాలు
• అధిక వత్తిడిని తట్టుకుంటాయి
• రాపిడిని తట్టుకుంటాయి
• అద్భుతమైన ప్రవాహ లక్షణం & అతికించడం సులభం
• అధిక రసాయనాలు & యు.వి. కిరణాలను తట్టుకొంటాయి
• తక్కువ ఉష్ణోగ్రతలను తట్టుకుంటాయి/నిరోధిస్తాయి
• సులభంగా & వేగంగా బిగించవచ్చు
• ఎక్కువ కాలం మన్నిక
వర్ష స్ప్రింక్లర్
విశిష్ఠ లక్షణాలు
• పోర్టబుల్ తక్కువ బరువు & సులభ నిర్వహణ
• అధిక రసాయనాలు, యు.వి. కిరణాలు & తుప్పును తట్టుకొంటాయి
• ద్రవరూప ఎరువులు, పురుగుమందుల వాడకానికి అనుకూలమైనవి (రసాయనికంగా దృఢత్వం కలిగి ఉన్నాయి)
• సులభంగా & వేగంగా బిగించవచ్చు
• దృఢమైనవి, అనువైనవి జీవిత కాలం మన్నుతాయి
• రవాణా & లేబర్ ఖర్చు తక్కువ
• తక్కువ ఖర్చు
విశిష్ఠ లక్షణాలు
• తుప్పును దీర్ఘకాలం తట్టుకొంటాయి
• తక్కువ బరువు
• త్వరగా & సులభంగా అమర్చుకోవచ్చు
• ఎక్కువ బలమైనవి & దృఢమైనవి
• విషపూరితం కావు
• విద్యుత్తు వాహకం కావు
• నిర్వహణ అవసరంలేదు
• ఎక్కువకాలం మన్నే విధంగా తీర్చిదిద్దబడ్డాయి
బోర్ బావుల కోసం పైపులు
కేసింగ్ పైపులు, యస్.డి.ఆర్. కేసింగ్ పైపులు, ట్యూబ్ బావి కొరకు రిబ్డ్ స్క్రీన్ కేసింగ్ పైపులు, స్క్రీన్ / స్లొటెడ్ పైపులు, సబ్‌మెర్సిబుల్ పంపుల కొరకు కాలమ్ పైపులు, పి.ఇ. కాలమ్ పైపులు
Lifeline® C-PVC Hot and Cold Water System
SILTANK® Overhead Water Tanks and Loft Tanks
AQUAKRAFT Bath Fittings
Amrutam Underground Water Tanks
Nu-Drain™ Underground Drainage and Sewer System
SAFEGARD® Septic Tanks
99510 25222
pvc-pipes@supreme.co.in
www.supreme.co.in

ఎగుమతులకు దీటుగా మిరపసాగు

మనదేశంలో వాణిజ్యసరళిలో సాగుచేస్తున్న వార్షిక ఉద్యానపంటల్లో మిరప ప్రధానమైంది. మిరప ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల్లో భారతదేశం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో మిరప సుమారు 20 లక్షల హెక్టార్లలో సాగవుతూ, 37 లక్షల టన్నులు ఉత్పత్తవుతోంది. ప్రపంచంలో మిరప పండించే దేశాల్లో 66 శాతం ఆసియా ఖండం నుంచి వస్తోంది. ఇందులో 38 శాతం వాటాతో భారత్ ప్రథమస్థానంలో ఉండగా, చైనా 7 శాతంతో ద్వితీయ స్థానంలో, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు 5 శాతంతో తృతీయ స్థానంలో ఉన్నాయి. ఎగుమతుల పరంగా చూస్తే పరిమాణంలో 40 శాతంతో ప్రథమ స్థానంలో, విలువ రూపేణా 16 శాతంతో ద్వితీయ స్థానంలో ఉంది. ప్రధానంగా మిరప భారత్ నుంచి వియత్నాం, థాయిలాండ్, యూఏఈ, శ్రీలంక, జపాన్, మెక్సికో, జర్మనీ, ఇంగ్లాండ్ మొదలైన దేశాలకు ఎగుమతవుతోంది. మిరప ఎగుమతుల్లో ఎక్కువ భాగం ఎండుమిర్చి, కారంపొడి, పచ్చళ్ళు, పచ్చిమిర్చి, ఒలియోరెజిన్ ఉంటున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో అధిక సాగు

దేశంలో మిరప ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమబంగ రాష్ట్రాల్లో సాలీనా 8.25 లక్షల హెక్టార్లలో సాగవుతూ, 23 లక్షల టన్నులు ఉత్పత్తవుతోంది. దేశంలో పండించే మిరపలో 17 శాతం విస్తీర్ణం ఆంధ్రప్రదేశ్‌లో సాగవుతూ 40 శాతం దిగుబడి వస్తోంది. ఎగుమతుల్లో 75 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోంది. ముఖ్యంగా గుంటూరులోని మిర్చి యార్డు ఆసియాలోనే పెద్దది. ప్రపంచ విపణిలో మిరప ధర గుంటూరు మార్కెట్లోనే నిర్ణయిస్తారు. దేశంలో మిరప పండించే అన్ని రాష్ట్రాల్లోని ఉత్పాదకతలో ఆంధ్రప్రదేశ్ హెక్టారుకు 4.56 టన్నులతో ప్రథమ స్థానంలో ఉండగా, తెలంగాణ హెక్టారుకు 3.56 టన్నులతో మూడోస్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో, తెలంగాణలో వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఎక్కువగా సాగుచేస్తున్నారు.

మిరప ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉన్నప్పటికీ... పండించే పంటలో 10-15 శాతం మాత్రమే ఎగుమతి చేస్తూ, 85-90 శాతం నిత్యవసరాలకు వినియోగిస్తున్నారు. మిరపను దిగుమతి చేసుకునే దేశాల్లో ఆహారభద్రత అవగాహన పెరగటం వల్ల భారత్ నుంచి ఎగుమతి చేసే మిరపకు అ అవరోధాలు ఎదురవుతున్నాయి.

> **ప్రపంచ వాణిజ్యంలో మిరప ఎగుమతులు ఆశాజనకంగా ఉండాలంటే దిగుమతి చేసుకునే దేశాల ఆంక్షలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పురుగుమందుల అవశేషాలు లేని, కృత్రిమ రసాయన రంగులు కలపని మిరపను పండించాలి. ఇతర దేశాల కంటే తక్కువ ధరకు ప్రపంచ వాణిజ్య విపణిలో అందించగలిగితే మిరప ఎగుమతులు పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.**

ఎగుమతికి ప్రతికూలాంశాలు

★ నాణ్యతా ప్రమాణాలు తగ్గిపోవడం. ★ ఆహారపు అలవాట్లలో మార్పు చోటుచేసుకోవడంతో పాటు, వినియోగదారుల్లో శుభ్రత, నాణ్యత, ఆరో ప్రమాణాలపై ఆకాంక్ష పెరగడం. ★ మిరపలోని అఫ్లోటాక్సిన్లు, పురుగుమ దుల అవశేషాలు, శుద్ధి చేసే సమయంలో వేసే రసాయన, కృత్రిమ రంగు మిరప ఎగుమతికి అవరోధాలుగా మారాయి. ★ ప్రతి దేశానికి ఎగుమ చేసేటప్పుడు ఆయా దేశాలకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాలు, సర్టి షన్, ధృవీకరణ పొందగలిగినప్పుడే ఇతర దేశాలకు ఎగుమతి చేయడా అవకాశం లభిస్తుంది.

తెలుగు రాష్ట్రాల్లో ఉత్పాదకత ఎక్కువగా ఉన్నప్పటికీ, నాణ్యతా ప్రమాణా పాటించి ఎగుమతికి అవసరమైన మిరపను పండించడంలో రైతుకు పెన వాళ్ళు ఎదురవుతున్నాయి. అధిక దిగుబడి సాధించాలన్న తపనతో రైతు పోటీపడి సాగు ఖర్చులను విపరీతంగా పెంచుకోవడం వల్ల తక్కువ నిక దాయం పొందుతున్నారు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో నియ త్రణలేక విచక్షణారహితంగా వాడటం వల్ల ఖర్చు పెరగటమేగాక పోషక సమతుల్యత దెబ్బతిని మొక్క ఆరోగ్యంగా పెరగక పంట నాణ్య దిగుబడులు తగ్గుతున్నాయి. దీనివల్ల మిరపరైతులు అనేక సమస్యలు ఎ ర్కొంటున్నారు. అవి...

★ మిరపలో నాణ్యమైన విత్తనం లభించకపోవటం. ★ పురుగులు, తె ళ్ళను తట్టుకునే వంగడాలు లేకపోవడం. ★ అనువుగాని నేలల్లో సా చేయడం. ★ విత్తనశుద్ధి పాటించకపోవటం. ★ పంట ర్పిడి చేయకపోవటం. ★ విచక్షణ రహితం ఎరువులు, పురుగుమందులు వాడటం. సేంద్రియ ఎరువులు వాడకపోవడం. అధిక మోతాదులో రసాయన ఎరు వాడకం వల్ల మొక్కకు కావాల్సిన పో కాల సమతుల్యత దెబ్బతినడం. కోత అనంతరం పాటించాల్సిన జాగ్రత్త


UPL
జెబా
పంట యొక్క వ్యక్తిగత రిజర్వాయర్
UPL
ZEBA
నీటి వాడకం 50% కంటే తక్కువ
ఎరువుల వాడకం 20% కంటే తక్కువ
దిగుబడిలో 30% వరకు పెరుగుదల
నాణ్యతలో 75% వరకు పురోగతి
మిమ్మల్ని ఒక అడుగు ముందు ఉంచుతుంది
నీటిని మరియు పోషకాలను సంగ్రహించుకుంటుంది
నీటిని మరియు పోషకాలను అట్టిపెట్టుకుంటుంది
పంటతో దీన్ని పంచుకుంటుంది
శేఖరప్ప,
గ్రామం-అందెపల్లి, జిల్లా-అనంతపురం
రాష్ట్రం-ఆంధ్రప్రదేశ్
"జెబాతో గ్రేడ్-ఎ పుచ్చకాయల దిగుబడి 75% మేర పెరుగుతుంది"
adarsh KISAN CENTRE
1800-102-1199

పాటించకపోవడం. ★ మిరపలో నిర్దేశిత వాతావరణం ఆధారంగా పురుగులు, తెగుళ్ల ఉధృతిని అంచనా వేసే సూచనలు, సలహాలు అందుబాటులో లేకపోవటం. ★ ఈ సాగు సమస్యలు అధిగమించి నాణ్యమైన మిరపను పొంది ఎగుమతి అవకాశాలు పెంపొందించాలంటే మిరపలో సమగ్ర పంటల యాజమాన్యం చేపడితే సాగుఖర్చు తగ్గడంతో పాటు అధిక నికరాదాయం పొందవచ్చు.

సమగ్ర యాజమాన్యం

★ సేంద్రియ ఎరువులను అందించాలి. ఎకరాకు 10 ట. పశువుల ఎరువు వేయాలి. పశువుల ఎరువు లభ్యంకాని పక్షంలో వేపపిండి లేదా గొర్రెల ఎరువు వాడాలి లేదా జనుము, పిల్లిపెసర సాగుచేసి పూతదశకు ముందు నేలలో కలియదున్నాలి. అలానే జీవన ఎరువుల వినియోగం పెంచడం ద్వారా కూడా నేల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు. ★ తప్పనిసరిగా పప్పుజాతి పైర్లతో పంటమార్పిడి చేయాలి. ★ మిరప సాగు చేసేటప్పుడు నేల, నీటివసతి, వాతావరణాన్ని బట్టి అనువైన వంగడాలు ఎంచుకోవాలి. ★ విత్తనశుద్ధి తప్పనిసరిగా పాటించాలి. నారుమడిలో మొక్కలను సేంద్రియ ఎరువులతో ఆరోగ్యంగా పెంచాలి. వీలైనంత వరకు రసం పీల్చు పురుగులు ఆశించని షేడ్‌నెట్‌లలో నారు పెంచితే ఆరోగ్యమైన నారు పొందవచ్చు. ★ నారు నాటేముందు 10 లీటర్ల నీటిని క్లోరోపైరిఫాస్ 25 మి.లీ., కార్బెండాజిమ్ 10 గ్రా. కలిపిన ద్రావణంలో నారువేర్లను 10-15 నిమిషాలు ఉంచి నాటడం ద్వారా తొలిదశలో పైరునాశించు క్రిమికీటకాలు, తెగుళ్ళ బారినుంచి పైరును కాపాడుకోవచ్చు. ★ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతుల్లో పూర్తిగా రసాయన ఎరువులపై మాత్రమే ఆధారపడకుండా సేంద్రియ, రసాయన ఎరువులను సమపాళ్ళలో వాడితే పోషక లోపాలు లేకుండా మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి. ★ సమగ్ర కలుపు నివారణ చర్యల్లో భాగంగా వేసవిలో లోతుదుక్కులు చేయడం, విత్తేముందు, నాటేముందు కలుపు లేకుండా చూసుకోవడం, పైరులో 2, 3 సార్లు అంతరకృషి చేయడం ద్వారా కలుపు నివారించుకోవచ్చు. ★ బిందు, తుంపర్ల పద్ధతిలో ఒడిదుడుకులు లేకుండా పైరుకు నీరు అందించవచ్చు. సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటిస్తే పురుగు మందుల వినియోగం తగ్గించుకోవడమేగాక తద్వారా అవశేషాలు లేని ఉత్పత్తిని పొందవచ్చు. ★ పురుగుమందులు పిచికారి చేశాక ఆయా పురుగుమందుకు నిర్దేశించిన వేచి ఉండే కాలాన్ని అనుసరించాలి. ఆ తర్వాత కాయల్ని కోయాలి. ఎబామెక్టిన్ పిచికారి చేస్తే 2 రోజులు, కార్బెండాజిమ్‌కు 15 రోజులు, ఫిప్రోనిల్‌కు 17 రోజులు, ఫ్లూబెండమైడ్‌కు 10 రోజులు, ఇమిడాక్లోప్రిడ్‌కు 5 రోజులు, ఇండాక్సికార్బ్‌కు 4 రోజులు, మాంకోజెబ్‌కు 5 రోజులు వేచి ఉండే సమయంగా పాటించాలి. అంటే ఈ మందులు చల్లాక అన్నిరోజుల తర్వాతే కాయలు కోయాలి.

నిషేధించిన పురుగుమందులు వాడకపోవడం, మార్చి మార్చి పురుగుమందులు పిచికారి చేయడం వల్ల వాటి అవశేషాలు లేని లేదా నిర్ణీత పరిధిలోగా ఉండేలా మిరప ఉత్పత్తి పొందవచ్చు.

అవశేషాల పరిమితులు

మిరపలో కోడెక్స్ కమిషన్ నిర్ధారించిన కొన్ని సస్యరక్షణ మందుల అవశే షాలు, గరిష్ఠ పరిమితులు ఇలా ఉన్నాయి. కిలో మిరపలో ఎబామెక్టిన్ 0. మి.గ్రా., ఎసిటామిప్రిడ్ 2 మి.గ్రా., అజాక్సీస్ట్రోబిన్ 30 మి.గ్రా., కార్బెండ జిమ్ 20 మి.గ్రా., క్లోరిపైరిఫాస్ 20 మి.గ్రా., డినోకాప్ 2 మి.గ్రా., డైమిథ కార్బొమేట్ 10 మి.గ్రా., ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.2 మి.గ్రా., ఫ్లూబెండమైడ్ 7 మి.గ్రా., స్పైనోశాడ్ అయితే 3 మి.గ్రా. గరిష్ఠ పరిమితిగా నిర్ణయించారు

కోత సమయంలో జాగ్రత్తలు: సరైన దశకు వచ్చిన కాయలను కోసి, టార్పా లిన్ షీట్‌పై ఎండబెట్టి, తాలు కాయలను ఏరివేసి, గ్రేడింగ్ చేయాలి.

★ కోసేటప్పుడు, ఎండబెట్టే సమయంలో, నిల్వ చేసినప్పుడు తగిన జాగ్రత్తల తీసుకోవడం వల్ల అఫ్లోటాక్సిన్లు సోకని మిరపను పొందవచ్చు. ముఖ్యంగా మిరప ఎండబెట్టే సమయంలో మంచిరంగు రావడానికి, త్వరగా ఎండటాని ఎటువంటి రసాయనాలు వాడరాదు. ★ మిరప కాయలను ఎండబెట్టడాని అవకాశం ఉన్నచోట ఆధునిక డ్రయ్యర్లను వినియోగించుకోవాలి. దానివల్ల మి పకాయలు అకాల వర్షాలకు గురికాకుండా, దుమ్ము, ధూళి చేరకుండా, రంగ నాణ్యత కోల్పోకుండా తక్కువ సమయంలో శాస్త్రీయంగా ఆరబెట్టవచ్చు.

కృత్రిమ రంగులు

మిరపలో ఆకర్షణీయమైన రంగుకోసం వాడే సుడాన్ అనే కృత్రిమ రసా యనం మిరప ఎగుమతులకు అవరోధం. అలానే మిరప కాయలను గో సంచుల్లో నింపేటప్పుడు దానిమీద రాయడానికి వేసే రంగు పదార్థం కూడ కొద్దికాలం తర్వాత మిరప కాయలోకి ఇంకుతుంది. దీనిలోని రిడోమిల్ అనే రసాయనం కూడా ఎగుమతులకు అవరోధం. దీనివల్ల కాన్సర్ వచ్చే అ కాశం ఉంటుంది. కావున మిరప బస్తాలపై (టిక్కీలపై) రాసేటప్పుడు సుర తమైన కార్మోసెన్ ఎరిత్రోసిన్, ఇండిగీ కారమిన్, బ్రిలియంటో బ్లు మొదల రంగులతో మిరప టిక్కీలపై రాసుకోవాలి...

డా. సి. శారద, ప్రధాన శాస్త్రవేత్త,
ఉద్యాన పరిశోధన స్థానం,
లాంఫాం, గుంటూరు.

సేద్యంలో నిరంతర విప్లవం రావాలి!

1969లో 'అన్నదాత' మాసపత్రిక ప్రారంభించే సమయానికి నేను వ్యవసాయ కళాశాలలో విద్యార్థిగా ఉన్నాను. 1965-66, 1966-67 వ్యవసాయ సంవత్సరాలు రెండూ వర్షాభావం వల్ల దేశానికి 'కరవు'నే మిగిల్చాయి. పి.ఎల్-480 పథకం కింద దేశంలోకి భారీగా గోధుమలు దిగుమతి అయ్యేవి. లాల్‌బహదూర్ శాస్త్రి 'జై జవాన్ - జై కిసాన్' నినాదం ఇచ్చి, ఆహారకొరతను ఎదుర్కోవటానికి ప్రతి శనివారం సాయంత్రం దేశ ప్రజల్ని ఉపవాసం ఉండాల్సిందిగా కోరారు.

అమెరికాకు చెందిన 'పాడక్ సోదరులు' రాసిన ఒక పుస్తకంలో 1975 కల్లా భారతదేశంలో క్షామం ఏర్పడుతుందనీ, ఆ దేశానికి విదేశాల సాయం వృథా ప్రయాసగానే మిగులుతుందనీ జోస్యం చెప్పారు. 1962లో చైనాతో జరిగిన యుద్ధంలో ఎదురైన పరాజయం దేశ ప్రజలను ఎంతగా కుంగదీసిందో, ఆ తర్వాత ఏర్పడిన ఆహార కొరత కూడా దేశ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసింది. రైతుల నుంచి బలవంతంగా 'లెవీ' పేరిట ఆహారధాన్యాల సేకరణ, ఒక జిల్లాలో కూడా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ధాన్యం తీసుకు వెళ్లరాదనే ఆంక్షలు, రేషన్ షాపుల ముందు బారులుతీరిన ప్రజలు, ఆహార పదార్థాల లూటీలు జరగడం తీవ్రమైన 'ఆహార కొరత'కు నిదర్శనాలు. 'పాడక్ సోదరుల' జోస్యాన్ని అబద్ధంగా నిరూపించాలని వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆవేశంగా తీర్మానించటం నాకు బాగా గుర్తు. మొత్తం దేశ ప్రజలంతా ఆహార కొరతను ఎదుర్కోవాలనే కృతనిశ్చయంతో ఉండేవాళ్ళు. బహుశా అదే ప్రేరణతో 'అన్నదాత' కూడా ఆవిర్భవించి ఉండవచ్చు.

గడ్డు కాలం

1971లో జరిగిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 54 కోట్ల 82 లక్షలు. 1970-71లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 108.4 మిలియన్ టన్నులుగా నమోదైంది. 1971లో 2.05 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను దేశం దిగుమతి చేసుకుంది. 1966లో దిగుమతి చేసుకున్న 10.36 మిలియన్ టన్నులతో పోలిస్తే దిగుమతులు గణనీయంగా తగ్గాయి. 1971లో దేశ ప్రజలకు తలసరి ఆహారధాన్యాల లభ్యత సాలీనా 171 కిలోలుగా ఉంది. ఇది 1951లో ఉన్న 144 కిలోలుగా ఉండేది. 1965-67 మధ్య ఏర్పడిన తీవ్ర వర్షాభావం నుంచి దేశం కోలుకుంది. అంతర్జాతీయ గోధుమ, వరి పరిశోధనా సంస్థల నుంచి పొట్టి వంగడాలు వెలువడ్డాయి. అంతర్జాతీయ గోధుమ, వరి పరిశోధనా సంస్థల నుంచి పొట్టి వంగడాలు వెలువడ్డాయి. ఆ వంగడాల ఉత్పాదకశక్తిలో స్థానిక పరిస్థితులకు అనువైన వంగడాల రూపకల్పనకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషిచేశారు. జయ, పద్మ, ఐ.ఆర్-8, మసూరీ వంటి వరి రకాలు, కళ్యాణి, సోనా, సోనాలిక

వంటి గోధుమ రకాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. ముఖ్యమైన వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధరను ప్రకటించడం, వాటిని సేకరించడానికి భారత ఆహార సంస్థను(ఎఫ్.సి.ఐ) ఏర్పాటు చేయడం రైతులకు ఉత్సాహాన్ని కలిగించాయి. నాలుగింట మూడొంతుల సాగు విస్తీర్ణంలో ఆహార ధాన్యాలను పండిస్తున్నా, ఇంకా ఆహార కొరత ఎదుర్కోవాల్సి రావటం, దిగుమతులపై ఆధారపడటం అవమానకరంగా ఉండేది. అప్పటివరకు సాగునీటి కోసం భారీ ప్రాజెక్టుల నిర్మాణం, కాల్వలపై ఆధారపడ్డ రైతులు భూగర్భజలాల వినియోగంపై దృష్టి పెట్టారు. రసాయన ఎరువుల వాడకం ప్రాచుర్యంలోకి వచ్చింది. కొత్త వంగడాల విత్తనాలను కొని వాడటం, సస్యరక్షణ చర్యలు చేపట్టడం, ట్రాక్టర్ల వినియోగం మొదలు కావడంతో దిగుబడులు క్రమంగా పెరగటం ప్రారంభమైంది. నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటానికి వ్యవసాయాధికారులు, రేడియో, పత్రికలు క్రియాశీలకంగా వ్యవహరించాయి.

హరితవిప్లవం

1951 నుంచి 1971 వరకు వ్యవసాయోత్పత్తులు పెరగటానికి ప్రధాన కారణం కొత్తగా భూమిని సాగులోకి తేవడమే. పలురకాల వ్యవసాయ, భూసంస్కరణలను అమలు పరచడం, జనాభా పెరుగుదల వేగం పుంజుకోవడం వల్ల అనేక అటవీ, బంజరు భూములు సాగులోకి వచ్చాయి. 1951 నుంచి 1971 వరకు దాదాపు రెండుకోట్ల హెక్టార్ల భూమి అదనంగా సాగులోకి వచ్చింది. కాని ఇంకా కొత్తగా సాగులోకి తేవటానికి కొద్దిభూమి మాత్రమే మిగిలింది. ఈ పరిస్థితుల్లో ఒక హెక్టారుకు దిగుబడులను పెంచడం ద్వారానే వ్యవసాయోత్పత్తుల వృద్ధి సాధ్యమవుతుంది. అధిక దిగుబడి సామర్థ్యం గల వంగడాలను ఉపయోగించడం, సేంద్రియ ఎరువులతో పాటు రసాయన ఎరువుల్ని వాడటం, నీటివసతిని కల్పించడం, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం, అవసరమైన యంత్రాల వినియోగం ద్వారా సకాలంలో సేద్యపు పనుల్ని పూర్తి చేయడం వంటి అనేక అంశాల ద్వారానే దిగుబడుల్లో వృద్ధి సాధ్యపడుతుంది. ముందుగా గోధుమ ఉత్పత్తి, ఉత్పాదకత వేగంగా పెరిగాయి. 1966-67 నుంచి 1980-81 వరకు గోధుమ ఉత్పత్తి విలువ సాలీనా 6.4 శాతం చొప్పున పెరిగింది. అంటే 14 ఏళ్ల వ్యవధిలో ఉత్పత్తి రెట్టింపు కన్నా ఎక్కువైంది. వరి ధాన్యం ఉత్పత్తి 1981-82 నుంచి 1990-91 వరకు వేగం పుంజుకొని, సాలీనా 4.1 శాతం చొప్పున పెరిగింది. ముతక ధాన్యాల దిగుబడులు పెరుగుతున్నా, వాటి సాగు విస్తీర్ణం తగ్గటం వల్ల ఉత్పత్తి వృద్ధిరేటు మందగించింది. అపరాల దిగుబడుల్లో వృద్ధి తక్కువగా ఉండటం వల్ల ఉత్పత్తి సాధారణ స్థాయిలోనే పెరిగింది. 1980వ దశకంలో ప్రభుత్వం నూనెగింజల ఉత్పత్తిపై దృష్టిపెట్టడం వల్ల సాలీనా 5. శాతం వృద్ధిరేటును నమోదుచేసి దాదాపు స్వయం సమృద్ధిని సాధించింది. అయితే తర్వాత వంట నూనెల దిగుమతులకు తలుపులు బార్లా తెరవటం వల్ల నూనెగింజల ఉత్పత్తి మందగించింది. మొత్తానికి ఆహారధాన్యాల దిగుమతి నిలిచిపోయి, ఎంతో కొంత ఎగుమతి చేసే స్థాయికి దేశం చేరుకుంది. 1965లో నెలకొన్న నిరాశాపూరిత వాతావరణం 1990 కల్లా మారిపోం స్వయం సమృద్ధిని సాధించగలగటం గర్వించదగ్గ విజయం. దీనినే హరిత విప్లవంగా చాలామంది స్వదేశీ, విదేశీ విశ్లేషకులు కీర్తించారు. 1950-51లో 5 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తికాగా 2017-18 కాలంలో అ 276 మిలియన్ టన్నులకు పెరగటం విశేషం. 67 ఏళ్ల కాలంల ఆహారధాన్యాల ఉత్పత్తి 252 రెట్లు పెరిగింది. ఇదే సమయంలో దేశ జనాభ 3.71 రెట్లు పెరిగింది. ఇది తలసరి ఆహార లభ్యత పెరగటానికి, కొం ఎగుమతి చేయటానికి దోహదపడింది.

శ్వేత విప్లవం

ఆహారధాన్యాలతో పాటు పోషక విలువలను సమకూర్చటానికి పాల వి యోగం కూడా అవసరం. పశువుల సంఖ్య విషయంలో భారతదేశం మొద నుంచి అగ్రస్థానంలో ఉంది. కాని పాల దిగుబడి, ఉత్పత్తి 1950-51లో కేవ 17 మిలియన్ టన్నులు మాత్రమే. పాల ఉత్పత్తిని పెంచడానికి గేదె ఆవుల్లో జాతుల్ని వృద్ధి పరచడానికి 'క్రాస్ బ్రీడింగ్'ని పెద్దఎత్తున ప్రభుత్ ప్రోత్సహించింది. పాల సేకరణ, రవాణా, శీతలీకరణ, నిల్వ, శుద్ధి, వినియో దారులకు పంపకం వంటి కార్యక్రమాలను భారీఎత్తున చేపట్టింది. పశువు సంక్రమించే రోగాలను టీకాల ద్వారా అరికట్టడం, చికిత్స ద్వారా నయ చేయడం, పశుగ్రాసం, దాణాల ఉత్పత్తి, లభ్యతను పెంచడం, బీమా స పాయాలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాల ద్వారా పాలఉత్పత్తిని పెం డానికి కృషిచేసింది. 1980-81 కాలంలో పాలఉత్పత్తి 31.6 మిలియన్ టన లకు పెరిగింది. 1980 నుంచి 1990 మధ్య పాల ఉత్పత్తి అతివేగంగా పె 53.9 మిలియన్ టన్నులకు చేరింది. ఒక దశాబ్ద కాలంలో 71 శాతం ఉత్ప పెరగటంతో భారతదేశం 'శ్వేత విప్లవం' సాధించిందని ప్రశంసలు దక్కాం 2016-17లో 165.4 మిలియన్ టన్నుల పాల ఉత్పత్తి జరిగినట్లు అంచ 67 సంవత్సరాల కాలంలో దాదాపు పదిరెట్లు పాల ఉత్పత్తి పెరగటం ప్ర సనీయం. ప్రపంచంలో అత్యంత ఎక్కువగా పాలను ఉత్పత్తి చేసే దేశం భారతదేశం ఖ్యాతి గడించింది. కానీ సగటు పాల దిగుబడిలో భారత్ వె కబడే ఉంది. పాలతోపాటు వెన్న, నెయ్యి, పనీర్, పెరుగు, మజ్జిగ వం అనేక ఉత్పత్తులు వినియోగదారుల గిరాకీకి అనుగుణంగా లభిస్తున్నాయి

నీలి విప్లవం

చేపలు అనేక పోషక విలువలు కలిగిన ఆహారం. 1950-51లో దేశం చేపల ఉత్పత్తి కేవలం 0.752 మిలియన్ టన్నులే. అందులో మూడొంత సముద్రంలో పెరిగే చేపలను పట్టడం ద్వారా లభించేవి. 2000 సంవత్స వరకు సముద్రం నుంచి లభించే చేపలు 50 శాతం కన్నా ఎక్కువగా ఉండే ఆ తర్వాత చేపలసాగు వాణిజ్య స్థాయిలో మొదలైంది. ఇప్పుడు సమ ఉత్పత్తుల కన్నా అంతర్గత నీటి వనరుల్లోనే ఎక్కువ చేపలు ఉత్పత్త న్నాయి. చేపలు పట్టిందానికన్నా చేపల చెరువుల సాగు ద్వారా ఎక

నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రత్యేక ధర
ఫారం ఫాండ్ రూ.96*/- Sq/m

రైతులకు శుభవార్త

వ్యవసాయ మరియు ఉద్యానవన పంటల కొరకు అత్యవసర పరిస్థితులలో నీరు అందించుటకు నిర్మించే ఫారం పాండ్స్ (నీటి కుంటలు) నందు నాణ్యతగల 300/500 మైక్రాన్ మందము గల HDPE Geo-Membrane పరచడం వల్ల నీరు భూమిలోనికి ఇంకకుండా ఉంటుంది.

మా వద్ద రైతులకు సంబంధించిన అన్ని రకముల

హెచ్.డి.పి.ఇ. జియో-మెంబ్రేన్ & టార్పాలిన్స్, మల్చింగ్ ఫిల్మ్స్, షేడ్ నెట్స్, వెర్మి బెడ్స్, అజోల్లా బెడ్స్ మొదలగునవి లభించును.

సంప్రదించుట కొరకు ఫోన్: 7702002461, టోల్‌ఫ్రీ: 1800 425 666 999

త్పత్తి లభిస్తోంది. చేపజాతుల అభివృద్ధి, చెరువుల్లో వివిధరకాల చేపలను ిపి, మేతను, నీటిని సమర్థంగా వినియోగించడం ద్వారా అధికోత్పత్తిని ాధించడం, వాటిని నిల్వ చేయడం, రవాణా చేయడం, వినియోగదారులకు ందేలా మార్కెట్లను అభివృద్ధి పరచటం వంటి అనేక చర్యల ద్వారా చేపల త్పత్తి బాగా పెరిగింది. 2015-16లో అన్ని పద్ధతుల ద్వారా 10.8 మిలియన్ న్నుల చేపల ఉత్పత్తి జరిగినట్లు అంచనా. 65 ఏళ్ల కాలంలో 14 రెట్లు పల ఉత్పత్తి పెరగటం, తలసరి లభ్యత నాలుగు రెట్లు పెరగటంతో శంలో 'నీలి' విప్లవం సాకారమైనట్లు పరిశీలకులు గుర్తిస్తున్నారు. భారత శం చేపల ఉత్పత్తిలో చైనా తర్వాతి స్థానంలో నిలిచింది.

ప్లవానికి అనేక రంగులు

విప్లవమంటేనే సమూలమైన మార్పులు. వ్యవసాయరంగంలో మార్పులు ప్లవం'గా ఎందుకు వర్ణించారంటే ఎంతోకాలం స్తబ్దుగా, కొద్దిపాటి పెరుగుద తో, ఆటుపోట్లతో సాగుతున్న పయనం ఒక్కసారిగా వేగం పుంజుకుంటే ్చర్యం కలుగక మానదు. అభివృద్ధి వీటికే పరిమితం కాలేదు. 1980 దశకంలో ానెగింజల ఉత్పత్తిలో వేగమైన వృద్ధిని సాధించినప్పుడు 'బ్రౌన్ రెవల్యూషన్' న్నారు. కోడిగుడ్ల ఉత్పత్తిలో చైనా, అమెరికా తర్వాత భారత్ ప్రపంచ దేశాల్లో ాడో స్థానాన్ని ఆక్రమిస్తుంది. అలానే కోడిమాంసం వినియోగం వేగంగా రుగుతోంది. గత ఐదేళ్ళలోనే తలసరి వినియోగం సాలీనా 400 గ్రా. నుంచి డున్నర కిలోలకు పెరిగింది. గుడ్లకు, కోడి మాంసానికి గిరాకీ సరఫరాతో టీ పడుతుంది. మొక్కజొన్నలకు, సోయాచిక్కుడు పిండికి కూడా వాటివల్ల ాకీ పెరగటంతో ఆ పంటల ఉత్పత్తి కూడా వేగంగా పెరిగింది. ఆలుగడ్డల త్పత్తిలో కూడా భారతదేశం ప్రపంచంలో మూడో స్థానానికి చేరుకుంది. 1960 ుంచి 2017 వరకు ఆలుగడ్డల ఉత్పత్తి దేశంలో 18 రెట్లు పెరిగింది. పండ్లు, రగాయల ఉత్పత్తి కూడా ఆహారధాన్యాల ఉత్పత్తి కన్నా వేగంగా ెరుగుతోంది. వాటి ఉత్పత్తి 300 మిలియన్ టన్నులు దాటింది. ఇలా వ్యవసాయరంగ ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. 135 కోట్ల జనాభా పెరుగుతున్న అవసరాలకు దీటుగా ఉత్పత్తుల్ని సరఫరా చేయాలంటే 'నిరంతర విప్లవం' కావాలి.

పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం

వ్యవసాయ, పశు, జల ఉత్పత్తుల్లో వృద్ధిని సాధించటానికి వాడే ఉత్పాదకాలు, వాటి ధరలు మరింత వేగంగా పెరుగుతున్నాయి. ఇప్పుడు రైతులు ప్రతి సంవత్సరం రూ. రెండు లక్షల యాభైవేల కోట్ల రూపాయల విలువ గల విత్తనాలను వాడుతున్నారు. అలాగే వాడే ఎరువుల ఖరీదు దాదాపు రూ. రెండు లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. కలుపు మందులు, పురుగు మందులు, శిలీంద్ర నాశకాల విలువ కూడా దేశంలో రూ. 50 వేల కోట్ల రూపాయలను దాటింది. ఈ ఉత్పాదకాల విలువలో సాలీనా రెండెంకెల

వృద్ధిరేటు నమోదవుతోంది. దేశంలో వ్యవసాయ యంత్రసామగ్రి, ట్రాక్టర్ల మార్కెట్ కూడా సాలీనా 11.5 శాతం చొప్పున పెరుగుతోంది. దేశ జనాభాలో సగం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వారి శ్రమ విలువను లెక్కిస్తే ఎన్నో లక్షల కోట్లుంటుంది. వీటన్నిటి ఖర్చు పోనూ మిగులుతున్న విలువ స్వల్పమే. ఇప్పటికీ 65 శాతం ప్రజలు వ్యవసాయంపైనా, గ్రామీణ చేతివృత్తులు, చిన్న పరిశ్రమలపైనా ఆధారపడి తక్కువ ఆదాయాలతో జీవిస్తున్నారు. జీవన ప్రమాణాలు, మౌలిక వసతులు, సౌకర్యాల విషయంలో నగరాలు, పల్లెల మధ్య అంతరాలు పెరుగుతూనే ఉన్నాయి. 1960-2017ల మధ్య వ్యవసాయరంగంలో నికరాదాయం వాస్తవంగా (ద్రవ్యోల్బణ ప్రభావం తీసివేయగా) కేవలం నాలుగురెట్లు మాత్రమే పెరిగింది. ఇదే సమయంలో పారిశ్రామిక నికరాదాయం 75 రెట్లు పెరిగింది. మరో అధ్యయనం ప్రకారం 2004లో ఒక వ్యవసాయరంగ శ్రామికుడి ఉత్పాదకత రూ. 11,964గా ఉండగా, పారిశ్రామికరంగ కార్మికుడి ఉత్పాదకత రూ. 51,364గానూ, సేవారంగ శ్రామికుడి ఉత్పాదకత రూ. 66,323గా అంచనా. కాలక్రమేణా వ్యవసాయరంగ శ్రామికుల ఆదాయం, ఇతరరంగాల కార్మికుల ఆదాయాల మధ్య వ్యత్యాసం పెరుగుతూనే ఉంది.

పారిశ్రామికరంగంలో వివిధ స్థాయిల్లో ఉండే గుత్తాధిపత్యం కారణంగా సాంకేతిక ప్రగతి ఫలాలను కొంతవరకు వారే పొందుతారు. ధరలను నిర్ణయించే అధికారం వారికి చాలా వరకు లభిస్తుంది. కాని వ్యవసాయ దారులకు ధరలను నిర్ణయించే అవకాశం ఉండదు. మార్కెట్లోని గిరాకీ, సరఫరాలు నిర్ణయించే ధరలకు వారు తమ ఉత్పత్తిని అమ్ముకోక తప్పదు. ఇది కేవలం భారతదేశ వ్యవసాయరంగ సమస్యే కాదు. ప్రపంచ దేశాలన్నింటా జరిగే ప్రక్రియే. ఒక హెక్టారు దిగుబడులు పెరుగుతున్నా, ఒక పశువు ఉత్పత్తి పెరుగుతున్నా వాటిని నిర్వహించే వ్యవసాయదారుల ఆదాయాలు తగ్గుతున్నాయే తప్ప పెరగటం లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయదారులు తమ ఆదాయాలను కాపాడుకోవటానికి తాము సాగుచేసే భూమిని, పోషించే పశువుల సంఖ్యను పెంచుకుంటూ పోతున్నారు. అనే[illegible] మంది రైతులు వ్యవసాయరంగాన్ని వదలిపోతున్నందువల్ల మిగిలిన రైతుల[illegible] అలా చేయగలుగుతున్నారు. కాని భారత్‌లో వ్యవసాయంపై ఆధారపడే వా[illegible] సంఖ్య పెరుగుతోంది. ఫలితంగా భూకమతపు విస్తీర్ణం తగ్గుతుంది. ఈ[illegible] పరిస్థితుల్లో ఒక హెక్టారు నుంచి లభించే నికరాదాయం తగ్గటంతో వా[illegible] ఆర్థికస్థితి దిగజారుతోంది. వ్యవసాయోత్పత్తిలో విప్లవాత్మక మార్పులెన్ని వచ్చినా రైతుల ఆదాయాలు సాపేక్షికంగా తగ్గిపోతున్నాయి. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న రుణగ్రస్తతకూ, రైతు ఆత్మహత్యలకూ ఈ ప్రక్రియ కారణమవుతోంది.

సాంకేతిక మార్పులు

గత 70 సంవత్సరాల్లో భారత వ్యవసాయరంగంలో ఎన్నో సాంకేతి[illegible] మార్పులు వచ్చాయి. దేశవాళీ విత్తనాల స్థానంలో అధిక దిగుబడిని[illegible] వంగడాలు వచ్చాయి. పశువుల ఎరువు, వర్మీకంపోస్టు వంటి సేంద్రి[illegible] ఎరువులతోపాటు రసాయన ఎరువులను, సూక్ష్మపోషకాలను, హార్మోన్ల[illegible] వాడుతున్నారు. సస్యరక్షణ కోసం కలుపు మందులు, పురుగు మందు[illegible] శిలీంధ్ర నాశకాలను వాడుతున్నారు. స్ప్రింక్లర్లు, డ్రిప్ వంటి పరికరాలను వా[illegible] నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుతున్నారు. సంకరజాతి విత్తనాలను అ[illegible] పంటల్లో వాడి, సంకర శక్తిని అధిక దిగుబడి రూపంలో గ్రహిస్తున్నారు. నా[illegible] పరిజ్ఞానం వాడుకలోకి రాబోతోంది. పరిశోధనా ఫలితాలు అనేక సరికొ[illegible] ఆవిష్కరణలకు దారితీయవచ్చు.

పర్యావరణ సమస్యలు

వ్యవసాయ ప్రగతి వల్ల అనేక సమస్యలు కూడా ఏర్పడుతున్నాయి. [illegible] వనరుల వినియోగం పెరిగేకొద్దీ, వాటి కొరత తీవ్రమౌతుంది. రసాయ[illegible] ఎరువులను కొందరు రైతులు విచ్చలవిడిగా వాడటం వల్ల కొన్ని భూము[illegible] క్షారగుణాలు, మరికొన్నిటిలో ఆమ్ల గుణాలు తీవ్రమౌతున్నాయి. సేంద్రి[illegible] పదార్థం తగ్గటం వల్ల దీర్ఘకాల ఉత్పాదకత ప్రశ్నార్థకంగా మారి[illegible] లాభాపేక్షతో శాస్త్రీయమైన పంటల మార్పిడిని పాటించకపోవడం వల్ల కొ[illegible] పోషకాల లోపం తీవ్రమౌతుంది. భూసార, నీటి వనరుల పరిరక్ష[illegible] అలసత్వం వల్ల కొన్ని భూములు నిస్సారంగా మారి, పంటల సాగుకి ప[illegible] రావటం లేదు. ఈ సమస్యలతో పాటు వాతావరణం వేడెక్కటం, వర్షాలు [illegible] తప్పటం వల్ల కొన్ని ప్రాంతాల్లో సుస్థిర వ్యవసాయానికి సవ[illegible] ఎదురవుతున్నాయి. అనేక స్వచ్ఛంద సంస్థలు ఈ పరిస్థితుల తీవ్ర[illegible] నివారణ మార్గంగా సేంద్రియ వ్యవసాయాన్ని, ప్రకృతి వ్యవసాయ ప్రయో[illegible] రసాయన ఎరువులు, పురుగుమందుల్ని వాడకుండా కేవలం సేంద్రి[illegible] పదార్థాల వినియోగం ద్వారా నాణ్యమైన, రుచికరమైన ఉత్పతుల్ని తయా[illegible] చేయవచ్చని వాదిస్తున్నారు. ఇది తప్పు.

అన్ని సమస్యలకూ శాస్త్రీయ వ్యవసాయమే పరిష్కారం చూపగల[illegible] సమగ్ర పోషకాల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ వంటి వ్యూహ[illegible] శిరోధార్యం. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి శాస్త్రీయ[illegible] సాంకేతిక పరిజ్ఞాన వినియోగమే ఏకైక మార్గం. సాంకేతిక పరి[illegible] వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను కూడా భవిష్యత్ శాస్త్ర, సాం[illegible] ఆవిష్కరణలే నివారించగలవు. వేడెక్కుతున్న పర్యావరణ వైపరీత్యా[illegible] కూడా అవి సమర్థంగా ఎదుర్కోగలవు...



డా. కిలారు పూర్ణచంద్రరావు,
విశ్రాంత వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్త,
హైదరాబాద్

www.tvsxl.com tvsxl
TVS
సమర్పిస్తున్నాము
ఐ-టచ్ స్టార్ట్
భారతదేశంలో మొట్టమొదటిసారి^
మిస్డ్ కాల్ :1800 3157 100
అత్యధిక పొదుపు ఐ-టచ్ స్టార్ట్ తో
ఇప్పుడు TVS XL100 రేంజ్ ₹30,659 నుండి ప్రారంభం#
ఈజీ మరియు తక్షణం స్టార్ట్
30% తక్కువ బ్యాటరీ వినియోగం*
తక్కువ మెయింటెనెన్స్
మొబైల్ ఛార్జింగ్
TVS XL100
HEAVY DUTY
i-TOUCH start
ఇక నా సమయం ఆరంభం
* Based on internal test conditions. ^i-Touchstart with ISG technology is introduced for the first time in India. # Ex-showroom price of Comfort variant. The price mentioned is as on 10.10.2018. T&C apply.

సాగు సమస్యలకు సహకార వ్యవసాయమే శరణ్యం!

భారతదేశంలో వ్యవసాయం సంప్రదాయికంగా, దీర్ఘకాలికంగా గట్టి పునాది కలిగి ఉంది. ఈ రంగం ఎక్కువ మొత్తంలో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ కోట్లాది ప్రజలకు ఆహారాన్ని, పరిశ్రమలకు ముడిసరుకులను అందిస్తోంది. వ్యవసాయరంగంపై దాదాపు 60 శాతానికి పైగా దేశజనాభా ఆధారపడి జీవనోపాధి పొందుతున్న అతిపెద్ద ప్రైవేటురంగం.

భారతదేశం ఎన్నో సహజ వనరులు, రకరకాల భూములు, నీటివసతి, ఏడాది పొడవునా పలుపంటలు సాగు చేయటానికి అనువైన వాతావరణం కలిగి ఉంది. సాంకేతిక అభివృద్ధి, అనుకూల ప్రభుత్వ విధానాలు, రైతుల నిరంతర శ్రమ సమన్వయంతో దేశంలో ఆహార సమృద్ధి సాధ్యమైంది. కానీ రానురాను వ్యవసాయరంగ అభివృద్ధి తగ్గుతూ పలు సమస్యలతో సతమతమవుతోంది. చాలా పంటల ఉత్పాదకత నిలకడగా ఉంది. దాదాపు 60 శాతం ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయరంగం దేశ స్థూలదేశీయోత్పత్తిలో 18 శాతంగానే ఉండటమనేది ఈ రంగంపై ఆధారపడ్డ ప్రజల తగ్గుతున్న తలసరి ఆదాయాన్ని తెలుపుతోంది. రైతులు ప్రత్యేకంగా చిన్న, సన్నకారు రైతులు తమ జీవనోపాధికి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందుకే ఇప్పుడు అభివృద్ధి అనేది ఉత్పత్తి ఆధారంగానే కాకుండా రైతు నికరాదాయంపై ఉండాలన్న ఆలోచన చేయాలి. అన్నిరంగాల్లో దేశ పటిష్టతకు వ్యవసాయరంగ వృద్ధి, గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధి ముఖ్యమైంది.

ప్రభుత్వాల వైఫల్యం

ప్రభుత్వ విధానాలు, పథకాలు, సేవలు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుప రచటంలో సఫలం కాలేకపోయాయి. ఈ మధ్య వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాల బ్యాంకుల్లో రైతులకున్న అప్పులను మాఫీ చేయడం, పెట్టుబడి సహాయం అందించడం, పంటల ఉత్పత్తి ధరలు కొంతమేర పెంచటం వల్ల సాగులోని మూల సమస్యలను తీర్చలేకపోతున్నాయి. రైతుల ఆదాయం పెంచటంలో దోహదపడలేకపోతున్నాయి. ఎందుకంటే పైవన్నీ తాత్కాలిక ఉపశమనాలే కాని సాగులోని సమస్యలకు శాశ్వత పరిష్కారాల వైపు వేస్తున్న అడుగులు కావు.

దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరం

సాగు సమస్యలు, తగ్గుతున్న నికరాదాయం ఎక్కువగా చిన్న, సన్నకారు రైతుల్లో భయాందోళలు కలిగిస్తున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలిక ప్రణాళికలు, ప్రయత్నాలు జరగాలి. చిన్న కమతాల ఉత్పాదకత పెంచటానికి సంస్థాగత మార్పులవైపు ఆలోచనలు సాగాలి. కొత్తకోణాల్లో రూపొందే ప్రణాళికలు పటిష్టంగా ఉండాలంటే పరిశోధనా సంస్థలు, విస్తరణ విభాగం, బ్యాంకింగ్ వ్యవస్థ, మార్కెటింగ్ విధానాలు వాటిలో మిళితమై ఉండాలి.

ఏటా ప్రభుత్వం పంటలకు పెంచే ధరలు సరిపోవటం లేదు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన 50 శాతం లాభసాటిగా ఉండే ధరలు కూడా కుటుంబ, సాగు ఖర్చులను పూడ్చలేకపోతున్నాయి. పంట ఉత్పత్తుల ధరలు పెంచటమొక్కటే ఊరట కలిగించదు. ఎందుకంటే రైతు కూడా ఒక వినియోగదారుడే. ఒకటి, రెండు పంటలు పండించే రైతులు పలు ఇతర పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నవారే. దేశంలో ఆహారధరలు, ధరల సూచి పెరిగి దేశీయంగా, అంతర్జాతీయంగా పలు సమస్యలు ఉత్పన్నమవుతాయి. పెరిగిన ధరల సూచి రైతు జీవనంపై కూడా ప్రభావం చూపుతుంది. అలాంటప్పుడ

ౖతుకు సాగులోని సమస్యలకు ఇతర ప్రయత్నాల వైపు కూడా ఆలోచించాలి. ాగుఖర్చు తగ్గేలా, ఉత్పాదకత పెరిగేలా రెండు రకాలుగా ప్రయత్నించాలి.

) రైతు సహకార సంఘాల విస్తరణ.

) వ్యవసాయ విస్తరణలో ఆధునిక సమాచార సాంకేతికత వినియోగం.

ైతు సహకార సంఘాలు

దేశ వ్యవసాయరంగంలో చిన్న కమతాలు ఎక్కువవుతూ 80 శాతం వరకు ేరాయి. ఒకప్పుడు అధికోత్పత్తికి చిన్న కమతాలకే అవకాశమనుకున్న పరి ్థితి. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఉత్పాదకత తగ్గింది. రకరకాల ుమస్యలతో చిన్నకమతాల రైతులు సతమతమవుతున్నారు. ఆధునిక పరి ్ఞానం అందక, యాంత్రీకరణను వినియోగించుకోలేక, రుణసహాయం అందు ాటులోలేక, నాణ్యమైన ఉత్పాదకాలు అందక, పంట ఉత్పత్తుల విలువ ెంచుకోలేక, పండించిన పంట ఉత్పత్తులను సరైన ధరలకు అమ్ముకోలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దళారి వ్యవస్థ వల్ల దోపిడికి గురవుతు న్నారు. రోజురోజుకు కమతాలు చిన్నగా మారుతున్నాయి. దీనికి రకరకాల ారణాలున్నాయి. అయినప్పటికీ చిన్న కమతాల రైతుల సమస్యలకు పరిష్కా ాలు వెతకాలి.

రైతు సమస్యల పరిష్కారానికి సంఘాల స్థాపన, వాటి విస్తరణ, పటిష్టత ుఖ్యమైంది. చిన్నకమతాల రైతులను ఒక సమూహంగా దగ్గర చేర్చడం వల్ల సాంకేతిక సమాచార వ్యాప్తి సులభమవడమేగాక వాటి ఆచరణ వీలవు తుంది. పంటల సాగు విస్తీర్ణంపై నిర్ణయాలు, పంటల కాలనీల ఏర్పాటు సాధ్యమవుతుంది. నాణ్యమైన ఉత్పత్తులు తయారుచేయటానికి, వాటి ఎగు మతికి వీలుకలుగుతుంది. దళారుల ప్రమేయం తగ్గుతుంది. ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు, మొ.వి. పేరున్న కంపెనీల నుంచి నాణ్యమైన వాటిని నేరుగా తక్కువ ధరకు పొందవచ్చు. నకిలీల సమస్యను తగ్గించవచ్చు. విత్తనోత్పత్తి స్వయంగా చేపట్టి తాము వాడుకుంటూ ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ఇలా చేస్తే యాంత్రీ కరణకు అవకాశాలు పెరుగుతాయి.

ఈ కార్యక్రమాల వల్ల గ్రామాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఇలా లాభాలు ఆర్జించే అవకాశాలు, సాగుఖర్చు తగ్గించుకునే వెసులుబాటు సహకార సంఘాల వల్లనే సాధ్యమవుతుంది.

కలిసి ఉంటేనే విజయం

రైతులను ఏకం చేసి, సహకార సంస్థలను ఏర్పాటుచేసి వాటితో పలు కార్యక్రమాలు సక్రమంగా చేయించటం అంత సులభమైన పనికాదు. అది ఒక సవాలే. దేశంలో కొన్నిచోట్ల ఇలాంటి సంస్థలు సమర్థంగా నడుస్తున్న ఉదాహరణలున్నప్పటికీ చాలా

రైతులకు శుభవార్త

వ్యవసాయానికి ఉపయోగపడే నాణ్యమైన కోకోనట్ ఆయిల్ అమ్మబడును. పూర్తిగా వ్యవసాయానికి ఉపయోగించి అధిక దిగుబడులకోసం సేంద్రియ ఎరువుగా వాడుటకు తయారుచేయబడినది.
కళ్యాణి ట్రేడర్స్
కొబ్బరినూనె మిల్లు, ప్రొ॥ పాబోలు రాజేశ్వరరావు
అంబాజీపేట, తూ॥గో॥జిల్లా, A.P.,
Ph:08856-243187 (R), 243951(O)
Cell:94401 84658

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ విశ్వేశ్వర హై-టెక్ నర్సరీ
SRI VISWESWARA HI-TECH NURSERY
ప్రొ॥ నక్కా రామమూర్తి & సన్స్, కడియపులంక

SUPPLIERS OF ALL KINDS OF PLANTS
మావద్ద అన్నిరకముల పండ్ల, పూలమొక్కలు సప్లయి చేయబడును
Cell: 94403 40141, 93967 78789, 93476 78789, 90003 78789
Website: www.srivisweswarahitechnursery.com Email: svrhtnursery@gmail.com

APGVB we are with you!
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
ANDHRA PRADESH GRAMEENA VIKAS BANK
(ప్రభుత్వ రంగ బ్యాంకు)
Sponsored by State Bank of India
Head Office: Warangal

APGVB గృహ ఋణాలు
సొంత ఇంటి కల సాకారం, అందుకోండి మా సహకారం
ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, వైద్యవృత్తి, ప్రవాస భారతీయులకు
ఋణ సౌకర్యం
సులభ వాయిదాలతో ఋణ సౌకర్యం
ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద వడ్డీ రాయితీ పొందే అవకాశం

APGVB
ఆనందించండి మా ఈ-కామర్స్ సేవలు
Digital banking
మీ రూపే మరియు ప్లాటినం కార్డుతో ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా లేదా POS లావాదేవి ద్వారా పొందండి అనేక ఆఫర్లు మరియు అద్భుతమైన క్యాష్ బ్యాక్

APGVB వాహన ఋణాలు
ఎంత వేగంగా డ్రైవ్ చేశాం అనేది కాదు ముఖ్యం..

ఎంత త్వరగా ఋణం వచ్చింది అనేది ముఖ్యం
సురక్షితం సులభం వేగం ఖచ్చితత్వం
అన్ని రకాల వాహనాలు కొనుగోలుపై పొందండి ఋణం అతి తక్కువ వడ్డీతో

APGVB వ్యక్తిగత ఋణాలు
● గుర్తింపు పొందిన ప్రైవేట్ సంస్థలకు చెందిన ఉద్యోగులు మరియు ప్రభుత్వ ఉద్యోగస్తులకు వ్యక్తిగత ఋణాలు
8 లక్షల వరకు ఋణాలు
30-60 నెలల వరకు EMI లు

ఇక సులభంగా డబ్బు పంపించండి ఎవరికైనా, ఎప్పుడైనా
APGVB
డిజిటల్ బ్యాంకింగ్ సేవల ద్వారా
INTERNET BANKING AEPS NEFT UPI RTGS POS IMPS MOBILE BANKING

APGVB
మీ డబ్బును కూడా మీతోనే ఎదగనివ్వండి
మా బ్యాంకులో మీ డబ్బు డిపాజిట్ చేసుకొని పొందండి ఎక్కువ వడ్డీ
సీనియర్ సిటిజన్స్‌కు 0.5% ఎక్కువ వడ్డీ ఇవ్వబడును
అధిక - వడ్డీ లాభం
అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల కన్నా అధిక వడ్డీ

APGVB రుపె కార్డు
RuPay
ప్రతి 90 రోజులకు "రుపె" కార్డుతో కనీసం ఒక్క లావాదేవీ అయినా జరపండి
రూ. 1 లక్ష బీమా సౌకర్యం పొందండి

ఎక్కడెక్కడో మీ బంగారం పెట్టి మోసపోకండి
మీ ఆర్థిక అవసరాల కోసం
ఇప్పుడు మీ APGVB లో
బంగారు ఆభరణాలపై ఋణాలు
రూ. 10,00,000 వరకు ఋణము/ ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం
బంగారం ఎంత స్వచ్ఛమైనదో మా బ్యాంకు కూడా అంతే సురక్షితమైనది

APGVB విద్యా ఋణాలు
మీ విజయానికి తోడుగా - మీ భవిష్యత్తుకి అండగా
స్వదేశంలోనైనా, విదేశంలోనైనా విద్య అభ్యసించే విద్యార్థులకు
రూ. 30 లక్షల వరకు ఋణాలు
మరిన్ని వివరాల కొరకు మీ సమీప ఏపీజీవీబీ శాఖను సంప్రదించండి

నిజాయితీ నమ్మకం నిశ్చింత
మీ వ్యాపార లావాదేవీలు ఇక మరింత సులభం మరియు సురక్షితం
మరిన్ని వివరముల కొరకు www.apgvbank.in తెలిచి చూడగలరు లేదా మీ సమీప శాఖలో సంప్రదించండి.

విస్తరణలో ఆధునిక సమాచార సాంకేతికత:

దేశంలోని వివిధ వాతావరణ పరిస్థితులకు సమయానుకూలంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే పటిష్ట విస్తరణ సేవలు అవసరం. దాదాపు 80 శాతానికి పైగా ఉన్న చిన్న, సన్నకారు రైతులకు సరైన విస్తరణ సేవలు చాలా అవసరం. పేదరిక నిర్మూలన, సమృద్ధిగా ఆహారోత్పత్తికి సాగులో ఖర్చు తగ్గి, ఉత్పాదకత పెరగాలి. దీనికి ఆధునిక పరిజ్ఞానం నిరంతరం రైతు దరి చేరాలి. రైతులకు ముఖ్యంగా యువతకు, శిక్షణలో నైపుణ్యం పెంచాలి.

★ హరితవిప్లవం విజయంలో సాంకేతికత, ప్రభుత్వ అనుకూల విధానాలు, రైతుల శ్రమతోపాటు సరైన విస్తరణ కూడా తోడయింది. అప్పుడు పరిజ్ఞానాన్ని రైతులకు చేర్చటంలో విస్తరణ సఫలమైందనే చెప్పుకోవచ్చు. కానీ రానురాను మారుతున్న పరిస్థితుల్లో సాగులోని సమస్యలను అర్థం చేసుకోవటంలో, వాటికి పరిష్కారాలను అందించటంలో విస్తరణ సరైన పద్ధతిలో సాగలేదు. విస్తరణ సేవల కొరత, నాణ్యత లేమితో సాగు సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతూ వచ్చాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుల దగ్గరకు చేర్చి అటు ఉత్పాదకత పెరుగుదలకు ఇటు సాగుఖర్చు తగ్గుదలకు సరైన విస్తరణ పద్ధతులు, విధానాలు అవలంభించాలి.

★ గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం విస్తరణలో మార్పులకు కొన్ని ప్రయత్నాలు చేసింది. కాని ఫలితాల్లో పెద్దమార్పులు కనిపించడం లేదు. ప్రభుత్వరంగం నుంచి అందించాల్సిన విస్తరణ, అసమర్థత, అసమానతల మూలంగా రైతులు ప్రైవేటు రంగంపై, మధ్య దళారులపై ఆధారపడి దోపిడికి గురవుతూ వచ్చిన ఆదాయాన్ని కోల్పోతున్నారు.

చోట్ల సఫలం కాలేకపోతున్నాయి. రైతుల మధ్య ఉన్న అనైతికతతో పాటు ప్రభుత్వ విధానాలు, అధికార యంత్రాంగ సహకారం అనుకూలంగా లేకపోవటం కూడా ఇందుకు కారణాలే.

గత కొన్నేళ్లుగా రైతుసంఘాల సమస్యలను అధిగమించి వాటి పటిష్టతకు కొన్ని మార్పులు ప్రభుత్వం చేపట్టింది. దాని పర్యవసానంగా కొన్నిచోట్ల రైతులు చిన్నతరహా సహకార సంఘాలు ఏర్పరచుకొని, ఉత్పాదకాలు కొనుగోలు చేస్తూ విత్తనోత్పత్తి చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ సహాయ సహకారాలు సరిపోవటం లేదు. నాబార్డు ఎన్.ఐ.ఆర్.డి. లాంటి సంస్థలు ప్రోత్సహిస్తున్నప్పటికీ ఆర్థిక సహాయం, ఇతర శాఖల ప్రోత్సాహం అనుకూలంగా లేదు. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓ.) స్థాపన కొంతమేర రైతుల్లో ఉత్సాహాన్ని కలిగించే విధంగా ఉంది. అయినప్పటికీ ఈ ఎఫ్.పి.ఓ.లకు నిరంతర సాంకేతిక సమాచార సహాయం అందించే వ్యవస్థ లేకపోవటం ఒక ముఖ్యమైన లోపంగా కనిపిస్తుంది. ఎందుకంటే ఈ ఎఫ్.పి.ఓ.లలో రైతులు చేపట్టే చాలా కార్యక్రమాలు పలుపంటల సాగుపై ఆధారపడ్డదే. వీటికి నిపుణుల అండ తప్పనిసరి.

రైతు సహకార సంస్థల స్థాపనలో సమస్యలు ఎన్ని ఉన్నప్పటికీ వాటన్నింటిని అధిగమించాలి.

ముఖ్యంగా రైతుల ఆలోచనల్లో మార్పు రావాలి. కలిసి ఉంటే కలదు సుఖం అన్న సూక్తి మరచిపోకూడదు. పలుసాగు సమస్యలకు సహకార వ్యవసాయమే దారిగా భావించి అందరూ వ్యవసాయాభివృద్ధికి, రైతు ఆదాయ భద్రతకు కృషి చేయాల్సిన అవసరముంది.

వెనుకబడిన విస్తరణ

★ సంప్రదాయ విస్తరణ కార్యక్రమాలు, పద్ధతులు నిత్యం పెరుగుతున్న సాగు సమస్యలకు పరిష్కారాలను అందించలేకపోతున్నాయి.

★ సమాచారం ప్రగతికి ఒక శక్తిమంతమైన సాధనం. ఆధునిక సమాచార సాంకేతికత (ఐ.సి.టి) వ్యవసాయరంగంలో ఇప్పుడు చాలా పరిమితంగా వాడుకలో ఉంది. నిత్యజీవితంలో ఐ.టి.సి. గ్రామాల్లోని ప్రజల్లో కూడా వాడుకలోకి వచ్చింది. కాని వ్యవసాయరంగంలో ఈ సాంకేతికత వాడకం ఇప్పటికీ మొదలు కాలేదు. ప్రతి రైతు సాగు సమస్యలను నిత్యం తెలుసుకొని, సమయానుకూలంగా సరైన పరిష్కారాలు అందించాలంటే ఈ ఆధునిక సమాచార సాంకేతికతను వ్యవసాయరంగంలో ఆచరణలోకి తీసుకురావాలి.

సాగులో సాంకేతికత పెరగాలి

సమాచార పరిజ్ఞానంలో ఇప్పటివరకు వాడుకలో ఉన్న మొదటి తరానికి చెందిన రేడియో, టీవీ ప్రస్తుత క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారాలు అందించలేకపోతున్నాయి. రెండో తరానికి నమూనాలైన మొబైల్ సేవలు ఈ మధ్య అక్కడక్కడ పరిమితంగా వాడకంలో ఉన్నాయి. ఇవి కొద్ది మందికే పరిమితం కావడం, గ్రామాల్లో అంతర్జాలం సరిగా లేకపోవటం, ఇరువైపుల సంప్రదింపులు జరపలేక సరైన ఫలితాలను అందించలేకపోతున్నాయి. అందుకే తర్వాతి తరం పద్ధతులు వాడకంలోకి రావాలి. రైతులు నిపుణుల మధ్య సమన్వయం ఉండాలి.

ఆధునిక సమాచార సాంకేతిక నమూనాలను ప్రస్తుతమున్న సంప్రదాయ విస్తరణ పద్ధతులతో మిళితమై ఉండాలి. విస్తరణ విభాగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. కృషివిజ్ఞాన కేంద్రాల విస్తరణ, పటిష్టత పెరగాలి. గ్రామీణ విజ్ఞానకేంద్రాల ఏర్పాటుతో ఆధునిక సమాచార సాంకేతికతను రైతులకు వాడకంలో ఉంచేందుకు ఉపయోగపడతాయి.

భారతదేశ అభివృద్ధికి గ్రామాల అభివృద్ధే మూలం. గ్రామాలు వ్యవసాయ ఆధారిత జీవనానికి ప్రతీకలు. దేశ ప్రజలందరికీ ఆహార భద్రతనందిస్తున్న రైతులకు ఆర్థిక భద్రతనివ్వటం అందరి బాధ్యత. సాగునుంచి రైతుకు నికరాదాయం పెంచే ప్రయత్నాల్లో పైన పేర్కొన్న సహకార వ్యవసాయం, వ్యవసాయంలో సమాచార సాంకేతిక విధానాలు సత్ఫలితాలనిచ్చే అవకాశముంది. వ్యవసాయంలో ఇ-పాలనతో జాతీయ కేంద్రం ఏర్పాటు వల్ల పైన పేర్కొన్న నమూనాలు సత్ఫలితాలనిచ్చి అధిక నికరాదాయంతో వ్యవసాయాభివృద్ధి సాధ్యం కావాలని ఆశిద్దాం...



డా. ఎల్. జలపతిరావు
విశ్రాంత రిజిస్ట్రార్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

సుస్థిరాభివృద్ధికి వాతావరణ సవాళ్లు

వ్యవసాయరంగంలో భారత్ సాధించిన ప్రగతి వల్ల ఎన్నో రెట్లు పెరిగిన జనాభా అవసరాలు తీర్చగలుగుతున్నాం. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన పంటల సగటు ఉత్పాదకతలు తక్కువైనప్పటికీ మొత్తం మీద చూస్తే ఆహారధాన్యాలే కాక పాలు, మాంసం, చేపలు, పండ్లు, కూరగాయలు, గుడ్ల ఉత్పత్తులను గణనీయంగా పెంచగలిగాం. మన అవసరాలు తీర్చడమేగాక ఎన్నో దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. అయితే ఇది నాణానికి ఒక వైపు మాత్రమే. మరోవైపు దేశ వ్యవసాయరంగం తీవ్రసంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోంది.

పెరుగుతున్న ఖర్చులు, తగ్గుతున్న లాభదాయకత, మార్కెట్ ఒడిదుడుకులు, నీటిలభ్యత, కూలీల ఖర్చు మొదలైన అనేక అంశాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయి. దేశంలో 60శాతం మంది రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టాలని భావించడంలో ఆశ్చర్యం లేదు. వీటికి తోడు ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు వ్యవసాయంపై గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. భవిష్యత్తులో ఇవి ఇంకా తీవ్రమై వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేస్తాయని పలు శాస్త్రీయ నివేదికలు తెలియజేస్తున్నాయి.

ఏమిటీ వాతావరణ మార్పు?

ప్రతి ప్రాంతానికి ఒక నిర్దిష్టమైన వాతావరణం ఉంటుంది. దానికి అనుగుణంగానే ప్రజల జీవన విధానం, నీటిలభ్యత, పంటల సరళి ఆధారపడి ఉంటాయి. వాతావరణంలో పలు అంశాలుంటాయి. వ్యవసాయానికి సంబంధించినంత వరకు వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలిలో తేమ ప్రధానమైనవి. వీటిలో వచ్చే వ్యత్యాసాలనే వాతావరణ మార్పులంటారు. అంటే ఒక ప్రాంతంలో సగటు వర్షపాతం, ఉష్ణోగ్రతలు పెరగటం లేదా తరగటం. వీటి ప్రభావం గాలిలో తేమపై పరోక్షంగా ఉంటుంది. అయితే ఈ మార్పు ఒకటి రెండేళ్లలో కాకుండా దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద జరగాలి. ఈ రకంగా దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద (30 ఏళ్లకు పైబడి) ఒక ప్రాంత వాతావరణ అంశాల్లో వచ్చే మార్పులనే వాతావరణ మార్పులంటారు.

గత వందేళ్లలో భారత్‌లో సగటు ఉష్ణోగ్రత దాదాపు 0.74 డి. సెం.గ్రే. పెరిగింది. అయితే భవిష్యత్తులో ఈ పెరుగుదల మరింత తీవ్రంగా ఉండి 2030 కల్లా 1.5 డిగ్రీలు, 2100 కల్లా 4.5 డి. సెం.గ్రే. పెరగవచ్చని అంచనా. అలానే మొత్తంగా చూస్తే భారత్‌లో వార్షిక సగటు వర్షపాతం 5-8 శాతం పెరగవచ్చని అంచనా. అయితే వర్షపాత సరళిలో తీవ్ర మార్పులుంటాయి. అంటే కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, కొన్ని ప్రాంతాల్లో అనావృష్టి. వర్షాకాలం మొత్తంలో పడాల్సిన వర్షపాతం కేవలం 4-5 రోజుల్లో పడటం, మిగతా రోజులు పొడిగా ఉండటం... ఇలాంటి పరిణామాలు ఇంకా తీవ్రమవుతాయి. మొత్తం మీద చూస్తే సగటు వార్షిక వర్షపాతంలో పెద్దగా తేడా లేనప్పటికీ, వర్షంపడే రోజుల సంఖ్య తగ్గుతుంది. దీంతోపాటు తుపాన్లు, వడగండ్ల వానలు, వడగాడ్పులు ఎక్కువవుతాయి. వర్షపాత సరళిలో మార్పులవల్ల కరవులు, వరదలు ఎక్కువగా వచ్చి వ్యవసాయానికి నష్టం కలిగిస్తాయి. ఇదీ స్థూలంగా దేశంలో జరగబోయే వాతావరణ మార్పు.

వ్యవసాయరంగంపై ప్రభావం...

ఉష్ణోగ్రత పెరిగినా, రుతుపవనాలు గతి తప్పినా పంటల దిగుబడి ప్రభావితమవుతుంది. అధిక ఉష్ణోగ్రత వల్ల మొక్కలు త్వరగా పక్వానికి వచ్చి పూలు, పిందెలు రాలి తాలుగింజలు వస్తాయి. ఉద్యాన పంటల్లో పండ్లనాణ్యత తగ్గుతుంది. చీడపీడల బెడద పెరుగుతుంది. ప్రస్తుతం చాలా తక్కువగా ఉన్న తెగుళ్లు, చీడపీడలు ఉధృతమవుతాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ.సి.ఎ.ఆర్) సంస్థల్లో జరిగిన పరిశోధనల ఆధారంగా ఒక డిగ్రీ సెం.గ్రే. ఉష్ణోగ్రత పెరిగితే 4-5 మిలియన్ టన్నుల గోధుమల ఉత్పత్తి తగ్గుతుందని అంచనా. 2080 కల్లా అనేక ప్రాంతాల్లో 6 శాతం వరకు వరి దిగుబడి తగ్గిపోవచ్చని అంచనా. ఉష్ణోగ్రత పెర

గడం వల్ల అధిక భాష్పీభవనం జరిగి మొక్కల పెరుగుదలకు ఎక్కువ నీరు అవసరమవుతుంది. ఒక డిగ్రీ సెం.గ్రే. ఉష్ణోగ్రత పెరిగితే మెట్టప్రాంతాల్లో 10శాతం నీటి వాడకం పెరుగుతుందని అంచనా. అంటే వ్యవసాయంలో ఇప్పటికంటే నీటిని ఇంకా పొదుపుగా వాడుకోవాల్సి ఉంటుంది. సగటు వర్ష పాతం కొంత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ కొద్దిరోజుల్లో ఎక్కువ వర్షం ప డటం వల్ల భూమి కోతకు గురై భూసారం క్షీణిస్తుంది. ఇలా వాతావరణ మార్పులు ప్రత్యక్షంగా, పరోక్షంగా మొక్కల పెరుగుదలపై ప్రభావం చూపుతాయి.

ఆర్థిక ప్రభావం:

వాతావరణ మార్పుల వల్ల 2030 కల్లా 4.5 నుంచి 9శాతం వ్యవసాయ దిగుబడులు తగ్గవచ్చని అంచనా. మన స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగ వాటా 15 అనుకుంటే, ఏడాదికి దాదాపు 1.6 శాతం వరకు స్థూలజాతీ యోత్పత్తికి నష్టం కలుగుతుంది. పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడా నికి ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచాల్సి ఉండగా ఈ వాతావరణ మార్పులు అశనిపాతం లాంటివే. ఆహారధాన్యాలతో పాటు పాల దిగుబడి కూడా ప్రభావితమవుతుంది. జాతీయ డెయిరీ పరిశోధన సంస్థ (ఎన్.డి.ఆర్.ఐ), కర్నాల్ వారు జరిపిన పరిశోధనల ప్రకారం భారత్ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల సాలీనా 1.8 మిలియన్ టన్నుల పాల దిగుబడి కోల్పోతుంది. 2050 కల్లా ఈ నష్టం 15 మిలియన్ టన్నుల వరకు ఉంటుందని అంచనా. సంకరజాతి పశువులపై వాతావరణ మార్పుల ప్రభావం అధికంగా ఉంటుంది. కావున దేశవాళీ జాతులను సంరక్షించుకొని వాటి అభివృద్ధికి కృషి చేయాల్సి ఉంటుంది. 2020 కల్లా పాలఉత్పత్తిలో జరిగే నష్టం దాదాపు 2,600 కోట్ల వరకు ఉంటుందని అంచనా. అధిక వర్షాలు, తుపాన్లు, వడగండ్ల వానల వల్ల ఉద్యానపంటలు తీవ్రంగా నష్టపోతాయి.

ఎందుకీ మార్పులు

వాతావరణ మార్పునకు ప్రధాన కారణం గ్రీన్‌హౌస్ ఉద్గారాలు (వాయు వులు) పెరగడం. ఇవి భూతాపానికి కారణమవుతున్నాయి. కార్బన్‌డై-ఆక్సైడ్ మిథేన్, నైట్రస్ ఆక్సైడ్‌లు ప్రధాన గ్రీన్‌హౌస్ వాయువులు. వీటితో పాట ఎయిర్‌కండీషనర్లలో వాడే క్లోరోఫ్లోరోకార్బన్లు కూడా భూతాపాన్ని కలుగచేస్త న్నాయి. వీటిలో ప్రధానమైనది కార్బన్‌డై-ఆక్సైడ్. పారిశ్రామిక విప్లవాని ముందు వాతావరణంలో కార్బన్‌డై-ఆక్సైడ్ గాఢత కేవలం 0.03 శాతం ఉండేది. ప్రస్తుతం అది 0.04 శాతం దాటింది. కేవలం రెండువందల సం త్సరాల్లో 30శాతం పెరిగింది. గత 50 ఏళ్లలో ఈ పెరుగుదల చాలా తీవ్రంగ ఉంది. ప్రపంచ ప్రజల జీవన విధానం ఇలానే కొనసాగితే ఈ శతాబ్దంలో రెట్టింపవుతుందని అంచనా. పారిశ్రామికీకరణ, మోటారు వాహనాల వాడక బొగ్గు ఆధారిత పరిశ్రమలు, పంట అవశేషాలు కాల్చివేయడం వల్ల గాలిలో కార్బన్‌డై-ఆక్సైడ్ గాఢత పెరుగుతుంది. ఇది పెరిగితే ఉష్ణోగ్రత పెరుగ తుంది. మిథేన్ పశువుల జీర్ణక్రియ ద్వారా వెలువడుతుంది. వ్యవసాయ రంగం నుంచి వెలువడుతున్న ఉద్గారాలతో 60 శాతం మిథేన్ వల్లనే. అలా నైట్రస్ ఆక్సైడ్ వరి పొలాల్లో వాడే నత్రజని ఎరువుల నుంచి వెలువడ తుంది. గ్రీన్‌హౌస్ వాయువులు పెరిగేకొద్దీ ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉంటాయి. భూతాపాన్ని ఆపాలంటే ఈ ఉద్గారాలను తగ్గించడం ఒక్కటే మార్గం. ఎంత ఎక్కువగా మోటారు వాహనాలు, శిలాజ ఇంధనాలు, రసా యన ఎరువులు వాడితే అంత ఎక్కువగా ఉద్గారాలు అధికమై ఉష్ణోగ్రతల పెరుగుతాయి. దీని నియంత్రణ ఏ ఒక్కదేశం వల్ల సాధ్యం కాదు. వాతావ రణ మార్పులను అరికట్టాలంటే ప్రపంచ దేశాలన్నీ ఒకే వేదికపైకి వచ్చి ఉద్గా రాలు తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలి. క్యోటో, పారిస్ ఒప్పందాలు ఈ కోవకు చెందినవే. అయితే కొన్ని అగ్రదేశాలు ఈ ఒప్పందాలకు తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల పరిస్థితి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగం మీద, వాతావరణ మార్పులపై ఐ.సి.ఎ.ఆర్. సంస్థల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కొన్ని పరిశోధనలు జరిగాయి. భారత వాతావరణ శాఖ, కేంద్ర జలసంఘం ప్రపంచ బ్యాంక్ ఐ.ఐ.టి. లాంటి సంస్థలు ఉష్ణోగ్రత పెరుగుదల, వర్షపాత సరళి, నదుల్లో నీటిలభ్యతలపై కొన్ని అంచనాలు రూపొందించాయి. సగటు ఉష్ణోగ్రత పెరుగుదల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా దాదాపు 0.6 నుంచి 0.7 డి.సెం.గ్రే. వరకు నమోదయింది. ఉష్ణోగ్రత పెరుగుదల 2030 కల్లా 1.5 డి.సెం.గ్రే. వరకు ఉండవచ్చు. వర్షపాత సరళిలో మార్పులు రానున్నాయి. ఖరీఫ్‌లో కేవలం కొన్ని రోజుల్లోనే అధిక వర్షాలు (కుంభవృష్టి) పడి, వరదల వల్ల పంటనష్టం జరిగే అవకాశం ఉంది. అలానే వర్షాభావ దినాలు పెరగడం వల్ల ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న రాయలసీమ, దక్షిణ తెలంగాణ ప్రాంతాలు ఇంకా తీవ్రమైన కరవు పరిస్థితులు ఎదుర్కోవచ్చు. కృష్ణా పరీవాహక ప్రాంతం మొత్తం తరచూ నీటి కొరతతో సతమతమవుతుందని అంచనా. అందువల్ల వ్యవసాయంలో నీటి వాడక సామర్థ్యం పెరగాలి. సాగునీటిని ఇంకా పొదుపుగా వాడాలి. ప్రస్తుతం వాడుతున్న నీటిలో 70శాతంతో ఇంతే ఉత్పత్తి సాధించాలి. కాలువల మరమ్మతులు, లైనింగ్ పనులు ఎప్పటికప్పుడు చేపడుతూ నీటివృథాను పూర్తిగా అరికట్టాలి. వరిపంటలో ముఖ్యంగా నీటిని పొదుపుగా వాడే సేద్య పద్ధతులు ప్రవేశపెట్టాలి. కరవు ప్రాంతాల్లో వాన నీటి సంరక్షణ, నీటి కుంటలు, వాటర్‌షెడ్ అభివృద్ధి, చెట్ల పెంపకం విరివిగా చేపడితేనే రాబోయే నీటికొరతను ఎదుర్కోగలం.

ఎదుర్కోవడం ఎలా?

వాతావరణ మార్పులను తట్టుకొని సుస్థిర వ్యవసాయాభివృద్ధి సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు అనేక చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఇందు తెలుగు రాష్ట్రాలు వ్యవసాయరంగంలో ప్రస్తుతం పలు సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. వీటికి తోడు వాతావరణ మార్పుల వల్ల జరిగే నష్టాలను నివారించాలంటే కొన్ని నిర్దిష్ట స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాల్ని అమలు చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వ్యవసాయం రాష్ట్రాల జాబితాలో ఉన్నందున దీనిపై దృష్టి సారించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కర్ణాటక, పంజాబ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఈ విషయంలో ఎంతో ముందున్నాయి. తెలుగురాష్ట్రాలు విషయ ప్రాధాన్యాన్ని గుర్తించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలి.

స్వల్పకాలిక చర్యలు

ఎ). ముందుగా వాతావరణ సమాచారం సేకరించే వ్యవస్థను పటిష్ట పరచాలి. మండల/ గ్రామస్థాయి నుంచి ప్రతి రోజూ వర్షపాతం, ఉష్ణోగ్రత వివరాలు నమోదు కావాలి. ఈ సమాచారం మొత్తం ఒక కేంద్రీకృత సర్వర్‌లో నమోదై, దాన్ని విశ్లేషించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వందల సంఖ్యలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు అమర్చారు. కాని వాటిని ఉపయోగించి సమాచారాన్ని విశ్లేషించి రైతులకు ఉపయోగపడే సమాచారాన్ని అందించిన దాఖలాలు లేవు.

బి). సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వంలోని అన్ని విభాగాలకు అందించడం, ముఖ్యంగా వ్యవసాయశాఖ క్రమం తప్పకుండా ఉష్ణోగ్రత, వర్షపాతం, గాలిలో తేమ, తుపాన్లు, వడగళ్ల వాన మొదలైన అంశాలను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానికనుగుణంగా రైతులకు సలహాలివ్వడం.

సి). తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజన్ చాలా ముఖ్యమైనది. జూన్ నుంచి అక్టోబర్ మధ్య ప్రతి రెండు వారాలకోసారి అధికారులు సమీక్ష జరపాలి. వ్యవసాయం, నీటి పారుదల, విపత్తు నివారణ, పశుసంవర్ధక శాఖ అధికారులతో

జై శ్రీ సాయిరామ్! జై సచ్చిదానంద్!! జై సద్గురుదేవ్!!! లోకా సమస్తా సుఖినోభవన్తు
• మాతృదేవోభవ • పితృదేవోభవ • ఆచార్యదేవోభవ • సంఘదేవోభవ • శాంతిదేవోభవ • జైజవాన్! • జైకిసాన్! • జైఉపాధ్యాయ!

చిగురుపాటి వరప్రసాద్ గారి
స్ఫూర్తితో 1985లో విజయవాడ - పోరంకిలో ప్రారంభించబడి
33 సంవత్సరాల
నుండి నిర్వహిస్తున్న స్కూల్

'చిగురుపాటి - శ్రీ కృష్ణవేణి'
రెసిడెన్షియల్ స్కూల్, పోరంకి, విజయవాడ

1
విలువలతో కూడిన విద్య ప్రపంచ స్థాయి నైపుణ్యాలు, నిజాయితీతో కూడిన ఫలితాలు
లక్ష్యంగా 33 సంవత్సరాల నుండి నడుపుతున్న చిగురుపాటి - శ్రీ కృష్ణవేణి వారి రెసిడెన్షియల్ స్కూల్
(గురుకుల్, గ్లోబల్, టాలెంట్ ప్రోగ్రామ్)

✓ గత 35 సంవత్సరాలలో చిగురుపాటి వరప్రసాద్ గారి టీమ్ నుండి స్ఫూర్తి, అనుభవం గడించిన సిబ్బంది ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి వ్యక్తిగత శ్రద్ధతో, ఉత్తమ విద్యాబోధనతో నడుపుచున్న రెసిడెన్షియల్ స్కూల్ - 'చిగురుపాటి' - శ్రీ కృష్ణవేణి
✓ భారతదేశములోని 12 రాష్ట్రాల విద్యార్థులు వందలమంది గత కొన్ని సంవత్సరాలుగా రెసిడెన్షియల్ స్కూల్ కార్యక్రమాలు నచ్చి, CBSE స్కూల్‌లో (మరియు హాస్టలులో) చదువుకుంటున్న రెసిడెన్షియల్ స్కూల్ - 'చిగురుపాటి' - శ్రీ కృష్ణవేణి
✓ 'లక్ష మంది' పైగా తల్లిదండ్రులతో సమావేశాలు : • 1985 నుండి ప్రతి సంవత్సరము తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటుచేసి, విజయవాడలోనే లక్ష మంది పైగా తల్లిదండ్రులతో విద్యా విషయాలు చర్చించిన స్కూల్.
✓ విద్యార్థులకు లక్ష్య సాధన కొరకు 'లక్షపైన' బహుమతులు, మెడల్స్‌తో ప్రోత్సాహం :
• విద్యార్థులను ప్రోత్సహించడానికి కెరీర్ గైడెన్స్, మోటివేషన్, స్టూడెంట్ కౌన్సిలింగ్, టీచర్ - పేరెంట్ ఇంటరాక్షన్, టార్గెట్ సెట్టింగ్, బహుమతి ప్రదానం లాంటి విధానాలను ప్రవేశపెట్టి 'లక్ష' పైన బహుమతులను ఇచ్చిన సంస్థ.
✓ విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు, మానవత్వపు విలువల కొరకు మోటివేషన్, మెడిటేషన్, ప్రతిజ్ఞ :
• అనేక ప్రోగ్రామ్‌ల ద్వారా మోటివేషన్‌తో పాటు, మెడిటేషన్, లక్ష్య సాధనకు పునరంకిత ప్రతిజ్ఞ చేయిస్తున్న స్కూల్.
✓ విద్యార్థులను ప్రపంచ స్థాయి నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో IIT / Medical foundationతో పాటు, అనేక గెస్ట్ లెక్చర్లు, నాయకత్వ లక్షణాలు పెంచేటట్లుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్కూల్.

1992లో ప్రారంభించిన రాష్ట్రములో మొట్టమొదటి టాలెంట్ స్కూల్ ద్వారా (విజయవాడ-పటమటలంక)
30 వేల మంది → SSC విద్యార్థులకు
(30,301 మంది) ఉత్తమ ఫలితాలు సాధించిన టాలెంట్ స్కూల్స్

విజయవాడ - పోరంకిలో రెసిడెన్షియల్ స్కూల్ అడ్మిషన్లు

Campus-1: CBSE School	Campus-2: State Syllabus
• Residential School for Classes III to X • Semi-Residential School for VI to X • Day-school for Nursery to Class X	(Hostelers & Day-scholars) Classes VI to X - Boys & Girls

Contact : 0866 - 2588189, 99127 66188

విజయవాడ - పటమటలంకలో డే స్కూల్ అడ్మిషన్లు
A.P. State Syllabus
LKG to class X
Contact: 0866-2477745, 81434 44368

ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలి. ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగాలి. కర్ణాటకలో ఇలాంటి యంత్రాంగం చాలా సమర్థంగా పనిచేస్తోంది.

డి). వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఈ శాస్త్రజ్ఞుల బృందం భారత వాతావరణశాఖ నుంచి వచ్చే సమాచారం, రాష్ట్రస్థాయిలో లభించే డాటా ఆధారంగా స్వల్పకాలిక ప్రణాళిక తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేయాలి.

దీర్ఘ కాలిక వ్యూహాలు

* రాష్ట్ర స్థాయిలో మారుతున్న వాతావరణాన్ని అంచనావేస్తూ, దానికనుగుణంగా కొత్తరకాల తయారీ, పంటల సరళిలో మార్పు, నీటి యాజమాన్యం, చీడపీడల నియంత్రణ విషయంలో పరిశోధన చేసేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. దేశ విదేశాల్లో జరుగుతున్న పరిశోధనలను ఆకళింపు చేసుకొని మనరాష్ట్రంలో కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయటానికి ఆ విభాగానికి లేదా పరిశోధనా కేంద్రానికి తగినన్ని నిధులు, మానవ వనరులు సమకూర్చాలి.

* ఉష్ణోగ్రత పెరగడం వల్ల ప్రధానంగా ప్రభావితమయ్యేది నీటి వాడకం. వర్షపాత సరళిలో మార్పుల వల్ల నీటిలభ్యత పంటల అవసరాల కనుగుణంగా ఉండకపోవచ్చు. కావున సాగునీటిని పొదుపుగా వాడుకోవటానికి అందుబాటులో ఉన్న అన్ని వ్యూహాలు అమలు చేయాలి. సాగునీటి వాడకం సామర్థ్యాన్ని పెంచే నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమివ్వాలి. అవసరమైతే చట్టాల్లో మార్పులు తీసుకురావాలి.

* వాతావరణ మార్పులతో చీడపీడల ఉధృతి పెరిగి రైతుకు ఖర్చు పెరగటంతో పాటు ఒక్కోసారి పూర్తిగా పంటను కోల్పోవాల్సి ఉంటుంది. సిమ్యులేషన్ మోడలింగ్ రిమోట్ సెన్సింగ్‌లను ఉపయోగించి చీడపీడల ఉధృతిని ముందుగానే అంచనావేసి రైతులను అప్రమత్తం చేయాలి. మహారాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న CROPSAP, HORTS AP స్కీములు దీనికి మంచి ఉదాహరణలు. ఇవి చాలా విజయవంతమై ప్రధానమంత్రి ప్రశంసలందుకొన్నాయి.

* నిత్యం తుపానులు, కరవులు ఎదుర్కొనే ప్రాంతాల్లో శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలి.

* కేవలం పంటల మీదనే ఆధారపడకుండా పశుపోషణ, కోళ్ల పెంపకం మల్బరీ, సేంద్రియ ఎరువుల తయారీ, ప్రాథమిక స్థాయి విలువ జోడింపు లాంటి ఇతర అనుబంధ వ్యాపకాల ద్వారా రైతుల ఆదాయాన్ని స్థిరీకరించాలి.

* వాతావరణ ఆధారిత వ్యవసాయ బీమాపై రైతులకు నమ్మకం కలిగించేలా మార్పులు చేయాలి. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో బీమా సౌకర్యం మాత్రమే రైతులను ఆదుకొంటుంది. ప్రభుత్వ ప్రత్యక్ష సహాయం పెద్దగా ఉండదు.

* ప్రభుత్వం, రైతులు కలిసికట్టుగా పనిచేస్తేనే వాతావరణ మార్పులను సమర్థంగా ఎదుర్కోగలం...

డా. బి. వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉపకులపతి,
మరట్వాడా వ్యవసాయ విశ్వవిద్యాలయం,
'క్రీడా' మాజీ డైరెక్టర్

సమస్యలు తొలగితేనే చెరకు 'తీపి'

చెరకు ఒక ప్రధాన వాణిజ్య పంట. పత్తి తర్వాత కర్మాగార సాధికారత ఉన్నది ఒక్క చెరకు పంటకు మాత్రమే. **ఆంధ్రప్రదేశ్‌లో** సుమారు లక్ష హెక్టార్లలో సాగవుతూ సగటున హెక్టారుకు 75 టన్నుల దిగుబడితో 79.5 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తవుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న 17 చక్కెర కర్మాగారాల్లో 4 సహకార విభాగంలో, మిగిలినవి ప్రైవేటు విభాగంలో నడుస్తున్నాయి. ఈ కర్మాగారాలు సగటున ఏడాదికి 81 రోజులు (నవంబరు నుంచి మార్చి వరకు) చెరకు గానుగాడుతూ సగటున 9.37 శాతం చక్కెర రికవరీ నమోదు కాగా (2016-17) దేశపు సగటు రికవరీ 10.48 శాతంగా నమోదయింది.

తెలంగాణలో చెరకు సుమారు 29 వేల హెక్టార్లలో సాగవుతూ 20.6 లక్షల టన్నులు ఉత్పత్తవుతోంది. హెక్టారుకు సగటున 71.1 టన్నుల దిగుబడి సాధిస్తున్నారు. ఇక్కడ నీటిఎద్దడి ప్రధాన సమస్యగా ఉంది. తెలంగాణ ప్రాంతంలో పంచదార రికవరీ ఆంధ్రప్రదేశ్‌లో కంటే మెరుగ్గా ఉంటుంది. పంట పక్వదశలో కనిష్ట ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండి పంచదార కూడికకు దోహదపడటం వల్ల రికవరీ అధికంగా ఉంటుంది. 2016-17లో తెలంగాణలో 11.16 లక్షల టన్నుల చెరకు 60 రోజుల పాటు గానుగాడి 10.38 శాతం పంచదార రికవరీ సాధించింది. తెలంగాణలో పనిచేస్తున్న 10 పంచదార కర్మాగారాల్లో 7 కర్మాగారాలు మాత్రమే 2016-17 సీజన్‌లో చెరకు గానుగాడాయి. పక్వదశలో ఉండే అనుకూల పరిస్థితుల వల్ల అన్ని కర్మాగారాలు కూడా 10 శాతం పైబడి రికవరీ సాధించాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరే ఇక్కడ కూడా కూలీల సమస్య అధికంగా ఉంది. యాంత్రీకరణ అభివృద్ధి చెందితేనే తెలంగాణలో కూడా చెరకు మనుగడ సాధ్యమవుతుంది. చెరకు పంట విస్తీర్ణం, దిగుబడి, ఉత్పత్తిలో తెలుగు రాష్ట్రాలు పొరుగు రాష్ట్రాలతో పోల్చితే వెనుకంజలో ఉన్నాయి.

తగ్గుతున్న సాగు

చెరకు సాగులో అధికఖర్చు, కూలీల కొరత, క్షీణిస్తున్న సహజ వనరులు, కొత్తగా అవతరిస్తున్న చీడపీడలు (పసుపు ఆకుతెగులు), నీటి ఎద్దడి, నీటిముంపు పరిస్థితులు, చెరకు కంటే లాభసాటి ప్రత్యామ్నాయ పంటలు అందుబాటులో ఉండటం వంటి కారణాల వల్ల చెరకు విస్తీర్ణం నానాటికీ క్షీణిస్తోంది. అటు చక్కెర పరిశ్రమ ఇటు చెరకు సాగు గడ్డు పరిస్థితులనెదుర్కొంటున్నాయి. చెరకు పంటపై సాగించిన పరిశోధనల ఆధారంగా ఎంతో ఆచరణీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించారు. కానీ, రైతులకు అవగాహన లోపించి దానిని పాటించకపోవడం వల్ల సగటు దిగుబడులు తక్కువగా ఉన్నాయి.

తక్కువ ఉత్పాదకతకు కారణాలు

★ చెరకులో ఆచరణీయ నూతన సాంకేతిక పరిజ్ఞానం పాటించకపోవడం.

★ చెరకును సాగుచేసేది చిన్న, సన్నకారు రైతులు కావడం.

★ పరిమిత నీటి వనరులతో చెరకు సాగు (సుమారు 50 శాతం చెరకు సాగు వర్షాధారం).

★ చెరకు పంట కీలకదశల్లో నీటి ఎద్దడికి గురికావడం.

★ నవంబరు/ డిసెంబరు మాసాల్లో ఈశాన్య రుతుపవనాల కారణంగా వచ్చే తుపానులతో తోటలు పడిపోవడం, నీటి ముంపుకు గురికావడం.

★ నేలలో క్షీణించిన సేంద్రియ నిల్వలు.

★ పీకపురుగు, కాండం తొలుచు పురుగులు, రసంపీల్చు పురుగుల తాకిడి.

★ చెరకు సాగుచేసే లోతట్టు ప్రాంతాల్లో నీటిముంపు వల్ల ఎర్రకుళ్లు, వడలు తెగులు తాకిడి పెరగడం.

★ సాధారణంగా చెరకు నరకడం, నాటడం వంటి పనులు జనవరి నుంచి మార్చి-ఏప్రిల్ వరకు జరుగుతాయి. ఈ సమయంలో కూలీల కొరత, చెరకు సాగుకు అనువైన యంత్రాలు అందుబాటులో లేకపోవడం.

★ అధిక సాగుఖర్చు.

★ గిట్టుబాటు ధర లేకపోవడం.

★ అశ్రద్ధ చేస్తున్న మోడెం(కార్శీ) సాగు.

★ సకాలంలో రైతులకు బకాయిలు చెల్లించకపోవడం.

పై కారణాలన్నింటిలో కూలీల కొరత, అధిక కూలీరేట్లు చెరకు సాగును కుంటుపరుస్తున్నాయని చెప్పవచ్చు.

తోటలు నరకడమే ప్రధాన సమస్య

సాధారణంగా చెరకు నరకడం, తదుపరి సంవత్సరం పంట నాటడం జన

వరి నుంచి మార్చి-ఏప్రిల్ మాసాల్లో జరుగుతుంది. ఈ సమయంలో వ్యవసాయ పనులు ఎక్కువగా ఉండటంతో కూలీలు 'పనికి ఆహార పథకం' కింద మట్టి పనులకు వెళ్లడం వల్ల అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా ఎక్కువ కూలీ అడుగుతున్నారు. చెరకు నాట్లు, చెరకు నరికే పనులను పనికి ఆహార పథకంతో అనుసంధానం చేయాలని ఎన్నో ఏళ్లనుంచి చెరకు రైతులు డిమాండ్ చేస్తున్నారు. చెరకు నరికే యంత్రాలు అందుబాటులో లేకపోవడం, ఉన్నా ఖర్చుతో కూడుకున్నవి (యంత్రం ధర రూ. 1.5 కోట్ల నుంచి రూ. 2 కోట్లు) కావడం వల్ల కూలీల పైనే ఆధారపడాల్సి వస్తోంది. చెరకు కర్మాగారాలు కూడా చెరకు నరికే యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించలేకపోతున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యంత్రాలన్నీ చెరకును చిన్న ముక్కలుగా నరికేవే. ముక్కలుగా నరికిన చెరకును 24 గంటల్లో గానుగాడకపోతే పంచదార విరిగి రికవరీ గణనీయంగా పడిపోతుంది. చెరకు ముక్కలతో పాటు చెత్తా చెదారం కూడా ఎక్కువగా ఉండటం వల్ల రికవరీ తగ్గుతుంది. యంత్రాలతో నరకాలంటే పెద్ద కమతాలు ఉండాలి. నాటే విధానం కూడా మార్చుకోవాలి. చిన్న, సన్నకారు రైతులు ఎక్కువగా ఉన్న మనరాష్ట్రంలో చెరకు రైతులు కలిసి కట్టుగా చేరి నూతన నాటు పద్ధతులు అవలంబించినప్పుడే చెరకు నరికే యంత్రాలు వినియోగంలోకి వస్తాయి.

చెరకు పండించే ప్రధాన రాష్ట్రాలు- విస్తీర్ణం, దిగుబడుల వివరాలు

రాష్ట్రం	విస్తీర్ణం (ల.హె.)	ఉత్పత్తి (ల.ట)	ఉత్పాదకత (ట/హె)	పంచదార రికవరీ శాతం 2017–18
ఆంధ్రప్రదేశ్	1.03	78.3	76.0	9.60
తమిళనాడు	2.18	189.9	87.1	8.71
కర్ణాటక	3.97	273.8	69.0	10.64
మహారాష్ట్ర	6.33	522.2	82.6	11.24
ఉత్తర ప్రదేశ్	21.6	1401.7	64.9	10.85
పంజాబ్	0.88	71.5	81.3	9.50
ఒరిస్సా	0.50	34.4	68.8	9.40
గుజరాత్	1.59	119.5	70.7	10.60

(మూలం: షుగర్ ఇండియా 2018)

ఇవి పెద్ద యంత్రాలవ్వటం వల్ల వీటి నిర్వహణ ఖర్చు పెరిగి టన్ను నరకడానికయ్యే ఖర్చు కూలీలతో నరికిన దానికంటే ఎక్కువగా ఉంటోంది. దీనివల్ల ఫ్యాక్టరీలు కూడా నరికే యంత్రాలు వినియోగించడానికి ఆసక్తి చూపించడం లేదు. పలు పంటలు నూర్చే యంత్రం మాదిరి చెరకు నరికే యంత్రం వేరే పంటలకు ఉపయోగపడకపోవడం వల్ల, చెరకు గానుగాడి 3 నెలల తర్వాత వీటి ఉపయోగం ప్రశ్నార్థకంగా మారింది. ఈ కారణాల వల్ల ఎక్కువ కూలీలు అవసరమయ్యే 'చెరకు నరకడం' సమస్యాత్మకంగా మారింది. చెరకు నరికి ఫ్యాక్టరీకి తోలుకునే బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకుంటేనే చెరకుసాగు చేయగలుగుతామనేది రైతుల వాదన. దూరప్రాంతాల నుంచి కూలీలను చెరకు నరకడానికి ముందుగానే ఒప్పందం కుదుర్చుకున్నాక సకాలంలో కూలీలు రాక నరకడం కష్టమవుతోంది. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన అడ్వాన్సులను కూడా వదులుకోవడంతో పాటు సకాలంలో చెరకు నరికి ఫ్యాక్టరీకి తోలకపోవడం వల్ల ఇటు రైతులు, అటు ఫ్యాక్టరీలు నష్టాలను చవిచూస్తున్నాయి.

మద్దతు ధరను నిర్ణయించేటప్పుడు సాగుఖర్చును పరిగణనలోకి తీసుకుని నిర్ణయిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో సాగుఖర్చు ఉత్తరాది కంటే ఎక్కువ. దీనివల్ల నికరాదాయం దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువగా, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువగా ఉంటోంది. సగటు దిగుబడులు దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నప్పటికీ కూలీల ఖర్చు ఎక్కువ కావడం వల్ల నికరాదాయం తక్కువగా ఉంది. గత 2-3 ఏళ్లలో ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో మేలైన రకాల వినియోగం, నూతన సాంకేతిక పరిజ్ఞానం అవలంబించడం వల్ల సగటు దిగుబడులు పెరిగాయి. అక్కడ కూలీ రేట్లు కూడా తక్కువగా ఉండటం వల్ల చెరకు సాగు తెలుగు రాష్ట్రాల కంటే ఉత్తరాది రాష్ట్రాల్లో లాభదాయకంగా ఉంది.

గిట్టుబాటు ధర

చెరకు మద్దతు ధర 2018 సంవత్సరానికి 10 శాతం రికవరీపై రూ.2750గా ప్రభుత్వం నిర్ణయించింది. భౌగోళిక వ్యత్యాసాలు పరిగణనలోకి తీసుకోకుండా దేశమంతా ఒకే ధర ప్రకటించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలు ఎక్కువగా నష్టపోవాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో సగటు రికవరీ 2017-18లో 9.37 శాతంగా నమోదైంది. వివిధ ఫ్యాక్టరీలలో రికవరీ శాతం 2017-18లో పరిశీలిస్తే చాలా కొద్ది ఫ్యాక్టరీలు మాత్రమే 10 శాతం పైబడి రికవరీ సాధించాయి. 2018-19 క్రషింగ్ సీజనులో 10 శాతం రికవరీ సాధించిన ఫ్యాక్టరీలు మాత్రమే టన్నుకు రూ.2750 చొప్పున చెల్లిస్తున్నారు. అంతకంటే తక్కువ రికవరీ ఉన్న ఫ్యాక్టరీలు తక్కువ ధర చెల్లిస్తాయి. ఈ ఏడాదికి మాత్రం 9.5 శాతం రికవరీని ప్రామాణికంగా తీసుకొని చెల్లించేలా నిర్ణయించడం వల్ల రైతులకు మద్దతుధర రూ. 2750 కంటే తక్కువ చెల్లించే అవకాశముంది. భవిష్యత్తులో రికవరీకి అనుగుణంగా ధర చెల్లించడం జరుగుతుంది. రికవరీ తగ్గడానికి రైతు, ఫ్యాక్టరీ యాజమాన్యం ఎవరు ఎంతవరకు బాధ్యులనేది విశ్లేషించి తగిన చర్యలు చేపట్టి రికవరీ పెంపుదలకు దోహదపడాల్సిన అవసరం ఉంది. ప్రాంతాన్ని బట్టి సగటు దిగుబడి, రికవరీ మారుతుంటాయి. ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాల్లో వ్యత్యాసం గమనిస్తే ఉత్తరాది రాష్ట్రాలు రికవరీలో, దక్షిణాది రాష్ట్రాలు దిగుబడిలో మెరుగ్గా ఉన్నాయని చెప్పవచ్చు.

రికవరీ ఆధారంగా మద్దతు ధర ప్రకటించడం వల్ల దక్షిణాది రైతులు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది. అయితే ఈ విధానం వల్ల ఇటు రైతులు అటు కర్మాగారాలు రికవరీ పెంచుకునే ప్రయత్నాలు మొదలయ్యే అవకాశం ఉంది. కాని కర్మాగారాలు చెరకు విస్తీర్ణాన్ని స్థిరపరచుకునే నేపథ్యంలో రికవరీ 10శాతం కంటే తక్కువున్నప్పటికీ మద్దతు ధర చెల్లించే ప్రయత్నాలు చేస్తున్నాయి. దీనివల్ల కర్మాగారాలు నష్టాల్లో కూరుకుపోయి అసలు చెల్లింపులు చేసే అవకాశం లేక రైతులు నష్టపోవచ్చు.

ఎగుమతి అవకాశాలు తక్కువే

చెరకు విస్తీర్ణం, ఉత్పత్తిలో బ్రెజిల్ తర్వాత భారత్ రెండోస్థానాన్ని ఆక్రమిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత సగటు పంచదార వినియోగం ఏడాదికి ఒక్కరికి 22.23 కిలోలు ఉండగా 2025 నాటికి 32 కిలోలకు పెరగనుంది. పెరుగుతున్న పంచదార గిరాకీని పూరించడానికి ప్రస్తుతమున్న చెరకు ఉత్పత్తి 159 లక్షల టన్నుల నుంచి 232 లక్షల టన్నులకు పెరగాల్సి ఉంది. ఇంత ఉత్పత్తిని సాధించాలంటే సగటు దిగుబడి హెక్టారుకు ప్రస్తుతమున్న 70-75 టన్నుల నుంచి 140 టన్నులకు పెంచాలి.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ అంచనా ప్రకారం 2018లో చక్కెర ఉత్పత్తి 35 లక్షల టన్నులుగా ఉంది. దేశ అవసరాలకు 24 లక్షల టన్నులు పోగా 11 టన్నుల పంచదార నిల్వ ఉంటుంది. కొంతమేర ఎగుమతి చేసే అవకాశం ఉంది. కాని బ్రెజిల్, ఆఫ్రికా వంటి దేశాల్లో చెరకు సాగుఖర్చు, పంచదార ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉండటం, ప్రపంచీకరణ ప్రభావం వల్ల మనదేశం నుంచి పంచదార ఎగుమతికి అవకాశాలు అంత అనుకూలంగా లేవనే చెప్పాలి. గత కొన్నేళ్లుగా పంచదార ఉత్పత్తి పెరగడం, ఎగుమతులు అంతగా లేకపోవడం వల్ల నిల్వలు పెరిగి పంచదార పరిశ్రమ ఒడిదుడుకులను, గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. 2019లో కూడా 180-200 లక్షల టన్నుల పంచదార నిల్వ ఉండవచ్చనే అంచనా చక్కెర కర్మాగారాలకు, చెరకు రైతులకు చేదు అనుభవాన్నే మిగల్చనుంది.

పంచదార మద్దతు ధర

భారత ప్రభుత్వం పంచదార కనీస మద్దతు ధరను టన్నుకు రూ. 29 వేలుగా నిర్ణయించి, మార్కెట్ ధర పడిపోకుండా కాపాడింది. 2018 మే నెలలో టన్నుకు రూ. 26,500 ఉన్న పంచదార ధర ఎగుమతులు అవుతాయనే ఆశతో క్రమేణా రూ. 32,500 నుంచి రూ. 33,000 పెరిగి మళ్లీ తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో పంచదార ధరలు తగ్గుముఖం పట్టడంతో పంచదార ఎగుమతుల ఆశను నీరుగార్చాయి. నెలసరి పంచదార విడుదల కోటా ప్రవేశపెట్టడంతో పరిశ్రమలో పంచదార నిల్వలు పెరిగి, రైతులకు చెరకు బకాయిలు పేరుకుపోయి అటు ఫ్యాక్టరీలు, ఇటు రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ పరిస్థితులను చక్కబెట్టడానికి ప్రభుత్వం ముందుచూపుగా పంచదార కనీస మద్దతు ధరను టన్నుకు రూ. 29 వేలుగా నిర్ణయించింది.

వివిధ రాష్ట్రాల్లో చెరకు సాగు వ్యయం– ఆదాయ వివరాలు (రూ./హె.)

వివరాలు	ఆంధ్రప్రదేశ్	కర్ణాటక	మహారాష్ట్ర	ఉత్తర ప్రదేశ్
మొత్తం సాగు వ్యయం (నిర్వహణ +స్థిర వ్యయం)	1,86,032	1,02,707	1,90,423	1,00,335
స్థూల ఆదాయం (దిగుబడి+ ఉపఉత్పత్తి కలిపి)	2,20,661	1,34,249	1,94,508	1,59,242
కూలీ ఖర్చు	80,636	37,345	60,220	29,821
రోజువారీ కూలీ (రూ.)	274	221	192	159

చెరకు నుంచి ఇథనాల్ తయారీ

చెరకు మొలాసిస్ నుంచి లేదా చెరకు రసం నుంచి ఇథనాల్ తయారుచేసి పెట్రోల్‌తో కలిపి బ్రెజిల్ వంటి దేశాల్లో చాలా కాలం నుంచి వాడుతున్నారు. బ్రెజిల్‌లో సుమారు 25 శాతం వరకు ఇథనాల్‌ను పెట్రోల్‌తో కలిపి వాడుతున్నారు. పెట్రోల్‌ను ఇథనాల్‌తో కలిపి వాడటం వల్ల సహజ ఇంధనాలపై ఒత్తిడి తగ్గడమేగాక వాహనాల నుంచి చెడు ఉద్గారాలు తక్కువగా ఉండి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. వాహనాల ఇంధన సామర్థ్యం కూడా పెంపొందుతుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ దేశంలో 3 శాతం వరకు మాత్రమే ఇథనాల్‌ను కలుపుతున్నారు. ఇటీవలి కాలంలోనే భారత ప్రభుత్వం ఇథనాల్ కలపడాన్ని 10 శాతానికి పెంచింది. పంచదార పరిశ్రమను, రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో కేంద్ర పెట్రోలియం, పరిశ్రమల మంత్రిత్వశాఖ వారు నేరుగా చెరకు రసం, మొలాసిస్ నుంచి ఇథనాల్ ఉత్పత్తి చేసేవారికి ప్రోత్సాహక ధరను ప్రకటించింది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇథనాల్‌ను ఉత్పత్తి చేసి వినియోగించుకుంటే వాతావరణ పరిరక్షణతో పాటు చెరకు రైతులకు, చక్కెర పరిశ్రమకు మేలు జరుగుతుంది.

PROJECT REPORTS

మామిడి, దానిమ్మ, జామ, బొప్పాయి, అరటి, సపోట మొ॥ పండ్ల తోటలు, కూరగాయలు, పసుపు, అల్లం మొ॥ పంటల కొరకు డైరీ ఫామ్స్, పౌల్ట్రీ ఫామ్స్, గొర్రెలు, మేకల ఫామ్స్ కొరకు కోల్డ్ స్టోరేజీలు, గ్రీన్ హౌస్‌లకు, బ్యాంకు ఋణాలు మరియు సబ్సిడీల కొరకు కావలసిన సవివరమైన ప్రాజెక్ట్ రిపోర్టులు, ప్రభుత్వ, బ్యాంకు నిబంధనల ప్రకారము చేసి ఇవ్వబడును.

సంప్రదించండి

సంపద ఫామ్స్ & కన్సల్టెంట్స్, సికింద్రాబాద్ - 3

405, పంచశీల టవర్స్, పార్క్‌లేన్, M.G.రోడ్, 040 - 27721868, 7730016616, 9848203647

www.sampadafarms.com, sampadafarms@gmail.com

రైతులకు శుభవార్త

జి.కృష్ణారెడ్డి నర్సరీ

డిస్ట్రిబ్యూటర్స్ :
బి.కృష్ణారెడ్డి

భారత పరిశోధన కేంద్ర (NRCP) భగువ దానిమ్మ రకం

- మా వద్ద గ్రీన్ ఆపిల్ బేర్ / రెడ్ ఆపిల్ బేర్, అవ్వకాడు, లోగాన్, నక్షత్రకూటమి సంబంధించిన మొక్కలు, నవగ్రహకూటమి సంబంధించిన మొక్కలు
- తైవాన్ జామ రకాలలో తెల్లటి కండ కలిగిన 1/2 KG జామ KC9, పింక్ కండ కలిగిన జామ (Tissue Culture Plant) లభించును
- స్ట్రాబెర్రి జామ, చెర్రీ రుచి గల జామ, చైనా జామ
- డ్రాగన్ ఫ్రూట్స్ (వైట్ & రెడ్) (రుద్రాక్ష మరియు కదంభ మొక్కలు)
- ఎగ్‌ఫ్రూట్, లిచ్చిఫ్రూట్, రెడ్‌వాటర్ ఆపిల్, ఫ్యాషన్‌ఫ్రూట్, క్రీమ్‌ఫ్రూట్.
- నిమ్మ ఆల్‌టైం లెమన్, సీడ్‌లెస్ లెమన్, Tissue Plant లభించును
- మ్యాంగో-ఆల్‌టైం మ్యాంగో, పర్పుల్ మ్యాంగో సీడ్‌లెస్ మ్యాంగో, బంగినపల్లి మరియు అన్ని మామిడి రకాలు లభించును.

Jadcherla (To) Gangapur, Laxmi Chenna Keshava Swamy Temple Arch Opp (2 KM) Cherlapally Road
MAHABUBNAGAR Dist, Telangana-509301

నర్సరీ రూట్ మ్యాప్ కొరకు: గూగుల్ మ్యాప్‌లో GK1Farms సైట్‌ను చూడగలరు.

9666328231, 9618259433, 9440860536

సాగుఖర్చు తగ్గి, దిగుబడి పెరగాలంటే?

★ నాణ్యమైన దవ్వతోటల నుంచి చెరకు రకాల విత్తనాన్ని సేకరించి నాట వేయాలి.

★ చెరకులో చీడపీడల నివారణకు విత్తనశుద్ధి విధిగా పాటించడం.

★ యాంత్రిక విధానంలో చెరకులో కలుపు నివారించడంతోపాటు పంట మొలకెత్తక ముందు (విత్తిన 3 రోజుల్లోగా), మొలకెత్తిన తర్వాత (60-7 రోజులకు) రసాయనాలతో కలుపు నివారణ చేయాలి.

★ చెరకు సాగుచేసే నేలలో సేంద్రియ కర్బనాన్ని పెంచేందుకు చెరకు నాట్లకు ముందు పచ్చిరొట్ట పైర్లు పెంచి భూమిలో కలియదున్నడం లేదా చెరకు సాళ్లమధ్య అంతరపంటగా పచ్చిరొట్ట పంటలను సాగుచేసి నేలలో కలియదున్నాలి.

★ చెరకు విత్తిన 3-4 వారాలకు ఖాళీలను భర్తీచేసి నిర్దేశించిన మేరకు చెరకు మొక్కల సాంద్రత (చ.మీ.కు 5-6 మొక్కలు లేదా 10 గడలు) ఉండేలా చూడాలి.

★ చెరకులో అంతర పంటలైన మినుము, పెసర, సోయచిక్కుడు, దోస వంటి కూరగాయలను సాగుచేయాలి. దీనివల్ల కలుపు సమస్య తగ్గడమేగాక రైతుకు ఆదాయం చేకూరుతుంది.

★ చెరకులో పీకపురుగు, కాండం తొలిచే పురుగు వంటి వాటిని జీవ నియంత్రణ పద్ధతితో (ట్రైకోకార్డులు వాడి) నివారించాలి. దీనివల్ల సాగుఖర్చు త పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు.

★ చెరకులో బిందుసేద్యం ద్వారా 20 శాతం వరకు అధిక దిగుబడి, 2 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చు.

★ నేలలో సేంద్రియ కర్బనం పెంచడానికి, చెరకులో పోషక లోపనివారణకు ఎకరానికి 4 టన్నుల చెరకు మడ్డిని 10 టన్నుల పశువుల ఎరువును వినియోగించాలి.

★ చెరకు సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని 25 శాతం మే తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఎకరాకు అజటోబాక్టర్ 4 కిలోల ఫాస్ఫోబాక్టీరియా 4 కిలోల చొప్పున జీవన ఎరువులు వాడుకోవాలి.

★ తేమను సంరక్షించి, పీకపురుగు తాకిడితోపాటు, కలుపు నివారణకు ఎరాకు 1.3 టన్నుల చెరకు చెత్తను చెరకు నాటిన 3 నుంచి 30 రోజుల్లోగా సాళ్లమధ్య కప్పాలి.

★ కార్శీ చెరకులో మోళ్లు చెక్కడం, వరుసల మధ్య అంతరకృషి, ఖాళీలు నింపడం, సిఫారసు మేరకు ఎరువులు వాడటం, సకాలంలో కలుపు నివారణ సస్యరక్షణ వంటి మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి..



డా. ఎం.భరతలక్ష్మి
ప్రధాన శాస్త్రవేత్త, (చెరకు),
వ్యవసాయ పరిశోధనా స్థానం, అనకాపల్లి



రైతు సోదరులకు
"శక్తిమాన్" వారి శుభవార్త !
SHAKTIMAN®
MAKING AGRICULTURE MORE ECONOMICAL®
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ వారిచే సబ్సిడీ లభించును. జనరల్ రైతులకు 50%★, ఎస్సీ, ఎస్టీలకు 70%★
Square Baler
Mobile Shredder
★ షరతులు వర్తిస్తాయి
RAKSHAK BOOM SPRAYER 400 Ltrs
Post Hole Digger
Contact No's: 9701368587, 9701368588, 9701368589, 9701368583, 9701368586.
Tirth Agro Technology Pvt. Ltd.,
"SHAKTIMAN" Survey No.108/1, Plat No.B, NH-27,
Bhunava (Vi), Rajkot (Dt)., Gujarat. Pin : 360311.
☎ + 91(02827) 234567 + 91(02827) 270457
info@shaktimanagro.com www.shaktimanagro.com,
CIN : U72900GJ2000PTC 038435
ప్రపంచంలోనే అత్యధికంగా తయారు చేయబడుతున్న రోటరీ టిల్లర్ కంపెనీ

వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిలో నాబార్డు

వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిలో నాబార్డు విశిష్ట పాత్ర పోషిస్తోంది. నాబార్డు అంటే జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్. 1982లో స్థాపించిన నాబార్డు గత 36 ఏళ్లలో వివిధ సేవల ద్వారా దేశంలోని దాదాపు అన్ని గ్రామాలను స్పృశించింది. అన్నదాతలకు పంట రుణాలు, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, మత్స్యపాలన లాంటి వ్యవసాయ అనుబంధ పనులకు పెట్టుబడి రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ, గిడ్డంగులు, శీతల గిడ్డంగులకు రుణాలు, మహిళా సంఘాల అభివృద్ధి, వాటర్ షెడ్ కార్యక్రమాల ద్వారా వనరుల సంరక్షణ ఫాం (మాతోట) కార్యక్రమం ద్వారా గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు నిధులను చేకూర్చుతుంది. నాబార్డు చేపట్టే ప్రతి కార్యక్రమం వ్యవసాయ సంబంధమైనది లేదా గ్రామీణాభివృద్ధికి సంబంధించింది ఉంటుంది.



రుణ ప్రణాళిక

నాబార్డు ఏటా జిల్లాల వారీగా తమ జిల్లా అభివృద్ధి అధికారుల ద్వారా ఆయా జిల్లాలోని వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు, వ్యవసాయేతర వృత్తులు, సేవారంగాల అభివృద్ధికి అంచనాలను తయారు చేయిస్తుంది. దీనికి కావాల్సిన పెట్టుబడి, బ్యాంకుల నుంచి రుణాలు వంటి విషయాలను అంచనా వేసి, బ్యాంకు రుణ లక్ష్యాలను నిర్ణయిస్తారు.

జిల్లాల వారీగా తయారుచేసిన ఈ వార్షిక రుణ ప్రణాళికలను నాబార్డు రాష్ట్రస్థాయిలో జోడించి వార్షిక రుణపత్రాన్ని జారీ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వంలోని సంబంధిత విభాగాల అధిపతులతో, రాష్ట్రస్థాయి బ్యాంక్ అధికారులతో చర్చించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో వివిధ అంశాలకు రుణ లక్ష్యాలను నిర్దేశించడం, ప్రభుత్వ విభాగాలు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేస్తారు. సకాలంలో, సరైన మోతాదులో రుణాలు లభ్యం కావడానికి ప్రణాళిక ఎంతో దోహదపడుతుంది. ఈ వ్య స్థను మరింత పటిష్టంగా, లాభసాటిగా చేయడానికి రైతు నుంచి సూచనలు, సలహాలను సేకరించి పొందుపరి బాగుంటుంది.

రుణ వితరణ (రీ ఫైనాన్స్): నాబార్డు ప్రత్యక్షం రైతులకు రుణాలు ఇవ్వకపోయినా, రుణా లభ్యమయ్యే దిశగా గ్రామీణ ప్రాంతా రుణవితరణ చేసే బ్యాంకుల ఆర్థిక వన లను పెంచడానికి పునర్విత్త (రీ ఫైనాన్స్ సహాయం అందజేస్తుంది. దీనికి వాణిజ సహకార, గ్రామీణ బ్యాంకులన్నీ అర్హులే ఇటీవల సూక్ష్మరుణ సంస్థలకు, బ్యాంకేత ఆర్థిక సంస్థలకు కూడా రీఫైనాన్స్ అంద స్తుంది.

రెండు విధాలుగా రీఫైనాన్స్

స్వల్పకాలిక రీఫైనాన్స్‌గా పంట రుణాల పంటల మార్కెటింగ్‌కు ఇస్తారు. రైతులకి అవసరమయ్యే ఎరువులు, పురుగుమందుల విత్తనాలకిచ్చే రుణాలన్నీ ఈ పరిధిలో వస్తాయి. ఇక మార్కెటింగ్‌కి ఇచ్చే రీఫైనాన్ బ్యాంక్‌లే కాకుండా సహకార మార్కెటిం సమాఖ్యలు, పౌర సరఫరాలశాఖ మొదల సంస్థలకు ఇస్తారు.

2017-18లో నాబార్డు రాష్ట్ర సహకా బ్యాంకులకు రూ. 63,458 కోట్లు, గ్రామీ బ్యాంకులకు రూ. 16,246 కోట్ల స్వల్పకాలి రీఫైనాన్స్ అందజేసింది.

దీర్ఘ కాలిక రీఫైనాన్స్

వ్యవసాయరంగంలో ఉత్పత్తి, ఉత్పాదక పెరగాలంటే దీర్ఘకాలిక పెట్టుబడులు అ సరం. రైతులు తమ భూమిని అభివృ చేసుకోవడానికి ట్రాక్టర్, పవర్‌టిల్లర్ లాం

యంత్రాల కొనుగోలుకు, నీటి పారుదల వసతుల కల్పనకు, మోటార్ల విద్యు
ద్దీకరణకు లేదా ఎద్దులు, పాడి పశువుల కొనుగోలుకు దీర్ఘకాలిక రుణాలపై
ఆధారపడాల్సి ఉంటుంది. ఈ రుణాల వ్యవధి మూడేళ్ళ కంటే అధికంగా
ఉండటం వల్ల బ్యాంకులు కూడా ఈ రుణాలివ్వడానికి ముందుకు రావు. ఈ
పెట్టుబడి పెట్టకపోతే రైతు వ్యవసాయం చేయడం కష్టమవుతుంది.

రైతుల పెట్టుబడికి అవసరమైన రుణాలు అందించే ప్రక్రియలో భాగంగా
నాబార్డు బ్యాంకులకు వాటి వనరులను పెంచే విధంగా దీర్ఘకాలిక రీఫైనాన్స్
ఇస్తుంది. ఈ రీఫైనాన్స్ తీసుకోవడానికి కొన్ని నిబంధనలకు అనుగుణంగా
అన్ని బ్యాంక్‌లకు అర్హత ఉంది. ఇది బ్యాంక్‌లు ఇచ్చే రుణాలపై 95 నుంచి
100 శాతం వరకు ఉంటుంది. కొన్ని రకాల రుణాలపై నాబార్డు బ్యాంకులకు
వందకు వందశాతం రీఫైనాన్స్ ఇస్తుంది.

2017-18 ఆర్థిక సంవత్సరంలో నాబార్డు ఈ ఖాతా కింద రూ.65,240 కోట్లు
బ్యాంకింగ్ వ్యవస్థకి రీఫైనాన్స్‌గా ఇచ్చింది. దీంట్లో సింహభాగం అనగా రూ.
0 వేల కోట్లు వాణిజ్య బ్యాంకులు, రూ.11537 కోట్లు గ్రామీణ బ్యాంకులు
లబ్ధిపొందాయి. వివిధ రంగాల వారీగా పరిశీలిస్తే బ్యాంకులు వ్యవసాయ
యాంత్రీకరణకు రూ.6862 కోట్లు, పాడి పరిశ్రమకు రూ.3724 కోట్లు, భూమి
అభివృద్ధికి రూ.3561 కోట్ల రీఫైనాన్స్ ఇచ్చింది. ప్రాంతాల వారీగా చూస్తే దక్షి
ణాది రాష్ట్రాలు 42 శాతం, పశ్చిమ ప్రాంత రాష్ట్రాలు 23 శాతం, రీఫైనాన్స్
తీసుకోగా ఈశాన్య రాష్ట్రాల వాటా కేవలం ఒక శాతానికే పరిమితమైంది.

మహిళా స్వయం సహాయక సంఘాలు

1992లో కేవలం 500 మహిళా సంఘాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం
మార్చి 2018 నాటికి దేశమంతటా 87 లక్షల మహిళా స్వయం సహాయక
సంఘాలు బ్యాంక్‌లతో అనుసంధానమయ్యాయి. సగటున ప్రతి సంఘంలో
0 మంది పేద మహిళలు ఉన్నారనుకున్నా వీటి ద్వారా దేశంలోని దాదాపు
7 కోట్ల పేద మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థ పరిధిలోకి వచ్చారు.

కేవలం 2017-18 ఆర్థిక సంవత్సరంలోనే బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి రూ.
2.61 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ.47186 కోట్ల రుణం
మంజూరు చేసింది. 31 మార్చి 2018 నాటికి దేశంలో 50 లక్షల పైచిలుకు
సంఘాలకు రూ.75600 కోట్ల రుణం ఇచ్చారు. నాబార్డు నుంచి బ్యాంకులు
2017-18లో రూ.6981 కోట్ల రీఫైనాన్స్ తీసుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో
బ్యాంక్ శాఖల రుణాల్లో స్వయం సహాయక సంఘాల రుణాలు దాదాపు 35-
0 శాతం వరకున్నాయి. బ్యాంక్‌ల లాభాల్లో కూడా అంతే శాతం వాటా
స్వయం సహాయక సంఘాల నుంచి వస్తుంది.

మహిళా సంఘాల కార్యక్రమం ద్వారా నేడు వారిలో చక్కటి జాగరూకత
వచ్చింది. మహిళలు కూడా విద్య, వైద్య రంగాలపైన శ్రద్ధ చూపిస్తున్నారు.
సమాజంలో వారికి ఒక విశిష్టమైన గుర్తింపు ఏర్పడింది. ముఖ్యంగా ఈ కార్య
క్రమం దక్షిణాది రాష్ట్రాల్లో, బిహార్ లాంటి రాష్ట్రాల్లో ప్రగతి తక్కువేనని
ఒప్పుకోవాలి. మహిళా సంఘాల్లో ఆర్థిక లావాదేవీలు, సామాజిక అంశాల పట్ల
అవగాహన ఉండటం వల్ల తీసుకున్న రుణాలను సద్వినియోగం
చేసుకుంటున్నారు.

గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి

1995-96లో మొదలుపెట్టిన ఈ పథకం రాష్ట్రాల్లో నిధుల భారం వల్ల
పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, కొత్త ప్రాజెక్టులను ప్రారం
భించడానికి ఎంతో దోహదం చేసింది. కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణ మౌలిక సదు
పాయాల కల్పనలో నాబార్డు వాటా 20 శాతానికి మించి ఉంది. రాష్ట్ర ప్రభు
త్వాలు, పంచాయితీరాజ్ సంస్థలు దాదాపు 30 అంశాల కింద ఈ నిధి నుంచి
రుణాల్ని పొందే అవకాశముంది.

ఇప్పటి వరకు గ్రామీణాభివృద్ధి నిధి కార్యక్రమ పరిధిలో 6.42 లక్షల
ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రా
లు మంజూరు చేసిన రుణం రూ.3,15,214 కోట్లు. వీటిలో నాబార్డు రూ.
2,28,673 కోట్లు పంపిణీ చేసింది.

వాటర్‌షెడ్ కార్యక్రమాలు

ప్రకృతి వనరులైన నేల, నీటిని పరిరక్షించే ఉద్దేశ్యంతో నాబార్డు వాటర్‌షెడ్ కార్యక్రమాలను చేపట్టింది. ప్రత్యేకంగా వాటర్‌షెడ్ అభివృద్ధి నిధిని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో 2018 మార్చి 31 నాటికి 2741 ప్రాజెక్ట్‌లకు రూ.1904 కోట్లను మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా వివిధ రాష్ట్రాల్లో 20.35 లక్షల హెక్టార్లకు సాగు విస్తరించింది. నాబార్డ్ వాటర్‌షెడ్ కార్యక్రమంలో గ్రామాల్లోని ప్రజలందరినీ భాగస్వాములను చేయడం వల్ల ఫలితాలు చాలా బాగున్నాయి.

* గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయోత్పత్తులను నిల్వ చేసుకోవడానికి గోదాముల నిర్మాణానికి పెద్దఎత్తున సహాయం చేస్తోంది. అలాగే పేదల ఇళ్ళ నిర్మాణానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజనకు కూడా నాబార్డు ఆర్థిక సహాయం అందజేస్తుంది.

* నిధుల కొరత వల్ల ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి చేసుకోగలుగుతున్నాయి. ఇంకా ఎన్నో గ్రామాల్లో అత్యావశ్యకమైన మౌలిక వసతులు లేవు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడం, ఎక్కువ నిధులు కేటాయించడం వంటివి అవసరం. భారత ప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంకు ఈ విషయంలో చొరవ చూపించాలి.

గత 36 ఏళ్లలో నాబార్డు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. వాటిలో రైతు క్లబ్బుల కార్యక్రమం, వాటర్‌షెడ్ పథకం, 'పాడి' కార్యక్రమం ముఖ్యమైనవి.

VARSHA®

వర్ష బయోసైన్స్ అండ్ టెక్నాలజి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రైతులందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

క్రింద సూచించిన అత్యుత్తమ నాణ్యత కలిగిన
సేంద్రీయ ఉత్పత్తుల కోసం మమ్మల్ని సంప్రదించండి

జీవ శిలీంద్రనాశినులు
1) ట్రైకోడెర్మా విరిడి
2) సూడోమోనస్ ఫ్లోరోసెన్స్

జీవ నులిపురుగు నాశినులు
1) పాసిలోమైసిస్ లిలెసినెస్
2) ట్రైకోడెర్మా హర్జియానం

జీవ కీటక నాశినులు
1) బాసిల్లస్ తురింజెనెసిస్
2) మెటారైజియం అనిసోప్లియె
3) వెర్టిసిల్లియం లేఖని

జీవ ఎరువులు
1) అజోటోబాక్టర్
2) అజోస్పైరిలం
3) ఫాస్ఫో బాక్టీరియా
4) రైజోబియం
5) అసిటోబాక్టర్
6) కె బాక్టీరియా
7) జింక్ బాక్టీరియా
8) బయో ఎన్ పి కె
9) బయో పి కె
10) బయో ఎన్ కె

ఆక్వా కల్చర్
1) ఒమేగా ఆక్వా

ఉత్పాదకులు
వర్ష బయోసైన్స్ అండ్ టెక్నాలజి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
వినయ్ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500059, ఇండియా.
ఇ మెయిల్: customercare@varshabioscience.com
కస్టమర్ కేర్ ఫోన్: +91 40 24071787, +91 9441804911

గిరిజనాభివృద్ధి నిధి

గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నాబార్డు ప్రత్యేకంగా 'గిరి జన అభివృద్ధి నిధిని' ఏర్పాటుచేసి, అక్కడి రైతులకు సుస్థిర జీవనోపాధిని కలి గించే విధంగా కృషిచేస్తోంది. ఎంపిక చేసిన గిరి జన రైతులకు ఒక ఎకరా పొలంలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేయడానికి ఆర్థిక సహాయం అందిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం 'మాతోట'గా సుపరిచితం. ఆంధ్రప్రదేశ్‌లో 53 మాతోట కార్యక్రమ ప్రాజెక్టులతో దాదాపు 38 వేలమంది గిరిజనులు, తెలంగాణలో 32 ప్రాజె క్టులతో దాదాపు 20 వేల కుటుం బాలు పాల్గొంటున్నాయి.

రైతు క్లబ్బులు

ఔత్సాహిక, ప్రగతిశీల రైతులు ఎవరైతే బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ప్రగతి మార్గాన పయనిస్తున్నారో వారంతా నాబార్డు సాయంతో రైతు క్లబ్బులను ఏర్పాటు చేసుకోవచ్చు. రైతులకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయడా నికి ఇది చక్కని వేదిక. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ సంబంధమైన అభివృద్ధి క్యాక్రమలేవైనా చేపట్టవచ్చు.

రైతులకు అవసరమైన శిక్షణ, క్షేత్రపర్యటన, సాంకేతిక విషయాలను అందుకునే విధంగా రైతులను తీర్చిదిద్దడానికి, నాబార్డు నుంచి మూడేళ్ల ఆర్థిక సహాయం లభిస్తుంది. దేశంలో దాదాపు లక్ష పైచిలుకు రైతు క్లబ్బులు నాబార్డు ఆర్థిక సహాయంతో స్థాపించబడ్డాయి. ఈ మధ్యనే నాబార్డు క్రిషక్ సారథి అనే పోర్టల్ ద్వారా రైతుక్లబ్బుల కార్యక్ర మాన్ని అందరికి తెలిసేలా కృషి చేస్తోంది. ఇప్పటిదాకా ఈ పోర్టల్‌లో దాదాపు 24వేల రైతుక్లబ్బుల వివరాలు నమోదయ్యాయి.

నూతన కార్యక్రమాలు

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు

వ్యవసాయంలో సంక్షోభాన్ని తట్టుకోవాలన్నా, సమస్యలను తగ్గించుకోవా లన్నా చిన్న, సన్నకారు రైతులు సంఘటితమై ఉమ్మడిగా ముందుకు వెళ్ళాలి. దీనివల్ల మార్కెట్ వ్యవస్థలో నిలదొక్కుకోగలుగుతారు. సంఘటితంగా మార్కెట్లోకి వెళ్ళినప్పుడు వారి ఉత్పత్తినంతా ఉమ్మడిగా ఉంచడం వల్ల అధిక ధరను పొందే అవకాశం ఉంటుంది. రైతులను సంఘటితం చేయాల్సిన ఆవ శ్యకతను గుర్తించి గత 5-6 ఏళ్లుగా నాబార్డు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుకు ఎంతో కృషిచేస్తోంది. గత మూడేళ్ళలో నాబార్డు 4 వేల నూతన రైతు ఉత్పత్తిదారుల సంఘాల స్థాపనకు సహాయం అందజేసింది. వచ్చే రెండేళ్ళలో మరో 5 వేల సంఘాలను ఏర్పాటు చేయనుంది.

వాతావరణ మార్పులకు అనువైన వ్యవసాయం

రైతులను, వ్యవసాయరంగాన్ని ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుంచి రక్షించేందుకు నాబార్డు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టింది. పలు అంతర్జాతీయ నిధులను జాతీయస్థాయిలో నిర్వహణ బాధ్యతను నాబార్డు తీసుకుంది. ఈ నిధుల కింద 35 వాతావరణ మార్పుల అన్వయ వ్యవసాయ ప్రాజెక్టులకు రూ.1593 కోట్లను మంజూరు చేసింది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులను బట్టి చూస్తే...ఇది కేవలం చిన్న ప్రారంభం మాత్రమే.

భవిష్యత్ ఎజెండా:

చాలా రాష్ట్రాల్లో వ్యవసాయం సంక్షోభ స్థితిలో ఉంది. ఇంకా రైతుల ఆత్మ హత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నాబార్డు చేయాల్సింది ఎంతో ఉంది. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యసాధనలో కూడా నాబార్డు పాత్ర ఇతోధికంగా ఉండాలి. ఈ నేప థ్యంలోనే భారత ప్రభుత్వం నాబార్డు అధీకృత వాటాధనాన్ని రూ.5 వేలకోట్ల నుంచి రూ.30 వేలకోట్లకు పెంచింది. నాబార్డు మీద ప్రభుత్వానికున్న విశ్వా సానికిది ప్రతీకగా చెప్పవచ్చు.

* అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. వాణిజ్యధోరణిల పడకుండా అభివృద్ధి బ్యాంక్‌గా ఉన్న స్థానాన్ని పదిలపరుచుకోవాలి.

* విస్తరణ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల సంక్షోభ పరిస్థితుల మధ్య సాగ ఊగిసలాడుతోంది. చాలామంది రైతులు వ్యవసాయాన్ని వీడి ఇతరరంగాల వైపు వెళుతున్నారు. దీంతో ఆహారభద్రత కూడా ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి ఉత్పన్నమవుతోంది. ఈ సమస్యలను అధిగమించడానికి నాబార్ కృషిచేయాలి.

* కొన్ని దశాబ్దాలుగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడక పెరగడం వల్ల నేల, నీరు విషపూరిత మవడమేగాక సామర్థ్యాన్ని కోల్ తున్నాయి. అందుకు ఎన్నో ప్రత్యామ్నాయాలున్నా వాటి విశ్వసనీయత రైతులకు సందేహాలున్నాయి. నాబార్డు ఇలాంటి వాటిని సమీక్ష చేసి రైత లకు మార్గదర్శకం చేయాలి.

* రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేశారు. కానీ, ఈ సంఘాలక బ్యాంకురుణాలు సరిగా అందడం లేదు. వీలైనంత త్వరగా నాబార్డు రిజర్వుబ్యాంక్‌ల ద్వారా వారికి రుణాలిచ్చే విధంగా పాలసీని తీసుకురావాలి ప్రస్తుతం బ్యాంకులు స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తున్నట రైతు సంఘాలకు రుణాలిచ్చే విధంగా చూడాలి.

* నాబార్డు చొరవతో మహిళా సంఘాలకు రుణాలు ప్రపంచంలోనే అతిపె సూక్ష్మరుణ కార్యక్రమం అయింది. ఈ కార్యక్రమం దక్షిణాది రాష్ట్రాల్లో విజయ వంతమైనంతగా ఇతర రాష్ట్రాల్లో కాలేదు. నాబార్డు ఈ కార్యక్రమాన్ని మిగత రాష్ట్రాల్లో అభివృద్ధి చెందేలా చొరవ తీసుకోవాలి. పేదరిక నిర్మూలనలో ఎం ముఖ్యపాత్ర పోషించిన ఈ కార్యక్రమంలో ప్రతి మహిళా భాగస్వామ్య పొందేలా కృషిచేయాలి.

* సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి నాబార్డు ఎన్నో కార్యక్రమాల చేపట్టింది. అయినా ప్రాథమిక వ్యవసాయ రుణసహకార సంఘాల పరిస్థి సరిగా లేదనే చెప్పాలి. లక్షకు పైగా ఉన్న ఈ సంఘాలకు వర్తించేలా విధివిధానం లేకపోవడం శోచనీయం. సహకార సంఘాల కంప్యూటరీకర కూడా చాలా వెనుకబడి ఉంది. భారత ప్రభుత్వం రెండేళ్ళ క్రితం రూ.190 కోట్ల నిధులిచ్చినా ఇంకా ముందడుగు పడలేదు. నాబార్డు దీనిపై దృష్టి సార చాల్సిన అవసరం ఉంది. వీలైనంత త్వరలో సహకార సంఘాల కంప్యూట కరణ పూర్తిచేసి వాటిపై విశ్వసనీయత పెంచాలి.

* ప్రాథమిక సహకార సంఘాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్య మాన్ని చేపట్టి, వచ్చే అయిదేళ్లలో అన్నిసంఘాలు లాభదాయకంగా ప చేసేలా చొరవ తీసుకోవాలి.

* గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేలా నాబార్డు గ్రామీ సంతల కార్యక్రమాన్ని మళ్ళీ ప్రోత్సహించాలి.

* నాబార్డు తన ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలైన వాటర్‌షెడ్, వాడి కా క్రమాలను ఇతోధికంగా చేపట్టాలి.

నాబార్డు ప్రప్రథమ ఛైర్మన్ కే.శే. రామకృష్ణయ్య ఆశించిన విధంగా వ్య సాయ గ్రామీణాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, దేశాన్ని అ వృద్ధిపథంలో నడిచేవిధంగా నాబార్డు కృషిచేస్తుందని ఆశిద్దాం...



పాలాది మోహనయ్య
విశ్రాంత చీఫ్ జనరల్ మేనేజర్,
నాబార్డు.


www.cutm.ac.in
B.Sc
Agriculture
Our agriculture courses come with
plenty of field experience.
To be part of a B.Sc course, call: 8260077222
B.Sc COURSES OFFERED: B.Sc | B.Sc (Horticulture) | B.Sc (Agriculture)
B.Sc (Fishery Sciences) | B.Sc (Lab Technology) | B.Sc (Ayurveda Science)
B.Sc (Optometry) | B.Sc (Radiology)
B.Tech COURSES OFFERED: Aerospace | Civil | Mechanical | Agriculture
Computer Science | Electrical | Mining | Electrical & Electronics
Biotechnology | Electronics & Communication | Dairy Technology
ज्ञानस्य संयोगाय वितरणाय च
CONNECTING THROUGH KNOWLEDGE
LEARN
THE WORLD
Centurion
UNIVERSITY
NAAC "A" GRADE, UGC & AICTE APPROVED
Campuses: Bhubaneswar, Paralakhemundi, Visakhapatnam, Bolangir, Rayagada & Chatrapur

విలువ జోడిస్తే సిరి ధాన్యాలే!

భారతదేశంలో అనాదిగా రైతులు పండిస్తున్న సంప్రదాయ పంటల్లో చిరుధాన్యాలు ప్రధానమైనవి. మారుతున్న ఆహార అలవాట్ల వల్ల ప్రజల్లో ఎదురవతున్న ఆరోగ్య సమస్యల నుంచి బయటపడటానికి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రభుత్వ విధానాల వల్ల మానవాళి చిరుధాన్యాలకు బదులుగా వరి, గోధుమ లాంటి ఆహారధాన్యాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీనివల్ల మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, జీర్ణకోశ వ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చిరుధాన్యాల్లో ఉన్న పోషక విలువల వల్ల వీటిని తిరిగి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

చిరుధాన్యాల సాగు

చిరుధాన్యాల్లో ముఖ్యంగా జొన్న, కొర్ర, సజ్జ, రాగి, అరిక, సామ, వరిగ, ఊద లాంటి పంటలు ఉన్నాయి. దేశంలో ఈ పంటలు 14.72 మిలియన్ హెక్టార్లలో సాగవుతూ, ఏటా 16.12 మి.ట. ఉత్పత్తవుతున్నాయి. ఆహారధాన్యాల ఉత్పత్తిలో ఇది దాదాపు 10 శాతం. తెలుగు రాష్ట్రాల్లో కూడా చిరుధాన్యాలను వివిధ ప్రాంతాల్లో పండించడమే గాక ఆహారంగా కూడా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో, వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో వీటి సాగు, వినియోగం అధికంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో చిరుధాన్యాలు 2.02 ల.హె.లో సాగవుతూ, ఏడాదికి 3.34 ల.ట. ఉత్పత్తి సాధిస్తున్నారు. తెలంగాణలో 1.38 ల.హె.లో సాగవుతూ, 1.29 ల.ట. ఉత్పత్తవుతున్నాయి.

వరితో పోల్చితే చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలున్నాయి. వీటిలో అధిక మాంసకృత్తులతో పాటుగా మంచి అమైనో ఆమ్లాలుంటాయి. పిండి పదార్థాలు తక్కువగా ఉండి అధిక పీచుపదార్థాలుంటాయి. రాగిలో కాల్షియం అధిక మోతాదులో ఉంటుంది. వీటిలో భాస్వరం ప్రొటీన్ ఉండదు. గ్లూటెన్ అలర్జీ గల వారికి చిరుధాన్యాలు మంచి ఆహారం. వీటిని ఇప్పుడు సిరిధాన్యాలు లేదా పోషకాలుగల ధాన్యాలుగా అభివర్ణిస్తున్నారు.

సాగు తగ్గటానికి కారణాలు

గతంలో చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని ఎక్కువగా తినేవారు. కానీ, 1980 దశకం తర్వాత వరి, గోధుమ లాంటి ధాన్యాలను ప్రభుత్వం చౌకడిపోల ద్వారా అతి తక్కువ ధరకు అందించడం వల్ల చిరుధాన్యాల వాడకం నెమ్మదిగా తగ్గిపోయింది. ఇతర పంటలతో పోల్చినప్పుడు దిగుబడులు తక్కువగా రావడం వల్ల కూడా రైతులు ఈ పంటల సాగుకు మొగ్గు చూపడం తగ్గింది. అధిక దిగుబడి వంగడాలు విడుదల చేసినప్పటికీ రైతులకు ఈ నూతన వంగడాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల వివిధ చిరుధాన్యాల్లో ఉత్పాదకత తక్కువగా ఉంటోంది. అత్యల్ప వర్షపాతం కలిగి, తక్కువ సారవంతమైన నేలల్లో ఈ పంటలు పండించడం వల్ల దిగుబడులు పడిపోతున్నాయి.

చిరుధాన్యాలు సాగుచేసే రైతులు తగిన మోతాదులో ఎరువులు వేయకపోవడం, అవసరమైన మేరకు సస్యరక్షణ చేపట్టకపోవడం వల్ల కూడా పంట దిగుబడులు ఆశించిన మేరకు నమోదు కావట్లేదు. వర్షాధార పరిస్థితులు, ఆలస్యంగా విత్తుకోవడానికి అనువైన రకాలు అందుబాటులో లేకపోవడం కూడా తక్కువ దిగుబడులకు కారణాలు. ప్రధాన పంటలను సాగుచేసినంత శ్రద్ధగా చిరుధాన్యాలను రైతులు సాగు చేయకపోవడం వల్ల మంచి దిగుబడి సామర్థ్యం గల రకాలు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులు సరైన యాజమాన్యం పాటించకపోవడంతో దిగుబడులు పెరగడం లేదు.

సాగులో మెలకువలు

చిరుధాన్య పంటల్లో అధిక దిగుబడి సాధనకు మంచి రకాల ఎంపికతో పాటు ఆధునిక సాగు పద్ధతులు పాటించాలి.

జొన్న

ఖరీఫ్ జొన్నను జూన్‌లో, మాఘీ జొన్నను సెప్టెంబర్‌లో, సాధారణ రబీని అక్టోబరులో, లేట్ రబీని నవంబర్‌లో, వేసవిపంటగా జనవరిలో విత్తాలి. **ఖరీఫ్‌లో సాగుకు** PSV-1, పాలెం-2, CSV-13, 15, శ్రీశైలం (PSV-56) రకాలు: CSH-9, 14, 16, 18 సంకర రకాలు; **మాఘీ/రబీలో సాగుకు** NTJ-1, 2, 3, 4, N-13, 14, CSV-14R, 216-R, M-35-1, MJ-278 (కిన్నెర) రకాలు: CSH-13R, 15-R సంకర రకాలు అనుకూలం. ఈ రకాలన్నీ 110 - 115 రోజుల్లో పంటకొచ్చి ఎకరాకు రకాలు 10-12 క్వింటాళ్లు, సంకర రకాలు 12-17 క్వింటాళ్ల దిగుబడినిస్తాయి. **సాగు:** ఎకరాకు 4 కి.విత్తనం వాడి 45×12-15 సెం.మీ. ఎడంగా విత్తాలి. థయోమిథాగ్జమ్/ కాప్టాన్ (3 గ్రా./కిలో)తో విత్తనశుద్ధి చేయాలి. ఎకరాకు 4 ట. పశువుల ఎరువుతో పాటు నీటివసతి కింద 32-40+24+16, వర్షాధారంగా 24-32+16+12 కిలోల చొప్పున నత్రజని + భాస్వరం + పొటాష్‌నిచ్చే ఎరువులు వాడాలి.

సజ్జలో

ICTP-8203, రాజ్-171, ICMV-221 రకాలు, ICMH-356, HHB-67, RHB-121, PHB-3 సంకర రకాలు

విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ

చిరుధాన్యాలను నేరుగా ధాన్యంగా అమ్మితే క్వింటాలుకు రూ. 1000-3000 వరకు మాత్రమే ధర లభిస్తుంది. వీటినుంచి వెంటనే వండటానికి అనువైన పిండి, రవ్వ, జావ, వివిధ చిరుధాన్యాల పిండి, అటుకులు, సేమియా, పాస్తా లాంటి ఎన్నో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానాలను శాస్త్రవేత్తలు రూపొందించారు. వెంటనే తినడానికి అనువైన ఉత్పత్తులైన మురుకులు, నిప్పట్లు, లడ్డు, పాయసం, పలావ్, వడియాలు, బిస్కెట్లు మొదలైన వాటిని కూడా తయారు చేయవచ్చు. మహిళా రైతులు వీటి తయారీలో శిక్షణ పొంది చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేస్తే 30-100 శాతం అధిక ధరలకు అమ్మి ఎక్కువ లాభం పొందవచ్చు.

ఉదా: కొర్ర, సామ, ఊద, అరిక లాంటి పంటలను బియ్యం చేసి అమ్మితే కిలోధర రూ. 60-120 వరకు గిట్టుబాటవుతుంది. బిస్కెట్స్, లడ్డు, మురుకులు వంటి పదార్థాల తయారీలో కిలోకు రూ. 100 ఖర్చుతో మార్కెట్లో రూ. 160 నుంచి రూ. 250 వరకు సంపాదించవచ్చు. కాబట్టి రైతులు ధాన్యాన్ని యథాతథంగా అమ్మకుండా, విలువ జోడించి ఆహారోత్పత్తులు తయారుచేసి అమ్మితే అధిక లాభాన్ని పొందుతారు.

్నాయి. ఇవన్నీ 75-85 రోజుల్లో పంటకొచ్చి ఎకరాకు రకాలు 8-10, సంకర రకాలు 10-15 క్విం. దిగుబడినిస్తాయి. **సాగు:** ఖరీఫ్‌లో జూన్-జులై, వేస విలో జనవరిలో విత్తాలి. ఎకరాకు 1.6 కి. విత్తనం వాడి 45×12-15 సెం. మీ. ఎడంగా విత్తాలి. ఎకరాకు 24కి. నత్రజని + 12కి. భాస్వరం + 8 కి. పొటాష్‌నిచ్చే ఎరువులు వాడాలి. వెర్రికంకి తెగులు రాకుండా ఆప్రాన్ 35 ఎస్.డి. (6 గ్రా./కి.)తో విత్తనశుద్ధి చేసి, పైరుపై రిడోమిల్ (1 గ్రా./లీ.) పిచికారి చేయాలి. తేనెబంక తెగులుకు పైరు పూతదశలో మాంకోజెబ్ (2.5 గ్రా./లీ.) లేదా కార్బెండాజిమ్) (1గ్రా./లీ.) పిచికారి చేయాలి.

రాగి (చోడి)

ఖరీఫ్‌లో జూన్-ఆగస్టు, రబీలో నవంబరు-డిసెంబరు, వేసవి పంటగా జన వరి-ఫిబ్రవరిలో విత్తాలి.

రకాలు: మారుతి, సూరజ్, చంపావతి స్వల్పకాలిక రకాలు, గోదావరి సప్తగిరి, భారతి, కళ్యాణి, శ్రీచైతన్య, వకుళ మధ్యకాలిక రకాలు, హిమతెల్లగింజ రకం అనువైనవి.

సాగు: ఎకరాకు నారుపెంచి నాటితే 2 కిలోలు, వెదజల్లే పద్ధతిలో 3 కిలోల విత్తనం వాడాలి. సాళ్లలో 15-20×10 సెం.మీ. ఎడంగా నాటాలి. ఎకరాకు

100 గ్రా. చిరుధాన్యాల్లో ఉండే పోషకాల వివరాలు

ధాన్యం	ఖనిజాలు (గ్రా.)	పీచు (గ్రా.)	మాంస కృత్తులు(గ్రా.)	పిండి పదార్థాలు (గ్రా.)	నయాసిన్ మై.గ్రా.	రెబోఫ్లేవిన్ మై.గ్రా.	థయమిన్ మై.గ్రా.	కెరోటిన్ మై.గ్రా.	ఇనుము మై.గ్రా.	సున్నం (గ్రా.)	పాస్ఫరస్ (గ్రా.)
కొర్ర	3.3	8.0	12.3	60.6	0.7	0.11	0.59	32	6.3	0.03	0.29
ఊద	4.4	9.8	6.2	65.5	1.5	0.08	0.31	0	2.9	0.02	0.28
అరిక	2.6	9.0	6.2	65.6	2.0	0.09	0.33	0	2.9	0.04	0.24
సామ	1.5	9.8	13.7	65.5	1.5	0.07	0.30	0	2.8	0.02	0.28
అండుకొర్ర	4.21	12.5	11.5	69.37	18.5	0.027	3.2	0	0.65	0.01	0.47
సజ్జ	2.3	1.2	11.6	67.1	2.3	0.05	0.33	132	8.0	0.05	0.35
రాగి	2.7	3.6	7.1	72.7	1.1	0.19	0.42	42	5.4	0.33	0.27
వరిగ	1.9	2.2	12.5	68.9	2.3	0.18	0.20	0	5.9	0.01	0.33
జొన్న	1.6	1.3	10.4	72.4	1.8	0.13	0.37	47	4.1	0.03	0.28
మొక్కజొన్న	-	2.7	11.1	66.2	1.4	0.10	0.42	90	2.1	0.01	0.33
గోధుమ	1.5	1.2	11.8	76.2	5.0	0.17	0.35	64	5.3	0.05	0.32
వరి బియ్యం	0.6	0.2	6.9	79.0	1.2	0.06	0.06	0	1.0	0.01	0.11

24+12+8 కిలోల నత్రజని + భాస్వరం + పొటాష్ ఎరువులు వాడాలి.
సస్యరక్షణ: అగ్గితెగులుకు కార్బెండాజిమ్ (1 గ్రా./లీ.) కాండందొల్చు పురుగుకు క్లోరోపైరిఫాస్ (2.5 మి.లీ./లీ.) పిచికారి చేయాలి.

కొర్ర

జూన్-జులై(ఖరీఫ్), జనవరి (వేసవిలో) విత్తాలి. శ్రీలక్ష్మీ, సూర్యనంది, ఎస్.ఐ.ఎ-3085, 3156, ప్రసాద్, నరసింహరాయ, కృష్ణదేవరాయ రకాలున్నాయి. 75-85 రోజుల్లో పంట వచ్చి ఎకరాకు 10-12 క్వింటాళ్ల దిగుబడినిస్తాయి. ఎకరాకు 2 కి. విత్తనం వాడి 22.5 సెం.మీ. ఎడంగా సాళ్లలో గొర్రుతో విత్తాలి. ఎకరాకు 16+8+8 కి. చొప్పున నత్రజని + భాస్వరం + పొటాష్ ఎరువులు వాడాలి.

సామ

ఖరీఫ్‌లో జూన్-జులైలో విత్తాలి. కో-2, ఒ.ఎల్.ఎం-203, 36, 20 రకాలు అనుకూలం. ఇవి 100-150 రోజుల్లో కోతకు వస్తాయి. ఎకరాకు 3 కి. విత్తనం వాడి కార్బెండాజిమ్/ కాప్టాన్‌తో విత్తనశుద్ధి చేసి 20×7.5 సెం.మీ. ఎడంగా గొర్రుతో విత్తాలి. ఎకరాకు 8 కిలోల చొప్పున నత్రజని + పొటాష్ + భాస్వరం ఎరువులను వాడాలి.

గమనిక: **జొన్నలో** ఎన్.జె-2467 (తెల్లజొన్న), **సజ్జలో** ఎ.బి.హెచ్-6 (హైబ్రిడ్), **రాగిలో** పి.పి.ఆర్-1012, వి.ఆర్-988, 1076, పి.ఆర్-1045, **కొర్రలో** ఎస్.ఐ.ఎ-3222, 3223 రకాలు చిరుసంచుల దశలో ఉన్నాయి.

సాగు ప్రోత్సహించేదెలా?

చిరుధాన్యాలు అధిక పోషక విలువలతో పాటు, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలు. ఇవి తక్కువ రోజుల్లో, తక్కువ వర్షపాతంలో కూడా అధిక దిగుబడినిస్తాయి. కాబట్టి చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

★ చిరుధాన్యాలను ప్రధాన పంటలతో పాటుగా అంతరపంటలుగా పండించుకోవచ్చు. ఉదా: కందిపంటలో రాగి, కొర్ర, సామ, సజ్జ, జొన్న పైర్లను అంతర పంటలుగా వేసుకొని అధిక దిగుబడులతో పాటు అధిక ఆదాయం పొందవచ్చు.

★ కొర్ర, సజ్జ లాంటి స్వల్పకాలిక పంటలను తొలకరిలో సాగుచేసి తర్వాత శనగ సాగుచేస్తే కనీసం ఎకరాకు రూ.5-6 వేలు అదనపు ఆదాయం పొందవచ్చు. అలాగే వరి తర్వాత నేలను దున్నకుండా నేరుగా జీరోటిల్లేజ్ పద్ధతిలో జొన్న, కొర్ర, రాగి పంటలు సాగు చేసుకోవడం వల్ల అధిక నికరాదాయం వస్తుందని పరిశోధనల్లో తేలింది.

★ చిరుధాన్యాల వినియోగం పెంచడానికి పలు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు రుజువు చేశారు. వివిధ చిరుధాన్యాలతో వెంటనే తినడానికి వీలుగా ఉండే బిస్కెట్లు, మురుకులు, నిప్పట్లు, పేలాలు వంటి ఎన్నోరకాల పిండివంటలు రుచికరంగా తయారుచేసే పద్ధతులున్నాయి. వెంటనే వండుకోవడానికి వీలయ్యే పిండి, రవ్వ, సేమియా, పాస్తా అటుకులు లాంటి ఎన్నో ఉత్పత్తులు కూడా అందుబాటులోకి తెచ్చారు.

★ ఇవన్నీ ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. చిరుధాన్యాలను పండించే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అలాగే రైతులకు చిరుధాన్య విత్తనాలను రాయితీపై అందించి, వారు పండించిన పంటలను నేరుగా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలి.

★ చిరుధాన్యాల పొట్టుతీసే యంత్రాలను రాయితీపై గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. వీటితో పాటుగా రవ్వ, సేమియా, పాస్తా ఇతర ప్రాసెసింగ్ యంత్రాలను కూడా రైతులకు అందుబాటులో ఉంచాలి.

★ చిరుధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రభుత్వానికి, దుకాణాల ద్వారా ప్రజలకు అతి తక్కువ ధరకు పంపిణీ చేయాలి. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో పాఠశాలల్లో చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని విద్యార్థులకు విధిగా అందించాలి. వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా వీటిని రోగులకు ఆహారంగా అందించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

★ చిరుధాన్యాలతో వ్యాపార ఉత్పత్తులను తయారుచేసే వారిని ప్రోత్సహిస్తూ రాయితీతో కావాల్సిన యంత్ర సామగ్రిని, మార్కెటింగ్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలి.

యాంత్రీకరణ పెరగాలి...

చిరుధాన్యాల సాగులో యాంత్రీకరణకు అవసరమైన పనిముట్లను తయారుచేసి రైతులకు అందించాలి. వివిధ చిరుధాన్య పంటల్లో అధిక దిగుబడినిచ్చే రకాల విత్తనాలను ఉత్పత్తిచేసి రాయితీ ధరల్లో అందిస్తే రైతులు అధిక దిగుబడులను సాధించే వీలుంటుంది. అలాగే ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి. చిరుధాన్యాలను ఎండబెట్టడం, నూర్చడం నిల్వ ఉంచడానికి తగిన అవసరాలు కల్పించాలి. ఈ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రైతులు చిరుధాన్యాల సాగుకు ముందుకు వస్తారు. ఇలా చేస్తే సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకత పెరగడంతో పాటు, వాటి వి

యోగం కూడా పెంచడానికి అవకాశం ఉంటుంది. తద్వారా ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలను ప్రజలకు అందించడానికి వీలవుతుంది.

ఉపాధి అవకాశాలు

చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీకి ప్రభుత్వ సంస్థలు, కృషివిజ్ఞాన కేంద్రాలు, ప్రభుత్వేతర సంస్థలు, కేంద్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థలు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమాల్లో నైపుణ్యం సంపాదించి స్వయం సహాయక మహిళా బృందాలు, గ్రామీణ మహిళా రైతులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఈ ఉత్పత్తులను తయారుచేసి ప్రజలకు పోషక విలువలు కలిగిన, రుచికరమైన ఆహారోత్పత్తులను అందించడమే కాకుండా, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పి ఉపాధితో పాటు అధిక ఆదాయం పొందవచ్చు. వివిధ ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు రైతులకు రుణసదుపాయం కల్పించి ప్రోత్సహించాలి.

మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి భవిష్యత్తులో చిరుధాన్యాల సాగును ఇంకా పెంచుకోవాలి. పోషక విలువలు గల ఆహార పదార్థాలను ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలి. వ్యవసాయ, గృహవిజ్ఞాన శాస్త్రవేత్తలు, వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు సమన్వయంతో పనిచేసి చిరుధాన్యాల ఉత్పత్తులను వినియోగంలోకి తేవాలి. ప్రభుత్వం ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టి చిరుధాన్యపంటల సాగును, ఉత్పత్తులను తయారుచేసి ప్రజలకు అందించే దిశలో ముందడుగు వేస్తుందని ఆశిద్దాం...

డా. ఎం.సుబ్బారావు, సహ పరిశోధనా సంచాలకులు,
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,
నంద్యాల.

రైతు ప్రగతి ధ్యేయంగా...
పశుసంవర్థక రంగం

మనది వ్యవసాయ ఆధారిత దేశం. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో సార వంతమైన భూములు, పచ్చిక బయళ్లు, తీరప్రాంత భూములతో వ్యవసాయం ప్రధాన ఆధార వనరుగా ఉంది. పాడి, పంట రైతులకు అనాదిగా జీవనోపాధి సమకూర్చుతున్నాయి. పశు సంవర్థక రంగం రైతు కుటుంబాలకు ఆదాయంతో పాటు పోషక పదార్థాలను సమకూర్చి వారి అభివృద్ధికి తోడ్పడుతోంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో పశుసంవర్థక రంగం వాటా 7 శాతంగా ఉంది. వ్యవసాయ స్థూలఉత్పత్తిలో 26 శాతం వాటా ఆక్రమిస్తోంది.





పశుగణన

19వ పశుగణన ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 95.95 లక్షల ఆవుజాతి, 106.22 లక్షల గేదెజాతి, 260 లక్షల గొర్రెలు, 88 లక్షల మేకలు, 1613 లక్షల కోళ్ళు ఉన్నాయి. 2016-17లో 15.82 కోట్ల కోడిగుడ్లు, 6.32 లక్షల టన్నుల మాంసం, 122.8 లక్షల టన్నుల పాల ఉత్పత్తి సాధించింది. దేశంలోని పాల ఉత్పత్తిలో 5వ స్థానాన్ని, మాంసోత్పత్తిలో 4వ స్థానాన్ని, గుడ్లఉత్పత్తిలో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది.

ఆంధ్రప్రదేశ్ ముందంజ

చేపలు, రొయ్యల ఉత్పత్తిలో దేశంలో అగ్రగామిగా ఉంది. ఈ రంగంలో సుమారు 14.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను "ఆక్వాహబ్"గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిలు అమలు చేస్తుంది. 2017-18 డిసెంబరు నెల నాటికి సుమారు 33.8 లక్షల టన్నుల చేపలు, రొయ్యల ఉత్పత్తి జరిగింది.

★ 2017-18లో రెండంకెల పెరుగుదలను సాధించిన మొదటి నాలుగు రంగాల్లో వరుసగా చేపల పెంపకం (30.8 శాతం), ఉద్యానవనశాఖ (17.1 శాతం), పశువర్థకశాఖ (13 శాతం), వ్యవసాయరంగం (12.3 శాతం) ఉండటం గమనార్హం.

★ పశుసంవర్థక రంగంలో అధిక ఆదాయం కోసం పునరుత్పత్తి, పోషణ, యాజమాన్యం అనే అంశాలు కీలకమైనవి. మార్కెటింగ్ కూడా అతి ముఖ్యమైన అంశంగా పరిగణించాలి.

★ ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో రైతులు మరింత ఉత్పత్తిని సాధించడానికి మేత కొరత, రైతు కూలీల కొరత, వ్యాధి నివారణ, మారుతున్న వాతావరణ ఒత్తిడిని అధిగమించేందుకు, మార్కెటింగ్ కోసం ఆధునిక పద్ధతులను అవలంభించడం ఎంతైన అవసరం.

పశుసంవర్థక, పాల సాంకేతికరంగం, మత్స్యసంపద పెరుగుదలకు తద్వారా రైతుల అభ్యున్నతి కోసం తిరుపతిలో పశువైద్య విశ్వవిద్యాలయం 2005లో ఏర్పాటుచేశారు. ఈ విశ్వవిద్యాలయం పరిధిలో మొత్తం 29 సంస్థలు బోధన, శిక్షణ, పరిశోధన, విస్తరణరంగాల్లో గణనీయమైన సేవలను అందిస్తోంది. నాణ్యమైన విద్యను అందిస్తూ మానవ వనరుల అభివృద్ధి జరుగుతోంది. దాదాపు 2,200 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్నారు. పరిశోధన రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. కొన్ని ముఖ్యమైన పరిశోధనా ఫలితాలు ఇలా ఉన్నాయి.

పరిశోధన రంగంలో

★ నీలినాలుక, గిట్టలవాపు రోగాలకు టీకామందును కనుగొనడం. ★ పంట అవశేషాలను ఉపయోగించి పరిపూర్ణ పశుమేత తయారుచేయడం.

★ ప్రాంతీయ అవసరాలకు అనువైన లవణ మిశ్రమం తయారుచేయడం.

★ దాదాపు 22 పాల ఉత్పత్తుల్లో విద్యార్థులకు, రైతులకు శిక్షణ ఇచ్చి వారిని ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా తయారుచేయడం.

★ రోగనిర్ధారణ కోసం ఆధునిక సదుపాయాలతో పరిశోధనశాల ఏర్పాటుచే రాష్ట్ర నలుమూలల్లోని రైతులకు సేవ చేయడం.

★ అత్యుత్తమ ప్రమాణాలతో కృత్రిమ గర్భ పరిశోధనశాల, ఘనీకృత వీర్య రిశోధనశాల గుంటూరులో ఉన్న లాంఫారంలో ఒంగోలు జాతి అభివృద్ధి పలమనేరులో పుంగనూరు జాతి అభివృద్ధికి కృషిచేయడం.

★ అత్యుత్తమ ప్రమాణాలతో పశుపోషక పదార్థాల పోషక విలువలను ని రించేందుకు తిరుపతి, గన్నవరం పశువైద్య కళాశాలల్లో ప్రయోగశాల ఏర్పాటుచేశారు.

★ జంతువులు, మనుషుల్లో వచ్చే లెప్టోస్పైర వ్యాధి నివారణకు టీకా ఉత్పత్తి చేసేందుకు పరిశోధనలు జరుగుతున్నాయి.

★ పొదుగువాపు వ్యాధి నివారణ, చికిత్సకు పరిశోధనలు జరుగుతున్నాయి.

★ పశువులు, కోళ్ళు, చేపల మేతల్లో యాంటిబయాటిక్స్ వినియోగం తగ్గి చేందుకు అనేక ప్రత్యామ్నాయాలతో పరిశోధనలు జరుగుతున్నాయి.

విస్తరణ రంగంలో...

★ రాష్ట్రంలో పశుగణ ఉత్పత్తి పెంచేందుకు 1.5లక్షల మోతాదుల ఒంగోలు వీర్యం, 600 పుంగనూరు వీర్యం, 400 విత్తనపు పొట్టేళ్లు, 2000 సంకరజాతి పందులు, 70 టన్నుల సంపూర్ణమేత, 5000 రాజశ్రీ కోళ్లు, సుమారు 200 ఎకరాలకు సరిపడు వివిధ గడ్డిమొక్కల పిలకలు రైతులకు అందించారు.

★ రైతుల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 18001204209 ప్రారంభించారు.

★ ప్రతి ఏటా ఉగాది రోజున పశువిజ్ఞాన పంచాంగం విడుదల చేయడం.

★ "మీ కోసం మీ సేవలో విశ్వవిద్యాలయం" కార్యక్రమం ప్రారంభించారు. దీనిద్వారా ఇప్పటివరకు 9 జిల్లాల్లో రైతుశిక్షణా పథం కార్యక్రమంలో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల ద్వారా రైతులు శిక్షణ పొందారు.

★ రైతు అభివృద్ధి కోసం ఆధునిక సంచార ప్రచార రథాలను రూపొందించి తిరుపతి, గన్నవరం, పొద్దుటూరు పశువైద్య కళాశాలల ద్వారా రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

★ అత్యాధునిక సదుపాయాలతో రూపొందించిన అంబులెన్స్‌తో తిరుపతి, గన్నవరం, పొద్దుటూరు పశువైద్య కళాశాలల ద్వారా పశువులకు చికిత్స అందించడం.

★ వివిధ ప్రాంతాల్లో పశువైద్యులు, రైతుల కోసం, వసతి గృహాల ఏర్పాటు.

శాస్త్రీయ మెలకువలు

రైతులు తప్పనిసరిగా ఆధునిక, శాస్త్రీయ పద్ధతులను అవలంభించడం నేర్చుకోవాలి. ఉదా: మాగుడుగడ్డి, అజొల్లా, ఖనిజలవణ ఇటుకల వాడకం మొదలైనవి. అలాగే గొర్రెల పెంపకంలో పొట్టేళ్ళ మార్పిడి, చూడి గొర్రెలు ఈనటానికి ఒక నెల ముందు, ఈనిన తర్వాత ఒక నెల వరకు అధిక మోతాదులో దాణా మేపడం, పెరటి కోళ్ల పెంపకంలో ప్రాంతీయంగా పండించే పంటల ద్వారా లభించే దినుసులతో దాణా తయారు చేసుకోవడం మొదలైనవి. పిండమార్పిడి గొర్రెల్లో కృత్రిమ గర్భధారణ వంటి ఆధునిక పద్ధతులను పశుసంవర్ధకశాఖ ద్వారా రైతులకు అందుబాటులోకి తేవడం వల్ల త్వరిత గతిన ఉత్పాదకతను పెంచి, మేలైన సంతతిని పొందవచ్చు.

మారుతున్న పరిస్థితుల దృష్ట్యా రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతి, సేంద్రియ వ్యవసాయం, పెరటి కోళ్ల పెంపకం, మొదలగు అంశాలపై దృష్టి సారించాలి. క్రిమిసంహారక యాంటిబయాటిక్ మందులను విచ్చలవిడిగా వాడటం తగ్గించాల్సిన అవసరం ఎంతో ఉంది.

విశ్వవిద్యాలయ విస్తరణ విభాగం ద్వారా పలు శిక్షణా కార్యక్రమాలు ఇస్తూ సీడీలు, డీవీడీలు, పుస్తకాలు, కరపత్రాలు వంటివి తయారుచేసి రైతులకు అందుబాటులో ఉంచుతారు. వీటి వివరాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు: 18001204209కు లేదా 0877-2248155కు ఫోన్ చేయవచ్చు.

గత 50 ఏళ్లుగా అన్నదాత పత్రిక రైతులకు, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయం. ఈ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని అన్నదాత పత్రిక యాజమాన్యానికి నా ప్రత్యేక అభినందనలు...

డా. వై. హరిబాబు, ఉపకులపతి,
శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం,
తిరుపతి.

సమగ్ర వ్యూహంతోనే...

వంటనూనెల్లో స్వయం సమృద్ధి

దేశ ఆర్థికవ్యవస్థను ప్రభావితం చేసే స్థాయికి వంటనూనెల రంగం ఎదిగింది. గత 3 దశాబ్దాల కాలంలో అంతర్జాతీయంగా నూనెగింజల సాగు, ఉత్పత్తితో ఊహించని మార్పులు వచ్చాయి. ఉదాహరణకు ప్రపంచవ్యాప్తంగా 1961లో 160 మిలియన్ హెక్టార్లుగా ఉన్న నూనెగింజలసాగు 2016 నాటికి 265 మి. హె. కు పెరిగింది. ఇదేకాలంలో ఉత్పత్తిని పరిశీలిస్తే 1961లో 17.44 మిలియన్ టన్నుల నుంచి 2016-17 వచ్చేసరికి 195.1 మిలియన్ టన్నులకు పెరిగింది ఈ ఉత్పత్తి 2027కు 234.64 మి. ట., 2050 నాటికి 282 మి. ట. కు చేరుకుంటుందని అంచనా.

భారత్‌లో...

దేశంలో 1951-52లో నూనెగింజల సాగు విస్తీర్ణం 18.78 మి. హె., ఉత్పత్తి 8.42 మి. ట., సగటు ఉత్పత్తి హెక్టారుకు 448 కిలోలుగా ఉండేది. 2016-17లో సాగు 26.6 మి. హె. కు పెరిగి 31.3 మి. ట. ఉత్పత్తి సాధించడం జరిగింది. సగటు ఉత్పత్తి 1175 కిలోలకు పెరిగింది. ఇదే సమయంలో దేశ జనాభా, వారి అవసరాలు పెరిగాయి. దీంతో వంటనూనెల రంగంలో స్వయం సమృద్ధి ఆవశ్యకత పెరుగుతోంది. మరోవైపు ఉత్పత్తి, వినియోగం మధ్య వ్యత్యాసం పెరిగి దిగుమతుల భారం అధికమవ్వడం చూస్తున్నాం. దాదాపు 2017-18లో రూ. 74996 కోట్ల విలువైన 15.36 మి. ట. వంటనూనెలు దిగుమతి చేసుకున్నాం.

స్వాతంత్ర్యం తర్వాత

వంటనూనెల దిగుమతుల కోసం పెడుతున్న వేలాది కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకోవడం అత్యవసరం. దీనికోసం తప్పనిసరిగా నూనెగింజల రంగంలో స్వయం సమృద్ధి సాధించాలి. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తొలిరోజుల నుంచి నేటివరకు నూనెగింజల విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలతో పాటు పెరుగుతున్న జనాభా, వినియోగం, భవిష్యత్ అవసరాలను అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్ళాలి. లక్ష్యసాధనలో 1950 నుంచి ప్రపంచ వాణిజ్య ఒప్పందం నేపథ్యం వరకు ఉన్న స్థితిగతులను విశ్లేషించుకుని, గత అనుభవాలను మదింపు చేసుకుని వ్యూహాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరముంది.

* ప్రధానంగా (1950-51 నుంచి 1965-66) దేశం స్వాతంత్ర్యం సాధించి తొలిరోజుల్లో కేవలం సాగు విస్తీర్ణం వల్లనే నూనెగింజల్లో ఉత్పత్తి పెరిగింది.

* 1966-67 నుంచి 1985-86 మధ్యకాలంలో హరితవిప్లవ ప్రేరణతో వర్షాధారంగా సాగు చేసే నూనెగింజల సాగులో మార్పు వచ్చింది. దే నూనెగింజల రంగంలో అభివృద్ధికి అవసరమైన పరిశోధనా వ్యవస్థకు శ్రీకార చుట్టారు. మంచి ఫలితాలు సాధించారు. వీటిలో భాగంగా 1977 ఆగస్టు ఒ టిన హైదరాబాద్‌లో నూనెగింజల పరిశోధనా సంచాలనాలయం ఏర్పడింది

* 1986-87 నుంచి 1999-2000 మధ్యకాలాన్ని టెక్నాలజీ మిషన్ నుం ప్రపంచీకరణ దశగా భావించాలి. 1990 కల్లా నూనెగింజల రంగంలో స్వయ పోషకంతో పాటు దిగుమతులకు పూర్తిగా స్వస్తి చెప్పడం, ఉత్పత్తి 1990 కల 18 మి. ట., 2000 సంవత్సరం నాటికి 26 మి. ట. సాధించడంతో అప్ప ప్రధాని రాజీవ్‌గాంధీ దృష్టిసారించి నూనెగింజల టెక్నాలజీ మిషన్ ఏర్పా చేసి ఆయిల్ సీడ్స్ రెవల్యూషన్ తీసుకువచ్చారు. అయితే 1995-96 ప్రపంచ వాణిజ్య ఒప్పందం (WTO) అమల్లోకి వచ్చిన తర్వాత పరిస్థి తారుమారైంది. అనేక కారణాల వల్ల టెక్నాలజీ మిషన్‌తో సాధించిన అ వృద్ధిని అదేస్ఫూర్తితో ముందుకు తీసుకెళ్ళలేకపోయారు.

ప్రపంచీకరణలో...

2000 సంవత్సరం నుంచి ప్రపంచీకరణ కాలం. ఈ సమయంలో ప్రపం వాణిజ్యంలో, ప్రజల జీవన విధానంలో, ఆహారపు అలవాట్లలో వచ్చి మార్పులు వంటనూనెల రంగాన్ని ప్రభావితం చేశాయి. ఇందుకు భార మినహాయింపు కాదు. ఈ కాలంలో వంటనూనెల ఉత్పత్తి, వినియోగం మ వ్యత్యాసం బాగా పెరిగింది. ఉత్పత్తి పెరిగినా నూనెల వాడకాన్ని అందు లేక పోవడంతో దిగుబడుల భారం పెరిగింది.

ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ అంచనాలు దృష్టిలో పెట్టుకొని నూనెగింజ రంగంలో స్వయం సమృద్ధికి సమగ్రమైన వ్యూహరచనతో ముందుకు సా ల్సిన పరిస్థితి ఏర్పడింది. నేడు వంటనూనెల రంగంలో పరిశ్రమ వర్గాల ని దికలు, అంచనాలు, లక్ష్యాలతో పాటు భారత వైద్య పరిశోధనా మండలి వా

శ్లేషణలు, ప్రభుత్వ గణాంకాలు, అంతర్జాతీయంగా ఉన్న ధోరణులన్నింటిని ృష్టిలో పెట్టుకుని ఒక అంచనా ప్రస్తుతం దేశం ముందుంది. 2020 నాటికి 3.81 మి.ట., 2030 నాటికి 29.05 మి.ట., 2040 కు 34.15 మి.ట., 050కు 39.16 మి.ట. వంటనూనెలు అవసరమవుతాయి. వీటి సాధనకోసం ్షేత్రస్థాయిలో ఆచరణాత్మక ప్రణాళికలో భాగంగా భారత వ్యవసాయ పరి ోధనా మండలి నాయకత్వంలో శాస్త్రవేత్తలు, దేశంలోని వ్యవసాయ విశ్వవి ్యాలయాలు, వివిధ రాష్ట్ర వ్యవసాయశాఖలు సహకారం, సమన్వయంతో కృషి ేయడం ప్రారంభించారు.

్వయం సమృద్ధి కోసం సమగ్ర వ్యూహం

★ మేలైన యాజమాన్య పద్ధతులు రైతులు ఆచరిస్తే దిగుబడులు పెరుగు ాయి. దీనికి భారత వ్యవసాయ పరిశోధనా మండలి, వ్యవసాయ విశ్వవి ్యాలయాలు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖలు, కృషి విజ్ఞాన కేంద్రాలు ఒక ాటిమీద ఉమ్మడిగా, ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలి.

★ విత్తన బ్యాంకులు ఏర్పాటు చేయాలి. నూనెగింజల పంటల్లో విత్తనమా ్పిడి చాలా తక్కువ. ప్రధానంగా వేరుసెనగ, సోయా, నువ్వులలో విత్తనమా ్పిడి చాలా తక్కువగా ఉంది. రైతులకు మంచి విత్తనం సకాలంలో అందు ాటులోకి తీసుకురావటం ద్వారా ఉత్పాదకత బాగా పెరుగుతుంది. దీనిమీద ృష్టిపెట్టాలి.

★ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం, సహకారం నూనెగింజల ఉత్పత్తి, మార్కెటింగ్‌లో అత్యవసరం. పరిశ్రమ వర్గాలు నేరుగా నూనెగింజల రైతు ులతో సంబంధాలు పెట్టుకోవడం ద్వారా మార్కెటింగ్‌లో మార్పులు వస్తాయి. తద్వారా రైతుకు రాబడి పెరుగుతుంది.

★ దేశవ్యాప్తంగా నూనెగింజల సాగుకు అనువైన అన్ని జిల్లాల్లో క్షేత్రప్రద ్శనల ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా రైతులకు చూపించే ఏర్పాటు జరగాలి.

★ సంప్రదాయేతర ప్రాంతాలకు నూనెగింజల సాగు విస్తరించాలి. ఒడిశా, పశ్చిమబంగ, చత్తీస్‌ఘడ్, పంజాబ్, హర్యాన, పశ్చిమ ఉత్తరప్రదేశ్, బిహార్ లలో నూనెగింజల ఉత్పత్తి చేపట్టి ప్రభుత్వాలు కొనుగోలులో ఆసక్తి చూపిస్తే మంచి ఫలితాలుంటాయి.

★ పంటల సరళిలో మార్పు తీసుకురావాలి. కాలువ చివరి భూముల్లో రబీ కాలంలో తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో కుసుమ సాగు మంచి ఆశా జనక ఫలితాలు ఇచ్చింది. ఇలా ఆయా ప్రాంతాల్లో పరిస్థితులకు అనుకూలంగా నూనెగింజల సాగు పెంచగలిగితే ఉత్పత్తి పెరగటంతోపాటు ఆ ప్రాంత ఆర్థికవ్యవస్థ బలపడుతుంది. రైతులకు అదనపు ఆదాయం వస్తుంది.

★ సహజ వనరుల సద్వినియోగం చాలా అవసరం. వర్షాభావ ప్రాంతాల్లోనే నూనెగింజల సాగు అధికం. అందువల్ల నీటి పరిరక్షణ చర్యలతోపాటు బెట్టను తట్టుకునే వంగడాలు కూడా రావాలి. విత్తడం దగ్గర నుంచి కోత, నిల్వ వరకు ప్రతి దశలో ఆధునిక పద్ధతులు ఆచరించేలా చేయటం ద్వారా ఒకవైపు సాగు వ్యయం తగ్గి, మరోవైపు దిగుబడి పెరుగుతుంది.

★ వరిసాగు తర్వాత భూముల్లో నూనెగింజల సాగును ప్రోత్సహించాలి.

★ నూనెగింజల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం మార్కెట్ వసతి అందుబాటులోకి తీసుకురావాలి. అప్పుడే రైతుల ఆదాయం పెరుగుతుంది. దీనివల్ల నూనెగింజల ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరిగి స్వయం పోషకం సాధించే అవసరాలు మెరుగుపడతాయి.

★ మార్కెట్లో ఓలిక్ ఆమ్లం అధికంగా ఉన్న నూనెలకు గిరాకీ పెరిగింది. ఇది గమనించి హెచ్.టి.ఎం. సంస్థలో మారికో ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఓలిక్ ఆమ్లం కుసుమ వంగడాన్ని (ISF-1) అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఇలా ప్రతి పంటలో మార్కెట్‌ను బట్టి మార్పు తీసుకురావాలి.

★ నూనెగింజల పంటకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో వారి వారి వసతులు, వనరులను బట్టి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలి. ఈ దిశగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి నేతృత్వంలో కృషి జరుగుతుంది. తప్పనిసరిగా నూనెగింజల్లో స్వయం సమృద్ధి సాధించడం ద్వారా నూనెగింజల రైతుల జీవన ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిద్దాం...

డా. ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి, సంచాలకులు,
భారత నూనెగింజల పరిశోధన సంస్థ,
రాజేంద్రనగర్.

దేశంలో నూనెగింజల సాగువిస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలు

సం.	విస్తీర్ణం (మి.హె.)	ఉత్పత్తి (మి.ట.)	ఉత్పాదకత (కి./హె.)	తలసరినూనె వాడకం (కి./సం.)	దిగుమతులు (రూ.కోట్లలో)
1950-51	10.72	5.13	441	2.7	-
1965-66	15.92	6.51	438	3.04	408.28
1985-86	19.0	10.8	569.6	5.0	2615.98
1999-2000	24.3	20.7	853	9.0	21343
2016-17	26.6	31.3	1175	18	73వేలకు పైగా



తెల్ల 'బంగారం' కావాలంటే..!

పత్తి సహజంగా లభించే నూలుజాతి పంటల్లో అత్యంత ప్రముఖ స్థానం వహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 80 దేశాల్లో పండిస్తున్నారు. భారత్‌లో 11 రాష్ట్రాల్లో సుమారు 7 మిలియన్ల రైతులు పండిస్తున్నారు. దేశంలో జీవసాంకేతిక పద్ధతిలో పురుగులను తట్టుకునే శక్తితో రూపొందించిన హైబ్రిడ్‌లను సాగుచేస్తున్న మొట్టమొదటి, ఏకైక పంట పత్తి మాత్రమే. దేశంలో పత్తి సుమారు 11 మి. హె.లలో (ప్రపంచ పత్తిసాగు విస్తీర్ణంలో 25శాతం) సాగవుతూ...370 లక్షల బేళ్ళు(170 కిలోలు/బేలు) ఉత్పత్తవుతోంది. విస్తీర్ణం, ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తోంది. ఎగుమతుల్లో కూడా ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. సుమారు 65-70 లక్షల బేళ్ళ పత్తిని వివిధ దేశాలకు ఎగుమతి చేస్తూ సాలీనా 5 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించి పెడుతోంది. దేశంలో పత్తి అనుబంధ పరిశ్రమ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ ఆర్థికరంగానికి వెన్నుదన్నుగా నిలుస్తోంది.

తెలుగు రాష్ట్రాల్లో...

ఆంధ్రప్రదేశ్‌లో పత్తి 6 లక్షల హెక్టార్లలో సాగవుతూ, 22లక్షల బేళ్ళను ఉత్పత్తి చేస్తుంటే, తెలంగాణలో 18 లక్షల హెక్టార్లలో సాగవుతూ 57 లక్షల బేళ్ళను పండిస్తున్నారు. అంతేకాకుండా సుమారు 11.5 లక్షల టన్నుల పత్తి నూనె, 90 లక్షల టన్నుల పశుగ్రాసం పత్తి పంట నుంచి ఏటా లభిస్తున్నాయి. దేశం మొత్తం విస్తీర్ణంలో 95శాతం బి.టి. హైబ్రిడ్‌లే సాగులో ఉండగా మిగతా విస్తీర్ణంలో దేశీ రకాలు సాగవుతున్నాయి. ఇంకొక విలక్షణమేమంటే కేవలం భారత్‌లోనే పత్తిలోని నాలుగు జాతులను పండిస్తున్నారు. దేశంలో పత్తిని చేతితో తీసి, రోలర్ జిన్నింగ్ యంత్రాల ద్వారా పత్తిని గింజనుంచి వేరుచేస్తారు. **మనవద్ద రంపపు కోతతో వేరుచేసే జిన్నింగ్ యంత్రాలను వినియోగించం. అందువల్ల ఇక్కడ పండించే పత్తి అధిక స్పిన్నింగ్ విలువ కలిగి మంచి ధర పలుకుతోంది.** దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి పత్తి కేవలం 4.4 మిలియన్ హెక్టార్లలో సాగవుతూ 2.3 మిలియన్ బేళ్ళను మాత్రమే పండించేవారు. 1950లో అఖిల భారత పత్తి సమన్వయ పథకం ద్వారా పత్తిలో పరిశోధనలు ఊపందుకున్నాయి. తర్వాత 1970వ దశకంలో పత్తిలో సంకర రకాల విడుదలతో దిగుబడులు పెరిగాయి. 1970లో విడుదలైన హెచ్-4, 1972లో విడుదలైన వరలక్ష్మి హైబ్రిడ్‌లు చాలా ప్రాచుర్యం పొందాయి. వీటిద్వారా పత్తి ఉత్పత్తిలో గణనీయమైన అభివృద్ధి కనిపించింది. 2000వ సంవత్సరం నుంచి టి.ఎమ్.సి. ప్రాజెక్ట్‌ల ద్వారా పత్తిలో ఉత్పాదకత పెరిగి, జిన్నింగ్, ప్రెసింగ్ కంపెనీలు, మార్కెట్ యార్డులు పెరిగాయి.

సమస్యల తీరు

ఉత్తరాది రాష్ట్రాల్లో(పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్) ప్రధానంగా నీటివసతితో, దక్షిణాది రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక) వర్షాధారంగా పత్తిని పండిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నల్లరేగడి నేలల్లో గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో పత్తిని పండిస్తుంటే...తెలంగాణలో ఎర్రచెల్కా నేలల్లో కూడా పత్తి సాగవుతోంది. తెలంగాణలో ఎక్కువగా ఉమ్మడి వరంగల్, అదిలాబాద్ జిల్లాల్లో పండిస్తున్నారు. పత్తిసాగులో మరొక సానుకూల అంశం చీడ పీడలాశించి కాని, వర్షాభావం వల్ల కాని, మరే ఇతర కారణాల వల్ల ఒక కాపు నష్టపోయినా తర్వాత వచ్చే కాపు ద్వారా రైతాంగం కనీస దిగుబడులను సాధించి ఆర్థిక నష్టపరిమితిని తప్పించుకో వచ్చు. గతంలో పత్తి రైతులు సాగులో ఎన్నో రకాల చీడపీడలను ఎదుర్కొన్నారు. 1980 దశకంలో రసంపీల్చే పురుగులు (తెల్లదోమ, పచ్చదోమ మొ. తీవ్ర సమస్యగా మారి నష్టం కలుగజేస్తున్న పరిస్థితుల్లో సింథటిక్ పైరిత్రాయిడ్లు అందుబాటులోకి వచ్చాయి. **వీటి వినియోగంలో విచక్షణ పాటించకపోవటంతో పురుగులు వీటికి నిరోధకత ఏర్పరుచుకొని మందులకు లొంగకుండా పంటను నష్టపరిచి, రైతుల ఆత్మహత్యలకు కూడా కారణమయ్యాయి.**

జన్యుమార్పిడి రకాలు

దేశంలో 60వ దశకంలో కేవలం సాధారణ రకాలనే సాగుచేసినా తర్వాత హైబ్రిడ్ రకాలు విడుదల కావడంతో ఉత్పాదకత గణనీయంగా పెరిగింది. పత్తిసాగులో మొదటినుంచి పురుగుల వల్ల జరిగే నష్టం ఎక్కువగానే ఉంటోంది. ముఖ్యంగా రసంపీల్చే పురుగులు, కాయతొలిచే పురుగులు పత్తిని దాదాపు ఆశించి దిగుబడులను ప్రభావితం చేస్తున్నాయి. వీటితో రైతాంగం పురుగుమందులను అధిక మొత్తంలో వినియోగించడం, విచక్షణారహితంగా వాడటం వల్ల పురుగులు ఈ రసాయన మందులకు నిరోధకతను పెంచుకొని ఒక దశలో వీటిని అదుపు చేయటం కష్టసాధ్యంగా మారింది.

అలాంటి సమయంలో 1990లలో నేలలోని ఒక బాక్టీరియా (బాసిల్లస్ తురుంజెనిసిస్) నుంచి జన్యువును సేకరించి, జీవసాంకేతిక విధానం ద్వారా ఈ జన్యువును పత్తి మొక్కలోకి ప్రవేశపెట్టి కాయతొలుచు పురుగుల నుంచి పత్తికి సుమారు 100 నుంచి 120 రోజుల వరకు రక్షణ కలిగే విధంగా మోన్‌శాంటో కంపెనీ వారు హైబ్రిడ్‌లను/ రకాలను రూపొందించారు. దేశంలో ఈ హైబ్రిడ్‌లను వివిధ పరీక్షల అనంతరం 2002-03లో సాగుకు అనుమతించారు. కంపెనీ వారు దీనిని బోల్‌గార్డ్-1 పేరుతో విడుదల చేశారు. దీనిలో క్రై 1 ఏసీ అనే జన్యువును చొప్పించారు. తర్వాత 2006-07లో బోల్‌గార్డ్-2ను విడుదల చేశారు. దీనిలో రెండు జన్యువులను (క్రై1 ఏసీ, క్రై2 ఏబీలను) చొప్పించారు.

పెరిగిన దిగుబడులు

బి.టి. రకాలు వచ్చాక పత్తి సగటు ఉత్పాదకత గణనీయంగా పెరిగింది. సగటున హెక్టారుకు (2001-02లో) 300 కిలోల నుంచి 2007-08 నాటికి 560 కిలోలకు పెరిగింది. ప్రస్తుతం దేశంలో 97 శాతం విస్తీర్ణంలో ఈ

జన్యుమార్పిడి చెందిన బి.టి. పత్తి రకాలు సాగవుతూ ప్రపంచంలో జన్యుమార్పిడి పంటల వినియోగంలో నాలుగో స్థానంలో ఉంది. వీటి వినియోగం ద్వారా కీటకనాశనుల వాడకం సుమారు 46శాతం నుంచి 26 శాతం వరకు తగ్గినట్లు గుర్తించారు. మరొక సర్వేలో పత్తి ఉత్పత్తి 2004లో 24 మిలియన్ బేళ్ళు నమోదు కాగా, 2007లో 31.5 మిలియన్ బేళ్ళకు ఎగబాకింది. అసోచాం సర్వే ప్రకారం భారత్‌లో బీటీ పత్తి సాగు ద్వారా కాయతొలిచే పురుగుల వల్ల కలిగే నష్టం అదుపులో ఉండి, కీటకనాశనుల వినియోగం తగ్గి రైతులకు ఆదాయం పెరిగినట్లు గుర్తించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు ఈ బీజీ-1 (2002), బీజీ-2 (2006-07) హైబ్రిడ్‌లను అందిపుచ్చుకొని కాయతొలిచే పురుగులు అదుపులో ఉంచగలిగారు. కాని గత రెండేళ్ళుగా గులాబీరంగు కాయతొలిచే పురుగు బి.టి. పత్తి హైబ్రిడ్‌లను కూడా ఆశించి దిగుబడులకు తీవ్రనష్టం కలుగజేస్తుంది. ప్రస్తుతం సాగులో ఉన్న బి.టి. హైబ్రిడ్‌లు ఈ పురుగులను నిరోధించలేకపోతున్నాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ఈ గులాబీరంగు పురుగు యాజమాన్యానికి సమగ్ర ప్రణాళికను రూపొందించడమే కాకుండా రైతాంగానికి విస్తృతంగా క్షేత్రస్థాయి ప్రదర్శనా క్షేత్రాలు, శిక్షణా తరగతుల ద్వారా వీటి అదుపునకు మెలకువలను అందిస్తున్నారు. అంతేకాకుండా ఇతర నూతన సాంకేతిక పద్ధతులైన జీన్ సైలెన్సింగ్, జీనోమ్ ఎడిటింగ్, ఆర్ఎన్ఎఐ పద్ధతుల ద్వారా పురుగులకు హానిచేసే నూతన జన్యువులను గుర్తించి పత్తిలో కొత్తరకాలు/ హైబ్రిడ్‌లను విడుదల చేయాల్సిన అవసరం ఉంది.

అధిక సాంద్రతలో పత్తిసాగు

తెలుగు రాష్ట్రాల్లో పత్తిని నల్లరేగడి నేలలు, తేలికపాటి నేలల్లో కూడా పండిస్తున్నారు. చిన్నకమతాల్లో వరుసగా పత్తి పంటను మాత్రమే పండిస్తున్నారు. వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు, ఎరువుల వినియోగంలో అసమతుల్యత, సరైన మొక్కల సాంద్రత పాటించకపోవటం, పురుగుమందుల వినియోగంలో విచక్షణారాహిత్యం వంటివి పత్తిలో పురుగులు, తెగుళ్ళ వృద్ధికి కారణమవుతున్నాయి. దీనివల్ల బి.టి. హైబ్రిడ్‌లు కూడా పూర్తిస్థాయిలో ఉత్పాదకతను ఇవ్వలేకపోతున్నాయి. ముఖ్యంగా పత్తితీతకు కూలీల వినియోగం చాలా ఎక్కువ. ఒక కిలో పత్తితీతకు సుమారు రూ.10 వరకు చెల్లించాల్సి వస్తోంది. అందువల్ల కొత్తగా పత్తితీత యంత్రాలు చాలా అవసరం. దీనికోసం అధిక సాంద్రతలో పత్తి విత్తుకొనే విధానాన్ని బ్రెజిల్, చైనా, ఆస్ట్రేలియా, స్పెయిన్, అమెరికా వంటి దేశాల్లో పాటిస్తున్నారు. **ఈ విధానంలో హెక్టారుకు సుమారు లక్ష నుంచి 1.5 లక్షల మొక్కలను విత్తుతారు. సాధారణ పద్ధతి కంటే ఈ విధానంలో మొక్కలో కాయలసంఖ్య తక్కువగా ఉండి, నిర్ణీత విస్తీర్ణంలో అధిక కాయలు ఉండటం ద్వారా అధిక దిగుబడులు వస్తాయి. ఈ పద్ధతిలో కలుపు తక్కువగా ఉండి, మొక్కలకు సూర్యరశ్మి బాగా సోకుతుంది. మొక్కల మధ్య పోషకాలకు పోటీతగ్గి పంట త్వరగా పూతకు వస్తుంది. తేలికపాటి నేలల్లో వర్షాధారంగా పత్తి పండించే ప్రాంతాలకు ఈ విధానం అనుకూలం.**

దేశీయ పత్తి రకాల సాగు

పత్తి సాగులో పెట్టుబడులు బాగా పెరిగాయి. వ్యవసాయ కూలీల ఖర్చు పెరిగి లాభాలు తగ్గాయి. అమెరికన్ రకాలు/ హైబ్రిడ్‌ల సాగుకు 2002లో హెక్టారుకు రూ.15,961 ఖర్చు కాగా, 2011లో రూ.71,115కు చేరింది. ప్రస్తుతం హెక్టారు పత్తిసాగు చేయాలంటే ఖర్చు లక్షకు మించుతోందని అంచనా. స్వాతంత్ర్యానికి పూర్వం 93శాతం దేశీయ రకాలే సాగులో ఉండేవి. 2002-03లో బి.టి. పత్తి రకాల విడుదల సమయానికి 25 శాతం ఉండగా... ప్రస్తుతం 2 శాతానికి పడిపోయింది. విస్తీర్ణంలో సుమారు 95శాతం వరకు అమెరికన్ హైబ్రిడ్ రకాలే సాగులో ఉన్నాయి.

పత్తిసాగులో సుస్థిరతకు అడుగులు వేసే క్రమంలో దేశీ రకాలను విస్మరించడం మంచిది కాదు. ముఖ్యంగా వర్షాధార పత్తిసాగుకు దేశీ రకాలు చాలా

గులాబీరంగు పురుగు నివారణకు కొత్తవిధానం

పత్తిలో గులాబీరంగు పురుగును జన్యుపరంగా నిరోధించలేనప్పటికీ సమగ్ర యాజమాన్య పద్ధతులను అభివృద్ధి చేశారు. నూతన విధానంలో ఒక రకమైన లింగాకర్షక జెల్‌ను మొక్కల కొమ్మల్లో ఉంచడం ద్వారా మగ, ఆడరెక్కల పురుగుల సంయోగానికి విఘాతం కలుగుతోంది. ఈ విధానాన్ని చిన్న కమతాల్లో కాకుండా ఎక్కువ విస్తీర్ణంలో (20 కంటే ఎక్కువ ఎకరాల్లో) ఉపయోగిస్తే గులాబీరంగు పురుగు ఉధృతి తగ్గి సాధారణ యాజమాన్య పద్ధతి కంటే దిగుబడుల్లో 24 శాతం అభివృద్ధి కనిపిస్తోంది. ఈ విధానం వచ్చే ఏడాది రైతుల వినియోగానికి రాబోతుంది.

అనుకూలం. దేశీ పత్తి రకాల్లో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. అవి.

★ వీటికి లోతైన వేరువ్యవస్థ ఉండి వర్షాభావాన్ని బాగా తట్టుకుంటాయి. ★ అన్ని రకాల నేలలకు ముఖ్యంగా సమస్యాత్మక నేలల్లో కూడా వీటిసాగు చేపట్టవచ్చు. ★ ఇవి రసంపీల్చే పురుగులను సమర్థంగా తట్టుకొంటాయి. ★ వైరస్, ఆకుముడత ఆశించదు. ★ అధిక సాంద్రతలో కూడా విత్తుకోవచ్చు. ★ ఈ రకాలు బి.టి. హైబ్రిడ్‌ల కంటే 15 నుంచి 20శాతం అధిక ధర పలుకుతుంది. ★ దేశీ రకాలకు పెట్టుబడి ఖర్చులు చాలా తక్కువ. అలానే తక్కువ ఎరువులు, పురుగుమందులతో సాగు చేయవచ్చు.

కొత్తగా అభివృద్ధి పరచి, రూపొందించిన దేశీరకాల దూదితో తయారుచేసిన వస్త్రాలు అధిక నాణ్యతా ప్రమాణాలు కలిగి వీటిని ధరించినప్పుడు గాలి చక్కగా ప్రసరించి, సౌకర్యవంతంగా ఉంటాయి. దేశీ రకాలను మధ్యస్థ పొడవు పింజగల అమెరికన్ రకాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. ప్రస్తుతం అధిక దిగుబడులతో, మంచి నాణ్యతతో రూపొందించిన పూలే ధన్వంతరి వంటి దేశీరకాలు అందుబాటులో ఉన్నాయి. దేశీరకాల సాగును మరింత పెంపొందించేందుకు రెండు మార్గాలున్నాయి. మొదటిది దేశీ రకాల్లో నాణ్యతను మరింత పెంచడం, రెండోది వీటిని ప్రత్యేక అవసరాలకు వాడుకోవడం. అనగా పరుపులు, సర్జికల్ పత్తి, డెనిమ్స్, సాంకేతిక వస్త్ర పరిశ్రమల్లో వినియోగించవచ్చు.

దేశీరకాల మొక్కల ఆకృతిలో మార్పులు చేసి, పంటకాలం తగ్గించి, కాయ బరువును మరింత పెంచి, కాయరాలటాన్ని తగ్గించి, దూది మరింత దృఢంగా, అధిక నాణ్యతతో ఉండే రకాలను రూపొందిస్తే దేశీ రకాలు కూడా అమెరికన్ రకాలకు దీటుగా రాణిస్తాయి.

సేంద్రియ పద్ధతిలో పత్తిసాగు

ప్రపంచ వ్యాప్తంగా సుమారు 22 దేశాల్లో సేంద్రియ పద్ధతిలో పత్తిసా చేస్తున్నారు. వీటిలో భారత్, టర్కీ, సిరియా, చైనా, అమెరికా, ఉగాం టాంజానియా ప్రధానమైనవి. సుస్థిర సేంద్రియ వ్యవసాయానికి విశి శాస్త్రీయ పరిజ్ఞానం అవసరం. సేంద్రియ పద్ధతిలో పత్తిసాగుకు ఉపయోగిం రకాలు సాధారణంగా పత్తిని ఆశించే రసంపీల్చు, కాయతొలిచే పురుగులన తట్టుకునే రకాలై ఉండాలి. ఈ పద్ధతిలో పత్తిని సకాలంలో విత్తుకోవాలి ఎటువంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయరాదు. ముఖ్యంగా తక్కువ కాలప మితి గల రకాలు/ హైబ్రిడ్‌లను ఉపయోగించడం ద్వారా పురుగుల తాకి నుంచి తప్పించుకోవడానికి అవకాశం ఉంటుంది. **దేశీయ రకాల్లో ఆరి రియం రకాలు సేంద్రియ వ్యవసాయానికి అనుకూలంగా ఉంటాయి.**

ఇప్పటివరకు సేంద్రియ విధానంలో పత్తి పండించటంలో జీవ నియంత్ర హెర్బల్ విధానాలపైనే ఎక్కువగా ఆధారపడ్డాం. **వర్షాధారంగా పండిం ప్రాంతాల్లో సేంద్రియ విధానాన్ని అవలంభించటం లాభదాయకం.**

సహజరంగు పత్తి రకాలు

సహజరంగు పత్తి రకాల దిగుబడి సాధారణ రకాలతో సమానంగ ఉంటుంది. కాని పింజపొడవు, దృఢత్వం తక్కువగా ఉండటం వల్ల ఇ నూలు వడికేందుకు అనువుగా ఉండక సాగుకు అంతగా ప్రాచుర్యం పొం లేదు. కానీ ఈ పత్తి చాలా మెత్తగా ఉండి కొన్ని ప్రత్యేకమైన మార్కెట్ అ సరాలకు అనువుగా ఉంటుంది. ఈ పత్తి రకాలకు దృఢత్వాన్ని, నాణ్యతన జోడిస్తే అధికంగా వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ రకాలు చాలా తక్కువ విస్తీర్ణంలో సాగులో ఉన్నాయి. ముఖ్యంగా కర్ణాట లోని ధార్వాడ్, తమిళనాడులోని కోయంబత్తూరు, మహారాష్ట్రలోని విదర్భ ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో పరిశోధనలు జరుగుతున్నాయి. వీటిల కృత్రిమరంగుల అద్దకం ఉండదు. కృత్రిమ రసాయనాల వల్ల కలిగే అలర్జీ లను నివారిస్తాయి. ఇవి పూర్తిగా పర్యావరణహితం.

చేతితో తయారయ్యే తువాలలు, చీరలు, సల్వారులు, చొక్కాలు, డెనిమ్‌లన సహజరంగు పత్తితో ఉత్పత్తి చేస్తారు. కొత్త ఆవిష్కరణలు లేకపోవడం వ ఇవి ప్రాచుర్యంలోకి రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రకాలు సాగుచే రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రోత్సహించడమే కాకుండా, పరిశో నల్లో, మార్కెటింగ్‌కు తగిన ఊతమివ్వాలి.

పత్తి నాణ్యత

వస్త్ర పరిశ్రమలో దూది నాణ్యత చాలా ముఖ్యమైనది. అధిక పింజ పొడవు దృఢత్వం పత్తి నాణ్యతలో ప్రధాన పాత్ర వహిస్తుంది. సాధారణ హిర్సుటం రకాల కంటే బార్బడెన్స్ రకాలు అధిక నాణ్యత కలిగి ఉంటాయి. సంప్రదాయ పద్ధతుల ద్వారా పత్తి నాణ్యతలో చాలా ప్రగతి సాధించాం. ప్రస్తుతం 3(మి.మీ. పింజ పొడవుతో పాటు దృఢత్వం కలిగిన రకాలు అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటుగా రంగును బాగా పట్టుకొని వేడికి, చల్లదనానికి అనువుగా, సౌకర్యవంతంగా మారగల పత్తిని రూపొందించాలి. **బాక్టీరియా, ఫంగస్ లేదా ఇతర మొక్కల్లో ఈ జన్యువులను గుర్తించి పత్తిలోకి ప్రవేశపెడితే వస్త్రపరిశ్రమకు లాభదాయకంగా ఉంటుంది.** దేశంలో జౌళి పరిశ్రమల రంగం దేశీయ స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో 4 శాతం వాటా కలిగి ఉంది. దేశీయ వస్త్రఉత్పత్తుల్లో 65 శాతం దేశీయ అవసరాలకు వినియోగిస్తూ, 35 శాతం విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయి.

పరిశోధనలు పెరగాలి

ఆయా వాతావరణ పరిస్థితులకు అనువైన రకాలను రూపొందించాలి. అందుబాటులో ఉన్న జన్యునిధిని సమర్థంగా వినియోగించుకోవాలి. వాటి లక్షణాలను అధ్యయనం చేసి తదనుగుణంగా వాడుకోవాలి. సరికొత్త

స్యరక్షణ విధానాలు, సాగు పద్ధతులను ప్రామాణికం చేసి సమర్థంగా తాంగానికి చేరవేయాలి. త్వరితగతిన నూలు నాణ్యతను కొలిచే యంత్రాల ాపకల్పన చేయాలి. ప్రస్తుతం వాడుతున్న యంత్రాలు నూలు నాణ్యతను ంచనా వేయడానికి చాలా సమయం తీసుకుంటున్నాయి. అలానే జీవ యంత్రణ పద్ధతిపై పరిశోధనలు మరింత పెంచాలి. **మారుతున్న ాతావరణం, పురుగుల ఉధృతిని గమనించి ముందస్తుగా హెచ్చరికలు ారీచేయాలి.** దీనికోసం దేశవ్యాప్తంగా అంతర్జాలంలో అనుసంధానించాలి. ురుగుల ఉనికిని గమనించే ఎలక్ట్రానిక్ సెన్సార్‌లను రూపొందించాలి.

విత్తనం కొనుగోలు చేశాక సులభంగా నాణ్యతను గుర్తించే సాంకేతిక రిజ్ఞానాన్ని రైతులకు అందజేయాలి. కోతకు యంత్రపరికరాలను ూపొందించాలి. దేశీ పత్తి రకాలను సేకరించి, అధ్యయనం చేసి, రిశోధనలకు విస్తృతంగా ఉపయోగించాలి. నానోపద్ధతి ద్వారా ఎరువులను మర్థంగా వినియోగించే విధానాలు రూపొందించాలి. వస్త్ర పరిశ్రమల వసరాలకు అనుగుణంగా పరిశోధనలు చేపట్టాలి. మార్కెట్ ఇంటిలిజెన్స్ ర్వేలు నిర్వహించి తదనుగుణంగా సాంకేతిక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి రిశోధనలు చేయాలి. ఈ విధంగా మనకు లభించే వనరులను సమర్థంగా నియోగించి సాంకేతికతను జోడించి పత్తి పంట సాగులో మనం ప్రపంచ శాలకు మార్గదర్శి కావాలి...

డా. ఎస్. రత్నకుమారి, ప్రధాన శాస్త్రవేత్త,
వ్యవసాయ పరిశోధనా స్థానం,
లాం, గుంటూరు.

ఆహారభద్రతలో విత్తన పరిశ్రమ పాత్ర

భారతీయ విత్తన పరిశ్రమ ప్రపంచ విత్తన మార్కెట్‌తో పోలిస్తే చాలా తక్కువ భాగాన్ని ఆక్రమించినప్పటికీ గత దశాబ్దకాలం నుంచి స్థిరంగా పెరుగుతోంది. 2009-10 నుంచి 2014-15 మధ్యకాలంలో భారత విత్తన పరిశ్రమ మార్కెట్ పరిమాణం రూ.6,000 కోట్ల నుంచి రూ.13,500 కోట్లకు పెరిగి రెట్టింపయింది. 2014లో మొత్తం విత్తన మార్కెట్ పరిమాణంలో అమెరికా వాటా దాదాపు 12 బిలియన్ డాలర్లు కాగా, చైనా వాటా 10 బిలియన్ డాలర్లు. ఈ రెండు పెద్ద దేశాలతో పోల్చితే భారతదేశ మొత్తం విత్తన మార్కెట్ విలువ 2.2 బిలియన్ డాలర్లు మాత్రమే. ప్రపంచ విత్తన పరిశ్రమలతో పోలిస్తే భారతదేశ విత్తన పరిశ్రమ 4.4 శాతంతో ఐదో స్థానాన్ని ఆక్రమించింది. మొదటి స్థానంలో అమెరికా (27 శాతం), రెండో స్థానంలో చైనా (20 శాతం), మూడో స్థానంలో ఫ్రాన్స్ (8 శాతం), నాలుగో స్థానంలో బ్రెజిల్ (6 శాతం) ఉన్నాయి.

విత్తనమే ప్రధానం

వ్యవసాయంలో విత్తనం అనేది ప్రాథమిక వనరు. సాగులో అధిక ఉత్పాదకతను పొందాలంటే ఆరోగ్యమైన విత్తనం తప్పనిసరి. మారుతున్న వాతావరణ పరిస్థితులు, తరిగిపోతున్న వనరులు, పెరుగుతున్న జనాభా మొదలైనవి వ్యవసాయరంగంలో ఉత్పాదకత తగ్గడానికి కారణాలవుతున్నాయి. నూతన సాంకేతికత వ్యవసాయరంగంలో అంతత్వరగా విస్తరించకపోవడం, కుదించుకుపోతున్న సాగు విస్తీర్ణం, చిన్న మధ్యతరగతి రైతులకు అనువుగా లేని యాంత్రీకరణ, నానాటికి పెరుగుతున్న కూలీల కొరత మనదేశ ఉత్పాదకతను ప్రభావితం చేస్తున్నాయి.

విత్తన మార్కెట్లో కూరగాయల విత్తనం ఒక ప్రధాన భూమికను పో స్తుంది. ప్రపంచంలో కూరగాయలు, పండ్ల ఎగుమతిలో భారత్ తొమ్మిద స్థానాన్ని ఆక్రమించింది. దేశంలో చాలా రకాలైన కూరగాయల విత్తనాలన విత్తన కంపెనీలు తయారు చేస్తున్నాయి. ఈ విత్తనాలను ఆసియా ఖండ లోని వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. తద్వార విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్నాయి. భారత్ నుంచి వ్యవసాయ విత్తనాల ఎగుమతుల ప్రస్తుతం రూ.1000 కోట్లకు చేరుకున్నాయని అంచనా. ఇక్కడి నుంచి విత్త ఎగుమతులు ఊపందుకోవడానికి ముఖ్య కారణం మనదేశం OECD (ఆ నైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్)లో సభ్యత్వ కలిగి వివిధ పంటలకు సంబంధించి మొత్తం 38 రకాలను నమోద చేయడం. ఈ సంస్థ దానిలో నమోదైన దేశాల నుంచి విత్తనా ఎగుమతి/ దిగుమతి విషయంలో విత్తన నాణ్యతా ప్రమ ణాలను రక్షించటంలో హామీనిస్తుంది.

ుభుత్వ, ప్రైవేటు విత్తనరంగ సంస్థలు:

పూర్వకాలంలో రైతులు తమ పొలంలో వేసిన పంటనుంచి విత్తనాన్ని సేక ంచి తర్వాతి పంటకు వాడుకునేవారు. కానీ ఇటీవల కాలంలో ప్రభుత్వరంగ ంస్థల నుంచి కాని, ప్రైవేటురంగ సంస్థల నుంచి కాని ఏటా విత్తనాన్ని కొని ంటను పండిస్తున్నారు. ఇలా విత్తనం కొని పంటను పండించడం వల్ల పంచ వ్యాప్తంగా విత్తన వాణిజ్య సంస్థలు విస్తరించడానికి దోహదపడింది.

భారత విత్తన పరిశ్రమ వృద్ధి చెందటంలో ప్రభుత్వం ప్రధానపాత్ర ోషిస్తోంది. జాతీయ విత్తన సంస్థ స్థాపించిన తర్వాత విత్తన ప్రాసెసింగ్, ార్కెటింగ్, నాణ్యతను నియంత్రించడం మరింత సులభమైంది. 99 ఐ.సి. ఆర్. పరిశోధనా సంస్థలు, 65 రాష్ట్ర వ్యవసాయ కళాశాలలు, 15 రాష్ట్ర త్తన కార్పొరేషన్లు, స్టేట్ ఫామ్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇవన్నీ కూడా భుత్వరంగ విత్తనోత్పత్తిలో తనదైన ముద్రను వేసుకున్నాయి. 22 రాష్ట్ర త్తన ధృవీకరణ సంస్థలు, 104 రాష్ట్ర విత్తన పరీక్షా ప్రయోగశాలలు విత్తన ణ్యతా ప్రమాణాలను ధృవీకరించడానికి పనిచేస్తున్నాయి.

వ్యవసాయ కళాశాలలు కొత్త వంగడాలను ఉత్పత్తి చేస్తూ రకాలు, హైబ్రి ను రైతులకు అందుబాటులో ఉంచుతున్నాయి. హైబ్రిడ్స్ విషయానికి వస్తే త్తన పురస్థాపన నిష్పత్తి వందశాతం ఉంటుంది. అదే ఓపెన్ పాలినేటెడ్ ాలు, కొన్నిరకాల విషయానికి వస్తే 20-80 శాతం విత్తన పురస్థాపన ష్పత్తి ఉంటుంది. చాలావరకు ప్రైవేటురంగ సంస్థలు విత్తన పురస్థాపన ష్పత్తి వందశాతం ఉన్న హైబ్రిడ్లనే ఉత్పత్తి చేస్తున్నాయి.

ఇక ప్రైవేటు విత్తనరంగ సంస్థలు ఎక్కువగా హైబ్రిడ్స్ విత్తనోత్పత్తినే చేప తున్నాయి. భారత్‌లో హైబ్రిడ్ విత్తన మార్కెట్ ఏటా 15-20 శాతం ృద్ధిరేటును నమోదు చేసుకుంటుంది. దీని విలువ 2018 చివరి నాటికి ా.18 వేల కోట్లు ఉండవచ్చని అంచనా. ప్రైవేటురంగ సంస్థలు ముఖ్యంగా ఎక్కువ విలువ, తక్కువ పరిమాణం కలిగిన విత్తనాల ఉత్పత్తిపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. ఇటీవల కాలంలో వాతావరణ పరిస్థితులకు తట్టుకునే వంగడాలను రూపొందించుటకు కృషి జరుగుతోంది.

★ ప్రైవేటు విత్తన పరిశ్రమ చిన్న, మధ్యస్థ, పెద్ద కంపెనీల మిశ్రమం. ఒక వైపు దేశీయ విత్తన కంపెనీలు, మరొక వైపు బహుళజాతి విత్తన కంపెనీలు ఈ విత్తన పరిశ్రమలో పోటీపడుతున్నాయి. చిన్న కంపెనీలు ప్రాంతీయ ప్రాతిపదికన పనిచేస్తుంటే, పెద్ద కంపెనీలు యావత్తు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి. కానీ చిన్న, మధ్యస్థ విత్తన పరిశ్రమలు సాంకేతిక పరంగా మంచి విత్తనాన్ని అందిస్తూ ఉండటంతో బహుళజాతి విత్తనసంస్థలు వాటిలో పెట్టుబడులను పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి.

★ ప్రైవేటు విత్తనసంస్థలు పెద్దమొత్తంలో విత్తనోత్పత్తి, సరఫరాలో ముందంజలో ఉన్నప్పటికీ కొత్త రకాలు/ హైబ్రిడ్లను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వరంగ సంస్థలే ముందువరుసలో ఉన్నాయి. ప్రైవేటురంగ సంస్థలు ఎక్కువగా వారి పెట్టుబడిని పత్తి, మొక్కజొన్న, సజ్జ, జొన్న, ఉద్యాన పంటలపైనే పెడుతున్నాయి. వరి, గోధుమ పంటలపై పెట్టుబడుల్లో ప్రైవేటు సంస్థలు వెనుకంజలో ఉన్నాయి. ఎందుకంటే పెట్టుబడినిచ్చే సంస్థలకు మేధోసంపత్తి హక్కులను రక్షించే చట్టపరమైన మార్గాలు లేకుండా ప్రైవేటురంగ సంస్థలు ఈ పంటల్లో పెట్టుబడులు పెట్టడం అసాధ్యం.

భారతీయ విత్తన విధానాలు

దేశంలో 1966లో విత్తనచట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యాలు...విత్తనం తప్పనిసరిగా విత్తన నాణ్యతా ప్రమాణాలను కలిగి ఉండాలి. వాటిలో జన్యుస్వచ్ఛతా, బాహ్యస్వచ్ఛత, మొలకశాతం, ఇతర రకాలకు చెందిన విత్తనం, కలుపు విత్తనాలు మొ.వి నిర్దేశించిన ప్రమాణాల్లోనే ఉండాలి. విత్తనంగా అమ్మే సంచికి తప్పనిసరిగా ట్యాగ్, లేబుల్ ఉండాలి.

రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థలు (వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో), జాతీయ విత్తన కమిటీ, జాతీయ విత్తన ధృవీకరణ బోర్డు, ఈ విత్తనచట్టం ద్వారా అన్ని విత్తన నాణ్యతా ప్రమాణాలను నిర్దేశిస్తాయి.

★ విత్తనం మూడుదశల్లో రూపొందుతుంది. అవి బ్రీడర్ విత్తనం, మూల విత్తనం, ధృవీకరణ విత్తనం. బ్రీడర్ విత్తనం ప్రభుత్వరంగ సంస్థలైన వ్యవసాయ కళాశాలల ద్వారా రూపొందుతుంది. జాతీయ విత్తన సంస్థలు, రాష్ట్ర విత్తన సంస్థలు ముఖ్యంగా మూల, ధృవీకరణ విత్తనాన్ని రూపొందిస్తున్నాయి. 22 రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థలు, 104 రాష్ట్ర విత్తన పరీక్ష ప్రయోగశాలలు విత్తన ధృవీకరణ కోసం పనిచేస్తున్నాయి.

★ 1975లో జాతీయ విత్తన ప్రాజెక్టు (ఎన్.ఎస్.పి) మొదటిదశను, 1981లో రెండోదశను, 1988లో మూడోదశను ప్రపంచబ్యాంకు సహాయ సహకారాలతో అమలులోకి తెచ్చింది.

★ జాతీయ విత్తన ప్రాజెక్టు కింద మొదట 9 రాష్ట్ర విత్తన కార్పొరేషన్లు మొదలుపెట్టడం జరిగింది. తర్వాత అవి 15కు పెరిగాయి. రాష్ట్ర విత్తన పరీక్ష ప్రయోగశాలలు, బ్రీడర్ సీడ్ ప్రోగ్రామ్‌ను ఈ ప్రాజెక్టు కింద మొదలుపెట్టారు. 1988లో వచ్చిన కొత్త విత్తన విధానం వల్ల చాలా వరకు విత్తన సంస్థలు ముఖ్యంగా ప్రైవేటురంగ సంస్థలు అభివృద్ధి చెందుటకు దోహదపడింది. ఈ కొత్త విధానం వల్ల బ్రీడర్ విత్తనాన్ని ప్రైవేటు సంస్థలు దిగుమతి చేసుకోవటానికి వీలు కలిగింది. తద్వారా మంచి హైబ్రిడ్లను రూపొందించగలిగాయి.

ప్రభుత్వ పరిశోధనా వ్యవస్థలో నిర్వహణ ఖర్చులను, ఆవిష్కరణ ప్రోత్సాహకాలను మెరుగుపరచడానికి, పంటల ఉత్పాదకతను పెంచడానికి ప్రభుత్వ-ప్రైవేటు సంస్థల మధ్య వారధిని బలపరచడానికి భారత ప్రభుత్వం ఒక నూతన విధానం తేవాల్సిన అవసరం ఉంది.

★ 2001లో వచ్చిన మొక్కల రకాలు, రైతుల హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా ప్రజననకారుని, రైతుల హక్కులను సంరక్షించడం జరుగుతుంది. ఈ చట్టం ప్రకారం ప్రజననకారుడు(బ్రీడర్), రైతులు వారి రకాలు/హైబ్రిడ్స్‌ని నమోదు చేసుకొని సంరక్షించుకోవచ్చు. అంతేకాకుండా ప్రైవేటురంగ సంస్థలు వారు రిజిస్టర్ చేసినప్పుడు రకాలు/ హైబ్రిడ్స్‌కి నిర్దేశించిన ప్రమాణాలు లేనిచో నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుంది. ప్రజననకారుడు, రైతులు నమోదుచేసిన రకాలను ప్రైవేటు సంస్థల వారు కొత్త రకాలను ఉత్పత్తి చేయడంలో వాడుకోవచ్చు. ప్రజననకారుని రకం అయితే ప్రజనన కారుడు, రైతు రకం అయితే రైతు లబ్ధిపొందే అవకాశం ఉంటుంది.

★ 2002లో వచ్చిన జాతీయ విత్తన విధానం ముఖ్య ఉద్దేశ్యం రైతులకు మంచి నాణ్యమైన విత్తనం అందేలా చూడటం. తద్వారా దేశ ఆహారభద్రతను పరిరక్షించుకోవడం. ఇందులో భాగంగా ఐ.సి.ఎ.ఆర్.వారు బ్రీడరు విత్తనాన్ని వివిధ సంస్థలకు సరఫరా చేసే బాధ్యతను బ్రీడరు సీడ్ ప్రోగ్రామ్ ద్వారా చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో రాష్ట్ర విత్తన పొరాలను నెలకొల్పి తద్వారా అధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులకు అందించి, వారికి శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

1966లో రూపొందిన విత్తన చట్టంలోని లోపాలను సవరించటానికి 2004లో విత్తన బిల్లును రూపొందించారు. ఇందులో వ్యవసాయ పంటలు, ఉద్యాన పంటలకు సంబంధించి మంచి నాణ్యమైన విత్తనం రైతులకు అందుబాటులోకి తేవడం, కల్తీ, నాసిరకం విత్తనాల నుంచి రైతులను కాపాడటం, విత్తన పరీక్షలు, విత్తన దిగుమతులు, విత్తన పంపిణీకి సంబంధించిన అంశాలను నియంత్రించడానికి కొన్ని ముఖ్యమైన విషయాలను పొందుపరచడం జరిగింది. 2005లో భారత వ్యవసాయశాఖవారు జాతీయ విత్తన పరిశోధన, శిక్షణా కేంద్రాన్ని వారణాసిలో స్థాపించారు. ఈ సంస్థ విత్తన నాణ్యతా ప్రమ ణాలకు సంబంధించి వచ్చిన వివాదాలను పరిష్కరించుటలో నివేదన ప్రయోగశాలగా పనిచేస్తుంది.

★ 2005-06లో కేంద్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనోత్పత్తి, పంపిణీ, మౌలి సౌకర్యాల అభివృద్ధి కోసం ఒక పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కిం విత్తన గ్రామ పథకం, మౌలిక సదుపాయాల ఏర్పాటు, ప్రైవేటురంగ సం లకు సహాయం, మానవ వనరుల అభివృద్ధి, బయోటెక్నాలజీ రంగం అ వృద్ధి, విత్తన ఎగుమతుల్లో సహాయ సహకారాలు, హైబ్రిడ్ విత్తనం రూపొ దించడంలో సహాయం, విత్తన బ్యాంక్ నిర్వహణ మొదలైనవి ఉన్నాయి.

విత్తన పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు

★ ఇప్పుడు విత్తన పరిశ్రమలో ఎక్కువగా వివాదాస్పదమైన అంశం విత్ పరిశ్రమల్లో జన్యుపరంగా మార్పు చెందిన విత్తనోత్పత్తులు. ప్రభుత్వం అ రమైన విధానాలు ప్రైవేటు విత్తన సంస్థలపై గొడ్డలి పెట్టులాంటివి. 2002 బీటీ పత్తి మినహా భారత ప్రభుత్వం ఏ జన్యుమార్పిడి పంటకు ఆమోద తెలుపలేదు. 2010లో జన్యుమార్పిడి వంగపంటపై నిషేధం విధించటం జన్యుమార్పిడి పంటలపై ప్రైవేటు విత్తన సంస్థలకు ఆసక్తి తగ్గింది.

★ 1997-2008 మధ్యకాలంలో మొత్తం 79 జన్యుమార్పిడికి సంబంధించి పరిశోధనా సామాగ్రి భారతదేశంలోకి దిగుమతయ్యాయి. వాటిలో 85 శాత ప్రైవేటు సంస్థలైన మోన్‌శాంటో, మహికో, బేయర్ గ్రూపుకు చెందినవ ప్రస్తుత జన్యుమార్పిడి పంటలపై ప్రభుత్వ నియంత్రణ వ్యవస్థలో ఉన్న అ శ్చితి, విత్తన, బయోటెక్ పరిశ్రమల్లో ప్రైవేట్ పెట్టుబడులకు అడ్డంకి మారాయి. వరి, గోధుమవంటి పంటల్లో జన్యుమార్పిడి లక్షణాలను అభివృ చేయడంలో పెనుసవాళ్ళు ఎదురవుతున్నాయి.

★ అంతేకాకుండా వరి, గోధుమల విత్తనోత్పత్తిలో అనేక ప్రైవేటు సంస్థలు ప శోధనా, మార్కెటింగ్‌లో భారీగా పెట్టుబడులను పెట్టగల వాటిపైనే విత్తన ధాన్యాల దిగుమతులు, ఎగుమతులు, ఉత్పాదకత ఆధారపడి ఉంటాయి.

★ భారతదేశంలో విత్తన, వ్యవసాయ పరిశ్రమల్లో పెరుగుదలను చూ లంటే గతంలో మాదిరిగానే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల మధ్య సన్నిహి సహకారం అవసరం. భారత ప్రభుత్వం పబ్లిక్ రీసర్చ్ సిస్టం పేరెంటల్ లై లను ఉత్పత్తి చేయడంలో ముందంజలో ఉంది. ఈ పేరెంటల్ లైన్‌లను ఉ యోగించి ప్రైవేటు విత్తన కంపెనీలు వారి మార్కెట్‌ను పెంచుకొంటున్నాయ

★ ఇటీవల కాలంలో వ్యవసాయ పరిశోధనలపై ప్రభుత్వ వ్యయం పెరగడ ప్రభుత్వ అత్యున్నత సంస్థల్లో వాటి నిర్వహణ వ్యయం, పరిశోధనలను ప్రో హించేందుకు తగిన ప్రోత్సాహకాలు లేకపోవడం, సాంకేతికరంగం ప్రభుత్వరంగ సంస్థలు ముందుకు సాగడానికి ఆటంకాలుగా ఉన్నాయి.

ఒక డేటాబేస్‌ను తయారుచేసి సమాచారాన్ని, పరిశోధనా ఫలితాలను భ పరచవలసిన అవసరం ఉంది. పేటెంట్లు, ఫీల్డ్ టెస్టింగ్ పర్మిట్లు, యాజమా హక్కులు, వివిధ రకాలైన పత్రాలు వాటి సర్టిఫికెట్లు, వాణిజ్యీకరణ ఆమోద కోసం దరఖాస్తులు మొదలైన సమాచారం అందించే డేటాబేస్ అవసరం. కొ క్లిష్టమైన నిర్ణయాలు తీసుకోవడంలో, విధానాల రూపకల్పనలో, కొత్త పరిశో నల ఆవిష్కరణలో, పబ్లిక్, ప్రైవేట్ వ్యవస్థను నియంత్రించటంలో, సాంఘి సంక్షేమ పథకాలను అమలు పరచడంలో, సాక్ష్యం ఆధారిత నిర్ణయాలను తీ కోవడంలో వ్యవసాయ విత్తనరంగం డేటాబేస్‌లోని సమాచారాన్ని ఉపయోగి చుకోవచ్చు. కావున ప్రభుత్వ, ప్రైవేటు విత్తనసంస్థలు దేశ ఆహారభద్రతన భవిష్యత్తును కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఆశిద్దాం...



డా. ఎం.వి. నగేష్‌కుమార్, సంచాలకులు,
విత్తన పరిశోధన, పరీక్షా కేంద్రం,
రాజేంద్రనగర్, హైదరాబాదు.

'దుబాయ్' వేదికగా వరల్డ్స్ గ్రేటెస్ట్ బ్రాండ్
అవార్డును సొంతం చేసుకున్న
హోమియోకేర్ ఇంటర్నేషనల్

సూపర్ స్పెషాలిటీ చికిత్సలు

కీళ్ళనొప్పులు | ఆస్తమా, అలర్జీ | మధుమేహం | థైరాయిడ్
నడుము నొప్పి | PCOD | హార్మోన్ సమస్యలు | పైల్స్ | సంతానలేమి | సెక్స్ సమస్యలు
కిడ్నీ సమస్యలు | డయాబెటిక్ ఫుట్ | కంటి సమస్యలు | చర్మ సమస్యలు | హార్మోన్ సమస్యలు

HOMEOCARE INTERNATIONAL
హోమియోకేర్® ఇంటర్నేషనల్
వరల్డ్-క్లాస్ హోమియోపతి

టోల్ ఫ్రీ
1800 108 1212
ఉచిత కన్సల్టేషన్
955 000 1199

అబిడ్స్ | బేగంపేట్ | కూకట్‌పల్లి | దిల్‌సుఖ్‌నగర్ | జుబ్లీహిల్స్ | మాసాబ్‌ట్యాంక్ | మియాపూర్ | హనుమకొండ | కరీంనగర్
నిజామాబాద్ | మహబూబ్‌నగర్ | ఖమ్మం | విజయవాడ | విశాఖపట్నం | తిరుపతి | రాజమండ్రి | గుంటూరు | ఒంగోలు | నెల్లూరు | కర్నూలు | కర్ణాటక | తమిళనాడు | పుదుచ్చేరి

భూమిని సస్యశ్యామలం చేసి, జీవ చైతన్యాన్ని నింపి, విశ్వాంతరాళంలోని ఇతర గ్రహాలకు భిన్నంగా, విశిష్టంగా ఉంచుతోంది నీరు. నీరు లేకుండా మనిషి మనుగడను, నాగరికతను ఊహించలేం. జనాభా పెరుగుదల, జీవన పరిణామాలు నీటి అవసరాలను మరింతగా పెంచాయి. వనరుల లభ్యత, ఉపయోగం ఆ స్థాయిలో పెరగకపోవడంతో సమతౌల్యం దెబ్బతిని, నీటి కటకట తలెత్తుతోంది.

సమర్థ నీటి వినియోగంతోనే అధికోత్పత్తి

భూమి మీద ఉన్న మొత్తం నీటి పరిమాణం 140 కోట్ల ఘనపు కిలో మీటర్లుగా అంచనా. దీనిలో 97.3 శాతం ఉప్పునీరు రూపంలో సముద్రాల్లో ఉన్నందువల్ల మనిషి దీనిని నేరుగా ఉపయోగించుకోలేకపోతున్నాడు. మానవోపయోగానికి పనికివస్తున్న నీరు మొత్తం పరిమాణంలో సుమారు 0.3 శాతం మాత్రమే. అంటే ఈ 43 లక్షల ఘన కిలోమీటర్ల అత్యల్ప నీటి పరిమాణం మీదనే భూమండలం మీద ఉన్న సకల జీవజాలం మనుగడ ఆధారపడి ఉంది.

ఉచిత వనరు అనుచిత వినియోగం

వర్షపాతం రూపంలో ప్రకృతి ప్రసాదిస్తున్న ఉచిత వనరుగా అనాది నుంచి భావిస్తుండటం వల్లనే నీరు దుర్వినియోగమవుతోంది. వర్షపాతం అధికంగా ఉన్న ప్రాంతాల్లో నీటివృథా మరీ ఎక్కువగా ఉంటోంది. డబ్బును పొదుపుగా ఉపయోగించుకుంటే ఇల్లు నిలబడుతుంది. ప్రకృతి వనరులను ఒడుపుగా, సహేతుకంగా వినియోగిస్తే జాతి నిలబడుతుంది. 2050 నాటికి భారతదేశ జనాభా 164 కోట్లకు పెరగవచ్చని, సరిపడా భూ, జలవనరులు లభించక జనాభా పెరుగుదల అక్కడే ఆగిపోవచ్చనీ ఐక్యరాజ్యసమితి అంచనా. ఇదే స్థాయిలో నీటిని దుర్వినియోగం చేస్తే భవిష్యత్తులో జీవజాలం మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ప్రజలు గ్రహించాలి.

★ భారతదేశంలో వర్షపాతం రుతుపవనాలపై ఆధారపడి ఉంది. రుతుపవనాల తీవ్రత, కాలవ్యవధి తరచుగా మారుతుండటం వల్ల అయితే అతివృష్టి, లేదంటే అనావృష్టి సహజమైపోయాయి. భారతదేశంలోని మొత్తం 328 మిలియన్ హెక్టార్ల భూభాగంలో 108 మిలియన్ హెక్టార్లు తరచుగా అనావృష్టికి గురవుతోంది. సుమారు 40 మిలియన్ హెక్టార్లు వరదల బారిన పడుతోంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని పరిష్కార చర్యలను సూచిస్తూ ప్రణాళిక రచన జరగాలి.

ఆహార లభ్యతలో వెనుకబాటే

దేశంలో లభించే మొత్తం 1,86,900 కోట్ల ఘనపు మీటర్ల వార్షిక నీటి పరిమాణంలో, మొత్తం మీద ఉపయోగించుకోదగిన నీటి పరిమాణం 1,12,200 కోట్ల ఘనపు మీటర్లే. ఇప్పుడున్న 134.3 కోట్ల జనాభాకు ప్రస్తుతం 27.75 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు అందుబాటులో ఉన్నాయి. అంటే సగటున రోజుకు ఒక్కొక్కరికి 566 గ్రా. ఆహారం లభిస్తోంది. అదే చైనాలో 950 గ్రా., అమెరికాలో 2,850 గ్రా. సగటున లభిస్తోంది. మనదేశంలో ఆహార వినియోగం వెనుకబాటుకు ఈ గణాంకాలే తార్కాణం.

ఐక్యరాజ్యసమితి ప్రమాణాల ప్రకారం రోజు ఒక్కొక్కరికి 750 గ్రా. చొప్పున 2050 నాటికి దేశ జనాభా 180 కోట్లకు పెరిగినప్పుడు ఏటా సుమారు 50 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరగాలి. అంటే ఇప్పుడు ఉత్పత్తి చేసే దానికంటే సుమారు రెట్టింపు ఉత్పత్తి సాధనకు మన పాలకులు వ్యూహరచన చేయాలి.

సాగులో నీటి వాడకాన్ని తగ్గించాలి

ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిలో సుమారు 75 శాతం వ్యవసాయరంగమే వినియోగించుకుంటోంది. ఇతర రంగాల్లో నీటి అవసరాలు పెరుగుతున్న రోజులివి. కనుక భవిష్యత్తులో సాగునీటికి లభ్యమయ్యే నీటి శాతం తగ్గిపోవచ్చు. కాబట్టి మేలైన సాంకేతిక ప్రక్రియల ద్వారా సాగునీటి వాడకంలో పొదుపు పాటించాలి. ప్రతి యూనిట్ జలరాశి ప్రమాణాల మేరకు వ్యవసాయోత్పత్తులను పెంచటమే మన లక్ష్యం కావాలి. అందుకు సాగునీటి వినియోగంలో లోటుపాట్లను సరిదిద్ది, మేలైన విధానాలను అనుసరించాలి.

LTLK

తరతరాలుగా లాభం
LTLK తోనే సాధ్యం

M-POWER+

మొబైల్ ద్వారా స్టార్టర్‌ని నడిపే యంత్రం

1. పొలానికి వెళ్ళకుండా ఎక్కడి నుంచి అయిన మీ పంపుసెట్టును యస్.యం.యస్./మిస్‌డ్ కాల్ ద్వారా On/Off చేసుకొనవచ్చును.

2. అత్యంత ప్రతికూల పరిస్థితులలో కూడా నమ్మకమైన కార్యదక్షత కోసం డిజైన్ చేయబడినది.

3. మొబైల్ ద్వారా సబ్‌మెర్సిబుల్ పంప్ కంట్రోలర్స్ మరియు టైమర్ మోడ్ స్టార్టర్ ని 30 నిమిషాలు మొదలుకొని 23:5 గంటల టైమ్ వరకు ఒకరోజులో On/Off చేసుకొనవచ్చును.

MCBs

1. K-curve లో ప్రత్యేకంగా రూపొందించబడిన LTLK MCB లు అగ్రికల్చరల్ పంప్‌లకు అనువైన షార్ట్‌సర్క్యూట్ ట్రిప్పింగ్ ఇస్తుంది.

2. ఫ్యూజ్ వైర్ మార్చుకొనుట అవసరం లేని కారణంగా చాలా సమయం, డబ్బు ఆదా అవును.

3. హెచ్చుకాలం మన్నిక, వినియోగించుట సురక్షితము.

4. సింగిల్ ఫేజ్ పంప్‌కు 6A-25Aవరకు మరియు త్రీ ఫేజ్‌కు 6A-125 వరకు రేంజ్ కలదు.



i-PROTECTOR

1. డ్రైరన్ స్థితులలో ఓవర్ హీట్ వల్ల మోటర్ కు ఖరీదైన మరమ్మత్తులు కలగకుండా I-Protector మీ మోటార్‌ను కాపాడుతుంది.
2. ఆటో, మాన్యువల్, బైపాస్ మోడలలో కరెంట్ సెన్సింగ్/వొల్టేజి సెన్సింగ్ పై ఆధారపడి పనిచేయును.
3. అండర్ ఓల్టేజ్, ఓవర్ ఓల్టేజ్, పేజ్ రివర్సల్ మరియు ఫేజ్ అసమతూల్యతల లోపం, సరఫరా పరంగా ఓల్టేజ్ అసమతూల్యతల నుండి మోటర్ కు రక్షణ.
4. వొల్టేజ్ / కరెంటు ల త్రీఫేజ్ ఇండికేషన్ కొరకు LED డిస్ప్లే కలదు.
5. మీ పంప్ కు అత్యాధునిక డిజిటల్ రక్షణ
6. DOL మరియు స్టార్ & డెల్టా స్టార్టర్‌లకు పనిచేయబడును.

Water Level Controller (WLC)

1. ఓవర్ హెడ్ ట్యాంక్ కాలి అయిన వెంటనే ఆటోమేటిక్ గా (తనంతటతానే) మోటార్ పని చేయడం మొదలుపెడుతుంది మరియు ఓవర్ హెడ్ ట్యాంక్ నిండిపోయి నీరు పొంగిపొర్లక మునుపే మోటార్ (తనంతటతానే) ఆగిపోతుంది.

2. వెయ్యి మీటర్ల కేబుల్ లెంగ్త్ వరకు కూడా దీనియొక్క ధృఢమైన ప్రోబ్స్ సెన్సింగ్ చేయబడును.

3. సింగిల్ ట్యాంక్ మరియు డబుల్ ట్యాంక్‌లకు వినియోగ యోగ్యము.

Larsen & Toubro Limited, Electrical Standard Products
Powai Campus, Mumbai 400 072
Customer Interaction Center (CIC)
BSNL / MTNL (toll free) : 1800 233 5858 Reliance (toll free) : 1800 200 5858
Tel : 022 6774 5858 E-mail : cic@Lntebg.com Website : www.Lntebg.com
Registered Office: L&T House, N. M. Marg, Ballard Estate, Mumbai 400 001, INDIA **CIN:** L99999MH1946PLC004768

LARSEN & TOUBRO

ప్రస్తుతం సాగుకోసం వినియోగిస్తున్న భూగర్భ జలాల్లో వినియోగ సామర్థ్యం 35-40 శాతం, భూగర్భ జలాల్లో 65-70 శాతానికి మించటం లేదు. మేలైన సాంకేతిక ప్రక్రియల ద్వారా భూతల జల వినియోగ సామర్థ్యాన్ని కనీసం 50 శాతానికి, భూగర్భజల వినియోగ సామర్థ్యాన్ని 75 శాతానికి పెంచటమే తాజా లక్ష్యం కావాలి. అలాగే తృణధాన్యాల ఉత్పాదకతను హెక్టారుకు ఇప్పుడున్న మూడు టన్నుల నుంచి కనీసం 4.5 టన్నులకు పెంచాలి. అప్పుడే పెరుగుతున్న జనాభా అవసరాలకు తగిన నీరు, ఆహారభద్రత కల్పించడం సాధ్యమవుతుంది.

మేలైన సాగు ప్రక్రియలు

పరిమిత నీటి వనరులతో అధికోత్పాదనకు ఆచరణీయ మార్గాలు పాటించాలి.

1). ముందస్తు ప్రణాళిక: నీరు ఎక్కువగా పెడితే పంట ఉత్పాదకత పెరుగుతుందన్న అపోహతో పంటకాలువల ఎగువ భాగాల్లో ఉన్న రైతులు వారికి కేటాయించిన దానికంటే ఎక్కువ నీటిని విచక్షణారహితంగా పంట భూములకు పెట్టడం వల్ల కాలువల చివరి భూములకు కేటాయించిన నీరందక, పంట దిగుబడి తగ్గిపోతోంది. దీనిని నివారించటానికి ఇంజనీర్లు ఖరీఫ్, రబీ పంటకాలాల్లో ప్రతి పది రోజులకు అవసరమైన నీటి పరిమాణాన్ని లెక్కగట్టి కాలపట్టికలను కాలువల వారీగా తయారు చేయాలి. ఆ మేరకు కాలువపై ఉన్న ప్రతి తూమువద్ద నీటిని విడుదల చేయాలి. అప్పుడే అన్ని పొలాలకు సకాలంలో అవసరమైన నీరందుతుంది. సమర్థ నియంత్రణ విధానాల ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచాలి. తద్వారా పంట దిగుబడులూ పెరుగుతాయి.

2) వార్షిక మరమ్మతులు: పంట కాలువలకు, వాటిపై ఉన్న కట్టడాలకు ఏటా వార్షిక మరమ్మతులు సక్రమంగా జరగాలి. దానికవసరమైన నిధులను ప్రభుత్వం సకాలంలో విడుదల చేయాలి. కాలువల నిర్వహణ సక్రమంగా ఉన్నప్పుడే నీటి సరఫరాలో అసమానతలు తగ్గి పంట ఉత్పత్తి పెరుగుతుంది.

3) భూతల, భూగర్భజలాల సంయుక్త వినియోగం: భూగర్భ జలాశయం ఎంతో విస్తృతమైనది. ఆ నీటిని సద్వినియోగం చేసుకోకపోగా కలుషితం చేస్తున్నాం. ఈ విపరీతాన్ని అరికట్టాలి. సాగునీటి సదుపాయమున్న ఆయకట్టు భూముల్లో ఏటా అధిక పరిమాణంలో నీరు చేరడం వల్ల భూగర్భ జల మట్టం క్రమంగా పెరిగి, భూసారం హరించుకుపోయి, పంట దిగుబడి తగ్గిపోతోంది. పంపుల ద్వారా కొంత భూగర్భజలాన్ని తోడి, దానిని భూతల జలంతో జోడించి, పంటలకు అందించడమే దీనికి పరిష్కారం. అప్పుడు నీటి వినియోగ దక్షత పెరగటంతో పాటు పంట దిగుబడులూ ఇబ్బడిముబ్బడిగా పెరుగుతాయి. కనుక ఎంపిక చేసిన ప్రాంతాల్లో ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయమందించి భూగర్భజల వినియోగాన్ని ప్రోత్సహించాలి.

4) సాగునీటి పునర్వినియోగం: పంట భూమికి అందించిన నీటిలో కొంత భాగం ఆవిరవుతుంది. మరికొంత భాగం భూమిలోకి ఇంకిపోతుంది. మిగిలిన నీటిలో 15-20 శాతం పక్కనున్న వాగుల్లోకి ప్రవహిస్తుంది. అలా వాగుల్లోకి చేరిన నీటిని మళ్లింపు, ఎత్తిపోతల ద్వారా కాలువ చివరి భూములకు అందించవచ్చు. అప్పుడు పంటభూమి విస్తీర్ణంతో పాటు దిగుబడి పెరుగుతుంది.

5) సూక్ష్మ సేద్యం: పంటచేనుకు వరదలా నీటిని వదిలినప్పుడు ఎంతో నీరు ఆవిరవుతుంది. మరికొంత భూమిలోకి ఇంకిపోతుంది. గొట్టాల ద్వారా తుంపర్ల రూపంలో మొక్క వేర్లకు చేరవేయటం ద్వారా నీటివృథాను అరికట్టవచ్చు. తద్వారా ఉత్పాదకత కూడా గణనీయంగా పెరుగుతుంది.

6) నీటిపన్ను వసూలు: ప్రస్తుతం ప్రభుత్వం పంటపొలం విస్తీర్ణం ప్రాతిపదికగా రైతుల నుంచి సాగునీటి పన్నును వసూలు చేస్తోంది. దీనివల్ల అవసరానికి మించి నీటివినియోగంతో పాటు నీటివృథాకు అవకాశం ఏర్పడుతోంది. అలా క్షేత్ర విస్తీర్ణాన్ని బట్టి గాకుండా వాస్తవంగా వినియోగించిన నీటి పరిమాణం మేరకు పన్ను వసూలు చేస్తే రైతులు అవసరమైన మేరకే నీటి వినియోగంపై దృష్టి సారిస్తారు. తూముల వద్ద మీటర్లతో కొలిచి, పంట పొలాలకు నీటినందజేసే విధానాలు అమలులోకి వచ్చినప్పుడు ఎంతో నీరు ఆదా అవుతుంది.

7) భూగర్భజల పునర్నవీకరణ: భూగర్భ జలాశయం ఒక పెద్ద వాణిజ్యబ్యాంకు లాంటిది. బ్యాంకులో మనమెంత డబ్బును జమచేస్తే అంతే తీసుకోగలం. అసలు డబ్బును జమచేయనప్పుడు ఏమాత్రం తీసుకోలేం కదా! అలాగే ఎంత పరిమాణంలో వాననీరు భూగర్భ జలాశయంలోకి చేరుతుందో, అంత నీటిని మాత్రమే మనం వెలికితీసి వాడుకోగలుగుతాం. అంతకుమించి ఎట్టి పరిస్థితుల్లోనూ తోడివేయకూడదు. భూగర్భంలోకి చేరే నీటికి (రీచార్జ్), భూగర్భం నుంచి తోడివేసే నీటికి (డ్రాఫ్ట్) మధ్య సమతుల్యం సాధించాలన్నది భూగర్భజల వినియోగంలో ప్రాథమిక సూత్రం. అందుచేత ఈ సూత్రాన్ని పాటించి వాననీటిని భూమిలోకి ఇంకేలా చేసి, భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు అవిరళకృషి జరగాలి.

8) నేలను దమ్ము చేయటం: నీటివృథాను కొంతవరకైనా తగ్గించటానికి మాగాణి భూముల్లో వరినాట్లు వేసేముందు నేలను బాగా దున్ని, దమ్ము చేయటం ఎంతో అవసరం. ఈ ప్రక్రియ వల్ల నేలలో ఒక సున్నితమైన, నీరుపోలేని మట్టిపొర ఏర్పడి తద్వారా కలుపు మొక్కలు నిర్మూలించబడతాయి. దీనివల్ల పెద్దమొత్తంలో సాగునీరు ఆదా అవుతుంది.

9) సాగునీటి నిర్వహణలో రైతుల భాగస్వామ్యం: సాగునీటి వ్యవసాయానికి కేవలం సాంకేతిక నైపుణ్యం మాత్రమే చాలదనీ, సామాజిక పరిజ్ఞానం కూడా అవసరమని భావించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగునీటి వ్యవస్థలో రైతులకు నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని కల్పించాలన్న సదాశయంతో 1997లో 'ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల చట్టం' పేరిట ఒక శాసనాన్ని రూపొందించి, అమలు పరిచింది. రైతుల ప్రాతినిధ్యంతో మూడంచెల సాగునీటి సంఘాలనేర్పరచింది. కాని 20 ఏళ్లు గడిచినా ఈ చట్టం ద్వారా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. ఇంజనీర్లకు, రైతు ప్రతినిధులకు తమ విధులను, బాధ్యతలను నిర్వర్తించడానికి తగిన పరిజ్ఞానం, అనుభవం లేనందువల్ల సాగునీటి సంఘాలు సమర్థంగా పనిచేసి ఆశించిన ఫలితాలనందించలేకపోతున్నాయి.

కాబట్టి ప్రభుత్వం వివిధ సాగునీటి సంఘాలకు కార్యాలయ భవనాలనేర్పరచి వాటికవసరమైన పటాలను, రికార్డులను, సమాచార సాధనాలను సమకూర్చి వాటిని స్వయం సంపూర్ణం చేయాలి. అనుభవజ్ఞులైన నీటిపారుదల ఇంజనీర్లు, వ్యవసాయ శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులతో నీటిసంరక్షణ, వినియోగం, అధికోత్పాదకతకు మెలకువలు మొదలగు అంశాలపై శాశ్వత ప్రాతిపదికన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. అప్పుడే రైతులు సాగునీటి నిర్వహణలో చురుకుగా పాల్గొని, యాజమాన్య స్ఫూహతో విధులను నిర్వహించి పొదుపుగా నీటిని వాడుకొని, అధికోత్పత్తిని సాధించగలుగుతారు. అప్పుడే సాగునీటి వ్యవస్థ నిర్వహణలో వినియోగదారులైన రైతుల భాగస్వామ్యం సార్థకమై, నీటి పొదుపుతో పాటు, అధిక వ్యవసాయోత్పత్తుల దిగుబడి సాధ్యమవుతుంది...



చెరుకూరి వీరయ్య,
నీటిపారుదల రంగ నిపుణులు,
హైదరాబాద్.


ashirvad
by aliaxis
ఆశీర్వాద్
ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడయ్యే
uPVC కాలమ్ పైపులు
కొత్తగా ప్రారంభించిన అగ్రి మరియు కేసింగ్
V4 15 BELLING TYPE
STANDARD
HEAVY
ashirvad agri
స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్లంబింగ్ . శానిటరీ . అగ్రికల్చర్
Call: 9902 333 333 | info@ashirvad.com | www.ashirvad.com



యాంత్రీకరణతోనే సాగుకు భవిత

భారతదేశం విస్తీర్ణంలో ప్రపంచంలో 7వ పెద్ద దేశం. రెండో అతిపెద్ద వ్యవసాయక దేశం. దేశంలోని దాదాపు 55 శాతం జనాభా వ్యవసాయం అనుబంధ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ ఈ రంగం 16 శాతం జీడీపీని మాత్రమే సమకూర్చగలుగుతుంది. దేశం మొత్తం మీద 137.8 మిలియన్ల కమతాలు ఉండగా...వీటిలో దాదాపు 85 శాతం కమతాలు చిన్న, సన్నకారు రైతులు కలిగి ఉన్నారు. దేశభౌగోళిక పరిస్థితులు ఏడాది పొడవునా ధాన్యాలు, పప్పుదినుసులు, నూనెగింజలు, కూరగాయలు, పండ్లతోటల పెంపకానికి అనుకూలంగా ఉన్నాయి.

గత నాలుగు దశాబ్దాల్లో వ్యవసాయ పనులను సులభంగా, త్వరితగతిన చేయడానికి వివిధ రకాల పరికరాలు, యంత్రాలు వినియోగంలోకి వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయ పనులకు యంత్రాల వాడకం దేశ సరాసరి విలువలకు చాలా దగ్గరగా ఉంది.

పెరిగిన యంత్రాల వినియోగం

ప్రస్తుతం దేశంలో అమ్ముడవుతున్న వివిధ రకాల వ్యవసాయ పరికరాలు, యంత్రాల విలువ రూ. 392.5 బిలియన్లు. ఇందులో రూ. 342 బిలియన్ల వరకు ట్రాక్టర్లు కాగా, మిగతావి పవరు టిల్లర్లు, విత్తనాలు వేసే యంత్రాలు, కంబైన్డ్, నూర్పిడి యంత్రాలు ఎక్కువగా ఉన్నాయి. సగటున దేశంలో ఏటా 5.55 లక్షల కొత్త ట్రాక్టర్లు, మరో 50వేల వరకు పవరు టిల్లర్లు, కలుపుతీసే యంత్రాలు వచ్చి చేరుతున్నాయి. అయినప్పటికీ దేశంలో వాడే సరాసరి ట్రాక్టర్ల అశ్వ సామర్థ్యం 30-40 లోపే ఉంది.

పెరుగుతున్న యంత్ర పరికరాలకు మరమ్మతులు చేయడానికి దాదాపు ఒక లక్షమంది మెకానిక్‌లు గ్రామాల్లో మరో 3000 వరకు చిన్న పరిశ్రమలు శ్రమిస్తున్నాయి. ఇంత అభివృద్ధి జరుగుతున్నా కొన్ని వ్యవసాయ పనులకు వ్యవసాయ కూలీలను తప్పనిసరిగా వినియోగించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనివల్ల వివిధ రాష్ట్రాల్లో అదునులో 10 నుంచి 30 శాతం వరకు కూలీల కొరత ఏర్పడుతోంది. ఇలాంటి కష్టతర పనులు చేసేందుకు నేటి యువత ఆసక్తి చూపటం లేదు.

దుక్కులు చదును చేసే యంత్రాలు

ఈ పనులకు వాడే పరికరాలు, యంత్రాలు దాదాపుగా 30 ఏళ్ల నుంచి వినియోగంలో ఉన్నా... ఈ మధ్యకాలంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. వివిధ పనులకు ఉపయోగించే పరికరాల్లో 3 చెక్కల గొర్రు, రెక్కనాగలి, టిల్లరు, పళ్లెముల గొర్రు, రోటరీ టిల్లరు మొ. ముఖ్యమైనవి. మాగాణి పొలాలకు కేజీవీల్స్‌కు అదనంగా దమ్ముచేసే పరికరాలు కూడా రూపొందించారు. అంతేగాక దున్నిన భూమిని చదును చేసేందుకు లేజర్ గైడెడ్ యంత్రాలు కూడా వినియోగిస్తున్నారు. ఇలాంటి యంత్రాలు వాడటం వల్ల 20శాతం వరకు సాగు నీటిని ఆదా చేయవచ్చు.

ఈ మధ్యకాలంలో ఉత్పత్తిని పెంచటమే ప్రధాన ధ్యేయంగా వివిధ పంట వ్యర్థాలను కాల్చటం, ఎక్కువ మోతాదులో రసాయన ఎరువులు వాడటం, అవసరం ఉన్నా లేకపోయినా పొలాలు ఎక్కుసార్లు దున్నటం చూస్తున్నాం. అలాకాకుండా పంట వ్యర్థాలను సేంద్రియ పదార్థంగా మార్చి నేలలో వేసి, కలుపును సకాలంలో నిర్మూలించుకోవటం వల్ల భూమి దున్నుటకయ్యే ఖర్చులను తగ్గించవచ్చు.

విత్తే/ నాటే యంత్రాలు

పనిలో నాణ్యతా లోపం గమనించిన కొంతమంది రైతులు అందుబాటులో ఉన్న చేతి పనిముట్లను ట్రాక్టరు గొర్రుకు అనుసంధానించి విత్తే కొత్త యంత్రాన్ని రూపకల్పన చేశారు. రాయల గొర్రు, నాలుగు చెక్కల విత్తన గొర్రు ఇందులో ముఖ్యమైనవి. ఈ పరిశోధనా ఫలాలు ప్రస్తుతం రైతులకు లభిస్తున్న ఫ్లూటెడ్ రోలరు, నిలువు ప్లేటు, ఏటవాలు ప్లేటు, సమాంతర ప్లేటు విత్తనం-ఎరువు ఒకేసారి వేసే యంత్రాలు తయారు చేయడానికి, రైతుల్లో బహుళ ప్రాచుర్యం కల్పించడానికి ఉపయోగపడ్డాయి. వీటిలో 3 లేదా 4 సాళ్ల పరికరాలు ఎద్దులతో, పవరు టిల్లరు, చిన్న ట్రాక్టరుకు అనుసంధానించి పనిచేయడానికి అనువైనవి కాగా 6, 9, 11 సాళ్లవి ట్రాక్టరుతో పని చేసేందుకు అనుకూలంగా ఉన్నాయి.

దేశీయంగా రూపొందిన వరి నాటే యంత్రాలు పెద్దగా సఫలీకృతం కాలేదు. దీనికి ముఖ్యకారణం నారు పెంచటంలో రైతుల ఆలోచనా విధానం మార్చలేకపోవటం. అయితే ఈ మధ్యకాలంలో కూలీల కొరత వల్ల పరిస్థితి మారుతోంది. అలానే కూరగాయ పంటల నారు నాటడానికి సెమీ ఆటోమెటిక్ యంత్రాలు రెండు దశాబ్దాల క్రితమే తయారైనా... యంత్రాల ధరలు అధికంగా ఉండటంతో రైతులు అంతగా వాడటం లేదు. ఇదే పరిస్థితి చెరకుగడ ముచ్చెలు నాటే యంత్రాల్లోనూ కనిపిస్తుంది. కానీ పండ్లమొక్కలు నాటేందుకు, గుంతలు చేయడానికి కొక్కెనకు తగిలించు 120 అంగుళాల బకెట్స్ వాడకం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది.

అంతరకృషి పరికరాలు

పూర్వకాలం నుంచి దేశంలో పశువులతో లాగే వివిధరకాల పరికరాలు వాడుకలో ఉన్నాయి. ఇవి అంతరకృషితో పాటు కలుపునివారణకు ఎంతో తోడ్పడ్డాయి. అంతేగాక ఆ పరికరాలు పంట ఏపుగా పెరిగే వరకు వాడేందుకు అనుకూలంగా ఉండేవి. నేలను దున్నడానికి ట్రాక్టర్లు బాగా ప్రాచుర్యం పొందినా... సాళ్ల మధ్యదూరానికి అనువుగా టైర్ల మధ్యదూరం మార్చుటకు పెద్దగా సౌలభ్యం లేకపోవటం, వరుసల మధ్యదూరం తక్కువగా ఉన్న పంటలకు అనువైన సన్నని రిమ్ములటైర్లు అన్ని రాష్ట్రాల్లో లభించకపోవటం, ట్రాక్టరు బాడీఎత్తును పంట పెరుగుదల ఎత్తుకు అనుగుణంగా మార్చుకొనే సౌలభ్యం గల ఫ్రేములు రూపొందించకపోవటం వల్ల నేటికీ కూలీలు, పశుశక్తిపై రైతులు ఎక్కువగా ఆధారపడుతున్నారు. వివిధ రకాల స్వయంచాలక యంత్రాలు (1.5 నుంచి 5 అశ్వ సామర్థ్యం గలవి) గతపదేళ్ళ నుంచి విరివిగా లభిస్తున్నా ఖరీదు ఎక్కువగా ఉండటంతో అంతగా ప్రాచుర్యం పొందలేదు.

దేశీయ పరిజ్ఞానంతో ట్రాక్టరుకు అనుసంధానించే అన్నిభాగాలు ఇప్పుడు మార్కెట్లో లభిస్తున్నాయి. పండ్లతోటల్లో చెట్టుకు చాలా దగ్గరగా వెళ్లి భూమిని కుళ్లగించు రోటరీ యంత్రాలు కూడా రూపొందించారు. వ్యవసాయ కూలీల కొరత నానాటికీ పెరగటం వల్ల ఇప్పుడు అంతరకృషి యంత్రాలపై ఆధారపడాల్సిన పరిస్థితి. యంత్రాల ధరలు తగ్గించుకోగలిగితే వచ్చే పదేళ్లలో యంత్రాల వాడకాన్ని గణనీయంగా పెంచవచ్చు.

సస్యరక్షణ పరికరాలు

నిన్నమొన్నటి వరకు వివిధ పంటల్లో సస్యరక్షణ, చీడపీడల నివారణకు, పొడిమందును చల్లడానికి డస్టర్లు, నీటిలో కలిపి చల్లే ద్రావకం మందులను చేతిపంపులకు బిగించిన స్ప్రేయర్లు విరివిగా వాడేవారు. ఈ మధ్యకాలంలో చిన్న పెట్రోలు ఇంజన్లు అమర్చిన పవరు స్ప్రేయర్లు వాడకంలోకి వచ్చాయి. వీటిలో పంపు సామర్థ్యం నిమిషానికి 6-9 లీటర్లుగా ఉంటుంది. గనుక సాధ్యమైనంతవరకు పైరు ఏపుగా పెరిగిన దశలోనే వీటిని వాడాలి. అవసరాన్ని బట్టి ట్రాక్టర్ భూమ్ స్ప్రేయరును లేదా ట్రాక్టరుతో పనిచేసే గాలి ప్రవాహం అసిస్టెడ్ స్ప్రేయర్లను వినియోగిస్తే మంచి ఫలితాలుంటాయి. ఇలాంటి స్ప్రేయర్లలో పంట వరుసల మధ్యదూరాన్ని బట్టి, పెరుగుదల స్థితిని బట్టి



నాజిల్స్ మధ్యదూరాన్ని అమర్చి వాడుకొనే అవకాశముంటుంది. గత ఐదేళ్లలో బ్యాటరీతో పనిచేసే చేతిపంపులను పోలిన స్ప్రేయర్లు బాగా అభివృద్ధి చెందాయి. ప్రత్యేకించి పండ్లతోటలు, పందిళ్ళు వేసి పెంచే తీగజాతి కూరగాయ పంటలకు బ్లోయర్‌తో గాలి ప్రవాహం కలుగజేసే ట్రాక్టరుతో పనిచేసే స్ప్రేయర్లను తయారుచేశారు. వీటితో తక్కువ శ్రమతో సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చు.

కోత, నూర్పిడి యంత్రాలు

పశువుల పోషణ కోసం ఎండుగడ్డి మీద పెద్దగా ఆధారపడకుండా వివిధ పశుగ్రాసాలు పెంచుతున్న ప్రాంతాల్లో చాలా పంటలు కోత, నూర్పిడి పనులు కంబైన్డ్ హార్వెస్టర్ ద్వారా జరుపుతున్నారు. ముఖ్యంగా పొద్దుతిరుగుడు, మొక్కజొన్న పంటలకు ప్రత్యేకమైన కంబైన్డ్ యంత్రాలు రూపొందించారు. ఇవి చాలా ఖరీదైనవి గనుక రైతులు, రైతుసంఘాలు, ఔత్సాహిక పెద్దరైతులు కొంత ప్రభుత్వరాయితీ వినియోగించుకొని కస్టమ్ సర్వీసుపై నడుపుతున్నారు. దేశంలో కంబైన్డ్ యంత్రాలు బాడుగ కోసం చాలా దూరం వెళుతున్నాయి.

పశువుల పోషణకు వరిగడ్డిని విరివిగా వాడే ప్రాంతాల్లో ఇంకా కొడవలితో పంట కోస్తున్నారు. ప్రస్తుతం వివిధ రకాల పంటకోత యంత్రాలు, పంటకోసి, గడ్డిని కట్టలు కట్టే యంత్రాలు లభిస్తున్నాయి. ఇవి అద్దెకు నడుపుకోవడానికి అత్యంత అనుకూలం. ఈ యంత్రాలు వరినేగాక శనగ, పెసర వంటి పంటలకోతకు కూడా పనికొస్తాయి. చిన్నకమతాల్లో కూడా పనిచేయించడానికి చాలా అనువుగా ఉంటాయి. కోసిన పంటలు ఎండినాక గింజలను వేరుచేసి శుభ్రపరచడానికి వివిధరకాల నూర్పిడి యంత్రాలు వచ్చాయి. ఈ యంత్రాలు 3 హెచ్.పి. నుంచి 40 హెచ్.పి. మోటారు/ ఇంజన్‌తో నడిచే ట్రాక్టర్లు లభిస్తున్నాయి. ఇవి ఒక పంటను నూర్చేవే కాకుండా సిలిండరు తిరిగే స్పీడును, జాలీలను మార్చుకొని ఐదారు పంటలను నూర్చుకొనేలా లభిస్తున్నాయి. వేరుసెనగ కాయలు, మొక్కజొన్న, ఆముదపు గింజలు ఒలిచే యంత్రాలు... ఇలా దేనికదే ప్రత్యేకత సంతరించుకున్నాయి. స్థూలంగా పరిశీలిస్తే దేశంలో యాంత్రీకరణ సుమారు 40 శాతంగా ఉంది. ఇది కొన్ని వ్యవసాయపనుల్లో 95 శాతం వరకు ఉండగా మరికొన్ని పనుల్లో ఒక శాతంలోపే ఉంది.

వరి గడ్డి, పశుగ్రాసాల నిర్వహణ

వరి పంట కోసి కంబైన్డ్ యంత్రంతో నూర్చినప్పుడు గింజలు నూర్చిన తర్వాత చెత్త పొలమంతా వెదజల్లినట్టుగా పడుతుంది. వరి చెత్తను బేళ్లుగా

చేసే యంత్రం వాడితే ఖర్చు అధికంగా ఉండి యంత్ర సామర్థ్యం అంతంత మాత్రంగానే ఉంటుంది. అయితే ఇక్కడ రైతులు గమనించాల్సిన ముఖ్య విషయమేమిటంటే, బేలరు యంత్రం వినియోగానికి ముందు రేకరు యంత్రాన్ని నడపాలి. దానివల్ల చెత్త అంత వరుసలుగా లాగబడుతుంది. తర్వాత బేలరుతో బేలింగ్ చేసే గడ్డిపరిమాణం పెరగటంతో పాటు, యంత్రం పనిచేయించడానికి అయ్యే ఖర్చును 50 శాతం వరకు తగ్గించుకోవచ్చు. ఈ యంత్రాలు బాడుగకు ఇచ్చేందుకు అనుకూలంగా ఉంటాయి.

దేశంలో పాలఉత్పత్తి కోసం గేదెలకు బదులు జెర్సీ ఆవులను, మాంసోత్పత్తి కోసం మేకలు, గొర్రెలను పెంచుతున్నారు. వీటికవసరమయ్యే పశుగ్రాసాల సాగు పెరిగింది. ఈ గ్రాసాలను తక్కువ ఖర్చుతో కోసి, ముక్కలు చేసి ట్రైలరులో నింపే యంత్రాలు దేశీయంగా రూపొందించలేదు. అయితే పశు సంవర్థకశాఖ కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి యంత్రాలను రాయితీతో రైతు గ్రూపులకు అందిస్తున్నారు. పశుగ్రాసాలు పెంచే కమతాలు చిన్నగా ఉండటం, విదేశీ యంత్రాలు 100 హెచ్.పి. కన్నా ఎక్కువ సామర్థ్యం కలిగి ఉండటం, ఈ యంత్రాల విడిభాగాలు దొరక్కపోవటం వంటి పలు కారణాల వల్ల రైతులు రకరకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పుడిప్పుడే రెండు, మూడు దేశీయ కంపెనీలు గడ్డిజాతి పశుగ్రాసాలైన స్టైలో హెమాటా, బార్లీ, గడ్డిజాతి జొన్న, మొక్కజొన్న వంటి గ్రాసాలను కోసి నిర్వహించడానికి యంత్రాలు వచ్చాయి. వీటి పనితనం కూడా బాగానే ఉంది. కొద్దిసంఖ్యలో పశుపోషణ చేపట్టిన రైతులు గ్రాసాలను నరకడానికి బ్రష్‌కట్టర్ ముక్కలు చేయడానికి చొప్పనరికే యంత్రాలు ఉపయోగించి కొంతవరకు ఖర్చులను, గ్రాసాలను సమర్థంగా వినియోగించుకోవచ్చు.

ఉద్యాన పంటల్లో యంత్రాలు

భూమి తయారీ, నర్సరీ కోసం పాలిథీన్ సంచుల్లో మట్టి నింపటం, నర్సరీ పెంచటం వంటి పనులకు కొంతవరకు దేశీయ టెక్నాలజీ లభిస్తున్నా, మిగతా పనులకు చాలావరకు వ్యవసాయ కూలీలపైనే ఆధారాపడుతున్నాం. వ్యవసాయ పంటల్లో మాదిరిగా ఉద్యానపంటల్లో బహుళ పనులను నిర్వహించే యంత్రాలను తయారుచేయటం కష్టం. ఇవి దేనికదే ప్రత్యేకత సంతరించుకున్న పంటలు. ఈ పంటలో మనకు లభిస్తున్న యంత్రాల్లో మన్నికైన వాటిని పనుల సీజన్, పంట స్థితిని బట్టి వాడుకుంటే ఖర్చులను గణనీయంగా తగ్గించవచ్చు. ఉదాహరణకు పండ్లతోటల్లో కలుపు నిర్మూలనకు బ్రష్ కట్టరు, ట్రాక్టరుతో పనిచేసే స్లాషరు, ఆఫ్‌సెట్ హైడ్రాలిక్ అసిస్టెడ్ రోటవేటరు, పాదులు చేయడానికి పవరు వీడరు, చెట్ల ఎండిన కొమ్మలను నరకడానికి ఇంజనుతో పనిచేసే రంపం మొదలైనవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

వివిధ పంటల్లో యాంత్రీకరణ (శాతం)

పంటలు	దుక్కులు చేయటం	విత్తడం నాటటం	కలుపు (సస్యరక్షణ)	పంటకోత (నూర్పిడి)
వరి	85	10	50(80)	70(75)
గోధుమ	95	85	65(80)	85(89)
మొక్కజొన్న	90	85	70(80)	55(65)
నూనెగింజలు	80-90	30-40	45(60)	20-30
శనగ	90	55	55(60)	30(40)
పప్పుదినుసు పంటలు	80-90	40-50	45(60)	30-40
పండ్లతోటలు	70-80	30	45(60)	-

పంట వ్యర్థాలను భూమికి చేర్చే యంత్రాలు

వివిధ పంటల వ్యర్థాలను తగులబెట్టడం, రోడ్లవెంట పారబోయటం వంటి చర్యలను మాని భూములకు చేర్చగలిగితే మంచి ఫలితాలు వస్తాయి. ఇవి నేలలో బాగా కలిసేందుకు ముక్కలుగా కత్తిరించే వివిధరకాల యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయశాఖ వీటిని రాయితీపై కూడా అందిస్తోంది. వీటిలో పంట వ్యర్థాలను నరికే యంత్రం, చాపర్ ముఖ్యమైనవి. ఇవి మొక్కజొన్న, పత్తి, మిరపకట్టెను ఎక్కడికక్కడ నుగ్గుచేసి పొలంలోనే వదులుతాయి. ఇక పంట వ్యర్థాలను కంపోస్టు ఎరువుగా మార్చుకొనే రైతుల ఉపయోగార్థం ఇంజను, ట్రాక్టరుతో పనిచేసే యంత్రాలు లభిస్తాయి. ఇవి కొబ్బరిబొండాల లొట్టలు, అరటిబోదెలు 10 సెం.మీ. మందం ఉన్న కట్టె వరకు నుగ్గు చేస్తాయి.

ఇతర దేశాలతో పోల్చితే దేశంలో యాంత్రీకరణ కొంత మెరుగ్గానే ఉన్నా అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే బాగా వెనకబడి ఉన్నాం. ప్రపంచంలో అమెరికా పూర్తి యాంత్రీకరణ సాధించింది. రష్యా, చైనా, జర్మనీ, ఇటలీ జపాన్ దేశాలు దాదాపు 80-90 శాతం యాంత్రీకరణతో, బ్రెజిల్ దాదాపు 60-70శాతంతో రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

స్థూలంగా పరిశీలిస్తే సాగునీటి వసతి అధికంగా ఉండి, చల్లని శీతోష్ణస్థితులు ఉండే రాష్ట్రాల్లో వరి-గోధుమ, వరి-మొక్కజొన్న, సోయా చిక్కుడు-గోధుమ/సెనగ పంటల సరళి ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో వ్యవసాయ యాంత్రీకరణ శాతం దేశంలో ఎక్కువగా ఉంది. అదే మెట్టపంటలు ఎక్కువగా సాగయ్యే ప్రాంతాల్లో యంత్రాల వినియోగం అంతంత మాత్రంగానే ఉంది.

ఏ దేశంలోనైనా అన్ని పనులకు వివిధరకాల పరికరాలు, యంత్రాలు దొరుకుతున్నప్పటికీ సంపూర్ణ యాంత్రీకరణ సాధించటం చాలా క్లిష్టమైన పని. అందుకు కొత్త పద్ధతులు, పథకాల్లో నిర్ణయాత్మకమైన మార్పులను తీసుకొని రావాల్సి ఉంటుంది. అలాంటి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కస్టమ్ హైరింగు పథకాలు పంజాబ్‌లో, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మంచి ఫలితాలనిచ్చాయి. వ్యవసాయ పరికరాలు, యంత్రాల కొనుగోలుపై మొత్తం రాయితీ ఇచ్చేబదులు...తయారీ పరిశ్రమలు, డీలర్లనే అద్దె కేంద్రాలు నడిపే విధంగా ప్రోత్సహించాలి. ప్రస్తుతం ప్రైవేటు రైతులు, రైతుగ్రూపులు నడిపే కేంద్రాల్లోని లోటుపాట్లు, వాటిని సవరించాల్సిన విధానాన్ని గురించి తెలుసుకుందాం.

కస్టమ్ హైరింగులో లోటుపాట్లు

★ ప్రస్తుతం దేశంలో వివిధ ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్న వ్యవసాయ పరికరాల కస్టమ్ హైరింగ్ సర్వీసు అనేది వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో ఒక భాగమే కానీ, సమగ్రమైనవి కావు. అందువల్ల ఎన్నుకున్న ప్రాంతంలో రైతులందరినీ సంతృప్తిపరిచే సంఖ్యలో యంత్రాలను కొనడానికి, వాటి మరమత్తులు చేసే సాంకేతిక నిపుణులను నియమించడానికి తగినంత సొమ్ము కేటాయించడం లేదు.

★ చాలా అద్దె కేంద్రాల్లో యంత్రాలు, పరికరాలు నడపటానికి, వాడటానికి ట్రాక్టరు ఇవ్వలేదు. కావున ట్రాక్టరు కోసం ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడటంతో...పనిముట్ల అద్దెకంటే ట్రాక్టరు అద్దె అధికంగా అవుతోంది.

★ కస్టమ్ హైరింగు సర్వీసు కేంద్రాల కోసం కొనే పరికరాలు, యంత్రాలపై రుణాన్ని పొందటంలో బ్యాంకులు, ఇతర ఆర్థికసంస్థలు ఇచ్చే అప్పులపై ఎలాంటి రిబేటు, వడ్డీరాయితీలు లేనందువల్ల కస్టమ్ సర్వీసు పద్ధతి లాభసాటిగా లేదు.

★ రైతుల పొలాలు దూరంగా విస్తరించి ఉండటం వల్ల చిన్నరైతులు ఒకటి లేదా రెండు ఎకరాల్లో పంట సాగు చేసినప్పుడు వాటిలో వాడే యంత్రాలను పొలం దగ్గరకు చేరవేసేందుకు వాడే ట్రాక్టరు, ట్రైనరు, మినీవ్యానుల అద్దె, యంత్రం అద్దెకంటే అధికంగా ఉంటున్నాయి. ఒక్కోసారి ఈ ఖర్చులు అద్దెలో 30 నుంచి 70 శాతం వరకు ఉండటంతో రైతులు దీన్ని అనవసరపు ఖర్చుగా భావిస్తున్నారు.

యంత్రాల మరమ్మతు పనుల్లో శిక్షణ పొందిన నిపుణుల సేవా రుసుము ధికంగా ఉంటోంది. వీరిని నియమించుకున్న కేంద్రాల్లో యంత్రాల పనితనం, మయాభావం పాటించటంలో మెరుగుదల కనిపించినప్పటికీ కేంద్రాలు ఆర్జిం న లాభాల్లో అధికభాగం వీరి ఛార్జీలకు పోతున్నాయి. శిక్షణ పొందిన పుణులు అందుబాటులో లేని కేంద్రాల్లో యంత్రాల మరమ్మత్తులో జాప్యం ధికంగా ఉండి పంట సీజన్‌లో విలువైన సమయం నష్టపోవాల్సి వస్తుంది. మెట్ట వ్యవసాయం, చిన్న కమతాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, వివిధ కాల పంటలు, రైతుల అవసరాలు తీర్చేవిధంగా యంత్రాలు పొందాలంటే రైతుల ఆలోచనా విధానంలో మార్పులు, తగిన ప్రణాళికా ద్ధ కార్యచరణ అత్యవసరం.

ఇప్పటివరకు జరిగిన ప్రయత్నాలన్నీ ఒకటి లేదా రెండు పంటలను ష్టిలో పెట్టుకొని అద్దె కేంద్రాలు చేపట్టారే గాని, వ్యవసాయ యాంత్రీక ణ-యంత్ర పరికరాల కస్టమ్ సర్వీసు ముఖ్యాంశం కాదు. అందువల్ల వంద తం వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునీకరణ ప్రధాన ధ్యేయంగా నిచేసినప్పుడే ఎక్కువమంది రైతు కుటుంబాలకు ఉపయోగకారిగా ంటుంది.

ాయితీలు

వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయ పనిముట్లు, యంత్రాల ధరలో 30 నుంచి 50 తం వరకు రాయితీని రైతులకు, రైతు సంఘాలకు వ్యవసాయశాఖ అంది ్తోంది. ఇందులో ఎక్కువశాతం పెద్దరైతులు, ఆర్థికంగా వెసులుబాటు ఉన్న తులు మాత్రమే రాయితీలను వినియోగించుకుంటుండగా, చిన్నరైతులు సలు వినియోగించుకోలేని పరిస్థితులున్నాయి. అంతేగాక ఒక పరికరాన్ని ాయితీలో పొందిన తర్వాత వేరొక పరికరం అవసరముంటే కొన్నేళ్లవరకు ానిపై రాయితీ పొందడానికి వీలుకాదు. పంటకు అనువుగా నిర్ణయించిన ంత్రాల ప్యాకేజి ఎక్కువధర కలిగి ఉండటం, రైతు సంఘాలు, డ్వాక్రా సంఘాల్లాగా పటిష్టంగా లేకపోవటం, ప్యాకేజీలోని యంత్రాలకు అవసరమైన విడిభాగాల శిక్షణ పొందిన నిపుణులు అందుబాటులో లేకపోవడంతో రైతులకు అంత ఉపయోగకరంగా లేవు. ఇవి విజయవంతం కావాలంటే ఎన్నుకొన్న ప్రదేశాల్లో గ్రామీణ యువతకు శిక్షణతోపాటు, రైతు గ్రూపులను పరిపుష్టి చేయాల్సిన అవసరం ఉంది. దీనికి ప్రత్యామ్నాయంగా పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని ఎన్నుకున్న మండలాల్లో ఔత్సాహిక రైతులను గ్రూపుగా ఏర్పరచి, వివిధ యంత్ర పరికరాలపై ప్రణాళికబద్ధమైన అవగాహన, మరమ్మతులపై శిక్షణనిచ్చి రాయితీతో రైతులు కోరిన కొన్ని యంత్రపరికరాలతో కస్టమ్ సర్వీసు పథకాన్ని ఏర్పాటు చేయాలి. ఈ కేంద్రాలు సాధించిన ఫలితాల ఆధారంగా...సమయానుకూలంగా కొత్త యంత్రాలు, విడిభాగాలు ఇప్పించటం వంటి ప్రోత్సాహకాలు ప్రకటించాలి. ప్రతి రెండు కేంద్రాలకు ఒకరిని చొప్పున నిబద్ధతతో పనిచేసే అధికారులను కేటాయించాలి. ఈ పద్ధతిని ప్రయోగాత్మకంగా చేపట్టితే అయిదారేళ్ళలో ఒక చక్కని కస్టమ్ సర్వీసు నమూనా రూపొందుతుంది. వీటిలో పొందిన అనుభవాలు, సాధక బాధకాలను వివిధ స్థాయిల్లో చర్చించి, విధి విధానాలు రూపొందించి ఇతర ప్రదేశాలకు విస్తరించాలి. అప్పుడే వ్యవసాయ యాంత్రీకరణ ఆధునీకరణకు బాటలు వేయగలం. ఇలా అభివృద్ధి పరిచిన కస్టమ్ సర్వీసు పద్ధతి ఎక్కువమంది రైతుల అవసరాలను తీర్చడంతో పాటు, వారి ప్రసంశలను కూడా పొందగలదు. దీనివల్ల ప్రస్తుత రాయితీతో వ్యవసాయ యంత్ర పరికరాల సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని కొంతవరకు నివారించటంతో పాటు దుబారాను కూడా అరికట్టవచ్చు...

డా. బి. సంజీవరెడ్డి,
కేంద్ర మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రీడా),
హైదరాబాదు

సుస్థిర సేద్యంతోనే జాతికి జీవం



భారతదేశం వివిధరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా... మనది వ్యవసాయ ప్రధాన దేశం. ఇప్పటికీ దాదాపు 55 శాతం జనాభాకు ఉపాధిని, 18 శాతం జీడీపీని కల్పిస్తున్న కీలకరంగం సేద్యమే. అయితే అత్యాధునిక యాంత్ర పరికరాలు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులోకి వచ్చి ఉత్పత్తి పెరుగుతున్నా, సేద్యరంగంలో, గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర సంక్షోభం కొనసాగుతోంది.

కోట్లాదిమంది రైతులు, కూలీలు, గ్రామీణ వృత్తుల వారు ఈ సంక్షోభ సంద్రం నుంచి బయటపడే దారి తెలియక జీవచ్ఛవాలుగా మిగిలిపోతున్నారు. సాగుఖర్చులు నానాటికీ పెరిగి, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక, అప్పుల భారం అధికమై, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏటా వేలాదిమంది రైతులు నిరాశ, నిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర, కర్ణాటక తర్వాతి స్థానం తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లదే.

సేద్యరంగంలో సంక్షోభం కొనసాగడానికి అనేక కారణాలున్నాయి. కనీస మద్దతు ధరలను కొద్దిగా పెంచడం, రైతుల రుణాలు రద్దు వంటి చర్యలు కొంత సానుకూల ప్రభావం చూపినా ఫలితాలు తాత్కాలికమే. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులు వంటి సహజ కారణాలేగాక ప్రభుత్వాల నిర్లక్ష్యం, దురాశపరులైన విత్తన, ఎరువులు, పురుగు మందుల కంపెనీలు లాభాల కోసం రైతులకు
అంటగట్టడం వంటి మానవకల్పిత చర్యలూ వ్య
సాయరంగాన్ని కుంగదీస్తున్నాయి. ఉమ్మడి కుట
బాలు విడిపోవడం, చిన్నకమతాల సాగు లాభ
యకంగా లేకపోవడమూ కారణమే. దేశం
చిన్నకమతాలు పెరిగిపోయి సాగు గిట్టుబాటు క
పోవడంతో చాలామంది సేద్యాన్ని వదిలి ఇత
వృత్తులు వైపు వెళుతున్నారు.

అధిక దిగుబడులకు మేలురకం విత్తనాల

★ పంటల్లో అధిక దిగుబడులు సాధించాలం
మొదట కావాల్సింది నాణ్యమైన విత్తన
అందువల్ల నాణ్యమైన విత్తనోత్పత్తి, పంపి
జరగాలి. అయితే చిన్న, సన్నకారు రైతు
విపరీతమైన ధరలకు వాటిని కొనే పరిస్థి
లేనందున విత్తనదశలోనే అన్నదాత
కష్టాలు ఆరంభమవుతున్నాయి. ఈ సమ
పరిష్కారానికి భారత ప్రభుత్వం 1963
జాతీయ విత్తన సంస్థను, 13 రాష్ట్రాలు మే
రకం విత్తన సరఫరాకై విత్తన కార్పొరే
న్లను ప్రారంభించినా ఇంకా వాటివల్ల రై
లకు ఆశించినంత ప్రయోజనం కలగలేదు

★ దేశంలో ఆహారోత్పత్తిని ఇతోధికం
పెంచడానికి 1966-67లో అధిక దిగుబ
రకాల ఉత్పత్తి కార్యక్రమాన్ని ప్రారంభి
చారు. దేశంలోని వేర్వేరు భౌగోళిక, వా
వరణ పరిస్థితులకు అనువైన వివిధరక
విత్తనాల ఉత్పత్తికోసం దృష్టి కేంద్రీకరించా
ఉంది. దేశం ఆహారం, ప్రజలకు పౌష్టి
హార భద్రతా లక్ష్యాలను సాధించాలం
సకాలంలో నాణ్యమైన విత్తనాల
ఉత్పత్తిచేసి సరైన చోట, సరైన సమయం
సరసమైన ధరలకు రైతులకు సరఫ
చేయడం ఎంతో అవసరం. వివిధ రక
విత్తనోత్పత్తికి హైదరాబాద్, తెలుగురాష్ట్రా
కేంద్రాలుగా ఉన్నా మార్కెట్లో నకిలీ విత్తనా
రైతుల ఉసురు తీస్తూనే ఉన్నాయి.

సేంద్రియ, రసాయన, జీవన ఎరువులు

దేశంలో వేల సంవత్సరాల నుంచి నేలసారాన్ని
నంతగా పెంచకుండా పంటలు వేయడం
భూసారం నానాటికీ తగ్గిపోతోంది. ఇతర దేశాల
పోలిస్తే భారత్‌లో సగటు దిగుబడులు తక్కు
అందువల్ల నేలలకు అవసరమైన ఎరువులు వాడా
దేహానికి మంచి తిండి ఎంత అవసరమో నేల
సేంద్రియ, ఇతర ఎరువులు అంతే అవసరం. సార
తమైన భూములు అధిక దిగుబడులనిస్తాయి. వా
స్వభావానికి అనుగుణంగా సేంద్రియ, రసాయ
జీవన ఎరువులు వాడితే 70 శాతం ఉత్పత్తి పెం
వచ్చని నిపుణులు సూచిస్తున్నారు. సేద్యపు ప్రగ
ఎరువుల వాడకమే కొలమానం. అయితే కోట్లా
చిన్నకమతాల రైతులకు ఎరువులు, ఇతర పోషకా
దించడంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి.

రువుల వాడకం శ్రేష్టం. పల్లెల్లో పాడిపరిశ్రమను ోత్సహించడం ద్వారా ఈ సమస్యను కొంత అధిగ ుంచవచ్చు. రసాయన ఎరువుల ధరలు క్కువుండటంతో సన్నకారు రైతులు కొనే స్థితిలో ీరు. వీటి వాడకం తెలుగు రాష్ట్రాల్లో అందునా ుంటూరు జిల్లాలో అవసరానికి మించి వాడటం ల్ల భూసారంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి.

 నేల ఆరోగ్య సంరక్షణకు సేంద్రియ ఎరువులను ాడాలి. దేశంలోని పల్లెల్లో 65 కోట్ల టన్నులు, ట్టణాల్లో 160 లక్షల టన్నుల కంపోస్టు ఎరువు యారీ సామర్థ్యాన్ని కలిగి ఉన్నా పూర్తిగా ినియోగించుకోవడం లేదు. పూర్తిగా వాడుకుంటే త్త తొలగింపు, భూములకు ఎరువుల సమస్య ండూ తీరుతాయి.

 అవసరం లేనిచోట్ల మోతాదుకు మించి ఎరు ులు వేయడం వల్ల నేలలు రసాయనాలతో నిండి త్పత్తి సామర్థ్యాన్ని కోల్పోతున్నాయి.

చైనా తర్వాత విస్తారంగా సాగు సౌకర్యాలున్న ేశం భారత్. అయితే దేశంలోని మూడోవంతు ాగు భూమికే నీటి పారుదల సౌకర్యాలున్నాయి. ేశంలో సేద్యం ప్రధానంగా వర్షాధారమే. అదు ులో తగినంత వానకురిస్తేనే పంటలు చేతికొ ్తుంది. అయితే చాలా సందర్భాల్లో వర్షాలు తగినం ుగా లేకనో, అసలు కురవకనో దేశంలోని అనేక ాంతాల్లో కరవు నెలకొని ఉపాధిలేక ప్రజలు తల్లడిల్లుతున్నారు. అందువల్ల ఈ సమస్యను అధిగమించాలంటే దేశంలోని సగం భూమికైనా సాగు నీటి సౌకర్యాలు కల్పించడం అవసరం. హరిత విప్లవంలో భాగంగా పంజాబ్, హర్యానా, పశ్చిమ యుపిలో ఇలా సగానికి పైగా సాగుభూమికి నీటి సౌకర్యాల వల్ల సత్ఫలితాలొచ్చాయి. అయితే నీటిని సరిగా వాడకపోవడం లేదా అధికంగా వాడటం వల్ల నేలల్లో ఆమ్ల, క్షార స్వభావం పెరిగి చౌడుబారి నిరుపయోగమయ్యాయి. కాలువల ద్వారా నీటి సరఫరా పెరిగిన ప్రాంతాల్లో ఇలాంటి ప్రతికూల ప్రభావాలున్నాయి. ఎన్నోచోట్ల నీటినిల్వ వల్ల రోగాలు పెరిగాయి. దేశంలో హరితవిప్లవ కేంద్రాలైన పంజాబ్, హర్యానా, యూపీ రాష్ట్రాల్లో నీటిపారుదల సౌకర్యాలున్నా భూములు నిస్సారమవుతున్నాయి.

సేద్యంలో యాంత్రీకరణ

సేద్యరంగంలో యాంత్రీకరణ జరుగుతున్నా అది తగినంతగాలేదు. ఇప్పటికీ ఎన్నో చోట్ల కొయ్య నాగళ్ళు, కొడవళ్ళు వంటి సంప్రదాయ పరికరాలు, చేతులతోనే సేద్య పనులు చేసుకుంటున్నారు. నేల దున్నకం, విత్తనం వేయడం, సాగు నీటి సరఫరా కలుపు నిర్మూలన, పంటకోతలు, రవాణాలో కొంతమేర యంత్ర పరికరాలు వాడుతున్నా అవి తగినంతగా లేవు. అదీగాక ఈ పరికరాల ధరలు చిన్న రైతులకు అందుబాటులో లేవు. దీనివల్ల కూలీల ఖర్చు పెరగడమేగాక శ్రామికశక్తి ద్వారా తలసరి దిగుబడులూ తగ్గి, మానవశక్తి వృథా అవుతోంది. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేద్యరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించడానికి రాయితీ ధరలపై ట్రాక్టరు, ఇతర పరికరాలను రైతులకు సరసమైన ధరలకు సరఫరా చేయాలి. ఎక్కువ ఖర్చయ్యే భారీ పరికరాలను ముఖ్యకేంద్రాల్లో అద్దెప్రాతిపదికపై సరఫరా చేస్తే రైతులు సులువుగా, సమర్థంగా, సకాలంలో సేద్యపనులు చేసుకోగలుగుతారు. కూలీల ఖర్చు తగ్గుతుంది. ఆధునిక పరికరాలు అందుబాటులోకి వస్తే సేద్యంలో కష్టాలు తగ్గి బహుళ పంటలు వేసుకుని అధికోత్పత్తి సాధించగలుగుతారు. ఇతర దేశాల్లో సేద్యపు పరికరాల ఉత్పత్తిని పరిశీలించి దేశ పరిస్థితులకు అనువైన పరికరాలను తక్కువ ఖర్చుతో విరివిగా ఉత్పత్తిచేసి ఉత్పత్తులను సరఫరా చేయాలి. పల్లెలు బాగుపడాలన్నా, రైతులు కోలుకోవాలన్నా యాంత్రీకరణతో పాటు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సేద్యానికి అనుసంధానం చేయాలి.

మార్కెటింగ్ సమస్య

ప్రభుత్వాల నిర్లక్ష్యానికి, వడ్డీ వ్యాపారుల ఒత్తిడికి ఎదురొడ్డి నిలిచి పంటలు పండించినా పల్లెల్లో సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేక రైతులు తమ



పంట ఉత్పత్తులను స్థానిక వ్యాపారులు, దళారులకు అతితక్కువ ధరలకే అమ్ముకోవాల్సి వస్తోంది. అప్పుల సేద్యం చేయడం, వడ్డీల భారం కుటుంబపోషణ కష్టమై తెలుగు రాష్ట్రాల్లోని రైతులు వరి, పత్తి, మిరప, వేరుసెనగ, మొక్కజొన్న పంటలను కళ్ళాల్లోనే అయినకాడికి అమ్ముకుంటున్న ఘటనలు నిత్యకృత్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, భారత ఆహారసంస్థ లేదా రాష్ట్రాల సేకరణ సంస్థల ద్వారా మొక్కుబడిగానే కొంటున్నందున ఎక్కువ సరుకును మార్కెట్ మాయాజాలంలో అయినకాడికి అమ్ముకోవాల్సిన దుస్థితి. ప్రభుత్వాలు వ్యవసాయ నియంత్రిత మార్కెట్లను ఏర్పరచినా అక్కడా దళారులు, వ్యాపారులదే పైచేయి ఉండటంతో గిట్టుబాటు ధరలు గగనమే. వినియోగదారులు బియ్యం, వేరుసెనగ వంటి పంటలకు చెల్లించే ధరలో సగం, ఆలుగడ్డ ధరలో 60 శాతం దళారులకే దక్కుతోంది.

నిల్వ వసతుల లేమి

పంటకోత తర్వాత వాటిని నిల్వ చేసుకునే సౌకర్యం లేక 9.3 శాతం పంట నష్టపోతున్నట్లు అంచనా. ఎఫ్.సి.ఐ., కేంద్ర, రాష్ట్రాల గిడ్డంగుల సంస్థలున్నా ప్రయోజనం కొంతమేరకే. గోదాములులేక టొమాటో, ఆలుగడ్డ, ఉల్లి పంటల్లో నష్టం ఎక్కువై కొన్ని సందర్భాల్లో కిలో రూపాయికి కొనేవారులేక రైతులు వాటిని రోడ్లపై పారేసి నిరాశా నిస్పృహలతో ఇళ్లకు వెళుతున్నారు. పత్తి, మిరప వంటి వాణిజ్యపంటల సాగుదార్లు మార్కెట్ మాయాజాలంతో ఓడిపోయే సందర్భాలే ఎక్కువ. తెలుగు నేలల్లో పత్తి, మిరప రైతుల దుస్థితి ఇదే. పల్లెల్లో ఇతర ప్రధాన మార్గాలతో అనుసంధానించడానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని పెంపొందిస్తూ సేద్యానికి అనుబంధంగా చేపరొయ్యలు, పీతల పెంపకాన్ని ప్రోత్సహించాలి. అడవులు, వృథానేలల్లో చెట్ల పెంచాలి. మన వాగూ, వంక, ఏరులు, నదులు, సెలయేళ్లను కాపాడుకోవా

పెట్టుబడి సాయమేది

సేద్యరంగాన్ని పునరుత్తేజితం చేయాలంటే పెట్టుబడి ఎంతో అవసర అయితే బ్యాంకులు, సహకార సంస్థలు అందించే సాయం అంతంతే గన అన్నదాతలు అదునులో పంట వేయడానికి అవసరమైన డబ్బుకోసం వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, ఇతర వ్యాపారులతో అధిక వడ్డీలకు అప్పు తెచ్చి, పండించిన పంటలను తక్కువ ధరకు వారికే అమ్ముకోవాల్సిన ప తులే ఎక్కువ. బ్యాంకులు, కేంద్ర, రాష్ట్ర సహకార సంస్థలు, వ్యవసాయ స కార సంఘాలు, ప్రభుత్వ సంస్థలు రైతులకు పరపతి సాయాన్ని మరింత పెంచితే తప్ప పరిస్థితి మెరుగుపడదు.

తుబంధు పథకం

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల భూమి రికార్డులను నవీకరించి, రైతులకు ఏ మంలో ఎంత భూమి ఉందనే వివరాలను కంప్యూటరీకరించింది. రైతుకు కరాకు రూ.4వేల చొప్పున 2 పంటలు వేస్తే రూ.8 వేలు ఇచ్చేలా **తుబంధు**' పథకాన్ని ప్రవేశపెట్టి భూయజమానుల మన్ననలందుకుంది. ఖితే భూమి రికార్డుల్లో పేర్లు, విస్తీర్ణం సరిగా నమోదుకాని కారణంగా ాది రైతులకు ఇంకా నిరీక్షణ తప్పడం లేదు. తెలంగాణలో 80 శాతం ఐదె ాల్లోపు చిన్న, సన్నకారు రైతులే. ఈ పథకం పెద్ద రైతులకే ఎక్కువ యోజనకరమనే విమర్శలున్నాయి. లక్షలాదిమంది కౌలు రైతులకు భుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు. అందువల్ల వారిలో ఆగ్రహం ల్లుబుకుతోంది.

ంట ప్రణాళికలు చేయాలి

ప్రస్తుతం మొబైల్ ఫోన్ల వాడకం విస్తృతంగా ఉన్నందున ఏ పంటలు వేస్తే క్కువ లేదా కనీస లాభదాయక ధర లభిస్తుందో మార్కెట్ సమాచారాన్ని భుత్వ శాఖలు/ ఈ రంగంలో పనిచేసే స్వచ్ఛంద సంస్థలు ఎప్పటికప్పుడు తులకు తెలియజేయాలి. దేశంలోని వివిధ వాతావరణ మండలాల్లో ఏ ంలో ఏ పంట వేస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చో గ్రామాలు, ండలాలు, జిల్లాలు, రాష్ట్రాల వారీగా సమాచారాన్ని క్రోడీకరించి తదనుగు ంగా పంట ప్రణాళికలు రూపొందించాలి. దేశప్రజల జీవనావసరాలకు ఏ రకు ఏ పంట ఉత్పత్తి చేయాలో, మిగులును ఏ దేశాలకు ఎగుమతి చేస్తే రెన్ని లాభాలు పొందవచ్చుననే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ విష ంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సేద్యాన్ని పునరుత్తేజితం ే ప్రణాళికలు రూపొందించాలి. నేలల ఆరోగ్య సూచికలను నమోదుచేసే ల **ఆరోగ్య కార్డులను**' భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇవి క్షేత్రస్థాయిలో రైతులకు ఇంకా అందాల్సి ఉంది. 'ఎలక్ట్రానిక్ మండీ' పథకాన్ని ప్రవేశపెట్టినా ఇంకా జనాదరణ పొందలేదు. దాని పురోగతీ అంతంతే.

వ్యవసాయోత్పత్తుల్లో భారత్ ప్రపంచంలో రెండోస్థానంలో ఉన్నా, మొత్తం మన ఎగుమతులు 2 శాతమే. పత్తి వంటి వాణిజ్యపంటలకు సంబంధించి ఏటా ప్రపంచ నిల్వలు, ఉత్పత్తిని అంచనా వేశాకే రైతులకు ఏ మేరకు సాగుచేయాలో సూచనలివ్వాలి. లేదంటే సరఫరా పెరిగినప్పుడు మన పత్తికి గిరాకీ తగ్గి రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు అనేకం.

దేశంలో ఏళ్లతరబడి కొనసాగుతున్న సాగునీటి పథకాలు పూర్తిగాక ఆ ఫలితాలు రైతులకు అందడం లేదు. ప్రధాని కృషి సించాయి (గ్రామీణ నీటిపారుదల పథకం) పరపతి విస్తరణ, టాప్ (టొమాటో, ఉల్లి, ఆలుగడ్డ) వంటి వాటినిల్వకు ఉద్దేశించిన శీతల గోదాముల నిర్మాణం ఇంకా ఆచరణకు రాలేదు. వచ్చే ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపు చేయాలంటే తృణధాన్యాలు, నూనెగింజలు, బహుళపంటల సాగును ప్రోత్సహించాలి. పంటల బీమాను కంపెనీలకే గాక రైతులకు ప్రయోజనకరంగా మార్చాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో జాతికి జీవనాడి అయిన సేద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సాగునీటి పథకాల ఫలితాలను రైతులకు అందించి మెరుగైన పరపతి, మార్కెట్ సౌకర్యాలు కల్పిస్తే మన అన్నదాతలు అద్భుతాలు ఆవిష్కరించగలరు. పాలకులు చిత్తశుద్ధితో ఆ దిశగా అడుగు వేయాలి. అప్పుడే వ్యవసాయంలో సుస్థిరాభివృద్ధి సాధ్యం...

పతకమూరు దామోదర్ ప్రసాద్,
సీనియర్ పాత్రికేయులు,
హైదరాబాద్



స్థిరమైన ఆదాయాన్నిచ్చే

పట్టు పరిశ్రమ

మల్బరీ వ్యవసాయం, పట్టు పురుగుల పెంపకం, పట్టు ఉత్పత్తుల పరిశ్రమలు సమ్మిళితమై గత 50 ఏళ్లుగా ఎన్నో వినూత్న సాంకేతిక ఆవిష్కరణలతో గ్రామీణ వికాసానికి చేయూతనిస్తుంది. పట్టు పరిశ్రమలోని ప్రధాన అంశాలైన మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశం కల్పిస్తోంది. పట్టు పరిశ్రమ ద్వారా ఏటా సుమారుగా 86 లక్షల మంది పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు దేశవ్యాప్తంగా జీవనోపాధిని పొందుతున్నారు. తద్వారా గ్రామాల్లోని పేదరికాన్ని పారద్రోలడానికి పట్టు పరిశ్రమ చేయూతనిస్తుంది. ఆర్థికంగానూ, సామాజికంగా వెనుకబడిన వారికి, గ్రామీణ మహిళలకు ఎంతో అనువుగా ఉంది.

విస్తరిస్తున్న పట్టు పరిశ్రమ

ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర పంటల సాగులో పెరుగుతున్న ఖర్చులు, తగ్గుతున్న దిగుబడి మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల వంటి ఇబ్బందులున్నాయి. ఈ సమస్యల్ని అధిగమించి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందటానికి మల్బరీ పట్టు పరిశ్రమ ప్రధాన ప్రత్యామ్నాయంగా మారింది. మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకంతో పాటుగా వాణిజ్య చాకీ పెంపక కేంద్రాలు మల్బరీ మొక్కల నర్సరీ, పట్టుగుడ్ల ఉత్పాదక కేంద్రాలు, జీవ నియంత్రణ ఉత్పత్తులు వంటివి క్షేత్రస్థాయిలో స్వయం ఉపాధి కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతున్నాయి.

దక్షిణ భారతదేశంలో పట్టు ఉత్పత్తిలో కర్ణాటక రాష్ట్రం మొదటిస్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తర్వాతి స్థానంలో ఉన్నాయి. 2017-18లో 6941 టన్నుల పట్టు తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్పత్తయింది. దాదాపు 34 వేల హెక్టార్లలో రైతులు పట్టు పురుగుల పెంపకాన్ని చేపడుతున్నారు. వీరిలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉన్నారు.

పట్టు పరిశ్రమతో ఆదాయం:

మల్బరీ తోటలో అధిక దిగుబడినిచ్చే విక్టరీ (వి-1), ఇటీవల అభివృద్ధి పరచిన జి-4 వంటి వంగడాలను ఎంచుకుని ట్రాక్టర్ లేదా పవర్ టిల్లర్‌తో అం
రసాగుకు అనుకూలంగా నాటుకుని తోటను అభివృద్ధి పరచుకోవా
భూసార పరీక్షలు చేయించి వాటి ఫలితాల ఆధారంగా సేంద్రియ, రసాయ
ఎరువులను ఉపయోగించాలి. అధిక దిగుబడులను అందించే మల్బరీ వ
డాల నారు మొక్కలను పెంచుకుని తోటను అభివృద్ధి చేయాలి. మల
తోటల్లో సమగ్ర పోషక నిర్వహణ, యాజమాన్యం, చీడపీడలను, నియంత్ర
చడం, బిందుసేద్య పద్ధతి, వర్షాధార ప్రాంతాల్లో మల్బరీ మొక్కలను వ
లుగా పెంచడం, సూక్ష్మనీటి పారుదల పద్ధతి, ట్రెంచింగ్, మల్చింగ్ విధాన
పట్టు పరిశ్రమలోని వ్యర్థాలతో కంపోస్టింగ్, వర్మి కంపోస్టింగ్ చేయడం వం
సాంకేతిక విధానాలు అవలంభించి మల్బరీలో అధిక దిగుబడిని పొందవచ

పెంపకానికి అనువైన పట్టు పురుగుల పెంపక గృహాన్ని నిర్మించుకోవా
కొమ్మమేత పద్ధతిలో అనువైన స్టాండును నిర్మించుకుని రోగరహితం చే
డానికి స్ప్రేయర్లను ఏర్పాటు చేసుకోవాలి. పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం నుం
నేరుగా గుడ్లను తెచ్చి మేపటం ద్వారా 20-25 రోజుల్లో పంట దిగుబ
పొందవచ్చు. చాకీ పట్టుపురుగుల పెంపక కేంద్రాల ద్వారా చిన్న పురుగుల
తెచ్చి మేపితే 15 రోజుల్లోనే పంట దిగుబడిని పొందవచ్చు. *ఒక ఎక*
మల్బరీ తోటనుంచి సంవత్సరానికి 1200–1350 గుడ్లను పెంచి సగట
100 గుడ్లకు 70 కిలోల పట్టుగూళ్ల దిగుబడితో ఏడాదికి దాదాపు
రూ.3.50 లక్షల వరకు ఆదాయాన్ని పొందవచ్చు.

పరిశ్రమ అభివృద్ధిలో పరిశోధనా సంస్థలు

కేంద్ర పట్టు పరిశోధన, శిక్షణా సంస్థ, మైసూరు (సి.ఎస్.ఆర్.టి.ఐ) ద్వా
దేశంలో పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రముఖపాత్ర పోషిస్తోంది. భూసా

ాజమాన్యం నుంచి పట్టుగూళ్ళ ఉత్పత్తి వరకు గల వివిధ అంశాలకు ంబంధించి పంట దిగుబడిని పెంచే ఆధునిక, సాంకేతిక అంశాలను అభి ృద్ధి పరచి, కాలానికి అనుగుణంగా నవీకరించి రైతుల పురోగతికి దోహదప తుంది. ఇందులో ప్రధానంగా మల్బరీతోటల యాజమాన్యం, పట్టు పురు ల పెంపకం, యాంత్రీకరణకు సంబంధించిన అంశాలు రైతుల ఆదాయాన్ని ంచడానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఈ సంస్థ ద్వారా పట్టు పురు ల పెంపకంలో కూలీల ఖర్చును తగ్గించేందుకు అభివృద్ధి చేసిన పలు ంత్ర పరికరాలు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్నాయి.

క్షణా కార్యక్రమాలు

మైసూరులోని కేంద్ర పట్టు పరిశోధన, శిక్షణా సంస్థలో పట్టు పరిశ్రమ అభి ద్ధికి అవసరమైన పలు సాంకేతిక అంశాలతో పట్టు రైతులకు, అధికారు ు, ఆసక్తి కలిగిన యువతకు, ఇతర వినియోగదారులకు వారి అవసరాల రకు శిక్షణా కార్యక్రమాలను ఉచితంగా లేదా కనీస రుసుముతో ఆంగ్లం, ుగు, తమిళం, హిందీ భాషల్లో ఇస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో పట్టు పరి ులోని ప్రధాన అంశాలైన మల్బరీ తోటల యాజమాన్యం, చాకీ, ప్రౌఢ ుగుల పెంపకం వంటి అంశాలతో పాటు సమగ్ర పట్టుపురుగుల పెంప లో ప్రత్యక్షంగా పాలు పంచుకునేలా శిక్షణ అందిస్తారు.

స్తరణ సేవలు

మైసూరు CSRTIలోని సంస్థ అనుబంధశాఖలోని శాస్త్రవేత్తలు, విస్తరణ బ్బంది ద్వారా వివిధ పరిశోధనల్లో అభివృద్ధి చేసిన నూతన పరిజ్ఞానం ూరాష్ట్రాల రాష్ట్ర పట్టుశాఖ సిబ్బందితో కలిసి పలు విస్తరణ కార్యక్రమాలు ుడతారు. ఇందులో భాగంగా గుంపు చర్చలు, అవగాహన సదస్సులు, క్షేత్ర ర్శనలు, విజ్ఞానయాత్రలు, రైతు సమ్మేళనం ద్వారా రైతులకు సమాచా ్ని సమగ్రంగా తెలియజేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురంలోని

పట్టు పరిశోధనా కేంద్రం, వి.కోట, ఏలూరు, రాయచోటి, ఆత్మకూరుల్లోని విస్తరణ కేంద్రాల ద్వారా అలాగే తెలంగాణలో ములుగులోని పట్టు పరిశోధనా కేంద్రం, వికారాబాద్‌లోని విస్తరణ కేంద్రం ద్వారా పట్టు రైతులకు సాంకేతిక విషయాలు తెలియజేస్తున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు

దేశంలో పెరుగుతున్న పట్టుకొరతను అధిగమించేందుకు బైవోల్టైన్ పట్టు ఉత్పత్తిని పెంచాలనే దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా 12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో 2013 ఏప్రిల్ 1 నుంచి క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించి దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన క్లస్టర్ల నుంచి 2020 నాటికి ఏటా 8500 టన్నుల విదేశీ ప్రమాణాలతో కూడిన బైవోల్టైన్ పట్టును ఉత్పత్తి చేయాల్సి ఉంది. ఇందులో ప్రధానంగా మైసూరులోని పట్టుసంస్థ ద్వారా దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోని 106 క్లస్టర్ల ద్వారా 90 శాతం వరకు బైవోల్టైన్ పట్టు ఉత్పత్తి జరుగుతోంది.

తెలుగు రాష్ట్రాల్లో...

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాల వారీగా ఆత్మకూరు, భీమడోలు, చేబ్రోలు, చిత్తూరు, గిద్దలూరు, హిందూపురం, కల్యాణదుర్గం పెనుకొండ, పలమనేరు, పత్తికొండ, మడకశిర, వి.కోట, విజయవాడలో మొత్తంగా 13 క్లస్టర్లు ఆయాప్రాంతాల్లో పట్టు పరిశ్రమ అభివృద్ధికి పాటుపడుతున్నాయి. తెలంగాణలో భువనగిరి, సూర్యాపేట, జహీరాబాద్, మెట్‌పల్లి ప్రాంతాల్లో 4 క్లస్టర్ల ద్వారా పట్టు పరిశ్రమకు ప్రోత్సాహం అందిస్తున్నారు. 2017-18లో ఆంధ్రప్రదేశ్‌లోని 13 క్లస్టర్ల ద్వారా 96.63 లక్షల చాకీ పురుగులు రైతులకు పంపిణీ చేశారు. సగటున 100 గుడ్లకు 73.47 కిలోల పట్టుగూళ్ళ దిగుబడి చొప్పున 1100 టన్నుల బైవోల్టైన్ పట్టు ఉత్పత్తి జరిగింది. తెలంగాణలో 4 క్లస్టర్ల ద్వారా 11లక్షల చాకీ పురుగులు పంపిణీ చేయగా సుమారు 121 టన్నుల బైవోల్టైన్ పట్టు ఉత్పత్తి జరిగింది.

క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం అమల్లోకి వచ్చాక 2013లో సగటున పట్టుగూళ్ళ దిగుబడి వందగుడ్లకు 66.69 కిలోలు ఉండగా, 2017-18లో ఆంధ్రప్రదేశ్‌లోని క్లస్టర్ల నుంచి 73.47 కిలోలు, తెలంగాణలోని క్లస్టర్ల నుంచి 70.89 కిలోలకు అభివృద్ధి చెందింది. వివిధ విస్తరణ కార్యక్రమాలు, శిక్షణా తరగతులు నిర్వహించటం ద్వారా పట్టు ఉత్పత్తిలో ఈ ప్రగతి సాధ్యమైంది. బైవోల్టైన్ పట్టు పురుగులను పెంచడంతో పాటు కొత్త మల్బరీతోటలు నాటేందుకు సహకారం అందిస్తున్నారు.

స్వయం ఉపాధి

తెలుగు రాష్ట్రాల్లో పట్టు పురుగుల పెంపకం ద్వారా రైతులకు సిరులను క పించడంతో పాటు నిరంతర ఆదాయానికి సహాయపడుతోంది. ప్రస్తుతం అం బాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానం అవలంభించడంతో చిన్న, సన్నకారు రై లతో పాటు పెద్దరైతులు కూడా మల్బరీ తోటలను విస్తరించి పట్టు ఉత్ప పెంచితే గ్రామీణ యువత అధిక ఆదాయంతో పాటు ఉపాధి పొందవచ్చు.

★ కిసాన్ నర్సరీల పెంపకంతో కొత్త వంగడాల మొక్కలను అభివృద్ధి ప పట్టు రైతులకు సరఫరా చేయడం.

★ వర్మీ కంపోస్టింగ్/ సెరికంపోస్ట్ ద్వారా సేంద్రియ ఎరువులను ఉత చేయడం.

★ వాణిజ్య చాకీ కేంద్రాలను ఏర్పరచుకుని నాణ్యమైన చాకీ పురుగులను రై లకు సరఫరా చేయడం.

★ సెరి పాలీక్లినిక్ ద్వారా పరికరాలు వ్యాధిరహితం చేసి సరఫరా చేయ పట్టు రైతులకు శిక్షణలు నిర్వహించడం.

★ సంచార(మొబైల్) వ్యాధిరహిత వసతులు కల్పించడం.

పైన వివరించిన అన్ని అవకాశాలకు వివిధ పథకాల ద్వారా ప్రభు ప్రోత్సాహకాలను అందిస్తోంది. రాబోయే దశాబ్దకాలంలో దేశంలో మ అభివృద్ధికి విస్తృతమైన ప్రణాళికలు రూపొందించారు. అన్నిరంగాల రైత ఈ అవకాశాన్ని వినియోగించుకుని మల్బరీ పట్టు అభివృద్ధికి తోడ్పడు స్వయం సమృద్ధిని పొందవచ్చు. మరిన్ని వివరాలకు **సంచాలకులు, ప పరిశోధనా శిక్షణాలయం, మైసూరు, ఫోన్: 0821-236275 ఇ-మెయిల్: csrtimys@gmail.com** వారిని లేదా ప్రాంతీయ పట్టు శోధనా, విస్తరణ కేంద్రాలను సంప్రదించవచ్చు...

డా. వి.శివప్రసాద్, సంచాలకులు,
పట్టు పరిశోధన, శిక్షణాలయం,
మైసూరు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో

ఆంధ్రప్రదేశ్ 2 & 4 వీలర్స్ కస్టమర్లకు "పద్మపూజిత ఆటో ఫైనాన్స్" గ్రూపు సంస్థలు అందించు గొప్ప సదావకాశం... అన్ని సదుపాయాలు ఒకేచోట ...

మీ పాత మరియు కొత్త 2 & 4 వీలర్స్ పై
సులభ వాయిదాల పద్ధతిపై

70% వరకు స్పాట్ ఫైనాన్స్

ఫైనాన్స్

అన్ని బ్రాండ్ల పాత మరియు కొత్త 2 & 4 వీలర్స్‌కు అతి తక్కువ వడ్డీకి 30 నిమిషాలలో స్పాట్ ఫైనాన్స్ ఇవ్వబడును మరియు కొత్త వాహనమునకు **1000/- క్యాష్ బ్యాక్ ఆఫర్**

ఎక్స్ఛేంజ్

మీ పాత వాహనమును కొత్త వాహనముకు ఎక్స్ఛేంజ్ చేయదలచినచో షోరూమ్‌లో కట్టిన ధర కంటే అదనపు ధర ఇచ్చి కొత్త వాహనమును **స్పాట్ డెలివరీ** ఇవ్వబడును

కొనుగోలు

మీ పాత వాహనమును అమ్మదలచినచో మంచి ధర నిర్ణయించి 10 నిమిషాలలో క్యాష్ ఇవ్వబడును మరియు **ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్** బాధ్యత కూడా మాదే

అమ్మకం

మా వద్ద అన్ని బ్రాండ్ల పాత 2 వీలర్స్ (2013-2018 మోడల్స్) **100% కండీషన్** మరియు **క్వాలిటీతో** అమ్మకానికి సిద్ధంగా కలవు

ఈ సదుపాయాలు అందించు వారు : గత 15 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ 2 & 4 వీలర్స్ కస్టమర్ల ఆధరాభిమానాలు చూరగొంటున్న **పద్మపూజిత ఆటో ఫైనాన్స్** సంస్థలు

*షరతులు వర్తిస్తాయి

సాయి బాలాజీ ఫైనాన్స్ పెదపాడు రోడ్డు, విశాఖ ఎ కాలనీ జంక్షన్, **శ్రీకాకుళం** సెల్ : 9949288666, 9550681559	**పవన్ సాయి ఫైనాన్స్** పెదపాడు రోడ్డు, విశాఖ ఎ కాలనీ జంక్షన్, **శ్రీకాకుళం** సెల్ : 9000899123, 9949244566	**విదర్భ ఆటో ఫైనాన్స్** రంజని థియేటర్ దగ్గర Opp. గురజాడ కళాక్షేత్రం, **విజయనగరం** సెల్ : 9885507766, 9885522044	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** **వీల్స్ మార్ట్** యమహా షోరూమ్ ఎదురుగా T.S.N. కోలనీ, దొండపర్తి, **విశాఖపట్నం - 16** సెల్ : 8886267143, 9885453225
సిరి ఆటో ఫైనాన్స్ శ్రీకన్య థియేటర్ ప్రక్కన, రైల్వే న్యూకోలనీ **విశాఖపట్నం - 16,** సెల్ : 9676158999, 9848132791	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** NAD కొత్తరోడ్డు, బుచ్చిరాజుపాలెం **విశాఖపట్నం -27**, సెల్ : 9966311552, 9949097915	**పవన్ సాయి ఫైనాన్స్** చట్టివానిపాలెం, NH-5 పాత గాజువాక **విశాఖపట్నం - 26,** సెల్ : 9885321173, 9676787799	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** SBI ఎదురుగా, మెయిన్‌రోడ్డు **పాయకరావుపేట,** విశాఖ జిల్లా సెల్ : 9908749988, 8520833555
పద్మపూజిత ఆటో ఫైనాన్స్ G.N.T. రోడ్డు, **తుని,** తూర్పు గోదావరి జిల్లా సెల్ : 9949097891, 9505289800	**విదర్భ ఆటో ఫైనాన్స్** సినిమా రోడ్డు, **కాకినాడ,** తూర్పు గోదావరి జిల్లా సెల్ : 9949802017, 8886345345	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** లక్ష్మీనారాయణ పెట్రోల్ బంక్ ఎదురుగా, GNT రోడ్డు, **ఏలూరు**, పశ్చిమ గోదావరి జిల్లా సెల్ : 9866087056, 9505237237	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** దుర్గాపురం, **విజయవాడ,** కృష్ణా జిల్లా, సెల్ : 9849787678 8143222664
పద్మపూజిత ఆటో ఫైనాన్స్ జి.టి.రోడ్డు, లాల్‌పేట, **గుంటూరు,** గుంటూరు జిల్లా సెల్ : 9963011666, 9989527799	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** టి.కె.ఆర్.కాంప్లెక్స్, నార్త్ బైపాస్‌రోడ్డు, **ఒంగోలు,** ప్రకాశం జిల్లా సెల్ : 9885496909, 9494973948	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** మారుతి కాంప్లెక్స్, 2వ ఫ్లోర్, నాగోల్ X రోడ్డు, **హైదరాబాద్,** సెల్ : 9985055777, 9133334145	**పద్మపూజిత ఆటో ఫైనాన్స్** V.V. నగర్ సెంటర్, అరుణ కోపరేటివ్ సొసైటీ దగ్గర, **కూకట్‌పల్లి,** హైదరాబాద్ సెల్ : 9652251154, 9966113754

A

మెట్టసాగులో రెట్టింపు ఆదాయం పొందాలంటే...

భారతదేశ ఆర్థికాభివృద్ధి ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది. దేశ జీడీపీలో వ్యవసాయం 21 శాతం వరకు వాటా కలిగి 60 శాతం ఉద్యోగాలు కల్పిస్తోంది. అందువల్ల వ్యవసాయం అభివృద్ధి చెందితే దేశ ఆర్థికవ్యవస్థ కూడా అభివృద్ధి చెందుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి నాలుగు ముఖ్యమైన అంశాలను గుర్తించారు. అవి. ఖర్చులను తగ్గించడం, తగిన ధరలను అందించడం, వ్యవసాయ వ్యర్థాలను పునర్వినియోగం చేయడం, ఆదాయం కోసం ప్రత్యామ్నాయ వనరులను సృష్టించడం.

రాబోయే నాలుగేళ్ళలో రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. 1980వ దశకం ప్రారంభంలో వ్యవసాయోత్పత్తిలో కేవలం 34 శాతం ఆదాయం మాత్రమే ఉండేది. ఈ విధంగా తక్కువ వ్యవసాయ ఆదాయం వల్ల రైతులు వ్యవసాయం పైన రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు. సాధారణంగా ఏడాదికి దాదాపు 14 శాతం పెరుగుదల అవసరం. దీనికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి పూర్తి సహకారం అవసరం.

ఆదాయాన్ని పెంచే మార్గాలు:

- ★ నేల సారాన్ని, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం.
- ★ మారుతున్న కాలానికి అనువైన మేలైన రకాలను సాగుకు ఎంచుకోవడం.
- ★ నీటిని పరిరక్షించుకునే చర్యలు పాటించడం.
- ★ విభిన్న రకాల పంటల సాగు.
- ★ వ్యవసాయ యంత్రీకరణ.
- ★ శీతల గిడ్డంగి, పంటకోత తర్వాత వాటి విలువలను పెంచే పద్ధతులను ఆచరించడం.
- ★ సేంద్రియ వ్యవసాయం చేయడం
- ★ రైతులకు స్థిరమైన ఆదాయ విధానాలను పాటించడం.
- ★ బంజరు, బీడు భూములను సాగుకు అనుకూలంగా మలచడం.
- ★ రైతులకు అనుకూలమైన పద్ధతులు అమలు చేయడం.
- ★ రైతులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం.

మనదేశంలో సుమారు 141 మి. హె. విస్తీర్ణం గల సాగు భూమిలో 85 మి. హె. (60 శాతం వరకు) మెట్ట వ్యవసాయం కింద ఉంది. మెట్ట వ్యవసాయంలో ప్రకృతి వైపరీత్యాలు, సహజ వన రుల క్షీణత, పోషక విలువల లోపాలు, వాతా రణ మార్పులున్నప్పటికీ దాదాపు 40 శాతం ఆహా రపు అవసరాలను తీరుస్తోంది. ప్రతికూల వాతా రణానికి అనుకూలమైన పంట రకాలు, పాటించా ల్సిన పద్ధతులు, ఆపత్కాల పంట ప్రణాళికగా భారత వ్యవసాయ పరిశోధన మండలి రైతులకు అందజేస్తోంది. రైతులు వీటిని సకాలంలో పాటిం చడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో మెట్ట వ్యవసాయంలో ప్రతి కూల వాతావరణ పరిస్థితులకు భారత మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం (క్రీడా) పలు పంట రకాలను సిఫారసు చేసింది.

కంది: WRGE-97, WRGE-96. ఈ రెండురకాల పంట కాలపరిమితి 140-160 రోజులు. తక్కువ వర్షపాతమున్న ప్రాంతాల్లో, తేలికపాటి భూముల్లో సాగుకు అనుకూలం. ఈ రకాలు పంట తెగుళ్లను తట్టుకునే శక్తిని కలిగి ఉంటాయి. WRGE-252 ర కపు కాలపరిమితి 160-180 రోజులు. ఈ రకం కూడా పంట తెగులును తట్టుకోగలదు. వర్షాధార కందిలో 45 లేదా 60 రోజుల దశలో చివర్ల తుంచితే మంచి దిగుబడి వస్తుంది. WRG-27 WRGEE-96, 97 రకాలు తోర్నాల పరిశోధన స్థానంలో ఎక్కువ దిగుబడినిస్తాయని కనుగొ న్నారు. కందిలో అనువైన రకాలే కాకుండా విత్తన శుద్ధి ద్వారా (కిలో విత్తనానికి 40 మి.గ్రా., ఎమా మెక్టిన్ బెంజోయేట్ + 2.5 గ్రా. కార్బెండాజిమ్ లేదా థైరామ్) పురుగులు, తెగుళ్ళు రాకుండా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా అధిక దిగుబడులను సాధించవచ్చు.

మినుము: PU-31 మినుము రకం పెంకు పురుగు, పల్లాకు తెగులును తట్టుకొని అధిక దిగు బడినిస్తుంది.

ెసర: MGG-359, 360 ప్రతికూల వాతావరణ పరిస్థితులకు అనువైన ెంట రకాలు. MGG-389 చిత్త పురుగులను, MGG-387 తామర, ూరుకామచ్చల పురుగులను, MGG-399 పల్లాకు తెగులును తక్కువగా ఆశి స్తాయి. అధిక దిగుబడినిచ్చే రకాలు MGG-373, 347.

ోయాచిక్కుడు: ASB-11, 8 రకాలు అధిక దిగుబడులనిస్తాయి. జులై 9న ిత్తిన దానికన్నా, జూన్ 20న విత్తిన పంట ఎక్కువ దిగుబడినిస్తోంది.

ుతుపవనాలు ఆలస్యమైతే:

ర్షాలు 2 వారాలు ఆలస్యమైన పరిస్థితుల్లో **మొక్కజొన్నలో** DHM-111, 13, KH-9541 రకాలు, **జొన్నలో** CSH-14, 16, CSV-15 రకాలు, **ెసరలో** LGG-407, 460, WGG-37 రకాలు. 4 వారాలు ఆలస్యమైతే **మొక్కజొన్నలో** DHM-107, 109, 115, 117, PEH-1, మాధురి, ఆంబర్, ాప్‌కార్న్ రకాలు, **జొన్నలో** LRA-5166, LK-861 రకాలు, **పెసరలో** GG-407, 460, WGG-37 రకాలు అనువైనవి.

సెక్స్ సమస్యలు ఉన్నవారు, సంతానం లేనివారు తగు చికిత్స సలహాలకు...

సెక్స్ & ఇన్‌ఫెర్టిలిటీ కేర్ సెంటర్

హోలి క్రాస్ చర్చ్ ఎదురుగా, NH-5 రోడ్,
పాతగాజువాక, విశాఖపట్నం-26.
93928 44435

'సూర్యా' అంటే 60 సంవత్సరాలకు పైగా రైతు శ్రేయస్సు కోరే సంస్థ
తరాలు మారిన - తరగని నమ్మకం

సూర్యా పాలిమర్స్
భారతదేశంలోనే 100% Virginal Quality Raw Materialతో తయారవుతున్న ఏకైక HDPE PIPE 20 mm నుండి 110mm వరకు అన్ని గేజెస్‌తో తయారు చేయబడును
7036737188
www.suryagroup.net
suryapolymerseluru@gmail.com
9010148888

SURYA

సూర్యా బయో ప్రొడక్ట్స్
మా వద్ద Bio Fertilizers & Bio Pesticides, Micro Nutrients, Ammino, Humics, VAM, Organic Mixtures మా వద్ద Quality మాత్రమే లభించును.
9491170987
9490102688
www.suryagroup.net
9440308088

• JAGADAMBA CENTRE • GOPALAPATNAM • DABA GARDENS • GAJUWAKA

దేశంలో అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లో వ్యవసాయ మెట్ట పరిశోధన కేంద్రం (క్రీడా) ఆపత్కాల పంట ప్రణాళిక ద్వారా సిఫారసు చేస్తుంది. సూచించిన విధానాలను రైతులు పాటిస్తే...ప్రతికూల వాతావరణంలో కూడా అధిక దిగుబడులు సాధించుకోవచ్చు. మెట్ట వ్యవసాయ పంట దశల్లో ప్రధానంగా నీటి ఒత్తిడికి గురైనప్పుడు దిగుబడులు తగ్గుతాయి. ఈ కరవు మూడు రకాలు: 1. పంట తొలిదశలో కరవు వచ్చినప్పుడు 2. మధ్యదశలో కరవు వచ్చినప్పుడు 3. అంతిమ దశలో వచ్చినప్పుడు దీనిని అధిగమించడానికి సరైన పద్ధతులను పాటించాలి.

1) **తొలిదశలో కరవు వస్తే:** విత్తిన వెంటనే కరవు వస్తే మళ్లీ విత్తాలి లేదా మొక్కల మధ్య ఏర్పడిన ఖాళీలలో విత్తనాలు నాటాలి. ఒకవేళ వర్షాలు ఆలస్యమైతే పంటమార్పిడి చేయాలి.

2) **మధ్యదశలో కరవు వస్తే:** నేలకు అచ్ఛాదన చేయాలి లేదా వర్షం పడిన తర్వాత 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలి. రబీ పంటకాలంలో మొక్కల సంఖ్యను తగ్గించాలి. ఎండిపోయిన ఆకులను తీసివేయాలి.

3) **అంతిమ దశలో కరవు వస్తే:** అదనంగా నీటి తడులు ఇవ్వాలి. తృణధాన్యాలతో మోడెం పంటలను పండించాలి.

నీటి యాజమాన్యం:

★ నీటిఎద్దడి ఉంటే 20 గ్రా. యూరియాను లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి.

★ ఉష్ణోగ్రతలు పెరగడం, నీటి ఎద్దడి కారణంగా కందిలో ఆకులు, పూత రాలిపోతాయి. అందువల్ల నీటిలో కరిగే 19-19-19 (న+భా+పొ) ఒక కిలో/ఎకరానికి చొప్పున పిచికారి చేయడం వల్ల మొక్కలపై ఆకులు నిలబడి కిరణజన్య సంయోగక్రియ బాగా జరిగి పోషకాలు పూత, పిందెకు అంది తద్వారా ఎక్కువకాయలు ఏర్పడి దిగుబడి కూడా పెరుగుతుంది.

★ గట్లపై సాళ్ళు, బ్రాడ్ బెడ్‌ఫర్రో, మల్చింగ్ పద్ధతులను ఆచరించటం వల్ల పంటలో తేమను సంరక్షించుకోవచ్చు.

దేశంలో ఏటా దాదాపు 500-550 మి.ట. పంట వ్యర్థాలు ఉత్పత్తవుతున్నాయి. అవి కొద్దిశాతం మాత్రమే పశుగ్రాసంగా, పరిశ్రమలకు ఉపయోగపడుతున్నాయి. కూలీ ఖర్చులు, రవాణా ఖర్చులు అధికమవడం వల్ల మిగిలిన పంట వ్యర్థాలను రైతులు పంట పొలాల్లోనే కాల్చేస్తున్నారు. ఇలా చేయకుండా పొలాల్లోనే వ్యర్థాలను వదిలి వేయడం వల్ల పంటల్లో ఉన్న పోషకాలు తిరిగి భూమిలోకి చేరుతాయి. అంతేకాకుండా వాతావరణం కూడా కలుషితం కాకుండా చేయవచ్చు. పంట వ్యర్థాలు భూమిలోకి చేరుకోవడం వల్ల కర్బనశాతం పెరుగుతుంది. పంటలు దీర్ఘకాలం పాటు నీటిఎద్దడికి తట్టుకుంటాయి.

నీటికుంటలు

నీటికుంటలు నిర్మించుకోవడం వల్ల కరవులో కూడా నీటితడులిచ్చి పంటను సంరక్షించుకోవడమే కాకుండా పశుగ్రాసాన్ని, కూరగాయలను పెంచుకోవచ్చు. 650 మి.మీ. వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో నీటి కుంటలు నిర్మించడం వల్ల చేపలు పెంచుకోవచ్చు. నీటికుంటలు 5 మీ. లోతు మించకూడదు. మించి ఆ నీటికుంటలు ఊటకు గురవుతాయి. వీటిని ప్రధానంగా పల్లపు ప్రాంతాల్ల నిర్మించుకోవాలి. ఇసుక నేలలు తప్ప నీటికుంటలు కనీసం 1:1 పక్కవాలుత తవ్వుకోవాలి. ఒక హెక్టారు నేలలో సుమారు 250 మీ. ఘనపరిమాణం ఉన్న నీటికుంటలను నిర్మించుకోవచ్చు. సాధారణంగా నీటి కుంటలు 10:10:2. నిష్పత్తిలో పొడవు, వెడల్పు, ఎత్తు ఉండేలా చూసుకోవాలి. నీటికుంట ప్రవేశ ద్వారం ముందు సిల్ట్‌ట్రాప్ గుంటలను తవ్వాలి. దీనిలోకి సిల్ (ఒండ్రు) చేరి నీరు మాత్రమే నీటి కుంటల్లోకి ప్రవేశిస్తుంది. నీటి కుంట నుంచి నీరు ఆవిరి కాకుండా ఉండటానికి దీనిచుట్టూ చెట్లను పెంచాలి వేపనూనెను 5 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వల్ల కూడ నీరు ఆవిరికాకుండా ఉంటుంది. పక్కలకు, భూమి అడుగుభాగానికి నీరు ఇం పోకుండా వివిధ రకాల లైనింగ్‌లను వాడాలి. ప్లాస్టిక్ షీట్లు, కడప బండలు సిమెంట్, మట్టిపూత (8:1), కంకరరాళ్ళతో లైనింగ్ చేయడం వ నీటికుంటల్లో నీటినిల్వలను పెంచవచ్చు. ఈ రకమైన నీటికుంటల నిర్మాణ నికి అయ్యేఖర్చు రూ.30-70 వేల వరకుంటుంది.

సేంద్రియ వ్యవసాయం

రసాయన ఎరువులను ముఖ్యంగా నత్రజని, భాస్వరం ప్రధాన పోషకాలను విరివిగా వాడటం వల్ల భూమిలో సత్తువ తగ్గి, పంటలు సూక్ష్మపోషక లోపా నికి గురై ఊహించిన దానికంటే చాలా తక్కువ ఉత్పత్తి వస్తుంది. ఈ పంట లను వినియోగించిన మనుషులు, పశువులకు అనారోగ్య సమస్యలు తలెత్తు తున్నాయి. రసాయన ఎరువులను వాడటం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయి కావున రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను వాడటం వ నేల ఆరోగ్యం క్షీణతను తగ్గించడంతో పాటు ఖర్చులను కూడా తగ్గించి దిగు బడులను అధికంగా సాధించవచ్చు.

పచ్చిరొట్ట ఎరువులుగా జనుము, జీలుగ, పిల్లిపెసర, అలసంద, పెస మినుము, బఠాణి, ఉలవ, పచ్చిఆకు ఎరువులుగా సుబాబుల్, గ్లైరిసీడియా కానుగ, సీమతంగేడు, మోదుగ, వెంపలి, వేప, అవిశె, జిల్లేడ, సీతాఫల మొదలైనవి విరివిగా వాడే జాతులు. పచ్చిరొట్ట ఎరువుల వాడకం వ నేలకు ప్రత్యేకంగా, పరోక్షంగా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. ఇవి నే భౌతిక, రసాయన, జీవ సంబంధిత గుణాలను మెరుగుపరచి తద్వారా నే సారాన్ని పెంచుతాయి. ఉదజని సూచికను స్థిరపరచడం ద్వారా అన్ని పోష కాలను అందుబాటులోకి తీసుకోస్తాయి. నేలను గుల్లపరచి నీరు పోషకాల నిల్వ సామర్థ్యాన్ని పెంచి పంటకు అందుబాటుకోకి తెస్తాయి. సహజ మిత్రు లైన వానపాములు, ఇతర సూక్ష్మజీవుల పెరుగుదలకు తోడ్పడతాయి. అవస రమైన తుంగ, గరిక వంటి కలుపు మొక్కల పెరుగుదలను నిరోధిస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో పశువుల మేతగాను ఉపయోగపడతాయి. చౌడు నేలల పునరుద్ధరణకు ఉపయోగపడతాయి. పప్పుజాతి మొక్కలు వేరుబుడి పెల ద్వారా గాలిలోని నత్రజనిని గ్రహించి నేలలో స్థిరికరిస్తాయి.

పచ్చిరొట్ట ఎరువులు అన్నిరకాల నేలల్లో కొద్దిపాటి నీటి వనరులతో, తక్కువ సమయంలో పెంచుకోవచ్చు. 40-45 రోజుల తర్వాత 50శాతం పూత దశలో నేలలో తగినంత తేమ ఉంచి కలియదున్నడం ద్వారా ఉత్తమ ఫలి తాలను పొందవచ్చు. పచ్చిరొట్ట ఎరువులు వేసేముందు హెక్టారుకు 10-15 కిలోల నత్రజనిని నేలలో వేస్తే పైరు త్వరగా పెరుగుతుంది. హెక్టారుకు 50 కిలోల సూపర్‌ఫాస్ఫేట్‌ను కలియదున్నే సమయంలో వేసుకుంటే త్వరగా కుళ్ళేలా చేస్తుంది. కలియదున్నిన 2 నుంచి 3 వారాలకు బాగా కుళ్ళి ప్రధాన పంటకు పోషకాలు అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను 50 శాతం సబ్సిడిపై సరఫరా చేస్తుంది. ఎకరాకు జనుము ద్వారా 40+6+25, జీలుగ ద్వారా 35+8+25, పెసర/మినుము ద్వారా 25+5+16, పిల్లిపెసర ద్వారా 18+25+13 కిలోల చొప్పున నత్రజని+భాస్వరం+పొటాష్ పోషకాలు లభిస్తాయి.

...కంపోస్ట్

కుళ్లిపోయిన మొక్కలు, జంతువుల వ్యర్థపదార్థాలు విచ్ఛిన్నమై ఎరువు (...కంపోస్ట్) తయారవుతుంది. ఈ ఎరువును పంట పొలాలకు ఉపయోగించటం ...ల్ల భూసారం పెరుగుతుంది. సాధారణంగా పంట వ్యర్థాలైన గడ్డి, వేరుసె...గ పొట్టు, ఎండిన ఆకులు, కోత కోయగా మిగిలిన దుబ్బులు, మిరప కాడలు, ...ంది, పొగాకు, కలుపు మొక్కలు వగైరా పంట వ్యర్థాలను కంపోస్ట్ తయారీకి ...ాడవచ్చు. నాణ్యమైన ఎరువు పొందడానికి, దీనికి 50 శాతం తేమ, 50 శాతం ...ాలి ఉండేలా చూసుకోవాలి. అప్పుడప్పుడు ఎరువును కలియబెట్టాలి. ఎల్సీన ...పోయిటిడ జాతి వానపాములను ఉపయోగించడం వల్ల విచ్ఛిన్నం తొందరగా ...రుగుతుంది. ఎరువు పోషక విలువలను పెంచడానికి సున్నం, జిప్సం, ...ాక్‌ఫాస్ఫేట్‌లను వాడతారు. ఇవి కంపోస్ట్ తయారీని వేగవంతం చేస్తాయి. ...సాధారణంగా కంపోస్ట్ తయారీకి 2-3 నెలలు పడుతుంది. దీనిలో నత్రజని-0. ... శాతం, భాస్వరం-0.1 శాతం, పొటాషియం-0.3 శాతం. ఉంటాయి.

గట్టు సాళ్ళు

గట్లపై 30-45 సెం.మీ. వెడల్పు, 15-25 సెం.మీ. పొడవు సాళ్లు తయారు చేయడం వల్ల భూమిలో తేమశాతం పెరుగుతుంది. ఈ పద్ధతిలో పండించటం వల్ల పంట కీలకదశలో కూడా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చు. ఈ పద్ధతిలో మధ్యమ లేదా లోతైన నల్లరేగడి, లోతైన ఎర్రనేలల్లో పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలను పండించవచ్చు.

కట్టిన గట్లు

గట్లు, సాళ్ల సవరింపే కట్టిన గట్లు. ఈ పద్ధతిలో గట్లను 2-3 సెం.మీ. కట్టతో కలుపుకోవచ్చు. ఇలా చేయడం వల్ల వర్షపు నీటిని భూమిలోనే నిలువ చేయవచ్చు.

బ్రాడ్‌బెడ్ ఫర్రో

ఈ పద్ధతిలో 90-120 సెం.మీ. వెడల్పు, బోదె వెడల్పు 55-60 సెం.మీ., బోదె లోతు 15 సెం.మీ. ఉండేలా చేయాలి. ఈ బోదెలను యంత్రాల ద్వారా చేయాలి. ఈ విధంగా చేసుకుంటే వర్షపునీరు సాళ్లలో నిలువ ఉండటం వల్ల అధిక దిగుబడులు వస్తాయి. పంట ఉత్పత్తి 5-10 శాతం వరకు పెరుగుతుంది. పంట బెట్ట పరిస్థితులను తట్టుకొనే శక్తి పెరుగుతుంది. దీంతోపాటు 25-30 శాతం వరకు నీరు ఆదా చేసుకోవచ్చు. ఈ పద్ధతి వల్ల విత్తనమోతాదు 20-26 శాతం వరకు తగ్గుతుంది.

అచ్ఛాదన(మల్చింగ్) పద్ధతులు

పైతట్టు అచ్ఛాదన: ఈ పద్ధతిలో హెక్టారుకు 4-6 టన్నుల పంట వ్యర్థాలను భూ ఉపరితలంపై పరచుకోవాలి. ఇలా చేయడం వల్ల నీటి యాజమాన్యంతో పాటు, భూ సారం కూడా పెరుగుతుంది.

నిలువు అచ్ఛాదన: ఈ పద్ధతి లోతైన నల్లరేగడి నేలలకు మాత్రమే అనుకూలం. ఈ పద్ధతిలో 15 సెం.మీ. వెడల్పుతో కాలువను తయారు చేసుకోవాలి. అది 30-60 సెం.మీ. లోతుతో ఉండాలి. కాలువల మధ్య దూరం 2-8 మీ. పాటించాలి. ఈ రకంగా తయారుచేసుకున్న కాలువల్లో పంట వ్యర్థాలను భూ ఉపరితలంపై 10-15 సెం.మీ. ఉండేలా వేయాలి. ఇలా చేస్తే నాలుగేళ్ల వరకు స్థిరంగా ఉంటుంది. ఈ పద్ధతి ద్వారా కరవు కాలంలో కూడా మంచి ఫలితాన్ని పొందవచ్చు...

వర్మీ కంపోస్ట్

వానపాముల ద్వారా తయారైన ఎరువును వర్మీకంపోస్ట్ అంటారు. వర్మికంపోస్టుకు పొలం, ఇంటి వ్యర్థాలను ఉపయోగిస్తారు. దీనికి సిమెంటు టబ్బుల్లో, చెక్క పెట్టెల్లో, చిన్న నేల గుంతల్లో గొయ్యి తయారు చేసుకోవచ్చు. వర్మీకంపోస్ట్‌కు రెండున్నర అడుగుల ఎత్తు, మూడడుగుల వెడల్పు, కావాల్సినంత పొడవును సమకూర్చుకోవాలి. ముందుగా పంట వ్యర్థాలను 3 సెం.మీ. ఎత్తుకు అమర్చాలి. దీనిపై 3 సెం.మీ. ఎత్తులో ఇసుక పరిచి నీటి చల్లాలి. మళ్ళీ దీనిపై ముక్కలుగా చేసిన పంట వ్యర్థాలను ఒక పొరలాగ వేయాలి. దీనిపై మళ్ళీ పలుచగా చేసిన పేడను చిలకరించాలి. ఇలా పొరలు పొరలుగా (పంట వ్యర్థాలు + పలుచని పేడ) గుంత ఎత్తువరకు వేయాలి. అరమీటరు ఎత్తు, ఒక మీటరు వెడల్పు, ఒక మీటరు పొడవుగల గుంతకు సుమారు ఒక కిలో వానపాములు అవసరమవుతాయి.

ఈ వర్మీకంపోస్ట్ గుంతలు నీడగల ప్రదేశాల్లో ఉండేలా చూడాలి. కంపోస్ట్ తయారయ్యే వరకు కనీసం 60 శాతం తేమ ఉండేలా చూసుకోవాలి. ఈ వర్మీకంపోస్ట్ తయారీకి 2-3 నెలలు పడుతుంది. చివరి దశలో కంపోస్ట్‌ను కుప్పలా చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల వానపాములు కిందికి పోతాయి. వానపాములను జల్లెడ సహాయంతో వేరుచేసి మళ్ళీ కంపోస్ట్ తయారీకి ఉపయోగించవచ్చు.

సమగ్ర పోషక యాజమాన్యం

గతంతో పోలిస్తే రసాయన ఎరువుల వాడకం బాగా పెరిగింది. ప్రపంచంలో రసాయన ఎరువుల వినియోగంలో దేశం రెండోస్థానంలో ఉంది. రైతులు మోతాదు కన్నా ఎక్కువ లేదా తక్కువగా వాడటం వల్ల ప్రభుత్వం పోషకాధారిత రాయితీ పథకాన్ని తీసుకువచ్చింది. అందులో ప్రధానంగా స్థూల పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషియం, గంధకం, సూక్ష్మ పోషకాలైన బోరాన్, జింక్‌లను ఇస్తుంది.

★ ఎరువులు సరైన మోతాదులో వేయాలంటే మట్టి పరీక్షలు చేయడం అవసరం. అందుకే ప్రభుత్వం సాయిల్ హెల్త్‌కార్డులను ఉచితంగా ఇస్తుంది. ఈ పథకం కింద మట్టిని వ్యవసాయ ప్రయోగశాలకు తీసుకెళితే ఉచితంగా పరీక్షచేసి ఇస్తారు. ఇలా చేయడం వల్ల సరైన మోతాదులో ఎరువులు వేసుకోవడమే కాకుండా నేలలో ఇతర పోషక లోపాలు కూడా గుర్తించి వాటిని కూడా అరికట్టవచ్చు. దీనివల్ల సాగు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చు.

★ రైతులు ఎక్కువ మోతాదులో ఎరువులు వేస్తూ (నత్రజని, భాస్వరం ప్రత్యేకంగా) పంటలు పండిస్తున్నారు. రాబోయే కాలంలో (2025) ఆహారధాన్యాలు సుమారుగా 300 మి.ట. కంటే ఎక్కువ అవసరమవుతాయి. కాని అంత ఉత్పత్తికి దాదాపు 45 మి.ట. రసాయన ఎరువులు వాడాల్సి వస్తుంది. అలా ప్రధాన పోషకాలు మాత్రమే ఉపయోగించడం వల్ల భూమి ఆరోగ్యం క్షీణించి కావాల్సిన ఉత్పత్తిని సాధించలేం.

యాంత్రీకరణ

వ్యవసాయ యాంత్రీకరణను ఉపయోగించి వనరులను తక్కువ శ్రమతో కాలాన్ని వృథా చేయకుండా పనులు చేసుకోవచ్చు. దీనిలో భాగంగా ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, డీజిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు మొదలైనవి వాడి, సకాలంలో నాట్లు వేసుకోవచ్చు. వ్యవసాయ యంత్రీకరణ 45.8 శాతం వరకు పెరిగింది.

రైతులు పొలానికి పెట్టిన పెట్టుబడుల ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ప్రధానంగా పంట విఫలమైనప్పుడు బీమా అమలు చేస్తోంది. దీనికోసం రైతులు ప్రీమియాన్ని ఖరీఫ్ పంటలకు 2 శాతం, రబీ పంటలకు 1.5 శాతం కట్టాలి. దీనిని రాష్ట్ర సహకార సంఘం సమన్వయపరుస్తుంది. ప్రతికూల వాతావరణంలో నాట్లు వేయనట్లయితే ప్రీమియాన్ని కట్టిన రైతులకు 25 శాతం లభిస్తుంది...

కె. సమ్మిరెడ్డి, సంచాలకులు,
కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ,
హైదరాబాద్

A

ఫినోలెక్స్
పైప్స్
జల ప్రవాహానికి ఆలవాలం
ప్రజల పురోగతికి జీవనాధారం
Scan to know more
finolexpipes.com | 1800 200 3466

ఉద్యాన రైతుకు పథకాల చేయూత

తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఒక కోటి 70 లక్షల ఎకరాల పైచిలుకు సాగుభూమిలో వివిధ రకాల పంటలు పండిస్తున్నారు. వరి, పత్తి, మొక్క జొన్న, కంది వంటి వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, సుగంధద్రవ్యాలు, పూలు, తోటపంటలు సుమారు 12.14 లక్షల ఎకరాల్లో సాగవుతూ, 38.70 లక్షల టన్నులు ఉత్పత్తవుతోంది. వ్యవసాయ పంటల ద్వారా వచ్చే స్థూలదేశీయోత్పత్తిలో 40.5 శాతం ఉద్యాన పంటల ద్వారా వస్తుందని ఒక అంచనా.

తెలంగాణలో 4.15 లక్షల ఎకరాల్లో మామిడి, చీనీనిమ్మ వగైరా పండ్లతోటలు, 3.07 లక్షల ఎకరాల్లో టొమాటో, బెండ, ఉల్లి, వంగ, పచ్చిమిర్చి, తీగజాతి కూరగాయలు, 4.55 లక్షల ఎకరాల్లో పసుపు, మిర్చి వంటి సుగంధద్రవ్య పంటల్ని సాగుచేస్తున్నారు.

పథకాలు - రాయితీలు

ఉద్యాన ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు రాయితీలు అందించి వారిని ప్రోత్సహిస్తోంది.

సూక్ష్మనీటి సేద్యం

ఎర్రచెల్క భూముల్లో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల ఉన్న నీటి వనరులను సమర్థంగా ఉపయోగించి రైతులు అధిక లాభాలను పొంది వారి జీవన విధానం మెరుగుపడాలనే ఉద్దేశ్యంతో సూక్ష్మసేద్య పథకాన్ని అత్యధిక రాయితీలతో అమలు చేస్తున్నారు.

2003 నుంచి అమలవుతున్న ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 17.96 లక్షల ఎకరాలు సూక్ష్మనీటి సేద్యం (బిందు, తుంపర) కిందికి వచ్చింది. తెలంగాణలో బిందుసేద్యంపై ఎస్సీ/ ఎస్టీ రైతులకు 100 శాతం, వెనుకబడిన చిన్న సన్నకారు రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం రాయితీ అందిస్తున్నారు. ఒక్కోరైతు 5 హెక్టార్ల వరకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. అంతేకాకుండా ప్రతిరైతుకు గరిష్ఠంగా రూ.5 వేలకు మించకుండా జి.ఎస్.టి.లో 5 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు మీ సేవలో దరఖాస్తు నమోదు, బయోమెట్రిక్, ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేశారు.

కూరగాయల సాగులో

పండిస్తున్న కూరగాయలు సరిపోవడం లేదన్న ఉద్దేశ్యంతో రైతులకు ఆదాయం, వినియోగదారులకు సరసమైన ధరలకు కూరగాయలు లభ్యమయ్యే దిశగా కూరగాయల సాగు ప్రోత్సహించడానికి పలు కార్యక్రమాలు చేపట్టింది. అందులో ముఖ్యమైనవి.

* ఏడాది పొడవునా బీర, సొర, కాకర వంటి నాణ్యమైన తీగజాతి కూరగాయల లభ్యత ఉండేలా, రైతులకు దిగుబడులు పెరిగేలా శాశ్వత పందిర్ల నిర్మాణానికి 50 శాతం ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఇప్పటివరకు 4809 ఎకరాల్లో శాశ్వత పందిర్ల నిర్మాణానికి రాయితీ ఇచ్చారు. అలాగే రైతులకు నాణ్యమైన కూరగాయల నారు అందించే ఉదేశ్యంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో హైబ్రిడ్ కూరగాయల నారును పెంచి 90 శాతం రాయితీపై అందిస్తోంది.
* కూరగాయలు, పండ్లు, సుగంధద్రవ్య పంటల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రతి జిల్లాలో పంటకాలనీల ఏర్పాటుకు ప్రణాళిక తయారుచేసింది. మొదటగా రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో పంటకాలనీలను ఏర్పాటు చేశారు. ఒక క్లస్టర్‌గా నిర్ధారించిన గ్రామాల్లోని రైతులకు కూరగాయల నారు, బిందు సేద్యం, మల్చింగ్ షీటు, ప్లాస్టిక్ క్రేట్లు మొదలైన వాటిపై రాయితీలను అందించి వారి జిల్లా అవసరాలతో పాటు కొంతవరకు హైదరాబాద్‌కు సరఫరా చేయడం సత్ఫలితాలిచ్చింది. ఇతర ప్రాంతాల నుంచి ఈ తరహా కాలనీల ఏర్పాటుకు ఆసక్తి చూపిన రైతులను ప్రోత్సహిస్తోంది.
* ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన కూరగాయలు, పండ్లు మనం నిర్ధారించిన మోతాదులో తీసుకోకపోవడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణాల్లో మిద్దెలపై కూరగాయల సాగును ప్రోత్సహించడానికి, రాయితీపై కిట్లు అందజేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 4325 కుటుంబాల్లో 15100 చ.మీ.ల వైశాల్యంలో మిద్దెతోటలను ప్రోత్సహించింది. ఇందులో భాగంగా 50 శాతం రాయితీతో తోటకు అవసరమైన గ్రోబ్యాగ్స్, పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, వేపపిండి మొదలైనవి అందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాదు పట్టణంలో 22 లక్షల నివాస గృహాల నుంచి కనీసం ఒక గృహంలో 100 చ.మీ. స్థలం కూరగాయల పెంపకానికి మళ్లించగలిగితే సుమారు 55 వేల ఎకరాల స్థలం సాగుకు అందుబాటులోకి వస్తుంది.

మిద్దెపైన సాగుచేసుకుంటే నిరంతరాయంగా, ఏడాది పొడవునా పురుగుమందుల అవశేషాలు లేని, తాజా కూరగాయలు లభిస్తాయి. మనకు శారీరక వ్యాయామం, మానసిక ఉల్లాసం, మంచి ఆరోగ్యకరమైన జీవనం ఉంటుంది. దీనిపై అవగాహన కల్పించడం కోసం రెడ్‌హిల్స్‌లోని శిక్షణా కేంద్రంలో, జీడిమెట్లలో కూడా ప్రదర్శన ఏర్పాటు చేశారు.

పాలీహౌస్, నెట్‌హౌస్‌ల నిర్మాణం

కాలం, రుతువుతో నిమిత్తం లేకుండా నాణ్యమైన కూరగాయలు, పూలను ఏడాది పొడవునా సాగుచేస్తూ అధిక దిగుబడులు పొందడానికి రక్షిత సేద్యం ఆవశ్యకతను గుర్తించి, వీటి నిర్మాణంపై రాయితీలిస్తున్నారు. ఎస్సీ/ ఎస్టీ రైతులకు 95 శాతం రాయితీపై ఒక ఎకరానికి మించకుండా, ఇతర రైతులకు 75 శాతం రాయితీపై 200 చ.మీ. నుంచి 3 ఎకరాల వరకు ఇస్తారు. ఆసక్తి గల రైతులకు తగిన అవగాహన, సాంకేతిక శిక్షణ ఇచ్చి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు కూడా అందిస్తారు. ఈ పథకం ద్వారా గత 4 ఏళ్లలో 1294 ఎకరాల్లో పాలిహౌస్‌లు, 107 ఎకరాల్లో నెట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టి, రైతులు టొమాటో, కీరదోస, క్యాప్సికం వంటి కూరగాయలు, జర్బెరా, కార్నేషన్, గులాబీ, చామంతి, ఆర్కిడ్స్ వంటి పూలు సాగుచేసి లాభాలు గడిస్తున్నారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

ప్రతిరోజు కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరిస్తున్న నేటి తరంలో రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో రెండు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటుచేశారు.

మొదటిది జీడిమెట్లలో 10.35 ఎకరాల్లో కూరగాయలు, పూలమొక్కల సాగుపై 2016లో ఏర్పాటుచేశారు. ఇక్కడ రక్షిత పద్ధతిలో నాణ్యమైన కూరగాయల నారు పెంచడానికి అధునాతనమైన నర్సరీ, వివిధ రకాల కూరగాయలు, పూలసాగు విధానంపై అధ్యయనానికి పాలీహౌస్, టన్నెల్స్, షేడ్‌నెట్ ఏర్పాటుచేసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సెంటర్లో ఉన్న ఏర్పాట్లు, జరుగుతున్న కార్యక్రమాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు దేశవిదేశాల ప్రతినిధుల నుంచి ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ఇక్కడ వర్టికల్ (నిలువు) సాగు విధానంపై అధ్యయనం జరుగుతోంది.

రెండోది సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో 50 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. ఇక్కడ ముఖ్యంగా పండ్లతోటల సాగులో నూతన పద్ధతులపై అధ్యయనం చేస్తున్నారు. ఏడాదికి 80 లక్షల కూరగాయల నారు మొక్కలు పెంచటానికి అనువుగా అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో నర్సరీ ఏర్పాటు చేశారు. ఈ రెండు సెంటర్ల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నారు. అందుకు తగిన ఏర్పాట్లు కూడా జీడిమెట్లలోని కేంద్రంలో చేశారు.

సుగంధద్రవ్యాల సాగుకు ప్రోత్సాహం

రైతాంగం అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిజామాబాద్ జిల్లా, వేల్పూరు మండలం, పడగల్ గ్రామంలో రూ.30.82 కోట్లతో సుగంధ ద్రవ్య (స్పైస్) పార్కును ఏర్పాటు చేశారు. రైతులకు సరైన ధర రాకపోవటానికి వారు సాగు చేస్తున్న పసుపు రకాలు, పాటిస్తున్న పాత పద్ధతులు కూడా ఒక కారణంగా గుర్తించి నిజామాబాద్ జిల్లాలో ప్రదర్శనా క్షేత్రం ద్వారా అభ్యుదయ పసుపు రైతులకు రాయితీపై అధిక దిగుబడులనిచ్చు మేలురకపు పసుపు విత్తనాన్ని (కొమ్ములను) అందించి, నూతన పద్ధతుల ద్వారా సాగుచేయటం మంచి ఫలితాలనిచ్చాయి. ఇతర రైతులను కూడా ఇది ఆ దిశగా ప్రోత్సహించేలా చేసింది.

తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి సంస్థ

కల్తీలేని నాణ్యమైన ఆహారోత్పత్తులను ముఖ్యంగా పసుపు, కారం,



అల్లం-వెల్లుల్లి మిశ్రమం మొదలైనవి వినియోగదారులకు అందించటం, పండించిన పంట కోసిన దగ్గరి నుంచి వినియోగదారులకు చేరవేసే వరకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించటం కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసింది.

కేంద్రీయ ఆహార సాంకేతిక పరిశోధన సంస్థ (సి.ఎఫ్.టి.ఆర్.ఐ) సాంకేతిక సహకారంతో ఏడాదికి 2600 టన్నుల పసుపు, కారం వంటి ఉత్పత్తుల తయారీకి యూనిట్‌ని ఏర్పాటుచేసే సన్నాహాలు జరుగుతున్నాయి. తెలంగాణలో పండే మామిడిపండ్లను కాకతీయ బ్రాండ్ పేరు మీద దేశ రాజధాని దిల్లీలో అమ్మి దేశవ్యాప్తంగా ప్రచారం కల్పించారు

ఉద్యానశాఖ ఆధ్వర్యంలోని అన్ని నర్సరీలను ఆధునీకరించి నాణ్యమైన పండ్ల మొక్కలను పెంచి రైతులకు అందజేస్తున్నారు

పండ్ల తోటల్లో...

రాష్ట్రంలో పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించడానికి ఉద్యాన అభివృ మిషన్ కార్యక్రమాలు చేపట్టింది. ప్రత్యేకించి నూతన పంటలను, నూతన ర లను ప్రవేశపెట్టడం, తద్వారా అధిక ఆదాయానికి మార్గం సుగమం చేయడ కోసం **మామిడిలో** అరుణిక, అంబిక, దశేరి-35 రకాలు, **జామలో** థాయ్‌జావ అర్కాకిరణ్ రకాలు **బత్తాయిలో** న్యూసెల్లార్, కటోల్ గోల్డ్, బ్రెజిలియ ఆరెంజ్ రకాలు అదేవిధంగా ఆపిల్ రేగు, దానిమ్మ, సీతాఫలంలో నూత

వెంకటేశ్వర నర్సరీ

కొయ్యలగూడెం రోడ్, గోపాలపురం, పశ్చిమగోదావరిజిల్లా

మా వద్ద లభించునవి :

రావి ,శ్రీగంధం, ఎర్రచందనం,మామిడి, నిమ్మ, జామ, సపోట, బత్తాయి మొదలగు మొక్కలు.
అన్ని రకముల పండ్లు, పువ్వులు
ఇండోర్ & అవుట్‌డోర్ మొక్కలు లభించును.

నాణ్యమైన మొక్కలను
సకాలం లో సప్లై చేయుట మా ప్రత్యేకత





సెల్: 83677 87799, 83677 87798, 83677 87797

A

కాల సాగుకు రాయితీ అందించింది. నూతన పంటలను ప్రవేశపెట్టడంలో భాగంగా డ్రాగన్‌ఫ్రూట్ సాగును 20 ఎకరాల్లో ప్రోత్సహించింది. ఈ పంట సాగుచేసిన రైతులు మంచి లాభాలను పొందుతున్నారు. అధిక, అత్యధిక సాంద్రతలో పండ్లతోటల సాగును ప్రోత్సహించడం ఈ పథకంలో ఒక ముఖ్యాంశం. ఈ కార్యక్రమంలో భాగంగా 36827 ఎకరాల్లో పండ్లతోటల అభివృద్ధికి రాయితీ ఇచ్చింది.

నీటి కుంటలకు...

నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు కూడా మొక్కలను రక్షించుకోడానికి కనీస నీటితడులు ఇవ్వడానికి నీటికుంటల ఏర్పాటుపై 50 శాతం రాయితీ కూడా ఇస్తున్నారు. ఇప్పటివరకు 245 నీటికుంటల ఏర్పాటుకు రాయితీ అందించారు.

కోత అనంతరం..

కోత అనంతర యాజమాన్యం, మార్కెటింగ్ నేడు ఎంతో ప్రాధాన్యం ఉన్న అంశాలు. వీటి అవశ్యకతను గుర్తించి ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా ప్యాక్ హౌస్‌లు, శీతల గిడ్డంగులు, రైపెనింగ్ ఛాంబర్లు, రీఫర్ వ్యాన్లు, పసుపు బాయిలర్లు మొదలైన వాటి ఏర్పాటుకు రాయితీలు అందజేస్తున్నారు. ఇప్పటివరకు 250 ప్యాక్‌హౌస్‌లు, 62 శీతల గిడ్డంగులు, 24 రైపెనింగ్ ఛాంబర్లు, 9 రీఫర్ వ్యాన్ల ఏర్పాటుకు రాయితీ అందజేశారు.

ఆయిల్‌పామ్ సాగుకు

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలమైన పరిస్థితులున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 45,400 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో 206 మండలాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలమైన పరిస్థితులున్నాయని అంచనా వేశారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు 6.97 లక్షల ఎకరాల్లో అనుమతించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.

అభివృద్ధి దిశగా పట్టు పరిశ్రమ

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో (హైదరాబాద్ మినహా) పట్టు పరిశ్రమను చేపడుతున్నారు. రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి రాష్ట్రంలో 3176 ఎకరాల్లో మల్బరీసాగు ఉండేది. అక్టోబర్, 2018 నాటికి రాష్ట్రంలో 10,458 ఎకరాల్లో మల్బరీసాగు చేస్తున్నారు. పట్టు పరిశ్రమను చేసే రైతుల కోసం ప్రభుత్వం పలు రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తోంది.

జాతీయ వెదురు మిషన్

రైతులు తాము పండించే పంటలతో పాటు అటవీ మొక్కలను, వెదురుచెట్లను పొలం గట్లమీద లేదా అంతరపంటగా లేదా మొత్తం ఈ చెట్లను పెంచుకొని తద్వారా అదనపు/ అధిక ఆదాయాన్ని పొందటమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యం. వాతావరణ పరిస్థితుల అనుకూలతలను దృష్టిలో ఉంచుకొని అధిక ఆదాయాన్నిచ్చే శ్రీగంధం, వెదురు సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నారు.

ప్రాంతాల వారీగా ఉద్యానరంగ అభివృద్ధికి గల అవకాశాలను గుర్తించి ఉద్యానశాఖ అధ్వర్యంలో జిల్లాల వారీగా అనేక అవగహన సదస్సులు, రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందజేస్తూ రాష్ట్రంలో ఉద్యానరంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఉద్యానశాఖ కృషిచేస్తోంది...

ఎల్. వెంకట్రామ్ రెడ్డి
ఉద్యానశాఖ కమిషనర్,
తెలంగాణ

A

విలువ జోడిస్తేనే మొక్కజొన్న లాభసాటి!

ప్రపంచ వ్యాప్తంగా సుమారు 166 దేశాల్లో వివిధ వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను 183 మి.హె.లో పండిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఖరీఫ్‌లో 80.62 శాతం, రబీలో 19.38 శాతం సాగు చేస్తున్నారు. ప్రపంచ మొక్కజొన్న ఉత్పత్తిలో అమెరికా మొదటి స్థానం (370 మి.ట.)లో ఉండగా, భారత్ 6వ స్థానం(26 మి.ట.)లో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న 9.95 ల.హె. సాగవుతూ, 42.36 ల.ట. ఉత్పత్తితో హెక్టారుకు 4.3 టన్నుల ఉత్పాదకతను కలిగి ఉంది. ప్రపంచ మొక్కజొన్న ఉత్పాదకత 5.79 టన్నులుగా ఉంది.

మొక్కజొన్నను ఆహారంలోనేగాక, దాణా తయారీలో, పశువులకు మేతగా, వివిధ పరిశ్రమల్లో ముడిసరుకుగా వాడుతున్నారు. మొక్కజొన్నను తీపికండె (స్వీట్‌కార్న్), బేబికార్న్, పేలాల (పాప్‌కార్న్) క్వాలిటీ ప్రొటీన్‌గా కూడా సాగు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్ల ఏడాది పొడవునా మొక్కజొన్నను పండించవచ్చు. **తెలంగాణలో** ఖరీఫ్‌లో వర్షాధారంగా ఎక్కువ విస్తీర్ణంలో, రబీలో నీటి పారుదల కింద తక్కువ విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు. **ఆంధ్రప్రదేశ్‌లో** రబీలో నీటి పారుదల కింద సాగు చేస్తున్నారు.

పెరిగిన వినియోగం

మొక్కజొన్న వినియోగం అయిదేళ్లలో 11 శాతం పెరిగింది. వచ్చే 4-5 ఏళ్లలో 15 శాతం పెరిగే అవకాశం ఉంది. భారత్‌లో మొక్కజొన్న ఉత్పత్తి ప్రస్తుతం 27 మి.ట. కాగా 2022 నాటికి 45 మి.ట. అవసరం ఉంటుంది. దీనిని సాధించాలంటే హెక్టారుకు 2.5 టన్నులున్న ప్రస్తుత దిగుబడి 5 టన్నులకు పెరగాలి. ఇప్పుడున్న పరిస్థితిని బట్టి చూస్తే ఈ దిగుబడిని సాధించే అవకాశం ఉంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో...

1955-56లో 1.89 లక్షల హెక్టార్లలో ఉన్న సాగు విస్తీర్ణం 2014-15 నాటికి 9.95 లక్షల హెక్టార్లుగా నమోదైంది. అలానే ఉత్పత్తి 1.14 ల.ట. నుంచి 42.36 ల.ట.కు పెరగగా, ఉత్పాదకతలో సుమారు 7 శాతం వృద్ధిని సాధించాం. హెక్టారుకు 601 కిలోలున్న దిగుబడి 4431 కిలోలకు పెరిగింది. 1957 నుంచి ఇప్పటివరకు అఖిల భారత స్థాయిలో సుమారు 392 మొక్కజొన్న రకాలను అభివృద్ధిపరిచి రైతులకు సాగుకు విడుదల చేశారు. ఇందులో మన వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి 21 రకాలు విడుదలయ్యాయి.

తెలంగాణలో...

తెలంగాణలో 2016-17 ఖరీఫ్‌లో వర్షాధారంగా హెక్టారుకు 2.76 టన్నులు రాగా, రబీలో నీటి పారుదల కింద 6.8 టన్నుల దిగుబడి నమోదైంది. రబీ ఉత్పాదకత (6.81 ట./హె.), ప్రపంచ ఉత్పాదకత (5.79 ట./హె.) కన్నా ఎక్కువగా ఉంది. కానీ వర్షాధారంగా ఉత్పాదకత తక్కువగా ఉంది. దీనికి కారణాలను విశ్లేషిస్తే తెలంగాణలో మొక్కజొన్నను తేలికపాటి నేలల్లో సాగుచేయడం, నేలలు సారవంతమైనవి కాకపోవడం, పంట సమయంలో వర్షాలు సరిగా కురియకపోవడం ప్రధానమైనవి.

వర్షాధారంగా అధిక దిగుబడులకు...

★ బెట్టను తట్టుకునే అధిక దిగుబడినిచ్చు ఏక సంకర రకాలను (డి.హెచ్.ఎం-117, డి.హెచ్.ఎం-121, కరీంనగర్ మక్కా, కరీంనగర్ మక్కా-1) సాగుచేయాలి.

★ సారవంతమైన నేలలు ఎన్నుకోవాలి లేదా భూసారాన్ని పెంచుకోవాలి.

★ వర్షం లేనపుడు 1 లేదా 2 జీవతడులు ఇస్తే దిగుబడి గణనీయంగా పెరిగే అవకాశముంది.

★ శాస్త్ర సాంకేతిక విధానంతో మొక్కజొన్న సాగుచేయాలి.

★ ఖరీఫ్‌తో పోలిస్తే రబీలో చీడపీడల ఉధృతి తక్కువ, దిగుబడి ఎక్కువగా ఉండటమే కాకుండా మార్కెట్ ధర నిలకడగా ఉంటుంది. పచ్చిచొప్పకు కూడా మంచి గిరాకీ ఉంటుంది.

తక్కువ సమయంలో అధిక దిగుబడినిచ్చే పంటల్లో మొక్కజొన్న ముఖ్యమైనది. ఒక ఎకరం వరి పండించడానికి అవసరమైన నీటితో రెండున్నర ఎకరాల్లో మొక్కజొన్న పండించవచ్చు. ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తే సుమారు రూ.51 వేల (రూ.1700/క్వింటా చొప్పున) వరకు ఆదాయం వస్తుంది. ఎకరానికి రూ.18వేల నుంచి రూ.2(

ిలు సేద్యపు ఖర్చులు పోనూ రూ. 31వేలు వరకు నికరాదాయం వచ్చే అవ
ాశముంటుంది.

ుత్పాదకత పెరగాలంటే

మొక్కజొన్నలో అమెరికా ఉత్పాదకత హెక్టారుకు సుమారు 10.96 ున్నులు. కావున తెలుగు రాష్ట్రాల్లో నీటిపారుదల కింద సాగుచేసే మొక్క ొన్న ఉత్పాదకతను ప్రస్తుతమున్న 6-7 టన్నుల నుంచి పెంచుకొనే అవ ాశముంది. ఈ దశలో పరిశోధనలు జరిపి వాతావరణ మార్పులను (బెట్ట/ ుంపు/వేడి) తట్టుకొని అధిక దిగుబడినిచ్చు ఏకసంకర రకాలను, రోగనిరో ుక శక్తిగల అధిక దిగుబడినిచ్చే ప్రత్యేక రకాలను సాగుచేయాలి.

ుప ఉత్పత్తుల తయారీ

భారత్‌లో సుమారు 1.5 కోట్లమంది రైతులు మొక్కజొన్న సాగుచేసి జీవ ోపాధి పొందుతున్నారు. అలానే గ్రామాల్లో ఎంతోమంది కార్మికులకు మొక్క ొన్న ఉపాధిని కల్పిస్తోంది. మొక్కజొన్నతో పలు ఉత్పత్తులు తయారుచేసి ుధిక ఆదాయం పొందే అవకాశముంది. మొక్కజొన్న ఉత్పత్తులకు మార్కెట్ ురాకీ దినదినాభివృద్ధి చెందుతోంది. మొక్కజొన్నను ఉపయోగించి విదేశాల్లో ుమారు 3500 రకాల ఉత్పత్తులు తయారై మార్కెట్లో అందుబాటులో ున్నాయి.

మొక్కజొన్నకు విలువ జోడించి వివిధ ఉత్పత్తుల తయారీలో పురోభివృద్ధి ాధించి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని భారతప్రభుత్వం, ఫెడరే ున్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ అండ్ కామర్స్ ఆఫ్ ఇండస్ట్రీ వారు మొక్క ొన్న ఉత్పాదకశక్తిగల పంటగా గుర్తించారు.

- మిగతా పంటల కన్నా మొక్కజొన్నకు ఉత్పాదక శక్తి ఎక్కువ.
- ఇతర పంటలతో పోల్చితే మొక్కజొన్న వాతావరణ మార్పులను ంతవరకు తట్టుకుంటుంది.
- ప్రైవేట్‌రంగ సంస్థలతో కలిసి పనిచేసే అవకాశం ఉన్న పంట. ఉదా: ప్పంద వ్యవసాయం (కాంట్రాక్ట్ ఫార్మింగ్) రైతు సంఘాలు, ఉప ఉత్పత్తుల ుయారీ సంఘాలు.
- మొక్కజొన్న వినియోగం వివిధ పరిశ్రమల్లో క్రమంగా పెరుగుతోంది. ుదా: ఏటా కోళ్ళ పరిశ్రమ 4-5 శాతం, దాణా పరిశ్రమ 8 శాతం, పిండి పరి ుమ 3-4 శాతం చొప్పున పెరుగుతున్నాయి.

ైతు ఆదాయం రెట్టింపుకు

2022 నాటికి రైతుకు నికరాదాయం రెట్టింపు చేయడానికి మొక్కజొన్న ుంట సాగులో తీసుకురావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇలా ున్నాయి.

. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా మంచి విత్తనాన్ని రైతులకు ుందుబాటులో ఉంచాలి.

. మొక్కజొన్నలో వ్యవసాయ పనులను సరైన సమయంలో చేయాలి.

. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ యంత్రాలను, ునిముట్లను రాయితీపై కిరాయికి ఇచ్చే కస్టమ్ హైరింగ్ కేంద్రాలను ప్రోత్స ాంచాలి.

. వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు పంటను కాపాడుకు ుందుకు జీవతడులు ఇవ్వాలి. నీటి వినియోగ సామర్థ్యం పెరిగేలా ుందు సేద్యం (80-90 శాతం) లేదా తుంపర సేద్యాన్ని (50-70 శాతం) ాయితీలిచ్చి ప్రోత్సహించాలి. ఎందుకంటే భూమిని తడిపే విధానంలో 30- 5 శాతం మాత్రమే నీటి వినియోగ సామర్థ్యం ఉంది. అలానే ఎరువుల విని ుోగ సామర్థ్యం పెరుగుతుంది.

5. మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతుధర పంట ఆదాయ



ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...

DOUBLE MONEY
SENIOR CITIZENS 99 Months
GENERAL 105 Months

కాలపరిమితి	సాధారణ వడ్డీరేట్లు	సీనియర్ సిటిజన్స్‌కు
15 రోజుల నుండి 90 రోజుల వరకు	6.25	6.25
91 రోజుల నుండి 180 రోజుల వరకు	7.25	7.50
181 రోజుల నుండి ఒక సంవత్సరం లోపు	7.50	7.75
1 సంవత్సరం నుండి 3 సం॥ల లోపు	7.75	8.25
3 సంవత్సరములు మరియు ఆపైన	8.00	8.50

డిపాజిట్లకు DICG కార్పొరేషన్
(RBI అనుబంధసంస్థ) వారి ఇన్సూరెన్స్ రక్షణ కలదు.

సీనియర్ సిటిజన్స్ 3 సం॥ల కాలమునకు
రూ.లక్ష డిపాజిట్‌పై వడ్డీ నెలకు రూ.703/- పొందండి

నెలకు రూ.1355/- లు చొప్పున 60 నెలలు చెల్లించి
రూ.1,00,000/- పొందండి

వయోవృద్ధులు నెలకు రూ.1336/- లు చొప్పున 60 నెలలు చెల్లించి
రూ.1,00,000/- పొందండి

బ్యాంక్ అందిస్తున్న సేవలు
✓ బంగారు ఆభరణములపై ఋణములు
✓ ఇంటి తనఖాపై ఋణములు
✓ లాకర్ల సదుపాయము
✓ ఆధార్ అనుసంధానముపై గ్యాస్ సబ్సిడీ
✓ అనువైన వేళ్ళలలో బ్యాంకింగ్ సదుపాయము
✓ పూర్తిస్థాయి కంప్యూటరీకరణ కావించబడిన ఆన్‌లైన్ సదుపాయము
✓ అతి తక్కువ కమీషన్‌తో అన్ని ముఖ్య ప్రదేశములకు డ్రాఫ్టుల సదుపాయము
✓ RTGS, NEFT మరియు మొబైల్ బ్యాంకింగ్ సదుపాయము
IFSC : IBKL0150KMC

BRANCHES

Akkayyapalem (Main Branch), Visakhapatnam :	0891-2573612
MVP Colony, Visakhapatnam :	0891-2574646
NAD Kotha Road, Visakhapatnam :	0891-2514344
Muralinagar, Visakhapatnam :	0891-2526644
Gajuwaka, Visakhapatnam :	0891-2576433
Anakapalli (Visakhapatnam Dist) :	08924-226611
Narsipatnam (Visakhapatnam Dist) :	08932-224344
Chodavaram (Visakhapatnam Dist) :	08934-245866
Palakol (W.G.Dist) :	08814-222401
Bhimavaram (W.G.Dist) :	08816-225399
Eluru (W.G.Dist) :	08812-221616
Jangareddigudem (W.G.Dist) :	08821-223559
Tanuku (W.G.Dist) :	08819-227255
Kancharapalem, Visakhapatnam :	0891-2574822
Seethammadhara, Visakhapatnam :	0891-2716922
Pendurthi, Visakhapatnam :	0891-2741021
Machilipatnam (Krishna Dist.) :	08672-220154
Payakaraopeta (Visakhapatnam Dist.) :	08854-256118
Rajahmundry (East Godavari Dist.) :	0883-2426222
Madhurawada, Visakhapatnam :	0891-2565222
Mangalagiri (Guntur Dist.) :	08645-233222
Vizianagaram :	08922-279222
Srikakulam :	08942-279066
Nidadavole (W.G.Dist) :	08813-221481

TRUST-GROWTH
కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.
H.O.: అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.
ఫోన్: 0891-2573612, 2562752, 2562731, ఫ్యాక్స్: 2534722
E-mail : kcb_1999@kanakamahalakshmibank.com
web : www.kanakamahalakshmibank.com

పాప్‌కార్న్

పాప్‌కార్న్ మార్కెట్ 2018-2022 మధ్య 15 శాతం పెరిగే అవకాశం ఉంది. మొక్కజొన్న పేలాలు మాంసకృత్తులు, పీచుపదార్థాలు, విటమిన్లు కలిగిన మంచి శక్తివంతమైన ఆహారం.

పేలాల మొక్కజొన్న గింజ, పేలాల నిష్పత్తి 1:40 ఉన్న రకాలను ఎంచుకొని సాగు చేయాలి. సుమారు 95-100 రోజుల్లో పంటకోతకు వస్తుంది. గింజలో తేమ 30-35 శాతం ఉన్నప్పుడు కండెలను మొక్కల నుంచి వేరుచేసి నీడలో ఆరబెట్టి తేమ 14 శాతానికి మించకుండా చూసుకోవాలి. ఎండలో ఆరబెడితే గింజలు పగిలి పేలాలు సరిగా తయారుకావు. పేలాల రకం ఎకరానికి సుమారు ఒక టన్ను దిగుబడినిస్తుంది. బెంగళూరు పరిసర ప్రాంతాల్లోని రైతులు ఈ మధ్య పేలాల రకాలను ఒప్పంద సేద్యం ద్వారా సాగుచేసి మంచి లాభాలను పొందుతున్నారు. రైతులు ఒప్పందం కుదుర్చుకొని నీటిపారుదల కింద సాగు చేస్తే మంచిది.

తీపి మొక్కజొన్న, బేబికార్న్, పాప్‌కార్న్ మార్కెట్ వివరాలకు agriexchange.apeda.gov.in, w.cornclub.com, rnindia.com వెబ్‌సైట్‌లను పరిశీలించవచ్చు. నాబార్డులాంటి బ్యాంకులు వ్యవసాయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వ సహకారంతో రూ.10 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఆయా పరిశ్రమలను బట్టి రాయితీపై రుణాలిచ్చి ప్రోత్సహిస్తున్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడితే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. గ్రామీణ యువత మొక్కజొన్న ఉత్పత్తులకు ఉన్న గిరాకీని, భారత ప్రభుత్వ ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని రుణ సహాయంతో వ్యవసాయ పరిశ్రమలు స్థాపించి గ్రామీణ ఉపాధి పొందాలి. వ్యవసాయ పరిశ్రమ స్థాపించే ఆసక్తిగల వారు పూర్తి వివరాలకు www.agrimachinery.nic.in ద్వారా తెలుసుకోవచ్చు.

వ్యయానుసారంగా ఏటా ప్రకటించాలి.

6. ప్రభుత్వ, ప్రైవేట్ మార్కెట్ యార్డులను ప్రోత్సహించి మొక్కజొన్న రైతులు సరైన ధరకు అమ్ముకునే విధంగా మార్కెట్లను విస్తరించాలి.

7. మొక్కజొన్న నిల్వలో సుమారు 5-7 శాతం నష్టం తగ్గించవచ్చు. భారత ప్రభుత్వం రాయితీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గోదాములను నిర్మించుటకు ప్రోత్సహిస్తోంది.

8. గ్రామీణ ప్రాంత ప్రజలకు సాంకేతిక నైపుణ్యం పెంపొందించేందుకు "స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల" ను స్థాపించి ప్రోత్సహించాలి. తద్వారా గ్రామీణ యువతకు ఉపాధి పెరగడమే కాకుండా మొక్కజొన్న దిగుబడులు పెరుగుతాయి. ఉదా: మొక్కజొన్నలో ఉపయోగించే కంబైన్డ్ హార్వెస్టర్, మెయిజ్‌ప్లాంటర్, లేజర్ లెవెలర్ లాంటి యంత్రాలను ఉపయోగించేందుకు నైపుణ్యం పెంపొందించే సెంటర్ల ద్వారా నేర్పించాలి.

9. మొక్కజొన్న నుంచి వివిధ ఉత్పత్తులను తయారుచేస్తున్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలి.

తీపి మొక్కజొన్న

తీపి మొక్కజొన్నను మార్కెట్లో అమెరికన్ స్వీట్‌కార్న్‌గా పిలుస్తారు. సూపర్ మార్కెట్లు, సినిమా హాళ్లు, మాల్స్, ఫుడ్‌కోర్టుల్లో తీపి మొక్కజొన్న ఉత్పత్తులను అమ్ముతున్నారు. గిరాకీ పెరిగినా రైతులకు సరైన మార్కెట్ సౌకర్యం లేక తీపిమొక్కజొన్న ద్వారా లాభాలను గడించలేకపోతున్నారు. గత 2-3 ఏళ్ల నుంచి తీపి మొక్కజొన్న మార్కెట్ గిరాకీ 30-40 శాతం పెరిగింది. షుగర్-75, మిస్టీ, బ్రైట్‌జీన్, విన్ ఆరెంజ్ అనే హైబ్రిడ్ రకాలను సాగుచేసి, 85-95 రోజులకు పచ్చి కండెలను కోసి, గ్రేడింగ్ చేసి మార్కెట్‌కు తరలించాలి.

రెండు తీపి కండెలు గల ప్యాకెట్ సుమారు రూ.10 వరకు పలుకుతుంది. ఎకరాకు 30 వేల మొక్కల వరకు ఉండే అవకాశముంది. సుమారు 30 వేల బుట్టలు వచ్చినా ఒక్కోటి రూ.3 చొప్పున రూ.90 వేల ఆదాయం వస్తుంది. ఎకరాకు రూ.30 వేలు ఖర్చులు పోనూ నికరాదాయం రూ.60 వేల వరకు వచ్చే అవకాశం ఉంటుంది.

మార్కెట్ సౌకర్యం

బెంగళూరులోని 'ఉద్యాన ఉత్పత్తుల సహకార మార్కెటింగ్ సొసైటీ' తీపికండె మార్కెట్‌కు వేదికగా పనిచేస్తోంది.

పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలు

భారత ప్రభుత్వం, ప్రైవేట్ పరిశ్రమ వర్గాలు మొక్కజొన్నకు గల అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఉత్సాహంగా ఉన్నాయి. మొక్కజొన్నలో 72 శాతం పిండి, 10శాతం ప్రోటీన్లు, 4 శాతం కొవ్వు, పీచుపదార్థాలు ఉండి 100 గ్రాములకు 365 కేలరీల శక్తినిస్తుంది.

బేబికార్న్

బేబికార్న్ ఏడాది పొడవునా సాగుచేయవచ్చు. సాలీనా 4 పంటలు తీయవచ్చు. ఏ రకం అయినా బేబికార్న్‌గా సాగుచేయవచ్చు. ఉదా: హిమ్-128, విల్-42, హిమ్-129 రకాలు ఖరీఫ్‌లో మొలకెత్తిన 40-50 రోజులకు, రబీలో 50-55 రోజులకు బేబికార్న్ కోతకు వస్తుంది. బేబికార్న్‌ను పీచు 1-2 సెం.మీ. వచ్చిన వెంటనే ఉదయం పూట తెంపాలి. 3 రోజులకు ఒకసారి చొప్పున 7-8 సార్లు తెంపవచ్చు. ఒక మొక్క నుంచి 2-4 వరకు బేబికార్న్‌లు తెంపవచ్చు. ఎకరానికి సుమారు 6-6.8 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. సుమారు 60 వేల బేబీకార్న్‌లు తెంపవచ్చు. వీటిని తెంపిన తర్వాత చొప్పను పచ్చిమేతకు అమ్మవచ్చు. ఎకరానికి సుమారు 10-16 టన్నుల మేత దిగుబడి వస్తుంది.

బేబికార్న్‌పై ఉన్న పొట్టును తీసి పీచులేకుండా శుభ్రపరిచి, గ్రేడింగ్ చేయాలి. తర్వాత పాలిథీన్ సంచుల్లో ప్యాకింగ్ చేయాలి లేదా బేబికార్న్‌పై పొట్టు ఉంచి మార్కెట్‌కు పంపవచ్చు. సూపర్ మార్కెట్లలో పొట్టుతో ఉన్న బేబీకార్న్‌ను 200 గ్రా. ప్యాకెట్ రూ.50 చొప్పున అమ్ముతున్నారు.


రైతు క్షేమం
చంద్రన్న ధ్యేయం
పంట బీమా
రైతు ధీమా
వ్యవసాయ శాఖ
ఆంధ్రప్రదేశ్
ప్రధానమంత్రి ఫసల్
బీమా యోజన పథకం
పంట నష్టం జరిగినప్పుడు రైతులను ఆదుకోవడం ఈ పథకం ఉద్దేశం.
రైతుల అతి స్వల్పప్రీమియం చెల్లించి ఈ పథకంలో చేరవచ్చు.
ఆహార మరియు నూనె గింజలకు ఖరీఫ్ సీజన్‌లో 2%, రబీ సీజన్‌లో 1.5% మాత్రమే ప్రీమియం చెల్లించి పథకంలో చేరవచ్చు.
సాంవత్సరిక వాణిజ్య మరియుఉద్యానవన పంటలకు 5% ప్రీమియం.
వడగండ్ల వాన మరియు పంటకోతల అనంతరం జరిగే పంట నష్టంతో పాటు పంట ముంపునకు గురై నష్టం వాటిల్లే సందర్భంలో ఈ పథకం ద్వారా పరిహారం పొందవచ్చు.
రైతు సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

☛ కోళ్ల దాణా తయారీలో 55-60శాతం మొక్కజొన్నను ఉపయోగిస్తున్నారు.

☛ పాడి పరిశ్రమ, చేపల పెంపకానికి దాణా తయారీలో 65 శాతం మొక్కజొన్నను ఉపయోగిస్తున్నారు.

సైలేజ్ పరిశ్రమ: మొక్కజొన్న మంచి పోషకాలు కలిగి పాల ఉత్పత్తిని పెంచుతుంది. కావున మొక్కజొన్నను సైలేజ్ చేసి పాడి రైతులకు సరఫరా చేయవచ్చు.

☛ ఈ మధ్య పశుగ్రాస పరిశ్రమలు రైతుల నుంచి మొక్కజొన్నను పూతదశలో సేకరించి సైలేజ్ తయారుచేసి పాడిపరిశ్రమలకు, చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తోంది. వారు ఒప్పంద వ్యవసాయం ద్వారా మొక్కజొన్నను సాగుచేయించి పచ్చిచొప్పను కిలో రూ. 2 చొప్పున కొంటున్నారు. ఎకరానికి 20 టన్నుల పచ్చిచొప్ప ద్వారా రూ.40 వేలు ఆదాయం వస్తుంది. సాగుఖర్చులు రూ.15 వేలు పోగా రూ.25 వేల వరకు నికరాదాయం లభిస్తుంది. నీటివసతి గల రైతులు ఏడాదికి మూడు పంటలు తీసుకుంటే ఎకరానికి రూ.75 వేల నికరాదాయం వస్తుంది.

☛ **పిండి పరిశ్రమ:** ఏటా 3-4 శాతం చొప్పున పెరుగుతుంది. ముఖ్యంగా హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, సామర్లకోటలో పిండి పరిశ్రమలు పనిచేస్తున్నాయి. ఈ పరిశ్రమలు 40 రకాల ఉత్పత్తులను మాత్రమే తయారు చేస్తుండగా, ప్రపంచంలో 800 రకాల ఉత్పత్తులు తయారవుతున్నాయి. ఇక్కడి పరిశ్రమల ఉత్పత్తి(రికవరి) సామర్థ్యం 60-65 శాతం. కావున ఇంకా నైపుణ్యం పెంచుకోవాలి. పిండి, దాని ఉపఉత్పత్తులను ఫార్మా, పేపర్, చాక్లెట్, బట్టల తయారీ, ఇతర ఆహారోత్పత్తుల్లో వాడుతున్నారు. దేశవ్యాప్తంగా 24 పిండి పరిశ్రమలు ఉన్నాయి.

☛ **జీవ ఇంధనం:** భారత ప్రభుత్వం కూడా పెట్రోల్‌లో 2030 నాటికి 20 శాతం బయోఇథనాల్ కలిపే విధానాలను తీసుకువస్తున్నారు. మొక్కజొన్న నుంచి ఇథనాల్‌ను తీసి జీవఇంధనంగా డీజిల్/ పెట్రోల్‌లో కలిపేందుకు ఉపయోగిస్తున్నారు. అలాంటి పరిశ్రమలు భారత్‌లో కూడా ప్రారంభించారు. తద్వారా మొక్కజొన్నకు గిరాకీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర దొరికే అవకాశం ఉంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 12 జీవఇంధన పరిశ్రమలు ఉన్నాయి.

☛ **విత్తన పరిశ్రమ:** తెలుగు రాష్ట్రాల్లోని రైతులు ఒప్పంద పద్ధతిలో విత్తనోత్పత్తి చేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా వివిధ విత్తన కంపెనీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు, శీతల గిడ్డంగులను స్థాపించి నాణ్యమైన మొక్కజొన్న విత్తనోత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. విత్తనోత్పత్తి ద్వారా సాధారణ మొక్కజొన్న సాగుకన్నా రైతులు అధిక లాభాలను పొందవచ్చు. విత్తనోత్పత్తి ద్వారా రైతులు సుమారు ఎకరానికి రూ.50 వేల నికరాదాయన్ని పొందే అవకాశముంది.

ప్రత్యేక రకాలతో ఆదాయం

ప్రత్యేక రకాలైన తీపి మొక్కజొన్న, బేబీకార్న్, పాప్‌కార్న్‌కు దేశంలో గత 2-3 ఏళ్ల నుంచి గిరాకీ పెరిగింది. ఈ రకాల ఉత్పత్తుల ఎగుమతికి అవకాశాలు పెరిగాయి. గతేడాది 1623 టన్నుల ప్రోజన్ స్వీట్‌కార్న్‌ను అరబ్ దేశాలకు ఎగుమతి చేసి రూ.7.5 కోట్లు ఆర్జించింది. ఆసియా దేశాల్లో థాయ్‌లాండ్ బేబీకార్న్ ఎగుమతిలో అగ్రగామిగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలుగా ప్రోత్సహించి, ఎగుమతి చేసి గ్రామీణ యువతకు ఉపాధి కల్పించవచ్చు...

డా. ఎం. లవకుమార్‌రెడ్డి,
మొక్కజొన్న పరిశోధన కేంద్రం,
వ్యవసాయ పరిశోధనా స్థానం, రాజేంద్రనగర్,
హైదరాబాద్-30

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఉద్యాన శాఖ

సింగిల్ టెంపరేచర్ జోన్‌తోసహా పొడవైన ఛాంబర్ (250 ఎంటీకి పైగా)టైప్‌తో బేసిక్ మెజనైన్ స్ట్రక్చర్. యూనిట్ వ్యయం: రూ. 8,000/ఎంటీ (గరిష్టంగా 5,000 మెట సామర్థ్యం) ప్రాజెక్టువ్యయంలో 35%చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి.

కోల్డ్‌రూమ్ యూనిట్ వ్యయం: రూ. 15.00 లక్షలు/యూనిట్ సామర్థ్యం 30 మె.ట. ప్రాజెక్టువ్యయంలో 35%చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి.

రిఫ్రిజిరేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ యూనిట్ వ్యయం: రూ. 26.00 లక్షలు - 9 మెట.లకు (MIDH & HMNEH) ప్రాజెక్టువ్యయంలో 35% చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి.

రైపెనింగ్ ఛాంబర్ యూనిట్ వ్యయం: రూ.1.00 లక్ష/మె.ట. ప్రాజెక్టువ్యయంలో 35%చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి.

బొప్పాయి /టూటిఫ్రూటి ప్రాసెసింగ్ ప్లాంట్

క్రమ సంఖ్య	కాంపోనెంట్	యూనిట్‌వ్యయం	సహాయ స్వభావము
1	ప్యాక్‌హౌస్/ఆన్‌ఫామ్ కలెక్షన్ యూనిట్	9ఎం x 6ఎంసైజుతో యూనిట్‌కు రూ 4.00 లక్షలు.	మూలధనవ్యయంలో 50%
2	తక్కువఖర్చుతో ఉల్లిపాయల స్టోరేజ్ స్ట్రక్చర్ (25 ఎంటి)	ఒక్కొక్క యూనిట్‌కు రూ.1.75 లక్షలు	మొత్తం ఖర్చులో 50%
3.	కోల్డ్ స్టోరేజ (నిర్మాణము, విస్తరణ మరియు ఆధునీకరణ)		
(i)	కోల్డ్ స్టోరేజియూనిట్స్ టైప్-1 బేసిక్ మెజనైన్ స్ట్రక్చర్ పొడవైన ఛాంబర్‌టైప్‌తో (250 మెటలకుపైగా)సింగిల్ టెంపరేచర్ జోన్‌తో	రూ. 8,000/మె.ట.(గరిష్టంగా 5,000 మె.ట. సామర్థ్యం)	ప్రాజెక్టు వ్యయంలో 35% చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్ - ఎండెడ్ సబ్సిడి
(ii)	కోల్డ్ స్టోరేజ యూనిట్స్ టైప్-2 నియంత్రిత వాతావరణం కొరకు అదనపు టెక్నాలజీ.	నియంత్రిత వాతావరణం యొక్క అదనపు కాంపోనెంట్స్ కొరకు మె.ట.కు రూ.10,000/-లు అదనం.	
4	కన్వేయర్ బెల్ట్, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్స్ వాషింగ్, డ్రైయింగ్ మరియు వేయింగ్.	9 ఎం x 18 ఎంసైజుతో యూనిట్‌కు రూ 50.00 లక్షలు.	
5	ప్రి-కూలింగ్ యూనిట్	6 మె.ట. సామర్థ్యంతో యూనిట్‌కు రూ. 25.00 లక్షలు.	
6	కోల్డ్‌రూమ్ (స్టేజింగ్)	30 మె.ట.సామర్థ్యంతో యూనిట్‌కు రూ. 15.00 లక్షలు.	
7	రిఫ్రిజిరేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్	9 మె.ట.లకు రూ.26.00 లక్షలు (MiDH & HMNEH)	
8	ప్రైమరి/మొబైల్/మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్	యూనిట్‌కు రూ. 25.00 లక్షలు	ప్రాజెక్టు వ్యయంలో 40% చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి
9	రైపెనింగ్ ఛాంబర్	మె.ట.కు రూ. 1.00 లక్ష.	ఒక్కొక్క లబ్ధిదారుకు గరిష్టంగా 300 మె.టల కొరకు ప్రాజెక్టుయొక్క మూలధన వ్యయంలో 35% చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి
10	సీడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఉద్యానపంటల సాగుకొరకు సీడ్ మెటీరియల్‌గా ఉపయోగించేందుకు అవసరమైన సీడ్స్ యొక్క హ్యాండ్లింగ్, ప్రాసెసింగ్, పాకింగ్, స్టోరేజ్ మొ॥)	200.00 లక్షలు	క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడిగా ప్రైవేట్ రంగానికి ప్రాజెక్టువ్యయంలో 50% మరియు ప్రభుత్వ రంగానికి వ్యయంలో 100%.
	మార్కెటింగ్ సదుపాయాలు		
1	ప్రికూలింగ్ యూనిట్ మరియు పాక్‌హౌస్‌తోసహా	48.50 లక్షలు	ప్రతి లబ్ధిదారునికి సాధారణ ప్రాంతాలలో 40% చొప్పున నిర్వహణకు అవసరమైన సదుపాయాలు క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి
2	హోల్‌సేల్ మార్కెట్	10000.00 మరియు ఆపైన	రూ. 10000.00 లక్షల ప్రాజెక్టువ్యయం వరకు మాత్రమే సబ్సిడి లెక్కించబడును. సాధారణ సందర్భంలో 25% చొప్పున క్రెడిట్ లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి.
3	రూరల్ ప్రైమరి మార్కెట్/అప్నీ మండీస్	25.00 లక్షలు	ప్రాజెక్టు మూలధన వ్యయంలో 40% చొప్పున క్రెడిట్‌లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి
4	రిటైల్ మార్కెట్‌లు/అవుట్‌లెట్‌లు	15.00 లక్షలు	ప్రాజెక్టు మూలధన వ్యయంలో 35% చొప్పున క్రెడిట్‌లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి
5	మొబైల్ వెండింగ్ వెహికల్	3.00 లక్షలు	యూనిట్ వ్యయంలో 35%.
6	ఫంక్షనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్/ కలెక్షన్ సెంటర్	15.00 లక్షలు	ప్రాజెక్టు మూలధన వ్యయంలో 40% చొప్పున క్రెడిట్‌లింక్డ్ బ్యాక్-ఎండెడ్ సబ్సిడి

ఔత్సాహికులు మరిన్ని వివరాలకొరకు, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ / సంబంధిత జిల్లా యొక్క అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్‌ను సంప్రదించవచ్చును.

జిల్లా ఆఫీసర్లను సంప్రదించవల్సిన నెంబర్లు

క్రమ సంఖ్య	జిల్లా	డిప్యూటి డైరెక్టర్/ ప్రాజెక్ట్ డైరెక్టర్	అసిస్టెంట్ డైరెక్టర్-1	అసిస్టెంట్ డైరెక్టర్-2
1	శ్రీకాకుళం	7995087035	7995086758	7995086759
2	విజయనగరం	7995086762	7995086760	7995086761
3	విశాఖపట్టణం	7995087039	7995086763	7995086764
4	తూర్పుగోదావరి	7995087041	7995086765	7995086766/68
5	పశ్చిమగోదావరి	7995086771	7995086769	7995086770
6	కృష్ణ	7995087045	7995086772	7995086773
7	గుంటూరు	7995086776	7995086774	7995086775
8	ప్రకాశం	7995087049	7995086778	7995086779
9	నెల్లూరు	7995087051	7995086780	7995086781
10	చిత్తూరు	7995086784	7995086782	7995086783
11	కర్నూలు	7995087059	7995086793	7995086794
12	కడప	7995086788	7995086785	7995086787
13	అనంతపురం	7995086792	7995086790	7995086791

ఉద్యాన-శాఖ ఉద్యాన సమగ్రాభివృద్ధి పథకం

టిటిపిసి బిల్డింగ్, 1వ అంతస్తు, ఓల్డ్ మార్కెట్‌యార్డు, చుట్టుగుంట, గుంటూరు-522 004.(ఎ.పి.)
ఫోన్: 0863-2216477, ఇ-మెయిల్: shmcell.ap@gmail.com

క్రొత్త నర్సరీల అభివృద్ధి / గ్రామీణ ఉపాధి కల్పన / ఆయిల్ ఫామ్‌లో అంతరపంట / రైతుల వినూత్న వరి కోత యంత్రం / కొబ్బరిలో అంతరపంట



అరటి మరియు దానిమ్మ 2018-19 కొరకు పిపిపి ప్రాజెక్ట్ (INIఫార్మ్స్)

గమనిక: 1. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్‌పిఒలు) సంబంధించి రూ. 100.00లక్షల గరిష్ఠ పరిమితితో పైన తెలిపిన అన్ని కాంపోనెంట్‌లకు 75% ఆర్థికసహాయం సమకూర్చబడును.
2. ఎస్‌సి/ఎస్‌టి రైతులకు ప్రైవాటికి సంబంధించి 75% ఆర్థికసహాయం అందించబడును. (Cold Storage) మినహాయించి.



శాఖాహారమే ప్రధానంగా ఉన్న భారతదేశంలో అపరాల అవసరం ఎంతైనా ఉంది. మనకు అవసరమైన మాంసకృత్తులు, ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థాలను ఇవి అందిస్తాయి. ధాన్యం పైర్లకంటే అపరాలలో రెండు నుంచి మూడు రెట్లు మాంసకృత్తులు అధికంగా ఉంటాయి. అపరాలు మనలో వచ్చే క్యాన్సర్, మధుమేహం, హృదయ సంబంధిత వ్యాధులను తగ్గించటంలో ఉపయోగపడతాయి. అంతేకాకుండా పిల్లల్లో మెదడు అభివృద్ధికి, మనిషి శారీరక పెరుగుదలకు అపరాలు అవసరం.

అపరాల సాగును పెంచేదెలా!

పప్పుధాన్యాల పైర్లు గాలిలోని నత్రజనిని వేరుబుడిపెల్లోని బ్యాక్టీరియా సహాయంతో స్థిరీకరించి సాలీనా హెక్టారుకు 72 నుంచి 350 కిలోలు భూమికి అందించి నేలను సారవంతం చేస్తాయి. ధాన్యపు పైర్లతో పోలిస్తే అత్యల్ప నీటిని వాడుకొని తక్కువ సమయంలో నాణ్యమైన పంట దిగుబడులను ఇవ్వటమే గాకుండా భూమిని సారవంతం చేస్తాయి. అపరాలను వివిధ పంటల్లో అంతర, మిశ్రమ పంటలుగా సాగుచేస్తారు. రైతులకు అదనపు ఆదాయాన్ని ఇవ్వటంలో అపరాలు తోడ్పడుతున్నాయి. దేశంలో పలురకాల అపరాలను వివిధ ప్రాంతాల్లోని వాతావరణానికి అనుకూలంగా పండిస్తున్నారు. సుమారుగా 92 శాతం అపరాల విస్తీర్ణాన్ని వర్షాధారంగా, తక్కువ సారవంతమైన నేలల్లో పండిస్తున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా సుమారు 171 దేశాల్లో 833 లక్షల హెక్టార్లలో అపరాలను సాగుచేస్తున్నారు. అందులో 36 శాతం అంటే 294 లక్షల హెక్టార్లు భారత్‌లో సాగుచేస్తూ మొదటిస్థానంలో ఉంది. తర్వాతి స్థానంలో నైజర్ (6 శాతం), మయన్మార్ (5 శాతం), కెనడా (5 శాతం), నైజీరియా (4 శాతం), బ్రెజిల్ (3 శాతం), చైనా (3 శాతం), టాంజానియా (3 శాతం), ఆస్ట్రేలియా (3 శాతం) దేశాల్లో అపరాలను సాగు చేస్తున్నారు. దిగుబడుల విషయంలో 818 లక్షల టన్నుల అపరాల దిగుబడులను ప్రపంచ దేశాల్లో పండిస్తున్నారు. అందులో భారత్ వాటా 28 శాతం అంటే సుమారుగా 231 లక్షల టన్నులు. భారత్ తర్వాతి స్థానంలో కెనడా (10 శాతం), మయన్మార్ (8 శాతం), చైనా (5 శాతం), నైజీరియా, రష్యా (4 శాతం చొప్పున), ఇథియోపియా, బ్రెజిల్ (3 శాతం చొప్పున) దేశాలు దిగుబడులు సాధిస్తున్నాయి.

భారత్‌లో...

దేశంలో మొత్తం ఆహార పంటల విస్తీర్ణంలో 23 శాతం అనగా 130 లక్షల హెక్టార్లు తొలకరిలో, 150 ల.హె. రబీలో, 14 ల.హె. వేసవిలో సాగవుతున్నాయి. ఇందులో తొలకరిలో 88 ల.ట., రబీ, వేసవిలో 152 ల.ట. దిగుబడులు వస్తున్నాయి. 80 శాతం అపరాల దిగుబడులు కేవలం మధ్యప్రదేశ్ (77.93 ల.ట.), మహారాష్ట్ర (33.03 ల.ట.), రాజస్థాన్ (31.09 ల.ట.), ఉత్తరప్రదేశ్ (19.85 ల.ట.), కర్ణాటక (18.45 ల.ట.), ఆంధ్రప్రదేశ్ (11.44 ల.ట.) రాష్ట్రాల నుంచి వస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో...

తెగులు రాష్ట్రాల్లో సుమారు 20 లక్షల హెక్టార్లలో శనగ, మినుము, కంది, పెసర పైర్లను అధికంగా సాగుచేస్తున్నారు. కొద్ది విస్తీర్ణంలో ఉలవ, అలసంద, రాజ్‌మా వంటి అపరాలు పండిస్తున్నారు.

దేశీయ అపరాల దిగుబడులు సరిపడా లేనందున సుమారు 45 లక్షల టన్నుల అపరాలను దిగుమతి చేసుకుంటున్నాం. దీని విలువ సుమారు రూ.17వేల కోట్లు. ముఖ్యంగా కెనడా (బఠానీ, కేసరి), ఆస్ట్రేలియా (శనగ), మయన్మార్ (పెసర, కంది) దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశం నుంచి సుమారు 2.5 లక్షల టన్నుల అపరాలను ఇతర దేశాలకు ముఖ్యంగా శ్రీలంక (బఠానీ, కేసరి), పాకిస్తాన్ (శనగ), అమెరికా (పెసర, కంది) దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. వీటి విలువ సుమారు రూ.1750 కోట్లు. దిగుమతుల ద్వారా వచ్చే విదేశీ మారకద్రవ్య నష్టాన్ని పూరించడానికి అపరాల దిగుబడులను పెంచాల్సిన అవసరం ఉంది. అదే విధంగా అపరాల ఎగుమతులను పెంచి విదేశీ మారకద్రవ్యాన్ని పెంచుకొనే అవకాశాలు ఉన్నాయి.

అపరాల సాగు విస్తీర్ణం, దిగుబడి, వాడకాన్ని ప్రపంచ దేశాలతో పోల్చినపుడు మొదటిస్థానంలో ఉన్నా, దిగుమతులు కూడా అధికంగానే ఉంటున్నాయి. దీనివల్ల సుమారు రూ.17వేల కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని కోల్పోతున్నాం. 1951లో తలసరి అపరాల వాడకం రోజుకు 60.7 గ్రా. ఉంటే ప్రస్తుతం సుమారు 40 గ్రా.లకు లోగానే ఉంది. హరిత విప్లవం తర్వాత అపరాల సాగు నీటివసతి ఉన్న ప్రాంతాల నుంచి, వర్షాధార ప్రాంతాలకు మారటం, జనాభా పెరగటం, సాగు విస్తీర్ణం ఏటా తగ్గటం వంటివి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. 2050 నాటికి ప్రస్తుతం ఉన్న దిగుబడులను 500 లక్షల టన్నులకు పెంచాల్సిన అవసరం ఉంది. కానీ సాగుభూమి ఏటా తగ్గుతుంది. కాబట్టి అపరాల ఉత్పాదకతను పెంచటం, కొత్త ప్రదేశాల్లో అపరాలు సాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తక్కువ సాగు, దిగుబడులకు కారణాలు

★ అపరాల పైర్లు వర్షాధారంగా పండించటం వల్ల పంటలు వివిధ దశలలో బెట్టకు గురవటం.

★ తొలకరిలో పండించే అపరాలు అధిక వర్షాలకు గురవటం.

★ పైర్లు చీడపీడల తాకిడికి లోనవడం. ★ కలుపు వల్ల నష్టం.

★ అధిక దిగుబడులనిచ్చే, చీడపీడలను తట్టుకునే రకాల విత్తనాలు సరైన సమయంలో, సరైన మోతాదులో రైతులకు అందుబాటులో లేకపోవటం.

★ సిఫారసు చేసిన యాజమాన్య పద్ధతులను పాటించకపోవటం.

★ సరైన మార్కెట్ ధర రైతులకు రాకపోవటం.

★ కూలీలు కొరత.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు 2019

శ్రీకాకుళం జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, రైతు సోదరులకు, రైస్ మిల్లర్స్ సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు... ఈ నూతన సంవత్సరంలో అందరికీ శుభం కలగాలని మనసారా ఆకాంక్షిస్తూ..
మీ...

R.V.S. వెంకటేశ్వరరావు (వాసు) అధ్యక్షులు
గొండు కృష్ణమూర్తి గౌరవ అధ్యక్షులు
ముద్దాడ సూర్యనారాయణ ఉపాధ్యక్షులు
తంగుడు జోగిశెట్టి కార్యదర్శి
కోరాడ శంకర్‌కుమార్ (చంటి) ట్రెజరర్
లాడె వరహానరసింహమూర్తి ఉపకార్యదర్శి

మరియు సంఘ సభ్యులు
శ్రీకాకుళం టౌన్ & రూరల్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, శ్రీకాకుళం



దర్శించండి..!! తరించండి..!!

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి), ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్
www.dwarakatirumala.org email: eo_dwarakatirumala@yahoo.co.in
Ph: 08829 - 271427, 271469

ద్వారకాతిరుమలేశుని దర్శనం సకల శుభాలకు నిదర్శనం

ఆర్జిత సేవలు
- వస్త్రాలంకరణ సేవ రూ. 10,116/- (ప్రతి శుక్రవారం)
- పుష్పాలంకరణ సేవ రూ. 5,116/- (ప్రతి రోజు) ● నిత్యార్జిత కళ్యాణము రూ. 1,500/-
- స్వర్ణతులసీదళార్చన సేవ (ప్రతి బుధవారం) ఉ|| 6.30 గం||లకు రూ. 1,116/-
- వెండి గరుడ వాహనోత్సవము రూ. 1,000/-
- వెండి శేషవాహనోత్సవము రూ. 1,000/- ● వేద ఆశీర్వచనము రూ. 516/-
- స్నపన (శుక్రవారం మాత్రమే) రూ. 301/-
- అష్టోత్తర శతనామార్చన (దంపతులకు) రూ. 300/-
- సుప్రభాత సేవ రూ. 200/- ● గోపూజ (సప్తగోకులము వద్ద) రూ. 116/-
- శీఘ్రదర్శనము రూ. 100/- ● అమ్మవారి కుంకుమ పూజ రూ. 100/-
- అతి శీఘ్రదర్శనము రూ. 200/-
- వాహన పూజలు రూ. 100/-, రూ. 200/-, రూ. 500/-లు

ద్వారకాద్రిపై భక్తులు పొందే సౌకర్యములు దేవస్థానము నిర్వహించే కార్యక్రమములు, సేవలు
- కళ్యాణ మండపములు, డార్మిటరీలు, వసతి గదుల నిర్వహణ (ఏ.సి., నాన్ ఏ.సి)
- సామాన్య భక్తులకు రూ. 100/-లకే వసతి గదులు, రూ. 10/-, 20/-లకు డార్మిటరీ
- శ్రీ వకుళమాత అన్నప్రసాద భవనము నందు రెండు పూటలా అన్నప్రసాద వితరణ
- గోశాల నిర్వహణ, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు ● పాదచారుల సౌకర్యార్థము అంబులెన్స్ ఏర్పాటు
- వృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ కార్లు, వీల్ చైర్ ఏర్పాటు, సంవత్సరం లోపు వయస్సు ఉన్న చిన్న పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులకు ప్రత్యేక లైను ఏర్పాటు.
- చిన్న పిల్లలకు ఉచితంగా పాలు పంపిణీ ● శ్రీ వేంకటేశ్వర వైఖానస ఆగమ పాఠశాల నిర్వహణ
- 18 ఉప-దత్తత ఆలయములు, 2 కళాశాలలు (భీమడోలు, కామవరపుకోట) సంస్కృతోన్నత పాఠశాల ద్వారకాతిరుమల నందు నిర్వహణ ● ప్రథమ చికిత్సా కేంద్రం నిర్వహణ
- శ్రీవారి ధర్మరథం, ప్రచార రథం, రెండు ఉచిత బస్సులు నిర్వహణ ● ఆధ్యాత్మిక గ్రంథాలయము
- వసతులతో కూడిన క్యూ కాంప్లెక్స్, 24 గంటలు అందుబాటులో సమాచార కేంద్రం

భక్తులకు విజ్ఞప్తి: దేవస్థానము నందు నిత్యాన్నదాన పథకము, గోసంరక్షణ పథకము, ప్రాణదాన ట్రస్ట్, విమానగోపుర స్వర్ణమయ పథకము, ఆగమ విద్యార్థి దత్తత పథకము, మొదలగునవి నిర్వహించబడుచున్నవి. దాతలు రూ. 1,116/-లు ఆపై విరాళములు చెల్లించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. నిత్యాన్నదాన పథకమునకు, గోసంరక్షణ పథకమునకు I.T. Exemption 80(జి) మినహాయింపు కలదు.

శ్రీ యస్.వి. సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
దంతులూరి పెద్దిరాజు, డిప్యూటీ కలెక్టరు మరియు కార్యనిర్వహణాధికారి

★ సాగు ఖర్చులు పెరగటం.

★ వాతావరణంలో మార్పులు రావడం.

★ కోత అనంతరం అధిక నష్టం కలగటం.

★ చౌడు విస్తీర్ణం పెరిగి అపరాల సాగుకు పనికి రాకుండా పోవటం.

సాగు పెరగాలంటే

★ తక్కువ కాలపరిమితి గల అపరాల రకాలను వివిధ పంటల్లో పత్తి, మొక్కజొన్న, జొన్న, చెరకు, ఆముదం వంటి పండ్లతోటల్లో అంతర పంటలుగా సాగుచేయటం.

★ ఆలస్యంగా నాట్లుపడే ప్రాంతాల్లో వరికి ముందుగా తక్కువ కాలపరిమితి గల పెసర/ మినుము పైర్లను సాగుచేయడం.

★ వరిచేల గట్లమీద కంది, పెసర, మినుము వంటి పైర్లు సాగుచేయటం.

★ వరి-వరి తర్వాత వేసవిలో ముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని వరిమాగాణుల్లో పెసర, మినుము సాగుచేయటం.

★ చెరకు తీసిన తర్వాత వేసవిలో పెసర/ మినుము పైర్లను సాగు చేయటం.

★ తక్కువ కాలంలో అధిక దిగుబడులనిచ్చి, తెగుళ్ళ ఉధృతి తక్కువగా ఉండే తెలుగు రాష్ట్రాల్లో శనగ సాగుకు మంచి అవకాశాలున్నాయి.

★ నీటితడులు ఉన్న ప్రాంతాల్లో రబీ కంది సాగుకు అవకాశాలున్నాయి.

★ చెరువులు, కాలువ చివరి భూముల్లో వరికి బదులుగా అపరాల పైర్లను సాగు చేసుకోవటం.

★ శనగ, మిరప పైర్లకు ముందు తక్కువ కాలపరిమితిగల పెసర రకాలను సాగు చేయటం.

ఉత్పాదకతను పెంచే మార్గాలు

★ అధిక దిగుబడులనిచ్చే, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవటం.

★ సరైన సమయంలో అపరాల పంటలను విత్తుకోవటం.

★ విత్తనశుద్ధి తప్పకుండా చేసుకోవటం.

★ దుక్కిలో సిఫారసు చేసిన ఎరువులను వేయటం.

★ సరైన కలుపు మందులను వాడి కలుపును నివారించడం.

★ పైరు సున్నితదశల్లో తేలికపాటి తడులు ఇవ్వటం.

★ సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించి చీడపీడలను నివారించడం.

★ పంటకోత అనంతర జాగ్రత్తలను పాటించి నష్టాలను తగ్గించటం.

★ జీవసంబంధిత ఎరువులు, తెగుళ్లు, పురుగు మందులను వాడటం.

వాతావరణ మార్పులు, చీడపీడలను తట్టుకుని అన్ని కాలాలకు ఉపయోగపడే అపరాల రకాలను రూపొందించాలి. బెట్టను అధిగమించి మంచి దిగుబడులనిచ్చే రకాలను సాగుచేయాలి. సస్యరక్షణ, యాంత్రీకరణ, జీవ సాంకేతిక పరిశోధనలతో అపరాల విస్తీర్ణం, దిగుబడులను పెంచాలి. ముందుతరాల వారికి నాణ్యమైన జీవనాన్ని అందించి, భూసారాన్ని పెంచాలంటే అపరాలను సాగుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

డా. ఎం.వి.రమణ, ప్రధాన శాస్త్రవేత్త (అపరాలు), ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరు.

Kubota
నూతన సంవత్సర & మకర సంక్రాంతి శుభాకాంక్షలు
KUBOTA
MU4501
45HP - 2WD/4WD
బ్యాలెన్సర్ షాఫ్ట్‌తో
ప్రకంపనలు తక్కువ
సౌకర్యం ఎక్కువ
KQ4P ఇంజిన్
ఫ్రిక్షన్ తగ్గించి, ఇంధన సామర్థ్యాన్ని
మెరుగుపరిచే క్వాడ్ పిస్టన్ రింగ్
3 YEAR WARRANTY
ఇప్పుడు
3 సంవత్సరాల
వారెంటీతో* పాటు
KUBOTA
MU5501
55HP - 2WD/4WD
4 వాల్వ్ సిస్టమ్‌తో
తక్కువ డీజిల్‌తో
ఎక్కువ శక్తి
బ్యాలెన్సర్ షాఫ్ట్‌తో
ప్రకంపనలు తక్కువ
సౌకర్యం ఎక్కువ
*షరతులు వర్తిస్తాయి
కుబోటా అగ్రికల్చరల్ మెషీనరీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
నెం.౧౩, మేడవాక్కం రోడ్డు, షోలింగనల్లూరు, చెన్నై - 119. ఈమెయిల్:kai_g.saleskubota.com
సంప్రదించండి: 7823933551. Website: www.kubota.co.in, Follow us : YouTube

భూముల సమగ్ర సర్వేతోనే రైతుకు లబ్ధి

సాగుచేసుకోవడానికి భూమి ఉంటే సరిపోదు. ఆ భూమి ఏ హక్కుల చిక్కుల్లో లేకుండా ఉండాలి. రైతులు పంట రుణం, పంటల బీమా, పంట నష్ట పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ లాంటి ఏ సాగు సాయం పొందాలన్నా హక్కు పత్రాలు, భూమి రికార్డులు తప్పనిసరి. స్వాధీనంలో భూమి, చేతిలో పట్టా, రికార్డుల్లో పేరు ఉంటేనే సాగు చేస్తున్న భూమిపై ఏదైనా మేలు పొందగలిగేది.

భూమి హక్కు పత్రాలు లేదా రికార్డుల్లో వివరాలు సరిగా లేకపోవడం వల్ల ఎకరానికి ఏటా రైతు కోల్పోతున్న లబ్ధి అరవై వేల నుంచి లక్ష రూపాయల వరకుంటుంది. భద్రమైన భూమి హక్కులు లేకపోవడం సాగుకు ఒక అడ్డంకి అయితే పెరుగుతున్న భూ వివాదాలు మరో అడ్డంకి. రెండు తెలుగురాష్ట్రాల్లో ఉన్న రెవిన్యూ కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పేరుకుపోయాయి. కోర్టుల్లో అపరిష్కృతంగా ఉన్న కేసుల్లో మూడింట రెండొంతులు భూ తగాదాలే. గ్రామీణ ప్రాంతాల్లోని రెండుశాతం భూమి కోర్టు వివాదాల్లో ఉందని అంచనా. ఈ వివాదాల వల్ల దేశం ఏటా 1.3 శాతం జాతీయోత్పత్తిని కోల్పోతుంది.

పాతకాలం నాటి సర్వేలు

ప్రతి వ్యవసాయ భూమికి విస్తీర్ణం, హద్దులు, హక్కుల వివరాలు తెలిపే రికార్డులు ఉండాలి. రికార్డుల ఆధారంగా ఆ భూమిని వాస్తవంగా గుర్తించగలగాలి. అప్పుడే ఆ భూమిపై హక్కులు స్పష్టంగా, భద్రంగా ఉంటాయి. ఎలాంటి వివాదాలు ఏర్పడవు. ఒకవేళ వివాదం వచ్చినా ఈ రికార్డుల ఆధారంగా సులభంగా పరిష్కరించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో బ్రిటీష్ హయంలో 1920 నుంచి 1950 మధ్యకాలంలో, తెలంగాణాలో నిజాం కాలంలో 1930-50 మధ్యకాలంలో చివరిసారి భూములు సర్వే, సెటిల్మెంట్ చేసి రికార్డులు రూపొందించారు. ప్రతి గ్రామానికి ఒక పటం/నక్ష, ప్రతి భూ విభాగానికి కొలతలు, హద్దుల వివరాలతో ఫీల్డ్ మెజర్మెంట్ ఒక (పి.ఎం.బి)/ టిపన్ తయారుచేశారు. ఆ భూమికి పట్టాదారు ఎవరు? ఆ భూమి ప్రభుత్వ భూమా? ఇనామా? మొదలగు వివరాలతో సెటిల్మెంట్ రికార్డు తయారైంది. వీటిలో సగానికి పైగా (పి.ఎం.బి/టీపన్‌లు) చిరిగిపోవడమో, వాటిపై అక్షరాలు చెరిగిపోవడమో జరిగింది. కొన్నివందల గ్రామాలకు పటం/నక్షాలు లేవు. ఈ రికార్డులే ఇప్పటికీ భూమి హక్కుల, హద్దుల నిర్ధారణకు ఆధారాలు. ప్రతి ముప్పై ఏళ్ల కోసారి భూముల సర్వే జరగాలి. కానీ, దశాబ్దాలు గడిచినా ప్రయత్నాలు తప్ప ప్రగతి శూన్యం. కొనుగోలు, వారసత్వం, భాగ పంపకాలు, దానం, వీలునామా మరేవిధంగానైనా భూమి సంక్రమిస్తే హక్కుల రికార్డుల్లో మార్పులు చేసి పట్టా జారీ చేయడమే గాక భూ కమతంలో విభజన జరిగితే సర్వేచేసి పిఎంబి/ టిపన్ తయారుచేయాలి. కానీ, సర్వే చేయకుండానే ఆ భూమిని కాగితాలపైనే సబ్‌డివిజన్ చేసి కొత్త నెంబర్ ఇస్తున్నారు. దీని వల్ల తర్వాత కాలంలో ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. సరిహద్దు వివాదాలు వచ్చినప్పుడో, అవసరం కోసమో సర్వేకు దరఖాస్తు చేసుకుంటే సర్వే చేయడానికి నెలలు, సంవత్సరాల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. సరైన రికార్డులు లేకపోవడం దీనికి ఒక కారణమైతే తగినంతమంది సర్వేయర్లు లేకపోవడం మరో కారణం. కాలం చెల్లిన సర్వేహద్దుల చట్టం కూడా ఒక సమస్య. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇటీవలే 'భూసేవ' పేరుతో ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా భూముల సర్వే చేసి 'భూదార్' కార్డు జారీ చేస్తారు. తెలంగాణ ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం నిర్వహించింది. రికార్డులు సరిచేసి రైతులకు కొత్త పాసుపుస్తకాలు జారీ చేసింది. కానీ, ఈ కార్యక్రమం ప్రారంభంలో పేర్కొన్నట్లుగా భూముల సర్వే ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది.

భూ రికార్డులు

భూముల సర్వే సెటిల్మెంట్ చేసినప్పుడు రూపొందించిన రికార్డులు గ్రామపటం/ నక్ష, ఫిల్డ్ మెజర్మెంట్ బుక్ (ఎఫ్.ఎం.బి.)/ టిపన్, ఆర్.ఎస్.ఆర్/ సత్వార్, ప్రతి ఏటా జరిగే మార్పులను, భూ లావాదేవీలను నమోదు చేయడానికి 11

A

గ్రామ రెవిన్యూ లెక్కలున్నాయి. ఇందులో ప్రధానమైనది అడంగల్/ పహాణీ, వీటితోపాటు ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ గ్రామాల వారీగా భూయజమానుల రిజిస్టర్ ఉంటుంది. దీనినే 1బి రిజిస్టర్ అంటారు. ఈ రికార్డులో వివరాల ఆధారంగానే రైతులకు పట్టాదారు పాసుపుస్తకం, భూ యాజమాన్య హక్కు పత్రం, (టైటిల్ డీడ్) జారీ చేస్తారు. ఇప్పుడు ఈ రెండు పుస్తకాలను కలిపి ఒకే పుస్తకంగా ఇస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో 1బి రిజిస్టర్‌తో పాటు అసైన్మెంట్ రిజిస్టర్, ఇనాం రిజిస్టర్ మొదలగు ఇతర రిజిస్టర్లు ఉంటాయి. ఇవన్నీ కూడా భూమి హక్కుల నిరూపణకు సాక్ష్యాలు. ఈ రికార్డుల్లో ఉన్న వివరాలు వాటిని చట్టబద్ధంగా మార్పులు చేసేంత వరకు లేదా ఇతరులు తప్పని నిరూపించేంత వరకే సరైనవి. అంటే ఏ ఒక్క రికార్డు కూడా భూమి హక్కుకి పూర్తి భద్రత ఇవ్వదు. ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్ లాంటి దేశాల్లో ఒకసారి పత్రం జారీచేస్తే, అదే హక్కుకి పూర్తి భద్రత. ఒకవేళ హక్కుపత్రం ఉన్నా ఏదైనా నష్టం జరిగితే బీమా కంపెనీ నష్ట పరిహారం చెల్లిస్తుంది. ఇలాంటి వ్యవస్థను రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2008, 2011లో కేంద్ర ప్రభుత్వం ముసాయిదా చట్టాలను రూపొందించింది. 2013లో కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక కమిటీ ఇందుకోసం ఒక ప్రణాళికను రూపొందించింది. కేంద్రం 2008లో జాతీయ భూ రికార్డుల ఆధునీకరణ పథకాన్ని రూపొందించింది. ఈ పథకమే నాలుగేళ్ల క్రితం డిజిటల్ ఇండియా భూరికార్డుల ఆధునీకరణ పథకంగా రూపాంతరం చెందింది. పదకొండు వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రాబోయే

ఆధునాతన సర్వే

ప్రతి భూ విభాగానికి కొలతలు, హద్దులు తెలిపే పటం, ఆ పటం ఆధారంగా వాస్తవంగా ఆ భూమిని సత్వరం గుర్తించగలిగే పరిస్థితి ఉండాలి. భూమి సర్వే రికార్డులు సరిగా లేకుండా హక్కుల రికార్డులు (1బి రిజిష్టరు), సాగు లెక్కల (అడంగల్/పహాణి) పైనే ఆధార పడితే సమస్యలు పరిష్కారం కావు. భూమి సమస్యలు పరిష్కారం కావాలంటే సర్వే తప్పనిసరి. ఒకప్పుడు భూముల సర్వేకు కొన్నేళ్లు పట్టేది. కానీ, ఇప్పుడు ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్ (ఈటీఎస్), జీపీఎస్, డీజీపీఎస్, డ్రోన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది. వీటి సహాయంతో చాలా తక్కువ సమయంలో సర్వే చేయవచ్చు. భూ యజమానులు, ప్రజలను భాగస్వాములను చేస్తూ, గ్రామీణ యువతీయువకుల సేవలను వినియోగించుకుంటూ సర్వే నిర్వహిస్తే మెరుగైన ఫలితాలొస్తాయి. 1923లో చేసుకున్న సర్వే హద్దుల చట్టం స్థానంలో కొత్త చట్టం రూపొందించుకోవాలి. సమగ్ర భూసర్వే పూర్తయ్యేలోపు కొన్ని తాత్కాలిక చర్యలు తీసుకోవాలి. భూ లావాదేవీ జరిగిన ప్రతిసారి ఆ భూభాగానికి సర్వే తప్పనిసరి చేయాలి. సర్వే సెటిల్మెంట్ శాఖలో ఉన్న సర్వేయర్లతో పాటు అనుమతి పొందిన సర్వేయర్లు కూడా భూములు కొలవడానికి ప్రభుత్వం అనుమతించింది. అందుకనుగుణంగా ఎక్కువమందికి అనుమతి పొందిన సర్వేయర్లుగా శిక్షణ ఇవ్వాలి. తద్వారా ఇప్పుడున్న సర్వేయర్ల కొరత తీరుతుంది. అంతేగాక గ్రామీణాభివృద్ధి శాఖలో దశాబ్దకాలంగా పనిచేస్తున్న కమ్యూనిటీ సర్వేయర్ల సేవలను సర్వే సెటిల్మెంట్ శాఖ వినియోగించుకోవాలి.



DCCB KAKINADA

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్., కాకినాడ

(భారతీయ రిజర్వ్ బ్యాంకు లైసెన్స్ పొందిన బ్యాంకు) Ph: 0884-2348454, 2342218

రండి త్వరపడండి డి.సి.సి.బ్యాంకు ఖాతాదారులుగా చేరండి

"ప్రియమైన ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి"

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్ చేయండి.
అధిక వడ్డీ పొందండి, రైతు సేవకు తోడ్పాటును అందించండి.

- జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 1917 సంవత్సరములో స్థాపించబడి రైతు సేవకై అంకిత భావంతో పనిచేయుచున్న బ్యాంక్.
- రిజర్వు బ్యాంక్ వారి లైసెన్స్ కలిగియున్న బ్యాంక్.
- 3 సంవత్సరములు పైబడిన డిపాజిట్లపై అన్ని బ్యాంకుల కంటే అత్యధికముగా 8.25% వడ్డీ.
- బ్యాంక్ జిల్లాలోని 492000 మంది రైతులు మరియు సభ్యులను కలిగియున్న బ్యాంక్.
- రూ.1200.00 కోట్లు డిపాజిట్లు కలిగియుండి, రూ.2200.00 కోట్లు రైతులకు అప్పులుగా పంపిణీ చేసి రూ.3400.00కోట్లు టర్నోవర్ కలిగియున్న బ్యాంక్.
- బ్యాంక్ 190016 మంది రైతు సభ్యులకు రూపే కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేసియున్నది.
- జనతా ఇన్సూరెన్స్ పథకము ద్వారా బ్యాంక్ యొక్క ప్రతిరైతు సభ్యునికి రూ.1.00 లక్ష వరకు ప్రమాద బీమా సౌకర్యం.
- ఆర్.టి.జి.ఎస్./నెఫ్ట్ సౌకర్యం మరియు లాకర్ల సౌకర్యం.
- జిల్లాలోని అన్ని పి.ఎ.సి.ఎస్.లలో 350 మైక్రో ఏ.టి.ఎమ్స్, 38 బ్రాంచీలలో ఏ.టి.ఎమ్స్ సౌకర్యం.
- బ్యాంక్ జిల్లాలోని ఏ బ్యాంక్‌లలోను లేని విధముగా రైతులు, ఖాతాదారుల సౌకర్యార్థం మొబైల్ ఏ.టి.ఎమ్. ఏర్పాటు చేయడమైనది.

సదా మీ సేవలో సహకార బ్యాంక్

మంచాల ధర్మారావు
ముఖ్యకార్యనిర్వహణాధికారి

వరుపుల జోగిరాజు (రాజా)
అధ్యక్షులు

అటవీ భూమి సాగు

అటవీ భూములపై హక్కులను గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగలు, ఇతర సంప్రదాయిక అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006ను రూపొందించింది. ఈ చట్టాన్ని అటవీ హక్కుల చట్టం అని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం అని అంటారు. ఈ చట్టం 2008 జనవరి 1 నుంచి అమలులోకి వచ్చింది. గత దశాబ్ద కాలంగా ఈ చట్టం అమలు చేస్తూ అర్హులైన వారికీ అటవీ భూములకు హక్కుపత్రాలు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతోంది. అటవీ హక్కుల చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి అటవీ భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు అందజేస్తారు. గిరిజనేతరులు అయితే మూడు తరాలుగా అంటే 13 డిసెంబర్ 2005 కంటే ముందు 75 ఏళ్ల ఆ భూమిని సాగు చేసుకుంటూ ఉండాలి. సాగులో ఉన్న మొత్తం అటవీ భూమికి పది ఎకరాల పరిమితికి లోబడి హక్కు పత్రాలు జారీ చేస్తారు.

అటవీ భూములకు హక్కు పత్రాలు పొందిన వారి వివరాలను అడంగల్/ పహాణిలో నమోదు చేయాలి. కానీ, ఎక్కువ శాతం గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల్లో హక్కుపత్రం కలిగిన వారి పేర్లు నమోదు కాలేదు. హక్కు పత్రాలు ఉన్నవారికి పంటరుణాలు అందించాలి. మొదట్లో కొన్ని జిల్లాల్లో బ్యాంకులు రుణాలు అందించాయి. ఇప్పుడు ఎవరికీ పంట రుణాలు అందటం లేదు. అటవీ హక్కుల చట్టం నియమాలను అనుసరించి వారికి ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా ఆ భూమిని సాగు చేసుకోవడానికి కావాల్సిన అన్ని సహాయ సహకారాలను అందించాలి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కొంత తర్జనభర్జనల తర్వాత రైతుబంధు పథకం ద్వారా అటవీ భూములకు హక్కు పత్రాలు పొందిన వారికి ఎకరానికి పంటకు నాలుగు వేల రూపాయల చొప్పున ఏటా రెండుసార్లు పెట్టుబడి సహాయం అందిస్తోంది.

ఐదేళ్లలో దేశంలోని అన్ని గ్రామాల్లో రికార్డులను ఆధునీకరించాలని కేంద్రం లక్ష్యంగా నిర్దేశించింది. టైటిల్ గ్యారెంటి వ్యవస్థను రూపొందించి భూమి హక్కులకు పూర్తి భద్రత కల్పించడమే ఈ పథకం లక్ష్యం.

భూ చట్టాలు

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 230కి పైగా భూ చట్టాలు అమలులో ఉన్నాయి. నియమాలు, ప్రభుత్వ ఉత్తర్వులు కలుపుకుంటే ఈ సంఖ్య మరెన్నో రెట్లు ఉంటుంది. ఏ చట్టంలో ఏం ఉంది. ఆ చట్టం అమలుచేసే అధికారులు ఎవరు, వారి అధికారాలు ఏమిటి, భూ యాజమానుల హక్కులేమిటి వంటివి చాలా కొద్దిమంది మాత్రమే సమాధానం చెప్పగల ప్రశ్నలు. కాలం చెల్లిన చట్టాలు అమలులో ఉండటం వల్ల అనవసర గందరగోళం ఏర్పడుతోంది. ఒక అంశంపై ఒకే చట్టం ఉండి, అది సులభమైన భాషలో ఉంటే రైతులకు అర్థం అవుతుంది. అమలు చేసే వారికి అవగాహన ఉంటుంది. కానీ, భూమికి సంబంధించి ఈ పరిస్థితి లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని భూ చట్టాలను కలిపి రెవిన్యూ కోడ్‌గా రూపొందించే ప్రయత్నం 1999లో జరిగింది. రెవిన్యూ కోడ్‌ను అసెంబ్లీ ఆమోదించింది కానీ రాష్ట్రపతి ఆమోదముద్ర పడలేదు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో కాలం చెల్లిన చట్టాల తొలగింపు, ఇతర చట్టాల్లో కాలానుగుణ మార్పులకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండు రాష్ట్రాలు కూడా రెవిన్యూ కోడ్‌ను రూపొందించుకుంటే రైతులకు, రాష్ట్రానికి, ప్రజలందరికి మేలు జరుగుతుంది.

భూ వివాదాలు

డివిజన్ లేదా జిల్లా స్థాయిలో భూ వివాదాల పరిష్కారాని ప్రత్యేక అధికారిని నియమించాలి. ఈ అధికారికి వేరే పనులు అప్ప గించవద్దు. రాష్ట్ర స్థాయిలో ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి నిర్ణీత గడువులో వివాద పరిష్కారాలు జరగాలి. ఇప్పుడున్న భూ చట్టాల్లోని వివాద పరిష్కార వ్యవస్థ, విధానాల స్థానంలో ఈ చట్టాన్ని అమలు చేయాలి. వివిధ వ్యవస్థల వద్ద ఉన్న భూ వి వాదాలన్నీ ఆన్లైన్‌లో ఒకచోట ప్రజలకు అందుబాటులోకి తేవాలి. వివాదాల పరిష్కారాల పురోగతిని ప్రభుత్వం తరచు సమీక్షించాలి. వివాదం ఉంటే ఎవరిని ఆశ్రయించాలో ప్రజల విస్తృత అవగాహన కల్పించాలి. సంబంధిత అధికారులక శిక్షణ ఇవ్వాలి. ఇలా చేస్తే వివాదాలు తగ్గి ప్రభుత్వా ఆదాయం పెరుగుతుంది. నేరాలు తగ్గి, శాంతిభద్రతల కాపాడటానికి దోహదం చేస్తుంది.

మెరుగవుతున్న భూపాలన

ఆంధ్రప్రదేశ్‌లో 'మీ ఇంటికి-మీ భూమి' అనే కార్య క్రమం ద్వారా భూ రికార్డులను సవరించడానికి రెండేళ్ల కృషి జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భూ రికార్డుల నకళ్లను ఇంటింటికి తిరిగి రైతులకు అందజే శారు. ఈ-సేవా కేంద్రాల ద్వారా రికార్డులను ప్రజ లకు అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో భూ రికార్డులను అందుబాటులో ఉంచి ప్రజలు ఎక్కడి నుంచైనా తమ రికార్డులు చూసుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రజలు తమ భూమి రికార్డులలోని తప్పులను ఆన్లైన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా రెవిన్యూ అధికారులకు తెలియచేసే అవకాశాన్ని కల్పించారు. రెండు విడతలుగా గ్రామసభలు నిర్వహించి భూరికార్డుల్లోని తప్పులను సవరించారు. ఈ విధంగా భూరికార్డుల్లో దాదాపు కోటికిపైగా సవరణలు జరిగాయని అంచనా. సవరించిన భూరికార్డుల ప్రతులను ఇంటింటికి అందజేశారు. 'మీ భూమి' అనే వెబ్‌సైట్‌లో రికార్డులు ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

తప్పుల తడకలుగా ఉన్న భూ రికార్డులను ప్రక్షాళన చేసి భూమి ఉన్న ప్రతి రైతుకు కొత్త పాస్ పుస్తకం అందజేయాలనే సంకల్పంతో గడచిన ఆరు నెలలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికీ ప్రత్యేక బృందాలు వెళ్లి భూ రికార్డులను సరిచేసే కార్యక్రమం చేస్తున్నారు. ఇప్పటికీ 93 శాతం భూమికి సంబంధించిన రికార్డులన్నింటిని సవరించారు. రాష్ట్రంలో అమలులో ఉన్న భూ చట్టాలన్నింటిని సమీక్షించి ఇప్పటి అవసరాలకు అనుగుణంగా చేయాల్సిన మార్పులు చేర్పులను సూచించే బాధ్యతను నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం అప్పగించింది. నల్సార్ ఒక విస్తృతమైన అధ్యయనం చేసి తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. తెలంగాణ భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్తకాల చట్టానికి సవరణ చేసి కంప్యూటర్‌లో పొందుపరిచిన భూరికార్డులకు చట్టబద్ధత కల్పించింది. ఇప్పుడు జారీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకం, యాజమాన్య హక్కు పత్రం స్థానంలో ఒకే పుస్తకం ఇచ్చేలా మార్పు చేసింది. భూరికార్డుల మ్యుటేషన్‌ను సులభతరం చేశారు.

ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. అయితే ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. భూమి ఉన్న ప్రతివ్యక్తి ఆ భూమిపై తనకున్న హక్కు భద్రంగా ఉందనుకున్నప్పుడు భూపరిపాలన సంతృప్తికరంగా ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వాలు నాలుగు ప్రధాన అంశాలపై దృష్టిపెట్టాలి. ఒకటి, ఇప్పుడున్న భూమి చట్టాలన్నీ సరళీకరించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తగిన మార్పులుచేసి ఒకే చట్టంగా రూపొందించాలి. రెండు, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు భూపరిపాలన అధికారులను నియమించి వారికి తగినంత శిక్షణ ఇచ్చి వారి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలి. మూడు, భూముల సమగ్రసర్వే చేపట్టాలి. ప్రతి 30 ఏళ్లకు ఒకసారి జరగాల్సిన భూముల సర్వే 70 నుంచి 100 ఏళ్లయినా జరగలేదు. నాలుగు, భూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి. రికార్డులను ఎప్పటికప్పుడు తాజాపరుస్తూ ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలి. భూపరిపాలన ఏ విధంగా ఉంది అని అంచనా వేయటానికి అంతర్జాతీయ సంస్థలు రూపొందించిన సూచనలున్నాయి. ఈ సూచికల ఆధారంగా రాష్ట్రాలు, దేశం ఏ స్థానంలో ఉన్నాయో తెలుసుకోవడమే కాకుండా రైతుల సంతృప్తి కొలమానంగా భూపరిపాలనలో మార్పులు చేర్పులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతు సంతృప్తిగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది..

ఎం.సునీల్ కుమార్

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం,

హైదరాబాద్

వరి విత్తనములు అమ్మబడును

MTU-1156F, 1262F, 1121F, 1010s, 1001s, బొండాలు 3626F, B.P.T 5204 F.

99376 62755, 95023 25379

శ్రీ షిరిడి సాయిబాబా జ్యోతిష్యం

పండిత్ బి.రమేష్ శాస్త్రి

మీరు మీ పుట్టినతేది, పుట్టిన సమయం చెబితే మీ జాతకం రాశి, జాతకం ఆధారంగా సంపూర్ణ భవిష్యత్తు ఫోన్ ద్వారా చెప్పగలరు. మీ సమస్యలైన విద్య, ఉద్యోగం, వ్యాపారం, వివాహం కోర్టు కేసులు, భూమి వివాదం మొదలగు సమస్యలకు పరిష్కారం చూపిస్తారు.

సకల ఇష్టార్థ సిద్ధికోసం ఈ రోజే ఫోన్ చేయండి. ఫోన్: 09036164617

రైతులకు శుభవార్త.. పామాయిల్ & కొబ్బరి మట్టలను ముక్కలు చేసే

చాఫ్ కట్టర్ (CHAFF CUTTER) ట్రాక్టర్‌తో నడుపబడేది



సబ్సిడీ సౌకర్యం కలదు.

ప్రత్యేకతలు: అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో తయారు చేయబడిన ఈ యంత్రము ట్రాక్టర్ సహాయంతో పామాయిల్ మరియు కొబ్బరి మట్లను అతి తక్కువ సమయంలో మరియు అతితక్కువ ఖర్చుతో చిన్న చిన్న ముక్కలుగా చేయవచ్చును. 35 హెచ్.పి. ట్రాక్టరు నుండి 60హెచ్.పి. ట్రాక్టరు వరకు ఉపయోగించవచ్చును.

సామర్థ్యం: ట్రాక్టరుకు గంటకు 2 లీటర్ల ఆయిల్‌తో సుమారు 200-300 మట్టలను ముక్కలు చేయబడును.

SEW

ప్రొ॥ K.B.V. సుబ్రహ్మణ్యం B.E., Mech

Cell: 93468 45222, 82476 28417

సుబ్రహ్మణ్యేశ్వర ఇంజనీరింగ్ వర్క్స్

ఏలూరు రోడ్, రామచంద్రపురం

జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా

శ్రీ లక్ష్మీ గణపతి ఆగ్రో ఏజన్సీస్

రైతు సేవలో 8 వసంతాలు పూర్తి చేసుకొని 9వ వసంతంలోకి అడుగెడుతున్న సందర్భంగా మా వ్యాపారాభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదములు.

మా వద్ద చైనా, తైవాన్, పవర్ స్ప్రేయర్స్, గడ్డి కట్టర్స్, సేల్స్, సర్వీస్ & స్పేర్ పార్ట్స్ హోల్‌సేల్ & రీటైల్‌గా లభించును.

B.N.R. బిల్డింగ్, ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, SBI ATM మిద్దెపైన, నెల్లూరు. email: srilgagro@gmail.com

Cell: 98491 87754, 77997 77890

विजया बैंक

VIJAYA BANK

(A Government of India Undertaking)



రైతు ఋణ అవసరాల నేస్తం - మీ విజయా బ్యాంక్

వరి పరిశోధనల్లో దశ దిశ

ప్రపంచంలో సగానికి పైగా జనాభాకి వరి పంటే జీవనాధారం. ప్రపంచంలో వరిని సుమారు వంద దేశాల్లో 158 మి. హె. విస్తీర్ణంలో సాగు చేస్తూ 470 మి. ట. బియ్యం ఉత్పత్తి చేస్తున్నారు. భారత్‌లో 42 మి. హె. విస్తీర్ణంలో సాగుచేస్తూ 104 మి. ట. బియ్యం దిగుబడిని సాధిస్తున్నాం. ప్రధానంగా పశ్చిమబంగ, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, ఒడిశా, బిహార్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి 75 శాతం దిగుబడి లభిస్తోంది. దేశంలో పండించే వరిపంట ఇక్కడి జనాభా అవసరాలను తీర్చడంతో పాటు ఎగుమతుల ద్వారా సాలీనా రూ. 50 వేల కోట్లు ఆర్జిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో 2016-17లో 21.06 ల. హె. లలో వరిసాగు ద్వారా 79.92 ల. ట. బియ్యం ఉత్పత్తి జరిగింది. అంటే హెక్టారుకు 3.794 టన్నుల బియ్యం ఉత్పాదకత లభించింది. వరి ఉత్పాదకతలో ఆం. ప్ర. దేశంలో 3వ స్థానంలో (పంజాబ్, తమిళనాడు తర్వాత) ఉంది.

వరి విభిన్న వాతావరణ పరిస్థితుల్లో, వైవిధ్యభరితమైన ప్రాంతాల్లో పండే పంట. అంటే నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో, నీరు నిలవని మెరక పొలాల్లో, కొండ ప్రాంతాల్లో కూడా పెరుగుతుంది. వరి ప్రధానంగా నీటివసతి గల భూముల్లో ఎక్కువగా సాగుచేస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లోని పలు వ్యవసాయ వరి పరిశోధనా కేంద్రాల్లో వరిపై పరిశోధనలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఆచార్య రంగా వర్శిటీ నుంచి 99 వరి వంగడాలు విడుదలయ్యాయి. వీటిలో 54 రకాలు మారుటేరు నుంచి, 10 రకాలు రాగోలు, 7 రకాలు బాపట్ల, 2 రకాలు నంద్యాల నుంచి, ఒక రకం పూళ్ళ నుంచి విడుదలయ్యాయి. వీటిలో స్వర్ణ, కాటన్‌దొర సన్నాలు, విజేత, సాంబమసూరిలు అధిక విస్తీర్ణంలో సాగవుతూ 'మెగా రకాల' ఖ్యాతిని ఆర్జించాయి. ఈ విశ్వవిద్యాలయం నుంచి రూపొందించిన రకాలు 14 మి. హె. విస్తీర్ణంలో సాగు చేయడం గమనార్హం.

ఉత్పత్తిలో ప్రధాన సమస్యలు

★ వరిలో గోధుమరంగు దోమ, కాండం తొలుచు పురుగు, ఎండాకు తెగుల పాముపొడ తెగులు, అగ్గి తెగుళ్లు ప్రధాన సమస్యలు.

★ తరచుగా వచ్చే తుపాన్లు, వాయుగుండాలు ముఖ్యంగా సార్వాలో కో దశలో రావడం వల్ల అధిక నష్టం.

★ కోస్తా ప్రాంతాల్లో పెరుగుతున్న చౌడు సమస్య, లోతట్టు ప్రాంతా ముంపు.

★ భూమి ఆరోగ్యం, ఉత్పాదకత క్షీణించడం.

★ విచ్చలవిడిగా వాడుతున్న ఎరువులు, పురుగులు/తెగుళ్ల మందులు.

★ మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేకపోవడం.

★ అదునులో విత్తుకోవడానికి నీరు అందకపోవడం.

★ చిన్న కమతాలకనుగుణంగా చిన్న చిన్న యంత్రాలు అందుబాటులోకి రా పోవడం.

★ ధాన్యం ఎండబెట్టేందుకు, నిల్వ చేసేందుకు సరైన సదుపాయాలు లేకపోవడం

★ ముఖ్యమైన, కీలకమైన సాగు దశల్లో కూలీల కొరత, కూలీల అధిక రే వల్ల సమయానికి చేయాల్సిన పనులు చేయలేకపోవడం.

పెరుగుతున్న జనాభా అవసరాలకు, రైతులకు వరిసాగు లాభదాయకం ఉండేందుకు వరిలో దిగుబడి స్థాయిని గణనీయంగా పెంచాల్సిన అవసర ఉంది. ఇందులో భాగంగానే 1925లో మారుటేరులో వరి పరిశోధనా స్థాన ఏర్పాటయింది. ఆనాటి నుంచి రైతుల అవసరాలకు అనుగుణంగా వివిధ ర లను విడుదల చేసింది. 80వ దశకంలో వరి దోమపోటుకు గురై వరి సా ప్రశ్నార్థకమైన తరుణంలో దోమను తట్టుకునే రకాన్ని దేశంలోనే మొట్టమొ టిగా రూపొందించిన ఘనత మారుటేరు పొందింది. ఖరీఫ్(సార్వా), ర (దాళ్వా) పంట కాలాలతోపాటు ఆలస్యంగా నాట్లు వేసేందుకు, గింజ నా తలో, ఎగుమతికి అనువైన రకాలు రూపొందిస్తున్నారు. జీవ సాంకేతిక శా పరిజ్ఞానాన్ని కూడా జోడించి చీడపీడలు, ముంపు, చౌడును తట్టుకునే వ రకాలపై పరిశోధనలు చేస్తున్నారు.

ూరుటేరు పరిశోధనలు

హరిత విప్లవం తర్వాత 31 అధిక దిగుబడి
చ్చే వంగడాలను విడుదల చేశారు. 1964లో
వేశపెట్టిన అధిక దిగుబడినిచ్చు వంగడాల
ూపకల్పన విధానం అప్పటివరకున్న పద్ధతు
ను సమూలంగా మార్చివేసి కొత్త పద్ధతుల
పు మళ్ళారు. తద్వారా 1976-80 మధ్య అధిక
గుబడినిచ్చు పొట్టి రకాలైన **గౌతమి, వశిష్ట,
భాత్, లక్ష్మి** వంటి రకాలను రూపొందించారు.



★ అధిక దిగుబడితో పాటు మంచి గింజనాణ్యత కలిగి, తక్కువ పెట్టుబడితో, అన్నిరకాల భూముల్లో, లాభసాటిగా పండించి, చేనుమీద పడిపోని, వివిధ పరిస్థితులకు అనుకూలమైన రకాలను రూపొందించడంలో భాగంగా స్వర్ణ (ఎం.టి.యు-7029) రకం 1982లో విడుదలైంది. ఈ రకం తక్కువ నత్రజనితో అధిక దిగుబడులనిస్తూ రైతుల ఆదరణ చూరగొంది. 1986లో వచ్చిన గోదావరి నది వరదల్లో రోజుల తరబడి మునిగిపోయినప్పటికీ వరదనీరు తగ్గేవరకు కూడా నిలదొక్కుకొని స్వర్ణ వరిరకం రైతులకు మంచి ఫలితాన్నిచ్చింది. ఈ రకం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమబంగ, ఉత్తరాంచల్, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్రలో కూడా అధిక విస్తీర్ణంలో సాగులో ఉంది. బంగ్లాదేశ్, శ్రీలంక, చైనా, మయన్మార్, ఫిలిప్పైన్స్ వంటి ఆసియా దేశాల్లో కూడా సుమారు 6 మి.హె.లో సాగులోకి రావడం ఈ పరిశోధనా స్థానపు ఖ్యాతిని పెంచింది.

★ 1976లో విడుదలైన ప్రభాత్ వంగడం ఇప్పటికీ రైతుల ఆదరణ చూరగొంటుంది. ఈ రకం ఉప్పుడు బియ్యం తయారీకి అనుకూలంగా ఉండటంతో ఎక్కువగా కేరళ, ఇతర రాష్ట్రాలకు ఎగుమతవుతోంది. 1980వ దశకంలో వరిపంట దోమపోటుకు గురై విపరీతంగా నష్టపోతున్న తరుణంలో దోమపోటును తట్టుకునే **వజ్రం, ప్రతిభ, చైతన్య, కృష్ణవేణి, నంది** రకాలను దేశంలోనే ప్రప్రథమంగా రూపొందించారు. ఈ రకాలను ఎన్నో ఏళ్లుగా కృష్ణా, గోదావరి ప్రాంతాల రైతులు సాగుచేశారు.

A

★ దాళ్వాలో దోమపోటును, అగ్గితెగులును తట్టుకొని అధికోత్పత్తినిచ్చే **విజేత, కాటన్‌దొర సన్నాలు** వంటి రకాలను రూపొందించారు. ఈ రకాలు సాగులో ఉన్న దాళ్వా రకాలైన ధాన్యలక్ష్మి, ఐ.ఆర్-64 వంటి రకాలను అత్యల్ప కాలంలో భర్తీచేసి రైతాంగానికి రబీసాగు లాభదాయకమని నిరూపించాయి. ఈ రకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా అధిక విస్తీర్ణంలో సాగవుతూ మెగా రకాలుగా పేరొందాయి.

★ 2006లో దోమపోటును, ఎండాకు తెగులును, చౌడును తట్టుకొని అధిక దిగుబడినిచ్చు **ఇంద్ర** దీర్ఘకాలిక రకాన్ని విడుదల చేశారు. ఇది స్వర్ణ రకం లాగే ముదురునారు నాటడానికి, సార్వాలో ఆలస్యంగా నాటడానికి అనువైనది. కృష్ణా, గోదావరి జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో సాగవుతోంది. తర్వాత మధ్యస్థ కాలపరిమితి కలిగి, దోమను తట్టుకొని, చేనుపై పడిపోని అధిక దిగుబడినిచ్చు వంగడం **పుష్యమి**. ఈ రకం 2008లో జాతీయ వంగడాల విడుదల విభాగం ద్వారా విడుదలైన మొట్టమొదటి వరి వంగడం. 2009లో విడుదలైన **అమర** రకం అధిక దిగుబడినిస్తుంది. పైరు పడిపోదు. ఈ రకం దోమను, ఎండాకు తెగులును, ముంపును తట్టుకొనే సామర్థ్యం కలిగి లోతట్టు ప్రాంతాలకు అనువైనది.

కొత్త రకాలు

విజేత రకం పచ్చి బియ్యానికి అనుకూలంగా లేకపోవడంతో ఆ రకానికి ప్రత్యామ్నాయంగా **శ్రీధృతి** రకాన్ని 2015లో విడుదల చేశారు. ఈ రకం అగ్గితెగులును, దోమపోటును సమర్థంగా తట్టుకుంటుంది. చేనుపై పడిపోదు. మంచి గింజనాణ్యత కలిగి ఉండటంతో స్వల్పకాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందింది. ఎం.టి.యు-1010లోని ప్రధాన సమస్య అయిన గింజరాలిక, చేను పడిపోవడాన్ని అధిగమిస్తూ 2015లో **చంద్ర, తరంగిణి** రకాలు విడుదలయ్యాయి. ఈ రకాలు అగ్గితెగులు, దోమపోటును సమర్థంగా తట్టుకుంటూ... చేను పడిపోకుండా గింజరాలిక తక్కువుండటం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడినిస్తూ రైతుల మన్ననలను పొందుతున్నాయి.

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముంపును తట్టుకుంటూ చేను పడిపోకుండా ఉండే రకాల రూపకల్పనలో 2016లో **భీమ** విడుదలైంది. ఈ రకం తాత్కాలిక, మధ్యస్థ, మొలకదశను తట్టుకుంటూ చేను పడిపోకుండా, దోమను తట్టుకుంటూ, ముంపు ప్రాంతాల్లో అధిక దిగుబడినిస్తుంది.

నెల్లూరు పరిశోధనా స్థానం నుంచి ఇప్పటివరకు 25 వరి వంగడాలు విడుదలయ్యాయి. వీటిలో కొత్త మొలగొలుకులు, శ్రీరంగ, పార్థివ, స్వర్ణముఖి, నెల్లూరు మసూరి, నెల్లూరుసోన, సోమశిల, స్వామి (NLR 40024) రకాలు అధికంగా ప్రాచుర్యం పొందాయి.

రాగోలు నుంచి 10 రకాలు విడుదలయ్యాయి. వీటిలో ప్రధానంగా పుష్కల, శ్రీకాకుళం సన్నాలు, వసుంధర, శ్రీహర్ష రకాలు ప్రాచుర్యం పొందాయి.

బాపట్ల నుంచి 7 రకాలు విడుదల కాగా, వీటిలో సాంబమసూరి, సోనామసూరి, బావపురి సన్నాలు బాగా ప్రచుర్యం పొందాయి.



శ్రీ అన్నపూర్ణ లింక్ మెష్ &
పౌల్ట్రీ ఆగ్రో వర్క్స్
క్వాలిటీలో రాజీలేదు
సాలిపేట, తారక రామనగర్, పిఠాపురం, తూ॥గో॥జిల్లా.
ఫోన్: 08869-251717, 98485 51717, 93464 51717



మావద్ద నాణ్యమైన జీఐ వైర్, బార్ బెడ్ వైర్, వైల్డ్‌మెష్, లింక్ మెష్, కోళ్ళ ఫారంకు సంబంధించిన ఫీడర్స్, డ్రింకర్స్, నిప్పల్స్ మొదలగునవి హోల్‌సేల్ రేట్లకే అమ్మబడును.

నంద్యాల నుంచి రెండు సన్నరకాలు విడుదల కాగా నంద్యాల సోన, నంద్యా సన్నాలు రకాలు ప్రాచుర్యం పొందాయి.

వరంగల్ నుంచి 17 వరి రకాలు విడుదలయ్యాయి. వీటిలో డబ్ల్యూ.జి ఎల్-14, 32100, 44, 3962, ఎర్రమల్లెలు రకాలు ప్రాచుర్యంలో ఉన్నాయి.

రాజేంద్రనగర్ నుంచి 17 వరి రకాలు విడుదల కాగా వీటిలో ఆర్.ఎన్ ఆర్-2458, 15048 (తెలంగాణ సోన), 18933, 2468, తెల్లహంస వరి రకా ప్రాచుర్యం పొందాయి.

జగిత్యాల నుంచి 10 వరి రకాలు విడుదలయ్యాయి. వీటిలో జె.జి.ఎల్-38 1798, 3844, 3855, 17004, 18047, 11470 రకాలు ప్రాచుర్యం పొందాయి.

కూనారం నుంచి కె.ఎన్.ఎం-118, **రుద్రూరు** నుంచి రెండు వరి రకా విడుదలయ్యాయి.

జరగాల్సిన పరిశోధనలు

★ మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకొని తక్కువ పోషకాలు, నీరు సూర్యరశ్మిలతో అధిక దిగుబడినిచ్చే వంగడాలు రూపొందించాలి.

★ వివిధ ప్రత్యేక పద్ధతుల్లో సాగుకు అనువైన రకాల తయారీ.

★ ఇప్పటివరకు వాడని జన్యువనరులైన, సాగులోలేని వైల్డ్‌రైస్‌లోని వివి అధిక దిగుబడినిచ్చి, ముంపు, చౌడు, పాముపొడ, ఎండాకు తెగుళ్లన తట్టుకొనే జన్యువులను గుర్తించి మన రకాల్లోకి చొప్పించాలి.

★ అధిక దిగుబడినిచ్చే, చీడపీడలను తట్టుకొనే జన్యువులను మెగా రకాల్లో చొప్పించడం.

★ బయోఫోర్టిఫికేషన్ ద్వారా జింకు, ఇనుము వంటి అధిక సూక్ష్మపోషకాల గల రకాలను తయారుచేయాలి.

★ తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ విలువ కలిగిన, మధుమేహ రోగుల అనువైన రకాలు రూపొందించాలి.

★ ఎగుమతులకు అనువైన వంగడాలను అభివృద్ధి చేయాలి.

★ అధిక/ అల్ప ఉష్ణోగ్రతలు, వర్షపాతం(ముంపు, బెట్ట), చౌడువల్ల కలి దుష్ప్రభావాలను తట్టుకొనే రకాలు రూపొందించడం.

★ మంచి గింజనాణ్యత కలిగి, అధిక దిగుబడినిచ్చే సంకరరకాల తయారీ.

★ వివిధ చీడపీడలను, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనే జన్యువులను క గిన, తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్, ఎక్కువ జింకు, ఇనుము కలిగిన అధి పోషకాలు, నీటి వినియోగ సామర్థ్యం గల జన్యుసంపదకు వివిధ జాతీయ అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాల నుంచి తెప్పించి నూతన రకాలు రూపొ దించడంలో వినియోగించి, మన రకాలను వారికి పంపించడం.

★ జీవశాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతుల ద్వారా నూతన జన్యువులు గుర్తించడం.

వరి వంగడాల రూపకల్పనతో పాటు పంటయాజమాన్య పద్ధతులు, నేరుగా వెదజల్లే విధానం, పంటమార్పిడి, సమీకృత వ్యవసాయ విధానం, భూసా పరిరక్షణ, వరిపై వచ్చే చీడపీడలను తక్కువ ఖర్చుతో నియంత్రణ, సాగుక అనువైన పరికరాల వినియోగంలో రైతులకు ఉపయుక్తమైన పలు పరిశోధన కార్యక్రమాలు జరుగుతున్నాయి...

డా. పి.వి.సత్యనారాయణ, ఎన్.చాముండేశ్వరి
వ్యవసాయ పరిశోధనా స్థానం,
మారుటేరు, ప.గో.జిల్లా,

A

నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు
నాలుగు దశాబ్దాలు మాపై మీ నమ్మకం, అభిమానం,
ఆప్యాయత ఇలా చెప్పుకుంటే ఎన్నో మధురమైన మాటలు
మీ ఇంట ఏవేడుక జరిగినా మా వస్త్ర స్వర్ణాభరణాలే
మరింత ఆనందాన్ని పంచుతాయి.
ప్రతి రైతు కుటుంబం ఈ తెలుగు నేలపై పాడిపంటలతో,
సిరి సంపదలతో నిత్యం ఆయురారోగ్యాలతో
ఉండాలని ఆకాంక్షిస్తూ...
....మీ మావూరి వెంకటరమణ
వేలకొద్దీ వెరైటీలు, వందలకొద్దీ స్టైల్స్ మరింత
అందుబాటు ధరలలో
బంగారు మరియు వెండి ఆభరణాలు, చీరలు, చుడీదార్స్,
మెన్స్ & కిడ్స్ రెడీమేడ్స్, ఫుట్‌వేర్ మరియు కాస్మెటిక్స్
• విశాఖపట్నం • గాజువాక • గోపాలపట్నం • గుంటూరు
• రాజమహేంద్రవరం • విజయనగరం • శ్రీకాకుళం • తిరుపతి • కాకినాడ
CMR
SHOPPING MALL
The joy of life
WWW.CMRVIZAG.COM
FOLLOW US ON /CMRGROUP /CMRSHOPPINGMALL

వంట నూనెల కొరత తీర్చే ఆయిల్‌పామ్

భారతీయుల ఆహారంలో వంటనూనె ప్రధానమైనది. ఇది మనకు కావాల్సిన అత్యవసర కొవ్వు ఆమ్లాలను అందించడంతో పాటు ఆహారానికి రుచిని కూడా చేర్చుతుంది. దేశంలో పెరుగుతున్న జనాభా, అధిక కొనుగోలు శక్తి, ఆహార ప్రాధాన్యతల్లో మార్పువల్ల వంటనూనెకు గిరాకీ పెరుగుతోంది. 2030 నాటికి 34 మిలియన్ టన్నుల వంటనూనె అవసరమని అంచనా. ప్రస్తుతం మనకు కావాల్సిన దానిలో సింహభాగం (దాదాపు 60-70శాతం) దిగుమతి చేసుకుంటున్నాం. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉంది. 2030 నాటికి దేశంలో వంటనూనె సమస్యను పరిష్కరించడానికి అవసరమైన పరిశోధనలు, విధాన మద్దతు, ఇతర సంబంధిత అంశాల గురించి తెలుసుకుందాం.

పెరిగిన వంటనూనెల వాడకం

ప్రపంచంలో వంటనూనెల అతిపెద్ద వినియోగదారు భారత్. కానీ దేశీయ ఉత్పత్తి, గిరాకీ కంటే చాలా తక్కువగా ఉన్నందున దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతున్నాం. దిగుమతుల్లో సింహభాగం పామాయిల్ (సుమారు 60 శాతం వరకు) కలిగి ఉంది. దీనికి కారణాలు అధిక దిగుబడి, తక్కువ ధర. ఇవేకాకుండా పామాయిల్ పంటతో అనేక ఇతర ప్రయోజనాలున్నాయి.

1. ఇతర నూనెగింజ పంటల కన్నా ఆయిల్‌పామ్ 4 రెట్లు ఎక్కువ నూనె ఉత్పత్తినివ్వడమేగాక నిరంతర పంటగా 30 ఏళ్ల వరకు దిగుబడినిస్తుంది.

2. తెగుళ్ళు, వ్యాధులు తక్కువ. 3. ఆహారం, ఆహారేతర ప్రాంతాల్లో ఇది చాలా ఉపయోగాలు కలిగి ఉంది. ప్రస్తుతం దేశంలో ఆయిల్‌పామ్ 0.316 మి.హె.లలో సాగవుతున్నట్లు అంచనా. ఈ పంటసాగుకు అనుకూలమైన మొత్తం ప్రాంతంలో కేవలం 16.3 శాతం విస్తీర్ణంలోనే సాగుచేస్తున్నారు. దేశంలో మొత్తం వంటనూనెల గిరాకీ సుమారు 25 మిలియన్ టన్నులు కాగా ఇందులో దేశీయ ఉత్పత్తి కేవలం 9 మి.ట. మాత్రమే. మిగిలిన 15-16 మి. ట. దిగుమతుల ద్వారా పొందుతున్నాం. దీని విలువ ఏటా రూ.70-75 వేల కోట్లు. ఇది దేశపు మొత్తం దిగుమతిలో 2.5 శాతం వరకుంటుంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం 'జాతీయ నూనెగింజలు, ఆయిల్‌పామ్ మిషన్' (ఎన్.ఎం.ఒ.పి) కింద అన్ని రాష్ట్రాల్లో పామాయిల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. అయితే, పెరుగుతున్న జనాభా, వినియోగదారుల కొనుగోలు శక్తితో, వంటనూనెల గిరాకీ భవిష్యత్తులో మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. 2017-18లో దేశ తలసరి వంటనూనెల వినియోగాన్ని 18 కిలోలుగా అంచనా వేస్తున్నారు. ప్రపంచ సగటు తలసరి వినియోగం (25 కిలోలు) కంటే తక్కువగా ఉంది. భవిష్యత్తులో ఇది పెరిగే అవకాశం ఉంది. తద్వారా గిరాకీ, సరఫరా మధ్య 2030 నాటికి తీవ్ర అంతరం ఏర్పడబోతోంది.

వాణిజ్యపరంగా సాగు

దేశంలో ఆయిల్‌పామ్‌ను వాణిజ్యపంటగా 1970లో పరిచయం చేశారు. తర్వాత దీన్ని కేరళ, లిటిల్ అండమాన్‌లలో ఒక వ్యవస్థీకృత వాణిజ్యపంటగా 1972 నుంచి 1984 మధ్యలో ప్రారంభించారు. ఈ పంటకు 11 రాష్ట్రాల్లో 7 మిలియన్ హెక్టార్లను అనుకూలమైన ప్రాంతంగా గుర్తించి, సాగునీటి కింద ఉత్పత్తి చేయడం మొదలుపెట్టారు.



ారత వ్యవసాయ మంత్రిత్వశాఖ, నూనెగింజలు, పప్పుధాన్యాలు, సాంకేతిక
ిజ్ఞాన మిషన్ ద్వారా భారీ ఆయిల్‌పామ్ అభివృద్ధి ప్రాజెక్ట్‌ను అమలు
ేశారు. తర్వాత 2011లో డా. రెతినమ్ నేతృత్వంలోని కమిటీ 18 రాష్ట్రాల్లో
నుకూల ప్రాంతాలైన 1.93 మిలియన్ హెక్టార్లను గుర్తించింది. 2018 మార్చి
రకు అందిన గణాంకాల్లో ఇది కేవలం 0.33 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో
ాత్రమే సాగులో ఉంది. అందులో కేరళ, గోవా, మిజోరాం రాష్ట్రాలు, వాటి
ాటి అనుకూల ప్రదేశాల్లో వరుసగా సుమారు 89, 48, 45 శాతం విస్తీర్ణంలో
 పంటను సాగుచేస్తున్నారు.

ామాయిల్‌తో కలిగే ప్రయోజనాలు

సాధారణ శాచురేటెడ్ కొవ్వులు అధిక స్థాయిలో ఉన్నందున పామాయిల్
ానె ఆరోగ్యానికి మంచిది కాదని ప్రజలు భావిస్తారు. పామాయిల్ నుంచి
ండు రకాల నూనెలు ఉత్పత్తి చేస్తారు. 1. ముడి (క్రూడ్) పామాయిల్.
న్ని పండు మధ్యచర్మం (మిసోకార్ప్) నుంచి తీస్తారు. 2. పామ్ కెర్నెల్
ుయిల్ దీన్ని మధ్యస్థ కెర్నల్ నుంచి
ీస్తారు. ముడి పామాయిల్‌ను
రుపు పామాయిల్ అని కూడా
లుస్తారు. దీనిలో విటమిన్ ఇ
క్కువగా (600-1000 పి.పి.ఎం.)
ంటుంది. దీంతోపాటు కో ఎంజైమ్
Q10 (యుబిక్వినోన్) స్టిరాల్స్ కూడా
ధిక మొత్తంలోనే ఉంటాయి.
ామాయిల్‌లో ప్రధాన కొవ్వు
ామ్లాలు మెరిస్టిక్, పామెటిక్, స్టీరిక్,
లిక్, లినోలిక్‌లుంటాయి. దీనిలో
ప్రత్యేక కొవ్వుఆమ్లం, ట్రై అసైల్ గ్లిసె
ాల్ ప్రొఫైల్ ఉండటం వల్ల దీనిని
నేక ఆహార పదార్థాల తయారీలో
ుపయోగిస్తారు. దీనిలో మాత్రమే
ంతృప్త, అసంతృప్త కొవ్వు ఆమ్లాలు
ాదాపు 50:50 నిష్పత్తిలో
ంటాయి.

అధిక సంతృప్తకొవ్వుల కారణంగా,
ధిక ఆక్సీకరణ స్థిరత్వం కలిగి వేపు
ుకు అనువుగా ఉంటుంది. పామా
ుల్‌లోని బీటా కెరోటిన్ కడుపులో,
ోటిలో, ఊపిరితిత్తుల్లో వచ్చే కొన్ని
కాల క్యాన్సర్ల నుంచి రక్షించడానికి,
ిటమిన్ ఎ లోపాన్ని సరిచేయడానికి
ోడ్పడుతుంది.

ఉత్పాదకతలో వృద్ధికి వ్యూహాలు: గత ఏడేళ్లలో జాతీయస్థాయిలో
హెక్టారుకు 4.31 నుంచి 6.12
టన్నుల తాజాపండ్ల గెలల దిగుబడి
ఉన్నట్లు భారత ప్రభుత్వ అర్థగణాం
కశాఖ లెక్కలు చెబుతున్నాయి.
ఇతర దేశాలతో పోలిస్తే ఇది చాలా
తక్కువ. వివిధ రాష్ట్రాల్లో సగటు
దిగుబడిని చూస్తే ఆంధ్రప్రదేశ్,
కేరళ, తెలంగాణ, గోవాలో నిలక
డగా, మెరుగైన ఫలితాలున్నా ఇతర
రాష్ట్రాలు మంచి ఫలితాలు సాధించలేకపోయాయి.

తక్కువ దిగుబడికి కారణాలు

ఎ) వనరుల యాజమాన్యం: నీరు, పోషకాల యాజమాన్యం పామాయిల్ ఉత్ప
త్తిలో ప్రధానం. పుష్ప గుచ్ఛం ఆరంభదశలో నీటి ఒత్తిడి, లింగ నిష్పత్తిని,
తద్వారా తాజా గెలల దిగుబడిని నిర్ణయిస్తుంది. దీనికి ఏడాది పొడవునా
నీటి పారుదల అవసరం గనుక దేశంలో నీటివసతి కిందే అధికంగా
సాగులో ఉంది. అధిక వర్షపాతం ఉన్న రాష్టాలు మంచి భూగర్భజల శక్తిని
కలిగి ఉండటం వల్ల నీటిపారుదల అవసరాలను తీర్చగలుగుతాయి కానీ
మిగతా రాష్ట్రాల్లో ఇది సాధ్యం కాదు. మహారాష్ట్రలో, పశ్చిమ తీర ప్రాంతం
దాదాపు 5 నెలలు పొడిగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో
వేసవి నెలల్లో పొడి వాతావరణం వల్ల పరాగసంపర్కం జరిపే వీవిల్ మర
ణానికి దారితీస్తుంది. మిజోరాంలో నవంబర్ నుంచి మార్చి వరకు పొడి
వాతావరణం ఉంటుంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో తక్కువ భూగర్భజల

ఎకరాకు లక్షల్లో ఆదాయం
అన్ని నేలలకు అనువైన, నాటిన 6నెలలకు కాపునిచ్చే థాయిలాండ్ దేశపు యాపిల్‌బేర్ (రేగు), థాయిలాండ్ No. 7 జామ, మరియు 18 నెలలకు ఆదాయాన్నిచ్చే డ్రాగన్ ఫ్రూట్, చైనా లిచి, స్ట్రాబెర్రి జామ, లోంగాన్, ఫిగ్ ఫ్రూట్, కినో ఆరేంజ్, నేరేడు, సీడ్‌లెస్ నిమ్మ, మారిషస్ పైనాపిల్, హైబ్రిడ్ కొబ్బరి, మలేషియా జాక్ ఫ్రూట్ పండ్ల మొక్కలు మరియు థాయ్‌లాండ్ దేశపు వివిధరకాలు ఒరిజనల్ పండ్ల మొక్కలకు సాగు విధానం మార్కెటింగ్ వివరాల కొరకు సంప్రదించండి.
R. సోమేశ్వర చౌదరి - పలాస
Cell: 9441032527 - 8074721602

నాణ్యమైన పరిశోధన, అభివృద్ధి స్థిరత్వంతో, స్థిరమైన ధరను రైతులకు అందిస్తూ విధానపరమైన అంశాలు, పంటల బీమా పథకం అమలుతో రైతులకు భరోసా కల్పించగలిగితే 2030 నాటికి పామాయిల్ ఉత్పత్తి అనుకున్న లక్ష్యాలను చేరుకోగలదని ఆశిద్దాం.

శక్తి కారణంగా నిరంతరం నీటిపారుదల సాధ్యపడదు.

బి). పోషకాలపై అశ్రద్ధ: ఆయిల్‌పామ్ తోటకు ఎరువుల వాడకంలో సరైన శ్రద్ధ అవసరం. పోషకాలు, మోతాదు, వేసే సమయం వంటి పద్ధతుల్లో లోపాల వల్ల దిగుబడి తగ్గుతుంది. వివిధ రాష్ట్రాల్లో ప్రబలమైన సూక్ష్మపోషకాల లోపాలు కూడా తగ్గింపుకు దోహదపడతాయి. అధిక నత్రజనితో పాటు అనేక తోటల్లో నత్రజని, పొటాష్ పోషకాల అసమతౌల్యం, నేల లవణీయతతో పాటు బోరాన్, మెగ్నీషియం, పొటాష్ లోపాలు సాధారణమయ్యాయి.

సి). వాతావరణ మార్పులు: కనిష్ట ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో దిగుబడి బాగా పడిపోతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని వేర్వేరు జిల్లాల్లో, ఒక జిల్లాలోని వివిధ మండలాల మధ్య కూడా సగటు దిగుబడుల్లో చాలా వ్యత్యాసం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో చాలా తక్కువ దిగుబడి నమోదవుతోంది. కారణం వేసవిలో తగినంత నీరు లేకపోవడం, పొడి గాలులు. కొన్ని గ్రామాల్లో యాజమాన్య పద్ధతుల్లో వ్యత్యాసం మూలంగా పక్క పక్క పొలాల మధ్య కూడా తేడాలున్నాయి.

అధికోత్పత్తికి వ్యూహాలు

ఎ). నీరు, పోషకాల యాజమాన్యం: పామాయిల్ మొక్కకు ప్రతిరోజు వేసవిలో 215-265 లీటర్లు, వర్షాకాలంలో 100-150 లీటర్లు, చలికాలంలో 160-170 లీటర్ల నీరు అవసరం. కొందరు రైతుల్లో ఎక్కువ నీటినిస్తే అధిక దిగుబడి వస్తుందనే అపోహ ఉంది. వాస్తవానికి అధిక నీటిపారుదల వల్ల నష్టాలే ఎక్కువ. అధిక నీరు వేరు మండలం నుంచి పోషకాలను తొలగించి మొక్కకు లభించకుండా చేస్తుంది. బిందుసేద్యం ద్వారా అవసరమైన మేరకే నీటిని అందించి పోషకాలను మొక్కలకు అందేలా చూసుకోవడం శ్రేయస్కరం. నీటిని ఖచ్చితమైన పరిమాణంలో ఇవ్వడానికి ఆటోమేషన్ చాలా ఉపయోగపడుతుంది. పైగా ఇలా పొదుపు చేసిన నీటిని ఇతర పంటలకు మళ్లించే సదుపాయం ఉంటుంది. సేంద్రియ వ్యర్థాలతో మొక్కల పళ్ళాలను కప్పడం వల్ల ఆవిరయ్యే నీటిని తగ్గించి, మొక్కలకు సేంద్రియ పోషకాలను కూడా లభించేలా చేయవచ్చు. సిఫార్సు చేసిన దానికంటే అధిక మోతాదులో ఎరువుల వినియోగం వల్ల నేలపై దుష్ప్రభావం చూపడమేగాక సాగుఖర్చు కూడా పెరుగుతుంది. అలానే నేలలో పోషకాల అసమతుల్యతకు కారణమవుతుంది.

నేల, ఆకుల విశ్లేషణ ఆధారంగా మొక్కకు ఖచ్చితమైన మేరకే పోషకాలను అందించవచ్చు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, గోవా, మిజోరాం, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలకు (రోగ నిర్ధారణ, సిఫార్సు ఇంటిగ్రేటెడ్ సిస్టం (DRIS) విలువలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా భూమిలో అతి తక్కువగా ఉన్న పోషకాలను గుర్తించి వాటిని ఎలా అందించాలో తెలుసుకోవచ్చు. ఫెర్టిగేషన్ పద్ధతి వల్ల ఎరువుల వినియోగం యాభై శాతానికి తగ్గించుకోవచ్చు.

బి). సమగ్ర విధానం: ఏకపంటగా పామాయిల్ పండించడం కన్నా అంతరపంటలు, ఇతర పశువులు, గొర్రెల పెంపకం వంటి సమగ్ర పద్ధతులను అవలంబించడం వల్ల ఆదాయాన్ని పెంచుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్, ఇతర మైదాన ప్రదేశాల్లో 1) ఆయిల్‌పామ్ + అరటి, 2) ఆయిల్ పామ్ + తీగ మిరియాలు + పొద మిరియాలు, 3) ఆయిల్‌పామ్ + అల్లం + హెలికొనియా, 4) ఆయిల్‌పామ్ + తీగ మిరియాలు + కట్‌ఫ్లోలియేజ్ వంటి పంటల విధానాలు సిఫార్సు చేశారు. అలానే కేరళ, ఇతర కొండ ప్రాంతాల్లో...

1) ఆయిల్‌పామ్ + కోకో/ దాల్చిన చెక్క + నల్ల మిరియాలు, గ్లైరిసిడియా పైన పాకించడం.

2) ఆయిల్‌పామ్ + ఆంథూరియం వంటి పంట నమూనాలు అనువైనవిగా గుర్తించారు.

పరిశోధనలు

వేర్వేరు రాష్ట్రాల్లో పామాయిల్ దిగుబడుల్లో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. సిఫార్సు చేసిన సాంకేతిక పరిజ్ఞానంతో కర్ణాటకలో ఒక రైతు ఏడాదికి హెక్టారుకు 53.2 టన్నుల వరకు తాజా పండ్ల గెలల దిగుబడి సాధించగలుగుతున్నాడు. అంటే సిఫారసు, వాస్తవ ఆచరణల మధ్య చాలా అంతరం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చేస్తున్న పరిశోధనలన్నీ అధిక దిగుబడినిచ్చే రకాల ఉత్పత్తి, ఎత్తు తక్కువగా ఉన్న మొక్కలు, ఇన్-విట్రో పద్ధతుల ద్వారా మొక్కల ఉత్పత్తి వంటి అంశాలపైనే జరుగుతున్నాయి. వాతావరణ మార్పులకు తట్టుకునే రకాలను అభివృద్ధి చేయడం, సమర్థమైన పోషక, నీటి వినియోగ పద్ధతులు, పంట దిగుబడి యంత్రాలపై, పంట ఉత్పత్తికి విలువ చేకూర్చే విధానాలపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం సాగులో ఉన్న తోటల్లో దిగుబడిని మెరుగుపర్చడానికి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి.

సంస్థాగత మద్దతు

వంటనూనె అవసరాలను తీర్చడానికి ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. దీనికోసం ఒక స్థిరమైన ధరల నియంత్రణ యంత్రాంగం అవసరం. తాజాపండ్ల గెలఉత్పత్తి వ్యయం ఆధారంగా నిర్ణయించే స్థిరమైన ధర రైతులకు సాగులో నమ్మకం కలిగిస్తుంది. స్థిరమైన ధర విధానాలతో పాటు, పంటల బీమా పథకం కూడా ఈ పంటకు విస్తరించాలి. వాతావరణంలో మార్పులు లేదా ఏదైనా ఇతర సహజ విపత్తు వల్ల వచ్చే పంటనష్టాల నుంచి రైతులను ఆదుకోవడానికి ఈ పథకం చాలా ఉపయోగపడుతుంది. ప్రగతిశీల రైతుల తోటలను సందర్శించడం కూడా రైతులకు ఈ పంట గురించి మంచి అవగాహన కలిగించడానికి తోడ్పడుతుంది.

దేశంలో వంటనూనె గిరాకీ, దేశీయ ఉత్పత్తి మధ్య అంతరాన్ని తగ్గించటానికి పామాయిల్ అత్యంత సమర్థమైన ఎంపిక అని చెప్పవచ్చు. అధిక దిగుబడి సామర్థ్యం, ఎక్కువకాలం పంటనివ్వడం, తక్కువ చీడపీడలు, రైతులకు క్రమమైన ఆదాయం, ఎక్కువ విస్తీర్ణాన్ని ఈ పంట సాగుకిందకు తీసుకొచ్చే వీలుండటం ఈ పంటలో కలిసొచ్చే అంశాలు. దిగుబడి స్థాయిల్లో చాలా వైవిధ్యం ఉంది. సిఫార్సుచేసిన నిర్వహణ పద్ధతులను అనుసరించడం ద్వారా ఉద్పాదకతను మెరుగుపర్చడానికి చాలా అవకాశాలున్నాయి. ఉత్పత్తి పరంగా ఇంతవరకు ఈ పంట సామర్థ్యం పూర్తిగా వినియోగించుకోలేదు. చాలా మంది రైతులు ఈ పంటకు కొత్త. వీరికి నీరు, పోషకాలు, వనరుల నిర్వహణపై మంచి అవగాహన అవసరం. ఒకసారి నాటితే ఎక్కువకాలం ఉండటం వల్ల అధిక దిగుబడినిచ్చే రకాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి కూడా ఎక్కువ సమయం అవసరమవుతుంది...

డా. ఆర్.కె.మాథూర్, డా. కె.మనోరమ,
ఆయిల్‌పామ్ పరిశోధన కేంద్రం,
పెదవేగి, ప.గో. జిల్లా,

A

ACHARYA NAGARJUNA UNIVERSITY
CENTRE FOR DISTANCE EDUCATION
RECOGNISED BY DISTANCE EDUCATION BUREAU NAAC "A" GRADE

COURSES OFFERED

Course Code Course

PG SCIENCE PROGRAMMES

01 M.SC. (BOTANY)
02 M.SC. (ZOOLOGY)
03 M.SC. (PHYSICS)
04 M.SC. (CHEMISTRY)
05 M.SC. (MICROBIOLOGY)
06 M.SC. (MATHEMATICS)
138 M.SC. (STATISTICS)
139 M.SC. (FOODS & NUTRITIONAL SCIENCE)

PG ARTS PROGRAMS

14 M.A. (ENGLISH)
15 M.A. (TELUGU)
16 M.A. (ECONOMICS: WITH THE OPTION OF "ECONOMICS OF INDUSTRY")
17 M.A. (HISTORY)
18 M.A. (POLITICAL SCIENCE)
19 M.A. (SOCIOLOGY)
20 M.A. (ECONOMICS : WITH THE OPTION OF "AGRICULTURAL ECONOMICS AND RURAL DEVELOPMENT")
21 M.S.W.
29 M.A. (JOURNALISM AND MASS COMMUNICATION)
110 M.A. (HINDI)
190 M.A. (Sanskrit)
191 M.A. (Human Resources Management)

COMMERCE & MANAGEMENT PROGRAMS

11 M.B.A. (3 Years)
12 M.COM. (ACCOUNTANCY)
13 M.COM. (BANKING)
101 M.B.A (MARKETING)
102 M.B.A. (FINANCE)
103 M.B.A. (HRM)
104 M.B.A. (Tourism & Travel Management)

COMPUTER PROGRAM

24 MCA

UG ARTS PROGRAMS

40 B.A. (ECONOMICS, HISTORY, POLITICS)
41 B.A. (ECONOMICS, PUBLIC ADMN., POLITICS)
42 B.A. (ECONOMICS, PUBLIC ADMN., SOCIOLOGY)
43 B.A. (ECONOMICS, HISTORY, SOCIOLOGY)
44 B.A. (ECONOMICS, POLITICS, SOCIOLOGY)
45 B.A. (HISTORY, POLITICS, SOCIOLOGY)
47 B.A. (PUBLIC ADMN., POLITICS, HISTORY)
55 B.A. (ENGLISH, HISTORY, TELUGU)
151 B.A. (Economics, Banking)

UG COMMERCE & MANAGEMENT PROGRAMS

58 B.COM. (GENERAL)
68 B.COM. (COMPUTER APPLICATIONS)
164 B.B.A.

UG SCIENCE PROGRAMS

59 B.SC. (BOTANY, ZOOLOGY, CHEMISTRY)
60 B.SC. (MATHS, PHYSICS, CHEMISTRY)
63 B.SC. (MATHS, STATISTICS, COMPUTERS)
71 B.SC. (MATHS, PHYSICS, ELECTRONICS)
73 B.SC. (MATHS, PHYSICS, COMPUTER SCIENCE)

CERTIFICATE PROGRAMS

77 HIV AIDS Counselling
133 Certificate Course in Hotel & Hospital House Keeping
201 Life Skills -I (EM & TM)
202 Life Skills - II (EM & TM)
203 Life Skills - III (EM & TM)

UG Diploma Programs

134 Food Production

PG DIPLOMA PROGRAMS

81 PGDBI (Bioinformatics)
82 PGDBT (Biotechnology)
94 PGDJMC (Journalism and Mass Communication)
95 PGDCA (Computer Applications)
96 PGDIT (Information Technology)

Management Diploma Programs

83 PGDHHM (Hospital & Health Care Management)
84 PGDBM (Business Management)
85 PGDMM (Marketing Management)
86 PGDHRM (Human Resource Management)
87 PGDHFM (Financial Management)
88 PGDBFM (Banking and Financial Management)
89 PGDIB (International Business)
90 PGTTM (Travel and Tourism Management)
91 PGDIM (Insurance Management)
92 PGDHM (Hotel Management)

ONE YEAR PROGRAMS

80 B.L.ISc. (Bachelor of Library & Information Science)
141 M.L.I.Sc. (Master of Library & Information Science)

For any information contact : anucdedirector@gmail.com

General Enquiry : 0863-2346222, 208 director's Peshi : 0863-2646214, Admissions : 0863-2346207

మద్దతు ధర నిర్ణయంలోనే దగా!



రైతు కుటుంబాల ఆర్థిక స్థితిగతుల్లో వ్యవసాయోత్పత్తుల ధరలు అత్యంత ప్రభావాన్ని చూపుతాయి. మద్దతు ధర నిర్ణయంలో ఆవలంబించే విధానాల మీద రైతులు, రైతుసంఘాల నుంచి చాలా విమర్శలున్నాయి. వీటి గురించి లోతైన అధ్యయనం చేసేందుకు ఆచార్య వై. కె. అలఘ్ కమిటీని 2003 మే లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ 2005 మే 31న నివేదిక సమర్పించింది. నాలుగేళ్ల తర్వాత ఆ కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులను 2009 జనవరిలో ప్రభుత్వం తిరస్కరించింది. పంటలకయ్యే సాగు ఖర్చులను, సేకరించే పథకాన్ని, ఉత్పత్తి చేసే క్షేత్రాల నుంచి సేకరించే విధాన లోపాలను, వ్యవసాయ ఖర్చులు, దిగుబడుల కమిషన్ పాత్రను, వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన విషయాలు, ముఖ్యమైన సిఫార్సులను తిరస్కరించడం వల్ల జరిగే పరిణామాలను, వాటికి సంబంధించిన విషయాలను తెలుసుకుందాం.

మద్దతు ధర పథకం

దేశానికి స్వాతంత్ర్యం రాకముందే సుస్థిర వ్యవసాయ పద్ధతులు మనకు వారసత్వంగా సంక్రమించాయి. 1950 నుంచి మొదలైన పంచవర్ష ప్రణాళికల్లో వ్యవసాయాభివృద్ధికి వడివడిగా అడుగులు వేయడం ఆరంభమైంది. ప్రారంభంలో గోధుమ, వరి ఉత్పత్తుల లభ్యత పెరిగిన సంవత్సరంలో మార్కెట్లో వాటి ధరలు క్షీణించాయి. అలాంటి పరిస్థితుల్లో మార్కెట్లో లభించే హెచ్చు, తగ్గు ధరల వల్ల కలిగే నష్టాలను నివారించడానికి భారత ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించే విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి కార్యదర్శి ఎల్. కె. జా నేతృత్వంలో 1964 ఆగస్టు 1న కమిటీని స్థాపించింది. గోధుమ, వరి పంటల ధరలను నిర్ణయించడమే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం. ఆ తర్వాత ఈ పథకంలోకి ముతకధాన్యాల(జొన్న, సజ్జ)ను కూడా చేర్చారు. అందరికీ ఆమోదయోగ్యమైన, లాభసాటి గిట్టుబాటు ధరలను అమలుచేసే బాధ్యతను ఈ కమిటీకి అప్పగించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగడానికి 1965లో వ్యవసాయోత్పత్తుల కమిషన్‌ను భారత ప్రభుత్వం స్థాపించింది. ఇదే సంస్థను 1985లో వ్యవసాయ ఖర్చుల, ధరల కమిషన్‌గా పేరు మార్చారు.

సాగుఖర్చుల నమోదు

భారత ప్రభుత్వం వివిధ పంటలకయ్యే ఖర్చుల వివరాలు సేకరించేందుకు 1967లో సాంకేతిక కమిటీని డా. అశోక్ మిత్రా అధ్యక్షతన ప్రారంభించారు. దేశంలోని అన్ని ముఖ్యమైన పంటల సాగు ఖర్చులను సేకరించే కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. ఈ పథకాన్ని 1970-71లో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే అర్థగణాంక సంచాలకుని ఆధ్వర్యంలో పని చేయడం మొదలైంది.

పర్యవేక్షణ, తనిఖీ

వ్యవస్థల యాజమాన్యంలో సూక్ష్మపరిశీలన, తనిఖీ లోపాలున్నాయి. ఈ లోపాలను అధిగమించడానికి 1980లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిపుణుల కమిటీని డా. ఎస్. ఆర్. సేన్ నాయకత్వంలో నియమించింది. వారు చేసిన సిఫార్సులన్నింటిలో రెండు ప్రధానమైనవి. మొదటిది ఒకే పంట విధానం కంటే సంబంధిత పంటలన్నింటిని నమూనాలో చేర్చాలి. రెండోది క్షేత్ర, గ్రామస్థాయిలో పనిచేసే కార్యకర్తల పర్యవేక్షణ. 1981లో కొన్నిమార్పులు చేరుస్తూ 'భారత దేశంలోని ప్రధాన పంటల సాగుఖర్చుపై సమగ్ర పథక అధ్యయనాన్ని" ప్రవేశపెట్టింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వెలువడ్డాయి. తర్వాత 1990లో ప్రొ. సి. హెచ్. హనుమంతరావు ఆధ్యక్షతన మరో ఐదుమందితో కమిటీని నియమించింది. ఆచార్య హనుమంతరావు నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా పంటల సాగు ఖర్చులను అర్థగణాంక సంచాలకులు నమోదు చేశారు.

అమలుకాని కనీస మద్దతుధర విధానాలు

కనీస మద్దతు ధర పథకంలో వెల్లడించిన అంశాలు సమగ్రంగా ఉన్నా వాస్తవరూపంలో అమలు చేయలేదు. అందులోని కొన్ని అంశాలు రైతు శ్రేయస్సుకు వ్యతిరేకంగా పనిచేసే విధంగా ఉన్నాయి. ఈ వ్యవస్థలోని లోపాలు ప్రభుత్వానికి క్షుణ్ణంగా తెలుసు. వ్యవసాయ క్షేత్రంలో కుటుంబసభ్యుల పని దినాలు, సొంతభూమికి కౌలు కేటాయింపు, యంత్రపరికరాల తరుగుదల, రవాణా ఖర్చులు, మార్కెట్ రుసుములు, గోదాముల్లో నిల్వ ఖర్చులను లెక్కించే పద్ధతులు రైతు శ్రేయస్సుకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయి.

రైతులకు మొండిచేయి

వ్యవస్థలో పారదర్శకతకు అన్ని కమిటీలు సంస్కరణలను సూచించాయి. పంటల సాగుఖర్చుల పథకంలో వాడిన పద్ధతిలోని లోపాలను సరిచేయటం, పారదర్శకతను ప్రదర్శించడం విధిగా చేయాలి. అయినా ఈ వ్యవస్థ రైతులకు గిట్టుబాటు ధరలు అందచేయలేకపోయింది. పంటల సాగు వివరాలు సేకరణ, విశ్లేషణ, సలహాలు, వ్యవసాయ ఖర్చుల ధరల కమిషన్ (సి. ఎ. సి.

పర్యవేక్షణలో జరుగుతుంది. కమిషన్ సిఫారసు చేసిన కనీస మద్దతు
కు చట్టబద్ధత లేదు. కార్యాచరణ విధానంతో నిర్ణేతలు కనీస మద్దతు
ల స్థానంలో అధికారంలో ఉన్న పార్టీలకు అనుకూలంగా రాజకీయ
ద్దతు ధరలను నిర్ణయిస్తున్నారు. రైతుల వాస్తవ ఖర్చులను పూర్తిగా విస్మ
స్తున్నారు.

కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలని, సాగుఖర్చుల పథకంలో, వ్యవ
యోత్పత్తులకు గిట్టుబాటు ధరల విషయంలో పారదర్శకత అత్యవసరమని
లు, రైతుసంఘాలు ప్రభుత్వం మీద తీవ్రఒత్తిడి చేస్తున్నారు. దీనికి పర్య
ానంగా ఆచార్య వై. కె. అలఘ్ కమిటీని వ్యవసాయ మంత్రిత్వశాఖ
03లో ఏర్పాటుచేసింది. కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించటం, విధాన
బంధ విషయాలు, సుంకాల విధానానికి సలహాలు ఇవ్వడం ఈ కమిటీ
ఖ్య ఉద్దేశాలు. ప్రస్తుత కమిషన్ (సి. ఎ. సి. పి)కు చట్టబద్ధత, దాని సలహా
అధిక సాధికారత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2005 మే 31న
ార్య అలఘ్ కమిటీ నివేదిక సమర్పించింది. నాలుగేళ్ల తర్వాత 2009 జన
15న చట్టబద్ధత కల్పించడం. టారిఫ్ విషయాల సలహాలిచ్చే అధికారాన్ని
ంత ప్రభుత్వం తిరస్కరించింది. రైతులు, రైతుసంఘాలు వారి అసంతృ
తెలియజేశాయి.

ు సంఘాలు, రైతుల అవగాహన

వ్యవసాయాభివృద్ధికి ఆచార్య అలఘ్, స్వామినాథన్ కమిటీలను నియమిం
మే గాని, వాటి సలహాలను అమలుపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనే
ప్రాయం రైతులు, రైతుసంఘాల్లో బలంగా నాటుకుపోయింది. దీర్ఘకా
లో చేపట్టాల్సిన ధరలు, ఆర్థిక విషయాల్లో కమిషన్ చొరవ చూపలేకపో
ంది. కమిషన్‌కు చట్టబద్ధత లేనందున వంటనూనెల సుంకాలు పెంచే
యం, పత్తికి ప్రపంచ వ్యాపారసంస్థ పరిధి కంటే అధిక ధర కల్పించలేక

శ్రీ లలిత ఇంజనీరింగ్ వర్క్స్
ప్లాట్ నెం: D.7, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తేతలి
తణుకు మండలం, ప.గో.జిల్లా, A.P
Cell: 89773 39989, 93979 41234
email: srilalithaengineeringworks2017@gmail.com



మా వద్ద పాడిపశువుల పశుగ్రాసం కట్టింగ్ మిషన్స్
(చాఫ్ కట్టర్) 2HP, 3HP, 5HP లభించును.
మిషనరీకి సంబంధించిన అన్నిరకముల నాణ్యమైన స్పేర్ పార్ట్స్ లభించును.



.క యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే... రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే...
ఏ.పి. డిస్కంలు & ఏ.పి.యస్.ఇ.సి.యమ్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



పోతోంది. ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల ధరలు, సుంకాలు తన ఆధీనం ఉంచుకున్నంతకాలం రైతులకు మేలు జరగదనే విషయం తేట తెల్లమైం రైతులను వ్యవసాయోత్పత్తులు చేసే వ్యవస్థగా మాత్రమే చూస్తూ, వా పండించే ఉత్పత్తులకు లాభసాటి ధరలను చేకూర్చే విషయంలో తగిన శ్రద్ధను ప్రభుత్వం చూపడం లేదు. వ్యవసాయ, వ్యాపార విషయాల రైతుల మేలుకు వ్యతిరేకంగానే పనిచేస్తున్నాయి.

స్వామినాథన్ ఆధ్వర్యంలోని రైతుల జాతీయ కమిషన్, వ్యవసాయ ప మెంటు స్టాండింగ్ కమిటీల సలహాలు అమలుకు నోచుకోలేదు. రైత మేలుకోరే విషయాలను పట్టించుకోవడం లేదు.

కమిషన్‌కు చట్టబద్ధత

ఆర్థగణాంక సంచాలకులు అన్నిపంటల ఖర్చులు, దిగుబడుల వివరాల రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల కేంద్రాల నుంచి సే స్తారు. పంటల సాగుకయ్యే ఖర్చులన్నీ సేకరించే పద్ధతి, విధాన ప్రక్రియ రైతు భరించే ఖర్చులన్నింటినీ చేర్చలేకపోతున్నారు. పంటఖర్చుల వివరాల సేకరించే అధికారుల్లో పారదర్శకత, జవాబుదారీతనంలో ఎలాంటి బాధ్య ఉండటం లేదు. ఖర్చులు లెక్కించే విషయాల్లో రైతు కుటుంబసభ్యులు, ప వుల వాడకాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. అలాంటి వ్యవస్థ ఉం కూడా రైతులకు, రైతుసంఘాలకు తెలియదు.

- పంటల సాగుకు ఎక్కువ ఖర్చులు తప్పవని గట్టిగా నమ్మి రైతులకు లా సాటి ధరలు నిర్ణయించినా, భారత ప్రభుత్వం నిర్ద్వందంగా తగ్గిస్తుంది. ద కంతటికి చట్టబద్ధత లేకపోవడమే ప్రధాన కారణమని చెప్పవచ్చు.

- స్వామినాథన్, ఇతర కమిటీలు పంటఖర్చుల పథకంలో, అధిక పారద కత ఉండాలనే ఉద్దేశంతో మంచి సలహాలను అందించాయి. ఈ పథకం వాడిన పద్ధతి వివరంగా ఉన్నా, అమలులో మాత్రం రైతుల ప్రయోజనాల వ్యతిరేకంగానే ఉంటున్నాయి. ఈ లోటుపాట్లను ఎన్నో సందర్భా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది.

- కుటుంబ సభ్యుల కూలీఖర్చు, సొంతభూమి కౌలు, సొంత రొక్కం వీ వడ్డీ, స్థిరాస్థి, యంత్రాల తరుగుదల, రవాణా ఖర్చు, మార్కెట్ రుసుము బీమా ప్రీమియం, నిల్వఖర్చు లెక్కించే విధానాలు రైతు ప్రయోజనాల నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. రైతులు వాస్తవంగా చేసే ఖర్చులన్నింటి పరిగణనలోకి తీసుకోకుండా, రైతు నికర లాభాలను లెక్కగట్టడ జరుగుతోంది.

- రైతుల నిర్బంధ అమ్మకాలకు కనీస మద్దతుధరలు నిర్ణయించడం ప్రముఖపాత్ర ఉంది. రైతులు చేసే పంట రుణాలన్నింటినీ పరిగణనల తీసుకోవడం లేదు. భారత ప్రభుత్వం నిర్ణయించే ధరలకే ఎక్కువ ప్రాధాన్య ఇవ్వడం వల్ల, రైతులకు ధరలు ఏమాత్రం లాభసాటిగా ఉండటం లేదు. వ్యవస్థ కార్యాచరణలో నమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉం పారదర్శకంగా ఉండే పద్ధతులను అవలంభించాలంటే రైతు సంఘాల నాం కులను వ్యవస్థలో భాగస్వాములను చేయాలి. చట్టబద్ధతకు ప్రత్యేకస్థాన కల్పించాలి.

- లాభసాటి, గిట్టుబాటు ధరలు నిర్ణయించకపోవడం వల్ల దేశంలో రైతు ఆత్మహత్యలు లక్షల్లో జరిగాయి. దీని ప్రభావం దేశ ఆహారభద్రత మీద ప తున్నందున ఈ విషయంలో భారత ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపుతుం ఆహారభద్రత కమిషన్ ఏర్పాటుకు కోట్ల రూపాయలు కేటాయిస్తోంది. అం రికీ ఆమోదయోగ్యంగా ఆహార భద్రత ఉండాలంటే రైతులకు లాభసాటి ధ లను అందించడం తప్ప మరోమార్గం లేదు. ఆహారభద్రత విషయంలో ఎ పథకాలు తయారుచేసినా, ఎన్ని వేలకోట్లు వెచ్చించినా ఆశించిన ఫలితాల సాధించడం కష్టం.

ప్రస్తుత విధానాల మీద ప్రత్యేక విశ్లేషణలు చేసి రైతులు చేస్తున్న ఖర్చు న్నింటినీ పరిగణనలోకి తీసుకోవడానికి వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన యాల్సిన అవసరం ఉంది. పంట ఖర్చులను సేకరించే కార్యక్రమాన్ని ఆర్థిక, ణాంక సంచాలకుల నుంచి వ్యవసాయ ఖర్చుల ధరల కమిషన్ పరిధిలోకి ప్పనిసరిగా తీసుకురావాలి.

కమిషన్‌కు చట్టబద్ధత కల్పించటంతో పాటు, పారదర్శకత, నిబద్ధత, పంట ర్చుల సేకరణలో ఖచ్చితత్వం. రైతుల నుంచే సేకరించాలి. ఇప్పుడు కేంద్రం ఇతున్న లాభసాటి ధర కూడా బూటకమే. ధర నిర్ణయంలో లోటుపాట్లను చేయకుండా రెట్టింపు ఆదాయం, లాభసాటి ధరల గురించి ప్రకటించటం వివేకం.

ఈ విషయాలన్నీ వ్యవసాయం మీద ప్రత్యేకంగా రైతులమీద పాలకుల పక్ష తధోరణిని తేటతెల్లం చేస్తుంది. ప్రత్యేక శ్రద్ధ లేకపోవడం పాలసీల బల నత, ప్రభుత్వ పరిపాలనా లోపాల వల్ల రైతులు క్లిష్టపరిస్థితిలోకి ట్టివేయబడుతున్నారు. పర్యవసానంగా రైతులకు ఆత్మహత్యలు మినహా రో దారిలేని పరిస్థితి దాపురించింది. ఆహార భద్రత మీద కూడా తీవ్ర భావాన్ని చూపిస్తోంది. రైతులు వారి సాధికారత సాధనకోసం శాంతియుత రాటంతో వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోడం తప్పించి రో మార్గం లేదు..

పి.వి.సుబ్బయ్య చౌదరి
వ్యవసాయ, బ్యాంకింగ్ రంగ నిపుణులు,
హైదరాబాద్

రైతుబంధు మిత్రులందరికి నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలతో
మోకాళ్ళ నొప్పులకు, తుంటి నొప్పులకు,
వెన్ను నొప్పుల సమస్యలకు ఒకే ఒక్క పరిష్కారము
మీ నందన్ హాస్పటల్స్

నందన్ హాస్పటల్స్

Dr. MOPARTHI SRINIVAS
M.S.(Ortho), Mch(Ortho)
Fellow in Arthroscopy &
Joint Replacement (Germany)
Fellow in AO Trauma (Switzerland)
Senior Trauma & Joint Replacement Surgeon

Dr.PAVAN KRISHNA
UPPALURI
M.S Orthopaedics,
Fellow in joint replacement
Ahmedabad

"అతి తక్కువ ధరలకే మోకాళ్ళు, తుంటి మార్పిడి ఆపరేషన్
విదేశీ పరికరాలతో చేయబడును"

కొవెలమూడివారివీధి, పుష్పాహోటల్ దగ్గర, సూర్యారావుపేట, విజయవాడ.
ఫోన్ : 0866-2433535, 9505996789, 9666394555

కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్, పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ - 520 009
ఫోన్ : 0866-2518461-67 | Fax : 0866-2518465 | E-mail : kmuvja@gmail.com

A

సమగ్ర వ్యవసాయంతోనే
రైతుకు నిరంతర ఆదాయం

జై జవాన్ - జై కిసాన్. ఇది మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నినాదం. వీరిద్దరూ సంతోషంగా ఉన్న దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. దేశంలో ఇప్పటికీ 65 శాతం జనాభా ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. రైతు కుటుంబానికి పోషక భద్రత, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత (పని భద్రత)తో పాటు వారి పిల్లలకు చదువు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. స్వాతంత్ర్యం సాధించుకొని 70 ఏళ్లుగా పకడ్బంది ప్రణాళికల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి పరిచిన్పటికీ, మన రైతుల సరాసరి నెలసరి ఆదాయం రూ.6500లకు మించి పెరగలేదు. ఇది అభివృద్ధి చెందిన దేశాల రైతుల ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ఇప్పటికీ దేశంలో 50 శాతం మంది ప్రజలకు సిఫారసు మేరకు ఆహారం లభించడం లేదు. 3 ఏళ్లలోపు వయసున్న 50శాతం మంది పిల్లలు విటమిన్-ఏ లోపం వల్ల తక్కువ బరువుతో బాధపడుతున్నారు. 80 శాతం మంది స్త్రీలలో ఐరన్ లోపాలు గుర్తించారు. గిరిజన తెగల్లో పోషకభద్రత పెద్ద సవాలుగా మారింది. దేశంలో ప్రతి మనిషికి కావాల్సిన సగటు ధాన్యం (రోజుకు 460 గ్రా.), సగటు పప్పులు (రోజుకు 50గ్రా.) అవసరం మేరకు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ... నూనె (32 గ్రా.లకు గాను 16గ్రా.), పాలు (230 గా.లకు గాను 120గ్రా.), మాంసం (30గ్రా.లకు గాను 15గ్రా.), గుడ్లు (180గ్రా.లకు గాను 63గ్రా.) అవసరాల కన్నా తక్కువ ఉత్పత్తవుతున్నాయి.

సాగుకు దూరమవుతున్న అన్నదాతలు

దేశంలో సరాసరి కుటుంబ సభ్యుల సంఖ్య 5. ప్రతి ఏటా ఒక్కో కుటుంబానికి 845 కిలోల ధాన్యాలు, 90 కిలోల పప్పు, 60కిలోల నూనె, 400 లీటర్ల పాలు, 55 కిలోల మాంసం, 900 గుడ్లు, 550 కిలోల కూరగాయలు కావాలి. రైతులు తమ కమతాల్లో కుటుంబానికి కావాల్సిన, పైన పేర్కొన్న అన్నింటిని ఉత్పత్తి చేయడం ద్వారా స్వయం పోషక భద్రతతో పాటు సమాజం పోషక భద్రత తీర్చాలి. దేశంలో 13 కోట్ల కుటుంబాలు 14.2 కోట్ల హెక్టార్లు సాగు చేస్తుండగా... రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలు 49.61 లక్షల హెక్టార్ల భూమిని సాగు చేస్తున్నారు. దేశంలో వ్యవసాయ సాంకేతికత, నీటివసతి పెరిగింది. అయినప్పటికీ దేశంలో 40శాతం మంది రైతులు గత్యంతరం లేక వ్యవసాయం చేస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది. కారణాలను లోతుగా ఆలోచిస్తే...



1) దేశంలో సగటు భూమి లభ్యత ఒక హెక్టారులోపే ఉంది. ఈ విస్తీర్ణంలో ఏకపంటలు/ వర్షాధార పంటలు సాగుచేయడం వల్ల కుటుంబ సభ్యులకు ఉపాధి, ఆదాయం సరిపోవడం లేదు.

2) గ్రామాల్లో కూలీల కొ
తీవ్రంగా ఉంది. కావున ప్రస్తు
పెద్ద రైతుల భూములు, ఉద
స్తుల భూములను కౌలుదా
సాగు చేస్తున్నారు.

3) దేశంలో/ రాష్ట్రంలో కౌలు రైతు చట్టాలు/ విధానాలు బలహీనంగా ఉ
కారణంగా దీర్ఘకాలిక సుస్థిర పెట్టుబడులు వ్యవసాయంలో ఉండటం లే

4) ఎక్కువ వడ్డీలకు అప్పులు చేసి ప్రణాళికలు లేకుండా ఏకపంటలను (
వరి) సాగు చేయడం ఒకటైతే, వాటికి మద్దతు ధర/ గిట్టుబాటు ధర
నష్టాలతో చాలామంది రైతులు ఇష్టమైన వ్యవసాయాన్ని వదులుకున్నార

5) దీర్ఘకాలికంగా (50 ఏళ్లుగా) కేవలం రసాయన ఎరువులతో సాగు
ట్టిన కారణంగా నేలలు నిస్సారమై తెగుళ్ళు, చీడపీడల ఉధృతి పెరిగి అ
సాగుఖర్చుతో వ్యవసాయం లాభసాటిగా లేదు.

సమగ్ర వ్యవసాయమే మేలు

వ్యవసాయంలో వచ్చిన మార్పులను సునిశితంగా పరిశీలించిన ప్ర
త్వాలు/ శాస్త్రవేత్తలు/ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వ
లను, నేల సారాన్ని కాపాడుకుంటూ లాభాన్ని రెట్టింపు చేయాలని ప్ర
పిలుపునిచ్చారు. అందుబాటులో ఉన్న మొత్తం సాంకేతికతను వినియోగి
సమగ్ర వ్యవసాయంలో రైతులు కుటుంబ పోషణ, ఆర్థిక భద్రత కోసం
రులు, నైపుణ్యత, కూలీల లభ్యత, మార్కెటింగ్ సదుపాయాలను పరిగ
లోకి తీసుకొని ప్రణాళికబద్ధంగా పంటలు, పాడి, మేకలు, గొర్రెలు, కో
ఉద్యానం, పశుగ్రాసాలు, పట్టు పరిశ్రమ, కూరగాయలు, తేనె ఉత
ఇతర వ్యవసాయ అనుబంధ వ్యాపకాలను చేపట్టాలి. అ
భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆయారాష్ట్రాల వ
సాయ విశ్వవిద్యాలయాల సమన్వయంతో చిన్న, స
కారు రైతులకు లాభసాటి సమగ్ర వ్యవసాయ న
నాలను పరిశోధించి సిఫార
చేసింది. సమగ్ర వ్యవసాయం
తక్షణ అవసరం. **చిన్న, స**
కారు రైతులు నీటివ
కింద 2.5 ఎకరా
సమగ్ర వ్యవసాయం చ
డితే...

రైతుకు 2.5 లక్షల ని
లాభంతో పాటు పోష
ఆర్థికభద్రత లభిస్తుం
ఏడాదికి 750-800 పని
నాలు లభించి ప్రతిరో
ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగి
ఆదాయం లభిస్తుంది.
వుల పెంట/ ఇతర వ
సాయ వ్యర్థాల ద్వారా
25 టన్నుల సేంద్రియ ఎర
లభిస్తుంది. తద్వారా ఎర
లపై వెచ్చించే ఖర్చును 60శా
తగ్గించుకోవచ్చు.

★ దేశంలో పట్టణీకరణ(50శాతం) వేగంగా జరిగింది.
సమయంలో జనాభాలో 50శాతం మంది 25-35
వయసున్న యువకులే ఉన్నారు. వీరంతా సమగ్ర వ్యవసా

చేపట్టి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకొని నూతన ఒరవడితో మార్కెటింగ్ చేసుకుంటే సాగులో మరిన్ని లాభాలు పొందే అవకాశం ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో పంటల సాగు ఉద్యాన పంటలతో పాటు డెయిరీ, గొర్రెలు-మేకలు, కోళ్ళు, చేపలు, పట్టు పురుగుల పెంపకం చేపట్టడం లాభదాయకంగా ఉంటుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లోని డెయిరీ, కూరగాయల సాగు చేపట్టడం మేలు.

★ చిన్న, సన్నకారు రైతుల కుటుంబాల్లో నలుగురు సొంత పనివారు ఉన్నప్పుడు 2 పాడిపశువులు, 20 గొర్రెలు, 200 కోళ్ళు, ఎకరంలో పంటలు, అర ఎకరంలో ఉద్యాన పంటలు, అర ఎకరంలో పశుగ్రాసాలు పెంచి అతితక్కువ పెట్టుబడితో 2.5 లక్షల నికరాదాయం పొందవచ్చు.

పశుగ్రాసాల లభ్యత: పశువుల ఆరోగ్యమే విజయ రహస్యం. అందుబాటులో కో-4, కో-5, సూపర్ నేపియర్, పశుగ్రాస జొన్న, మొక్కజొన్న, సుబాబుల్, అవిశ, లూసర్న్, హెడ్జ్‌లూసర్న్, పశుగ్రాసాలతో పాటు వరిగడ్డి, మొక్కజొన్న, వేరుసెనగ పొట్టు, కంది పొట్టు మొదలగు వాటిని అత్యంత జాగ్రత్తగా సైలేజ్‌గా తయారుచేసి వాడుకోవాలి.

పశువులు, జీవాల పోషణ

మేలురకం గేదెలు, ఆవులను పోషించాలి. గేదెల్లో ముర్రా, బన్ని, ఆవుల్లో హోలిస్టిన్, జెర్సీ, దేశీ ఆవుల్లో గిర్, సాహివాల్, కాంక్రీజు వంటి జాతులు తెలుగు రాష్ట్రాలకు అనుకూలం. పట్టణాలకు దగ్గరగా రైతులకు డెయిరీ బాగా లాభదాయకంగా ఉంటుంది. డెయిరీ నిర్వాహణ, పశువును మేపే విధానం, సకాలంలో గర్భధారణ చాలా ముఖ్యాంశాలు. తెలుగు ప్రజలకు దీనిపై అవగాహన తక్కువే అని చెప్పుకోవాలి. రాష్ట్రంలో కృత్రిమ గర్భధారణ వసతులు చాలా తక్కువ. ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కృత్రిమ గర్భధారణ నిపుణులను గ్రామగ్రామాన నియమించి అన్నిరకాల వీర్యాన్ని అందుబాటులో ఉంచాలి. వాణిజ్యపరంగా డెయిరీ నిర్వహించేవారు సొంతంగా విత్తన ఆంబోతును పెంచుకోవడం శ్రేయస్కరం. ఏది ఏమైనా ఈనిన తర్వాత పశువు ఖచ్చితంగా 2 నెలల్లోపు గర్భం దాల్చాలి. లేనిపక్షంలో నిర్వాహణ ఖర్చులు పెరిగి లాభాలు తగ్గుతాయి. ప్రతి పశువుకు రోజుకు 35 కిలోల కో-4, కో-5 గడ్డి, 6 కిలోల లెగ్యూమ్ గడ్డిని మేపాలి. అదనంగా 1 కిలో పత్తి చెక్క, 1 కిలో కంది చున్ని ఇవ్వాలి. రైతులు ఎండుగడ్డిని సైలేజ్ రూపంలో రుచికరంగా తయారుచేసి వాడటం ద్వారా దాణాను/ ఖర్చును తగ్గించుకోవచ్చు.

★ డెయిరీ నిర్వాహణ వ్యక్తిగతంగా కాకుండా సంఘాలుగా నిర్వహించడం చాలా లాభదాయకం. ప్రభుత్వం ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పాలు, పాల ఉత్పత్తులైన ఐస్‌క్రీమ్/ చాకోలెట్స్, మిఠాయిల తయారీ, నిర్వాహణ, మార్కెటింగ్ విధానాల పట్ల యువతకు శిక్షణ ఇచ్చి, సంఘాలను ప్రోత్సహించాలి.

★ సమగ్ర వ్యవసాయంలో డెయిరీ నిర్వహించడం ద్వారా రైతుకు 20-25 టన్నుల పెంట లభిస్తుంది. అంటే రైతుకు హెక్టారుకు కావాల్సిన 60 శాతం ఎరువులు లభిస్తాయి. గొర్రెలు, కోళ్ళు అదనంగా ఉండి సంతతి పెరిగినప్పుడు ఎరువుల గిరాకీకి సరిపడ పెంట లభిస్తుంది. రోజుకు 25 కిలోల పెంటతో గోబర్‌గ్యాస్ యూనిట్ నిర్వహించి నెలకు ఒక కుటుంబానికి సరిపడ 14 కిలోల గ్యాస్‌ను పొందవచ్చు.

గొర్రెలు, మేకల పోషణ

సమగ్ర వ్యవసాయంలో స్థోమతను బట్టి 10 ఆడ, ఒక మగ (10+1) లేదా 20+1 మేకలనుగాని, గొర్రెలనుగాని పెంచుకోవచ్చు. జీవాలను తిప్పి మేపే పద్ధతిలో పెంచడం లాభదాయకం కాదు. వీటిని ఫ్లాట్ ఫాం పద్ధతిలో 20×20 లేదా 25×25 అడుగుల వైశాల్యమున్న షెడ్‌లో 100శాతం స్టాల్‌ఫీడింగ్ ద్వారా



A

సమగ్ర వ్యవసాయంలో నిర్వాహణ, మార్కెటింగ్ శాస్త్రీయ పద్ధతిలో జరిపితే అధిక లాభాలు ఆర్జించవచ్చు. కష్టపడే యువకులు, వ్యవసాయం చేస్తూ యాప్‌లను ఆండ్రాయిడ్ టెక్నాలజీని వాడుతూ సులభతర మార్కెటింగ్ చేసుకోవచ్చు. సమగ్ర వ్యవసాయాన్ని 5 ఏళ్లు కొనసాగిస్తే ఆయా కుటుంబాలకు ఆకర్షణీయమైన ఆదాయాలు లభిస్తాయి. హెక్టారు పొలంలో 750 పనిదినాలు సృష్టించబడుతున్నాయి. గ్రామ యువకులు సమగ్ర వ్యవసాయం చేపడితే గ్రామ స్వరాజ్యం సాధించవచ్చు.

పెంచి ఏడాదికి రూ. 1-1.20 లక్షల నికర లాభం పొందవచ్చు. మన ప్రాంతానికి ఉస్మానబాది, అమ్రాబాద్ లోకల్ మేకలు, జోడిపి, నెల్లూరు బ్రౌన్ జాతులు అనుకూలంగా ఉంటాయి. పచ్చిగడ్డితో పాటు సైలేజ్‌గడ్డి మేపి ఆరోగ్యకరమైన జీవాలను పెంచుకోవచ్చు. జీవాల ద్వారా రైతుకు అదనంగా 3-4 టన్నుల పెంట కూడా వస్తుంది.

కోళ్ళ పెంపకం

సమగ్ర వ్యవసాయంలో పెరటి కోళ్ళ పెంపకం కుటుంబానికి పోషక భద్రత, అదనపు ఆదాయాన్ని సమకూర్చుతుంది. నాటుకోళ్ళను లేదా రాజశ్రీ, గిరిరాజ, వనరాజ, గ్రామప్రియ లాంటి మేలుజాతి కోళ్ళను కూడా పెంచుకోవచ్చు. చిన్నరైతులు పెరటిలో 200 కోళ్ళను పెంచుకోవచ్చు. కోడిపిల్లలను మాంసానికి లేదా బ్రీడింగ్ యూనిట్‌గా కోళ్ళను పెంచితే ఏడాదికి 14-16 క్వింటాళ్ళ దాణా అవసరం. పంటల ప్రణాళికలో అర ఎకరా మొక్కజొన్న సాగుచేసి దాణాను సమకూర్చవచ్చు. ఈ రకంగా కోళ్ళ ద్వారా రూ. 40-50 వేల నికర ఆదాయం రైతుకు లభిస్తుంది.

పెరటితోట

హెక్టారు పొలంలో రైతుకు కావాల్సిన 850 కిలోల ధాన్యం, 60 కిలోల నూనె, 100 కిలోల పప్పు సమకూరుతుంది. పశువులకు 56 టన్నుల గడ్డి, 30 టన్నుల లెగ్యూమ్ గడ్డి కూడా సమకూరుతుంది. రైతు కుటుంబానికి కూరగాయల భద్రత కోసం 200 చ.మీ. పెరటితోట నిర్వహిస్తూ 6-7 టన్నులు అన్నిరకాల తీగజాతి కూరగాయలు, ఆకుకూరలు పొందవచ్చు.

చిన్న రైతులకు తారకమంత్రం: కుటుంబంలో సొంత పనివారున్నప్పుడు సమగ్ర వ్యవసాయం ద్వారా ఏడాదికి హెక్టారుకు రూ. 2-2.50 లక్షల నికరాదాయం పొందవచ్చు. కూలీలతో చిన్న మోతాదులో సమగ్ర వ్యవసాయం లాభదాయకం కాదు. ఏకపంట విధానంలో పనిదినాలు సృష్టించబడవు, వనరుల పునర్వినియోగం జరగదు, పోషక భద్రత, ఆదాయం ఉండదు. అందుకు భిన్నంగా సమగ్ర వ్యవసాయంలో అన్నింటిని సృష్టించుకోవచ్చు. కాబట్టి సొంతంగా కష్టపడే చిన్న, సన్నకారు రైతన్నలు సమగ్ర వ్యవసాయం చేపట్టాలి. రైతేరాజని నిరూపించాలి. సమగ్ర వ్యవసాయంలో రైతు నిత్యకృషీవలుడు. ఆదాయం కూడా నిత్యం లభిస్తుంది. కాబట్టి వడ్డీ వ్యాపారుల వద్దకు అప్పుకు వెళ్లనక్కరలేదు...

డా. ఎం. గోవర్ధన్, ప్రధాన శాస్త్రవేత్త,
సమగ్ర వ్యవసాయ పద్ధతుల విభాగం,
రాజేంద్రనగర్.

SWARNANDHRA GROUP OF ENGINEERING COLLEGES

SWARNANDHRA COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (SCET)

(ESTD - 2001) (AUTONOMOUS)

SEETHARAMPURAM, NARSAPUR - 534 280, W.G.DIST

ECE branch Accredited by NBA, AICTE, New Delhi &NAAC with 'A' Grade (3.32 CGPA)
Approved by AICTE and Permanent Affiliation to JNTUK, KAKINADA
(08814 -240588,240599(O) 240958 (Fax) 98491 24491 (Secretary),
Website : www.swarnandhra.ac.in

EAMCET / ECET / ICET / POLYCET CODES : **SWRN & SWRN2**
PGECET CODE : **SWRN1**

UG COURSES	2nd SHIFT	PG COURSES	M.TECH COURSES	DIPLOMA(2nd SHIFT)
ECE CSE EEE MECH IT CIVIL	ECE CSE MECH	MBA MCA	M.Tech (VLSI) M.Tech (CSE) M.Tech (CAD/CAM) M.Tech (Power Ele.)	DECE DCME DEEE DME

- 1000 Computer terminals in LAN for Library, Laboratories & Internet.
- Central Library, Digital Library, e-classrooms & Video Lectures.
- Smart Boards for Teaching and Learning Process.
- Placement & Career Guidance Cell for students.
- Canteen in the college campus.
- Well experienced faculty

SWARNANDHRA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY (SIET)

(ESTD - 2007)

SEETHARAMPURAM, NARSAPUR - 534 280, W.G.DIST

Accredited by NAAC with 'A' Grade (3.04 CGPA),
Approved by AICTE and Affiliated to JNTU, KAKINADA
(08814 -240462,240465(O) 240466 (Fax) 9908158158
Website : www.swarnandhra.edu.in

EAMCET / ECET / ICET / POLYCET CODES : **SIET**
PGECET CODE : **SIET1**

UG COURSES	PG COURSES	M.TECH COURSES	DIPLOMA(2nd SHIFT)
ECE CSE EEE MECH	MBA MCA	M.Tech (CSE) M.Tech (Communication Systems)	DEEE DME

- Fresh and nutritious food.
- Fully equipped Labs supported by UPS.
- Generators of 250 KVA (1 No.) & 82.5 KVA (3 Nos.)
- Bus facility (81 Buses for Students & Staff) from Narsapur To Bhimavaram, Tanuku, Ravulapalem & Rajol.
- Separate Hostel accommodation for Boys & Girls in campus with round the clock hot water facility.

OUR RECRUITERS-2017

Tech Mahindra, WIPRO, CYIENT, CGI, NTT DATA, HCL, L&T Infotech, amazon, SLK, Osmosys, ICICI Bank, Chargebee, Mphasis, JUSPAY, FSS, DBS, Centum, vitech, virtusa POLARIS, HGS, APTROID, kotak, Justdial, MOLD-TEK, Volante, DOMEX, WEBTROY, kony, GALORE, SUTHERLAND, Hitachi Consulting, CODEHEX, Billion, NALSOFT, INDUS TEQSITE, CtrlS, WINDMÖLLER & HÖLSCHER, infinet, In22 labs, Berezia Technology, RAISON TECH, CENCOR, JPM, Xento, magus, Real Image, CleanMax, EDA, Indian Eagle

అవరోధాలు తొలగితేనే...
మామిడి ఎగుమతికి మహర్దశ !

తెలుగు రాష్ట్రాల్లో మామిడిని సుమారు 4 లక్షల 53 వేల హెక్టార్లలో సాగుచేస్తున్నారు. పండ్లతోటల విస్తీర్ణంలో సుమారు 3 లక్షల హెక్టార్లలో (68శాతం విస్తీర్ణంలో) మామిడి తోటలు సాగవుతూ మామిడిపండ్ల ఉత్పత్తిలో తెలుగురాష్ట్రాలు దేశంలోనే రెండో స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 3 లక్షల 37 వేల హెక్టార్లలో, తెలంగాణలో 1 లక్ష 16 వేల హెక్టార్లలో మామిడి తోటలు సాగు చేస్తున్నారు. దేశ మామిడిపండ్ల ఉత్పత్తిలో తెలుగు రాష్ట్రాలకు 24 శాతం వాటా ఉన్నా, వాటి ఎగుమతుల్లో 14-16 శాతం మాత్రమే కలిగి ఉంది. ఇక్కడి నుంచి ఏటా 5 లక్షల టన్నుల మామిడిపండ్లు దేశంలోని పలు ప్రాంతాలకే గాకుండా అరబ్ దేశాలు, సింగపూర్, మలేషియా, హాంకాంగ్, సౌదీ అరేబియా, కువైట్, అమెరికా, తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో మామిడి సాగు కృష్ణా, చిత్తూరు, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలు, శ్రీకాకుళం, ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లో, **తెలంగాణలో** ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో విస్తారంగా సాగుచేస్తున్నారు. మామిడి సాగులో అనేక రకాలున్నప్పటికీ బంగినపల్లి (బేనిషాన్), సువర్ణరేఖ, నీలం, తోతాపురి రకాలకు విదేశాల్లో ఎక్కువ గిరాకీ ఉంది. వీటికి మహారాష్ట్రలోని రత్నగిరి ప్రాంతంలో సాగువుతున్న ఆల్ఫాన్సో రకం గట్టి పోటీనిస్తోంది.



ఎగుమతులు

భారత్ నుంచి గతేడాది (2017-18)లో వివిధ దేశాలకు 49,180 టన్నుల మామిడిపండ్లు ఎగుమతి చేసి, రూ. 382. 34 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించింది. అలాగే మామిడి ప్రాసెసింగ్ ఉత్పత్తులైన మామిడి గుజ్జుకు ప్రపంచ దేశాల్లో మంచి గిరాకీ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా చిత్తూరు, కృష్ణా జిల్లాల్లో మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమలు గుజ్జును ఉత్పత్తి చేస్తున్నాయి. ఇవి కుటీర పరిశ్రమలుగా పనిచేస్తున్నాయి.

గతేడాది (2017-18)లో ప్రపంచ దేశాలకు అగ్ర భాగాన మామిడి గుజ్జు 1,10,923. 73 టన్నులు ఎగుమతి చేసి రూ. 673. 92 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని దేశం ఆర్జించింది.

★ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి గతేడాది 2017-18లో సుమారు 250 టన్నుల బంగినపల్లి, సువర్ణరేఖ రకాలు విదేశాలకు ఎగుమతై సుమారు రూ. 1. 94 కోట్ల విదేశీ మారక ద్రవ్యం అర్జించారు.

ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది మామిడి గుజ్జు దేశంలోనే అత్యధికంగా (80 శాతం పైగా) 4 లక్షల టన్నులు ఉత్పత్తి జరిగి దేశంలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేయడమే కాకుండా విదేశాలకు సుమారు 88,738 టన్నులు ఎగుమతి జరిగి రూ. 539 కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని అర్జించింది. ఈ పరిశ్రమ సుమారు లక్ష మందికి ఉపాధి కల్పిస్తోంది.

ఎగుమతుల్లో అవరోధాలు

★ వ్యవస్థీకృతమైన మార్కెటింగ్ వ్యవస్థ రైతులకు అందుబాటులో లేకపోవడం.

★ మామిడి ఎగుమతులకు... కోతకు ముందు కోత తర్వాత చేపట్టాల్సిన శాస్త్రీయ పద్ధతులపై రైతులకు సరైన అవగాహన లేకపోవడం.

★ మామిడి ప్రాసెసింగ్ ద్వారా ఎగుమతి చే అధిక ఆదాయానికి కృషి చేయకపోవడం.

★ మామిడి సాగుచేసే ప్రాంతాల్లో ప్రాసెసింగ్ కేంద్రాలు, మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులో లేకపోవడం

★ విదేశాలకు ఎగుమతి చేసే మామిడికి కావాల్సిన నాణ్యతా ప్రమాణాల రైతులకు అవగాహన లేకపోవడం.

★ ఉత్తర భారతదేశ ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి రైలు సదుపాయం అన్ని ప్రాంతాలకు అందుబాటులో లేకపోవడం, లో భూయిష్టమైన రవాణా పద్ధతులు అవలంబించడం.

★ విదేశాలకు రవాణా చేయడానికి సరైనా కా విమానాలు అందుబాటులో లేకపోవడం, తద్వా రవాణా ఖర్చులు పెరిగిపోవడం.

మామిడి ఎగుమతి చేయడానికి అవసరమయే వాషింగ్, గ్రేడింగ్, రైపెనింగ్, ప్యాకింగ్ చే ప్రాసెసింగ్ కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత పరంగా ఆంధ్రప్రదేశ్ అగ్రి ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా నూజివీడులోనూ, చిత్తూరు జిల్లా తిరుపతిలో మాత్రమే రైతులకు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో పూర్తిగా అందుబాటులో లేవు.

★ మామిడి కోత అనంతరం ఎగుమతి చేసేందుకు అవసరమైన గ్రేడింగ్, ప్యాక్‌హౌస్, రైపెనింగ్ ఛాంబర్లు వంటి మౌలిక సదుపాయాలను రైతుస్థాయిలో రాయితీపై ఏర్పాటు చేసేందుకు మరింతగా ప్రోత్సహించాలి.

★ ఎగుమతులే లక్ష్యంగా అనువైన రకాల సాగును పెంచడానికి ప్రత్యేక విస్తరణ పథకాన్ని అభివృద్ధి చేసి రైతులను ప్రోత్సహించాలి.

★ అంతర్జాతీయంగా ఎగుమతుల్లో అధిక గిరాకీ ఉన్న ఎరుపు రకాలైన కెంట్ కిట్, టామీ అట్కిన్సన్ వంటి రకాలు మన ప్రాంతంలో అభివృద్ధి చేయడాని పరిశోధనాలు విస్తృతమవ్వాలి.

★ రైతులు, ఎగుమతిదారులకు దళారులు లేకుండా సమావేశం ఏర్పాటు చే ఎగుమతులకు వీలు కల్పించాలి.

★ తెలుగు రాష్ట్రాల్లో సాగవుతోన్న మామిడికి అంతర్జాతీయంగా ఉన్న గిరా ఎగుమతులకు ఉన్న అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలి.

ప్రభుత్వ పరంగా...

★ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అపెడా (అగ్రికల్చర్ ప్రాసెసడ్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ), వ్యవసాయ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యానశాఖ మరింత సమన్వయంతో, సహాయ సహకారాలతో మామిడి ఎగుమతుల అభివృద్ధి లక్ష్యంతో పనిచేయాలి.

★ ఎగుమతి, ప్రాసెసింగ్‌కు అనువైన రకాలను గుర్తించి, సాగు విస్తీర్ణాన్ని పెంచడం.

★ మామిడి ఎగుమతులు ప్రోత్సహించడానికి తెలుగు రాష్ట్రాల్లో సరైన ప్రాంతాలను గుర్తించి, రైతులను సమన్వయపరచి క్రాప్ కాలనీలను, క్రాప్ క్లస్టర్లను ఏర్పాటుచేసి, ఎగుమతులకు అనువైన నాణ్యతా ప్రమాణాలు, చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఎగుమతులకు అవసరమైన EUROGAP, GLOBALGAP, HACCP లాంటి ధృవీకరణ పత్రాలు ఇప్పించడానికి కృషి చేయాలి.

★ మామిడి నిల్వ గుణాన్ని, శక్తిని అభివృద్ధి చేయడానికి కావాల్సిన శాస్త్ర పరిశోధనలను విస్తృతపరచాలి.

★ మామిడి నాణ్యతను పెంచడం, తద్వారా ఎగుమతులను వృద్ధి చేయడం.

విదేశాల ఎగుమతికి...

★ విదేశాలకు మామిడి పండ్లను ఎగుమతి చేయాలంటే సాగులో సరైన యాజమాన్య పద్ధతులను చేపట్టి, నాణ్యతా ప్రమాణాలను పాటించాలి.

★ సాగులో సమగ్ర పోషక యాజమన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి యాజమాన్యంలో ఫర్టిగేషన్ లాంటి అధునాతన పద్ధతులను అవలంభించాలి.



★ మామిడిని ఆశించే పురుగులు, తెగుళ్ళకు పిచికారి చేసే రసాయన మందులు విదేశాల్లో నిషేధించినవి వాడరాదు. సింథటిక్ పైరిత్రాయిడ్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ పిచికారి చేయరాదు. వీలైనంత వరకు వృక్ష, జీవ సంబంధమైన, బొటానికల్ పెస్టిసైడ్స్, బయోపెస్టిసైడ్స్, బయో ఫంజిసైడ్స్‌లను వినియోగించాలి.

★ కాయలను సరైన పక్వదశలోనే కోయాలి. లేత కాయలను కోయరాదు. తొడిమె దగ్గర భుజాలు బాగా ఉబ్బినట్లు కనిపిస్తే కాయ తయారైనట్లు గుర్తించాలి.

★ కోసిన కాయలను సముద్రం ద్వారా ఓడలో రవాణా చేస్తే ఆకుపచ్చరంగు ఉన్నప్పుడే కోయాలి. విమానం ద్వారా అయితే కాయ పసుపు ఆకు పచ్చరంగుకు మారేప్పుడు కోయాలి.

★ కాయకోత తర్వాత వచ్చే తెగుళ్ళు, నష్టాన్ని అధిగమించడానికి నిపుణుల సలహా మేరకు సరైన చర్యలు చేపట్టాలి.

★ మామిడి కాయలు చెట్టుపై ఒకదానికొకటి గాలికి తాకుతూ గీసుకొనేలా ఉన్నప్పుడు చిరుకొమ్మలు, ఆకులు వంటి వాటిని కత్తిరించాలి. చెట్టులో రెండు కాయలు పక్కపక్కన తగులుతూ ఉంటే వాటిమధ్య మెత్తటి పేపరు పెట్టాలి.

★ కాయలకు ఎండపొడ నుంచి రక్షణకు 2 శాతం సున్నపు నీరు కాయలపై పిచికారి చేసి కోసిన తర్వాత చల్లటి నీటితో కడగాలి.

★ 250-500 గ్రా. పరిమాణమున్న కాయలు మాత్రమే ఎగుమతికి అనుకూలం.

★ గ్రేడింగ్, ప్యాకింగ్ సమయంలో ఒకే పరిమాణం గల కాయలను అట్ట పెట్టెల్లో ప్యాక్ చేయాలి.

★ మామిడిపండ్లలో పురుగు మందుల అవశేషాలు విదేశాలు అనుమతించిన

తం కంటే ఎక్కువ ఉండరాదు. అంతర్జాతీయ మార్కెట్లో పురుగు మందుల వశేషాల పరిమితిని ప్రకటించారు. విదేశాలకు ఎగుమతి చేసే పండ్లలో త్యధిక అవశేషాల పరిమితి (ఎం.ఆర్.ఎల్) నిర్ణయించిన పరిమితి కంటే క్కువ స్థాయిలో ఉండాలి.

★ మామిడిపై మందుల పిచికారికి, పంటకోతకు మధ్య విరామం ఒక్కో ందుకు ఒక్కోరకంగా ఉంటుంది. ఆ ప్రకారం విరామం ఇచ్చి కాయలను యడం ద్వారా పండ్లలో రసాయన అవశేషాలు లేకుండా చేయవచ్చు.

★ విదేశాలకు ఎగుమతి చేయాల్సిన కాయలను నియంత్రిత వాతావరణ ాంబర్ (సి.ఎ. ఛాంబర్) ప్రక్రియను, నిల్వ పద్ధతులను చేపడితే ఎగుమతి సే దేశపు నాణ్యతా ప్రమాణాలకు దీటుగా పండ్లను ఎగుమతి చేయవచ్చు.

★ ఎగుమతి చేయడానికి మామిడి కోతలో, కోత తర్వాత ఆచరించాల్సిన మీకృత యాజమాన్య పద్ధతులను విధిగా పాటించాలి.

★ మామిడి ఎగుమతులకు కృషి చేయడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వాణిజ్య రళిలో విస్తారంగా సాగులో ఉన్న మామిడి రైతులకు మరింత లాభసాటిగా ఉండటమే కాకుండా దేశానికి అధిక విదేశీ మారకద్రవ్యం ఆర్జించే అవ కాశముంది.

ఎన్నిరోజులు ఆగాలి

మందులు పిచికారి చేశాక పంట కోతకు మధ్య కనీస విరామం పాటించాలి. మోనోక్రోటోఫాస్, మిథైల్ డెమటాన్, డైమిథోయేట్, మిథైల్ పెరాథియాన్, ఫాసలోన్ మందులు చల్లినప్పుడు 15 రోజులు, హెక్సాకొనజోల్ వాడితే 18 రోజులు, ట్రైడిమార్ఫ్, ప్రొపికొనజోల్, డైనోక్యాప్ వాడితే 21 రోజులు, కాపర్ ఆక్సీక్లోరైడ్, కాపర్ హైడ్రాక్సైడ్ వాడినప్పుడు 42 రోజులు, కార్బెండాజిమ్ వాడితే 50 రోజులు, మాంకోజెబ్, జైరామ్ వాడినప్పుడు 66 రోజులు, క్వినాల్ఫాస్, డైక్లోరోవాస్, కార్బరిల్, మలాథియాన్ వాడితే 10 రోజులు, క్లోరోపైరిఫాస్ వాడినప్పుడు కనీసం 13 రోజులు ఆగిన తర్వాతే పనలు కోయాలి.

నిల్వలో...

నియంత్రిత వాతావరణ(సి.ఎ.) ఛాంబర్‌లో మామిడి కాయల నిల్వకు దిగువ చూపిన పద్ధతులు పాటించాలి. తాజాగా కోసిన ముదిరిన పచ్చికాయలను నీటితో శుభ్రపరచాలి. కాయలను 500 పి.పి.ఎం. ప్రోక్లోరాజ్ శిలీంద్రనాశనితో శుద్ధి చేయాలి. కాయలను 13 లేదా 8 డి.సెం.గ్రే. వద్ద ప్రీకూలింగ్ చేసి సి.ఎ. కంటైనర్‌లో నింపాలి. నిర్దిష్టమైన గాలి సరఫరా అయ్యేలా చూడాలి. 13 లేదా 8 డి.సెం.గ్రే. వద్ద నియంత్రిత వాతావరణంలో నిల్వచేసి సాధారణ వాతావరణంలో కాయలను పండించాలి.

ఎగుమతి కోసం...

మామిడి ఎగుమతికి, కోతలో సమీకృత యాజమాన్య పద్ధతులు పాటించాలి. సరైన పక్వదశలో, సరైన పద్ధతిలో, సరైన సమయంలో కాయలు కోయాలి. కోసిన కాయల్ని ప్యాక్‌హౌజ్‌కు రవాణా చేసి సొన కార్చాలి. తర్వాత నీటితో శుభ్రం చేసి కోత తర్వాత ఆశించే తెగుళ్ల నివారణకు 500 పి.పి.ఎం. బెన్‌లేట్ లేదా ప్రోక్లోరాజ్‌తో కాయలను శుద్ధి చేయాలి. తర్వాత కాయల్ని సైజుల వారీగా గ్రేడింగ్ చేసి, ప్యాకింగ్ చేయాలి. ప్రీ కూలింగ్ చేసి తక్కువ ఉష్ణోగ్రతలో నిల్వచేసి కంటైనర్లలో లోడింగ్ చేసి రవాణా చేయాలి. పరిపక్వదశకు చేరడానికి ఈ దశలోనే రైపనింగ్ చర్యలు చేపట్టి ఎగుమతి లేదా మార్కెటింగ్ చేయాలి...

దోనేపూడి చక్రపాణి
జిల్లా ఉద్యానశాఖ అధికారి,
మేడ్చల్

భారతదేశ వ్యవసాయం ప్రధానంగా రుతుపవనాలపై ఆధారపడి ఉంటుంది. వాతావరణంలో కలిగే మార్పుల వల్ల రుతుపవనాల్లో హెచ్చుతగ్గులు గమనిస్తున్నాం. దీనివల్ల పంటల దిగుబడిపై ప్రభావం ఏర్పడి ఆహారభద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ప్రతి ఏటా తీవ్రమైన వాతావరణ పరిస్థితులైన అధిక వర్షాలు, తుపానులు, పెనుగాలులు, వర్షాభావ పరిస్థితులు, అనావృష్టి, చలిగాలులు, మంచు కురవటం లాంటి పరిస్థితుల వల్ల పంటలు సరిగా పండక దిగుబడులు తగ్గిపోతున్నాయి. అనుకూల శీతోష్ణస్థితులతో పాటు నేలను, నీటిని సమర్థంగా వినియోగించుకొని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల తీవ్రతను తగ్గించి అనుకూల వాతావరణ పరిస్థితులను సద్వినియోగం చేసుకొని లాభాలు పొందాలి.

సాగు బాగుకు వాతావరణ ఆధారిత సలహాలు

సాగుదారులకు వాతావరణ సేవలు

దేశంలో ఉన్న వ్యవసాయదారులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలు నేరుగా తెలియజేయాలనే ఉద్దేశ్యంతో 1952లో భారత ప్రభుత్వ వాతావరణశాఖ అధ్వర్యంలో పుణె నగరంలో వ్యవసాయ వాతావరణ విభాగాన్ని ఏర్పాటుచేశారు. ఏకీకృత వ్యవసాయ వాతావరణ సమాచార సేవలు 2007 ఏప్రిల్ నుంచి మొదలయ్యాయి. ఈ సేవలను భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ.సి.ఎ.ఆర్), కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ మంత్రిత్వశాఖలు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఇతరసంస్థల సమన్వయంతో రైతులకు అందిస్తున్నారు.

వాతావరణ సలహాలను మూడు స్థాయిల్లో విడుదల చేస్తారు.

★ దేశస్థాయిలో జాతీయ వ్యవసాయ వాతావరణ సమాచార సలహా కేంద్రం, వ్యవసాయ వాతావరణ సమాచార విభాగం, జాతీయ వాతావరణ శాఖ, పుణె వారు విడుదల చేస్తారు.

★ రాష్ట్రస్థాయిలో నెలకొల్పిన ప్రాంతీయ వ్యవసాయ వాతావరణ కేంద్రాలు, రాష్ట్ర వాతావరణ కేంద్రాలు వాతావరణ సూచనలు ఇస్తాయి. ఇలాంటివి దేశంలో 23 ఉన్నాయి.

★ జిల్లా స్థాయిలో 130 క్షేత్రస్థాయి వ్యవసాయ వాతావరణ విభాగాలు సూచనలు ఇస్తాయి.

జిల్లా స్థాయి వ్యవసాయ వాతావరణ సలహా కేంద్రాలు రైతుల ఉపయోగార్థం ప్రకటనలను విడుదల చేస్తాయి. రాష్ట్రస్థాయి వ్యవసాయ వాతావరణ ప్రకటనలు విపులమైన సమాచారంతో కూడుకొని రాష్ట్రస్థాయి ప్రణాళికా రూపకర్తలకు ఉపయోగపడతాయి. ఉదాహరణకు రాష్ట్రస్థాయిలో పంటలపై వాతావరణ ప్రభావాన్ని పరిశీలించే వారికి, రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందుల తయారీదారులు, నీటి పారుదలశాఖ, విత్తనోత్పత్తి సంస్థలు, రవాణా వ్యాపారులు, ఉత్పాదకాలను సరఫరా చేసేవారికి ఈ ప్రకటనలు ఉపయోగకరంగా ఉంటాయి. జాతీయ వ్యవసాయ వాతావరణ సమాచార సలహా కేంద్రం వారి ప్రకటనలను జాతీయ స్థాయిలో వ్యవసాయ ప్రణాళికలు రూపొందించే వారికి, కేంద్రస్థాయిలో వ్యవసాయంపై వాతావరణ ప్రభావాన్ని పరిశీలించే వారికి (సి.డబ్ల్యు.డబ్ల్యు.జి), వ్యవసాయ, సహకారశాఖ, కేంద్ర వ్యవసాయశాఖ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నా సంబంధితశాఖల వారికి, ఇతర స్వచ్ఛంద సంస్థల ఉపయోగార్థం పంపుతారు.

సమాచారంలో ఉండే ముఖ్యాంశాలు

★ రాబోయే ఐదు రోజులకు సంబంధించిన వాతావరణ సమాచారం.

★ రైతులకు వ్యవసాయ సూచనలు.

★ రుతుపవనాలు మొదలైనప్పటి నుంచి ఖరీఫ్ పంటలు విత్తడం, నాటడం గురించిన సమాచార

MARK OF EXCELLENCE

వ్యాధి నిర్ధారణ, వైద్య చికిత్సల్లో అత్యుత్తమం.
నాణ్యతా ప్రమాణాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు..

NABL ACCREDITED · H-2015-0311 · 1014QAK69

మన రాజధానిలో..
అన్ని విభాగాలలో.. అన్ని వేళలా..
అత్యున్నత వైద్య సేవలు...

24/7

- క్రిటికల్ కేర్, యాక్సిడెంట్ & పాయిజనింగ్
- లివర్ & కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్
- మోకాళ్ళు మరియు తుంటి మార్పిడి
- ఆర్థోస్కోపి, వెన్నెముక సర్జరీలు
- హైరిస్క్ ప్రెగ్నెన్సీ & పెయిన్‌లెస్ డెలివరి
- విషజ్వరాలు, డయాబెటిస్, థైరాయిడ్
- కార్డియాలజీ & కార్డియోథొరాసిక్ సర్జరీ
- ఎలక్ట్రోఫిజియాలజి, 3డి మ్యాపింగ్, రేడియోఫ్రీక్వెన్సీ ట్రీట్‌మెంట్
- న్యూరోసర్జరీ - మెదడు & వెన్నుముక సర్జరీ
- న్యూరాలజీ - మూర్ఛ (Fits), మెదడు వ్యాధులు
- మూత్రపిండ, మూత్రకోశ వ్యాధుల చికిత్స
- డయాలసిస్, సి.ఆర్.ఆర్.టి.
- లివర్, జీర్ణకోశ వ్యాధుల చికిత్స, ఎండోస్కోపి, ఇ.ఆర్.సి.పి.
- లాపరోస్కోపి సర్జరీ
- ఆస్తమా & ఊపిరితిత్తుల వ్యాధులకు చికిత్స, బ్రాంకోస్కోపి

- ✓ 50కి పైగా అనుభవజ్ఞులైన వైద్యులు
- ✓ 25కి పైగా వైద్య విభాగాలు
- ✓ లాబొరేటరీ & బ్లడ్ బ్యాంక్
- ✓ 4 లామినార్ ఫ్లో థియేటర్స్
- ✓ క్యాథ్‌ల్యాబ్, IVUS, FFR, ROTA, EP Lab, 3D Mapping
- ✓ In house CT, MRI
- ✓ NTR వైద్యసేవ, EHS, CGHS, రైల్వేస్ అన్ని ఇన్స్యూరెన్స్ కంపెనీలు & టి.పి.ఎ.లు

వివరముల కొరకు సంప్రదించండి : **9603 929292, 9603 959595**

FOCUS ADS

ఆయుష్ హాస్పిటల్స్

Opp. NTR హెల్త్ యూనివర్సిటీ
రింగ్‌రోడ్, విజయవాడ.
✆ 0866-2541414

www.aayushhospitals.com

మివ్వడం. ★ నేలలో నిల్వ ఉన్న తేమను ఆధారంగా చేసుకొని రబీలో విత్త వలసిన పంటల సమాచారం. ★ గాలులు వీచే పరిస్థితులననుసరించి క్రిమిసంహారక మందులు పిచికారి చేయటం. ★ వర్షతీవ్రతను బట్టి రసాయన ఎరువులను ఎప్పుడు వేయాలో నిర్ణయించడం. ★ వాతావరణ పరిస్థితులనుసరించి పంటలకు వచ్చే కీటకాలు, తెగుళ్ళను ఊహించి తెలియజేయడం. ముందుజాగ్రత్త చర్యలను సూచించడం. ★ పంటలు బాగా పెరిగి అభివృద్ధి చెందడానికి వీలుగా కలుపు తీయడం, పొలంలో అధికంగా ఉన్న మొక్కలను తీసి పలుచన చేసే సమయాలను నిర్దేశించడం. ★ పంటకు అత్యంత కీలకదశలో ఎప్పుడు నీటి తడులివ్వాలో తెలపడం. ★ వాతావరణ పరిస్థితులననుసరించి పంటలకు ఎంత నీటిని, ఎప్పుడెప్పుడు ఇవ్వాలో తెలియజేయడం. ★ పంటకోత, నూర్పే సమయాన్ని నిర్దేశించడం.

జాతీయ వాతావరణ శాఖవారు దేశంలోని 612 జిల్లాల్లో జిల్లాస్థాయి వరకు ముందస్తు వాతావరణ సూచనలు ఇవ్వడాన్ని 2008 నుంచి ప్రారంభించారు. ఈ సమాచారం రాబోయే ఐదురోజుల్లో వాతావరణంలో వచ్చే మార్పులను తెలిసే విధంగా ఇస్తున్నారు. ఇందుకుగాను ఏడు అంశాలను గుర్తించి వాటి సమాచారాన్ని అందిస్తున్నారు. అవి వర్షపాతం, గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు, గాలివేగం, గాలిదిశ, గాలిలోని తేమ, మబ్బులకు సంబంధించిన సమాచారం, దీనికి తోడుగా ఈ వారం రోజుల్లో కురిసే వర్షపాత సమాచారాన్ని కూడా ఇస్తున్నారు. న్యూఢిల్లీలో ఉన్న వాతావరణశాఖ 'మల్టీమోడల్ ఎన్‌సంబుల్' అనే పద్ధతిని ఉపయోగించి ఈ అంశాలకు సంబంధించిన విషయాలను ఇస్తారు. ఈ 'మల్టీ మోడల్ ఎన్‌సంబుల్' అమలు చేయడం కోసం దేశవిదేశాల్లో లభించే వివిధ నమూనాలను వినియోగించుకొంటారు.

సమాచార వ్యాప్తికి విధానాల రూపకల్పన

★ సాంకేతిక సమాచార శాఖవారు దేశవ్యాప్తంగా పౌరసేవల నిమిత్తం'ఐసీటీ' లను గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఒక లక్ష 'కామన్ సర్వీస్ సెంటర్ల'ను నెలకొల్పాలని, ఆ సెంటర్ల ద్వారా గ్రామీణులకు కావాల్సిన సేవలను అందించాలని నిర్ణయించారు. వ్యవసాయ వాతావరణ సేవలను కూడా ఈ కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా అందించాలని ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

★ భారత ప్రభుత్వ వ్యవసాయశాఖ ఇప్పటికే అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ పథకాన్ని చాలా జిల్లాల్లో అమలు పరుస్తోంది.

తెలుగు రాష్ట్రాల్లో సేవలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు 1993లో రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మొదలుపెట్టారు. క్రమక్రమంగా ఉమ్మడి రాష్ట్రంలోని ఏడు వ్యవసాయ వాతావరణ మండలాలకు విస్తరించడం జరిగింది.

తెలంగాణలో

దక్షిణ తెలంగాణ మండలంలో వ్యవసాయ పరిశోధన స్థానం, రాజేంద్రనగర్‌లో వాతావరణ కేంద్రం ఉంది. ఈ కేంద్రం ద్వారా రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సూర్యాపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, జనగాం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, వరంగల్ రూరల్, వికారాబాద్, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాలకు సమాచారం అందిస్తోంది.

ఉత్తర తెలంగాణ మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం జగిత్యాలలో ఉన్న కేంద్రం ద్వారా ఆదిలాబాద్, పెద్దపల్లి, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ అర్బన్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, ఖమ్మం జిల్లాలకు సమాచారం అందిస్తోంది.

సమాచారం అందించే మార్గాలు

వ్యవసాయ వాతావరణ సలహాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా జన బాహుళ్యంలోకి తీసుకెళతారు. అవి...

★ ఆకాశవాణి, దూరదర్శన్.

★ వార్తా పత్రికలు. ★ అంతర్జాలం.

★ భారత వ్యవసాయ పరిశోధనా మండలి, దాని అనుబంధ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విస్తరణశాఖ, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ.

★ కృషివిజ్ఞాన కేంద్రాలు.

★ ఏరువాక కేంద్రాలు.

★ ఎస్.ఎమ్.ఎస్ (సంక్షిప్త సమాచార సేవ).

ఆంధ్రప్రదేశ్‌లో

ఉత్తరకోస్తా మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లిలో వాతావరణ కేంద్రం ఉంది. ఈ కేంద్రం ద్వారా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు సమాచారం అందిస్తోంది.

కృష్ణ గోదావరి మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం లాం, గుంటూరులో ఉంది. ఈ కేంద్రం ద్వారా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సమాచారం అందిస్తోంది.

దక్షిణ మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, తిరుపతిలో ఉంది. ఈ కేంద్రం ద్వారా నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు సమాచారం అందిస్తోంది.

తక్కువ వర్షపాత మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం అనంతపురంలో ఉంది. ఈ కేంద్రం ద్వారా కడప జిల్లాలోని కొంత భాగానికి అనంతపురం, కర్నూలు జిల్లాలకు సమాచారం అందిస్తోంది.

ఎత్తయిన పర్వత ప్రాంతం మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, చింతపల్లిలో ఉంది. ఈ కేంద్రం ద్వారా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరిలోని పర్వత ప్రాంతాలకు సమాచారం అందిస్తోంది.

పైన తెలిపిన కేంద్రాల ద్వారా రెండు రాష్ట్రాల్లోని రైతులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను ప్రతి మంగళ, శుక్రవారాల్లో వివిధ మాధ్యమాల ద్వారా అందజేస్తారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే రెండు కేంద్రాల ద్వారా ప్రతిసారి 8 లక్షల సంక్షిప్త సందేశాల(ఎస్.ఎమ్.ఎస్) రూపంలో రైతులకు సమాచారాన్ని అందజేయడం జరుగుతుంది.

వాతావరణాధారిత వ్యవసాయ సలహాల వల్ల రైతులకు ఒక ఎకరానికి దాదాపు రూ.2000 వరకు లాభం చేకూరుతుంది. వీటిని పాటించడం వల్ల రైతులు సరైన సమయంలో విత్తుకోవడం, పురుగులు, తెగుళ్ళ మందులను ఖచ్చితమైన మోతాదులో వాడటం వల్ల పురుగుమందులపై ఖర్చు ఆదా అయి, దిగుబడి కూడా పెరుగుతుంది. కావున రెండు తెలుగురాష్ట్రాల్లోని రైతులు ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో అందజేసే వాతావరణాధారిత వ్యవసాయ సలహాలు పాటించి వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకొని పర్యావరణాన్ని కాపాడుతూ దిగుబడి పెంచుకొని నికరాదాయాన్ని పెంచుకోవాలి...



డా. జి.శ్రీనివాస్,
వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం,
రాజేంద్రనగర్.

A

దిగుబడి పెంచే దిశగా వేరుసెనగ పరిశోధనలు

వేరుసెనగ ప్రధాన నూనెగింజల పంట. ప్రపంచంలో మొత్తం 247.3 లక్షల హెక్టార్లలో సాగవుతుండగా భారత్, చైనా దేశాల్లోనే 40 శాతం పండిస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 50 శాతం విస్తీర్ణం ఉండగా, 30శాతం ఉత్పత్తి జరుగుతోంది. కేవలం చైనాలోనే 40 శాతం ఉత్పత్తి జరుగుతుంది. చైనాలో 46 ల. హె.లలో సాగై, 165 ల.ట. ఉత్పత్తవుతోంది. తర్వాత భారత్ 45.5 ల.హె.లలో, 67.7 ల.ట. ఉత్పత్తితో రెండోస్థానంలో ఉంది. హెక్టారుకు చైనాలో సగటు దిగుబడి 3590 కిలోలు కాగా మనదేశంలో 1486 కిలోలు మాత్రమే ఉంది. అమెరికాలో విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నప్పటికీ సగటు దిగుబడి అన్ని దేశాలకంటే అత్యధికంగా 4310 కిలోలు ఉంది.

ఆంధ్రప్రదేశ్ వేరుసెనగ విస్తీర్ణంలో గుజరాత్ (14.14 ల.హె.) తర్వాత ద్వితీయస్థానం (7.75 ల.హె.)లో ఉన్నప్పటికీ, ఉత్పత్తిలో గుజరాత్ (23.58 ల.ట.), రాజస్తాన్ (10.56 ల.ట.), తమిళనాడు (8.82 ల.ట.) తర్వాత నాలుగోస్థానం (8.02 ల.ట.)లో ఉంది. దేశంలో పండించే వేరుసెనగలో 80 శాతానికి పైగా 5 రాష్ట్రాలు, గుజరాత్ (40 శాతం), ఆంధ్రప్రదేశ్ (12శాతం), తమిళనాడు (12 శాతం), రాజస్థాన్ (13 శాతం), కర్ణాటకల(7శాతం) నుంచే వస్తోంది. తెలంగాణలో సుమారు 2 ల.హె.లో ప్రధానంగా యాసంగిలో ఉమ్మడి మహబూబ్‌నగర్, వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో వేరుసెనగ సాగుచేస్తారు.

దిగుబడులు తక్కువ

ఆంధ్రప్రదేశ్‌లో 88 శాతం ఖరీఫ్‌లో(జులై-అక్టోబర్) వర్షాధారంగానే పండించడం తక్కువ సగటు దిగుబడికి ప్రధాన కారణం. ఈ కాలంలో చీడపీడల బెడద కూడా ఎక్కువ. కలుపు సమస్య, వర్షాల అనిశ్చితి కారణంగా రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టకపోవడం కూడా కారణాలు. సాధారణంగా ఖరీఫ్‌లో దిగుబడి సామర్థ్యం కూడా తక్కువగానే

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం
సింహాచలం, విశాఖపట్నం- 530028

శ్రీ సింహాద్రినాథ నిత్య అన్నదాన పథకము: శ్రీ స్వామి దర్శనమునకు విచ్చేయు భక్తులకు ప్రతినిత్యం సింహాచలం కొండపైన ఉచిత అన్నప్రసాద వితరణ చేయుట జరుగుచున్నది. భక్తులు నిత్యాన్నదాన పథకంలో చేరుటకుగాను సభ్యత్వమునకై భాగస్వాములుగా చేరుటకుగాను రూ. 1,116/- లు మరియు ఆపైబడి సొమ్మును విరాళములు సమర్పించవలసినదిగా కోరడమైనది.
పైన తెలియజేసిన పథకములకు విరాళములు ఇచ్చు భక్తులు కార్యనిర్వహణాధికారి, సింహాచలం దేవస్థానం, సింహాచలం పేరున డ్రాఫ్టు లేదా చెక్కు/ నగదు రూపములో విరాళములు చెల్లించి పై పథకంలో దాతలుగా భాగస్వాములై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేయుచున్నాము.

గోసంరక్షణ పథకము: ఈ దేవస్థానముచే భక్తులు సమర్పించిన గోవుల సంరక్షణకై ఈ దేవసానం సింహాచలం నుండి హనుమంతవాక వెళ్ళు మార్గం గోశాల ఏర్పాటు చేసి గోవుల సంరక్షణ చేయుట జరుగుతున్నది. భక్తులు గో సంరక్షణ పథకంలో సభ్యత్వంనకు భాగస్వాములుగా చేరుటకు రూ. 1,116/- లు ఆపైబడిన సొమ్మును విరాళములు సమర్పించవలసినదిగా కోరడమైనది.

శ్రీ ప్రహ్లాద ప్రకృతి చికిత్సాలయం: సింహాచలం దేవస్థానముచే సామాన్య ప్రజల అవసరముల దృష్ట్యా మధుమేహం ఇతర అనారోగ్యములకు తక్కువ ఖర్చుతో చికిత్స చేయుటకు సింహాచలం నుండి హనుమంతవాక వెళ్ళు మార్గంలో కృష్ణాపురం వద్ద దేవస్థానం నూతన గోశాల ప్రాంగణంలో సింహాచల దేవస్థానం మరియు బెంగుళూరు వారి స్వామి వివేకానంద యోగ అనుసంధాన సంస్థ (SVYAS) తేది. 16-06-2018 నుండి ప్రహ్లాద ప్రకృతి చికిత్సాలయం ప్రారంభించుట జరిగినది. చికిత్స ఖర్చులకుగాను నామమాత్రమే ఛార్జీలు వసూలు చేయుట జరుగుచున్నది. మరియు రోగులకు Inpatient- Out patient సదుపాయములు కూడా కల్పించుట జరిగినది.

శ్రీ సింహాద్రినాథుని కరుణా కటాక్షములు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండుగాక. మరిన్ని వివరాలకు...

కోడూరి రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి

పూసపాటి అశోక్ గజపతిరాజు (అనువంశిక ధర్మకర్త)

ఉంటుంది. అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లో దాదాపు 97 శాతం వర్షాధారంగానే పండిస్తున్నారు. గతకొన్నేళ్లుగా మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, పంట క్లిష్టదశల్లో సరైన వర్షపాతం లేక పంట దిగుబడులు బాగా తగ్గిపోయాయి. తద్వారా సగటు దిగుబడులు పూర్తిగా దెబ్బతింటున్నాయి. వేరుసెనగలో ఊడలు భూమిలోకి దిగే దశ నుంచి కాయ తయారయ్యే దశవరకు భూమిలో తగినంత తేమ అవసరం. అంటే సెప్టెంబర్, అక్టోబర్ మాసాలు చాలా కీలకం. ఈ దశలో పదిరోజులకోసారి కనీసం 10-20 మి.మీ. వర్షం పడితే హెక్టారు సగటు దిగుబడి 1000 కిలోలుగా నమోదవుతుంది. ఈ దశల్లో సరైన వర్షం కురవక పంటదెబ్బతిని, తద్వారా రాష్ట్ర, దేశసగటు దిగుబడులు దెబ్బతింటున్నాయి. అందువల్లనే రాష్ట్రం విస్తీర్ణంలో రెండోస్థానంలో ఉన్నప్పటికీ, దిగుబడిలో నాలుగో స్థానంలో ఉంది.

పరిశోధనలు...

దిగుబడులు పెంచుకోడానికి రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో వేరుసెనగపై పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిలో ముఖ్యమైనవి...తక్కువ వర్షపాతంతో అధిక దిగుబడినివ్వగల, బెట్టను తట్టుకునే నూతన రకాలను అభివృద్ధి చేయడం, వర్షపు నీటిని సమర్థంగా వినియోగించుకోవడం, భూమిలో తేమ ఎక్కువ రోజులు నిలిచేలా చేయడం. రైతులు ప్రస్తుతం ఎక్కువగా కదిరి-6, నారాయణి, TAG-24, TG-37, పొలాచి రెడ్, ICGV-91114, ధరణి, కదిరి-9 రకాలు సాగుచేస్తున్నారు. రాయలసీమలోని అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 70 శాతం పైగా కదిరి-6 సాగవుతుండగా, చిత్తూరు, కడప జిల్లాల్లో కదిరి-6తో పాటు నారాయణి, ధరణి, TAG-24 రకాలు సాగవుతున్నాయి. కోస్తా ప్రాంతంలో ఎక్కువగా TAG-24 సాగులో ఉంది. ఎక్కువగా సాగవుతున్న కదిరి-6, నారాయణి రకాలు బెట్టను ఏమాత్రం తట్టుకోలేవు. కదిరి-6 రకానికి దాని గింజనాణ్యత వల్ల మార్కెట్లో మంచిగిరాకీ ఉంది. రైతులు ఎక్కువగా ఈ రకాన్ని సాగుచేయడానికి ఇష్టపడుతున్నారు. కదిరి-6 కంటే బాగా బెట్టను తట్టుకుని అధిక దిగుబడినివ్వగల కదిరి-9, కదిరి హరితాంధ్ర, కదిరి అమరావతి లాంటిరకాలు కదిరి పరిశోధనా స్థానంలో అందుబాటులో ఉన్నప్పటికీ, వీటి గింజనాణ్యత దృష్ట్యా మార్కెట్లో సరైన ధర లేకపోవడం వల్ల కొనుగోలుదారులు ముందుకు రావడం లేదు. ఈ రకాల పంటకాలం, ఎక్కువుండటం వల్ల (కదిరి-6, ధరణి, TAG-24 కంటే రెండు నుంచి మూడువారాలు ఎక్కువ) రైతులు వీటిని సాగుచేయడానికి ముందుకు రావడం లేదు. కదిరి-9, కదిరి హరితాంధ్ర, అమరావతి రకాల పంటకాలం ఎక్కువైనప్పటికీ, ఖరీఫ్‌లో వర్షాధారంగా బెట్టను తట్టుకుని మంచి దిగుబడినిస్తాయి. ఈ రకాలు రసంపీల్చే పురుగులు, ఆకుమచ్చ కాండంకుళ్ళు తెగుళ్లను, కొంతవరకు వైరస్‌తెగుళ్లను కూడా తట్టుకుంటాయి. ఈ రకాలను రైతులు సాగుచేసుకుంటే దిగుబడి పెరిగి, సగటు ఉత్పాదకత పెరుగుతుంది. ధరణి రకం కూడా బెట్టను తట్టుకుని మంచి దిగుబడినిస్తుంది. అయితే రైతాంగం కోరినట్లుగా కదిరి-6 లాగా 105-110 పంటకాలం కలిగి, మార్కెట్లో గిరాకీ ఉండేలా కదిరి-6ను అభివృద్ధిచేసి బెట్టను, చీడపీడలను తట్టుకునే రకాల రూపకల్పన దిశగా పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం కదిరి-1812 రకం చిరుసంచుల దశలో ఉంది. ఇది కదిరి-6 లాగా మంచి గింజనాణ్యత కలిగి ఉంది. కదిరి-6కు ప్రత్యామ్నాయంగా రాబోయే రోజుల్లో రైతుల మనసు గెలుచుకోగలదని భావిస్తున్నాం. కదిరి-9, హరితాంధ్ర, అమరావతి రకాల పంటకాలం ఎక్కువగా ఉంది. కాబట్టి ఖరీఫ్‌లో వర్షాధారంగా పంటకాలంలో వర్షాలు కాస్త ఆలస్యమైనా నిలదొక్కుకొని కనీస దిగుబడినిస్తాయి. కాని రైతులు త్వరగా కోతకొచ్చే రకాలను కోరుతున్నారు. ఈ స్వల్పకాలిక రకాలు పంటకాలంలో వర్షాలు కాస్త ఆలస్యమైనా పంట దెబ్బతింటుంది. అందువల్లనే మన సగటు దిగుబడులు చాలా తగ్గిపోతున్నాయి. వ్యవసాయశాఖ కూడా ఈ రకాలను రైతాంగానికి అందించే దిశగా ప్రయత్నం చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. ప్రస్తుతం, కదిరి, తిరుపతి పరిశోధనా స్థానాల్లో వేరుసెనగ దిగుబడికి ప్రతిబంధకాలైన ఆకుముడత, తామర పురుగులు, పచ్చదీపపు పురుగులు, వేరుకుళ్లు, కాండం కుళ్ళు, బూజు, కాండం కుళ్ళు వైరస్ తెగులు మొదలగు వాటిని తట్టుకునే రకాల తయారీ దిశలో పరిశోధనలు జరుగుతున్నాయి. జన్యుమార్పిడి పద్ధతులతో వైరస్ తెగుళ్లను పూర్తిగా తట్టుకునే రకాల అభివృద్ధిపై కూడా ప్రస్తుతం తిరుపతి, ఇక్రిశాట్, గుజరాత్‌లోని జునాఘడ్‌లలో పరిశోధనలు జరుగుతున్నాయి. వీటి ఫలితాలు పొందడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. సూక్ష్మ సాంకేతిక పరిజ్ఞానం నానోటెక్నాలజీతో కూడా వేరుసెనగ దిగుబడులు పెంచడానికి తిరుపతిలో పరిశోధనలు జరుగుతున్నాయి.

వర్షపు నీటి సద్వినియోగం

వేరుసెనగను వర్షాధారంగానే ఎక్కువగా పండిస్తున్నారు. కేవలం రకాల మార్పే కాకుండా, వర్షపునీటిని సమర్థంగా వినియోగించుకుని దిగుబడులు పెంచుకోవాలి. పొలాల్లో వర్షపు నీటికుంటలు ఏర్పాటు చేసుకుని వర్షపునీటిని నిల్వ ఉంచుకుని, బెట్టపరిస్థితుల్లో ఒకటి లేదా రెండు తడులిచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలి. అంతేకాకుండా భూమిలో తేమ నిల్వఉండే విధంగా లోతుదుక్కులు చేసుకోవడం, పశువుల ఎరువు వేసుకోవడం, తేమ తొందరగా ఆరిపోకుండా వేరుసెనగ పొట్టు వేసుకోవాలి. దీనికోసం తేమను నిలుపుకునే విధంగా సమగ్ర యాజమాన్యం చేయాలి. రాష్ట్రంలో రబీలో నీటివసతి కింద వేరుసెనగను చాలా తక్కువ విస్తీర్ణంలో (0.93 ల.హె.) పండిస్తున్నారు. రబీలో పంట ఉత్పాదకత చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి, ఈ కాలంలో వేరుసెనగ విస్తీర్ణం పెంచడానికి ప్రయత్నించాలి. దీనిద్వారా వర్షాధార పంట వల్ల తగ్గిన ఉత్పాదకతను భర్తీ చేసుకోవచ్చు. నీటివసతి కింద పండించిన వేరుసెనగలో అఫ్లోటాక్సిన్ విషపదార్థం చాలా తక్కువగా ఉండటం వల్ల విదేశాలకు ఎగుమతి చేయడానికి సరిపడా నాణ్యత కలిగి ఉంటుంది. తద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించవచ్చు. ప్రస్తుతం దేశం నుంచి రూ. 8600 కోట్ల విలువ కలిగిన 4.5 ల. టన్నుల వేరుసెనగ, దాని ఉపఉత్పత్తులు విదేశాలకు ఎగుమతవుతున్నాయి. ఎగుమతుల్ని ఇంకా పెంచాలంటే నీటివసతి కింద వేరుసెనగను ఎక్కువగా పండించాలి...

డా. డి.సంపత్ కుమార్, ప్రధాన శాస్త్రవేత్త,
వ్యవసాయ పరిశోధనా స్థానం,
కదిరి, అనంతపురం జిల్లా

గత 6 సం॥లుగా ఉత్తరాంధ్ర రైతుసోదరులకు అంతర్జాతీయ వ్యవసాయ పరికారాలను అందిస్తున్న "శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజెస్" వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్:
- ఫాల్కన్ పంప్స్ & ఫాల్కన్ గార్డెన్ టూల్స్
- సరోవర్ డీజల్ పంప్స్ సెట్స్ & జెనరేటర్స్
- ఉషా ఆయిల్ ఇంజన్స్
- కిసాన్ క్రాఫ్ట్ స్ప్రేయర్స్, బ్రష్ కట్టర్స్
- ఒలియో మేక్ బ్రష్ కట్టర్స్ & లాన్ మూవర్స్
- విధాత డీజల్ జనరేటర్స్ & చాప్ కట్టర్స్, పి.టి.ఓ. జనరేటర్స్

ఎక్చేంజ్ ఆఫర్
మీ వద్ద ఏమైన పాత పంప్‌సెట్స్ ఉంటే ఎక్చేంజ్ చేసుకోవచ్చును

శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజెస్
31-33-102, షాప్ నెం: సి-2, లీలామహల్ థియేటర్ ఎదురుగా, డాబాగార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 8008263189

ओएनजीसी
ONGC
కాకినాడ
स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर
"ఇంధన సమృద్ధి తో
దేశాభ్యుదయం"
ఓఎన్‌జిసి వారి
సామాజిక బాధ్యత
జీవితాన్ని పాడిసిపట్టే
అద్భుత ప్రయత్నం
www.ongcindia.com
విద్యా శిక్షణ ◆ వైద్య, ఆరోగ్య రక్షణ ◆ జీవనోపాధి కల్పన ◆ దివ్యాంగులకు చేయూత ◆ పర్యావరణ & పరిశుభ్రతా పరిరక్షణ ◆ క్రీడల అభివృద్ధి
అన్వేషణ | ఉత్పత్తి | శుద్ధిచేయుట | అమ్మకము | పునరుత్పత్తులు

వ్యవసాయం నిస్సారం

స్వాతంత్ర్యం సిద్ధించి 72 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ 65 కోట్లమంది వ్యవసాయంపై ఆధారపడిన రైతులు ఆర్థికంగా వెనుకబడి ఉండటంతో పాటు వారికి సరైన సామాజిక గుర్తింపు లేదు. ఫలితంగా భారత ఆర్థికవ్యవస్థ కూడా కుంటుపడింది.

స్వేచ్ఛావాణిజ్య విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత సంఘటి రంగాలైన పారిశ్రామిక, సేవారంగాలు ఎంతో అభివృద్ధి చెందాయి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ రంగాల్లో పెట్టుబడులకు అనుమతించడం ఎగుమతి ప్రోత్సాహకాలు అందించడంతో ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడుతోంది. కానీ దీనికి పూర్తి భిన్నంగా వ్యవసాయరంగం దేశంలో పూర్తిగా చతికిలపడింది. అనేక సమస్యలతో పాటు ప్రభుత్వాల అసంబద్ధ విధానాలతో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. సాగురంగంలో శాస్త్రీయ పరిజ్ఞానం, పెట్టుబడులకు అనే అడ్డంకులు కలిగించారు. దీనివల్ల ప్రపంచ దేశాలతో పోల్చితే భారత రైతులు ఆర్థికంగా బాగా వెనుకబడిపోయారు.

వ్యవసాయం పట్ల చిన్నచూపు

చిన్నకమతాల వల్ల వ్యవసాయం లాభసాటిగా లేదని అనేకమంది ఆర్థికవేత్తల అభిప్రాయంతో 1960 నుంచి కేంద్రంలో ఉన్న ప్రభుత్వాల వ్యవసాయానికి అవసరమైన సాంకేతిక, ఆర్థిక ప్రోత్సాహం అంతగా ఇవ్వడం లేదు. స్వాతంత్ర్యం లభించి ఇన్నేళ్లు గడిచినా నేటికి 59 శాతం మంది రైతులు వర్షాలపై ఆధారపడి సాగుచేస్తున్నారు. ఇప్పటికీ 90 శాతం రైతులకు సాగులో సలహాలిచ్చేందుకు నిపుణులు అందుబాటులో లేరు రైతులకిచ్చే పంటరుణాలు 40 శాతాన్ని మించడం లేదు. పంటల బీమా అమలులోనూ అనేక లోపాలున్నాయి. ఎగుమతులు, దిగుమతుల విధానాలు కూడా రైతులకు అనుకూలంగా లేవు. దీనికి చక్కటి ఉదాహరణ... 2017-18లో దేశంలో రైతులు పండించిన నూనెగింజలు పప్పుధాన్యాలను కొనుగోలు చేసేవారులేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం రూ.70 వేల కోట్ల విలువైన వంటనూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకొంది. ఇందులో 30 శాతం జన్యుపంటలైన సోయా, ఆవాల నూనెలను బ్రెజిల్, అమెరికా కెనడా దేశాల నుంచి దిగుమతి చేసుకుంది. అదే భారత రైతుల జన్యుమార్పిడి పంటలను ఉత్పత్తి చేసేందుకు మాత్రం ప్రభుత్వం అనుమతివ్వడం లేదు.

యాంత్రీకరణ పెరగాలి

వ్యవసాయంలో రోజురోజుకు కూలీల కొరత పెరుగుతోంది. దీనిని అధిగమించాలంటే యాంత్రీకరణ తప్పనిసరి. అలానే రైతుకు సాగు గిట్టుబాటు కావాలంటే డా.ఎం.ఎస్.స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. అప్పుడే రైతులు వ్యవసాయంలో నిలదొక్కుకుంటారు. 2050 నాటికి భారత జనాభా 150 కోట్లకు చేరుకోనుందని అంచనా. ఇంతమంది జనాభాకు కావాల్సిన ఆహారం, పరిశ్రమలకు కావాల్సిన ముడిసరుకులు సరఫరా చేయడానికి రైతులు సాగులో ఆధునిక పద్ధతులను అనుసరించాల్సిన అవసరముంది. అందులో భాగంగా జన్యుమార్పిడి పరిజ్ఞానాన్ని వినియోగించడం, వ్యవసాయాన్ని పూర్తిగా యాంత్రీకరణ చేయడం, ప్రైవేటు పెట్టుబడులను సాగులోకి అనుమతించడం, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థల ద్వారా నీటి పంపిణీ వంటివి చేయాల్సిన అవసరముంది. పారిశ్రామిక, సేవారంగాల్లో భారత్ ఇతర దేశాల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధిస్తోంది. కానీ వ్యవసాయరంగంలో అనేక కారణాల వల్ల సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులు అందటం లేదు. ఈ విషయంలో విధానకర్తల ఆలోచనతో పాటు, మేధావులు, ప్రసార మాధ్యమాలు రైతుల అభివృద్ధికి కృషిచేయాలి.

సాగుకు ప్రత్యేక సాయం కావాలి

ప్రస్తుతమున్న విధానాలతో వ్యవసాయంతో రైతులు అభివృద్ధి చెంద

అవకాశం లేదు. అందువల్ల సాగురంగానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌తో పాటు, సంబంధిత శాఖల సహాయంతో వ్యవసాయాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలి. రైతులు సంఘటితరంగాలతో సమానంగా ఆదాయం పొందడానికి అవసరమైన వసతులను ప్రభుత్వం కల్పించాలి. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని దేశఆర్థిక విధానానికి కొత్తరూపు కల్పించాలి. ఇలా చేస్తేనే సాగు మనగలిగి, గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకుంటాయని ఆశిద్దాం.

అన్నదాత మాసపత్రిక స్వర్ణోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రైతాంగం తరపున, వ్యక్తిగతంగా శుభాకాంక్షలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేలాదిమంది అభ్యుదయ రైతులుగా గుర్తింపు పొందటానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం, అధికంగా పంటలు పండించే విధానాలు, పండిన పంటను లాభసాటిగా అమ్ముకోవడం, ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయడం, వినూత్న సాగుపద్ధతిలో సమాచారాన్ని అన్నదాత అందజేస్తోంది. గత ఏడాది కాలంగా, అన్నదాత పత్రిక మరింత ఆకర్షణీయంగా వస్తున్నదనడంలో ఎలాంటి సందేహం లేదు...

పెద్దిరెడ్డి చెంగల్‌రెడ్డి, ముఖ్య సలహాదారు,
అఖిల భారత రైతుసంఘాల సమాఖ్య,
హైదరాబాద్

జీడిమామిడితో

విలువ ఆధారిత ఉత్పత్తులు

జీడిమామిడిని మనదేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబంగ రాష్ట్రాల్లో దాదాపు 60 రకాలను పండిస్తున్నారు. సాధారణంగా జీడిమామిడి పండ్లు ఫిబ్రవరి నుంచి మే మసాల్లో దొరుకుతాయి. గిరిజన ప్రాంతాల్లో జీడిగింజల ఉత్పత్తికోసం మాత్రమే జీడిపంట సాగవుతుంది. జీడిగింజ కంటే 8 నుంచి 10 రెట్లు పెద్దగా ఉండి జీడిమామిడి పండు మాత్రం వృథాగా తోటల్లోనే మిగిలిపోతుంది. మంచిరంగు, పరిమాణం, పోషక విలువలు కలిగి ఉన్నప్పటికీ ఘాటైన వాసనతో పాటు తినగానే గొంతులో ఒగరుగా ఉండటం వల్ల ఈ పండును తినడానికి ఎక్కువమంది ఇష్టపడరు.

అనేక పోషకాలు

ప్రతి 100గ్రా. జీడిమామిడి పండ్లలో 86.3 గ్రా. తేమ, 0.2 గ్రా. మాంసకృత్తులు, 0.1గ్రా. కొవ్వు, 0.2 నుంచి గ్రా. ఖనిజ లవణాలు, 0.9గ్రా. పీచు పదార్థం, 12.3గ్రా. కార్బొహైడ్రేట్స్, 51 కిలో కేలరీల శక్తి, 10 మి.గ్రా. కాల్షియం, 0.2 మి.గ్రా. ఇనుము లభిస్తాయి.

★ ఈ పండ్లలో భాస్వరం, పొటాషియం, విటమిన్ సి, పాలిఫినాల్స్ అధికంగా లభిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ రూపాల్లో జీడిమామిడి అతిసారం, జ్వరం, జీర్ణసంబంధిత వ్యాధుల నివారణకు తోడ్పడుతుంది. ఈ పండులో లభించే మాంసకృత్తులు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు యవ్వనంగా ఉండేందుకు తోడ్పడుతుంది. వేసవికాలంలో మాత్రమే లభించే జీడిమామిడి పండ్లనుంచి వివిధ రకాలైన నిల్వ పదార్థాలు తయారుచేసి ఏడాదిపాటు తినవచ్చు. జీడిమామిడి రైతు కేవలం జీడిపప్పును మాత్రమే కాకుండా పండును కూడా వినియోగించుకొని అధిక లాభాలను పొందవచ్చు. జీడిమ మిడి పండుతో జ్యూస్, సిరప్, స్క్వాష్, గుజ్జుతో జామ్, ఊరగాయ, చిప్ వంటి ఆహార పదార్థాలను తయారు చేయవచ్చు.

★ జీడిమామిడి పండ్ల కోత అనంతరం పిక్కలను తీసివేసి మంచినీటి రెండు, మూడుసార్లు బాగా కడిగిన తర్వాత ప్రాసెసింగ్‌కు వినియోగించాలి ప్రాసెసింగ్‌కు కేవలం స్టెయిన్‌లెస్ స్టీల్ లేదా ప్లాస్టిక్ పాత్రలను మాత్రమే ఉపయోగించాలి. ఇనుప, రాగి పాత్రలను వాడకూడదు. పండును కోసి వెంటనే ఉపయోగించడం మంచిది. 15-17 సెం.గ్రే. ఉష్ణోగ్రత వద్ద రిఫ్రి రేటర్లో 12-13 రోజుల వరకు నిల్వ ఉంచవచ్చు.

పండ్లనుంచి రసం తీసే విధానం: బాగా మాగిన జీడిమామిడి పండ్లన సేకరించి మంచినీటిలో 2-3 సార్లు కడగాలి. జీడిపండు గ్లాసులు తొడి చేతితో లేదా యాంత్రికంగా ఎక్స్ట్రాక్టర్ ద్వారా జీడిపండు నుంచి రసం తీయ వచ్చు. రసం తీసిన తర్వాత టానిన్స్ అనే ఘాటు కలిగించే పదార్థాన్ని తొ గించాలి. దీనికోసం 2 గ్రా. సగ్గుబియ్యం పొడిని సరిపడా చల్లని నీటిలో క గించి తర్వాత మరగబెట్టి, చల్లారిన తర్వాత 1లీ. రసంతో బాగా కలియ ట్టాలి. ఈ రసాన్ని 2 లేదా 3 గంటలు కదపకుండా ఉంచి ఆ తర్వాత పై తేలిన రసాన్ని వేరుచేసి వాడుకోవాలి. ఈ విధంగా టానిన్స్ తొలగించిన జీ మామిడి జ్యూస్, సిరప్, స్క్వాష్ మొదలగు వాటి తయారీలో వాడవచ్చు.

జ్యూస్

కావాల్సిన పదార్థాలు: జీడిమామిడి పండ్లరసం-1లీ., పంచదార-100 గ్రా సోడియం బెంజోయేట్-5గ్రా., సిట్రిక్ ఆసిడ్-5 గ్రా. అవసరం.

తయారీ: జీడిమామిడి పండ్లరసానికి 100 గ్రా. పంచదార, 5గ్రా. సిట్రిక్ ఆసిడ్ వేసి బాగా మరిగించి చల్లార్చాలి. చివరగా ముప్పావు టీస్పూన్ సోడియం బెంజోయేట్ కలిపి పొడిగా, శుభ్రంగా ఉన్న గాజుసీసాలో నిల్వచేయవచ్చు.

సిరప్

కావాల్సిన పదార్థాలు: జీడిమామిడి పండ్లరసం 1లీ., పంచదార 1 నుంచి 1.2 కి., సిట్రిక్ ఆసిడ్ 20 గ్రా., సోడియం బెంజోయేట్ ముప్పావు టీస్పూన్ అవసరం.

తయారీ: ఒక లీటరు జీడిమామిడి రసాన్ని మెత్తటి గుడ్డ ద్వారా వడపోయాలి. పంచదార 1 నుంచి 1.25 కి. జ్యూస్‌లో కలిపి మరిగించాలి. సిట్రిక్ ఆసిడ్ 20 గ్రా. వేసి బాగా కలిపి తర్వాత ముప్పావు టీస్పూన్ సోడియం బెంజోయేట్ ముందుగా కొద్దిపాటి గోరువెచ్చని నీటిలో కరిగించి మిశ్రమానికి కలపాలి. 2-3 గంటల సేపు ఈ మిశ్రమాన్ని కదపకుండా ఉంచి, తర్వాత పైకి తేటగా తేలిన రసాన్ని వేరొక సీసాలో వేసి గాలి చొరబడకుండా కార్క్‌సీల్ చేయాలి. సీసాల్లో నింపేటప్పుడు కొద్దిగా ఖాళీ ఉంచి నింపి చల్లని ప్రదేశంలో నిల్వ చేయాలి. ఒక గ్లాస్ సిరప్‌కు 5 గ్లాసుల నీళ్ళు కలిపి వాడాలి.

స్క్వాష్

కావాల్సిన పదార్థాలు: జీడిమామిడి పండ్లరసం 1లీ., పంచదార 400 గ్రా., సిట్రిక్ ఆసిడ్ 12.5 గ్రా., సోడియం బెంజోయేట్ ముప్పావు టీస్పూన్ అవసరం.

తయారీ: సిరప్ తయారీ విధానంలో జ్యూస్ వడగట్టాలి. 400 గ్రా. పంచదారను బాగా మరిగించాలి. తర్వాత 12.5 గ్రా. సిట్రిక్ ఆసిడ్ వేయాలి. సోడియం బెంజోయేట్ ముప్పావు టీస్పూన్ కొద్దిపాటి గోరువెచ్చని నీళ్ళలో కలిపి జ్యూస్‌లో కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి సీసాలో పోసి, గాలి చొరబడకుండా మూత బిగించాలి.

జీడిమామిడి పండు గుజ్జు: మంచి రంగు కలిగి బాగా మగ్గిన పండును సేకరించి, పిక్కతీసి 2-3 సార్లు మంచినీటితో కడగాలి. ఈ పండును 3 శాతం ఉప్పునీటిలో ప్రెజర్ కుక్కర్లో 15-20 నిమిషాల పాటు ఉడకబెట్టాలి. తర్వాత పండ్లను పల్పర్లో లేదా గ్రైండర్లో లేదా మిక్సీలో వేసి గుజ్జుగా తయారుచేయాలి. ఈ విధంగా తయారుచేసిన గుజ్జును జామ్, మిక్స్‌డ్‌ఫ్రూట్ జామ్, చట్నీల తయారీలో ఉపయోగిస్తారు.

జామ్

కావాల్సిన పదార్థాలు: జీడిమామిడి గుజ్జు 1 కి., పంచదార-750గ్రా., సిట్రిక్ ఆసిడ్ ఒక టిన్నర టీస్పూన్, లెమన్ ఎల్లో కలర్, పైనాపిల్ ఎసెన్స్ కొద్దిగా అవసరం.

తయారీ: ఒక కిలో జీడిమామిడి పండు గుజ్జుకు 750 గ్రా. పంచదార కలిపి చిక్కగా అయ్యేవరకు పొయ్యిమీద వేడిచేయాలి. మంచిరంగు కోసం లెమన్ ఎల్లో కలర్ చిటికెడు, రుచికోసం ఒకటిన్నర టీస్పూన్ సిట్రిక్ ఆసిడ్ వేసి షీట్‌లాగా అయ్యేవరకు మరిగించాలి. ఈ విధంగా తయారైన జామ్‌కు కొద్దిగా పైనాపిల్ ఎసెన్స్ కలిపి పొడిగా, శుభ్రంగా ఉన్న గాజుసీసాలో నిల్వచేయాలి.

జీడిమామిడి ఊరగాయ

కావాల్సిన పదార్థాలు: దోరగా ఉన్న జీడిమామిడి కాయలు 1 కి., కారం 200గ్రా., మెంతిపొడి 50గ్రా., ఆవాలు 50గ్రా., ఇంగువ 10గ్రా., పసుపు 5 గ్రా., నువ్వుల నూనె 250 మి.లీ., వెల్లుల్లి 100 గ్రా., తగినంత ఉప్పు, చిటికెడు సోడియం బెంజోయేట్ అవసరం.

తయారీ: దోరగా ఉన్న జీడిమామిడి కాయలను 3 శాతం ఉప్పునీటిలో నానబెట్టి శుభ్రపరచాలి. పండ్లను కావాల్సిన సైజులో ముక్కలుగా కోసి, ఒక గంటసేపు ఎండలో ఆరబెట్టాలి. ఈ ముక్కలను కొలతల ప్రకారం కారం, మెంతిపొడి, ఆవపొడి, పొడిచేసిన ఇంగువ, తగినంత ఉప్పువేయాలి. ఈ మిశ్రమానికి వెల్లుల్లి రెబ్బలు, నువ్వుల నూనె వేసి బాగా కలపాలి. పైపాటుగా కొంచెం మెంతులు వేయాలి. ఈ విధంగా తయారైన పచ్చడిని పొడిగా, శుభ్రంగా ఉన్న గాజుసీసాలో నిల్వ చేయాలి...

కె. శాంతి శిరీష, సి.హెచ్. అప్పారావు, కె. విజయలక్ష్మి, డా. జి. జోగినాయుడు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, చింతపల్లి.

జామ్

జ్యూస్

జీడిమామిడి ఊరగాయ

సిరప్

లాభసాటిగా పాల పుట్టగొడుగుల పెంపకం

పాల పుట్టగొడుగులను పూర్తి శాకాహారంగా భావించాలి. పుట్టగొడుగుల్లో తక్కువ పిండిపదార్థాలు, ఎక్కువ మాంసకృత్తులు ఉండటం వల్ల అవి వేగంగా జీర్ణమవుతాయి. పుట్టగొడుగులు 90-91 శాతం నీరు, 0.98-1.25 శాతం లవణాలు, 3-94 శాతం మాంసకృత్తులు, 0.05 శాతం కొవ్వు పదార్థాలు, 0.08-1.68 శాతం పీచుపదార్థాలు, 6.28 శాతం పిండిపదార్థాలు, 43 కిలో కేలరీల శక్తి ఉంటాయి. పుట్టగొడుగుల్లో బటన్, ముత్యపుచిప్ప, వరిగడ్డి, పాల పుట్టగొడుగులను వాణిజ్యసరళిలో పెంచుకోవచ్చు.

కావాల్సిన వస్తువులు: చీకటిగది, వెలుతురు గది, వరిగడ్డి, విత్తనం (స్పాన్), ఇనుముతో చేసిన అరలు, 120 గేజ్ పాలిథీన్ కవర్లు, ఫార్మాల్డిహైడ్ ద్రావణం, బావిస్టిన్, కాల్షియం కార్బొనేట్, నల్లమట్టి, స్ప్రేయర్, చాకు, రబ్బరు బ్యాండ్లు.

బెడ్ల తయారీ: దీనికి నాణ్యమైన వరి గడ్డిని ఎంచుకోవాలి. గడ్డిముక్కలను సుమారు 12-16 గంటల పాటు మంచినీటిలో నానబెట్టి తర్వాత ఎక్కువగా ఉన్న నీటిని తీసివేయాలి. నాటిన ముక్కలను మరుగుతున్న నీటిలో 40 నిమిషాల పాటు ఉడకబెట్టి లేదా గడ్డి ముక్కలను రసాయనాలు వేసి శుద్ధి చేయాలి. సుమారు 100 లీటర్ల నీటిలో 250 మి.లీ. ఫార్మాల్డిహైడ్ ద్రావణం + 8 గ్రా. బావిస్టిన్ మందును కర్రతో బాగా కలపాలి. తర్వాత సుమారు 15కి. గడ్డిని నీటిలో మునిగేలా పెట్టి 20-24 గంటల పాటు గడ్డిని నానబెట్టి శుద్ధి చేయవచ్చు. పైరెండు పద్ధతుల్లో వరిగడ్డిని శుభ్రపరిచి నీటిలో ముంచి తీసి రెండు, మూడుగంటల పాటు శుభ్రమైన ప్రదేశంలో నీడలో ఆరబెట్టాలి. తర్వాత స్పాన్ని శుభ్రపరచిన ట్రేలో తీసుకొని పాలిథీన్ కవరు చివర భాగంలో రబ్బరు బ్యాండ్లతో గట్టిగా మూసి వేయాలి. అలా చేసిన కవర్లలో శుద్ధిచేసిన గడ్డి ముక్కలను 5 సెం.మీ. మందం వరకు వేసి స్పాన్ను కవర్ లోపల అంచు చుట్టూ వేయాలి. ఈ విధంగా పాలిథీన్ కవర్లలో 3/4 భాగం నిండేవరకు 5-6 పొరలుగా వేయాలి. ఇలా తయారుచేసిన సంచుల మూతలను రబ్బరు బ్యాండుతో గట్టిగా కట్టి కవరుకు అక్కడక్కడా రంధ్రాలు చేయాలి. గదులను ఫార్మాల్డిహైడ్ లేదా డెటాల్తో శుద్ధిచేసి అరల్లో బెడ్లను పెట్టాలి. గదిలో 28-35 డిగ్రీల ఉష్ణోగ్రత, 85-95 శాతం తేమ ఉండేలా చూసుకోవాలి. తర్వాత 21 రోజుల్లో గడ్డి ముక్కలపైన తెల్లనిబూజు బెడ్స్ నిండా వ్యాపిస్తుంది. ఇలా తయారైన బెడ్లను రెండు సమభాగాలుగా కత్తిరించాలి. ఒక్కొక్క ముక్కపైన ముందుగానే తయారు చేసుకున్న కంపోస్ట్ను అర అంగుళం మందాన వేయాలి. ఇలా చేసిన ముక్కలన్నింటినీ వెలుతురు సోకేగదిలో పెట్టాలి. గదిలో పెట్టిన తర్వాత బెడ్లపైన 24 గంటల వరకు నీరు పెట్టకూడదు. 24 గంటల తర్వాత రోజుకు ఒకసారి మట్టిని తడుపుతూ ఉండాలి. బెడ్ల మీద మట్టి ఎప్పుడూ తడిగా ఉండేలా చూడాలి. ఇలా చేస్తూ ఉంటే సరిగ్గా 10-15 రోజులకు బెడ్లపైన చిన్న చిన్న బుడిపెలుగా పుట్టగొడుగుల మొలకలు మొదలవుతాయి. ఇలా బుడిపెలు కనిపించిన 7 రోజులకు మొదటి పంట కోయడానికి వస్తుంది. ఇలా 10-15 రోజుల్లో రెండుపంటలు, నెలకు మొత్తం 3-4 పంటలు వస్తాయి. పుట్టగొడుగులను 3-4 అంగుళాలు పెరగగానే కోయాలి. ఇలా తయారైన పుట్టగొడుగులను వారం రోజుల్లోగా మార్కెట్ చేసుకోవచ్చు లేదా ఫ్రిజ్లో 20-25 రోజుల వరకు నిల్వ చేసుకోవచ్చు. పంటలు పూర్తయిన తర్వాత బెడ్లను తీసివేసి పొలాల్లో ఎరువుగా, బయోగ్యాస్ తయారీకి కూడా ఉపయోగించుకోవచ్చు.

పుట్టగొడుగుల సంరక్షణ

పుట్టగొడుగులను పరిశుభ్రమైన వాతావరణంలో పెంచి వ్యాధులు రాకుండా చూసుకోవాలి. లేనిచో తరచుగా బెడ్స్పైన నలుపు, ఆకుపచ్చ బూజులు కనిపిస్తాయి. ఇవి బెడ్లపై కనిపిస్తే వాటిని చాకుతో తీసివేసి, ఆ ప్రదేశాల్లో బావిస్టిన్ (0.1 శాతం) పిచికారి చేయాలి. పుట్టగొడుగులను ప్రధానంగా సాఫ్ట్మిల్డ్యూ, బ్రౌన్ ప్లాస్టర్ మోల్డ్, వైట్ప్లాస్టర్ మోల్డ్, ఆలివ్ గ్రీన్ మోల్డ్, నలుపు, ఆకుపచ్చ బాక్టీరియా మచ్చతెగులు ఆశిస్తాయి. నివారణకు గదిలో బావిస్టిన్ (0.1 శాతం) లేదా ఫార్మాల్డిహైడ్ను (10 శాతం) గదుల గోడలపైన, గోనె సంచులపైన, నేలపై ఉన్న ఇసుకపై ప్రతి 10 రోజులకు ఒకసారి చల్లాలి. అలాగే బెడ్స్పై దోమ కనిపిస్తే వేప ద్రావణాన్ని (5 మి.లీ./లీ. నీటికి) కలిపి చల్లాలి. పుట్టగొడుగుల బెడ్స్పై బ్యాక్టీరియా మచ్చలు కనిపిస్తే 2 గ్రా.ల బ్లీచింగ్ పొడిని 10 లీటర్ల నీటిలో చల్లాలి. క్రాపింగ్ రూమ్లో ఎప్పటికప్పుడు ఫార్మాలీన్ 5శాతం ద్రావణాన్ని పిచికారి చేయాలి.

పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

★ మంచిరకం విత్తనాన్నే వాడాలి. ★ పరిశుభ్రతను పాటిస్తూ తగినంత ఉష్ణోగ్రత, తేమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

★ వారానికి 2 సార్లు గోడలు, నేలపై ఫార్మాల్డిహైడ్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. పిచికారి సమయంలో బెడ్లపై పడకుండా ఏదైనా కప్పాలి. గాలి,

వెలుతురు బాగా ప్రసరించేలా చూడాలి.

★ క్రాపింగ్ సమయంలో పుట్టగొడుగులు కోశాకా మాత్రమే బెడ్స్‌పై నీటిని చల్లాలి.

★ ఎలుకలు, కీటకాలు ప్రవేశించకుండా గది కిటికీలకు జాలీ బిగించాలి.

★ బెడ్స్‌పై ఆకుపచ్చని, నల్లని మచ్చలు కనిపిస్తే ఆ బెడ్స్‌ను తక్షణమే తొలగించి పడేయాలి. వేరే జాతి పుట్టగొడుగుల్లో గమనిస్తే వాటిని తొలగించాలి.

లాభాలు

★ వీటిని కొద్దిపాటి ఖర్చుతో పెంచుకోవచ్చు.

★ నిరుద్యోగ యువతకు వీటి పెంపకం లాభదాయకం.

★ ప్రతి వంద గ్రాముల పుట్టగొడుగులు 43 కిలో కేలరీల శక్తినిస్తాయి.

★ పుట్టగొడుగుల్లో కొవ్వు పదార్థాలు చాలా తక్కువగా ఉండటం వల్ల అన్ని వయసుల వారికి ఆరోగ్యాన్నిస్తాయి.

విలువ ఆధారిత పదార్థాలు

స్టార్ హోటళ్ళు, హాస్టళ్ళు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రైతుబజార్లలో వాటిని అమ్ముకోవచ్చు. అలా అమ్ముకోకపోతే ఎండ బెట్టి, ఒరుగులుగా చేసి నిల్వ చేసుకోవచ్చు. ఎండిన పుట్టగొడుగులతో పౌడర్, నూడిల్స్, వడియాలు, నిల్వపచ్చళ్ళు, అప్పడాలు, మీల్‌మేకర్లు వంటి వాటిని తయారు చేసుకోవచ్చు.

ఒక బ్యాగ్ 2.5 కిలోల బరువు అంటే 300 బ్యాగులు 2.5 కిలోలు = 750 కిలోల బరువు, 1కిలో గడ్డికి 600 గ్రా. పుట్టగొడుగులు రాగా, 750 కి. బరువుకు - 450 కి. పుట్టగొడుగులు వస్తాయి. 1 కిలోకు సుమారు రూ.200 వస్తే 450 కిలోల పుట్టగొడుగులకు రూ.90,000 ఆదాయం లబిస్తుంది...

పుట్టగొడుగుల పెంపకంలో ఆదాయ వ్యయాలు (రూపాయల్లో)

50 కిలోల స్పాన్ (50 × రూ.150) =	7,500
5 లీటర్ల ఫార్మాలీన్	450
కార్బెండాజిమ్ (3 ప్యాకెట్లు)	200
డెట్టాల్ హ్యాండ్‌వాష్	250
ప్లాస్టిక్ బ్యాగ్‌లు, రబ్బర్ బ్యాండ్‌లు	300
వరిగడ్డి ఖర్చు	1,000
డ్రమ్ము అద్దెకు	300
2 కూలీలు	3,000

డా. ఎం.అనురాధ,
కె.సుదర్శన, పి. అరుణ్‌కుమార్, డా. కె.సి.చెంచయ్య
కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ, కందుకూరు.

విద్యార్థిగా రండి - ఉద్యోగిగా వెళ్ళండి
Sri Harsha
EDUCATIONAL INSTITUTIONS
నెల్లూరు. 92470 01115
డిగ్రీ, MBA, MCA, DEd కాలేజీలు
(VSU అనుబంధం)
బ్యాంక్స్, SSC, పోలీస్, APPSC
Groupsకు అత్యుత్తమమైన శిక్షణ ఇవ్వబడును.



అధిక దిగుబడినిచ్చే పశుగ్రాసాల సాగు

పశువులకు మేతగా ఉపయోగించే పంటలను పశుగ్రాసాలు అంటారు. వీటిని మనం పొలాల్లో సాగుచేయడమే కాకుండా అటవీజాతికి చెందిన మొక్కలను కూడా పశుగ్రాసాలుగా వాడతాం. పశువులకు మేతగా ఉపయోగించే పంటల్లో ధాన్యపుజాతి, గడ్డిజాతి, పప్పుజాతి పంటలు ముఖ్యమైనవి. పంటకాలాన్ని బట్టి వీటిని ఏకవార్షికాలు, బహువార్షికాలుగా విభజించవచ్చు. మంచి పశుగ్రాసాలను అధికోత్పత్తితో పండించాలంటే వాటి ముఖ్యమైన రకాలతో పాటు పండించే పరిస్థితులు, యాజమాన్య పద్ధతులు తెలుసుకోవాలి. నేలకు, ఆయా వాతావరణ పరిస్థితులకు అనువైన పంటలను సాగుచేయాలి.

కృషివిజ్ఞాన కేంద్రం, దర్శిలో 5 రకాల పశుగ్రాసాలను పరిశీలించడం జరిగింది. హెడ్జ్‌లూసర్న్, పశుగ్రాసానికి అనువైన జొన్నరకం కో.ఎఫ్.ఎస్-29, గినియా గడ్డి, హైబ్రిడ్ నేపియర్ రకాలైన కో-4, రెడ్ నేపియర్, పూలే జయంత్, సజ్జ × నేపియర్ రకాలైన బి.హెచ్.ఎన్-10, డి.ఎన్.హెచ్-09, నేపియర్ జాతికి చెందిన మేలురకం సూపర్ నేపియర్ రకాలను పరిశీలించారు.

హెడ్జ్‌లూసర్న్(దశరథ గడ్డి): నీటిముంపుకు గురికాని అన్నిరకాల నేలలు, చౌడు భూములు సాగుకు అనుకూలం.

విత్తడం: ఖరీఫ్ పంటగా జూన్-జులైలో విత్తాలి. ఎకరాకు 2-2.5 కిలోల విత్తనం అవసరం. సాళ్ళలో 60 సెం.మీ. ఎడంగా విత్తుకోవాలి.

ఎరువులు: ఎకరాకు నత్రజని-8, భాస్వరం-24, పొటాష్-12 కిలోల చొప్పున వేయాలి.

పంటకోత: 90 రోజులు

పచ్చిమేత దిగుబడి: ఎకరాకు 4-5 కోతల్లో 20 టన్నుల పచ్చిమేత లభిస్తుంది. దీనిని నేపియర్ గడ్డితోపాటు మిశ్రమపంటగా పండించవచ్చు. మేకలకు, గొర్రెలకు ఈ పశుగ్రాసం అనువైనది. ఇందులో 20-22 శాతం మాంసకృత్తులు ఉంటాయి.

కో.ఎఫ్.ఎస్-29 (జొన్న రకం): కో.ఎఫ్.ఎస్-29 విత్తనం ఒక నెల నిద్రావస్థ కలిగి ఉంటుంది. ఇది బహువార్షిక గడ్డి (3 ఏళ్లు).

నేలలు: నీటివసతి గల అన్నిరకాల నేలలు అనుకూలం. బంకమట్టి లే[illegible] నీటితో నిండిన నేలలు అనుకూలం కాదు.

విత్తడం: జనవరి-ఫిబ్రవరి, ఏప్రిల్-మే నెలల్లో విత్తుకోవచ్చు. ఎకరాకు [illegible] కిలోల విత్తనం అవసరం. 30×10-15 సెం.మీ. ఎడంగా విత్తాలి.

ఎరువులు: ఎకరాకు నత్రజని 24కి., భాస్వరం 16కి., పొటాష్ 8 కిలో[illegible] వేసుకోవాలి.

పంటకోత: మొదట 65-70 రోజులు, ఆ తర్వాత 50 రోజులకు ఒకసా[illegible] కోతకొస్తుంది.

పచ్చిమేత దిగుబడి: ఎకరాకు 6-7 కోతల్లో 64-68 టన్నుల పచ్చిమేత లభిస్తుంది. ఇందులో 8-8.5 శాతం మాంసకృత్తులు లభిస్తాయి.

గినీ గడ్డి: ఈ గడ్డి బహువార్షికం (5-10 సం). గినీగడ్డిని చెట్లనీడలో, తోటల్లో కూడా పండించవచ్చు. నీటిముంపు భూముల్లో ఈ గడ్డిని పండించరాదు.

నేలలు: నల్లరేగడి భూములు, ఒండ్రుమట్టిగల కోస్తా ప్రాంతం అనుకూలం.

విత్తడం: ఖరీఫ్ (జూన్-జులై), వేసవిలో (ఫిబ్రవరి-మార్చి) విత్తుకోవచ్చు. ఎకరాకు 2-2.5 కిలోల విత్తనం అవసరం. విత్తనాన్ని నారుపోసి 30 రోజుల తర్వాత 60 సెం.మీ. దూరంలో ఒక ఎకరా భూమిలో నాటాలి.

ఎరువులు: ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ వేయాలి.

నీటి యాజమాన్యం: 10-15 రోజుల వ్యవధిలో నీటితడి అందించాలి.

పంటకోత: మొదటికోత నాటిన 50 రోజులకు తదుపరి కోతలు-40 రోజుల వ్యవధిలో ఇవ్వాలి.

పశుగ్రాస దిగుబడి: 6-8 కోతల్లో ఎకరాకు 80-100 టన్నుల పశుగ్రాసం లభిస్తుంది.

హైబ్రిడ్ నేపియర్ రకాలు

ఎ.) కో-4: దీనిని నీటివసతి ఉన్న ప్రాంతంలో సంవత్సరం పొడవునా సాగు చేసుకోవచ్చు.

నేలలు: సాగునీటి పరిస్థితుల్లో ఏడాది పొడవునా అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు.

విత్తనం: ఎకరానికి 13,500-14,000 పిలకలు అవసరం. 60×50 సెం.మీ. దూరంలో నాటాలి.

ఎరువులు: ఎకరాకు నత్రజని-60, భాస్వరం-20, పొటాష్-16 కిలోలు అవసరం.

పంటకోత: మొదటి కోత 75-80 రోజులు. తర్వాత 45 రోజులకోసారి కోత కోయాలి.

దిగుబడి: ఏడాదికి ఎకరాకు 80-100 టన్నులు/ (ఏడు కోతలు) లభిస్తుంది.

A

నీటి యాజమాన్యం: నాటిన వెంటనే ముఖ్యంగా నాటిన 3 రోజులకు, తదుపరి 10-15 రోజులకొకసారి నీటి తడివ్వాలి. ఇందులో 10-11 శాతం మాంసకృత్తులుంటాయి.

★ కో-4లో అధిక ఆక్సలేట్లు ఉన్నందున పశువుల్లో కాల్షియం శాతం తగ్గే అవకాశాలు ఎక్కువ.

బి.) రెడ్ నేపియర్: నీటివసతి ఉన్న అన్నిరకాల నేలల్లో ఏడాది పొడవునా సాగుచేసుకోవచ్చు.

విత్తనం: ఎకరాకు 10,000-12,000 పిలకలు అవసరం.

ఎరువులు: ఎకరానికి నత్రజని-20, భాస్వరం 20, పొటాష్-20 కిలోలు వేయాలి.

పంటకోత: మొదటికోత 75-80 రోజులు, తర్వాత కోత 40-45 రోజులకొకసారి కోయాలి.

దిగుబడి: ఎకరాకు 72-80 టన్నుల గ్రాసం (ఆరు కోతల్లో) లభిస్తుంది.

మాంసకృత్తులు: 10-11 శాతం ఉంటాయి. ఈ గడ్డిలో తటస్థ డిటర్జెంట్ ఫైబర్ (ఎన్.డి.ఎఫ్) తక్కువుండటం వల్ల పశువుల్లో జీర్ణశక్తి తగ్గి, మేత మందగిస్తుంది.

సజ్జ × నేపియర్ రకాలు:

విత్తే సమయం: నీటివసతి ఉన్న ప్రాంతంలో ఏడాది పొడవునా సాగు చేసుకోవచ్చు.

నేలలు: నీటివసతి ఉన్న ప్రాంతంలో ఏడాది పొడవునా అన్నిరకాల భూముల్లో సాగు చేయవచ్చు.

రకాలు: బి.ఎన్.హెచ్-10, డి.హెచ్.ఎన్-09.

ఎరువులు: ఎకరాకు నత్రజని 20, భాస్వరం-20, పొటాష్-20 కిలోల చొప్పున వేసుకోవాలి.

విత్తనం: ఎకరానికి 8000-10,000 పిలకలు అవసరం.

పంటకోత: మొదటి కోత 75 రోజులకు, తర్వాత 45 రోజులకొసారి కోసుకోవచ్చు.

దిగుబడి: ఎకరాకు బి.ఎన్.హెచ్-10, 56-60 టన్నులు (ఆరు కోతలు), డి.హెచ్.ఎన్-09 రకం 90-100 టన్నుల (ఆరుకోతలు) గ్రాసం వస్తుంది. ఇందులో బి.ఎన్.హెచ్-10లో 18.19 శాతం, డి.హెచ్.ఎన్-09 రకంలో 12-13 శాతం మాంసకృత్తులు లభిస్తాయి.

ఫూలే జయంత్:

నీటివసతి ఉంటే అన్నిరకాల భూముల్లో ఏడాది పొడవునా సాగు చేసుకోవచ్చు.

విత్తనం: ఎకరానికి 12,000-13,000 పిలకలు అవసరం.

ఎరువులు: ఎకరానికి నత్రజని-40, భాస్వరం-20, పొటాష్-14 కిలోల చొప్పున వేసుకోవాలి.

పంటకోత: మొదట 75 రోజులు, తర్వాత 45 రోజులకొకసారి కోతకొస్తుంది.

దిగుబడి: ఎకరాకు 80-100 టన్నుల (ఏడు కోతలు) గ్రాసం లభిస్తుంది. ఇందులో 10-11 శాతం మాంసకృత్తులుంటాయి. ఈ గడ్డి బెట్టను తట్టుకొని, గుబురుగా పెరుగుతుంది.

సూపర్ నేపియర్:

ఇది నేపియర్ జాతికి చెందిన గడ్డి.

విత్తే సమయం: నీటివసతి ఉండి, నీటిముంపుకు గురికాని అన్నిరకాల నేలల్లో ఏడాది పొడవునా సాగు చేసుకోవచ్చు. చౌడుభూములు పనికిరావు.

విత్తనం: ఎకరాకు 14,000-15,000 పిలకలు (3 అడుగుల ఎడంతో నాటుకోవాలి) అవసరం.

ఎరువులు: ఎకరాకు నత్రజని-15, పొటాష్-15, భాస్వరం-15 కిలోల చొప్పున వేసుకోవాలి.

పంటకోత: 80 రోజులకు మొదటి కోత, తర్వాత ప్రతి 40-45 రోజులకొకసారి కోతకు వస్తుంది.

పచ్చిమేత దిగుబడి: ఎకరానికి 150 -200 టన్నులు వస్తుంది. ఇందులో 13 శాతం మాంసకృత్తులు ఉంటాయి.

★ ఈ గడ్డి 12-15 అడుగుల ఎత్తు పెరుగుతుంది. అందువల్ల ఉన్న కొద్ది భూమిలోనే ఎక్కువ గడ్డి వస్తుంది. కాండం లావుగా, తియ్యగా ఉండటం వల్ల

పశువులు ఇష్టంగా తింటాయి. చాఫ్‌కట్టర్ (గడ్డికోసే యంత్రం)తో చిన్న చిన్న ముక్కలుగా ఈ గడ్డిని కోసి పశువులకు మేతగా వేయాలి.

గమనిక: ఎరువుల శాతం ప్రాంతాల వారీగా మారవచ్చు. భూసార పరీక్ష చేయించి సిఫార్సు చేసిన మోతాదులో వాడాలి. నీటి యాజమాన్యం, వాతావరణ మార్పులపై ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా 10-15 రోజులకోసారి నీటితడి ఇవ్వడం మంచిది. విత్తనం నాటేముందు యథావిధిగా పశువుల ఎరువు, మొదటికోత తర్వాత యూరియా 10 గ్రా./లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి.

★ రైతులు పశుగ్రాసాల పెంపకానికి పొడవు రకాలైన నేపియర్ గడ్డిని ఎంచుకుంటే తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. కాని మాంసకృత్తులు బాగా ఉండే హెడ్జ్‌లూసర్న్ (భూమిలో 1/3వ వంతు), ఎక్కువ దిగుబడినిచ్చే రకం (సూపర్ నేపియర్ గడ్డి 2/3వ వంతు) ఎంపిక చేసుకుంటే పశువులకు సమతుల్య పోషకాలు అందుతాయి...

డా. జి.ఎస్ హరిత, డా. జి.రమేష్,
డా. జి.ఎం.వి.ప్రసాదరావు,
కృషి విజ్ఞానకేంద్రం, దర్శి, ప్రకాశం జిల్లా



నీటి వినియోగ సామర్థ్యం పెంచితేనే సుస్థిరాభివృద్ధి

మానవజాతికి గాలి తర్వాత అతి ముఖ్యమైన అవసరం నీరు. నీరు ప్రకృతి ప్రసాదించిన వరం. మానవులు, మొక్కలు, జంతువులు నీటిని వాడటం సార్వత్రికం. వ్యవసాయం, ముఖ్యమైన వస్తువుల తయారీ, విద్యుదుత్పత్తి, రవాణా, వినోదం, పారిశ్రామిక కార్యకలాపాలు మొదలైన అంశాల్లో నీరు ప్రధానపాత్ర పోషిస్తుంది. రోజురోజుకు తరిగిపోతున్న నీటివనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

పరిమిత వనరు

ప్రపంచ వార్షిక సగటు వర్షపాతం 86 సెం.మీ. కాగా దానిలో 77 శాతం సముద్రంలో, 23 శాతం భూమి మీద పడుతుంది. భూమిమీద పడే వర్షంలో 16 శాతం నీరు (మొక్కల్లో విసర్జనతో సహా) ఆవిరి చెందగా 7 శాతం సముద్ర గర్భంలో కలిసిపోతోంది. నీరు భూమిమీద విస్తృతంగా లభించే వనరు అయినప్పటికీ 3 శాతం మాత్రమే మంచినీరు (తాజా నీరు) కాగా 97 శాతం ఉప్పునీరు. రాబోయే శతాబ్దంలో జనాభా, పట్టణాభివృద్ధి పెరుగుదల వల్ల పారిశ్రామిక అవసరాలకు నీటి అవసరం చాలా ఎక్కువవుతుంది. వినియోగదారులు, పారిశ్రామిక రంగాల మధ్య నీటికోసం పోటీ పెరుగుతుంది. ఇరవయ్యో శతాబ్దంలో ప్రపంచ జనాభా మూడురెట్లు పెరగగా, నీటి వినియోగం ఆరురెట్లు పెరిగింది.

నీటి సంక్షోభం

ఒక దేశ పునరుత్పాదక నీటి సరఫరా తలసరి 1700 ఘ.మీ. కంటే కిందికి పడిపోయినప్పుడు, ఆ దేశ జనాభా ఆహారం, గృహ సంబంధిత, పారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నీటి సరఫరా కష్టమవుతుంది. ఈ పరిస్థితుల్లో దేశాలు సాధారణంగా ధాన్యాలు దిగుమతి చేసుకొని తమకు అందుబాటులో ఉన్న నీటిని గృహసంబంధిత, పారిశ్రామిక అవసరాలకు నిల్వ చేసుకుంటాయి. ప్రస్తుతం ఆసియా, ఆఫ్రికా, మధ్యతూర్పు దేశాలు నీటికొరత ఉన్న దేశాలుగా, దక్షిణాఫ్రికా, సిరియా ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నాయి. సామూహికంగా నీటికొరత ఉన్న దేశాలు ఏడాదికి 50 మి.ట. ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నాయి. 2025 నాటికి వీటి జనాభా 470 మిలియన్ల నుంచి మూడు బిలియన్లకు (ఆరురెట్లు) పెరుగుతుందని అంచనా.

అవగాహన అవసరం...

భారత్ 2085 ఘనపు కి.మీ. పునరుత్పాదక నీటి వనరులు కలిగి ప్రపంచంలో 7వ స్థానంలో ఉండగా, పెరుగుతున్న జనాభా వల్ల తలసరి నీటి లభ్యతలో 133వ స్థానాన్ని కైవసం చేసుకుంది. దేశం నీటి వనరుల విషయంలో సంక్షోభస్థాయికి చేరుకుంది. నీటి వనరులపై అవగాహన కలిగి ఉండటం వల్ల నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవచ్చు.

ఒక టన్ను గోధుమను పండించాలంటే 1000 ఘనపు మీటర్ల నీరు అవసరం కాగా, ఒక టన్ను బియ్యాన్ని పండించడానికి అంతకు మూడురెట్లు నీరు అవసరం. నీటివనరుల కొరత అధికంగా ఉన్న దేశాలు తమకు కావాల్సిన ఆహారోత్పత్తుల ఉత్పత్తికి ఉన్న నీటిని ఉపయోగించే బదులు ఇతర దేశాల నుంచి ఆహారోత్పత్తులను చౌకగా దిగుమతి చేసుకోవడం ఉత్తమం.

నీటి వ్యాపారం

వస్తువులు, సేవల ద్వారా అవాస్తవిక రూపంలో నీరు ఒకదేశం నుంచి మరొక దేశానికి చేరుతుంది. ఏదైన దేశం నుంచి ఒక కిలో బియ్యం ఎగుమతి చేస్తే 3వేల లీటర్ల నీరు అవాస్తవిక రూపంలో ఎగుమతి చేసినట్లవుతుంది. ప్రపంచంలో వినియోగంలో ఉన్న నీటిలో ఎగుమతుల్లో 15 శాతం నీరు అందులో వివిధ దేశాల మధ్య అవాస్తవిక రూపంలో నీరు తరలించబడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో పంటల వాణిజ్యానికి 67 శాతం, 23 శాతం పశువులు, పశు ఉత్పత్తులకు, 10 శాతం పారిశ్రామిక ఉత్పత్తులకు అవాస్తవిక నీరు వినియోగమవుతోంది.

తెలుసుకోవాల్సినవి...

ఐర్లాండ్‌లో 1992లో జరిగిన 'పర్యావరణంపై నీటి ప్రభావం' అనే అంతర్జాతీయ సదస్సు'లో సుస్థిరాభివృద్ధి కోసం పలు సిఫార్సులు రూపొందించబడ్డాయి. .. సుస్థిర జీవనం, అభివృద్ధి, పర్యావరణ హితానికి మంచినీరు పరిమిత విలువైన వనరు. కలుషితం కాకుండా కాపాడుకోవాలి. 2. నీటి అభివృద్ధి, యాజమాన్యానికి వినియోగదారులు, ప్రణాళిక కర్తలు, విధాన నిర్ణేతలు అన్ని స్థాయిలో పాల్గొనేలా ఉండాలి. 3. నీటి సదుపాయం, నీటి యాజమాన్యం, నీటిని కాపాడటంలో స్త్రీల పాత్ర ఎంతో ఉంది. 4. నీటికి ఉన్న ఆర్థిక విలువ కారణంగా నీటిని ఆర్థిక వస్తువుగా గుర్తించాలి.

నీరు ఒక ఆర్థిక వస్తువు: నీటిని ఆర్థిక వస్తువుగా గుర్తించడానికి సమర్థంగా నీటిని వినియోగిస్తామని భరోసా కలిగించాలి. భారత 'జాతీయ జల విధానం-2012' నీటి విలువను గుర్తించింది. ఒక ఎకరం వరిని పండించడానికి రైతులు ప్రస్తుతం నీటి తీరువా కింద రూ.150 నుంచి రూ.200 వరకు రుసుం చెల్లిస్తున్నారు. నీటి పరిమాణం ఆధారంగా ఒక లీటరుకు ఒక పైసా చొప్పున లెక్కకడితే ఒక హెక్టారులో వరి పండించడానికి 1.2 లక్షలు (ఎకరాకు రూ.48 వేలు) ఖర్చవుతుంది. గృహసంబంధిత, పారిశ్రామిక, ఇతర రంగాల్లో ఏర్పడిన ప్రస్తుత నీటి సంక్షోభాన్ని తగ్గించడానికి నీటిపారుదల రంగంలో వినియోగ సామర్థ్యం పెంచి, నీటిని కేటాయించడం తగ్గించి, ఇతర రంగాలకు కేటాయింపు పెంచాలి. ఒక లీటరు నీటిని 5 పైసల చొప్పున లెక్కగట్టి ఇతర రంగాలకు సరఫరా చేస్తే నీటిపారుదల ప్రాజెక్టుల్లో ఒక హెక్టారులో ఒక సెం.మీ. నీటిని ఆదా చేసినట్లయితే ఆదా చేసిన నీటి విలువ రూ.5 వేలుగా లెక్కించవచ్చు.

నీటి వనరుల అభివృద్ధి

అంతర్జాతీయ నీటి యాజమాన్య సంస్థ పరిశోధనల ప్రకారం పెరుగుతున్న నీటి అవసరం కారణంగా 2050 నాటికి నదీ పరివాహక ప్రాంతాలు తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశాలున్నాయి. దేశంలో 19 నదీ పరివాహక ప్రాంతాలుండగా, 8 నదీ పరివాహక ప్రాంతాలు ఇప్పటికే తలసరి 1000 క్యూబిక్ మీటర్ల కన్నా తక్కువ సమర్థమైన వినియోగ వనరుల వర్గంలో, 7 నదీ పరివాహక ప్రాంతాలు 1500 క్యూబిక్ మీటర్ల కన్నా తక్కువ సమర్థమైన వినియోగ వనరుల వర్గంలో కేటాయించబడ్డాయి. నర్మదా నది, మహానది పరివాహక ప్రాంతాలు మాత్రమే భవిష్యత్తుకు తగిన నీటివనరులు ఉన్న వర్గంలో స్థానం పొందాయి.

పథకాల పనితీరు తక్కువ

కేంద్ర జలసంఘం 30 ప్రధాన, మధ్య నీటి పారుదల పథకాల నీటి వినియోగ సామర్థ్యం మీద పరిశోధనలు చేసి, విశ్లేషించి సమీక్షించింది. ఆ

ప్రకారంగా 9 మధ్య నీటి పారుదల పథకాల నీటి వినియోగ సామర్థ్యం 30 శాతం కంటే తక్కువుండగా, సగటు 38 శాతంగా పేర్కొనబడింది. జాతీయ నీటిమిషన్ పూర్తిచేసిన మధ్యనీటి పారుదల పథకాల నీటి వినియోగ సామర్థ్యం 20 శాతం పెరిగేలా లక్ష్యాన్ని 12వ పంచవర్ష ప్రణాళికలో నిర్ధారించింది.

జాతీయ జల విధానం- 2012

దేశంలో ఏర్పడుతున్న నీటి సంక్షోభానికి కారణాలైన పరిపాలనా లోపాలు, కనీస పర్యావరణ నిబంధనల అమలు, నీటిని సమర్థంగా వినియోగించకపోవడం, నీటి విలువను అంచనా కట్టకపోవడం, పెరుగుతున్న కాలుష్యం వంటి పరిస్థితులను జాతీయ జల విధానంలో పేర్కొన్నారు. నీటిని ఏకీకృత వనరుగా నిర్వచిస్తూ చట్టాలు, సంస్థలు, వ్యవస్థతో కూడిన ముందుపని (ఫ్రేమ్ వర్క్)ని దిగువ అంశాలతో తయారుచేశారు.

1. నీటిని వినియోగించడంలో ప్రాధాన్యత. 2. పర్యావరణ మార్పుల ప్రభావం 3. వివిధ రకాలుగా ఉపయోగించడానికి నీటిలభ్యతను పెంచడం. 4. సరైన నీటి యాజమాన్యం. 5. నీటి ధరలను నియంత్రించడం. 6. ప్రాజెక్టు ప్రణాళిక, అమలు. 7. సమాచార నిల్వ, అవసరాలు. 8. సామర్థ్యం పెంపుదల, పరిశోధన, శిక్షణ అవసరాలు.

జాతీయ జలవిధానంలోని సదుపాయాలు సమగ్ర నీటివనరుల యాజమాన్య సూత్రాలను ఆమోదిస్తూ, నీటి ప్రణాళికాభివృద్ధి, యాజమాన్యం ఫ్రేమ్‌వర్క్‌లో కూడా సమగ్ర నీటి వనరుల యాజమాన్యం సూత్రాలను పాటించాలని సూచిస్తున్నాయి.

నిర్దిష్ట ప్రణాళిక: పదిహేడు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్.డి.జి.లు) నీరు ఏడు లక్ష్యాలలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భాగమై ఉంది. విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు గ్రామీణ నీటి సమస్యలను పక్కన పెట్టి పారిశ్రామిక, పట్టణాభివృద్ధికి కొన్ని దశాబ్దాలుగా పెద్దపీట వేశారు. ఈ అంతరాలను సత్వరం తగ్గించాల్సిన అవసరముంది. దేశీయ అవసరాలు, వాణిజ్యరంగాల నిరంతర నీటి అవసరాలను, నీటి పారుదల ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిని అంచనా వేస్తే నీటి వనరుల యాజమాన్యం, నీటి ఉత్పాదకతను అన్ని రంగాల్లో అత్యవసరంగా పెంచాల్సిన అవసరం ఏర్పడింది. అన్ని రాష్ట్రాలు జాతీయ జల విధానం, నీటిపారుదల, అంతర్జాతీయ మురుగునీటి కమిషన్ మొదలగు సంస్థల దూరదృష్టి ఆధారంగా, ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికలు తయారుచేయాలి.

నీటి వినియోగం తగ్గించేందుకు, పునరావాసం, ఆధునికీకరణ ద్వారా నీటి పారుదల, మౌలిక సదుపాయాలను పెంచడానికి ప్రాధాన్యమివ్వాలి. నీటి పారుదల, మురుగునీటి మౌలిక సదుపాయాల నిర్వహణ సకాలంలో చేయడం, నీటి నిల్వ, నీటి ఆదా, సాంకేతికతలో పెట్టుబడులు పెట్టడం, మురుగునీటి వల్ల నీటి ముంపు, లవణీయత ఏర్పడకుండా చూడటం వంటి అంశాలపై దృష్టి సారించాలి.

ఉత్పాదకతను పెంచడం

నూతన పరిశోధనా ఏజెండాను వేగంగా అభివృద్ధి చేయాలి. అన్ని స్థాయిల్లో సామర్థ్యాన్ని పెంపొందించాలి. స్థానిక, ప్రాంతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా సంస్థల మద్దతు పెంచాలి. ఇలాంటి అంశాల ద్వారా ఆహార, నీటి భద్రతను సాధించవచ్చు. బాహ్య కారకాలైన వాతావరణ మార్పులు, అవాస్తవిక నీటి వాణిజ్యం, వ్యవసాయ మార్కెట్లలో మార్పులు, వస్తువులు/ ఉత్పత్తుల ధరలు మొదలైనవి వ్యవసాయ అనుబంధరంగాల పెరుగుదలను ప్రభావితం చేస్తాయి. పై మార్పులకు అనుగుణంగా నీటి యాజమాన్యం కొలమానాలను అభివృద్ధి చేయడానికి అదనపు చర్యలు అవసరమవుతాయి. ప్రపంచ ఆహారోత్పత్తికి కావాల్సిన స్థాయిలో స్థిరంగా అభివృద్ధి చెంది, రాబోయే కాలంలో తీవ్రమైన నీరు, ఆహార సంక్షోభం ఏర్పడకుండా ఉండాలంటే పైన పేర్కొన్న అన్ని అంశాలపై దృష్టి సారించి, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి...

డా. కె.ఎల్లారెడ్డి, డీన్, వ్యవసాయ ఇంజనీరింగ్ టెక్నాలజీ,
ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,
గుంటూరు

With Best Compliments From
వికాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి
శ్రీ వెంకటేశ్వర కాలేజెస్
NH-16, ఎచ్చెర్ల, శ్రీకాకుళం జిల్లా, A.P
శ్రీ కింజరాపు ఎర్రంనాయుడు వ్యవసాయ కళాశాల
శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ పాలిటెక్నిక్
శ్రీ వెంకటేశ్వర హార్టికల్చరల్ పాలిటెక్నిక్
SSR పురం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం - 532410
Cont: 9652000885, 9440149708, 9440252894, 9494011444

Other Institutions
★ Pharmacy ★ Engineering ★ Polytechnic ★ Education
★ Degree & P.G. ★ Physical Education ★ Intermediate ★ Management
Website: www.svcetcherla.com, www.svcagriculture.in

HAPPY 2019 NEW YEAR
ప్రియమైన రైతు సోదరులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
కిడ్నీ వ్యాధులకు
ఉత్తమ వైద్య సేవలు



డా॥ చింతా రామకృష్ణ
M.D, D.M (Nephrology)
కిడ్నీ వ్యాధుల వైద్యనిపుణులు & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్
మేనేజింగ్ డైరెక్టర్ : వేదాంత హాస్పిటల్స్
మా ప్రత్యేకతలు :
* కిడ్నీ కేర్‌లో దశాబ్ద కాలం అనుభవం.
* నెఫ్రాలజీ మరియు యూరాలజీ కి సంబంధించిన అన్ని రకముల సేవలు ఒకే చోట లభ్యం
* గుంటూరులో 100కు పైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ చేసిన అనుభవం
* గుంటూరులో మొదటిసారిగా కెడవర్ ట్రాన్స్‌ప్లాంట్ చేసిన సంస్థ
* కిడ్నీ ఫెయిల్యూర్ * డయాలసిస్
* కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్
* లాపరోస్కోపిక్ ఆపరేషన్లు * CRRT
* ABO Incompatible Kidney Transplantation
NABH
అన్ని రకముల ఇన్సూరెన్స్ కంపెనీలకు మరియు ESI కార్మికులకు క్యాష్‌లెస్ సదుపాయం రాష్ట్ర ప్రభుత్వ మరియు రిటైర్డ్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం
వేదాంత హాస్పిటల్స్
NABH Accredited Hospital in Guntur
బెస్ట్ ప్రైస్ దగ్గర, మంగళగిరి రోడ్, గుంటూరు ✆ 0863-222 72 77, 91333 32737

సంఘటితమైతేనే రైతు సమస్యలకు పరిష్కారం

భారతదేశం ప్రధానంగా వ్యవసాయక దేశం. సుమారు 5వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. ప్రజల జీవన విధానంలో "వ్యవసాయం" ఒక సామాజిక కార్యక్రమంగా ఉండేది. గ్రామాల్లో వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశువులు, కోళ్ళు, గొర్రెలు వంటి వాటిని పెంచటం సాధారణంగా ప్రతి కుటుంబంలో జరుగుతుండేది. కాలక్రమేణా వ్యవసాయ రంగం సామాజిక కార్యక్రమం నుంచి మరల్చి, వ్యాపారంగా నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఆహార ధాన్యాలకు కటకట:

మనదేశానికి 1947లో స్వాతంత్ర్యం లభించే నాటికి ఆనాటి జనాభాకు (సుమారు 35 కోట్లుగా ఉంది) సరిపడిన ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయలేని పరిస్థితి. దీనిని అధిగమించటానికి గాను పిఎల్-480 స్కీమ్ కింద అంతర్జాతీయ మార్కెట్ నుంచి ఆహారధాన్యాలను ముఖ్యంగా బియ్యం, గోధుమను కొనుగోలుచేసి దిగుమతి చేసుకోవటం జరిగింది. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశం కావటంతో మనదగ్గర తగినంత విదేశీ మారక ద్రవ్యం లేనందువల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది.

వ్యవసాయానికి ప్రాధాన్యం

1947లో ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన భారతదేశానికి అవసరమైన ఆహార ధాన్యాలను తామే పండించుకొని స్వయం సమృద్ధిని సాధించాలనే నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఆ క్రమంలోనే కేంద్ర బడ్జెట్లో 1951 నుంచి ప్రారంభించి ఒక దశాబ్దకాలం పాటు 50 శాతానికి మించి నిధులను వ్యవసాయం, సాగునీటి రంగానికి, గ్రామీణాభివృద్ధికి కేటాయించటం జరిగింది. అందువల్లనే అతిభారీ సాగునీటి, బహుళార్థ సాధక ప్రాజెక్టులైన భాక్రానంగల్ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టులను నిర్మించి, ఆహారధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచటం జరిగింది.

నేడు మనదేశం సుమారు 240-270 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను పండిస్తూ, స్వయం సమృద్ధిని సాధించటం జరిగింది. ప్రపంచ జనాభా నిపుణుల అంచనాల ప్రకారం భారతదేశ జనాభా 2050 నాటికి సుమారు 165 నుంచి 170 కోట్లకు చేరుతుందని అంచనా. పెరుగుతున్న జనాభా అవసరాల నిమిత్తం సుమారు 400 మిలియన్ టన్నుల మేరకు ఆహార ధాన్యాలను పండించాల్సిన అవసరముంది. అందుకుగాను ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాన్ని రూపొందించుకొని అమలు చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం 2018-19 వార్షిక బడ్జెట్లో మూడు ప్రధాన అంశాలను గుర్తించడం జరిగింది. అవి:

1. గ్రామాల నుంచి పురుషులు అధిక సంఖ్యలో దగ్గరలోని పట్టణాలకు పనుల నిమిత్తం వలస పోవటం కారణంగా గ్రామీణ వ్యవసాయ నిర్వహణలో స్త్రీలపై అధిక భారం పడుతోంది.
2. ప్రస్తుతమున్న చిన్నచిన్న కమతాలను సమీకరించి పెద్దకమతాలుగా మార్చి, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునే అభిప్రాయం వెలిబుచ్చటం జరిగింది.
3. రైతులకవసరమైన వ్యవసాయ పరిశోధనలను నిర్వహించి, వ్యవసాయోత్పత్తులను అభివృద్ధి చేయటం, అంతేగాక 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేయటం ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు.

★ ఆ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018-19 రాష్ట్ర బడ్జెట్లో 10 లక్షల మంది రైతులను 1000 వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పరచి బలోపేతం చేయటం ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించేలా చేయాలని ప్రకటించారు. నిజానికి కేంద్ర ప్రభుత్వం 2013లో రైతులను సంఘటిత పరచి నాబార్డ్ సహకారంతో వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయటానికి, బలోపేతం చేయటానికి తగిన సూచనలను రాష్ట్రాలకు అందించటం జరిగింది.

ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న వ్యవసాయరంగ ప్రతికూల పరిస్థితులను అధిగమించటానికి చేపట్టాల్సిన చర్యలను వివరించటం జరుగుతుంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 40 శాతం మంది రైతులు వ్యవసాయరంగ వ్యాపకం నుంచి ఇతర రంగాలకు మారటం జరిగింది. అంతేగాక వ్యవసాయ కూలీలుగా పనిచేసేవారు ఇతర రంగాలకు ముఖ్యంగా నిర్మాణ రంగానికి మరలినందువల్ల మన వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది.

రైతు సమస్యలు

★ సామాజిక భద్రత లేకపోవడం. ★ సరైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం. ★ మార్కెటింగ్ పరిజ్ఞానం లేకపోవడం. ★ కనీస మద్దతు ధరలు లభించకపోవడం. ★ ప్రకృతి విపత్తులు సంభవించడం ★ సరైన వ్యవసాయ విస్తరణ సేవలు అందకపోవడం. ★ సాగుకు అవసరమైన రుణాలు, పంటల బీమా లభించకపోవడం. ★ సాగునీటి నిర్వహణలో సరైన విధానం లేకపోవడం. ★ నాణ్యమైన పరికరాలు లభించకపోవడం. ★ భూసారం పట్ల రైతులకు సరైన అవగాహన లేకపోవడం. ★ రైతు అంటే సమాజంలో చిన్నచూపు చూడటం. అలాగే ఈ రంగంలో ఆర్థిక ఎదుగుదల అంతగా లేకపోవడం.

పై సమస్యలను అధిగమించటానికి గాను రైతులు సంఘటితంగా, వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పరచుకొని సమష్టికృషితో, ఆలోచనతో నిర్ణయాలను తీసుకొని అమలుచేయాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సహాయ సహకారాలను సకాలంలో అందించి రైతులను ప్రోత్సహించాలి. ఇలా జరిగితే రైతాంగం వ్యవసాయానికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తారు. మనదేశం ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించగలదు. ఆ దిశలో ప్రయాణం సాగించాలని కోరుకుందాం...

అక్కినేని భవానీప్రసాద్,
వ్యవసాయరంగ నిపుణులు,
విజయవాడ

A

నాణ్యమైన ఉత్పత్తులకు...
నమ్మకమైన సర్వీసుకు...
Kumar®
AN ISO 9001 : 2015 QMS CERTIFIED COMPANY
PUMPS & MOTORS
SUPERIOR QUALITY • SUPERIOR VALUE
46 Years of Excellence
గత 46 సంవత్సరాలుగా ఆదరిస్తున్న ఆక్వా, పౌల్ట్రీ, వ్యవసాయ రైతు సోదరులకు, వినియోగదారులకు, టెక్నీషియన్లకు, డీలర్లకు మా కృతజ్ఞతలు...
అరుణజ్యోతి డిస్ట్రిబ్యూటర్స్
చెన్నై Cell : 93812 99777
సికింద్రాబాద్ Cell : 94907 59500
విశాఖపట్టణం Cell : 94907 59511
తెనాలి Cell : 94907 59522
నెల్లూరు Cell : 94907 59544
విజయవాడ Cell : 99663 55111
తిరుపతి Cell : 94907 59519
e-mail : marketing@kumarpumps.co.in
visit : www.kumarpumps.co.in

హస్క్వర్నా గ్రూప్‌లో భాగమైన హస్క్వర్నా స్వీడన్‌లో స్థాపితమైన్ సంస్థ. 1689 నాటి నుండి, హస్క్వర్నా ఉత్పత్తుల ఉత్పాదకత మరియు నాణ్యతలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పుతుం, అదే సమయంలో సమర్థ అధ్యయనాలత్ ఒడిదుడుకులన్ తట్టుకుని నిలబడటాని కృషి చేస్తుంటాము. తుఫాను తర్వాత తీసుకునే నివారణ చర్యలు లాగా కాకుండా, ముందస్తు విశ్లేషణతో క్రమబద్ధమ్ నిర్వహణ విధానాలను అవలంబించడ్ ద్వారా మీము ప్రమాదకరమ్ ఉద్యోగాలను కూడా సురక్షితంగ్ నిర్వహించేలా తోడ్పడతాము. మీము ఈ విధమైన కార్యక్రమాల అవలంబిస్తున్ అందరం ఐకమత్యంతో ముందుకు సాగితే అనతికాలంలో **అందరం కూడా మరింత పురోగతి సాధించగల**, వ్యక్తిగతంగ్ కూడా మీరు ఉన్నత స్థాయిలకు చేరుకోగలరు.

GARDEN TRACTOR

WATER PUMP

PALM CUTTER

LAWN MOWER

Husqvarna (India) Products Private Limited
1st Floor, Swees House, No. 5, Sir P S Sivasamy Salai, Mylapore,
Chennai - 600 004, Tamil Nadu, India
For more information : 1800 121 9346 (Toll free)
support.in@husqvarnagroup.com | www.husqvarna.com/in

Husqvarna
READY WHEN YOU ARE

KLVA101M205
244

ANNADATA Telugu Monthly Postal Regd. No.HD/1199/2018-20, VJ/019/2018-20, RNI/15842/69 Dt. of Publication: January 1, 2019

సోరియాసిస్

శరీరంపై పొలుసులుగా ఏర్పడటం, శరీరంపై ఎర్రని మచ్చలు, దద్దుర్లు రావడం, తలనుండి పొట్టులా రాలటం, సోరియాటిక్ ఆర్థరైటీస్

www.starhomeopathy.com
www.starayurveda.com

ఉచిత కన్సల్టేషన్:
92468 25252
టోల్-ఫ్రీ :
1800 108 5566

దక్షిణ భారతదేశంలోనే అత్యధిక, అద్భుతఫలితాలను ఇస్తున్న ఏకైక సంస్థ.

త్వరలో మాదాపూర్‌లో ప్రారంభం!

WORLD'S 1st INTEGRATED CLINIC.

కీళ్ళనొప్పులు
మెడ & నడుమునొప్పి, మోకాళ్ళ నొప్పులు, సయాటిక, కీళ్ళనొప్పులు

శ్వాసలో స్వేచ్ఛకోసం
జలుబు, ఆస్తమా, అలర్జీ, దగ్గు, ఆయాసం, నెమ్ము, పిల్లికూతలు.

థైరాయిడ్ సమస్యలా?
సంతానలేమి, పి.సి.ఓ.డి. జుట్టురాలడం, డయాబెటీస్, బరువు, ఎత్తు సమస్యలు.

స్టార్®
హోమియోపతి & ఆయుర్వేద

సికింద్రాబాద్, కొత్తపేట, కూకట్‌పల్లి, హన్మకొండ, గుంటూరు, వైజాగ్, తిరుపతి, విజయవాడ, రాజమండ్రి, కర్నూల్, నెల్లూర్ మరియు కర్నాటక.

ఫర్టీ9
సంతాన సాఫల్యత మరియు పరిశోధన కేంద్రం

TEST TUBE BABY CENTRE
డాక్టర్ కన్సల్టేషన్:
92468 00044
WWW.FERTY9.COM

IUI
IVF
ICSI
IMSI

మా సూపర్ స్పెషాలిటీ చికిత్సలు:
అసిస్టెడ్ హ్యాచింగ్, ఎంబ్రియో & సెమెన్ ఫ్రీజింగ్, థైరాయిడ్, పి.సి.ఓ.డి, గైనకాలజీ ప్రాబ్లమ్స్, లాప్రోస్కోపిక్ సర్జరీ, ట్యూబల్ బ్లాక్స్, పురుషుల్లో సంతానలేమి, ఆలిగోస్పెర్మియా...

సికింద్రాబాద్ । కూకట్‌పల్లి । మదాపూర్ । దిల్‌షుక్‌నగర్ । గచ్చిబౌలి । వరంగల్

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA101M205
పుస్తకం పేరు	అన్నదాత
తారీఖు	08 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	245
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	Bhanu
పేజీలు విడదీసినది	Bhanu
స్కాన్ చేసినది	thasin
పరీక్ష చేసినది	sireesha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good